మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..

సంచలన తెలుగు దిన పత్రిక


ప్రచురణ : విశాఖపట్నం-పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర -సంపుటి : 1 -సంచిక : 357- బుధవారం-26 ఆగస్టు 2026-ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు- పేజీలు :8+16-వెల రూ.7/-

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం,తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ,గుంటూరు,ప్రకాశం,తిరుపతి,నెల్లూరు,కర్నూలు,కడప,హైదరాబాద్



అమెరికాలో అత్యంత లోతైన ల్యాబ్.. ఒకప్పటి బంగారు గనిలో అద్భుతం

- ఒకప్పుడు అతిపెద్ద బంగారు గనిగా హోమ్‌స్టేక్ మైన్
- ఇప్పుడు పరిశోధన కేంద్రంగా మారిన గని
- ప్రయోగాలను కాపాడేందుకు 1.5 కిలోమీటర్ల లోతున ల్యాబ్
- డార్క్ మ్యాటర్, న్యూట్రినోలపై కీలక ప్రయోగాలు



4

రెండు వారాల్లోగా లొంగిపొండి

- 2013 నాటి అత్యాచారం కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కి 10 ఏళ్ల జైలు శిక్ష విధించిన బాంబే హైకోర్టు
- శిక్షపై అప్పీల్ విచారించే వరకు లొంగిపోవడం నుంచి మినహాయింపు ఇవ్వాలని తరుణ్ పిటిషన్
- లొంగిపోతేనే విచారణ చేపడతామన్న సుప్రీంకోర్టు

4




పైలట్ల డ్రగ్ టెస్టులపై కొత్త రూల్...

- దేశంలోని పైలట్లందరికీ ఏటా డ్రగ్ టెస్టులు తప్పనిసరి చేసే యోచనలో కేంద్రం
- ప్రస్తుత 10 శాతం రాండమ్ టెస్టింగ్ విధానాన్ని మార్చాలని ప్రతిపాదన



4



‘వెల్ఫేర్’ దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎమ్డీ పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(విశాఖపట్నం - మనసులో మాట)

మల్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ గ్రూప్ సంస్థలపై గతంలో కొన్ని ఆర్థిక లావాదేవీలకు చెందిన అక్రమాల ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆగస్టు 2026లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విశాఖపట్నం, హైదరాబాద్‌లలోని ఆయన నివాసాలు, కార్యాలయాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మల్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డబ్లుబిఇపిఎల్) సంస్థలో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించి ప్రజల నుండి రూ. 2,000 కోట్ల కంటే ఎక్కువ డిపాజిట్లను సేకరించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ సంస్థలో ప్రధానంగా నకిలీ రియల్ ఎస్టేట్ పథకాలు ప్లాట్ల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లోని మధ్యతరగతి

మిగతా 2వ పేజీలో..

> మల్ల విజయ ప్రసాద్ విశాఖపట్నం రాజకీయాల్లో గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త మరియు సినిమా నిర్మాత. మల్ల విజయ ప్రసాద్ తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రారంభించారు. 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, టీడీపీ అభ్యర్థి గణబాబు (పి. జి.వి.ఆర్. నాయుడు) చేతిలో ఓటమి పాలయ్యారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఎపిఇడబ్లూఐడిసి) చైర్మన్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 సెప్టెంబర్‌లో ఆయనను విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త (ఇన్‌ఛార్జ్)గా పార్టీ నియమించింది. ఆయన రాజకీయ ప్రస్థానం అలా సాగుతుండగా వేరొక వైపు ఆయన 'వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్' వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. రియల్ ఎస్టేట్, రవాణా రంగాల్లో వ్యాపారాలు నిర్వహించారు. ఆయన సినీ రంగంలో నిర్మాతగా మారి 'వెల్ఫేర్ క్రియేషన్స్' బ్యానర్‌పై కొన్ని తెలుగు సినిమాలను నిర్మించారు. విశాఖపట్నంలో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కాలేజీలను స్థాపించారు. 1999లో విశాఖపట్నం కేంద్రంగా ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంటుగా సాదాసీదా జీవితం కొనసాగించిన విజయ ప్రసాద్ కోట్ల రూపాయలకు అధిపతిగా, సినిమా నిర్మాతగా, ఎమ్మెల్యేగా ఎదిగి తీరు అబ్బుర పరుస్తోంది. అది తెలుసుకునే ముందు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది



రాయదుర్గం నియోజకవర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన

- రూ.10వేల కోట్ల పెట్టుబడి, 1,325 మెగావాట్ల సామర్థ్యం
- 4వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్న సుజ్లాన్ సంస్థ
- సుజ్లాన్ S144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను ప్రారంభించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

3

అఖండ గోదారిని ఆరాధించేలా పుష్కరాలు

- భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు, పవిత్రతకు పెద్దపీట
- 10 కోట్ల మంది పుణ్య స్నానాలు చేస్తారని అంచనా
- మొత్తం రూ.4,026 కోట్ల వ్యయంతో 4,932 పనులు
- గోదావరి పుష్కరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



3

30 ఏళ్ల సంకల్పం సాకారం..

- ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం.. చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్
- ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి



3

స్థానిక ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు



- స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే కూటమికి వ్యతిరేకంగా ప్రజల తీర్పు: జగన్
- కార్యకర్తలకు పార్టీ అండగా ఉండాలి.. వేధించే అధికారుల వివరాలు నమోదు చేయాలి
- నియోజకవర్గాల్లో లీగల్, మీడియా సెల్‌లను బలోపేతం చేయాలని ఆదేశం

3

ఏపీలో సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

- సమ్మె విరమిస్తున్నట్టు కోర్టుకు తెలిపిన జూనియర్ డాక్టర్లు
- తమ డిమాండ్లు నెరవేర్చేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విన్నపం
- రెండు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు



3



మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్త్‌లిజం.. సంచలన తెలుగు దిన పత్రిక



తిరుమలలో గోబీ వంటకాలకు బ్రేక్?

- **క్యాలీఫ్లవర్‌లో పురుగులపై ఫిర్యాదులు.. హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు టీటీడీ ఆరోగ్య విభాగం సూచనలు**
- **భక్తుల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా చర్యలు.. అన్నదానంలో వినియోగంపై ఇంకా స్పష్టత లేదు**

తిరుమల ఆగష్టు 25(మనసులో మాట):

తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు అందించే ఆహార పదార్థాల విషయంలో టీటీడీ ఆరోగ్య విభాగం మరింత అప్రమత్తమైంది. క్యాలీఫ్లవర్‌లో పురుగులు ఉన్నట్లు భక్తుల నుంచి తరచూ ఫిర్యాదులు రావడంతో గోబీతో తయారు చేసే వంటకాలపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తిరుమల కొండపై ఉన్న హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో క్యాలీఫ్లవర్‌తో తయారయ్యే గోబీ రైస్, గోబీ 65, గోబీ మంచూరియా వంటి వంటకాలను నిలిపివేయాలని ఆరోగ్య విభాగం సూచించినట్లు తెలుస్తోంది. ఈ సూచనలు నేటి నుంచి అమల్లోకి రానున్నట్లు సమాచారం.

తనిఖీల్లో క్యాలీఫ్లవర్‌లో పురుగులు

తిరుమలలో ప్రస్తుతం పెద్ద సంఖ్యలో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కాంటీన్లు భక్తులకు ఆహారాన్ని అందిస్తున్నాయి. ఇటీవల ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో కొన్ని చోట్ల క్యాలీఫ్లవర్‌లో పురుగులు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. దీంతో టీటీడీ హెల్త్ వింగ్ అప్రమత్తమైంది. భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని క్యాలీఫ్లవర్ వినియోగంపై హోటల్ నిర్వాహకులకు సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

హోటల్ నిర్వాహకులతో సమావేశం

వారం రోజుల క్రితం హోటల్ నిర్వాహకులతో టీటీడీ హెల్త్ డిప్యూటీ ఈవో సోమనారాయణ సమావేశం నిర్వహించినట్లు సమాచారం. ఈ సమావేశంలో క్యాలీఫ్లవర్ వినియోగంపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుత సీజన్‌లో క్యాలీఫ్లవర్‌లో పురుగులు ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుందని, సరైన పద్ధతిలో శుభ్రం చేయకుండా వంటల్లో వినియోగిస్తే ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిర్వాహకులకు వివరించినట్లు సమాచారం. భక్తుల నుంచి కూడా ఈ అంశంపై ఫిర్యాదులు వస్తున్న విషయాన్ని అధికారులు వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.

గోబీ వంటకాలకు భారీ డిమాండ్

తిరుమలలోని చైనీస్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో గోబీతో తయారయ్యే వంటకాలకు భక్తుల్లో మంచి డిమాండ్ ఉంది. ముఖ్యంగా గోబీ రైస్, గోబీ 65, గోబీ మంచూరియా వంటి వంటకాలను భక్తులు ఎక్కువగా ఆర్డర్ చేస్తుంటారు. అయితే ఆహార భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదనే ఉద్దేశంతో క్యాలీఫ్లవర్ వినియోగాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించినట్లు తెలుస్తోంది. హోటల్ నిర్వాహకులు కూడా ఆరోగ్య విభాగం సూచనలను పాటించేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

అన్నదాన కేంద్రంలో క్యాలీఫ్లవర్ సంగతేంటి?

మరోవైపు తిరిగొండ వెంగమాంబ నిత్య అన్నదాన కేంద్రంలో క్యాలీఫ్లవర్ వినియోగంపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. నిత్యం భారీ సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తుండగా, పెద్ద మొత్తంలో కూరగాయలు టీటీడీకి దాతల ద్వారా అందుతున్నాయి. దాతలు అందించే కూరగాయల్లో అప్పుడప్పుడు క్యాలీఫ్లవర్ కూడా ఉంటున్న నేపథ్యంలో.. హోటళ్లకు ఇచ్చిన సూచనలను అన్నదానం విభాగం కూడా అమలు చేయాలా? లేదా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.

టీటీడీ అధికారికంగా పూర్తి స్థాయి నిర్ణయం తీసుకుంటే అన్నదానంలో కూడా క్యాలీఫ్లవర్ వినియోగాన్ని నిలిపివేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

తిరుమలకు క్యాలీఫ్లవర్ సరఫరాపైనా నిఘా?

క్యాలీఫ్లవర్‌పై పూర్తిస్థాయి నిషేధం అమల్లోకి వస్తే తిరుపతి నుంచి తిరుమలకు సరఫరా అయ్యే కూరగాయల్లో క్యాలీఫ్లవర్ చేరకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇందుకోసం టీటీడీ విజిలెన్స్ విభాగం కూడా నిఘా పెట్టాల్సి రావచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అయితే ప్రస్తుతం హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు ఇచ్చిన సూచనలు అన్నదానం, దాతల నుంచి వచ్చే కూరగాయలపై వర్తిస్తాయా లేదా అనే విషయంపై టీటీడీ నుంచి అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

భక్తుల ఆరోగ్య భద్రతే ప్రధానంగా టీటీడీ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉండటంతో.. తిరుమలలో క్యాలీఫ్లవర్ వినియోగంపై తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది.

వైఎస్సార్‌సీపీ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ

న్యూఢిల్లీ ఆగష్టు 25(మనసులో మాట)::

వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ఖాతాల్లోని కంటెంట్‌ను తొలగించడంపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో సోషల్ మీడియా పోస్టుల తొలగింపు వ్యవహారంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై వైఎస్సార్‌సీపీ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి పలు అంశాలను తీసుకువచ్చారు. ఏపీ ప్రభుత్వం వాక్ స్వాతంత్ర్య హక్కును హరిస్తోందని వైఎస్సార్‌సీపీ తరపు న్యాయవాది వాదించారు. సోషల్ మీడియా వేదికల్లో పార్టీకి చెందిన పోస్టులు, ఇతర కంటెంట్‌ను తొలగించే విషయంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థను ఉపయోగిస్తోందని ఆరోపించారు.

కోర్టు ఆదేశాలు లేకుండానే పోస్టుల తొలగింపు?

కోర్టుల నుంచి ఎలాంటి ఆదేశాలు లేకుండానే పోలీసు వ్యవస్థను ఉపయోగించి సోషల్ మీడియా పోస్టులను తొలగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకు వివరించినట్లు సమాచారం. ఈ చర్యలు భావ ప్రకటనా స్వేచ్ఛపై ప్రభావం చూపుతున్నాయని వాదించారు. సోషల్ మీడియా ఖాతాల్లోని కంటెంట్ తొలగింపు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పరిశీలించాల్సిన అవసరం ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

ముందుగా హైకోర్టును ఆశ్రయించండి

అయితే ఈ అంశంపై ముందుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు సూచించింది. సంబంధిత అంశాలను తొలుత హైకోర్టు ముందు ప్రస్తావించాలని పేర్కొన్నట్లు సమాచారం. దీంతో సోషల్ మీడియా కంటెంట్ తొలగింపు వ్యవహారంలో తదుపరి న్యాయపరమైన చర్యలపై వైఎస్సార్‌సీపీ దృష్టి సారించనుంది. వాక్ స్వాతంత్ర్యం, సోషల్ మీడియా పోస్టుల తొలగింపు, పోలీసుల చర్యలకు సంబంధించిన అంశాలు ఈ వ్యవహారంలో ప్రధానంగా మారాయి.

రాజకీయంగా ప్రాధాన్యం


వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ఖాతాల్లోని కంటెంట్ తొలగింపు అంశం ఇప్పటికే రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో జరిగిన విచారణకు ప్రాధాన్యం ఏర్పడింది. అయితే సుప్రీంకోర్టు ముందుగా హైకోర్టును ఆశ్రయించాలని సూచించడంతో తదుపరి విచారణ, న్యాయపరమైన పరిణామాలపై ఆసక్తి నెలకొంది.



'వెల్ఫేర్' దగాకోర్

మొదటిపేజీ తరువాయి

ప్రజలను టార్గెట్ చేసి నిండా ముంచేసినట్లు ఈడీ గుర్తించింది. విశాఖపట్నంలో 'సొంత ఇల్లు హౌస్ ప్లాట్' (Own Your House Plot) ఇస్తామంటూ ఆకర్షణీయమైన మోసపూరిత పథకాలను ప్రవేశపెట్టి అమాయక పెట్టుబడిదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు సుస్పష్టం అయింది. పొంజీ/చిట్ ఫండ్ తరహా మోసానికి పాల్పడి, డబ్బులు రెట్టింపు చేస్తామనే ఆశ కల్పించి, కొన్ని పథకాల ద్వారా డిపాజిట్ చేసిన డబ్బును కొద్ది రోజుల్లోనే రెట్టింపు చేస్తామని పెట్టుబడిదారులను నమ్మించారు. ఈడీ దర్యాప్తు ప్రకారం, వీరు పాత పెట్టుబడిదారులకు మెచ్యూరిటీ సొమ్మును చెల్లించడానికి కొత్తగా చేరిన ఇన్వెస్టర్ల నుండి వసూలు చేసిన నిధులను ఉపయోగించారు. వెల్ఫేర్ గ్రూపు ద్వారా సేకరించిన ప్రజల సొమ్మును రియల్ ఎస్టేట్ ల్యాండ్ లావాదేవీలకు ఉపయోగించకుండా, సంస్థ డైరెక్టర్లు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు లగ్జరీ వస్తువుల కొనుగోలుకు మళ్లించినట్లు నిర్ధారణ అయింది. నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజల నుండి అనధికారికంగా సేకరించిన డిపాజిట్ల వివరాలను దాచిపెట్టేందుకు సంస్థ యొక్క ఆర్థిక నివేదికలు మరియు అకౌంట్ బుక్స్‌ను తారుమారు చేసినట్లు తెలుస్తోంది. భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా అసలు విలువను తొక్కిపెట్టి, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టేలా అక్రమ లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో వేలాది మంది నుండి వందల కోట్లు వసూలు చేసిన తర్వాత, వీరు ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయాలను (బ్రాంచ్‌లను) రాత్రికి రాత్రే మూసివేసి బోర్డు తిప్పేశారు. దీంతో పెట్టుబడిదారులకు అటు ప్లాట్లు రాక, ఇటు డబ్బులు తిరిగి దొరక్క రోడ్డున పడ్డారు. ఈ అక్రమాలపై ఒడిశా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగి విజయ ప్రసాద్ నివాసాలపై దాడులు నిర్వహించింది. ఈ సోదాలలో భాగంగా రూ. 1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లను సీజ్ చేయడంతో పాటు సంస్థకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. వెల్ఫేర్ గ్రూప్ సంస్థకు సంబంధించిన ఆర్థిక అక్రమ లావాదేవీలు మరియు రియల్ ఎస్టేట్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చట్టపరంగా కఠినమైన దర్యాప్తు చర్యలను చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఏ) కింద ఆగస్టు 2026 లో ఈడీ అధికారిక ప్రకటన విడుదల చేస్తూ .. తమ సోదాల్లో అక్రమ లావాదేవీలకు సంబంధించిన రూ. 1.01 కోట్ల విలువైన పక్కా నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. వెల్ఫేర్ నిధుల మళ్ళింపు ద్వారా కొనుగోలు చేసినట్లు భావిస్తున్న 6 హైఎండ్ లగ్జరీ కార్లను ఈడీ సీజ్ చేసింది. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును దాచేందుకు మరియు ఇతర లావాదేవీల కోసం ఉపయోగించిన సంస్థ మరియు దాని డైరెక్టర్లకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను ఈడీ తక్షణమే స్తంభింపజేసింది. దీనివల్ల నిధులు మరికొన్ని చోట్లకు చేతులు మారకుండా అడ్డుకట్ట వేసింది. నిందితుల ఆస్తులు, మనీ ట్రయిల్ గుర్తింపు, ఒడిశా క్రైమ్ బ్రాంచ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ లోతైన దర్యాప్తు చేస్తోంది. రూ. 2,000 కోట్లకు పైగా వసూలు చేసిన డిపాజిట్లు ఏ విధంగా మళ్లించబడ్డాయి అనే మనీ ట్రయిల్ (ఆర్థిక మూలాలు) ను తెలుసుకోవడానికి స్వాధీనం చేసుకున్న కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు మరియు హార్డ్ డిస్క్‌లను ఈడీ క్షుణ్ణంగా విశ్లేషిస్తోంది. బాధిత పెట్టుబడిదారులకు న్యాయం చేసేలా, అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను ముందస్తుగా అటాచ్ చేసేందుకు ఈడీ తదుపరి చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, పలు ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థల ద్వారా నమోదైన కోర్టు కేసులు మరియు వాటి ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జార్ఖండ్‌లోని సీబీఐ ఆర్థిక నేరాల విభాగం (EOW, Ranchi) మరియు అవినీతి నిరోధక శాఖ (ACB, Dhanbad) సెప్టెంబర్ 13, 2017న వెల్ఫేర్ సంస్థపై ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేసింది. ప్రజల నుండి డిపాజిట్లు వసూలు చేసి మోసం చేయడం (Deposit Mobilisation), నమ్మకద్రోహం (Criminal Breach of Trust) వంటి చట్టవిరుద్ధ చర్యలపై ఈ కేసు నడుస్తోంది. జార్ఖండ్‌లోని కోడెర్మా బ్రాంచ్‌లో పెట్టుబడిదారుల నుండి భారీగా వసూలు చేసిన నిధులను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టారనే ఆరోపణలపై సీబీఐ ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్లు మరియు విచారణ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఒడిశాలో సుమారు రూ. 2 కోట్లకు పైగా నగదు డిపాజిట్లను వసూలు చేసి, బోర్డు తిప్పేసిన కేసులో ఒడిశా క్రైమ్ బ్రాంచ్ (EOW) పోలీసులు మళ్ల విజయ ప్రసాద్‌ను సెప్టెంబర్ 2021లో విశాఖపట్నంలో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఒడిశాకు తరలించారు. ఈ కేసు ఒడిశా డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణ చట్టం, 2011 (OPID Act, 2011) మరియు ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధ) చట్టం, 1978 కింద నమోదైంది. ఒడిశాలోని ప్రత్యేక కోర్టులో ఈ కేసు విచారణ దశలో ఉంది. జార్ఖండ్ సీఐడీ మరియు లోకల్ పోలీస్ కేసులు జార్ఖండ్‌లోని చైబాసా వంటి పలు ప్రాంతాల్లో స్థానిక బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జార్ఖండ్ సీఐడీ మరియు స్థానిక పోలీసులు కంపెనీ డైరెక్టర్లపై ఐపీసీ సెక్షన్లు 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం), 120బి (క్రిమినల్ ప్లాన్) కింద కేసులు నమోదు చేశారు. ఎన్‌సిఎల్‌టి (NCLT) మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) విచారణ జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు కోల్‌కతా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ సంస్థపై కంపెనీల చట్టం కింద ప్రత్యేక విచారణ జరిపింది. ఈ సంస్థ అక్రమాలకు పాల్పడిందని తేలడంతో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) లో కూడా దీనికి సంబంధించిన కార్పొరేట్ మరియు దివాలా ప్రక్రియల లీగల్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ కేసు (2026)పైనున్న సీబీఐ, ఒడిశా మరియు జార్ఖండ్ కేసులను (Predicate Offences) ప్రాతిపదికగా తీసుకుని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద ఒక సమగ్ర లీగల్ కేసును నమోదు చేసింది. ఆగస్టు 2026 లో జరిపిన సోదాల అనంతరం ఈ కేసు పరిధి మరింత విస్తరించింది. నిందితులపై కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లైంట్ (చార్జ్‌షీట్) దాఖలు చేసేందుకు మరియు సేకరించిన రూ. 2,000 కోట్ల నిధుల మళ్ళింపుపై లీగల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చేందుకు ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఈ సంస్థపై ఐదుకు పైగా రాష్ట్రాల్లో క్రిమినల్, సివిల్ మరియు మనీలాండరింగ్ కోణాల్లో వివిధ కోర్టుల్లో సమాంతరంగా విచారణలు నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా వెల్ఫేర్ బాధితులు సరస్వతి వేసిన కేసు, ఆంధ్రప్రదేశ్ లో గుడివాడలో నమోదు చేసిన కేసుతో పాటు వివిధ ప్రాంతాల్లో బాధితులు నమోదు చేసిన కేసులు కూడా కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా తనకు ఏమీ పట్టనట్లు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వెల్ఫేర్ ఎమ్డీ మళ్ల విజయ ప్రసాద్, ఆ సంస్థ డైరెక్టర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుపై బాధితులు అగ్రహోదాగ్రులు అవుతున్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే మన లక్ష్యం

- **కూటమి ఐక్యతను కాపాడండి.. కార్యకర్తలే టీడీపీకి అసలైన బలం**
- **అనంతపురం అభివృద్ధి నా బాధ్యత.. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం**
- **రాయదుర్గం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్**

రాయదుర్గం ఆగష్టు 25(మనసులో మాట)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కణేకల్ మండలం నల్లంపల్లి వద్ద నిర్వహించిన రాయదుర్గం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ మాట్లాడారు. పార్టీ కార్యకర్తల సమస్యలు, సూచనలకు ప్రాధాన్యత ఇస్తామని, కూటమి ఐక్యతను కాపాడుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

రాయదుర్గం ప్రజల ప్రేమ, అభిమానం మరువలేం

రాయదుర్గం ప్రజల్లో పౌరుషం, అభిమానం, ప్రేమ ఎక్కువగా ఉంటాయని నారా లోకేష్ అన్నారు. గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులను భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు.

ప్రజల కోసం టీడీపీ అనేక సందర్భాల్లో పోరాటాలు చేసిందని, ఓబుళాపురం గనుల వ్యవహారంలో అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా ప్రజల తరపున పోరాడిన పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. 2024లో కాలవ శ్రీనివాసులను సుమారు 43 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించడంలో కార్యకర్తల కష్టం, శ్రమ కీలకమన్నారు. రాయదుర్గం ప్రాంతంలో నీటి సమస్యలు తలెత్తకుండా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీటి సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం

టీడీపీ కార్యకర్తలే పార్టీకి నిజమైన బలమని నారా లోకేష్ అన్నారు. "మేము మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా వేదికపై కూర్చున్నామంటే దానికి ప్రధాన కారణం కార్యకర్తలే" అని పేర్కొన్నారు.

2019-24 మధ్య అనేక ఇబ్బందులు, కేసులు, వేధింపులు ఎదురైనా పార్టీ జెండాను వీడకుండా పనిచేసిన కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ప్రాధాన్యత ఇస్తోందని, ఇప్పటికే రూ.160 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

కష్టపడి పనిచేసే నిజమైన కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశంలో మరే రాజకీయ పార్టీ కల్పించని విధంగా కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.

'మై టీడీపీ' యాప్‌లో ఫీడ్‌బ్యాక్ ఇవ్వండి

కార్యకర్తలు తమ సమస్యలు, సూచనలు, పార్టీ కార్యక్రమాల వివరాలను మై టీడీపీ యాప్‌లో నమోదు చేయాలని నారా లోకేష్ సూచించారు. కార్యకర్తలు ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌ను పార్టీ నాయకత్వం పరిశీలిస్తోందని తెలిపారు.

క్లస్టర్, యూనిట్, బూత్ సమావేశాల్లో కార్యకర్తలు చెప్పే సమస్యలు, సూచనలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. "మీ సమస్యలు మా దృష్టికి రావడం లేదనే అపోహ వద్దు. మీరు ఇచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు.

కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు తప్పకుండా లభిస్తుందని హామీ ఇచ్చారు. కార్యకర్తలు నాయకులను వెతుక్కుంటూ రావాల్సిన అవసరం లేదని, అవసరమైన సమయంలో తామే కార్యకర్తల వద్దకు వస్తామని అన్నారు.

టీడీపీలో కార్యకర్తే అధినేత

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నియోజకవర్గ పర్యటనలో కార్యకర్తలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారని లోకేష్ తెలిపారు. కార్యకర్తలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్న తర్వాతే తిరుగు ప్రయాణమవుతారని పేర్కొన్నారు. 2025 మహానాడులో ప్రవేశపెట్టిన ఆరు శాసనాల్లో "కార్యకర్తే అధినేత" అనే అంశానికి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. పార్టీ కార్యకర్తల్లో కార్యకర్తలు ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి వేదిక పంచుకుంటున్నారని తెలిపారు. పార్టీ కోసం ప్రాణాలు అర్పించిన కార్యకర్తల కుటుంబాలకు కూడా టీడీపీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. తోట చంద్రయ్య కుటుంబానికి ప్రభుత్వం కల్పించిన సహాయాన్ని ఇందుకు ఉదాహరణగా ప్రస్తావించారు.

అనంతపురం అభివృద్ధి నా బాధ్యత

అనంతపురం జిల్లా టీడీపీకి కంచుకోటగా నిలిచిందని నారా లోకేష్ అన్నారు. ఈ ప్రాంత ప్రజలు తమ కుటుంబాన్ని ఎన్నోసార్లు ఆశీర్వదించారని, వారి అభిమానాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటామని తెలిపారు. అనంతపురం జిల్లాకు పరిశ్రమలు, ప్రత్యేక సంస్థలు తీసుకురావడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని, ఫైటర్ జెట్ తయారీ సంస్థ కూడా ఈ ప్రాంతానికి రావడం గర్వకారణమన్నారు. ప్రతి ఎమ్మెల్యే తమ నియోజకవర్గానికి కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురావడంలో ఆరోగ్యకరమైన పోటీతో పనిచేయాలని సూచించారు.

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని నారా లోకేష్ తెలిపారు. పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, చేనేత, మత్స్యకారులు, ఆటో కార్మికులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావించారు. డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీ, పోలీసు నియామకాలు, జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

జగన్‌పై లోకేష్ విమర్శలు

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలని నారా లోకేష్ సవాల్ చేశారు. డీఎస్సీ అంశంపై జగన్‌తో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.

పులివెందుల ప్రజలు జగన్‌ను ఎమ్మెల్యేగా గెలిపించారని, వారి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

అఖండ గోదారిని ఆరాధించేలా పుష్కరాలు

- భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు, పవిత్రతకు పెద్దపీట
- 10 కోట్ల మంది పుణ్య స్నానాలు చేస్తారని అంచనా
- 181 కొత్త ఘాట్ల నిర్మాణంతో సహా 440 ఘాట్ల అభివృద్ధి
- మొత్తం రూ.4,026 కోట్ల వ్యయంతో 4,932 పనులు
- గోదావరి పుష్కరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

అమరావతి (మనసులో మాట) ఆగస్ట్ 25



ప్రకృతి ఆరాధన ఆధ్యాత్మిక చింతన మమేకం చేస్తూ గోదావరి పుష్కరాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఎక్కడా పవిత్రత దెబ్బతినకుండా, భక్తులకు సమస్యలు తలెత్త కుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు పుష్కరాలు అత్యంత వైభవంగా జరపాలని చెప్పారు. పుష్క రాలు కేవలం ప్రభుత్వం నిర్వహించడమే కాదని, స్థానిక ప్రజలను భాగస్వాములను చేయాలన్నా రు. పుష్కరాల్లో భాగంగా రూ.4,026 కోట్లతో చేపట్టిన 4,932 పనులకు సంబంధించి పురో గతిపై సచివాలయంలో మంగళవారం ముఖ్య మంత్రి సమీక్షించారు. పుష్కరాలకు ఇంకా 10 నెలల సమయమే ఉన్నందున త్వరితగతిన అన్ని పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అయితే ఈ పనులకు సంబంధించి ఇప్పటికే రూ.899 కోట్లు ఆర్థిక శాఖ కేటాయింపులు జరిగాయని అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. వీటిలో పట్టణాభివృద్ధి, ఆర్ అండ్ బీ, జల వనరులు, విద్యుత్, పంచాయతీరా జ్ శాఖలకు సంబంధించి అత్యధిక పనులు ఉన్నాయి. ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో 1,869, పశ్చిమ గోదావరి జిల్లాలో 625, కోనసీమ జిల్లాలో 1,501, ఏలూరు జిల్లాలో 426, కాకినాడ జిల్లాలో 321, పోలవరం జిల్లాలో 190 పనులు చేపడుతున్నారు. అయితే ఈ పనుల పూర్తికి అవసరమైన నిధుల సమీ కరణపై అధికారులు దృష్టి పెట్టాలని, కేంద్ర సాయం కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.

2027 పుష్కరాలకు భారీగా భక్తులు

2015 మహా పుష్కరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 4.86 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు చేయగా. 2027లో 8 నుంచి 10 కోట్ల మంది గోదావరి పుష్కరాలకు తరలి వస్తారని అంచనా వేస్తున్నట్లు అధికారులు వివరించారు. రోజుకు సుమారు కోటి మంది పుణ్య స్నానాలు చేసే అవకాశం ఉందన్నారు. రద్దీని తట్టుకునేలా మొత్తం 440 ఘాట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. వీటిలో ప్రస్తుతం ఉన్న 259 ఘాట్లను అభివృ ద్ధి చేయడంతో పాటు అదనంగా 181 కొత్త ఘాట్లను నిర్మిస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 82 ఘాట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో 40 ఘాట్లు, కోనసీమ జిల్లాలో 175 ఘాట్లు, ఏలూరు జిల్లాలో 44 ఘాట్లు, కాకినాడ జిల్లాలో 88 ఘాట్లు, పోలవరం జిల్లాలో 11 ఘాట్లు అభి వృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

టెంపుల్ టూరిజంపై ప్రత్యేక దృష్టి

గోదావరి పరివాహక ప్రాంతంలో ఎన్నో పు ణ్యక్షేత్రాలు ఉన్నాయని... పిఠాపురంలో శక్తి పీఠం సహా పంచారామాల్లో 4 క్షేత్రాలు, ఇంకా ద్వారకా తిరుమల, అన్నవరం, వాడపల్లి, అం తర్వేది వంటి ప్రధాన ఆలయాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు సూచించారు. పుష్కరాల కు వచ్చే భక్తులు పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతా లను సందర్శించేందుకు వీలుగా హోం స్టేలను ప్రోత్సహించాలని సూచించారు. కొత్తగా హోటళ్ల నిర్మాణం చేపట్టేవారికి త్వరితగతిన అనుమతులు ఇవ్వాలన్నారు. సమీక్షలో ఇంకా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'రాజమహేంద్ర వరంలో వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలి. దేశ విదేశాల్లో ప్రముఖులు అందరికీ గోదావరి పుష్కరాలకు ఆహ్వానం అందించాలి. రాష్ట్ర విశిష్టత తెలిసేలా, ప్రతిష్ట పెరిగేలా చేసేందుకు ఇదొక అవకాశంగా భావించాలి. కూచిపూడి ఈవెంట్ వంటివి భారీ తరహాలో నిర్వహించేలా దేవా దాయపర్యాటక శాఖలు ప్రణాళికలు రూపొందించాలి. పుష్కర ఘాట్లను కలిపే రహదారుల నిర్మాణం సహా, పు ష్కరాలు జరిగే 6 జిల్లాలో ఏ రోడ్లపైనా గుంతలు కనిపించకూడదు. పోలవరం ప్రాజెక్టును సంద ర్శించేలా రహదారుల నిర్మాణం జరగాల్సి ఉంది. బ్రిడ్జిల సామర్థ్యాన్ని పరిశీలించి, దానికి అనుగు ణంగా మరమ్మతులు చేయాలి. గోదావరిలో చుక్క కూడా మురుగు నీరు కలవకుండా చూడాలి. అధి కారులు ఈ విషయంలో కఠినంగా వ్యవహరించా లి. హేవ్‌లాక్ బ్రిడ్జి, సమీపంలో దీవుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.' అని నిర్దేశించారు.

రద్దీ నిర్వహణకు ఏఐ వినియోగం

ఈసారి పుష్కరాల్లో భద్రత, రద్దీ నిర్వహణకు ఏఐ ఆధారిత క్రౌడ్ అనలిటిక్స్, సీసీటీవీ ఎంట్రీఎగ్జిట్ మానిటరింగ్, డ్రోన్ సర్వైలెన్స్, క్యూఆర్ ఆధారిత వాహన గుర్తింపు, డీసెంట్రలైజ్డ్ డిస్ప్లేమెంట్ సిస్టమ్ వంటి సాంకేతికత వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వైద్య సేవల పరంగానూ ఎటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకు న్నట్లు తెలిపారు. అంబులెన్స్‌లు, ఫస్ట్ ఎయిడ్, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని చెప్పారు. 30 ఫీల్డ్ ఆస్పత్రులను తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసి, వాటికి అనుబంధంగా ల్యాబ్‌లు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

మోడల్ పుష్కర పంచాయతీగా ముని కూడలి

గోదావరి నదీ పరివాహక జిల్లాల్లోని 260 గ్రామ పంచాయతీలలో 50 గ్రామ పంచాయతీలను మోడల్ పుష్కర పంచాయతీలుగా అభివృద్ధి చేయ తలపెట్టారు. తూర్పుగోదావరి జిల్లా సీతా నగరం మండలంలోని ముని కూడలిని పైలట్ మోడల్ పుష్కర పంచాయతీగా ఎంపిక చేశారు. కొవ్వూరు-పోలవరం మీదుగా పట్టిసీమ రోడ్డు, సీతానగరం నుంచి సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వరకు బి టీ రోడ్డు, అలాగే అవెన్యూ ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్ సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ నుంచి కొవ్వూరు వరకు రోడ్లు అభివృద్ధి చేయనున్నారు.

రాజమహేంద్రవరం

పోలవరం మధ్య జాతీయ రహదారి అభివృ ద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పుష్కరాలు కాలుష్య రహితంగా చేసేందుకు 487 గ్రీన్ ఎనర్జీ బస్సులు వినియోగించనున్నారు. అలాగే 11 బస్‌స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. నదిలో భక్తుల భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. 2,697 రెస్క్యూ బోట్లు సిద్ధం చేయడంతో పాటు, 8,955 శిక్షణ పొందిన ఈతగాళ్లను పుష్కరాల సమయంలో నియమించనున్నారు

అఖండ గోదావరికి పుష్కర ఏర్పాట్లు

గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు, దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, రవాణా, పారిశు ద్ధ్యం, తాగునీరు, వైద్య సేవలు, భద్రత, వసతి, సాంకేతిక పరిజ్ఞానంతో సమగ్ర ఏర్పాట్లను అద్భు తంగా చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. గోదావరి జన్మస్థానం నుంచి సముద్ర సంగమం వరకు అనేక ఉప నదులు, వాగులు, ఏరులు కలుస్తున్నందున 'అఖండ గోదావరి' పేరుతో పుష్కరాలు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు ఆనం రామ నారాయణ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, వై సత్యకుమార్ యాదవ్, గోదావరి పుష్కరాల ప్రత్యేకాధికారి, పట్టణాభివృ ద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

30 ఏళ్ల సంకల్పం సాకారం..

- ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం.. చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్
- ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి
- నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం

రాయలసీమ బ్యూరో, ఆగష్టు 25(మనసులో మాట):



ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, అత్యంత ప్ర తిష్ఠాత్మకమైన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 1996లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తానే శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును, మళ్లీ తన చేతుల మీదుగానే ప్రారంభించడంపై ఆయన ఎక్స్ వేదికగా భా వోద్వేగంతో స్పందించారు. 'వెలిగొండ జలసి రులు - అభివృద్ధికి రెక్కలు' అంటూ ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు.ఈ చారిత్రక ఘట్టానికి మార్కాపురం జిల్లా వేదిక కానుందని, ఈ సందర్భంగా నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయ నున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్ 1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలను అందిస్తున్నా మని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం తాను తీసుకున్న సంకల్పం నేడు సాకారమైందని, తీవ్ర కరవు ప్రాంతమైన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో ఇది గొప్ప మార్పు తీసుకువస్తుందని అన్నారు. ఈ మేరకు 1996 మార్చి 5న తాను శంకుస్థాపన చేసిన నాటి ఫొటోను ప్రస్తుత ట్వీట్‌కు జత చేశారు.ఈ ప్రాజెక్టుతో తరతరా లుగా కరవుతో పోరాడుతున్న ప్రజలకు శాశ్వత ఉపశమనం కలుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఫేజ్ 1తో 1.19 లక్షల ఎకరా లకు, ఫేజ్ 2 పూర్తయితే మరో 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరిం చారు. కేవలం సాగునీరే కాకుండా, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి, పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపుతామని భరోసా ఇచ్చారు. "దుర్భిక్ష ప్రాంతమైన మార్కాపురానికి వెలిగొండ ఒక వెలుగుల దండ అవుతుంది" అని ఆయన అభి వర్ణించారు.ప్రాజెక్టుతో పాటు ఈ ప్రాంత సమ గ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మా ర్చేందుకు రూ.1 లక్ష కోట్లతో పనులు ప్రారంభి స్తామని ప్రకటించారు. బెంగళూరుఅమరావతి హైవే, రామాయపట్నం పోర్టులతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరు స్తామని చెప్పారు. "ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా... ఇదే 'నీబీఎన్ అనే నేను' సంకల్పం" అని చంద్రబాబు తన ట్వీట్‌లో స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ 'నేను...' అనే స్ఫూర్తితో పనిచేసి జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

రాయదుర్గం నియోజకవర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన

- రూ.10వేల కోట్ల పెట్టుబడి, 1,325 మెగావాట్ల సామర్థ్యం
- 4వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్న సుజ్లాన్ సంస్థ
- సుజ్లాన్ S144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను ప్రారంభించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

రాయదుర్గం ఆగస్టు25(మనసులో మాట):



పవన విద్యుత్ రంగంలో ఏపీకి పెద్దఎత్తున పె ట్టుబడులు తరలివస్తున్నాయి. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెర గ్రామం వద్ద సుజ్లాన్ 1,325 మెగావాట్ల విండ్ ఎనర్జీ ప్రాజెక్టుల కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆయా పవన విద్యుత్ ప్రాజెక్టులు రాయదుర్గం, ఉర వకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో నెలకొల్పనున్నారు. ఇందులో భాగంగా సుజ్లాన్ S144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను మంత్రి ప్రారంభించారు. రూ.10వేల కోట్ల పెట్టుబడితో సుజ్లాన్ సంస్థ ఏర్పాటుచేయనున్న పవన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నా యి. ముందుగా కణేకల్లు మండలం హులి కెరకు చేరుకున్న మంత్రి లోకేష్ కు సుజ్లాన్ కంపెనీ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం సుజ్లాన్ 1,325 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులకు శంకుస్థాపనతో పాటు సుజ్లాన్ S144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను మంత్రి ప్రారంభించారు. శిలాఫలకాలను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఏవీని మంత్రి వీక్షించారు. అంతకుముందు బళ్లారి సమీపంలోని హలకుంది గ్రామంలో సుజ్లాన్ బ్లేడ్ స్టాక్ యార్డును మంత్రి సందర్శిం చారు. సుజ్లాన్ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విండ్ టర్బైన్ పై సంతకం చేశారు. సుజ్లాన్ సంస్థ ప్రస్తుతం 1,700కు పైగా మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో ఏపీలో అతిపెద్ద విండ్ భాగస్వామిగా అవతరించింది. 2030 నాటికి 5వేల మెగావాట్ల అదనపు పున రుత్పాదక ఇంధన ప్రాజెక్టుల స్థాపన లక్ష్యంగా సుజ్లాన్ సంస్థ ప్రణాళికలు రూపొందించి, వ్యూ హాత్మకంగా అడుగులు వేస్తోంది.

ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యా వుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా జీ.లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, సుజ్లాన్ గ్రూప్ కో ఫౌండర్, వైస్ చైర్మన్ గిరీష్ తంతి, సీఈవో అజయ్ కపూర్, అడ్వైజర్ వీబీ రావు, టాటా పవర్ ఎండీ, సీఈవో సంజయ్ బంగా, సుజ్లాన్ గ్రూప్ డైరెక్టర్ రంజిత్ సింగ్ అభయ్ సింగ్ పర్మార్, ఎన్ఆర్ఈడీసీఏపీ లిమిటెడ్ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.కమ లాకర బాబు, టోరెంట్ పవర్ డైరెక్టర్ జిగీష్ మెహతా, వారీ ఎనర్జీస్ సీఎండీ హితేష్ దోషి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు

- స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే కూటమికి వ్యతిరేకంగా ప్రజల తీర్పు: జగన్
- కార్యకర్తలకు పార్టీ అండగా ఉండాలి.. వేధించే అధికారుల వివరాలు నమోదు చేయాలి
- నియోజకవర్గాల్లో లీగల్, మీడియా సెల్‌లను బలోపేతం చేయాలని ఆదేశం

అమరావతి ఆగష్టు 25(మనసులో మాట):



స్థానిక సంస్థల ఎన్నికలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఏమాత్రం తేలిగ్గా తీసుకోవద్దని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని ఆయన పిలు పునిచ్చారు. గ్రామస్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్య కర్తల మధ్య సమన్వయం పెంచుకోవాలని సూచించారు.

స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే ప్రజలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసే అవకాశం ఉందని జగన్ పేర్కొ న్నారు. ప్రజల అభిప్రాయాన్ని స్వేచ్ఛగా ప్రతిబింబించేలా ఎన్నికల ప్రక్రియ కొనసా గాల్సిన అవసరం ఉందన్నారు. అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుని ఎన్ని కల ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరగకుండా పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

స్థానిక ఎన్నికల్లో అధికార దుర్వినియోగంపై ఆరోపణలు

ఎంపీటీసీ, మున్సిపాలిటీ, జడ్పీ చైర్మన్, మేయర్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి అవకాశం ఉందని జగన్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతలు ప్రతి నియోజకవర్గంలో పరిస్థితు లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బం దులు ఎదురైనా వెంటనే పార్టీ దృష్టికి తీసు కురావాలని ఆదేశించారు.

ప్రతి కార్యకర్తకు వైఎస్సార్‌సీపీ అండగా ఉందనే నమ్మకాన్ని కల్పించాలని పార్టీ నేతలకు జగన్ సూచించారు. ఎన్నికల సమయంలో కార్యకర్తలు ఒత్తిళ్లకు గురి కాకుండా వారికి అవసరమైన రాజకీయ, న్యాయపరమైన సహకారం అందించాలని తెలిపారు.

కార్యకర్తలను వేధించే అధికారులపై చర్యలు తప్పవు

పోలీసులు, ఇతర అధికారుల నుంచి వేధింపులు ఎదుర్కొంటున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు పార్టీ నాయకత్వం అండగా ని లవాలని జగన్ సూచించారు. కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారుల వివ రాలను క్రమబద్ధంగా నమోదు చేయాలని పార్టీ నేతలకు సూచించారు.

చట్టపరమైన నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులపై భవిష్యత్తులో చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని జగన్ హెచ్చరించారు. అధికా రుల వ్యవహారశైలిపై ఆధారాలతో కూడిన సమాచారాన్ని సేకరించి పార్టీకి అందించా లని సూచించారు.

లీగల్, మీడియా సెల్‌ల బలోపేతం

ప్రతి నియోజకవర్గంలో లీగల్ సెల్, మీడియా సెల్‌లను మరింత బలోపేతం చేయాలని జగన్ పార్టీ నేతలను ఆదేశించా రు. ఎన్నికల సమయంలో ఎదురయ్యే సమ స్యలపై వెంటనే న్యాయపరమైన సహాయం అందేలా న్యాయవాదులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

అదేవిధంగా స్థానికంగా జరిగే పరిణామా లను ప్రజలకు వాస్తవాల ఆధారంగా తెలి యజేసేందుకు మీడియా సెల్‌లు చురుగ్గా పనిచేయాలని అన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండే వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

స్థానిక ఎన్నికలు పార్టీకి కీలకమైనవని పే ర్కొన్న జగన్.. ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వారి తరఫున పోరాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రి యలో ఎలాంటి అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు కనిపించినా వాటిని వెంటనే పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సంస్థాగత వ్యవస్థను మరింత పటిష్టం చేయడంతో పాటు కార్యకర్తలకు పూర్తిభరోసా కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని జగన్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

ఏపీలో సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

- జూనియర్ వైద్యుల సమ్మెపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు మంగళవారం విచారణ

రాయలసీమ బ్యూరో, ఆగష్టు 25 (మనసులో మాట):

ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని రోజులుగా కొనసా గుతున్న జూనియర్ వైద్యుల (జూడా) సమ్మెకు తెరపడింది. తమ సమ్మెను విరమిస్తున్నట్లు జూనియర్ వైద్యుల సంఘం ప్రతినిధులు హై కోర్టుకు స్వయంగా నివేదించారు.జూనియర్ వైద్యుల సమ్మెపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. ఈ విచారణ సందర్భంగా, విధు ల్లోకి చేరుతున్నామని చెబుతూనే సమ్మెను విరమిస్తున్నట్లు జూడాలు న్యాయస్థానానికి స్పష్టం చేశారు. అదే సమయంలో, తమ న్యా యమైన డిమాండ్లను నెరవేర్చేలా రాష్ట్ర ప్ర భుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు.జూనియర్ వైద్యులు లేవనెత్తిన డిమాండ్లపై సానుకూలంగా స్పం దించిన హైకోర్టు, వారి సమస్యల పరిష్కారం పై రెండు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకో వాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ఇచ్చిన ఈ స్పష్టమైన ఆదేశాలతో జూనియర్ వైద్యులు తమ నిరసనను ఉపసంహరించు కోవడంతో, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుప త్రుల్లో వైద్య సేవలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి.

డిసెంబర్ నాటికి క్వాంటం వ్యాలీ భవనం పూర్తి

అమరావతి ఆగష్టు 25(మనసులో మాట):

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నట్లు మున్సిప ల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఐబీఎం, టీసీఎస్ వంటి ప్రముఖ సాంకేతిక సంస్థల భాగస్వామ్యంతో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నామని, డిసెంబర్ నాటికి క్వాంటం వ్యాలీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టు కున్నట్లు వెల్లడించారు.

క్వాంటం వ్యాలీ భవనాన్ని సెప్టెంబర్ 15న ఐబీఎంకు అప్పగించేలా ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. నిర్దిష్ట గడువులో పనులను పూర్తి చేసేందుకు అధికారులు, నిర్మాణ సంస్థలతో సమన్వయం చేస్తున్నామని పేర్కొన్నారు.

క్వాంటం ల్యాబ్ పక్కనే భారీ నిర్మాణాలు

క్వాంటం ల్యాబ్‌కు సమీపంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో రెండు భారీ టవర్లను ని ర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతులు కల్పించనున్నట్లు పేర్కొ న్నారు.

క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో పెట్టుబడులు, పరి శోధనలు, సాంకేతిక సంస్థల కార్యకలాపా లకు అనుకూల వాతావరణాన్ని కల్పించ డమే క్వాంటం వ్యాలీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

స్టార్టప్‌లకు భారీ అవకాశాలు

క్వాంటం వ్యాలీ అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో స్టార్టప్‌లు, టెక్నాలజీ కంపెనీలకు విస్తృత అవకాశాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. అంతర్జా తీయ స్థాయి సాంకేతిక సంస్థలను ఆకర్షించ డంతో పాటు స్థానిక యువతకు అధునాతన సాంకేతిక రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకా శాలు పెంచేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడు తుందని తెలిపారు.

ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థల భాగస్వా మ్యంతో క్వాంటం టెక్నాలజీ రంగంలో పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలకు ప్రా ధాన్యం లభించనుందని పేర్కొన్నారు.



బంగారు రుణాలు: శ్రేయస్సా?

ఆర్థిక ఒత్తిడా?

ఇటీవల ఒక వార్త దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. భారత్‌లో బంగారంపై రుణాల పరిమాణం బైక్ లోన్లను అధిగమించింది. చాలా మంది దీన్ని బ్యాంకింగ్ రంగ విజయంగా, గోల్డ్ లోన్ వ్యాపార విస్తరణగా విశ్లేషిస్తున్నారు. కానీ, ఇది ప్రజల బాగోగులకు గుర్తు అని గమనించాలి. ప్రతి గణాంకం వెనక ఒక సామాజిక వాస్తవం దాగుంటుందన్న సంగతిని మర్చిపోకూడదు.

ఆర్‌బీఐ తాజా ఆర్థిక స్థిరత్వ నివేదిక ప్రకారం, 2024 మార్చి నుంచి గోల్డ్ లోన్లు సుమారు 42 శాతం వార్షిక సమ్మిళిత వృద్ధి (సీఏజీఆర్)ని నమోదు చేశాయి. గృహ రుణాలను మినహాయిస్తే, రిటైల్ రుణాల్లో అత్యంత వేగంగా పెరుగుతున్న విభాగాల్లో గోల్డ్ లోన్లు ఒకటిగా మారాయి. ఈ సంఖ్యలు వృద్ధిని సూచిస్తున్నా, అది శ్రేయస్సుకు సంకేతమా, ఆర్థిక ఒత్తిడికి సూచనా అనేది పెద్ద ప్రశ్న. బైక్ లోన్, గోల్డ్ లోన్ రెండూ ఒకే రకమైన రుణాలు కాదనేది విస్పష్టం. బైక్ లోన్ తీసుకునే వ్యక్తి భవిష్యత్తుపై నమ్మకంతో ముందడుగు వేస్తాడు. ఉద్యోగానికి వెళ్లడానికి, వ్యాపారాన్ని విస్తరించడానికి, కుటుంబ సౌకర్యం కోసం కొత్త వాహనాన్ని కొనుగోలు చేస్తాడు. అంటే బైక్ లోన్ అనేది కొత్త ఆస్తిని సృష్టించే రుణం. ఈ అప్పు వెనక భవిష్యత్తులో ఆదాయం పెరుగుతుందనో, విలువైన సమయం మిగులుతుందనో ఆశ ఉంటుంది.

ఆర్థిక లావాదేవీగా చూడకూడదు...


గోల్డ్ లోన్ అనేది కొత్త ఆస్తిని కొనుగోలు చేయడానికి తీసుకునే అప్పు కాదు. ఇప్పటికే ఇంట్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి నగదు సమకూర్చుకోవడం. వైద్య ఖర్చులు, పిల్లల చదువులు, వ్యవసాయ పెట్టుబడులు, చిన్న వ్యాపార నిర్వహణ, రోజువారీ జీవన వ్యయాలు వంటి అత్యవసర అవసరాల కోసం కుటుంబాలు తమ దగ్గర బంగారం రూపంలో ఉన్న ఆస్తిని తాత్కాలికంగా బ్యాంకులో కుదువపెట్టి రుణం తీసుకుంటాయి. అందుకే గోల్డ్ లోన్ అనేది చాలాసార్లు ఆర్థిక అవకాశానికి కాదు, ఆర్థిక ఒత్తిడికి ప్రతిబింబం. భారతీయ కుటుంబాల్లో బంగారం ఒక విలాస వస్తువు కాదు. అది అత్యవసర నిధి. ప్రపంచ గోల్డ్ కౌన్సిల్ అంచనా ప్రకారం, భారతీయ కుటుంబాల వద్ద 25వేల టన్నులకు పైగా బంగారం ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గృహ బంగారం నిల్వ అని భావిస్తారు. అందుకే బంగారాన్ని తాకట్టు పెట్టడం అంటే కేవలం ఒక ఆర్థిక లావాదేవీ కాదు, ఒక కుటుంబం తన చివరి భరోసాను వినియోగించుకోవడం. గత కొన్నేళ్లలో బంగారం ధరలు గణనీయంగా పెరగడంతో, స్వర్ణంపై ఎక్కువ రుణం పొందే అవకాశం ఏర్పడింది. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు గోల్డ్ లోన్లను వేగంగా, తక్కువ పత్రాలతో అందించడం కూడా ఈ రంగం విస్తరణకు దోహదపడింది.

బైక్ లోన్ల వృద్ధి మందగించడం కూడా చిన్న విషయం కాదు. కొత్త వాహనం కొనుగోలు చేయడం అంటే భవిష్యత్తుపై నమ్మకం. ఉద్యోగ భద్రత, ఆదాయ స్థిరత్వం, వినియోగదారుల విశ్వాసాల కలయిక. ఆ నమ్మకం బలహీనపడితే కుటుంబాలు కొత్త కొనుగోళ్లను వాయిదా వేస్తాయి. అంటే ఒకవైపు కొత్త ఆస్తుల సృష్టి మందగిస్తోంది. మరోవైపు ఇప్పటికే ఉన్న ఆస్తులను తాకట్టు పెట్టి నగదు సమకూర్చుకునే పరిస్థితులు పెరుగుతున్నాయి. ఇదంతా కుటుంబాల నగదు ప్రవాహంలో ఏర్పడుతున్న ఒత్తిడికి సంకేతం. రిజర్వ్ బ్యాంక్ మరో ఆసక్తికరమైన విషయాన్ని చెబుతోంది. భారతీయ కుటుంబాల మొత్తం అప్పులు 2025 నాటికి దేశ జీడీపీలో సుమారు 45 శాతానికి చేరుకున్నాయి. ఇది అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే మరీ ఎక్కువేమీ కాకపోయినా, వేగంగా పెరుగుతున్న వినియోగ రుణాల ధోరణిని విధాన నిర్ణేతలు గమనిస్తున్నారు. ఎందుకంటే అప్పులు పెరగడం కంటే, వాటినెందుకు తీసుకుంటున్నారన్నదే ఆర్థిక వ్యవస్థకు కీలకం.

కుటుంబాలపై ఒత్తిడికి సూచన

ఉత్పాదక ఆస్తులను సృష్టించే రుణాలు సంపదను పెంచుతాయి. ఇప్పటికే ఉన్న ఆస్తులను తాకట్టు పెట్టి వినియోగ వ్యయాలను తీర్చే రుణాలు ఆర్థిక బలహీనతకు సంకేతాలుగా మారవచ్చు. అందుకే గోల్డ్ లోన్లు బైక్ లోన్లను అధిగమించాయనేది భారతీయ కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై ఒక హెచ్చరిక కూడా కావచ్చు. గణాంకాలు ఎప్పుడూ అబద్ధం చెప్పవు. అలాగని పూర్తి సత్యాన్నీ వెల్లడించవు. ఆ సత్యం గణాంకాల వెనక దాగి ఉన్న కుటుంబాల జీవితాల్లో, ఉద్యోగం కోల్పోయిన వ్యక్తిలో, పెరుగుతున్న వైద్య ఖర్చుల్లో, వ్యవసాయ సంక్షోభంలో, చిన్న వ్యాపారుల నగదు కొరతలో ఉంటుంది. గోల్డ్ లోన్లు పెరగడం ఒక బ్యాంకింగ్ విజయగాథ కావచ్చు. కానీ అదే సమయంలో అది భారతీయ కుటుంబాల ఆర్థిక ఆరోగ్యంపై మోగుతున్న హెచ్చరిక గంట కూడా కావచ్చు. కొత్త ఆస్తిని కొనడానికి తీసుకునే రుణం అభివృద్ధికి సంకేతం. ఉన్న ఆస్తిని తాకట్టు పెట్టి జీవన అవసరాలు తీర్చుకునే రుణం ఆర్థిక ఒత్తిడికి సూచన అన్న ప్రాథమిక సూత్రాన్ని అందరూ గుర్తుంచుకుంటే మేలు.

డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక



అమెరికాలో అత్యంత లోతైన ల్యాబ్..

ఒకప్పటి బంగారు గనిలో అద్భుతం

- ఒకప్పుడు అతిపెద్ద బంగారు గనిగా హోమ్‌స్టేక్ మైన్
- ఇప్పుడు పరిశోధన కేంద్రంగా మారిన గని
- ప్రయోగాలను కాపాడేందుకు 1.5 కిలోమీటర్ల లోతున ల్యాబ్
- డార్క్ మ్యాటర్, న్యూట్రినోలపై కీలక ప్రయోగాలు

నేషనల్ బ్యూరో, మనసులో మాట



ఒకప్పుడు ఉత్తర అమెరికాలోనే అతిపెద్ద, అత్యంత లోతైన బంగారు గనిగా గుర్తింపు పొందిన 'హోమ్‌స్టేక్ గోల్డ్ మైన్' ఇప్పుడు సరికొత్త రూపం దాల్చింది. విలువైన లోహం కోసం తవ్విన ఈ గని, నేడు విశ్వంలోని అంతు చిక్కని రహస్యాలను ఛేదించే ప్రయోగశాలగా రూపాంతరం చెందింది. అమెరికాలోని సౌత్ డకోటాలో ఉన్న ఈ చారిత్రక గని, ప్రస్తుతం ఆ దేశంలోనే అత్యంత లోతైన భూగర్భ పరిశోధన కేంద్రంగా సేవలందిస్తోంది. శాస్త్రవేత్తలు భూమికి 4,850 అడుగుల (సుమారు 1.5 కిలోమీటర్లు) లోతున డార్క్ మ్యాటర్, న్యూట్రినోల వంటి అంశాలపై కీలక పరిశోధనలు నిర్వహిస్తున్నారు. సుమారు 125 ఏళ్ల పాటు కార్యకలాపాలు సాగించిన ఈ గని నుంచి 41 మిలియన్ ఔన్సుల బంగారం, 9 మిలియన్ ఔన్సుల వెండిని వెలికితీశారు. 2001లో గనిని మూసివేసిన అనంతరం, దీనిని శాస్త్రీయ ప్రయోగశాలగా మార్చే ప్రయత్నాలు 2006లో ప్రారంభమయ్యాయి. దాతల సహకారంతో 2007లో ఇది అధికారికంగా పరిశోధన కేంద్రంగా ఆవిర్భవించింది.

ఎందుకంత లోతులో ప్రయోగాలు?

భూఉపరితలంపై ఉండే కాస్మిక్ కిరణాలు, ఇతర రేడియేషన్ ప్రభావం సున్నితమైన ప్రయోగాలపై పడకుండా ఉండేందుకు శాస్త్రవేత్తలు ఇంత లోతును ఎంచుకున్నారు. ఇక్కడి దట్టమైన రాతి పొరలు ఒక సహజ కవచంలా పనిచేయడం వల్ల డార్క్ మ్యాటర్ వంటి అరుదైన కణాలను గుర్తించడం సులభతరమవుతుంది. గతంలో అంటే 1960వ దశకంలో ఇక్కడ నిర్వహించిన ప్రయోగాలకు గానూ రేమండ్ డేవిస్ జూనియర్ భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ కొనసాగుతున్న 'లక్స్‌జెప్లిన్' ప్రయోగం, ప్రపంచంలోనే అత్యంత సున్నితమైన డార్క్ మ్యాటర్ డిటెక్టర్‌గా 2022లో గుర్తింపు పొందింది. కేవలం భౌతిక శాస్త్రమే కాకుండా, భూగర్భ జీవజాలం, భూఉష్ణ శక్తి వంటి పలు ఇతర అంశాలపై కూడా ఇక్కడ పరిశోధనలు జరుగుతున్నాయి. ఒకప్పుడు బంగారం కోసం వెలికితీత సాగిన ఈ ప్రదేశం, నేడు విశ్వం గురించిన అమూల్యమైన జ్ఞానాన్ని అందిస్తూ ఒక శాస్త్రీయ అద్భుతంగా విరాజిల్లుతోంది.

రెండు వారాల్లోగా లొంగిపొండి

- 2013 నాటి అత్యాచారం కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కి 10 ఏళ్ల జైలు శిక్ష విధించిన బాంబే హైకోర్టు
- శిక్షపై అప్పీల్ విచారించే వరకు లొంగిపోవడం నుంచి మినహాయింపు ఇవ్వాలని తరుణ్ పిటిషన్
- లొంగిపోతేనే విచారణ చేపడతామన్న సుప్రీంకోర్టు

నేషనల్ బ్యూరో, మనసులో మాట



తహెల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కి సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలింది. 2013 నాటి అత్యాచారం కేసులో తనకు విధించిన 10 ఏళ్ల జైలు శిక్షపై అప్పీల్ విచారించే వరకు లొంగిపోవడం నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. జస్టిస్ అలోక్ అరాధేతో కూడిన ఏకసభ్య ధర్మాసనం తేజ్‌పాల్‌ను రెండు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. తేజ్‌పాల్ లొంగిపోయినట్లు ధృవీకరణ పత్రాన్ని దాఖలు చేస్తేనే ఆయన అప్పీల్‌పై విచారణను సెప్టెంబర్ 22న చేపడతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2013లో గోవాలోని ఒక హోటల్ లిఫ్ట్‌లో జూనియర్ సహోద్యోగిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో తేజ్‌పాల్‌ను 2021లో కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. అయితే, ట్రయల్ కోర్టు తీర్పును తప్పుబడుతూ బాంబే హైకోర్టు (గోవా బెంచ్) ఆయనను దోషిగా నిర్ధారించి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పుపై తేజ్‌పాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా... అప్పీల్ విచారణకు రావాలంటే ముందుగా నిందితుడు లొంగిపోవాల్సిందేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.

పైలట్ల డ్రగ్ టెస్టులపై కొత్త రూల్...

- దేశంలోని పైలట్లందరికీ ఏటా డ్రగ్ టెస్టులు తప్పనిసరి చేసే యోచనలో కేంద్రం
- ప్రస్తుత 10 శాతం రాండమ్ టెస్టింగ్ విధానాన్ని మార్చాలని ప్రతిపాదన
- ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా ఘటన నేపథ్యంలో భద్రతా చర్యలపై దృష్టి
- డీజీసీఏ భాగస్వాములతో చర్చిస్తోందని తెలిపిన మంత్రి రామ్మోహన్ నాయుడు

నేషనల్ బ్యూరో, మనసులో మాట



దేశంలోని పైలట్లందరికీ ఏటా తప్పనిసరిగా డోప్ టెస్టులు నిర్వహించే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న పైలట్లలో కేవలం 10 శాతం మందికి మాత్రమే రాండమ్‌గా ఈ పరీక్షలు నిర్వహిస్తుండగా, ఈ విధానాన్ని మార్చేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కసరత్తు చేస్తోందని ఆయన వెల్లడించారు. మంగళవారం ఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు, ప్రతిపాదిత నూతన విధానం ప్రకారం ప్రతి పైలట్‌కు ఏడాదికి ఒకసారి ఏదో ఒక సమయంలో విధిగా డ్రగ్ టెస్ట్ నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. ఈ విధానం అమలు వల్ల కలిగే భద్రతా ప్రయోజనాలు, కార్యాచరణపరమైన అంశాలపై డీజీసీఏ భాగస్వామ్య పక్షాలతో చర్చిస్తోందని, ఆ తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ఈ నెలలో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా ఫుకెట్-ఢిల్లీ విమాన ఘటన నేపథ్యంలో విమాన యాన భద్రతా నిబంధనలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఆగస్టు 4న జరిగిన ఈ ఘటనలో విమానం అకస్మాత్తుగా ఎత్తు కోల్పోవడంతో 17 మంది గాయపడ్డారు. ఆ తర్వాత సదరు పైలట్ డ్రగ్ టెస్టులో పాజిటివ్‌గా తేలినట్లు వార్తలు వచ్చాయి. ఈ ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) విచారణ జరుపుతోందని, త్వరలోనే ప్రాథమిక నివేదిక వెలువడవచ్చని మంత్రి తెలిపారు.

ఈ ఘటన అనంతరం ఎయిర్ ఇండియా తమ పైలట్లకు డ్రగ్ స్క్రీనింగ్‌ను మరింత విస్తృతం చేసింది. మరోవైపు, అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో వినియోగిస్తున్న వేగవంతమైన లాలాజల ఆధారిత డ్రగ్ టెస్టింగ్ పద్ధతులను పరిగణనలోకి తీసుకోవాలని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ డీజీసీఏను కోరింది.

కుల గణన ప్రశ్నావళి రద్దు చేయండి

నేషనల్ బ్యూరో, మనసులో మాట:



రాబోయే జనాభా లెక్కల్లో కుల సమాచారాన్ని సేకరిస్తున్న పద్ధతిపై కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రశ్నావళి తప్పుదోవ పట్టించేలా ఉందని, దానిని వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి సంయుక్తంగా లేఖ రాశారు. కుల గణన కోసం ప్రస్తుతం రూపొందించిన ప్రశ్నావళిని రద్దు చేసి, వెరిఫై చేసిన కులాల జాబితా ఆధారంగా కొత్త కొశ్చనీర్‌ను రూపొందించాలని కోరారు. మంగళవారం మోడీకి రాసిన లేఖలో, ప్రస్తుత ఓపెన్‌ఎండెడ్ విధానం వల్ల ప్రజలు తమ కులం, ఉపకులం లేదా స్థానికంగా వాడే పేరును చెప్పడం ద్వారా ఒకే కులం అనేక పేర్లతో విడివిడిగా నమోదయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. దీంతో ఆయా వర్గాల సంఖ్య వాస్తవానికి మించి కనిపించడంతో పాటు, సేకరించిన డేటాను విశ్లేషించడం, సామాజిక న్యాయ విధానాల రూపకల్పనలో ఉపయోగించడం కష్టమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కచ్చితమైన కుల గణాంకాలు లేకుండా సామాజిక న్యాయ విధానాలను సమర్థవంతంగా అమలు చేయలేమని ఖర్గే, రాహుల్ అన్నారు. ఒక సమాజం జనాభా తప్పుగా నమోదైతే, ఆ వర్గం సామాజిక, ఆర్థిక పరిస్థితిని కూడా తప్పుగా అంచనా వేసే అవకాశం ఉంటుందని, దీనివల్ల వెనుకబడిన, అత్యంత వెనుకబడిన(ఓబీసీ, ఈబీసీ), ఇతర అణగారిన వర్గాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తప్పుల తడకగా మారే ఈ డేటా వల్ల భవిష్యత్తులో సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు దెబ్బతింటాయని, అందుకే నూతన పద్ధతిలో కుల గణన చేపట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

'ఆ సరస్సు పేరు మారుస్తాం'.. కెనడాతో ట్రంప్ మరో చిచ్చు

ఇంటర్నేషనల్, మనసులో మాట

కెనడాతో వాణిజ్య విభేదాలు కొనసాగుతున్న వేళ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ట్రూత్ సోషల్' వేదికగా కీలక పోస్ట్ పెట్టారు. కెనడా, అమెరికాలతో సరిహద్దు పంచుకుంటున్న 'లేక్ ఆంటారియో' పేరును 'లేక్ అమెరికా'గా మార్చే ప్రతిపాదనను సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. తాము ఇకపై ఆంటారియోతో పెద్దగా వాణిజ్యం చేయాలనుకోవడం లేదని పేర్కొన్నారు. ఒకవేళ అగ్రరాజ్యం తమపై సుంకాలను విధిస్తే.. ఆ దేశానికి విద్యుత్తు సరఫరాను నిలిపేస్తామని, కీలక ఖనిజాల ఎగుమతిని ఆపేస్తామని ఆంటారియో ప్రభుత్వాధినేత డగ్ ఫోర్డ్ హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది.

మరో పోస్టులో కెనడా ప్రధాని మార్క్ కార్నీ, డగ్ ఫోర్డ్‌లపై ట్రంప్ విరుచుకుపడ్డారు. "డగ్ ఫోర్డ్ గొప్పలకు పోతున్నారు. దశాబ్దాలుగా కెనడాకు అమెరికా అండగా నిలిచింది. కానీ ఇకపై అలా జరగదు. మేం లేకపోతే కెనడా మనుగడ సాగించలేదు. ఆ దేశంతో పోలిస్తే అమెరికా సంపన్నమైన, శక్తిమంతమైన దేశం. ఆ దేశానికి అవసరమయ్యే విద్యుత్, చమురు, గ్యాస్‌లో ఎక్కువ భాగం అమెరికా మీదుగానే రవాణా అవుతాయి. కెనడాలో నిరుద్యోగిత రేటు వేగంగా పెరుగుతోంది. వారి వ్యాపారాలు మా దేశానికి తరలివస్తున్నాయి. ఇదంతా మార్క్ కార్నీ, డగ్ ఫోర్డ్ విఫల విధానాలు, అసమర్థ నాయకత్వం వల్లే జరుగుతోంది" అని పేర్కొన్నారు.

అమెరికా 'మాలిస్' రేంజే వేరు..!

ఆధునిక యుద్ధ వ్యూహాలపై పదునుపెడుతోన్న అమెరికా తాజాగా సరికొత్త ఆయుధాన్ని సిద్ధం చేసింది. సుదూరం నుంచే శత్రు ముప్పును ఛేదించేలా సరికొత్త ఎయిర్‌టుఎయిర్ క్షిపణిని యూఎస్ నేవీ ఆవిష్కరించింది. 'మాలిస్'గా పిలిచే ఈ దీర్ఘశ్రేణి క్షిపణి వందల కిలోమీటర్ల దూరం నుంచే విమానాలను కూల్చగలదని అగ్రరాజ్యం చెబుతోంది. ఇంతకీ ఏంటీ క్షిపణి..? దీని ప్రత్యేకతలేంటీ..?

మాలిస్.. 'రేంజ్' వేరు..

మాలిస్ క్షిపణి సాంకేతిక పేరు AIM 424 LRAAM. రేథియాన్ సంస్థతో కలిసి అమెరికా నౌకాదళం ఈ అత్యాధునిక ఎయిర్‌టుఎయిర్ క్షిపణిని అభివృద్ధి చేసింది. పొడవు 4.11 మీటర్లు.. 680 కిలోల బరువుండే ఈ క్షిపణిలో సాలిడ్ ప్రొపెల్లెంట్ రాకెట్ మోటార్ ప్రొపల్షన్ అమర్చారు. దీని సాంకేతికతను యూఎస్ నేవీ పూర్తిగా బయటపెట్టనప్పటికీ.. శత్రువు టార్గెట్‌ను గుర్తించిన వెంటనే.. దాన్ని కూల్చివేసేలా రూపొందించారు. 250 నాటికల్ మైళ్ల (463 కిలోమీటర్ల) దూరంలో ఉండే లక్ష్యాలను ఇది ఛేదించగలదు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

చైనా ఉపాధ్యక్షుడు హన్ జెంగ్‌తో అజిత్ దోవల్ భేటీ.. సరిహద్దు వివాదంపై చర్చ

నేషనల్ బ్యూరో (మనసులో మాట):



జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్నారు. మంగళవారం ఆయన చైనా ఉపాధ్యక్షుడు హన్ జెంగ్‌తో భేటీ అయ్యారు. ఇండియాచైనా మధ్య నేటి నుంచి 25వ ప్రత్యేక ప్రతినిధుల భేటీ జరగనుంది. చైనా విదేశాంగ మంత్రి, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా సెంట్రల్ కమిటీ సభ్యుడు వాంగ్ యి ఆహ్వానం మేరకు అజిత్ దోవల్ అక్కడ పర్యటిస్తున్నారు. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదంపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఇందుకోసం అజిత్ దోవల్ సోమవారం చైనా చేరుకున్నారు. మంగళవారం నుంచి చైనాకు చెందిన వివిధ ప్రజా ప్రతినిధులతో భేటీ కానున్నారు. దీనిలో భాగంగా చైనా ఉపాధ్యక్షుడు హన్ జెంగ్‌తో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య శాంతి నెలకొల్పే అంశాలతోపాటు, సరిహద్దు వివాదంపై కూడా చర్చలు జరిపారు. సరిహద్దులో వివాదాలు, ఉద్రిక్త పరిస్థితులు నెలకొనకుండా చూడటమే లక్ష్యం గా ఈ భేటీ జరిగింది.అలాగే, ఆర్థిక, రాజకీయ అంశాలతోపాటు ఇతర ద్వైపాక్షిక అంశాలపై కూడా చర్చించారు. అనంతరం వాంగ్ యితో కూడా చర్చిస్తారు. రెండు దేశాల మధ్య సరిహద్దు వివాదంపై 2003 నుంచి ప్రత్యేక ప్రతినిధుల సమావేశాలు జరుగుతున్నాయి. ఇండియాచైనా మధ్య 3,488 కిలోమీటర్ల మేర సరిహద్దు సమస్య నెలకొంది. దీంతో ఉద్రిక్త, ఘర్షణ వాతావరణం నెలకొంది. పలుసార్లు రెండు దేశాల మధ్య సరిహద్దులో జరిగిన ఘర్షణల్లో సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అందుకే, సరిహద్దులో శాంతి నెలకొనాలని ఇండియా, చైనా భావిస్తున్నాయి.మరోవైపు వచ్చే నెలలో ఇండియాలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరుకానున్నారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఈ సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా జిన్‌పింగ్.. భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యే అవకాశాలున్నాయి.

ఇరాన్‌పై అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలు విధించిన అమెరికా..

ఎదుర్కొనేందుకు సిద్ధమన్న టెహ్రాన్

నేషనల్ బ్యూరో (మనసులో మాట):



ఇరాన్‌పై మొన్నటి వరకు భౌతిక దాడులకు పాల్పడిన అమెరికా ఇప్పుడు రూటు మార్చింది. సరికొత్త ఆంక్షల పేరుతో టెహ్రాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ఇరాన్‌పై చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను ప్రకటించారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌క్యాస్ట్' పేరుతో ఈ కొత్త ఆంక్షల ప్యాకేజీని ప్రకటించారు. ఇరాన్ ఆర్థిక మూలాలను పూర్తిగా దెబ్బతీయడమే లక్ష్యం గా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. టెహ్రాన్‌పై ఇది ఒక 'ఆర్థిక డిడే' లాంటిదని హెచ్చరించారు. డిజిటల్ ఆస్తులు, టెక్నాలజీ, బంగారం, విమానయానం, నౌకా రవాణా వంటి కీలక రంగాలను ఈ ఆంక్షల పరిధిలోకి తీసుకొచ్చారు. ఇరాన్‌తో వ్యాపారం కొనసాగించే ఇతర దేశాలు, సంస్థలపై కూడా ద్వితీయ స్థాయి ఆంక్షలు విధించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.దీంతో పాటు ఇరాన్ చమురు ఆదాయం, ఆయుధాల సేకరణ, సైబర్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న 60కి పైగా వ్యక్తులు, కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్షలు విధించారు. ఇరాన్‌తో ఆర్థిక పోరులో ఇది చివరి అంకమని అమెరికా ప్రకటించింది. ఇరాన్‌తో సంబంధాలు తెంచుకోవాలని ప్రపంచ దేశాల నాయకులను కోరారు. మీరు మా వైపు ఉంటారా లేక మాకు వ్యతిరేకంగా ఉంటారా'' అని అల్టిమేటం జారీ చేశారు. ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ఇస్తున్న సుమారు 60 సంస్థలు, విదేశీ నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. సహకరించే ఇతర దేశాలకూ ఆంక్షల భయం ఉంటుందని తెలిపారు. ఇరాన్‌తో ఆర్థికంగా భాగస్వామ్యం వహించే ఏ దేశమైనా ఏకాకిగా మిగిలిపోతుందని బెసెంట్ తెలిపారు. యూఎస్ ప్రకటనపై ఇటు ఇరాన్ ప్రభుత్వం కూడా ఘాటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కొవడానికి మా వద్ద రెండేండ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార దాడులు తప్పవని బదులిచ్చింది.ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదనీ జాదేహ్ మాట్లాడుతూ.. "అమెరికా ఆంక్షలను ఎదుర్కొనేందుకు మేం సర్వసన్నద్ధంగా ఉన్నాం. శత్రువులు మాపై ఆర్థిక ఉగ్రవాద దాడికి పాల్పడాలని చూస్తున్నారు. కానీ, మా వద్ద కూడా తగిన సాధనాలు ఉన్నాయి. ఇకపై మాది కేవలం రక్షణే కాదు, శత్రువులు మా దాడి కోసం ఎదురుచూడాలి" అని హెచ్చరించారు. అమెరికా ఆంక్షలను చైనా, రష్యా అంగీకరించలేదని, ఇతర దేశాలు కూడా ప్రతిఘటిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయ్ మరింత ఘాటుగా స్పందించారు. అమెరికాకు సహకరించే ఏ దేశమైనా 'భూకంపం లాంటి' ప్రతీకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పొరుగు దేశాలు సహకరిస్తే పర్షియన్ గల్ఫ్ లేదా హార్మూజ్ జలసంధి నుంచి చుక్క నూనె కూడా బయటకు వెళ్లనివ్వబోమని తేల్చి చెప్పారు. కాగా, ఇరాన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాలపై ప్రభావం చూపుతున్నది. పెరిగిన చమురు ధరలు జీవన వ్యయంపై ఆందోళనలను పెంచాయి. పెట్రోల్,డీజిల్ ధరలు ఏడాది క్రితం కంటే చాలా ఎక్కువగా ఉండంతో అమెరికాతో పాటు అన్ని దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. మరో వైపు ఇరాన్‌పై ఆంక్షలను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు స్వాగతించారు.

463కి.మీల దూరం నుంచే కూల్చేస్తుంది.. అమెరికా 'మాలిస్' రేంజే వేరు..!



నేషనల్ బ్యూరో (మనసులో మాట):

ఆధునిక యుద్ధ వ్యూహాలపై పదునుపెడుతోన్న అమెరికా తాజాగా సరికొత్త ఆయుధాన్ని సిద్ధం చేసింది. సుదూరం నుంచే శత్రు ముప్పును ఛేదించేలా సరికొత్త ఎయిర్‌టుఎయిర్ క్షిపణిని యూఎస్ నేవీ ఆవిష్కరించింది. 'మాలిస్ 'గా పిలిచే ఈ దీర్ఘశ్రేణి క్షిపణి వందల కిలోమీటర్ల దూరం నుంచే విమానాలను కూల్చగలదని అగ్రరాజ్యం చెబుతోంది. ఇంతకీ ఏంటీ క్షిపణి..? దీని ప్రత్యేకతలేంటీ..?

మాలిస్.. 'రేంజ్' వేరు..

మాలిస్ క్షిపణి సాంకేతిక పేరు AIM424 LRAAM. రేథియాన్ సంస్థతో కలిసి అమెరికా నౌకాదళం అత్యాధునిక ఎయిర్‌టుఎయిర్ క్షిపణిని అభివృద్ధి చేసింది. పొడవు 4.11 మీటర్లు.. 680 కిలోల బరువుండే ఈ క్షిపణిలో సాలిడ్ ప్రొపెల్లెంట్ రాకెట్ మోటార్ ప్రొపల్షన్ అమర్చారు. దీని సాంకేతికతను యూఎస్ నేవీ పూర్తిగా బయటపెట్టనప్పటికీ.. శత్రువు టార్గెట్‌ను గుర్తించిన వెంటనే.. దాన్ని కూల్చివేసేలా రూపొందించారు. 250 నాటికల్ మైళ్ల (463 కిలోమీటర్ల) దూరంలో ఉండే లక్ష్యాలను ఇది ఛేదించగలదు. గగనతల లక్ష్యాలను టార్గెట్ చేసే క్షిపణిల్లో ఇదే ఇప్పటివరకు అత్యంత లాంగ్ రేంజ్ మిసైల్. దీంతో అమెరికా యుద్ధ విమానాలు లక్ష్యాలకు చేరువగా వెళ్లాల్సిన పని ఉండదు. అప్పుడు యుద్ధ క్షేత్రంలో అగ్రరాజ్యం వైపు తక్కువ నష్టం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

ఏ యుద్ధ విమానాల్లో వాడుతారు?

ఏఐఎం424 క్షిపణిని ప్రధానంగా ఎఫ్35సీ యుద్ధ విమానాల కోసం డిజైన్ చేశారు. దీంతో పాటు F/A18E/F సూపర్ హార్నెట్ ఫైటర్ జెట్లలోనూ వీటిని అమర్చేందుకు కూడా పరీక్షలు జరుపుతున్నారు. ఇటీవల జరిగిన టెస్ట్ ఈవెంట్‌లో ఈ క్షిపణులను యుద్ధ విమానాలకు అమర్చిన ఫొటోలను అమెరికా నేవీ విడుదల చేసింది.

టార్గెట్స్ ఇవే..

శత్రుదేశ యుద్ధ విమానాలు, దీర్ఘశ్రేణి బాంబర్లు, గగనతల నియంత్రణ విమానాలు, ఇంటెలిజెన్స్, నిఘా, గూఢచర్య విమానాలు, ఏరియల్ రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను ఈ క్షిపణులు లక్ష్యంగా చేసుకుంటాయని అగ్రరాజ్యం వెల్లడించింది. ప్రస్తుతానికి ఈ క్షిపణిని నేవీ ఆవిష్కరించినా.. వాటిని ఎప్పుడు, ఎక్కడ వినియోగిస్తారన్న వివరాలను మాత్రం అమెరికా బయటపెట్టలేదు.

'వేల మైళ్ల'పై చైనా గురి..

మరోవైపు, చైనా కూడా ఇలాంటి దీర్ఘశ్రేణి క్షిపణులపై దృష్టి పెట్టింది. వేల మైళ్ల దూరంలో ఉన్న గగనతల లక్ష్యాలను ఛేదించే హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్స్‌ను తయారుచేస్తున్నట్లు సమాచారం. ఈ క్షిపణులు దాదాపు 2414 కిలోమీటర్ల ప్రయాణించగలవని అంచనా. అంటే.. చైనా నుంచి అమెరికా గగనతలాన్ని లక్ష్యంగా చేసుకోవచ్చని సమాచారం. అయితే, ఈ క్షిపణికి సంబంధించిన వివరాలు ఇంకా బయటకు రాలేదు. ప్రస్తుతం బీజింగ్ వద్ద కనీసం 3150 బాలిస్టిక్ క్షిపణులు, 300 గ్రౌండ్ క్రూజ్ మిసైళ్లు ఉన్నాయని అంచనా.

దిల్లీలో 2,300 దాటిన స్వైన్‌ఫ్లూ కేసులు.. అత్యవసర సమావేశానికి సీఎం పిలుపు

నేషనల్ బ్యూరో (మనసులో మాట):



దేశ రాజధాని దిల్లీలో స్వైన్‌ఫ్లూ (H1N1) కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. తాజాగా ఈ సంఖ్య 2,300 దాటింది. ఈ ఏడాది దిల్లీలో ఇప్పటివరకు దాదాపు మూడు వేల ఇన్‌ఫ్లుయెంజా కేసులు నమోదయ్యాయని.. వాటిలో 2,308 హెచ్1ఎన్1 కేసులు ఉన్నాయని దిల్లీ వైద్యశాఖ మంత్రి పంకజ్ కుమార్ సింగ్ వెల్లడించారు. ఇన్‌ఫ్లుయెంజా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో.. ముఖ్యమంత్రి రేఖా గుప్తా అత్యవసర సమీక్షా సమావేశానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.''పరిస్థితి అదుపులో ఉంది. తగినంత మంది వైద్యులు, సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయి. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రతి ఆసుపత్రిలో ఐసొలేషన్ వార్డులను ఏర్పాటు చేశాం. తమకు బెడ్ కేటాయించడం లేదని ఏ రోగి అయినా ఫిర్యాదు చేస్తే.. ఆ ఆసుపత్రిపై చర్యలు తీసుకుంటాం'' అని మంత్రి పంకజ్ కుమార్ సింగ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతానికి కొత్తరకం స్వైన్‌ఫ్లూ వైరస్‌నేమీ గుర్తించలేదని, ఆ విషయంలో ఆందోళన చెందాల్సిన పని లేదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ఇప్పటికే ప్రకటించింది.


హెచ్-1బీ, ఓపీటీపై కొత్త ఫీజులు!.. విద్యార్థులు, యువతకు షాక్



న్యూయార్క్ (మనసులో మాట):

అమెరికాలో చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని భావించేవారికి ఆ దేశం గట్టి షాక్ ఇవ్వబోతున్నది. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే H1B and పై భారీగా ఫీజులు విధించగా.. ఇప్పుడు వాటిని మరింత పెంచే అవకాశం ఉందని తెలుస్తున్నది. యూఎస్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ విభాగం ఇందుకు సంబంధించిన చర్యలను ప్రారంభించిందని న్యూయార్క్‌కు చెందిన ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ తెలిపింది. కొత్త ఫీజుల వల్ల ఎక్కువగా భారతీయ విద్యార్థులే ఇబ్బంది పడుతారు. ఎందుకంటే యూఎస్‌సీఐఎస్ నివేదిక ప్రకారం హెచ్ 1బీ వీసా పొందుతున్న వారిలో ఎక్కువగా భారతీయులే ఉన్నారు.గతేడాది ఈ వీసా పొందిన వారిలో 71 శాతం భారతీయులే కావడం గమనార్హం. అలాగే 3 లక్షల మంది భారతీయ విద్యార్థులు గతేడాది ఓపీటీ ద్వారా అమెరికాలో ఉపాధి పొందారు. ఈ ప్రక్రియపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన అనంతరం ఫీజులు ఖరారు చేసే అవకాశాలున్నాయి. ఒకవేళ ఈ సారి ఫీజులు ఎక్కువ మొత్తంలో పెంచితే భారత విద్యార్థులు అమెరికాలో చదువుకుంటూ తాత్కాలిక ఉద్యోగాలు చేయడం కష్టతరం అవుతుంది.

బస్సు మిస్ అయితే ఏం చేస్తారు?.. CBSE రీ-ఎవాల్యూయేషన్‌పై సుప్రీం




నేషనల్ బ్యూరో (మనసులో మాట):

సీబీఎస్ఈ పునఃసమీక్షపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 12వ తరగతి జవాబు పత్రాల పునఃసమీక్ష కోసం సీబీఎస్ఈ పోర్టల్‌ను మళ్లీ అందుబాటులోకి తెచ్చేలా ఆదేశాలివ్వాలంటూ వేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. దీనికోసం ఇప్పటికే విద్యార్థులకు నిర్ణీతకాలం పాటు అవకాశం కల్పించినట్లు తెలిపింది. మళ్లీ దానిని తిరిగి తెరవడం వల్ల మొత్తం పరీక్ష ప్రవేశల ప్రక్రియపై ప్రభావం పడొచ్చని పేర్కొంది. నిర్ణీత గడువులోగా వేలమంది విద్యార్థులు దరఖాస్తులు సమర్పించినప్పుడు.. ఆ సమయంలో అప్లై చేసుకోనివారికి మరో అవకాశం ఎందుకు ఇవ్వాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. బస్సు ఉన్నప్పుడు ఎక్కకుండా..దానిని మిస్ చేసుకుంటే ఎవరు మాత్రం ఏం చేస్తారని అన్నారు. ఇలాంటి కేసులు ప్రతి ఏటా వస్తుంటాయని.. గతేడాది కూడా తాము ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోలేదని పేర్కొన్నారు.తమ సీబీఎస్ఈ మార్కులకు సంబంధించి ఇంకా సమస్యలు ఎదుర్కొంటున్నామని కొందరు విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. 12వ తరగతి జవాబు పత్రాల పునఃసమీక్ష కోసం సీబీఎస్ఈ పోర్టల్‌ను మళ్లీ అందుబాటులోకి తెచ్చేలా ఆదేశాలివ్వాలని కోరారు. కాగా.. ఇప్పటికే ఈ పోర్టల్ ద్వారా సుమారు 1.68 లక్షల మంది విద్యార్థులు రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారని కేంద్రం న్యాయస్థానానికి వెల్లడించింది. CBSE మార్కులు ప్రవేశ పరీక్షలు, కళాశాల ప్రవేశాలతో ముడిపడి ఉన్నందున, ఈ దశలో విండోను తిరిగి తెరవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది.

ఉత్తర ప్రదేశ్‌లో కూడా ఉచిత బస్సు సర్వీస్.. కానీ, వారికి మాత్రమే.. క్యాబినెట్ ఆమోదం

నేషనల్ బ్యూరో (మనసులో మాట):



తెలంగాణ, ఏపీ, కర్ణాటకలలో అమలవుతున్న మహిళలకు ఉచిత బస్సు స్కీం ఇప్పుడు ఉత్తర ప్రదేశ్‌లోనూ అమలులోకి రానుంది. ఈ మేరకు ఉత్తర ప్రభుత్వ క్యాబినెట్ ఈ పథకానికి మంగళవారం ఆమోదం తెలిపింది. అయితే, ఇది 60 సంవత్సరాలు దాటిన మహిళలకు మాత్రమే. లోకమాత అహిల్యాబాయ్ మాతృశక్తి యోజన పేరుతో ఈ పథకాన్ని అమలు చేయాలని యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం నిర్ణయించింది.ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్నట్లు అందరు మహిళలకు కాకుండా.. 60 సంవత్సరాలు దాటిన మహిళలకు మాత్రమే ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించనున్నారు. ఈ పథకం జీవితాంతం వర్తిస్తుంది. ఉత్తర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (యూపీఎస్ఆర్టీసీ) బస్సులలో ఈ పథకం అమలవుతుంది. ఈ విషయాన్ని యూపీ రవాణా శాఖ మంత్రి దయాశంకర్ సింగ్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ బస్సుల్లో ఈ పథకం అమలవుతుందన్నారు.ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రాష్ట్రంలోని కోటి మందికిపైగా మహిళలకు దీని ద్వారా ప్రయోజనం చేకూరనుంది. అర్హులైన మహిళలు వోటర్ ఐడీ, ఆధార్ సహా వయసును సూచించే ఇతర ప్రభుత్వ, అధికార గుర్తింపు కార్డులను చూపించి ఈ పథకాన్ని పొందవచ్చు. ఈ పథకాన్ని రక్షా బంధన్ సందర్భంగా రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న కానుకగా ప్రభుత్వం అభివర్ణించింది. వృద్ధులకు ప్రయాణ ఖర్చుల భారం పడకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.మరోవైపు గంగా ఎక్స్‌ప్రెస్ వేను యూపీలోని హరిద్వార్ వరకు పొడిగించేందుకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.10,761 కోట్లు ఖర్చు కానున్నాయి. దీని ద్వారా బిజ్నూర్ నుంచి హరిద్వార్‌కు రవాణా మెరుగవుతుంది.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

మళ్లీ చైనా పెట్టుబడులు!



న్యూఢిల్లీ (మనసులో మాట):

గత కొన్నేండ్లుగా భారత్‌లోకి ఆగిన చైనా ఆధారిత పెట్టుబడులు మళ్లీ మొదలవుతున్నాయి. సరిహద్దుల్లో గల్వాన్ వద్ద ఇరు దేశాల సైనికుల కొట్లాట, చైనా దుశ్చర్యను ఖండిస్తూ 2020 ఏప్రిల్‌లో దేశంలోకి డ్రాగన్ పెట్టుబడులకు కేంద్రం నో ఎంట్రీ బోర్డు పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మార్చిలో మోదీ సర్కార్ ఈ వైఖరిలో కొంత మెత్తబడింది. ఇందుకు సంబంధించి దాదాపు ఆరేండ్లుగా అనుసరించిన కఠిన విధానాన్ని సడలించింది.ఇలా జరిగిన కేవలం 3 నెలల వ్యవధిలోనే సుమారు రూ.5,000 కోట్ల విదేశీ పెట్టుబడులు మారిన నిబంధనలకు అనుగుణంగా దేశంలోకి రావడం గమనార్హం. మరోవైపు వచ్చే నెలలో భారత్‌లో బ్రిక్స్ దేశాల సదస్సు జరుగనున్న క్రమంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సోమవారం బీజింగ్‌కు వెళ్లారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో సరిహద్దు చర్చలు, బ్రిక్స్ సమావేశాలకు ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ వచ్చే వీలుండటంతో చేపట్టాల్సిన సన్నాహాలపై మాట్లాడనున్నారు. ఈ నేపథ్యంలో భారత్‌లోకి చైనా పెట్టుబడుల వార్తలు ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి.నిజానికి 2024 ద్వితీయార్ధం నుంచే భారత్‌చైనా మధ్య నేరుగా విమాన రాకపోకలు మొదలయ్యాయి. వ్యాపార నిమిత్తం ప్రయాణాలు, సరిహద్దు వాణిజ్యం, దౌత్యపరమైన సంబంధాలు బలోపేతమయ్యాయి. ఈ క్రమంలో వాంగ్ యీతో భారత విదేశాంగ మంత్రి ఎస్ జయశంకర్ ఇటీవల రాజకీయపరంగానేగాక మార్కెటింగ్ అనుమతులు, ఎగుమతులుదిగుమతులు, వాణిజ్య లోటు గురించి చర్చలు కూడా జరిపారు. దీంతో ఇక భారత్‌లోకి చైనా పెట్టుబడుల ప్రవాహం పుంజుకోవచ్చన్న అంచనాలు ఇప్పుడు గట్టిగానే వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో పెరిగే చైనా పెట్టుబడులు.. స్వదేశీ ఉత్పాదకతను దెబ్బతీయవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇది మేక్ ఇన్ ఇండియాకు గట్టి దెబ్బేనన్న వాదనలూ లేకపోలేదు.

విమాన సేవలు 32%ప్రియం

దిల్లీ (మనసులో మాట):

విమాన ప్రయాణికుల సేవల ధరలు 2025 జూన్ త్రైమాసికంతో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్ జూన్‌లో 32% పెరిగాయి. ప్రధానమైన 7 రకాల సేవల్లో అత్యధిక పెరుగుదల ఈ విభాగానిదే కావడం గమనార్హం. సోమవారం కేంద్రం విడుదల చేసిన సేవల తయారీ ధరల సూచీ (పీపీఐ) గణాంకాల ప్రకారం.విమాన ప్రయాణికుల సేవల ధరల సూచీ 31.94% పెరిగింది. అంతక్రితం త్రైమాసిక ద్రవ్యోల్బణ గణాంకాలు ఈ రంగానికి లేవు. రైల్వే ప్రయాణికుల సేవల ధరల సూచీ వార్షికంగా 3.5% పెరిగింది. మార్చి త్రైమాసికంలోనూ ఇంతే వృద్ధి కనిపించింది. బ్యాంకింగ్ సేవల ధర సూచీ 3.35%, సెక్యూరిటీ లావాదేవీ సేవల ధరల సూచీ 1.32% తగ్గాయి. అంతక్రితం త్రైమాసికంలోనూ ఇవి వరుసగా 4.10%, 0.55% క్షీణతను ప్రదర్శించాయి. పెన్షన్ ఫండ్‌లు, బీమా, టెలికాం రంగాలు వరుసగా 5.2%, 0.98%, 0.72% చొప్పున ద్రవ్యోల్బణాన్ని నమోదు చేశాయి. మార్చి త్రైమాసికంలో వీటిలో వరుసగా 0.76%, 0.68%, 0.99% మేర మార్పులు కనిపించాయి. సేవల పీపీఐలో ప్రభుత్వం మరిన్ని సేవలను జత చేయనుంది. వచ్చే అయిదేళ్లలో టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణ గణాంకాలను దశలవారీగా నిలిపేసేందుకు జూన్‌లో వస్తువులు, సేవలకు తొలి పీపీఐ గణాంకాలతో కేంద్రం ముందుకొచ్చింది.

తులం రూ.1.64 లక్షలు..

నేషనల్ బ్యూరో (మనసులో మాట):

బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. గత కొన్ని రోజులుగా పుంజుకుంటు వచ్చిన పుత్తడి సోమవారం ఐదు నెలల గరిష్ఠ స్థాయిని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పెరుగడంతోపాటు అమెరికాఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు రోజురోజుకూ ముదురుతుండటంతో మదుపర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన గోల్డ్ వైపు మళ్లించడంతో వీటి ధరలు పుంజుకుంటున్నాయి. అంతర్జాతీయ పరిణామాలతోపాటు దేశీయంగా పండుగ సీజన్ కూడా ప్రారంభంకావడంతో అమ్మకాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల గోల్డ్ ధర రూ.1.64 లక్షలు దాటింది. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి 99.9 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.900 ఎగబాకి రూ.1,64,400 పలికింది. గత వారంలో రూ.1,63,500గా ఉన్నది. ఈ విషయాన్ని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. మార్చి 9న నమోదైన రూ.1,64,300 తర్వాత ఇదే గరిష్ఠ స్థాయి కావడం విశేషం.

వెండి మరో రూ.3,500

బంగారంతోపాటు వెండి ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతోపాటు రిటైల్ విక్రయాలు అధికమవడంతో కిలో వెండి రూ.2.53 లక్షలు దాటింది. గతవారం ముగింపుతో పోలిస్తే రూ.,3500 ఎగబాకి రూ.2,53,500 పలికింది. వరుసగా మూడు రోజులుగా వెండి రూ.10 వేలకు పైగా ఎగబాకినట్టు అయింది. అలాగే ఏప్రిల్ 17న నమోదైన రూ.2.53 లక్షల తర్వాత ఇదే గరిష్ఠ స్థాయి. డాలర్ బలహీనపడటంతో ధరలు పెరిగాయని కొటక్ సెక్యూరిటీస్ రీసర్చ్ హెడ్ కైనత్ చైనావాలా తెలిపారు. రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం, ద్రవ్యోల్బణ భయాలు కూడా ధరలు పెరుగడానికి కారణాలన్నారు. గోల్డ్ ధర 42.45 డాలర్లు లేదా ఒక్క శాతం ఎగబాకి 4,646.54 డాలర్లకు చేరుకోగా, వెండి 69 డాలర్ల వద్ద ఉన్నది.



భారత్,అమెరికా రక్షణ ఒప్పందాలు మరింత బలోపేతం

హైదరాబాద్ (మనసులో మాట):

భారత్, అమెరికా దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ, పారిశ్రామిక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతోందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్ లిమిటెడ్ (టీఎల్ఎంఏఎల్) ప్లాంటును ఆయన సందర్శించారు. భారత వైమానిక దళానికి అవసరమైన సుమారు 80 మధ్య శ్రేణి ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంటీఏ) కొనుగోలుకు సంబంధించిన రూ. వేల కోట్ల టెండర్ రేసులో లాక్‌హీడ్ మార్టిన్ నిలిచిన నేపథ్యంలో, ఈ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్లాంట్‌లో తయారవుతున్న సీ130జేసూపర్ హెర్క్యులస్ విమాన తోక భాగాల (ఎంపైనేజ్) ఉత్పత్తి విభాగాన్ని గోర్ పరిశీలించి, మాట్లాడారు. అమెరికా, భారత్ రక్షణ దళాలు ఉపయోగిస్తున్న సీ130జే విమాన కీలక నిర్మాణ భాగాలను భారతీయ ఇంజినీర్లు, కార్మికులు ఇక్కడే తయారు చేయడం.. రెండు దేశాల రక్షణ సహకారానికి బలమైన నిదర్శనమని ప్రశంసించారు. ‘ఈ భాగస్వామ్యం అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో కూడిన ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది. సురక్షితమైన ఇండోపసిఫిక్ ప్రాంతం కోసం రెండు దేశాల భాగస్వామ్యం ఎంతో కీలకమ’ని అన్నారు.

2010లో ప్రారంభం

టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏసీఎల్), లాక్‌హీడ్ మార్టిన్ సంయుక్త భాగస్వామ్య సంస్థ 2010లో ప్రారంభమైంది. అమెరికాలో తయారయ్యే సీ130జే విమానాలకు తోగ భాగాలను ఈ సంస్థ సరఫరా చేస్తోంది. ప్రస్తుతం భారత వైమానిక దళం వద్ద సీ 130జే రవాణా విమానాలు 12 అందుబాటులో ఉన్నాయి. భారత వైమానిక దళం పాత రవాణా విమానాల స్థానంలో దాదాపు 80 కొత్త ఎంటీఏలను కొనుగోలు చేయనుంది. ఈ కాంట్రాక్టు కోసం లాక్‌హీడ్ మార్టిన్‌కు చెందిన సీ130జేతో పాటు, బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయెర్ డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ సి390 మిలీనియం, ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్‌కు చెందిన ఎ400ఎమ్ విమానాలు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి. ఈ భారీ ఆర్డర్ దక్కించుకునేందుకు తాము సన్నద్ధంగా ఉన్నామని, ఉత్పత్తిని వేగంగా పెంచేందుకు హైదరాబాద్ ప్లాంట్ అనుకూలంగా ఉందని టాటాలాక్‌హీడ్ సంస్థలు పేర్కొన్నాయి.



త్వరలోనే ఎంఆర్ఓ సేవలు

విమానాల మరమ్మతు, నిర్వహణ సేవలకు సంబంధించిన (ఎంఆర్ఓ) కేంద్రాన్ని డిసెంబరు నాటికి అందుబాటులోకి తెస్తామని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏసీఎల్) సీఈఓ, ఎండీ సుకరన్ సింగ్ వెల్లడించారు. 2027 ఏప్రిల్ నాటికి సర్వీసింగ్ కోసం తొలి విమానం ఈ కేంద్రానికి వస్తుందని వివరించారు. లాక్‌హీడ్ మార్టిన్ ఎయిర్ మొబిలిటీ అండ్ మారిటైమ్ మిషన్స్ వైస్ ప్రెసిడెంట్ త్రిష్ పేగన్ మాట్లాడుతూ.. మార్కెట్లోకి కొత్తగా వచ్చినవారు తమ సాంకేతికతకు నకళ్లు తయారు చేయాలని చూస్తున్నారని.. దశాబ్దాల కాలంగా తాము సాధించిన ఫలితాలు, నైపుణ్యం తమ సొంతం అని వ్యాఖ్యానించారు.

నష్టాల్లో స్టాక్ మార్కెట్లు సెన్సెక్స్ 171, నిఫ్టీ 33 పాయింట్ల పతనం



ముంబై (మనసులో మాట):

దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు తోడు క్రూడాయిల్ తగ్గుముఖం పట్టినప్పటికీ మదుపర్లను అమ్మకాలవైపు నడిపించాయి. అమెరికాఇరాన్ దేశాల మధ్య మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటుండటం పెట్టుబడిదారుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరికి 171.72 పాయింట్ల నష్టంతో 77,369.11 వద్ద స్థిరపడింది.మరో సూచీ నిఫ్టీ సైతం 32.95 పాయింట్లు కోల్పోయి 24,219.05 వద్ద నిలిచింది. సూచీల్లో అదానీపోర్ట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, టీసీఎస్ షేర్లు నష్టపోగా..టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యునిలీవర్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర 1.68 శాతం తగ్గి 92.80 డాలర్లకు పడిపోయింది. ఆసియా మార్కెట్లు బలహీనంగా ట్రేడయ్యాయని, దీంతో బ్యాంకింగ్, ఆర్థిక రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడం సెంటిమెంట్‌ను నీరుగార్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి.

తిరుపతి ఎయిర్‌పోర్ట్ ప్రైవేట్‌పరం!

న్యూఢిల్లీ (మనసులో మాట):

తిరుపతి విమానాశ్రయం ప్రైవేట్‌పరం కాబోతున్నది. వారణాసి సహా దేశంలోని మరో 10 ఎయిర్‌పోర్టులనూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థల చేతికి అప్పగించాలని యోచిస్తున్నది. ప్రభుత్వప్రైవేట్‌భాగస్వామ్యం (పీపీపీ) విధానం కింద 5 గ్రూపులుగా విభజించి మొత్తం 11 విమానాశ్రయాలను ప్రైవేటీకరించాలని మోదీ సర్కార్ చూస్తున్నది. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ప్రతిపాదించగా.. ఈ నెల 4న ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అనురాధా ఠాకూర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీపీపీ అప్రైజల్ కమిటీ ఇందుకు సూత్రప్రాయ ఆమోదం కూడా తెలిపిందని ఓ అధికారిక డాక్యుమెంట్ ప్రకారం తెలుస్తున్నది.

పెద్దవి.. చిన్నవి..

5 పెద్ద ఎయిర్‌పోర్టులు, 6 చిన్న ఎయిర్‌పోర్టులను ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తున్నారు. వీటిలో తిరుపతి, తిరుచిరాపల్లి ఎయిర్‌పోర్టులు ఒక గ్రూపుగా ఉండగా.. అమృత్‌సర్, కంగ్రాగగ్గల్ ఎయిర్‌పోర్టులు మరొక గ్రూపుగా ఉన్నాయి. అలాగే వారణాసి, గయా, ఖుషీనగర్ విమానాశ్రయాలను ఇంకో గ్రూపులో పెట్టారు. ఇక భువనేశ్వర్‌హుబ్బళ్లి, రాయ్‌పూర్‌జెరంగాబాద్ ఎయిర్‌పోర్టులు మిగతా రెండు గ్రూపులు. ఒక్కో గ్రూపును ఒక్కో బిడ్డర్‌కు అప్పగించే అవకాశాలున్నాయని సమాచారం. 50 ఏండ్ల రాయితీ కాల వ్యవధితో లీజుకు ఇవ్వనున్నారని డాక్యుమెంట్ ప్రకారం తెలుస్తున్నది.

ఇదీ సంగతి..

ఈ ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణకు రాయితీదారులు మొత్తం రూ.8,622 కోట్ల పెట్టుబడులు పెట్టవచ్చని అంచనా. ఇక ప్రైవేటీకరణ ప్రక్రియ మొదలైతే ప్రస్తుతం ఈ ఎయిర్‌పోర్టుల్లో పనిచేస్తున్న ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఉద్యోగుల నిర్వహణ బాధ్యతను తొలి ఏడాది ప్రభుత్వం, బిడ్ గెల్చుకున్న ప్రైవేట్ సంస్థలు సంయుక్తంగా చూసుకుంటాయి. ఆ తర్వాత ఉద్యోగుల్ని ఉంచాలా? తీసేయాలా? అన్నది ప్రైవేట్ సంస్థల ఇష్టానుసారమే. అయితే మూడేండ్లపాటు ఉద్యోగుల్లో 60 శాతం మందిని తప్పక పనిలో పెట్టుకోవాలన్న నిబంధన ఉన్నట్టు సమాచారం.

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ విస్తరణ

హైదరాబాద్, న్యూఢిల్లీ ఎయిర్‌పోర్టులను రూ.19,400 కోట్ల (2 బిలియన్ డాలర్లు) వ్యయంతో జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్ లిమిటెడ్ విస్తరించాలని భావిస్తున్నది. వచ్చే పదేండ్లలో




భారతీయ విమానయాన రంగం మరింత రద్దీగా మారబోతున్నదన్న అంచనాల నడుమ ఇది ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. కాగా, వచ్చే 57 ఏండ్లలో ఈ విస్తరణ పనులు పూర్తయ్యే వీలున్నదని, విమానాశ్రయాల సామర్థ్యం పెంపు, ఆధునికీకరణ, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని కంపెనీ ఆర్థిక, వ్యూహ రచన విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సౌరభ చావ్లా చెప్తున్నారు.కాగా, హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం విస్తరణకు రూ.13,800 కోట్లు ఖర్చు పెట్టనున్న జీఎమ్మార్.. న్యూఢిల్లీలోని విమానాశ్రయం విస్తరణకు రూ.5,600 కోట్లను పెట్టుబడిగా పెట్టనున్నది. ఇక విస్తరణ పనులు పూర్తయితే హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ ప్రయాణికుల వార్షిక సామర్థ్యం దాదాపు 8 కోట్లకు చేరగలదని అంచనా. ప్రస్తుతం 3.4 కోట్లుగానే ఉన్నది. రాబోయే 14 ఏండ్లలో భారతీయ విమాన ప్రయాణికుల రద్దీ 110 కోట్లకు చేరుతుందని అంచనా. ఇప్పుడున్న దానితో పోల్చితే ఇది 6 రెట్లు ఎక్కువ. దేశీయ విమానాశ్రయ నిర్వహణ రంగంలో అదానీ, జీఎమ్మార్ గ్రూపుల మధ్య గట్టి పోటీ నెలకొన్న విషయం తెలిసిందే.

టీసీఎస్ చేతికి పోర్షే అనుబంధ ఐటీ సంస్థ ఎంహెచ్‌పీ

దిల్లీ (మనసులో మాట):

దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), జర్మనీ విలాస కార్ల సంస్థ పోర్షే ఏజీ అనుబంధ ఐటీ సంస్థ ఎంహెచ్‌పీ మేనేజ్‌మెంట్ ఉండ్ ఐటీబెరాటుంగ్ జీఎంబీహెచ్ (ఎంహెచ్‌పీ)లో 100% వాటా కొనుగోలు చేయనున్నట్లు సోమవారం ప్రకటించింది. ఎంహెచ్‌పీ ఎంటర్‌ప్రైజ్ విలువ 320 మిలియన్ యూరోలు (దాదాపు రూ.3,574 కోట్లు). టీసీఎస్ పోర్షే మధ్య కుదిరిన 1.25 బిలియన్ యూరోల (దాదాపు రూ.14,000 కోట్ల) . అనుబంధ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నెదర్లాండ్స్ బీవీ ద్వారా ఈ కొనుగోలును పూర్తి చేయనున్నట్లు ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో టీసీఎస్ పేర్కొంది. ఎంహెచ్‌పీలో 100% ఈక్విటీ షేర్లను 320 మి.యూరోలకు కొనుగోలు చేయడానికి టీసీఎస్ నెదర్లాండ్స్ బీవీ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. యూరోపియన్ కమిషన్, జర్మనీ, రొమేనియా, నియంత్రణ సంస్థల అనుమతులకు లోబడి రాబోయే 34 నెలల్లో ఈ లావాదేవీ పూర్తి కానుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా పోర్షే కోసం ప్రత్యేకంగా ‘ఏఐ మొబిలిటీ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్’ను టీసీఎస్ ఏర్పాటు చేయనుంది. తయారీ, ఇంజినీరింగ్, కార్యకలాపాలు, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ రంగాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని పెంచడంపై ఇది దృష్టిపెట్టనుంది.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్త్‌లిజం.. సంచలన తెలుగు దిన పత్రిక



సెమీస్ రేసు నుంచి భారత్ నిష్క్రమణ!

హాకీ ప్రపంచకప్‌లో భారత దశాబ్దాల పతక నిరీక్షణకు ఈసారీ తెరపడలేదు. పురుషుల జట్టుకు మళ్లీ రిక్తహస్తమే మిగిలింది. పతక అంచనాలతో బరిలో దిగిన హర్మన్‌ప్రీత్ బృందం సెమీఫైనల్ చేరడంలో విఫలమైంది. సెమీస్ రేసులో ఉండాలంటే ఘనంగా (కనీసం 3 గోల్స్ తేడా) నెగ్గాల్సిన పూల్ఇ పోరులో సోమవారం భారత్ 35తో అర్జెంటీనా చేతిలో ఓడింది. టోర్నీ రెండో దశలో ఆడిన రెండు మ్యాచ్‌లూ ఓడి రేసు నుంచి నిష్క్రమించింది. అర్జెంటీనా (6 పాయింట్లు) సెమీస్ చేరింది. అన్నే పాయింట్లు సాధించిన నెదర్లాండ్స్ ఇప్పటికే ముందంజ వేసింది. ఇంగ్లాండ్ (3) మూడో స్థానంలో నిలిచింది. ఇక భారత్ 56 స్థానాల వర్గీకరణ మ్యాచ్ ఆడనుంది.

అర్జెంటీనాతో మ్యాచ్‌లో ఆరంభం నుంచి భారత్‌ది వెనుకడుగే. తొలి క్వార్టర్ తొలి నిమిషంలోనే అర్జెంటీనా గోల్ కొట్టేసింది. గోల్‌కు ఎడమవైపు నుంచి దూసుకొచ్చిన టాస్కని కీపర్ మోహిత్‌ను బోల్తా కొట్టిస్తూ బంతిని నెట్‌లోకి పంపించాడు. కాసేపటికే భారత్‌కు ఇంకో షాక్! నికోలాస్ డెలా (6వ నిమిషం) పెనాల్టీకార్నర్‌ను గోల్‌గా మలిచి అర్జెంటీనా ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. కాసేపటికి భారత్ పుంజుకుంది. సుఖ్‌జీత్ సింగ్ (10వ నిమిషం) ఓ సూపర్ ఫీల్డ్ గోల్‌తో భారత్ ఖాతా తెరిచాడు. రెండో క్వార్టర్‌లోనూ అర్జెంటీనా దూకుడు కొనసాగినా.. ఆ జట్టు దాడులను భారత డిఫెండర్లు కాచుకున్నారు. మూడో క్వార్టర్‌లోనూ అర్జెంటీనా వద్దే బంతి ఎక్కువగా కనబడింది. హర్మన్‌ప్రీత్ బృందానికి ప్రత్యర్థిని కాచుకోవడమే సరిపోయింది. ఎదురుదాడికి అవకాశం లేకుండాపోయింది. భారత కష్టాలను పెంచుతూ థామస్ (33, 45 నిమిషాలు) తక్కువ సమయంలో రెండు గోల్స్ కొట్టడంతో అర్జెంటీనా 4తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. మూడో క్వార్టర్‌లో భారత్‌కు వరుసగా 4 పెనాల్టీ కార్నర్లు దక్కినా ఉపయోగించుకోలేకపోయింది. పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తూ అర్జెంటీనా ఆధిక్యం 5గా మారిపోయింది. ఈసారి లుకాస్ (53వ) గోల్ కొట్టాడు. దీంతో భారత్‌కు ఘోర పరాభవం తప్పదనిపించింది. మరో రెండు నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా సుఖ్‌జీత్ (58వ), హార్దిక్ (60వ) సఫలం కావడంతో జట్టు కాస్త గౌరవప్రదంగా ఓడింది. భారత్ ఆఖరి గోల్.. పెనాల్టీ స్ట్రోక్ ద్వారా లభించింది. పెనాల్టీ కార్నర్లను వీలైనన్ని సద్వినియోగం చేసుకోలేకపోవడం, పాసింగ్‌లో గందరగోళం, ఫినిషింగ్ లేకపోవడం, బలహీనమైన ఎటాకింగ్ హర్మన్‌ప్రీత్ బృందాన్ని ముంచింది.

మూడో రోజు ముగిసిన ఆట..

- **శ్రీలంక స్కోర్ 265/8**

కొలంబో: భారత్, శ్రీలంక మధ్య జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ మూడో రోజు ఆట ముగిసింది. 84వ ఓవర్లో జడేజా బౌలింగ్ చేస్తుండగా వర్షం పడింది. దీంతో ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లిపోయారు. స్టేడియం సిబ్బంది మైదానాన్ని కవర్లతో కప్పేశారు. ఆటను కొనసాగించే వీలు లేకపోవడంతో కొంత సమయం ఉండగానే 83.4 ఓవర్ల వద్ద ఈ రోజుకు మ్యాచ్‌ను ముగించారు. ఆట ముగిసే సమయానికి శ్రీలంక స్కోర్ 265/8. క్రీజులో లాహిరు(8), సోనల్(85) ఉన్నారు. ఇప్పటి వరకు భారత బౌలర్లలో ప్రసిద్ధ్, మానవ్ మూడేసి వికెట్లు తీశారు. సిరాజ్, జడేజా చెరో వికెట్ పడగొట్టారు. శ్రీలంక 238 పరుగులు వెనుకంజలో ఉంది.

గత పది ఓవర్లుగా వికెట్ కోసం భారత బౌలర్లు కష్టపడుతున్నారు. సోనల్(83), లాహిరు(8) వికెట్ పడకుండా అప్రమత్తంగా ఆడుతున్నారు. భారత్ కొత్త బాల్‌తో బౌలింగ్ మొదలుపెట్టింది. సారాంశ్ వేసిన 81వ ఓవర్లో లాహిరు ఎల్బీడబ్ల్యూ అంటూ భారత్ అప్పీల్ చేయగా ఎంపైర్ ఔటిచ్చారు. కానీ, శ్రీలంక డీఆర్ఎస్‌కు వెళ్లి సానుకూల ఫలితం దక్కించుకుంది. అనంతరం డ్రింక్స్ బ్రేక్ తీసుకున్నారు. ప్రస్తుతం శ్రీలంక స్కోర్ 262/8. ఇంకా 241 పరుగులు వెనుకంజలో ఉంది.

ఒకవైపు వికెట్లు పడుతున్నా సోనల్(77) మాత్రం క్రీజులో పాతుకుపోయాడు. ఆచితూచి ఆడుతూ.. అదును చూసి బౌండరీలు సాధిస్తున్నాడు. 69వ ఓవర్లో మానవ్ వేసిన బంతిని ఎదుర్కొన్న కేశర(13).. సారాంశ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో లాహిరు(5) బ్యాటింగ్‌కు వచ్చాడు. 74 ఓవర్లకు శ్రీలంక స్కోర్ 253/8. ఇంకా 250 పరుగులు వెనుకంజలో ఉంది. గత పది ఓవర్లలో 37 పరుగులు, ఒక వికెట్ వచ్చాయి.

భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మూడో రోజు టీ విరామం సమయానికి శ్రీలంక 7 వికెట్లు కోల్పోయి 216 పరుగులు చేసింది. లంక బ్యాటర్ సోనల్ దినుషా(52)(82 బంతుల్లో) అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. మానవ్ వేసిన 62వ ఓవర్‌లో ఒక ఓవర్‌త్రో కారణంగా ప్రత్యర్థి జట్టుకు భారత్ బౌండరీ సమర్పించుకుంది. అంతకుముందు జడేజా వేసిన 59వ ఓవర్‌లో కేశర(13) బ్యాటింగ్ చేస్తుండగా.. ఐదో బంతికి ఎల్బీడబ్ల్యూ కోసం గిల్ డీఆర్ఎస్ తీసుకున్నాడు. అయితే, ఫలితం ప్రతికూలంగా వచ్చింది. దీంతో భారత్ ఒక రివ్యూ కోల్పోయింది. సోనల్, కేశర కలిసి 43 పరుగులు జోడించారు. 65 ఓవర్లకు శ్రీలంక స్కోర్ 216/7. ఇంకా 287 పరుగులు వెనుకంజలో ఉంది. భారత్ తొలి ఇన్నింగ్స్ 503/9.

సోనల్(38) క్రీజులో నిలదొక్కుకొని జట్టు స్కోరును క్రమంగా పెంచుతున్నాడు. మరోవైపు కేశర(13) సహకారం అందిస్తున్నాడు. ఈ క్రమంలో అతిథ్య జట్టు స్కోర్ 200 దాటింది. సారాంశ్ వేసిన 52వ ఓవర్లో చివరి బంతిని సోనల్ సిక్స్‌గా మలిచాడు. 54వ ఓవర్లో సారాంశ్. 55ఓవర్‌లో జడేజా ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. 57 ఓవర్లకు శ్రీలంక స్కోర్ 202/7.

భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టులో శ్రీలంక వరుసగా రెండు ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయింది. పసిందు సూర్యబండార (80)ను రవీంద్ర జడేజా ఔట్ చేశాడు. ఆ తర్వాత ఓవర్‌లో డిక్వెలాను మహ్మద్ సిరాజ్ డకౌట్‌గా పెవిలియన్‌కు పంపించాడు. శ్రీలంక స్కోరు: 45.3 ఓవర్లలో 173/7. ఆ జట్టు ఇంకా 330 పరుగులు వెనుకబడి ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 503/9 స్కోరు చేసిన విషయం తెలిసిందే. శ్రీలంక బ్యాటర్లు సోనల్(15), పసిందు(75) నిలకడగా ఆడుతున్నారు. 41వ ఓవర్‌లో మానవ్ వేసిన నాలుగో బంతిని సోనల్ డీప్ మిడ్ వికెట్ మీదుగా భారీ సిక్స్ కొట్టాడు. 41 ఓవర్లకు శ్రీలంక స్కోర్ 160/5. ఇంకా



343 పరుగులు వెనుకబడి ఉంది. లంచ్ బ్రేక్ తర్వాత వర్షం పడటంతో మ్యాచ్ కాస్త ఆలస్యంగా ప్రారంభమైంది. అయితే, కాసేపటికే లంక ఐదో వికెట్ కోల్పోయింది. మానవ్ వేసిన బంతి(34.5ఓవర్) ధనంజయ(8) బ్యాట్ ఎడ్జ్‌కి తాకి రాహుల్ చేతికి చిక్కింది. ధనంజయ ఔట్ కావడంతో అతడి స్థానంలో సోనల్ దినుషా క్రీజులోకి వచ్చాడు. మరో ఎండ్‌లో పసిందు(68) నిలకడగా ఆడుతున్నాడు. 35 ఓవర్లకు శ్రీలంక స్కోర్ 137/5. లంచ్ బ్రేక్ సమయంలో వర్షం కురవడంతో ఆట ఇంకా మొదలుకాలేదు. ప్రస్తుతం కప్పి ఉంచిన కవర్లను తొలగించారు. అంపైర్లు వచ్చి మైదానాన్ని పరిశీలిస్తున్నారు.

భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మూడో రోజు భోజన విరామ సమయానికి శ్రీలంక 4 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది. పసిందు(65) అర్ధశతకం నమోదు చేసుకున్నాడు. మరో ఎండ్‌లో ధనంజయ(4) ఉన్నాడు. తొలి సెషన్‌లో లంక జట్టు కమిల్(19), కమిందు(32) వికెట్లు కోల్పోయింది. వీరిద్దరూ ప్రసిద్ధ్ బౌలింగ్‌లోనే ఔటయ్యారు. ఆతిథ్య జట్టు ఇంకా 373 పరుగులు వెనుకంజలో ఉంది. ఆటగాళ్లు డ్రెస్సింగ్‌రూమ్‌కు వెళ్లగానే మైదానాన్ని స్టేడియం సిబ్బంది కవర్లతో కప్పేశారు. వర్షం పడకపోయినా.. ముందస్తు చర్యల్లో భాగంగా కవర్లు కప్పినట్లు తెలుస్తోంది.

శ్రీలంక నాలుగో వికెట్ కోల్పోయింది. ప్రసిద్ధ్ బౌలింగ్(29.6)లో కమిందు(32).. జడేజా చేతికి చిక్కాడు. నాలుగో వికెట్‌కి పసిందుతో కలిసి 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అతడి స్థానంలో ధనంజయ డి సెల్వ క్రీజులోకి వచ్చాడు. నాలుగు వికెట్లలో మూడు ప్రసిద్ధ్‌వే. శ్రీలంక స్కోర్ మూడంకెలు దాటింది. జడేజా వేసిన 24వ ఓవర్‌లో కమిందు రనౌట్ అయ్యేలా కనిపించాడు. కానీ, థర్డ్ ఎంపైర్ నాటౌట్‌గా ప్రకటించారు. పసిందు 76 బంతుల్లో అర్ధశతకం నమోదు చేశాడు. కమిందుతో కలిసి 71 పరుగులు జోడించాడు. 26 ఓవర్లకు లంక స్కోర్ 106/3

ఇటు వికెట్ కోసం భారత బౌలర్లు శ్రమిస్తున్నారు. అటు లంక బ్యాటర్లు స్కోర్ బోర్డు నెమ్మదిగా సాగుతున్నా వికెట్ కాపాడుకుంటూ ముందుకెళ్తున్నారు. సిరాజ్ వేసిన 16వ ఓవర్‌లో 6 పరుగులు వచ్చాయి. సారాంశ్ వేసిన 17వ ఓవర్లో లెగ్‌బైతో కమిందు 3 పరుగులు రాబట్టాడు.

ఆసీస్ తరఫున క్రికెట్ ఆడనున్న సంజయ్ బంగర్ కుమార్తె!



భారత మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయా బంగర్ (ట్రాన్స్‌జెండర్) సంచలన ప్రకటన విడుదల చేసింది. భారత్ తరఫున క్రికెట్ ఆడబోయేది లేదని, ఆస్ట్రేలియా తరఫునే ఫీమేల్ కమ్యూనిటీ క్రికెట్ ఆడాలనుకుంటున్నట్లు మనసులోని మాటను బయటపెట్టింది. మంగళవారం ఒక మీడియా చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనయా బంగర్ మాట్లాడుతూ.. ఒక దశలో తాను క్రికెట్‌లోకి తిరిగి వచ్చే ఆశలను పూర్తిగా కోల్పోయానని, ఆ సమయంలో క్రికెట్ ఆస్ట్రేలియా తనకు క్రికెట్ ఆడే అవకాశం కల్పించిందని చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ.. "నేను క్రికెట్ ఆడగలనని తెలిసిన రోజు నాకు స్పెషల్ డే. నేను మళ్లీ క్రికెట్ ఆడలేనేమో అనుకున్న రోజులున్నాయి. కానీ ఇవాళ ఫీమేల్ కమ్యూనిటీ క్రికెట్‌లో ఆడే అవకాశం కల్పించిన క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) కు కృతజ్ఞతలు. ఇది నాకు కచ్చితంగా మరో అవకాశం లాంటిది" అని చెప్పుకొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో థాయ్‌లాండ్‌లో అనయా బంగర్ ట్రాన్స్‌జెండర్ మార్పిడి ఆపరేషన్ (వెజినోప్లాస్టీ) చేయించుకుని అబ్బాయి నుంచి అమ్మాయిగా మారింది. సర్జరీ పూర్తయ్యి ఆరు నెలల కావడంతో ఇప్పుడు అనయా బంగర్ క్రికెట్ ఆడేందుకు సిద్ధమైంది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా ఒక షరతుతో అనయా బంగర్ తమ దేశం తరఫున ఎలైట్ క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుంది. అయితే బీబీఎల్ (బిగ్‌బాష్ లీగ్) వంటి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలంటే మాత్రం టెస్టోసిరాన్ లెవెల్స్ తక్కువ ఉన్నట్లు నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. క్రికెట్ ఆస్ట్రేలియా ఎలైట్ క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్, లింగ వైవిధ్య ఆటగాళ్ల విధానం ప్రకారం, సదరు ప్లేయర్ అర్హత పొందాలంటే ఒక ఆటగాడి సీరం టెస్టోస్టెరాన్ కనీసం 12 నెలల పాటు 10 nmol/L (నానోమోల్స్ పర్ లీటర్) కంటే తక్కువగా ఉండాలి. ఇప్పటికే అనయా బంగర్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా నిబంధనలకు సంబంధించిన లేఖను పంపించినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై క్రికెట్ ఆస్ట్రేలియా ఇంటిగ్రిటీ హెడ్ జాక్వి పార్టిడ్జ్ మాట్లాడుతూ.. ''క్రికెట్ ఆస్ట్రేలియా తరఫున అనయా బంగర్ ఎలైట్ క్రికెట్‌లో ఆడాలనుకుంటే, మీ సీరం టెస్టోస్టెరాన్ గాఢత 10 nmol/L (నానోమోల్స్ పర్ లీటర్) తక్కువగా ఉన్నట్లు నిరూపిస్తూ వివరాలు అందించాలని కోరుతున్నాం. ఒకవేళ షరతులకు లోబడి నివేదిక ఉంటే అర్హత ప్రకారం ఆడేందుకు అనుమతిస్తాం.'' అని చెప్పుకొచ్చారు. ట్రాన్స్‌జెండర్లకు అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడే అవకాశం లేదని, 2023 వన్డే ప్రపంచకప్ సమయంలో వారిపై నిషేధం విధించింది. దీంతో మన దేశంలో ట్రాన్స్‌జెండర్ల క్రికెటర్ల భవిష్యత్తుపై బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.



100 మీటర్లు 9.39 సెకన్లలో..

9.58 సెకన్లలో 100 మీటర్ల పరుగు.. జమైకా దిగ్గజ స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ 2009లో నెలకొల్పాడు ఈ రికార్డు. ఇన్నేళ్లలో ఎవరూ దీని దరిదాపుల్లోకి కూడా రాలేదు. మనుషులకు అసాధ్యంగా మారిన ఈ వేగాన్ని మరమనిషి అధిగమించడం విశేషం. బీజింగ్‌లో జరిగిన ప్రపంచ హ్యూమనాయిడ్ రోబో క్రీడల 100 మీటర్ల పరుగును ఒక రోబో 9.39 సెకన్లలోనే పూర్తి చేసింది. ఈ మర మనిషిని బీజింగ్ హ్యూమనాయిడ్ రోబో ఇన్నోవేషన్ సెంటర్ తయారు చేసింది. ఈ రేసులో మరో రోబో (హానర్స్ లైట్నింగ్) 9.47 సెకన్లలో లక్ష్యాన్ని చేరి రెండో స్థానంలో నిలిచింది. గత ప్రపంచ హ్యూమనాయిడ్ రోబో క్రీడల కంటే ఈసారి 100 మీటర్లలో ప్రదర్శన ఎంతో మెరుగైంది. నిరుడు ఈ 100 మీటర్ల రేసును టియాన్‌గాంగ్ అల్ట్రా తయారు చేసిన రోబో 21.50 సెకన్లలో పూర్తి చేయగలిగింది. ఇంతకుముందు చైనాకు చెందిన షెన్‌జెన్ హనర్స్ కంపెనీ రూపొందించిన 'ఫ్లాష్' అనే రోబో.. హాఫ్ మారథాన్‌లో 50 నిమిషాల 26 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరింది. ఉగాండా రన్నర్ జకోబ్ పేరిట ప్రపంచ రికార్డు (57 నిమిషాల 20 సెకన్లు) ఉంది.

ఆధిక్యంలో ప్రజ్ఞానంద!

గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్ టోర్నీ తొలి సెమీఫైనల్లో భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద ఆధిక్యంలోకి వెళ్లాడు. విన్సెంట్ కీమెర్ (జర్మనీ)తో జరుగుతున్న సెమీఫైనల్లో రెండు క్లాసికల్ గేమ్‌లు ముగిశాక ప్రజ్ఞానంద 9-3తో ఆధిక్యంలో ఉన్నాడు. వీరిద్దరి మధ్య తొలి గేమ్ 80 ఎత్తుల్లో 'డ్రా'గా ముగిసింది. రెండో గేమ్‌లో ప్రజ్ఞానంద 55 ఎత్తుల్లో కీమెర్‌ను ఓడించాడు. ప్రజ్ఞానంద, కీమెర్‌ల మధ్య ర్యాపిడ్ ఫార్మాట్‌లో రెండు గేమ్‌లు, బ్లిట్జ్ ఫార్మాట్‌లో నాలుగు గేమ్‌లు జరగాల్సి ఉన్నాయి. మూడు ఫార్మాట్‌ల గేమ్‌లు ముగిశాక అత్యధిక పాయింట్లు సాధించిన ప్లేయర్ ఫైనల్ చేరుకుంటాడు. టోర్నీ నిబంధనల ప్రకారం క్లాసికల్ గేమ్‌లో గెలిస్తే 6 పాయింట్లు... 'డ్రా' చేసుకుంటే 3 పాయింట్లు లభిస్తాయి. క్లాసికల్ రెండు గేమ్‌లు 'డ్రా'గా ముగిస్తే బ్లిట్జ్ బోనస్ గేమ్‌ను నిర్వహిస్తారు. ఇందులో నెగ్గిన ప్లేయర్‌కు 2 పాయింట్లు దక్కుతాయి. ర్యాపిడ్ గేమ్‌లో గెలిస్తే 4 పాయింట్లు.... 'డ్రా' చేసుకుంటే 2 పాయింట్లు... బ్లిట్జ్ గేమ్‌లో గెలిస్తే 2 పాయింట్లు... 'డ్రా' చేసుకుంటే 1 పాయింట్ లభిస్తాయి. వెస్లీ సో- కరువానా (అమెరికా) మధ్య జరుగుతున్న రెండో సెమీఫైనల్లో క్లాసికల్ గేమ్‌లు ముగిశాక కరువానా 8-6తో ముందంజలో ఉన్నాడు.


వీరిద్దరి మధ్య క్లాసికల్ గేమ్‌లు 'డ్రా' కాగా ... బ్లిట్జ్ బోనస్ గేమ్‌లో కరువానా 33 ఎత్తుల్లో వెస్లీ సోపై గెలిచి 8-6తో ఆధిక్యంలోకి వెళ్లాడు.



మహిళల ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌కు రంగం సిద్ధం..

- **ఉత్కంఠగా సాగిన ప్లేయర్ల వేలం**

ఏపీ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తున్న విషయం తెలిసిందే. అయితే క్రీడారంగంలోనూ వారిని ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ACA)ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు తాజాగా టీ20 టోర్నీ పోటీలను ప్రకటించింది. ఈ టోర్నీకి 'విమెన్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్' (WAPL)గా నామకరణం చేసింది. టీమ్ఇండియా మహిళల జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న ఈ టోర్నీకి అమరావతి ఈఛాంపియన్స్, వైజాగ్ ఫైర్ బర్డ్స్, గోదావరి గోల్డెన్ ఈగిల్స్, రాయలసీమ జెన్ స్టార్స్ జట్లు ఎంపికయ్యాయి. ఈ ట్రోర్నీలో భాగంగా క్రీడాకారులను ఫ్రాంచైజీలు వేలంలో కొనుగోలు చేశాయి. ఈ వేలం ప్రక్రియ



ను విజయవాడలో నిర్వహించారు. మొత్తం 74 మంది మహిళా క్రికెటర్లను ఫ్రాంచైజీలు తమ జట్లలోకి తీసుకున్నారు. సెప్టెంబర్ 15 నుంచి 26 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. మంగళగిరి వేదికగా అన్ని మ్యాచ్‌లు జరగనున్నాయి.

అమరావతి ఈ-ఛాంపియన్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసిన క్రీడాకారిణులు వీరే..

నీరగట్టు అనూష రూ. 2.10 లక్షలు
కాట్రగడ్డ దీక్ష (వికెట్ కీపర్) రూ.1.90 లక్షలు
పరసా రంగలక్ష్మి (బ్యాటర్) రూ.1 లక్ష
విశాఖకు చెందిన కట్టా మహంతి శ్రీను (బ్యాటర్) రూ. 85 వేలు
అంకం విష్ణుప్రియ (బౌలర్) రూ. 60 వేలు
చిత్తూరుకు చెందిన కె.హంస (ఆల్ రౌండర్) రూ. 60 వేలు
హేమసాయి రమ్య (ఆల్ రౌండర్) రూ. 55 వేలు
నక్కా సనా (బౌలర్) రూ.45 వేలు
ఓరుగంటి సాహితీ శ్రీను (బ్యాటర్) రూ. 40 లక్షలు
రుక్సర్ తబసుమ్ (బౌలర్) రూ.30 వేల బేస్ ప్రైస్
సహస్రరెడ్డి (ఆల్ రౌండర్) రూ.30 వేలు
బొడ్డుపల్లి తనిష్క (ఆల్ రౌండర్) రూ.30 వేలు
తాళ్లూరి మల్లిక (ఆల్ రౌండర్) రూ. 30 వేల బేస్ ప్రైస్
బి. సాయి దీప్తి (ఆల్ రౌండర్) రూ. 30 వేల బేస్ ప్రైస్

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్త్‌లిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

ఐపీఎస్ నుంచి సిల్వర్ స్క్రీన్ వరకు!

అవకాశం వస్తే చాలు.. సినీరంగంలోకి వచ్చి తెరపై తమని తాము చూసుకొని మురిసిపోవాలనుకుంటుంటారు చాలా మంది. కానీ బాలీవుడ్ నాయిక యామీ గౌతమ్ మాత్రం.. చిత్రపరిశ్రమకు రావాలని అనుకోలేదట. ఐఏఎస్ అధికారి కావాలని అనుకుందట. శక్తిమంతమైన పాత్రలు, వైవిధ్యమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే కథానాయికీమె. తనదైన నటనతో మెప్పించే ఈ తార.. ఓ సందర్భంలో కెరీర్ తొలినాళ్ల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. ''కెరీర్ గురించి పలు ఆలోచనలు ఉండటంతో చిత్రపరిశ్రమ ఎప్పుడూ నా ప్రాధాన్యతగా ఉండేది కాదు. ఒక భిన్నమైన రంగంలో రాణించాలనుకుంటున్నానని నాన్నతో చెప్పా. అందుకే న్యాయ శాస్త్రం కూడా చదివాను. నేను మంచి విద్యార్థినని. నటన గురించి బయట పెద్దగా మాట్లాడే దాన్ని కాదు. కానీ సినిమాలంటే అమితమైన ఇష్టం ఉండేది. సినిమాలు చూస్తూ.. ఆ పాత్రలను నేను పోషిస్తున్నట్లు మనసులో ఊహించుకునేదాన్ని. నా ఊహలు కలలుగానే మిగిలిపోతాయనుకున్నా. ఎందుకంటే నటన దిశగా అడుగులు వేసే ధైర్యం నాకుంటుందని ఎప్పుడూ అనుకోలేదు. ఆ తర్వాత ఒక టెలివిజన్ షో కోసం ఆడిషన్ ఇవ్వమని కుటుంబ సభ్యులు, స్నేహితులు చాలా ప్రోత్సహించారు. మా నాన్న ఇంట్లోనే నా ఆడిషన్‌ను ఫోన్లో చిత్రీకరించి.. దర్శకుడికి పంపించార''ని ఆనాటి సంగతుల్ని గుర్తుచేసుకుంది యామి. ప్రస్తుతం ఆమె 'సయీ నవేలి'తో బిజీగా ఉంది.



'టాక్సిక్' మేనియా: బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు!



కోడి కూయకముందే తెల్లారినట్టు.. విడుదల కాకముందే ఓ చిత్రం కాసుల వర్షం కురిపిస్తుంది. అడ్వాన్స్ బుకింగ్‌లో సరికొత్త రికార్డు సృష్టిస్తోంది. అదే టాక్సిక్. కేజీఎఫ్ 2' తర్వాత రాకింగ్ స్టార్ యశ్ నటించిన ఈ చిత్రం రేపు(ఆగస్టు 26)న తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ కాబోతుంది. పలు భాషల్లో రేపు ఉదయం 6 గంటలకే షోలు ప్రారంభం కానున్నాయి. అయితే విడుదలకు ముందే.. అడ్వాన్స్ బుకింగ్ ద్వారా ఈ చిత్రం భారీ వసూళ్లను సాధించింది. కర్ణాటకలోనే కాకుండా తెలుగు, హిందీలోనూ ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టాలీవుడ్‌లో అయితే ఈ రోజు బుకింగ్స్ ఓపెన్ కాగా.. హాట్ కేకుల్లా టికెట్స్ అమ్ముడు పోయాయి. హిందీ వెర్షన్ గానూ భారీగానే టికెట్స్ బుక్ అవుతున్నాయి. మొత్తంగా అడ్వాన్స్ బుకింగ్ రూపంలోనే ఈ చిత్రానికి రూ. 40 కోట్లకు పైగా వసూళ్లు వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు.

తెలుగులోనూ హవా.. తెలుగులో ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడుదల చేస్తున్నాడు. ఈ రోజు ఉదయం బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఏపీ, తెలంగాణలో తెల్ల వారుజామున 6.30 గంటల నుంచే తొలి షోను ప్రదర్శించనున్నారు. మరోవైపు టికెట్లు ధరలను పెంచేందుకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు అనుమతి ఇచ్చాయి. ఆగస్టు 26 నుంచి సెప్టెంబర్ 4 వరకు మొత్తం 10 రోజుల పాటు సవరించిన ధరలు అమల్లో ఉండనున్నాయి. ప్రభుత్వాలు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్‌పై అదనంగా రూ.50, మల్టీప్లెక్స్‌లు, ప్రత్యేక థియేటర్లలో రూ.100 వరకు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చారు. తెలంగాణలో జీఎస్‌టీతో కలిపి సింగిల్ స్క్రీన్‌లో టికెట్ ధర రూ.227గా, మల్టీప్లెక్స్‌లు, ప్రత్యేక థియేటర్లలో రూ.395గా ఉండనుంది. ఏపీలో ఆగస్టు 26న ఉదయం 6 గంటల స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించారు. బుకింగ్స్ ఓపెన్ అయిన గంటలోనే టికెట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. హైదరాబాద్‌లోని పలు మల్టీప్లెక్స్‌లో రేపటి షోలన్నీ హౌస్‌ఫుల్ అయ్యాయి. ఫస్ట్‌డే.. 100 కోట్లు పక్కా.. ప్రస్తుతం ఉన్న ఊపుని బట్టి చూస్తే బాక్సాఫీస్ వద్ద టాక్సిక్ సరికొత్త రికార్డులను సృష్టించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఈ చిత్రానికి కర్ణాటక బాక్సాఫీసే అతి పెద్దది. యశ్ సొంత రాష్ట్రంలో రికార్డు స్థాయి కలెక్షన్స్ సాధించడం పక్కా. ఆ తర్వాత తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ చిత్రానికి భారీగా వసూళ్లు వచ్చే అవకాశం ఉంది. తమిళ, హిందీ భాషలతో కలుపుకొని మొత్తంగా ఫస్ట్‌డే రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫస్ట్ షోకి హిట్ టాక్ వస్తే.. తొలి రోజే రూ. 150 కోట్లను కూడా సాధించే అవకాశం ఉందని చెబుతున్నారు. మరి రిలీజ్ తర్వాత ఈ చిత్రం ఎన్ని రికార్డులను క్రియేట్ చేస్తుందో చూడాలి.

కేవీఎన్ ప్రొడక్షన్స్, మోన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్‌లపై వెంకట్ కే నారాయణ, యశ్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహించారు. యశ్‌తో కలిసి ఆమె కథ, స్క్రీన్‌ప్లేను రూపొందించారు. నయనతార, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా, రుక్మిణీ వసంత్‌లు హీరోయిన్లుగా నటించగా, అక్షయ్ ఒబెరాయ్, డారెల్ డిసిల్వ, సుదేవ్ నాయర్, సంజీదా షేక్, కైల్ పాల్, అమిత్ తివారీ, సుర్జీత్ గోపీనాథ్‌లు కీలకపాత్రలు పోషిస్తున్నారు. రాజీవ్ రవి సినిమాటోగ్రాఫర్‌గా, ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్‌గా వ్యవహరించారు. రవి బస్రూర్ నేపథ్య సంగీతం అందించాడు.

ఊహించని విధంగా నా మనసుకు హత్తుకుంది..

మాస్ మహారాజా రవితేజ ఖాతాలో చాలాకాలం తర్వాత 'ఇరుముడి' రూపంలో భారీ బ్లాక్ బస్టర్ హిట్ పడింది. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆగస్టు 21న విడుదలై, బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతోంది. కేవలం నాలుగు రోజుల్లోనే ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి సరికొత్త సంచలనం సృష్టించిందని సమాచారం. సామాన్య ప్రేక్షకుల నుంచే కాకుండా సినీ ప్రముఖుల నుంచి కూడా ఈ చిత్రానికి విశేష ప్రశంసలు లభిస్తున్నాయి. ఇప్పటికే విజయ్ దేవరకొండ, సందీప్ రెడ్డి వంగా ఈ చిత్రాన్ని మెచ్చుకోగా, తాజాగా నేషనల్ క్రష్ రష్మిక మందన్న 'ఇరుముడి' చిత్రంపై సోషల్ మీడియా ద్వారా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఈ సినిమా తన మనసును ఎంతగానో హత్తుకుందని ఆమె పేర్కొన్నారు. చిన్నతనంలో మనకు ఏదైనా బాధ కలిగితే అమాయకత్వంతో పెద్దవాళ్లకు చెబుతామని, కానీ ఆ తర్వాత ఏం జరిగినా నోరు మూసుకుని ఊరుకోవాలని నేర్పిస్తారనే నిజాన్ని ఈ సినిమాలో చాలా బాగా చూపించారని ఆమె తెలిపారు. ఈ చిత్రం ఒక అద్భుతమైన సర్‌ప్రైజ్ అని, సమాజంలో కచ్చితంగా మాట్లాడాల్సిన అంశాలనే సినిమాలో ధైర్యంగా ప్రస్తావించారని రష్మిక ప్రశంసించారు. ఈ సందర్భంగా రవితేజకు ప్రత్యేక అభినందనలు తెలిపిన ఆమె, ఆయన విజయం చూసి తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే నటి నక్షత్ర తన నటనతో సూర్యకాంతిలా మెరిసిందని, ఆమె నవ్వు తన పెదవులపై చిరునవ్వు నింపిందని మెచ్చుకున్నారు. దర్శకుడు శివ నిర్వాణ ఈ విజయానికి అన్ని విధాలా అర్హుల్ని పొగుడుతూ.. ఇంతటి సుందరమైన చిత్రాన్ని అందించినందుకు చిత్రబృందానికి ధన్యవాదాలు తెలిపారు.



సాయిపల్లవిలోని మరో కోణం: చిత్రకారిణి!



వైవిధ్యభరితమైన కథలకు చిరునామాగా నిలుస్తూ.. నటనా ప్రాధాన్యమున్న పాత్రలతో మెప్పిస్తూ వరుస విజయాలతో జోరు చూపిస్తోంది నటి సాయిపల్లవి. అయితే ఆమెలో సహజ నటితో పాటు ఓ అద్భుతమైన చిత్రకారిణి కూడా ఉందంట. కానీ, తనలోని ఆ మరో కళని నైట్ షూట్స్‌లోనే చూసే అవకాశముందని చెబుతోంది. దీనికి వెనకున్న ఆసక్తికర విషయాన్ని తను ఇటీవల పంచుకుంది.

''నాకు రాత్రిపూట చిత్రీకరణలు సవాల్‌గా అనిపిస్తాయి. ఎందుకంటే నేను నిద్రకి ఆగలేను. అందుకే నైట్ షూట్స్‌లో మేల్కొని ఉండేందుకు నాలోని చిత్రకారిణికి పని చెబుతుంటా. నా బ్యాగ్‌లో ఎప్పుడూ డ్రాయింగ్ బుక్, స్కెచెస్, క్రేయాన్స్ కచ్చితంగా ఉంటాయి. రాత్రిపూట షూట్స్‌లో నిద్రొస్తుందంటే చాలు.. వెంటనే ఆ బుక్ బయటకు తీసి బొమ్మలేయడం.. వాటికి రంగులు దిద్దడం లాంటివి చేస్తుంటా. అలా నన్ను నేను పెయింటింగ్‌లో బిజీగా ఉంచడం వల్ల నిద్ర దరి చేరకుండా ఉంటుంది. అలా ఇప్పటి వరకు చాలా డ్రాయింగ్ బుక్స్‌ని నింపాను'' అని సాయిపల్లవి ఓ ఇంటర్వ్యూలో పంచుకుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 'రామాయణ' సినిమాతో పాటు తమిళంలో 'ఓం', మణిరత్నం చిత్రాల్లో నటిస్తోంది.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAOPUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/A2169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 08914540746


మనసులోమాట

KANCHARLA నిజమే మూ ఇజం.. అదే మూ బిర్మజిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం | విజయనగరం | అనకాపల్లి
శ్రీకాకుళం | అల్లూరి జిల్లా (పాడేరు) | పార్వతీపురం

బుధవారం 26 ఆగస్టు 2026 పేజీలు 16



మల్ల విజయ ప్రసాద్

"వెల్ఫేర్" దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(విశాఖపట్నం - మనసులో మాట) :

మల్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ గ్రూప్ సంస్థలపై గతంలో కొన్ని ఆర్థిక లావాదేవీలకు చెందిన అక్రమాల ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆగస్టు 2026 లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విశాఖపట్నం, హైదరాబాద్‌లలోని ఆయన నివాసాలు, కార్యాలయాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మల్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డబ్లుబిఇపిఎల్) సంస్థలో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించి ప్రజల నుండి రూ. 2,000 కోట్ల కంటే ఎక్కువ డిపాజిట్లను

..మిగతా 16లో

మల్ల విజయ ప్రసాద్ విశాఖపట్నం రాజకీయాల్లో గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త మరియు సినిమా నిర్మాత. మల్ల విజయ ప్రసాద్ తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రారంభించారు. 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, టీడీపీ అభ్యర్థి గణబాబు (పి.జి.వి.ఆర్. నాయుడు) చేతిలో ఓటమి పాలయ్యారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఎపిఇడబ్లూఐడిసి) చైర్మన్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 సెప్టెంబర్‌లో ఆయనను విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త (ఇన్‌ఛార్జ్)గా పార్టీ నియమించింది. ఆయన రాజకీయ ప్రస్థానం అలా సాగుతుండగా వేరొక వైపు ఆయన 'వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్' వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. రియల్ ఎస్టేట్, రవాణా రంగాల్లో వ్యాపారాలు నిర్వహించారు. ఆయన సినీ రంగంలో నిర్మాతగా మారి 'వెల్ఫేర్ క్రియేషన్స్' బ్యానర్‌పై కొన్ని తెలుగు సినిమాలను నిర్మించారు. విశాఖపట్నంలో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కాలేజీలను స్థాపించారు. 1999లో విశాఖపట్నం కేంద్రంగా ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంటుగా సాదాసీదా జీవితం కొనసాగించిన విజయ ప్రసాద్ కోట్ల రూపాయలకు అధిపతిగా, సినిమా నిర్మాతగా, ఎమ్మెల్యే గా ఎదిగి తీరు అబ్బుర పరుస్తోంది. అది తెలుసుకునే ముందు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది



ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో గన్నెల, రామకృష్ణనగర్‌లో తనిఖీలు నిర్వహణ

అరకులోయ,ఆగస్టు 25 (మనసులో మాట):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాబోయే పర్యటనను పురస్కరించుకునిఅరకులోయ మండలంగన్నెల పంచాయతీ పరిధిలోని గన్నెల,రామకృష్ణ నగర్ గ్రామాల్లో అధికారులు ముమ్మరంగా తనిఖీలునిర్వహించారు.మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ అధికారులతో కలసి ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి అసౌకర్యాలు, ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అలాగే పర్యటనను విజయవంతం

..మిగతా 14 లో

రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో 9 పథకాలు

ఎలమంచిలి, ఆగస్టు 25, మనసులో మాట

రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో ఎలమంచిలికి కి చెందిన క్రీడాకారులు తమ సత్తా చాటి తొమ్మిది పతకాలు సాధించారు. ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు శ్రీకాకుళం లో వైఎస్సార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో అనకాపల్లి జిల్లా తరపున సత్య స్పోర్ట్స్ అకాడమీకి చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

..మిగతా 2లో



ఆహార శుద్ధి రంగంలో సరికొత్త చరిత్ర.. జిల్లాకు రెండు జాతీయ పురస్కారాలు



భజన భక్తులకు చీరలు పంపిణీ ....

- పంపిణీ చేస్తున్న జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు



మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట

మండల కేంద్రం మునగపాక పల్లపు వీధి వినాయకుడి గుడిలో ప్రతిరోజు భజన చేసిన భక్తులకు సుమారుగా 20 మంది భజన భక్తులకు ఆడారి కాశి బాబు తన సొంత నిధులతో 20 మంది భజన భక్తులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. భక్తులందరూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, దేవుని పూజలు పునీతమవుతున్న భక్తులంద రూ అభినందనలు జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి ఆడారికాసిబాబు అభినంద నలు తెలిపారు. ఇది ఆ వినాయకుడు కోవెలలో ప్రతిరోజు భజన చేసే భక్తులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలగా సురేష్, సూరిశెట్టి అప్పలనాయుడు, వేగి రమేష్, సూరిశెట్టి నరసమ్మ నాయుడు, సూరిశెట్టి దురుగు నాయుడు భజన భక్తులు పాల్గొన్నారు.

చెత్త వేస్తే రూ.10 వేల జరిమానా

- న్యూ శాంతినగర్, బాలాజీనగర్‌లో లిట్టర్ పెనాల్టీ డ్రైవ్



విశాఖపట్నం సిటీ, ఆగస్టు 25 (మనసులో మాట) :

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే ఇక జరిమానా తప్పదు. పారిశుధ్య నిబంధ నలను ఉల్లంఘిస్తూ చెత్త వేస్తున్న వారిపై జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. 12వ వార్డు పరిధిలోని న్యూ శాంతినగర్, బాలాజీనగర్‌లో మంగళవారం నిర్వహిం చిన లిట్టర్ పెనాల్టీ డ్రైవ్‌లో గార్బేజ్ వల్న రబుల్ పాయింట్ వద్ద చెత్త వేసినందుకు రూ.10,000 జరిమానా విధించారు. ప్రజల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించేందుకు అక్కడ నోటీస్ బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, పరిసరాల పరిశుభ్ర తను కాపాడుతూ జీవీఎంసీ పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, హెల్త్ ఆఫీసర్ ప్రసాద్‌రావు, శానిటరీ సూపర్‌వైజర్ సత్యనారాయణ, 12వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ మీరా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో 9 పథకాలు



ఎలమంచిలి, ఆగస్టు 25, మనసులో మాట

రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో ఎలమం చిలికి కి చెందిన క్రీడాకారులు తమ సత్తా చాటి తొమ్మిది పతకాలు సాధించారు. ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు శ్రీకాకుళం లో వైఎస్సార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో అనకాపల్లి జిల్లా తరపున సత్య స్పోర్ట్స్ అకాడమీకి చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో జూనియర్ బాలికల అండర్ 46 కేజీల విభాగంలో ఎం. హర్షిత బంగారు పతకం సాధించగా, పి. సింహాద్రి రజత పతకం సాధించారు. సబ్ జూనియర్ బాలికల అండర్35 కేజీల విభాగంలో ఎం. రిత్విక, క్యాడెట్ బాలికల ఓవర్59 కేజీల విభాగంలో రిజ్వానా బేగం, అండర్68 కేజీల విభాగంలో పి. గాయత్రి వర్షిణి, జూనియర్ బాలుర అండర్55 కేజీల విభాగంలో ఆర్. విష్ణు వర్ధన్, సీనియర్ విభాగంలో పి. రవితేజ, వి. జగన్, టి. సాయికుమార్ కాంస్య పతకాలు సాధించారు. క్రీడాకారుల ప్రతిభపై సత్య స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్ నగిరెడ్డి సత్యనారా యణ హర్షం వ్యక్తం చేశారు. విజేతలను టైక్వాండో సంఘం అధ్యక్షుడు జగదీష్ పాల్, ఉపాధ్యక్షుడు రాయవరపు సుధాకర్, టీమ్ మేనేజర్లు పి.వి. రమణ, ఎం. గోపి తదితరులు అభినందించారు. భవిష్యత్ పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు సత్తా చాటుదాం

- విజనరీచంద్రబాబు నాయుడు ప్రీజనరీ జగన్మోహన్ రెడ్డి పాలన తేడా గుర్తించండి
- జనసేన నేత, మునగపాక మాజీ ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు



మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట

మునగపాక మండల జనసేన నేత బొడ్డేడ అప్పలనాయుడు స్థానిక విలేకరులతోమాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,నాయ కత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి కార్య క్రమాలను బేరీజు వేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు వ్యవహరిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కచ్చితంగా ఒకటో తారీఖునే ఇస్తున్నారని, చంద్రబాబు నాయుడుకు , పవన్ కళ్యాణ్ కు వృద్ధుల ఆశీర్వాదాలు ఎప్పుడూ ఉండాలని విజ్ఞప్తి చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో అన్ని రంగాలను అస్తవ్యస్తం చేసి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, నేటి కూటమి నాయకులు అపారమైన అనుభవంతో రాష్ట్రా న్ని శరవేగంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారని అన్నారు.వైసీపీ నాయకులకు ప్రజల దగ్గరకు వెళ్లి ఓటు అడిగే నైతిక హక్కు కోల్పోయారని ఆయన ఆరోపించారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభు త్వం ప్రభంజనం సృష్టించబోతుందని, ఇది తప్పక జరిగి తీరుతుందని అప్పలనాయుడు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనవాణి.. జనవాణిలో 8 ఫిర్యాదుల స్వీకరణ

- జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర



నాతవరం ఆగస్టు 25(మనసులో మాట)

ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా నాతవరం జనసేన పార్టీ కా ర్యాలయంలో మంగళవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి నర్సీపట్నం నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించి, సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనవాణి కార్యక్రమంలో శానిటేషన్, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రహదారులు, ఆస్తి తగాదాలు, విద్యుత్ తదితర సమ స్యలకు సంబంధించి మొత్తం ఎనిమిది ఫిర్యాదులు అందినట్లు సూర్యచంద్ర తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం లభించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ శాఖల పరిధిలో పరిష్కరించాల్సిన సమస్యలను అధికా రులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజలకు అం దుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు జనవాణి కా ర్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేసేందుకు జనసేన కార్యాలయా న్ని సంప్రదించాలని, సమస్యల పరిష్కా రం కోసం పార్టీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో నాతవరం ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు సూరి శేఖర్, నాయకులు గుడివాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ కూలింది.. కూటమి నాయకుల అవినీతి బట్టబయలైంది

- నాణ్యత ప్రమాణాలు గాలికొదిలేయడం వల్లే ప్రమాదం: రామకృష్ణ
- ఏఈ, డీఈల పర్యవేక్షణపై తీవ్ర విమర్శలు.. చర్యలు ఏమిటో చెప్పాలని డిమాండ్



నక్కపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట):

ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న రెండు లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ కూలిపోవడానికి కూటమి నాయకుల అవినీతి, అధికారుల నిర్లక్ష్యమే కారణమని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి వీసం రామకృష్ణ ఆరోపించారు. మంగళవా రం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులపై ఏఈ, డీఈల పర్యవేక్షణ కొరవడిందని, గజపతినగరం డీఈని ఇక్కడ ఇన్‌చార్జిగా నియమించడం ఎంతవరకు సమంజసమ ని ఆయన ప్రశ్నించారు. నాసిరకం కలపను ఉపయోగించడం వల్లే నిర్మాణం కుప్పకూ లిందని ఆరోపించారు. స్లాబ్ నిర్మాణానికి వినియోగించే మెటీరియల్‌ను ముందుగా ల్యాబొరేటరీలో పరీక్షించి, నాణ్యత నిర్ధారణ అనంతరం మాత్రమే పనుల్లో ఉపయోగిం చాల్సి ఉందన్నారు. ఈ నిబంధనలను పా టించకపోవడం వల్లే ప్రమాదం చోటుచేసు కుందని విమర్శించారు.

రాయవరం మండలంలో వాటర్ ట్యాంక్ నుంచి స్వల్పంగా లీకేజీలు వచ్చిన సందర్భం లోనే ఇంజనీరింగ్ అధికారులపై సస్పెన్షన్ వేటు వేసినప్పుడు, ఇక్కడ నిర్మాణ దశలోనే ట్యాంక్ కూలిపోయిన ఘటనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అధికారులు స్పష్టం చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను విస్మరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రమాదం జరిగిన సమయంలో టీడీపీ నాయకులు ఎవరూ సంఘటనా స్థలంలో కనిపించలేదని ఆయన విమర్శించారు. రైల్వే కాంట్రాక్టర్ గొడిచెర్ల చెరువుల నుంచి మట్టిని తరలించిన సమయంలో టీడీపీ నాయకులు బెదిరింపులకు పాల్పడి ఎంత వసూలు చేశారో మెరక గ్రామాల ప్రజలకు తెలుసునన్నారు. పోలవరం కాలువ నుంచి ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వారు, ప్ర స్తుతం అక్కడ ఎంత మట్టి ఉందో పరిశీలి స్తే కూటమి నాయకుల అవినీతి బండారం బయటపడుతుందన్నారు. పుట్టినరోజు వేడుకల నుంచి బంధువులు, పార్టీ శ్రేణుల కు ఉద్యోగాలు ఇప్పించే వ్యవహారాల వరకు కాంట్రాక్టర్లతో సన్నిహితంగా మెలిగిన నాయకులు, వ్యవహారాలు బయటపడిన తర్వాత కాంట్రాక్టర్లు తమకు తెలియదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. “పిల్లి కళ్లుమూసుకుని పాలు తాగుతూ తనను ఎవరూ చూడలేదనుకోవడం లాంటిదే కూటమి నాయకుల తీరు” అని రామకృష్ణ ఎద్దేవా చేశారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇలం.. అదే మా ఇర్మలజం.. సంచలన తెలుగు దిన పత్రిక

ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలపాలి: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు,25, మనసులో మాట:





ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రాజకీయ పార్టీలను కోరారు. రాజకీయ పార్టీలతో కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక జాబితా సవరణ పై ఆయన వారాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మ్ 6,7,8 క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పైన వాటి వివరాలు తెలియజేశారు. నియోజకవర్గాల వారీగా అభ్యంతరలేమైనా ఉంటే తెలియజేయాలన్నారు. ఈనెల 22 మరియు 23వ తేదీలలో స్వీకరించిన ఫారాలు యొక్క వివరాలను నియోజకవర్గాల వారీగా తెలియజేశారు. ప్రత్యేక జాబితా సరవణకు సంబంధించి నోటీసులు, ఇప్పటి వరకు జరిగిన వివరాలను ఆయన తెలిపారు. జారీ చేసిన 1,16,258 నోటీసులకు బిఎల్ఓ ద్వారా డాక్యుమెంటేషన్ అప్డేషన్ పూర్తి చేసినవి నేటి వరకు 51,878 ఉన్నట్లు వివరించారు. అప్డేషన్ చేయవలసివి 64,380 ఉన్నట్లు చెప్పారు. నియోజవర్గాల్లో అప్డేషన్ చేయవలసిన వారు ఇంకెవరైనా ఉంటే వారిని సత్వరమే అప్డేషన్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని పొలిటికల్ పార్టీ ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, తెలుగు దేశం పార్టీ నుండి పిఎంజె బాబు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఆర్.శంకరరావు, దామా మన్మధరావు, జనసేన పార్టీ నుండి భూపతి అర్జున్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నుండి ఎస్. అన్నాజిరావు, కెవిఎల్ఎస్ ఈశ్వరి, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి పి రవికుమార్, సెక్షన్ సూపర్డెంట్ ఎం జయ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం మన హక్కు – రాజకీయ స్వార్థానికి బలికావద్దు!

- **పంచాయతీల విభజనపై వ్యాజ్యాలతో అభివృద్ధికి ఆటంకం**
- **ప్రజల ఇబ్బందులపై నాయకులను నిలదీయాలి**

రాంబిల్లి ఆగస్టు 25 మనసులో మాట

రాజకీయ వైరాలు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు నాయకులు న్యాయ స్థానాల్లో దాఖలు చేస్తున్న వ్యాజ్యాలతో గ్రామాల భవిష్యత్తు అంధకారంలోకి నెట్ట బడుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. పంచాయతీల విభజన ప్రక్రియపై దాఖలైన వ్యాజ్యాల కారణంగా అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, పాలనా ప్రక్రియలకు ఆటంకం ఏర్పడుతోందని గ్రామీణులు పేర్కొంటున్నారు. దీంతో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల కల్పనలో జాప్యం చోటుచేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి ఆగితే నష్టం ఎవరికి?

నాయకుల ఆధిపత్య పోరుతో చివరకు నష్టపోయేది సామాన్య ప్రజలేనని గ్రామీణులు అంటున్నారు. రాజకీయ పంతాలకు గ్రామాల అభివృద్ధిని బలిచేయకుండా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.

నాయకులను నిలదీయాలి

ప్రజా సంక్షేమాన్ని పణంగా పెట్టి వివాదాలకు దారితీస్తున్న నాయకులను ప్రజా క్షేత్రంలో నిలదీయాలని పిలుపునిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి ఆటంకం కలిగించే చర్యలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తున్నారు.

కేసులు ఉపసంహరించుకోవాలి

రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, గ్రామాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కోర్టుల్లో ఉన్న వివాదాలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరుతున్నారు. అభివృద్ధి పనులు ముందుకు సాగేలా అన్ని వర్గాలు సహకరించాలని సూచిస్తున్నారు.

పార్టీలకతీతంగా ఐక్యంగా...

గ్రామాల అభివృద్ధి, ప్రజల హక్కుల సాధన కోసం గ్రామీణులు పార్టీలకతీతంగా ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. "మన గ్రామం - మన హక్కు" అనే నినాదంతో రాజకీయ క్రీడలకు స్వస్తి పలికి, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నారు.

రహదారి ఆక్రమణలు తొలగింపు సరే.. బఫర్ జోన్ అక్రమ నిర్మాణాల సంగతేంటి?

- **79 &85 వార్డులో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ద్వంద్వ వైఖరి.**

పరవాడ, ఆగస్టు 25,(మనసులో మాట)





అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకల పాలెం 79 మరియు 85 వార్డులలో జీవీఎంసీ అధికారుల నిర్వాకం రెండు వార్డులకి రాజు ఒక్కడే టౌన్ ప్లానింగ్ సెక్రటరీ నవ్వుపోదురుగాక మాకేటి సిగ్గు అన్నట్టు ఉంది 79 వ వార్డులోని టౌన్ ప్లానింగ్ సిబ్బంది తీరు. మూడు రోజుల క్రితం రహదారి కి అనుకోని ఉన్న ఆక్రమణలను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా 25 సంవత్సరాల క్రితం పంచాయతీ ప్లాన్ అప్రూవ్డ్ గా ఉన్న బిల్డింగులకు కూడా ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా యుద్ధ ప్రాతిపదికన జెసిబి యంత్రంతో పదుల సంఖ్యలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది వచ్చి తొలగించారు. చిరు వ్యాపారులు చిన్న రేకు షెడ్ వేసుకుంటే అమాంతం వాలి పోయే టౌన్ ప్లానింగ్ సిబ్బందికి జీవీఎంసీ పరిధి 79 ,85 వార్డు లు లంకెలపాలెం రోడ్డుకి ఇరువైపులా ఫుట్పాతులు మీద నిర్మాణాలు జరిపిన కనీసం వాటి వైపు కన్నెత్తి కూడా చూడకుండా అలా అధికార నిర్మాణాలు విడిచిపెట్టి అధికారికంగా నిర్మించిన భవంతుల ముందు ఉన్న బోర్డులు గోడలు తొలగించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు ఏళ్ల తరబడి టాక్సు చెల్లిస్తూ వ్యాపారాలు సాగిస్తున్న వారు కనీసం షాపు ముందు బోర్డు కూడా పెట్టుకునే పరిస్థితి లేదు . అనధికారకంగా కాలువలు ఫుట్పాత్లు ఆక్రమించుకొని షాపులు నిర్మించుకున్న వారిని విడిచిపెట్టారు, మరియు ఏలేరు కాలువ ఆనుకొని ఉన్న బఫర్ జోన్లో ఓ అధికార పార్టీ నాయకుడు నిర్మిస్తున్న అనధికార నిర్మాణం కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఓహో టౌన్ ప్లానింగ్ సిబ్బందికి పేదవాడు నిర్మిస్తేనే నిబంధనలు గుర్తుకు వస్తాయా.. పలుకుబడి పరపతి ఉన్నవాళ్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినా పట్టించుకోరా అని లంకెలపాలెం వాసులు గుసగుసలాడుకుంటున్నారు. స్థానిక టౌన్ ప్లానింగ్ సిబ్బంది అనుసరిస్తున్న ద్వంద వైఖరిని స్థానికులు ఎండగడుతున్నారు. పరపతి ఉన్నవాళ్లు నిర్మిస్తున్న అనధికార నిర్మాణం జోలికి వస్తే తమ ఉద్యోగానికి ఇబ్బంది వస్తుందని టౌన్ ప్లానింగ్ సిబ్బంది చర్యలకు వెనకాడుతున్నారనే గుసగుసలు బహిరంగంగానే విడిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి రక్షణగా నిలవాల్సిన అధికారి పార్టీ నాయకులే కంచె చేలు మేసిన చందంలా జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతూ లంకెలపాలెం సర్వే నెంబర్ 42లో భారీ అక్రమ నిర్మాణానికి పాల్పడుతుండటం కొసమెరుపు. అనధికార నిర్మాణం పట్ల టౌన్ ప్లానింగ్ సిబ్బంది మీన మేసాలు లెక్కిస్తూ చూస్తూనే ఉన్నారు తప్ప ఎటువంటి అభ్యంతరాలు తెలుపకుండా మీన్నుకుండిపోయారు.

అంగన్వాడి కార్యకర్తలు చిన్నపిల్లలపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలి





- **సమగ్ర శిశు అభివృద్ధి ఆధ్వర్యంలో**

మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట

సమగ్ర శిశుఅభివృద్ధి అధికారిని ఇందిరా దేవి ఆధ్వర్యంలో జరిగిన జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది. ఎంఈఓ లు షిరిడి వేణుగోపాలరావు , బి శివ నాయుడు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, సూపర్వైజర్ అన్నపూర్ణ , మరియు మీరాబాయి, రిసోర్స్ పర్సన్స్ శ్రీ వి శ్రీనివాసరావు, బి గోవిందరావు, మరియు ఎంసూరప్పారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూఅంగన్ వాడి కేంద్రం నకు వచ్చేటువంటి మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల విద్య పునాదిస్తాయి కాబట్టి ఈ స్థాయిలో ఉన్న పిల్లలకు మెదడు అభివృద్ధి 90 శాతం వరకు ఉంటుంది ఈ వయసు పిల్లలు త్వరగా నేర్చుకోగలుగుతారు శిక్షణ లో నేర్చుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా వినియోగించి విద్యార్థులను పాఠశాల సంసిద్ధతకు తీర్చిదిద్దవలసిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని తెలియజేశారు.

శ్రీ ముసిలి తల్లి పుట్ట బంగారమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి నగదు విరాళం

- **విరాళం అందజేస్తున్న వేగి కృష్ణ సూరప్పారావు దంపతులు**



మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట

శ్రీ ముసిలి తల్లి పుట్ట బంగారమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం నిమిత్తం మునగపాక ఎన్టీఆర్,కాలనీ వాస్తవ్యులు వేగి దేవన్న జ్ఞాపకార్థం కుమారులువేగి కృష్ణ సూరి అప్పారావు కృష్ణవేణి దంపతులు 25677 (ఇరవై అయిదు వేల ఆరు వందల డబ్బయి ఏడు రూపాయలు, వేగి పరశురామప్పా రావు నాగరత్నం దంపతులు 5555 అయిదు వేల అయిదు వందల యాభై అయిదు రూపాయలు)విరాళంగా అందజేయడం జరిగింది. అమ్మవారి ఆలయ నిర్మాణ కమిటీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. శ్రీ ముసిలి తల్లి పుట్ట బంగారమ్మ అమ్మవారి దివ్య అనుగ్రహంతో కృష్ణ మరియు పరశురాం కి , వారి కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు కలిగి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు

మాకవరపాలెం గ్రంథాలయంలో మెగా జాబ్ మేళా

మాకవరపాలెం ఆగస్టు 25 (మనసులో మాట)



మాకవరపాలెం: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు కీయా, ఐటీసీ కంపెనీలతో పాటు పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలపై వివరాలు అందించారు.

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరై తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కంపెనీల ప్రతినిధులు అభ్యర్థుల వివరాలను పరిశీలించి, అర్హతలు మరియు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లాలం రాముతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఇలాంటి జాబ్ మేళాలు మరిన్ని నిర్వహించాలని వారు ఆకాంక్షించారు

షెడ్యూల్డు కులాల నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు

శ్రీకాకుళం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25, మనసులో మాట:

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులముల సహకార ఆర్థిక సంస్థ ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లాలోని ఎస్సీ యువతీ యువకులకు వివిధ సాంకేతిక, వృత్తి విద్యా విభాగాలలో ఉచిత శిక్షణా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు (ఈడీ) వినాయకం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కిసాన్ డ్రోన్ ఆపరేటర్, ఎలక్ట్రిక్ వెహికిల్ మెయింటెనెన్స్, మొబైల్ ఫోన్ రిపేర్, సోలార్ టీవీ ఇన్‌స్టాలర్, సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్, స్టిచింగ్ ఆపరేటర్, కంప్యూటర్ అసిస్టెంట్, టెలికామ్ కస్టమర్ కేర్, ఫుడ్ & బెవరేజ్, ఇజ్రాయిల్ హోమ్ మేడ్ హెల్పర్ తదితర 14 రకాల కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నారు. కోర్సును బట్టి 8, 9, 10, 12వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, నర్సింగ్ అర్హతలు ఉండి 18 నుండి 40 సంవత్సరాలు (హోమ్ మేడ్ హెల్పర్ కోర్సుకు 2545 ఏళ్లు) ఉన్నవారు అర్హులు. 60 రోజుల నుండి 100 రోజుల వ్యవధితో ఉండే ఈ శిక్షణ పూర్తయిన వెంటనే అభ్యర్థులకు ప్రముఖ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన జిల్లాలోని అర్హులైన ఎస్సీ యువతీ యువకులు తమ దరఖాస్తులను ఆగస్టు 31, 2026 లోగా శ్రీకాకుళం కలెక్టర్ ఆఫీస్ వద్దగల తారకరామ సముదాయ భవనంలో ఉన్న జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంస్థ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. అర్హత ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలు, సందేహాల నివృత్తి కోసం కార్యాలయ ఫోన్ సంఖ్య 08942240598 నందు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

గవర్ల అనకాపల్లిలో మదర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టేట్ కరాటే పోటీలు

- పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐ ధనుంజయరావు



మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట

మదర్ మెమోరియల్ ఫౌండేషన్ సమర్పణలో సోటోకాన్ స్టేట్ కరాటే గ్రాండ్ ఛాంపియన్షిప్-2026 అన్నపూర్ణ కరాటే అకాడమీ సహకారంతో నిర్వహించడం జరుగుతుందని కరాటే మాస్టర్ శివ తెలిపారు. మదర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఆళ్ల వరలక్ష్మి 6వ స్మారక కార్యక్రమం సందర్భంగా నిజి సోటో ఖాన్ స్టేట్ కరాటే గ్రాండ్ ఛాంపియన్షిప్2026 నిర్వహించబడుతోంది. ఈ ఛాంపియన్‌షిప్‌కు సంబంధించిన పోస్టర్‌ను సీఐధనంజయరావు, మరియు మునగపాక ఎస్ ఐ ప్రసాద్ రావు ఆవిష్కరించారు.
యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యం మరియు ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. వివిధ ప్రాంతాల నుంచి కరాటే క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు.
30 ఆగస్టు 2026 వేదిక: గవర్ల, అనకాపల్లి - తిరుమూర్తులస్వామి ఆలయం వ్యవస్థాపకులు: శ్రీనివాసరావు అల్లా
కరాటే కోచ్: శివ
సహకారం: అన్నపూర్ణ కరాటే అకాడమీ మదర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడును.

కుమ్మర బంజరి లో ఇంటింటికి తెలుగుదేశం

శృంగవరపుకోట, ఆగస్టు 25: (మనుసులో మాట)



ఇంటింటికి తెలుగుదేశం ఎస్.కోట నియోజకవర్గం కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధి కుమ్మరబంజరి గ్రామం 212 బూత్ లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి రెండేళ్ల పరిపాలన, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కోసం గూర్చి ప్రజలకు వివరించడమైనది. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్రి ఉపఅధ్యక్షుడు గోరపల్లి రాము, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోరుపోలు అప్పారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు వల్లేపు కైలాష్, యూనిట్ ఇంచార్జ్ 5 వార్డ్ మెంబర్ అప్పికొండ శ్రీనువాసరావు , టీడీపీ నాయకులు కొప్పురు వెంకట రావు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలవరం ఎడమ కాలువ నీటి విడుదల చారిత్రాత్మక ఘట్టం

- వచ్చే నెల 2న ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు.. పాయకరావుపేట వద్ద చంద్రబాబు చేతుల మీదుగా జలహారతి
- సీఎం పర్యటనను కూటమి శ్రేణులు విజయవంతం చేయాలి : హోం మంత్రి అనిత పిలుపు





నక్కపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట):

పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తరలించే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. వచ్చే నెల 2వ తేదీన పాయకరావుపేట వద్ద నిర్వహించనున్న జలహారతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారని వెల్లడించారు. సీఎం పర్యటన నేపథ్యంలో సారిపల్లిపాలెంలోని హోం మంత్రి అనిత నివాసం వద్ద మంగళవారం ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మంత్రి అనిత అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు, స్వాగత కార్యక్రమం తదితర అంశాలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికేలా ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. భారీగా ప్రజలను సమీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నాయకులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతులకు ఎంతో మేలు చేసే చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. సాగునీటి కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నరైతుల కల నెరవేరబోతోందని పేర్కొన్నారు. గోదావరి జలాలు అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్రలో వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని జలహారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్డీఏ కూటమి నాయకులకు హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు.

ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్.....

- లవ్ జిహాద్, ఉగ్రవాదుల లింకులపై లోతుగా దర్యాప్తు...
- అనకాపల్లి పట్టణ పోలీసులకు బిజెపి నాయకుల ఫిర్యాదు.....



అనకాపల్లిరూరల్, ఆగస్టు 25 (మనసులో మాట):

కాకినాడకు చెందిన రైఫిల్ కోచ్ షేక్ సాదిక్ ఖాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నాయని, లోతుగా దర్యాప్తు చేసి ఏఈ నూకరాజు బాధ్యత న్యాయం చేయాలని బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. బిజెపి పట్టణ కమిటీ, గ్రామీణ కమిటీల ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అనకాపల్లి పట్టణసీఐకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సాదిక్ ఖాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నాయని,బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని విచారణ పరిధిని పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం, కాకినాడలో జరిగిన సాదిక్ ఖాన్ తన స్వార్థం కోసం కుట్రలతో లవ్ జిహాద్ పాల్పడిన కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్రంలో లవ్ జిహాద్ కు హిందువులు బలికాకుండా చేయాలని పోలీసులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వి.నర్సింగ్ యాదవ్, కె.సన్యాసిరావు, కొండకర్ల పిఎసిఏస్ ప్రెసిడెంటు గొంతిన సాయిరాం, బీజేపీ సీనియర్ నాయకులు ఉడా రమేశ్, మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి, బీజేపీ జిల్లా ఐటి సెల్ కన్వీనర్ కె సాయి రామ్ ప్రసాద్ ,బీజేపీ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ జి .శేషు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా టీడీపీ కార్యక్రమంలో పథకాలపై ప్రజల స్పందన.....

- ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో అవగాహన కల్పించండి.
- అరకు నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ నాగ జగదీశ్వరరావు.





హుకుంపేట, ఆగస్టు 25 మనసులో మాట

హుకుంపేట మండలం గత్తుం పంచాయతీ పరిధిలోని మారుమూల చీకటిపుట్టి గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. అరకు నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దుప్పటి ఈశ్వరమ్మ ఇంటి వద్ద నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంత వరకు అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. దీనికి ఈశ్వరమ్మ స్పందిస్తూ తనకు ఐదుగురు పిల్లలు ఉండగా నలుగురికి 'తల్లికి వందనం' పథకం అందిందని, చిన్న పిల్లవాడికి మాత్రం అందలేదని తెలిపారు. అలాగే ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వివిధ కేటగిరీల్లో పెన్షన్లు అందుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి కలిపి రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో తమ జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని గ్రామ ప్రజలు నాగ జగదీశ్వరరావుకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శతక బొంజు బాబు, ప్రధాన కార్యదర్శి వడ్డ శ్యామ్, ఉపాధ్యక్షులు కాకర్ల సుబ్బారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు సాంబే బాబురావు, గ్రామ కమిటీ కార్యదర్శి సేదరి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.కొండలరావు, బూత్ కమిటీ కన్వీనర్ సేదరి మహేష్, కాంద్రేగుల సత్యనారాయణ, ఎలమంచిలి బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇలం.. అదే మా ఇర్మలం.. సంచలన తెలుగు దిన పత్రిక

మెరైన్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయండి: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు,25, మనసులో మాట:





తీర ప్రాంత భద్రతకు ఒక కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మెరైన్ పోలీసు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తీర ప్రాంత భద్రత పై మెరైన్ పోలీస్, మత్స్యశాఖ, విపత్తుల నిర్వహణ శాఖల అధికారులతో ఆయన మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 193 కిలో మీటర్లు తీర ప్రాంతం విస్తరించి ఉందని, ఇందులో 11 మండలాలు, 142 గ్రామాలు ఉన్నట్లు వివరించారు. జిల్లాలో గల తీర ప్రాంతంలో 3 మెరైన్ పోలీసు స్టేషన్లు ఉన్నాయన్నారు. ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 172 మోటరైజ్డ్ బోట్లు ఉన్నాయన్నారు. తీర ప్రాంత పోలీసు స్టేషన్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, కాంపౌండ్ వాల్ లేదా ఫెన్సింగ్ కావాలని మెరైన్ పోలీసులు కలెక్టర్ ను కోరగా ఫెన్సింగ్ వేయమని పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు తెలియజేస్తామన్నారు. మోటరైజ్డ్ బోట్లు 1636 ఉండగా ఇందులో ఇన్సూల్ చేసిన బోట్లు 607 ఉన్నాయన్నారు. ఒక్కో బోటు ఖరీదు 30,500 రూపాయలని పేర్కొన్నారు. మెరైన్ పోలీసు స్టేషన్ కు ఇంటర్నెట్ సౌకర్యం అవసరం అవుతుందని మెరైన్ పోలీసు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తీర ప్రాంత ప్రజలకు, బీచ్ లకు వచ్చే పర్యాటకులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ ఉప సంచాలకులు సుమలత, ఎన్ఐసి ఉప సంచాలకులు కిరణ్ కుమార్, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి రాము, మెరైన్ డిఎస్పీ, విశాఖపట్నం ఎస్. కిరణ్ కుమార్, బారువా, బావనపాడు, కళింగ పట్నం సిఐలు రమేష్, డి. రాము, బి. ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

జిందాల్ నిర్వాసితుల కోసం పోరాడితే అక్రమ కేసుల : ఆదాడ మోహన్

- **3,500 మంది మహిళలతో వేడుకలకు ఏర్పాట్లు.. నాలుగు కమిటీల ఏర్పాటు**
- **మహిళలకు అసౌకర్యం కలగకుండా పక్కా ప్రణాళికతో నిర్వహణ : హోం మంత్రి అనిత**

నక్కపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట) :



మండలంలోని సారిపల్లిపాలెంలో ని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నివాసం వద్ద ఈనెల 28వ తేదీన వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గం నుంచి సుమారు 3,000 నుంచి 3,500 మంది మహిళలు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి అనిత తెలిపారు. వరలక్ష్మీ వ్రత కార్యక్రమం నిర్వహణ పై హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు నాలుగు కమిటీలను ఏర్పాటు చేశారు. స్టేజ్, ఇన్వైటింగ్, డిస్ట్రిబ్యూషన్, ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బాధ్యతలను నాయకులకు అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతం ప్రతి ఒక్కరి పండగ అని అన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పండగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని చేపడుతున్నామని, మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే మహిళలకు ప్రత్యేకంగా ఐడీ కార్డులు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఐడీ కార్డు ఉన్న మహిళలను మాత్రమే కార్యక్రమ ప్రాంగణంలోకి అనుమతించేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేసి వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అనిత పిలుపునిచ్చారు.

నేత్రదానంతో జీవితాల్లో వెలుగులు నింపండి.. మరెందరికో చూపునివ్వండి

- **జిల్లా అంధత్వ నివారణ సంస్థ మేనేజర్ పుష్పలత**

శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 , మనసులో మాట:



నిరంతర అవగాహన, కార్నియా సేకరణ ద్వారా సమాజంలో అంధత్వాన్ని పారద్రోలడమే లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఎస్. పుష్పలత పిలుపు నిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మగటపల్లి నేత్ర శాఖ కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను మంగళవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై రెడ్ క్రాస్ కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబరు 8వ తేదీ వరకు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా కంటిచూపు మందగించిన వారికి చికిత్సలు అందించడంతో పాటు విస్తృతస్థాయిలో చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ద్వారా ఇప్పటివరకు 597 మంది మరణానంతరం నేత్రదానం చేసినట్లు వెల్లడించారు. అనంతరం రెడ్ క్రాస్ పరిపాలనా భవనం నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు నినాదాలు చేస్తూ, ప్లకార్డుల ప్రదర్శనతో నిర్వహించిన ర్యాలీ ప్రజలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నేత్రదానంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు బి.చిన్మయరావు, పరిపాలనాధికారి ఏ.నర్సింగరావు, గుణాకర రావు, కే.సత్యనారాయణ, జి.రమణ, పి.సుజాత, బి.సతీష్ కుమార్, ఎన్. హర్షవర్ధన్ సహా యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్పెషల్ క్యాంపెయిన్లలో 228 క్లెయిమ్ లు స్వీకరణ : తహసిల్దార్ సూర్యకాంతం

గంట్యాడ, ఆగస్టు 25 (మనసులో మాట):



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గంట్యాడ మండలంలో రెండు రోజులపాటు నిర్వహించిన కొత్త ఓటర్ల నమోదు ప్రత్యేక క్యాంపెయిన్ లలో 228 క్లెయిమ్ లు అందాయని, మంగళవారం గంట్యాడలో తహసిల్దార్ సూర్యకాంతం తెలిపారు. ఆగస్టు 22, 23 తేదీలలో గంట్యాడ మండల పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ కొత్త ఓటర్ల నమోదు స్పెషల్ క్యాంపెయిన్ లు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఫారం 6 లకు సంబంధించి 202 క్లెయిమ్ లు, ఫారం 7 కు సంబంధించి మూడు క్లెయిమ్లు, ఫారం 8 కు సంబంధించి 23 వంతున మొత్తంగా 228 క్లెయిమ్ లు అందాయని తహసీల్దార్ సూర్యకాంతం తెలిపారు.

మా సేవలను గుర్తించండి....

- **డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఉద్యోగులు**

పాలకొండ, ఆగస్టు 25,మనసులో మాట:



పార్వతీ పురం మాన్యం జిల్లా పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రి లో వైద్య సిబ్బంది మా సేవలను గుర్తించండి మాకు న్యాయం చేయాలని దశాబ్దాలుగా విధులు నిర్వర్తిస్తున్న మాకు రెగ్యులర్ చెయ్యాలని మంగళవారం ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణ లో ఉదయం కాంట్రాక్టు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు తో నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి పాలకొండ సి హెచ్ కిషోర్ ఫార్మాసిస్ట్ ఆధ్వర్యంలో, స్వాతి, మోహన్ పార్మసిస్టు రేడియో గ్రాఫర్ శ్రీనివాస్, జగన్మోహిని నర్సులు కమలమ్మ రునీత, సుజాత, ప్రియాంక, హెబ్సీభ, కళావతి, రాణి ఆడియో మెట్రుసియన్ స్వాతి సుబ్రహ్మణ్యం, దమయంతి ల్యాబ్ టెక్నిషియన్స్ నిరసన వ్యక్తం చేస్తున్నారు.

ధరలు అదుపులోకి రావాలి... ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్

పార్వతీపురం జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 మనసులో మాట :



సామాన్య ప్రజలు పై భారం మోపే విధముగా నేడు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్ దుయ్యబట్టారు. బియ్యం, పప్పు నూనె, పంచదార ఇలా నిత్యవసర వస్తువులు ధరలు చూస్తుంటే ఇటీవల కాలంలోనే అధికమైందని ఆయన వివరించారు ముఖ్యంగా ప్రభుత్వాలు పేదలకు అనుకూలంగా ఉండాల్సింది పోయి పెత్తందారులకు వత్తాసు పలుకుతూ వాటి భారాన్ని ప్రజలపై రుద్దడం అనేది చాలా దారుణమని ఆయన విమర్శించారు ముఖ్యంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నేటికీ ఒక్క పెన్షన్ కూడా ఇవ్వని దాఖలాలు అనేకం అలాగే పేదవాడు మరింత పేదవాడిగా ఉంటూనే ఉన్నాడు ధనవంతుడు మరింత ధనవంతుడిగా పెరుగుతూనే ఉన్నాడన్నారు. నేడు మార్కెట్లోకి వెళ్లి సామాన్లు కొనే పరిస్థితి చాలా దారుణంగా ఉంది రూపాయి పతనానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని ఆయన అన్నారు.ఒకపక్క కార్మికులకు శ్రమదోపిడే తప్ప పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని వారికి శ్రమకు తగ్గ ఫలితం దక్కలేదన్నారు. నల్ల చట్టాలు నాలుగు తెచ్చి 44 చట్టాలను వెనక్కి నెట్టడంతో మరింత కష్టకాలానికి దారితీస్తుందన్నారు. దీనిపై వామపక్ష సంఘాలు మేధావులు ఇప్పటికే ప్రభుత్వాలకు వివరించిన సంఘటనలో అనేకం. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు నియంత్రించాలని ఈ ఉద్దేశంతో సెప్టెంబర్ 1న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి లక్షలాది ప్రజలు తరలి వస్తున్నారన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇలం.. అదే మా ఇర్మలం.. సంచలన తెలుగు దిన పత్రిక

సంస్కృతవాక్యరత్నా పుస్తకావిష్కరణ....

- ఫిన్ లాండ్ దేశంలో అంతర్జాతీయ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ బృందం పాల్గొంది

పాలకొండ, ఆగస్టు 24,మనసులో మాట :



విద్యాపరిశోధనలో భాగంగా ఫిన్ లాండ్ దేశం తుర్కు పాఠశాల లో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ బృందం సంస్కృతభాషాసప్తాహం సందర్భంగా శంకర రావు రచించిన సంస్కృత వాక్యరత్నాని పుకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. రచయిత బొరోతు శంకర రావు మాటలాడుతూ సంస్కృత వాక్యరత్నాని పుస్తకం భారతీయ తత్వం నుండి పుట్టినదని. నేటి సమాజానికి ప్రతి బింబమని సంస్కృతభాషలో ఉన్న వాక్యరత్నాలను తెలుగు హిందీ ఆంగ్లభాషలో అనువదించారని అంతర్జాతీయ పుస్తకమని విశేషాలు వివరించారు.

పాత మేడపర్తి లో నీటి కష్టాలు తీవ్ర రూపం దాల్చింది





- బోరు బావి మొరాయించడంతో గ్రామస్తులు విలవిలా

అనంతగిరి ఆగస్టు 25 మనసులో మాట

అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో పెద్దబిడ్డ పంచాయతీ పాత మేడపర్తి గ్రామంలో మంచినీటి కష్టాలు తీవ్ర రూపం దాల్చడంతో గ్రామస్తులు మంచినీటి కోసం విలవిలలాడుతున్నారు గ్రామంలోని సుమారు 40 గిరిజన కుటుంబాలు జీవనం గడుపుతున్నారు ప్రస్తుతం గ్రామస్తులు తాగేందుకు సరైన మంచి నీరు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామరు . గ్రామానికి ఏకైక ఆధారమైన మంచి నీటి బోరు గత 6 నెలలుగారో సరిగ్గా పని చేయకపోవడం ఈ దుస్థితి నెలకొందని గ్రామస్తులు తెలిపారు గ్రామస్తులో ఓకే బోరు బావి కావడంవలన ఎక్కువ శాతం నాణ్యమైన నీరు రాకుండా అప్పుడప్పుడు బురద నీరు రావడంతో గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో ఊట నీరే త్రాగవలసిన పరిస్థితి ఏర్పడిందని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు కలుషితమైన ఊట నీరు కాచుకొని తాగడం వలన చిన్న పిల్లలు, వృద్ధులు వాంతులు, విరేచనాలు వంటి భయంకరమైన అంటువ్యాధుల సంభవించే అవకాశాలు లేకపోలేదని ఎవరికి ఏ క్షణంలో ఏ రోగం ముంచుకొస్తుందోనని భయాందోళన చెందుతున్నారు తమ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానిక పంచాయతీ సెక్రెటరీ కి స్వయంగా కలిసి మొరపెట్టుకున్న వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం గ్రామస్తులు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం అత్యంత బాధకరమని గ్రామస్తులు వాపోతున్నారు ఇటువంటి తరుణంలో సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి పాత మేడపర్తి గ్రామ మంచినీటి సమస్య పరిష్కరించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో అనంతగిరి ఎంపీడీవో కార్యాలయం ముట్టడించక తప్పదని వారు తెలిపారు

సర్ ప్రక్రియ పూర్తి చేయాలి....

పాలకొండ, ఆగస్టు 24,మనసులో మాట :



సర్ ప్రక్రియ పూర్తి చేయాలని తాసిల్దార్ రాధాకృష్ణమూర్తి అన్నారు మంగళవారం అన్నవరం పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఓటర్ల దగ్గర నుంచి ఎన్ని ఫారాలు వచ్చాయి ఇంకా ఎన్ని రావాల్సి ఉన్నాయి అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఎటువంటి జాప్యం చేయకుండా వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. అదేవిధంగా ఆ గ్రామంలో ఉన్న ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఎంత మంది రోగులు ఉన్నారు.ఏ వ్యాధులతో వస్తున్నారు. అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.

గోదావరి జలాలతో ఉత్తరాంధ్రకు కొత్త వెలుగు.. సాగుకు భరోసా

- పోలవరం ఎడమ కాలువ జలహారతి కార్యక్రమానికి సీఎం చంద్రబాబు రాక.
- ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి అనిత.. అధికారులకు పలు సూచనలు.

పాయకరావుపేట, ఆగస్టు 25 మనసులో మాట:



పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు అందించే చారిత్రాత్మక ఘట్టానికి ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది. పోలవరం ఎడమ కాలువ జలహారతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారయంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. పాయకరావుపేట మండలం సీతారాంపురం నుంచి పీఎల్‌పురం, పాయకరావుపేట ప్రాంతాల వరకు పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదలకు సంబంధించిన ప్రాంతాలను రాష్ట్ర హోం మంత్రి అనిత పరిశీలించారు. జలహారతి కార్యక్రమానికి చేపడుతున్న ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణ, నీటి విడుదల ప్రాంతం, భద్రత, ప్రజల సౌకర్యాలు తదితర అంశాలపై హోం మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం ఉత్తరాంధ్ర రైతాంగానికి ఎంతో మేలు చేసే చారిత్రాత్మక ఘట్టమని మంత్రి అనిత పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఎదురుచూస్తున్న కల సాకారం కాబోతోందన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 35 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. గోదావరి జలాల రాకతో ఉత్తరాంధ్రలో సాగు విస్తీర్ణం మరింత పెరగడంతో పాటు రైతులకు సాగునీటి భద్రత కలుగుతుందన్నారు. ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో సాగునీటి లభ్యత రైతాంగానికి ఎంతో ఊరటనిస్తుందని హోం మంత్రి తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు అందుబాటులోకి వస్తే తాండవ, వరాహ, శారదా నదులకు కూడా నీటి లభ్యత పెరిగే పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబుని 'అపర భగీరథుడు'గా అభివర్ణించిన అనిత.. ఎన్నో సంవత్సరాలుగా సాధ్యం కాని పనిని ఆయన సంకల్పంతో సాకారం చేస్తున్నారన్నారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్ర పంటపొలాలకు చేరడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని పేర్కొన్నారు.

క్యాస్ట్ వైజ్ గ్రామపంచాయతీ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పబ్లికేషన్ ....

గంట్యాడ, ఆగస్టు 25 (మనసులో మాట):





ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు 2026 లో భాగంగా మంగళవారం గంట్యాడ గ్రామ సచివాలయం వద్ద కులాల వారి గ్రామపంచాయతీ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ను అధికారులు పబ్లికేషన్ చేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి కిరణ్ కుమార్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బూడి గాంధీ, నడుపూరు సురేష్, కునుకు శ్రీను, సచివాలయ ఉద్యోగులు, వెలుగు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారి కిరణ్ మాట్లాడుతూ, కులాల వారి గ్రామపంచాయతీ ఓటర్ జాబితాలో కులానికి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 28 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రూ. కోటి 83 లక్షల విలువైన 14.7 కిలోల గంజాయి హషీష్ ఆయిల్ స్వాధీనం

- ఒక మహిళ సహా ఐదుగురు అరెస్ట్
- ఆటో, రెండు బైకులు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు

నర్సీపట్నం రూరల్, ఆగస్టు 25, (మనసులో మాట) :







ఒరిస్సా రాష్ట్రం నుండి మైదాన ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న 14.7 కిలోల గంజాయి హషీష్ ఆయిల్ ను గొలుగొండ పోలీసులు స్వాధీనం చేసుకుని ఐదుగురిని అరెస్టు చేశారు. మంగళవారం నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు విలేకరులకు వివరాలను వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రం నుండి మైదాన ప్రాంతాలకు అక్రమంగా లిక్విడ్ గంజాయి రవాణా జరుగుతున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఈగల్ ఇంటిలి జెన్స్ ఇచ్చిన సమాచారంతో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ ఆధ్వర్యంలో గొలుగొండ, కేడీపేట, నర్సీపట్నం రూరల్ ఎస్ఐలు రామారావు, రిషికేశ్వరరావు, రాజారావు సిబ్బందితో కలసి గొలుగొండ మండలం చిన్నయ్యపాలెం శివారు ప్రాంతంలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో అనుమానాస్పదంగా వస్తున్న రెండు బైకులు ఒక ఆటోను తనిఖీ చేయగా 14.7 కిలోల హషీష్ ఆయిల్ (లిక్విడ్ గంజాయి) పట్టుబడింది అన్నారు. ఈ సంఘటనలో ఒక మహిళ సహా ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి హషీష్ ఆయిల్ తో పాటు ఒక ఆటో, రెండు బైకులు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. పోలీసులను చూసి ఆటో డ్రైవర్ పరారయ్యాడని, అతని కోసం గాలిస్తున్నామన్నారు. పట్టుబడిన హషీష్ ఆయిల్ విలువ సుమారు రూ. 1 కోటి 83 లక్షలు ఉంటుందని, వాహనాలతో కలిపి పోలీసులు స్వాధీనం చేసుకున్న మొత్తం ప్రాపర్టీ విలువ రూ. 1 కోటి 90 లక్షలని డీఎస్పీ తెలిపారు. పట్టుబడిన నిందితులపై ఎన్ డి పి ఎస్ చట్టం నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు. నిందితులు ఒరిస్సా రాష్ట్రంలోని హట్టగూడ లో లిక్విడ్ గంజాయి కొనుగోలు చేసి చెన్నై కి తరలించేలా ఏర్పాట్లు చేసుకున్నారన్నారు. లిక్విడ్ గంజాయిని ఆటోలో ఉంచి రెండు మోటార్ సైకిళ్ల పై ఇద్దరు పైలెట్లుగా వివిధ ప్రాంతాల మీదుగా నర్సీపట్నం వైపు వస్తూ చిన్నయ్య పాలెం వద్ద తనిఖీల్లో పట్టుబడ్డారన్నారు. ప్రస్తుతం అరెస్టు చేసిన ఐదుగురు వ్యక్తులకు గతంలో పలు గంజాయి రవాణా కేసులు ఉన్నాయని ఆయన వెల్లడించారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తూ రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

పాడేరు రూరల్ ఆగస్టు 25 మనసులో మాట



భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ నిషాంతి టి. అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ నుంచి రాష్ట్ర స్థాయి రెవెన్యూ అధికారులు నిర్వహించిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొని జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ప్రజలకు రెవెన్యూ సేవలను పారదర్శకంగా, జవాబుదారీతనంతో, నిర్ణీత సమయంలో అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జిల్లాలోని మొత్తం 1,400 గ్రామాల్లో మూడు విడతలుగా రీసర్వే ప్రక్రియ చేపడుతున్నామని, ఇప్పటికే మొదటి విడత సర్వే పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. రీసర్వేను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు వాటి భద్రతకు డిజిటలైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ, అసైన్డ్ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

పట్టాదారు పాసుపుస్తకాల్లో నమోదైన తప్పులను సరిదిద్ది రైతులకు సకాలంలో పాసుపుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మ్యుటేషన్లు, ఆర్ఓఆర్ ప్రక్రియలను ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రజలకు అందిస్తున్న రెవెన్యూ సేవలపై ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ ద్వారా సంతృప్తి స్థాయిని నిరంతరం సమీక్షించి, అవసరమైన చోట సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, మండల రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చీడివలస లో ఎల్ నినో ప్రభావం మీద అవగాహన సదస్సు

శృంగవరపుకోట, ఆగస్టు 25: (మనసులో మాట)



కొత్తవలస మండలంలోని చీడివలస గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కే వి రామ్ ప్రసాద్ అధ్యక్షతన ఎల్ నినో ప్రభావం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డా జి జోగి నాయుడు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన ఈ సంవత్సరం వ్యవసాయానికి సాగునీటి సమస్య ఉంది అని , తక్కువ నీటి వినియోగం ఉన్న పంటలను రైతులు సాగు చేసుకోవాలని తెలిపారు, రీజనల్ రీసెర్చ్ సెంటర్ అసోసియేట్ డైరెక్టర్ సిఎచ్ ముకుంద రావ్ మాట్లాడుతూ వీలైనంత వరకు రైతులు అపరాల సాగు చేయాలని తెలిపారు, డాట్ కోఆర్డినేటర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ వెద పద్ధతి వరి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె మహారాజన్, సహాయ వ్యవసాయ సంచాలకులు కొత్తవలస బి భానులత శాస్త్రవేత్తలు డా తేజేశ్వర రావు, డా స్వాతి రైతులు పాల్గొన్నారు.

వేతనదారుల హాజరు సంఖ్యను పెంచాలి

: డ్వామా పిడి శారదా దేవి

గంట్యాడ, ఆగస్టు 25 (మనసులో మాట):



వి బి జి రాంజీ పథకం పనులకు సంబంధించి వేతన దారుల సంఖ్యను పెంచాలని, మంగళవారం గంట్యాడ లో డ్వామా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శారదా దేవి సూచించారు. గంట్యాడ మండల పరిషత్ కార్యాలయంలో వి బి జి రాంజీ పథకం సిబ్బందితో ప్రత్యేక సమావేశం జరిపి పలు విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డ్వామా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శారదా దేవి మాట్లాడుతూ, పనులకు ఎక్కువ మంది వేతనదారులు హాజరయ్యే విధంగా వారిని మొబలైజ్ చేయాలని సూచించారు. నీటి భద్రతకు సంబంధించిన పనులు ఐడెంటిపై చేసి పనుల సంఖ్యను పెంచాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు

దూబ రాంబాబుకు ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ ప్రధానం చేసిన ప్రముఖులు

పాలకొండ, ఆగస్టు 24,అనసులో మాట :



మానవత్వం పరిమళించే మంచి మనిషి, నిష్కలంక హృదయుడు, నిస్వార్థపరుడు, నిజాయితీ కలిగిన మానవతా మూర్తి,మానవత్వానికి మరో రూపం, ద్రాతృత్వం కలిగిన దాన కర్ణుడు, ఆపదలో ఉన్నవారు అన్నా అని పిలిస్తే నేనున్నాను అనే భరోసా కల్పించే బాంధ వ్యుడు, నిబద్ధత కలిగిన నిస్వార్థ పరుడు,నిరంతర శ్రామికుడు,నిత్య కృషివలుడు ఇన్ని మంచి సుగుణాలు కలిగిన వ్యక్తి మనదూబరాంబాబు.ఈయన డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్యా సేవ సంక్షేమ పథకం లో విజయనగరం, పార్వ తీపురం జిల్లాల మేనేజర్ గా పేద ప్రజలకు సేవలు అందిస్తున్న వ్యక్తి దూబ రాంబాబు.ఈయన ఎక్కడ పని చేస్తే అక్కడ తన కంటూ ఒక గుర్తింపు సంపాదించి ఆ జిల్లా అధికారులు దగ్గర మన్ననలుతో పాటుప్రశంసలు పొంది జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అవార్డులు పొందడం అయనకి అనవాయితీగా వస్తుంది. స్వశక్తిగా ఎదుగు తున్న దూబ రాంబాబు ఎన్నో అవార్డులు అయనను వెతుకు కుంటూ ఆయన చెంతకు చేరి వాటి విలువలను మరంతా పెంచి కున్నయి. 80 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఈయన చేసిన సేవలను కొనియాడుతూ అమెరికాకు చెందిన "డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కి చెందిన ఛాన్స్ లర్ డాక్టర్. అమోస్ చేతులు మీదుగా మంగళ వారం విశాఖపట్నం ఉన్న పబ్లిక్ లైబ్రరీ హాల్ లో డాక్టరేట్ అవార్డు ప్రదానంతో పాటు సాలువ తో సన్మానం చేసి ఆయన సేవలను కొనియాడారు.రాంబాబు కి డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉందని అయన కుటుంబ సభ్యులు , స్నేహితులు, అభిమానులు, శ్రీ విజయ మల్టీ హాస్పిటల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

లైంగికంగా వ్యాపించే వ్యాధులపై అవగాహన...





పాలకొండ, ఆగస్టు 24, మనసులో మాట:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్, టు ఏపీశాక్ పార్వతీపురం మన్యం జిల్లా ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. అప్పారావు అధ్యక్షతన ఎయిడ్స్, లైంగిక వ్యాధుల వ్యాప్తిపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్, లైంగిక వ్యాధుల వ్యాప్తిపై విద్యార్థులు అవగాహన పెంచుకొని క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవరుచుకొని చెడు అలవాట్లకు లోను కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ గా హాజరైన ఏపీశాక్ ప్రతినిధి ఈ. జగదీష్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి, లైంగిక వ్యాధులు వ్యాప్తికి గల కారణాలు వాటి వలన కలుగు దుష్పరిణామాలు సవివరంగా తెలిపారు. అలానే హెచ్ఐవి ప్రమాదాన్ని అంచనా వేయడానికి నాకో వారు సూచించిన క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా లభించిన ప్రశ్నలను విద్యార్థులు చేత చేయించి సమాధానాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకరరావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా. బి .రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. ప్రభాకరరావు, అర్థశాస్త్ర విభాగాధిపతి డాఎస్. జగన్ మోహన రావు, ఏపీ శాక్ సిబ్బంది కె. అప్పన్న , జి. శ్రీనివాసరావు ఇతర ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గోమాతకు శస్త్రచికిత్స.. వింత దూడకు జన్మనిచ్చిన గోమాత.....

- **ఆవుకి ప్రాణాపాయం నుండి కాపాడిన డాక్టర్ కిరణ్ కుమార్**

టెక్కలి, ఆగస్టు 25 (మనసులో మాట) :







కోటబొమ్మాళి మండల కేంద్రంలో నిమ్మాడ పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్ సోమవారం అర్ధరాత్రి ప్రసవ వేదనతో బాధపడుతున్న గోమాతకు శస్త్ర చికిత్స చేయగా మృతి చెందిన వింత దూడ జన్మించింది. ఆవు ప్రాణాపాయం నుండి బయటపడింది. వివరాల్లోకి వెళితే.. కవిటి మండలం శవసానపుట్టుగ గ్రామానికి చెందిన రైతు ఈగల త్రినాథకు చెందిన నిండు చూలు ఆవు సోమవారం ఉదయం నుంచి ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతుండగా, గ్రామంలో ఉన్న సిబ్బంది మధ్యాహ్నం వరకు సాధారణ ప్రసవానికి ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్ ను సంప్రదించారు. అనంతరం ఆవును రాత్రి 10 గంటల సమయంలో కోటబొమ్మాళికి తరలించారు. పశువైద్యాధికారి కిరణ్ కుమార్ ఆవుని పరీక్షించి ఆవు గర్భంలో తల లేని దూడ ఉన్నట్లు గుర్తించారు. దూడ పరిమాణం, బరువు ఎక్కువగా ఉండటంతో పాటు అప్పటికే అది మృతి చెందినట్లు నిర్ధారించారు. సాధారణ ప్రసవానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో రైతు సమ్మతితో రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 1 గంట వరకు శస్త్రచికిత్స నిర్వహించి వింత దూడను బయటకు తీశారు.

నాలుగు కళ్లతో వింత ఆకారం:

బయటకు తీసిన దూడకు తల లేకపోయినప్పటికీ ఒక మెడ, రెండు చెవులు, ఎముకలు అతుక్కుని ఉన్నాయి. నాలుగు కళ్లతో పాటు అధికంగా రోమాలు ఉండటం విశేషంగా కనిపించింది. ఇలాంటి పరిస్థితిలో పుట్టిన దూడను వైద్య పరిభాషలో 'ఎసెఫాలిక్ ఫీటస్' లేదా 'ఫీటల్ మానస్టర్' అని పిలుస్తారని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు గర్భస్థ పిండం అభివృద్ధి చెందుతున్న సమయంలో ఏర్పడే జన్యుపరమైన అభివృద్ధి లోపాల కారణంగా ఇలాంటి అసాధారణ పిండాలు ఏర్పడే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. సకాలంలో శస్త్రచికిత్స నిర్వహించడం వల్ల ఆవు ప్రాణాపాయం నుంచి బయటపడిందని అన్నారు. ప్రస్తుతం ఆవు ఆరోగ్యంగా ఉంది. దీంతో రైతు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్మలజం.. సంచలన తెలుగు దిన పత్రిక

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి....

కోటవురట్ల (మనసులో మాట) జులై 25:



నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని స్థానిక పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. మంగళవారం స్థానిక ఏడీ కార్యాలయంలో మాకవరపాలెం,కోటవురట్ల మండలాలకు చెందిన పశు వైద్య అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. లంపీ స్కిన్ డిసీజ్ నివారణ టీకాల కార్యక్రమం ఈ నెలాఖరుతో పూర్తి చేయాలన్నారు. పశువులకు సోకే వ్యాధులపై పాడి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశు పోషణలో మెళకువలు వివరించాలన్నారు. అధిక పాల దిగుబడికి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేయాలన్నారు. ఎల్ నినో నేపథ్యంలో పాడి రైతులకు ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రకృతివ్యవసాయం ఎంతో లాభదాయకం: రీజినల్ తేమోటిక్ లీడ్ ప్రకాష్





గంట్యాడ, ఆగస్టు 25 (మనసులో మాట):

ప్రకృతి వ్యవసాయం బహు లాభదాయకమని, మంగళవారం గంట్యాడలో ప్రకృతి వ్యవసాయం రీజనల్ తెమోటిక్ లీడ్ కే ప్రకాష్ అన్నారు. గంట్యాడ వ్యవసాయ మండల కార్యాలయం వద్ద బి ఆర్ సి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం పాయింట్ పర్సన్స్ కి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకృతి వ్యవసాయం రీజినల్ తెమెటిక్ లీడ్ ప్రకాష్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, రైతులకి ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్ ని ఎ విధం గా రైతులకి అందుబాటులో ఉంచాలి, ప్రసుతం వున్న ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయం గా రైతులు పంటలు ఏ విధం గా పండించాలన్న అంశాలపై పాయింట్ పర్సన్స్ కి అవగాహనా కల్పించారు. రైతులకు అవసరమైన ఇన్పుట్ ని అందుబాటులో ఉంచాలన్నారు. బి ఆర్ సి పాయింట్ పర్సన్స్ అందరూ వ్యాపార వేత్త గా ఎదగాలని సూచించారు. గంట్యాడ మండల వ్యవసాయ అధికారి శ్యాం కుమార్ మాట్లాడుతూ, రైతులకు సమయానికి ప్రకృతి వ్యవసాయ ఉపకారణాలు పంటలకి తగిన విధం గా అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎగ్జిక్యూటివ్ స్వాతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

టెక్కలిలో ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం

టెక్కలి, ఆగస్టు 25(మనసులో మాట) :

ఎక్సైజ్ నేరాలకు సంబంధించి పట్టుబడిన వాహనాలను ఈ నెల 27న వేలం వేయనున్నట్లు టెక్కలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు తెలిపారు.
ఈ వేలం గురువారం ఉదయం 12 గంటలకు టెక్కలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయం వద్ద అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్,శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన ఔత్సాహికులు రూ.1,000 దరఖాస్తు రుసుము చెల్లించి పాల్గొనవచ్చని తెలిపారు. వేలం ప్రక్రియ అనంతరం దరఖాస్తు రుసుమును తిరిగి వాపసు చేస్తామని వెల్లడించారు.
వేలంపాటలో ప్రభుత్వంచే నిర్ణయించిన కనీస ధర కంటే ఎక్కువగా పాట పాడాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. వాహనం దక్కించుకున్న వేలం పాటదారుడు తాను పాడిన మొత్తానికి అదనంగా 18 శాతం రుసుముతో కలిపిన మొత్తం మొత్తాన్ని వెంటనే కార్యాలయంలో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం టెక్కలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయాన్ని సంప్రదించాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సూచించారు.

గన్నెలలో నిర్వహించినప్రజా సమస్యల పరిష్కార వేదికలో 64 అర్జీలు స్వీకరణ

- **జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ**

అరకులోయ, ఆగష్టు 25 (మనసులో మాట):



అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ మండలంలోని గన్నెల స్వర్ణ గ్రామ సచివాలయ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిషాంతి. టీ ఆదేశాలు మేరకు ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామంలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునివాటికి త్వరితగతిన పరిష్కారం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని జిల్లా జాయింట్ తిరుమణి శ్రీపూజపేర్కొన్నారు.మంగళవారం గన్నెల స్వర్ణ గ్రామంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సమస్యల స్వీకరణ కొరకు గ్రామస్తులనుండి అర్జీలను స్వీకరించారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో రెవిన్యూ తాగునీరు రహదారులు పాఠశాల, అంగన్వాడి భవనా లు,విద్యుత్, డ్రైనేజీ, పింఛన్లు ఇతర వ్యక్తిగతసంక్షేమ పథకాలకు సంబంధించిన అర్జీలను అధికారులకు సమర్పించారు. గ్రామ స్థాయిలో వచ్చిన అర్జీలు త్వరితగా ఫీల్డ్ స్థాయి లో పరిశీలించి పరిష్కారించాలని,స్కూల్, అంగన్వాడీ భవనాలకు సంబందించిన పనులు ఏ స్థాయిలో పరిశీలించి నివేదిక సిద్ధం చేసుకోవాలని మిగిలిన శాఖలు స్వీకరించిన అర్జీలను వెంటనే పరిశీలించి, సంబంధిత శాఖలఅధికారులసమన్వయంతో సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని తెలిపారు. మొదటిరోజు వచ్చిన అర్జీలు రెండోప రోజు జరగబోయే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో పరిస్కరం చూపేవిదంగా తెలియజేస్తారని వివరించారు .చదువుకున్న యువత స్వయం ఉపాధి స్కిల్ కు సంబందించిన ఉపాధి వైపు మొగ్గు చూపాలని ప్రభుత్వం విద్య అర్హతను బట్టి శిక్షణలు తీసుకొని ఉపాధి పొందాలని తెలిపారు.గన్నెలగ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలందరూ ఈఅవకాశాన్నిఉపయోగించుకునితమసమస్యలపైవినతిపత్రాలు అందజేయాల్సిందిగా తెలిపారు.ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆర్డిఓ భుజంగరావు, ఐటీడీఏ ఏపిఓ ఎం వెంకటేశ్వరావు, డీపీఓ కె. పి. చంద్ర శేఖర్,డిఇఓ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పి బి కె పరిమళ, పీడీ డిఆర్డిఏ, ఏడి సర్వే, డిఎల్పిఓ పి. ఎస్. కుమార్,డిఎం అండ్ హెచ్ ఓ రియాజ్బేగ,డిసిహెఎస్,అదనపు డిఎంహెఓ,పిడీ ఐసీడిఎస్, జిల్లా అటవీ శాఖఅధికారి ఉమామహేశ్వరీ,స్వర్ణ గ్రామ నోడల్అధికారిసత్యనారాయణ,ఈఈ ఆర్ డబ్ల్యు, ఈఈ పిఆర్, డిఎం ఆర్టీసి, డి ఎం సివిల్ సప్లై, జిల్లా మలేరియా అధికారి,వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారులు, మండల్ తాహశీల్దార్, ఎం పిడిఓ, పోలీస్ ఇతర జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతే ముఖ్యం: పాఠశాలల విద్యుత్ సమస్యలపై విద్యాశాఖ దృష్టి

- **జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు**

పార్వతీపురం జిల్లా ప్రతినిధి ఆగష్టు 25 మనసులో మాట :

పాఠశాలల్లో విద్యుత్ భద్రతపై ఏపీఈపీడీసీఎల్ అధికారులతో కలసి సమగ్ర తనిఖీలు చేపట్టనున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు విద్యార్థులు, సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ప్రమాదకర పరిస్థితుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా దెబ్బతిన్న లేదా వంగిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న తీగలు, పాఠశాల భవనాలు, ఆట స్థలాల మీదుగా వెళ్లే ఓవర్ హెడ్ లైన్లతో పాటు అంతర్గత వైరింగ్, స్విచ్ బోర్డుల లోపాలను అధికారులు ప్రత్యేకంగా పరిశీలిస్తారు.
అలాగే 3ఫేజ్ విద్యుత్ సరఫరా లేదా సామర్థ్యం పెంపు అవసరమున్న పాఠశాలలను గుర్తించి నివేదికలు రూపొందిస్తారు. ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి ప్రమాదకర పరిస్థితులను వెంటనే సరిచేయాలని జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు మరియు డెప్యూటీ ఈఓలను ఆదేశించారు. O లక్ష్యంతో అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, విద్యుత్ సమస్యలకు సంబంధించి ఏపీ ఈపీడీసీఎల్ (ఎస్ఈ) అధికారులను 7382585443 నంబరులో సంప్రదించవచ్చని తెలియజేశారు.

రానున్న స్థానిక ఎన్నికల్లో మేయర్ పదవికి డైరెక్ట్ ఎన్నికలు : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

- **భోగాపురం ఎయిర్పోర్ట్ ను జీవీఎంసీలో విలీనం ప్రతిపాదన..**

ఎన్ ఏ డి ,మనసులోమాట ఆగస్టు 25:



రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో మేయర్ పదవికి ప్రత్యక్ష (డైరెక్ట్) ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనివల్ల నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు.
మంగళవారం ఎంవీపీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన జీవీఎంసీ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలను వెల్లడించారు. నెల్లిమర్ల ఎమ్మెల్యేతో చర్చించి భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రాంతాన్ని కూడా జీవీఎంసీ పరిధిలో విలీనం చేసే ప్రతిపాదనపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు.
జీవీఎంసీ పరిధిలోని ప్రస్తుత 98 వార్డులను 120 వార్డులుగా పెంచే ప్రక్రియపై క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతోందని తెలిపారు.
భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి (రూరల్), పెందుర్తి నియోజకవర్గంలోని మండలాలను జీవీఎంసీలో విలీనం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ నాలుగు మండలాల పరిధిలో మొత్తం 79 గ్రామ పంచాయతీలు (ఆనందపురం26, పద్మనాభం22, భీమిలి 16, పెందుర్తి15) ఉన్నాయని, వీటిని జీవీఎంసీ పరిధిలోకి తీసుకురావడంపై స్థానిక నాయకులతో చర్చించి ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.
విలీన ప్రక్రియ కోసం ఈ రోజు నుంచే గ్రామసభలు నిర్వహించి తీర్మానాలను ప్రభుత్వానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. విలీనం వల్ల గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కోల్పోకుండా ప్రత్యేక నిధులు, పన్నుల మినహాయింపు లేదా వెసులుబాటు కల్పించాలని కోరతామన్నారు. నాలుగు మండలాల విలీనంపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ముఖ్యమంత్రికి ఏడాది క్రితమే లేఖలు అందించామని, ప్రభుత్వం కూడా సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు వెల్లడించారు. సెన్సస్ నిబంధనలు, డిలిమిటేషన్, కోర్టు కేసుల కారణంగా ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నామని, న్యాయపరమైన అడ్డంకులు అధిగమించి త్వరలోనే సజావుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ధీమా వ్యక్తం చేశారు. విశాఖ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కూటమి భారీ మెజార్టీతో కైవసం చేసుకుంటుందని గంటా ధీమా వ్యక్తం చేశారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇలం.. అదే మా ఇర్మలిలం.. సంచలన తెలుగు దిన పత్రిక

హోంగార్డ్ లకు హెల్త్ కార్డ్స్ అందజేత- విజయనగరం జిల్లా ఎస్పీ దామోదర్







విజయనగరం, ఆగస్టు 25
(మనసులో మాట జిల్లా ప్రతినిధి) :

జిల్లా పోలీసుశాఖలో క్రియాశీలకంగా పనిచేస్తున్న హోం గార్డులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తక్కువ వ్యయంతో కార్పొరేట్ వైద్యం అందించేందుకు పట్టణంలోని శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపినట్లు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మంగళవారం తెలిపారు. ఈ చర్యలు ఫలితంగా పట్టణం లోని శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎం.డి. ప్రముఖ ఆర్థో సోషలిస్ట్ డా. అక్కేన శ్రీరామ్మూర్తి పోలీసుశాఖపై అభిమానంతో హోం గార్డ్స్ కు హెల్త్ కార్డ్స్ ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. హోం గార్డ్స్ లేదా వారి కుటుంబ సభ్యులు ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడినట్లయితే వారికి కేవలం రూ.100/ ల రిజిస్ట్రేషన్ రుసుంతో స్పెషలిస్ట్ డాక్టర్స్ కన్సల్టేషన్ ఇవ్వనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. స్పెషలిస్ట్ వైద్యుల పరీక్షల అనంతరం వారికి నిర్వహించే ఎక్స్ రే, ల్యాబ్ టెస్ట్స్ ఉచితంగాను, ఎం.ఆర్.ఐ., సిటీ బ్రెయిన్, ఎండోస్కోపిక్, అబ్డామినల్ స్కాన్ లను 50శాతం రాయితో నిర్వహిస్తారన్నారు. అత్యవసర వైద్య సేవలను హోం గార్డ్స్, వారి కుటుంబ సభ్యులకు అన్ని వేళల్లో (24గంటలు) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందిస్తారన్నారు. ఆసుపత్రిలో ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, న్యూరో సర్జరీ, న్యూరాలజీ, చెవి, ముక్కు, గొంతు, యురాలజీ, కంటి, డెంటల్, ప్లాస్టిక్ సర్జరీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపిక్, డయాలసిస్, గైనికాలజీ, జనరల్ సర్జరీ, లేజర్ సర్జరీ నిపుణులు అందుబాటులో ఉండి, వైద్య సేవలు అందించనున్నారు. హోం గార్డ్స్ కు హెల్త్ కార్డ్స్ ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపీఎస్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. హోం గార్డ్స్ కు హెల్త్ కార్డ్స్ అందించుటకు ముందుకు వచ్చిన ఆర్థో స్పెషలిస్ట్ డా. అక్కేన శ్రీరామ్మూర్తి, శ్రీమతి లక్ష్మీ శ్రీ రామ్మూర్తి, డా. మాధురి సుధ లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. అక్కేన శ్రీరామ్మూర్తి, శ్రీమతి లక్ష్మీ శ్రీ రామ్మూర్తి, డా. మాధురి సుధ, డా.రాజేష్, జోషి (హెచ్.ఆర్), ఆసుపత్రి సిబ్బంది, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆర్.రమేష్ కుమార్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, హోం గార్డ్స్ పాల్గొన్నారు.

అమూల్య శ్రీకృష్ణ ప్రియ జన్మదిన వేడుకలలో ద్వారపురెడ్డి....

- **భారీగా హాజరైన బిజెపి శ్రేణులు...**

అనకాపల్లి రూరల్, ఆగస్టు 25
(మనసులోమాట):

బిజెపి అటల్జీ మండల్ ఐటీ సెల్ కన్వీనర్ ఆడారి కృష్ణ మౌనిక దంపతుల కుమార్తె అమూల్య శ్రీ కృష్ణప్రియ జన్మదిన వేడుకలలో అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ద్వారపురెడ్డి



పరమేశ్వరరావు, బొడ్డేడ నాగేశ్వరరావు ముఖ్యంగా వక్తలుగా హాజరయ్యారు. రాష్ట్రంలో పేరొందిన నూకాంబిక అమ్మ వారు ఆలయ సమీపంలోఅట్టహాసంగా జరిగిన జన్మదిన వేడుకలలో పరమేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొని అమూల్య శ్రీ కృష్ణప్రియను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో దాడి వీరునాయుడు స్వామి, మారిశెట్టి భాస్కరరావు, కొమ్మ నాపల్లి సన్యాసిరావు, కాసర్ల పవన్, భానుమతి, ఓరుగంటి నాగమణి, కనకమహాలక్ష్మి, నాగేశ్వరి శేషు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించి, దేశ పాలనలో మార్పు తీసుకురావాలి..

- **సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ జయప్రదం చేయండి**

ఎన్ ఏ డి , మనసులోమాట,ఆగస్టు 25:

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె దించి, దేశ పాలనలో మార్పు తీసుకురావాలని డిమాండ్ తో సెప్టెంబర్ 1న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం మన్మధరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఉదయం పూర్ణ మార్కెట్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద చలో ఢిల్లీ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ హటావో, దేశ్ కి బచావో నినాదంతో సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చిందని తెలియజేశారు. మోడీ సర్కార్ దేశంలో పాలన పగ్గాలు చేపట్టి 12 ఏళ్ల అవుతుందని ప్రజలు, రైతులు, కార్మికులు, యువజన, విద్యార్థులు, మహిళలు సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా



వైఫల్యం చెందిందని తెలిపారు. ఈ 12 ఏళ్లలో అదానీ అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు, పారిశ్రామికవేత్తల ప్రయోజనాలు కాపాడేందుకే మొగ్గు చూపుతోందని విమర్శించారు. ప్రజల సంపదతో నిర్మిత మైన ప్రభుత్వ రంగ పరిశ్రమలైన రైల్వే, ఓడ రేవులు, స్టీల్ ప్లాంట్, విమానాలు, ఖనిజాలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ వంటి రంగాలను కారు చౌకుగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ముగ్గు చూపుతోందని, ఇది ముమ్మాటికీ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమే కాక, దేశద్రోహ చర్యని ధ్వజమెత్తారు. దేశంలో 90 శాతంగా ఉన్న శ్రామిక ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు సేవలో తరిస్తుందన్నారు. దేశంలో ధరల పెరుగుదల, నిరుద్యోగం పెరగడం, ప్రజలకు విద్య ,వైద్యం అందని ద్రాక్షగా మారడం, శ్రామికులు కొనుగోలు శక్తి పడిపోవడం , దళితులు మహిళలు, మైనారిటీలు ఆదివాసీలపై దాడులు వంటి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో ఏ ప్రధాన మంత్రి తిరగనన్ని విదేశీ పర్యటనలు మోడీ జరిపారని, దీనికి వేల కోట్ల రూపాయలు నిధులు వెచ్చించారని అంటూ ఒక్క 2025 సంవత్సరంలోనే విదేశీ పర్యటనలకి 185 కోట్లు ఖర్చు పెట్టారని విమర్శించారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ప్రజలకు డబ్బులు పంచే సంస్కృతి పోవాలని, బ్యాలెట్ ద్వారానే ఓట్లు వేయించుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో మేస్త్రీలు బి సాంబయ్య, జి సూరిబాబు, ఎం శ్రీనివాసరావు, ఏ పైడిరాజు, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

జాంబవ భవన నిర్మాణానికి 35వేలు విరాళం



చోడవరం, ఆగస్టు 25,
(మనసులో మాట)

పట్టణంలో స్థానిక కోపరేటివ్ కాలనీలో జరిగిన మాదిగ ఉద్యోగ సమైక్య సమావేశంలో జాంబవ భవన నిర్మాణానికి అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఎం ఈ ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు, చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ పులగుజ్జుల రమణ జాంబవ భవన నిర్మాణం కోసం 35వేలు విరాళం ఎంఇఎఫ్ అనకాపల్లి జిల్లా కార్యవర్గానికి మంగళవారం అందించారు.ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య తరపున ఆయన సాలువా తో సత్కరించారు. జాంబవ భవన నిర్మాణం కోసం ముందుకు రావడం చాలా సంతోషమని ప్రతి మాదిగ ఉద్యోగి ఆయనను ఆదర్శంగా తీసుకొని జాంబవ భవన నిర్మాణానికి ముందుకు రావాలని మాదిగ ఉద్యోగుల సమైక్య అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు నీటి పల్లి ముత్యాలరావు, మాజీ అనకాపల్లి జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కండెల్లి వెంకట్రావు మాజీ జిల్లా కోశాధికారి పెడమట్ల తాతాజీ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తల ఈశ్వరరావు కోరారు ఈ సందర్భంగా పులగుజ్జుల రమణను ఘనంగా సత్కరించారు.

తురువోలు లో ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం

- **0-6 ఏళ్ల పిల్లల పోషణ, భద్రత, రక్షణపై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ**

చీడికాడ, ఆగస్టు 25, (మనసులో మాట)

జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండలంలో తురువోలు హైస్కూల్లో జరుగుతున్న పేస్2 మూడు రోజులుగా జరుగుతున్న శిక్షణ తరగతులు మంగళవారం ముగిసాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సుకుమార్ మాట్లాడుతూ పుట్టినప్పటి నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లల యొక్క పోషణ, భద్రత, రక్షణ అనే అంశంపై అంగన్‌వాడీ కార్యకర్తలందరికీ ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మాడుగుల ఐసిడిఎస్ పివో జి ఎర్రయమ్మ సూపర్వైజర్ పి చిన్నమ్మలు మండల విద్యాశాఖ అధికారి బీవీ రమణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ సీనియర్ ఉపాధ్యాయులు జీపీఏ నాయుడు డి ఆర్ పి లు కె కాసుబాబు కె సురేష్ గౌరీ శంకర్ అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు



చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు ను విజయవంతం చేయండి : ఎల్ సత్యారావు

శృంగవరపుకోట, ఆగస్టు 25:
(మనసులో మాట)

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు ని విజయవంతం చేయండి జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ ఎల్. సత్యారావు. అయిన మాట్లాడుతు విజయనగరం జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ని ఈ నెల 27 వ తేదీన పాఠశాల స్థాయి లో జరుగుతుందని కన్వీనర్ ఎల్. సత్యారావు తెలిపారు.విద్యార్థులు లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, సైన్స్ టెంపర్ ని పెంపొందించడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని



తెలిపారు. మండలం లో 5 ప్రభుత్వ, 4 ప్రైవేటు పాఠ శాలలు పాల్గొంటున్నాయి తెలిపారు. పాఠశాల స్థాయి లో ప్రభుత్వ , ప్రైవేట్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్స్ ప్రోత్సాహం తో టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయాలని తెలిపారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన బొడ్డేడ ప్రసాద్

మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట



తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం అనంతరం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ , మునగపాక పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థలు ఎన్నికలపై చర్చించినట్లు తెలిసింది.

మెప్మా ఆర్పీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి..

- ఏపీ మెప్మా ఆర్.పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) డిమాండ్

ఎన్ ఏ డి, మనసులోమాట,ఆగస్టు 25:



మెప్మా ఆర్పీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ మెప్మా ఆర్.పి ఉద్యోగుల సంఘం(సిఐటియు) నేతలు డిమాండ్ చేశారు. మెప్మా ఆర్పీ ఉద్యోగుల 3నెలల బకాయి జీతాలు చెల్లించాలని, పనికి తగ్గ వేతనం పెంచాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు.
కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మెప్మా ఆర్పీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసనకు దిగాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అన్నారు.
కనీస వేతనం రూ.26,000 అమలు చేసి, జీతాలు సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్పీలపై రాజకీయ వేధింపులను తక్షణమే ఆపాలన్నారు. అవసరం లేని యాప్లు, అదనపు ఆన్లైన్ పనులను రద్దు చేసి ఆర్పీలకు పని ఒత్తిడిని తగ్గించాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు చేయాల్సిన పనులను ఆర్పీలపై మోపడం సరికాదన్నారు.
లాగిన్లు నిలిపివేసిన ఆర్పీలకు వెంటనే లాగిన్ సౌకర్యం కల్పించాలన్నారు. లాగిన్లు ఆపడం ద్వారా వారి విధులను, ఉపాధిని అడ్డుకోవడం తగదని చెప్పారు. ఆర్పీల సేవలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. పట్టణ పేదల సంక్షేమం, మహిళా సంఘాల బలోపేతం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారు కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు.
విశాఖలో ఆర్పీలు చేస్తున్న నిరసనను ప్రభుత్వం సానుకూలంగా తీసుకుని, చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

నక్కపల్లిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ముసాయిదా జాబితా ప్రదర్శన

- 33 గ్రామ పంచాయతీల్లో జాబితాల అందుబాటులో ఉంచిన అధికారులు

నక్కపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట) :



మండల వ్యాప్తంగా గల అన్ని గ్రామ పంచాయతీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ముసాయిదా జాబితాలను ప్రదర్శించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల పరిషత్ కార్యాలయం వద్ద కూడా ఈ ముసాయిదా జాబితాలను ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచినట్లు మంగళవారం ఎంపీడీఓ కె. చలపతిరావు, పరిపాలనాధికారి డి.సీతారామరాజులు తెలిపారు. ఈ మేరకు 33 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల వివరాలను జాబితాల్లో పొందుపరిచినట్లు వారు తెలిపారు. సంబంధిత గ్రామాల ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు తప్పులు ఉంటే నిబంధనల ప్రకారం అధికారుల దృష్టికి తీసుకురావాలని చలపతిరావు, సీతారామరాజులు కోరారు.

అజీం ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్‌పై ఎస్‌హెచ్‌జీ మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలి

- ఆడపిల్లల ఉన్నత చదువులకు అజీమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్ 2026-27
- ఏడాదికి రూ. 30 వేల స్కాలర్‌షిప్ ప్రకటన
- వెలుగు సిబ్బంది, వీఓఏలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి
- బ్రోచర్ ఆవిష్కరణలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి/విజయనగరం, ఆగస్టు 25 (మనసులో మాట) :





అజీం ప్రేమ్‌జీ ఫౌండేషన్ అందిస్తున్న 2026-27 విద్యా సంవత్సరపు స్కాలర్‌షిప్‌పై స్వయం సహాయక సంఘాల మహిళల కుమార్తెలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ప్రతి విద్యార్థిని దరఖాస్తు చేసుకునేలా వెలుగు క్షేత్రస్థాయి సిబ్బంది, వీఓఏలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన బాలికలు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఇలాంటి అవకాశాలు ఎంతో ఉపయోగం అని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలు.. వారి కుటుంబాల్లో అర్హత కలిగిన బాలికలకు ఈ సమాచారం చేరేలా వీఓఏలు, కమ్యూనిటీ క్యాడర్, వెలుగు సిబ్బంది ఇంటింటికీ అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. ఈ పథకంలో అర్హత కలిగిన ప్రతి విద్యార్థినికి రు. 30 వేల స్కాలర్‌షిప్ అందుతుందని.. 2026-27 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం డిగ్రీ /డిప్లొమా కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థినులు ఈ పథకానికి అర్హులు అని మంత్రి తెలిపారు. 10, 12 తరగతులు ప్రభుత్వ పాఠశాల / కళాశాలలో పూర్తి చేసి ఉండాలని.. ఈ స్కాలర్‌షిప్ 2 5 సంవత్సరాల కాలానికి కోర్సును బట్టి కొనసాగుతుందని మంత్రి చెప్పారు. ఈ స్కాలర్‌షిప్ కోసం మొదటి దశలో ఈ నెల 31 వరకు, రెండో దశలో జనవరి 1, 2027 నుంచి జనవరి 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఇక దరఖాస్తు చేసుకునే వారు ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలు, 10వ మరియు 12వ తరగతి మార్కుల మెమోలు, అడ్మిషన్ ప్రూఫ్ వంటి అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలి. ఈ పథకాన్ని అర్హత ఉన్న ప్రతి విద్యార్థి ఉపయోగించుకునేలా వెలుగు సిబ్బంది, వీఓఏలు తమ పరిధిలోని స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో స్కాలర్‌షిప్ వివరాలను తెలియజేయాలని మంత్రి కోరారు. అర్హత, అవసరమైన పత్రాలు, దరఖాస్తు గడువు తదితర అంశాలను స్పష్టంగా వివరించి, ఆసక్తి ఉన్న విద్యార్థినులకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. విద్యార్థినుల భవిష్యత్తుకు ఉన్నత విద్యే బలమైన పునాది అని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభావంతులైన బాలికలు చదువును మధ్యలోనే ఆపకుండా ఇలాంటి స్కాలర్‌షిప్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అజీమ్‌ప్రేమ్‌జీ ఫౌండేషన్ పార్ట్‌నర్ ఆర్గనైజేషన్, ప్రాజెక్ట్ మేనేజర్ పి. చిట్టిబాబు, స్టేట్ కోఆర్డినేటర్ కేసీహెచ్. బంగార్రాజు పాల్గొన్నారు.

సెట్టిపాలెంలో కాఫీ పొడి తయారీ కేంద్రానికి శంకుస్థాపన

మాకవరపాలెం, ఆగస్టు 25: (మనసులో మాట)



మాకవరపాలెం మండలం సెట్టిపాలెం గ్రామంలో కాఫీ పొడి తయారీ కేంద్రం ఏర్పాటుకు సెప్టెంబర్ 4వ తేదీన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జీసీసీ జనరల్ మేనేజర్ తెలిపారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ కార్యక్రమానికి హాజరై శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.
ఈ నేపథ్యంలో కాఫీ పొడి తయారీ కేంద్రం ఏర్పాటు చేయనున్న స్థలాన్ని మాజీ సర్పంచ్ అల్లు రామనాయుడు, జీసీసీ సిబ్బంది పరిశీలించారు. కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన స్థల పరిస్థితులు, ఇతర ఏర్పాట్లపై వారు పరిశీలన చేశారు. సెట్టిపాలెంలో కాఫీ పొడి తయారీ కేంద్రం ఏర్పాటుతో గిరిజన రైతులకు, కాఫీ సాగుదారులకు ప్రయోజనం కలగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు.

టెక్కలి మండల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఏర్పాటు

- విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాం: ఎస్ఎఫ్ఐ

టెక్కలి, ఆగస్టు 25 (మనసులో మాట) :



విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. టెక్కలిలో మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) టెక్కలి మండల నూతన కమిటీని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్నారు.
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి. రామ్మోహన్ ఆధ్వర్యంలో, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు డి. చందు, కార్యదర్శి ఖగేష్ టెక్కలి మండలంలోని విద్యార్థులతో సమావేశమై విద్యారంగంలో నెలకొన్న సమస్యలు, స్థానిక విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై చర్చించారు.
శ్రీకాకుళం జిల్లా సహాయ కార్యదర్శి ఉర్జాన దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టెక్కలి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా వంశీ, కార్యదర్శిగా చందు ఎన్నికయ్యారు. వీరితో పాటు 15 మంది సభ్యులతో నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ టెక్కలి మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, విద్యార్థుల హక్కుల సాధన కోసం నూతన కమిటీ ఆధ్వర్యంలో మరింత బలమైన ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు.

పేద కళాకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్, ఇళ్లు మంజూరు చేయాలి

- విజయనగరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన కళాకారులు





విజయనగరం, ఆగస్టు 25 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :

కళారంగ సమస్యలు పరిష్కరించాలని, కళాకారులకు న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు తామాడ రాము, ప్రధాన కార్యదర్శి కాళ కృష్ణ ఆధ్వర్యంలో విజయనగరంలో స్థానిక జ్యోతిరావు , సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కళా ప్రదర్శనలు చేసి అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి డిఆర్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నిర్మాణ బాధ్యులు బుగత అశోక్ మాట్లాడుతూ సాంస్కృతిక రంగానికి ముఖ్యంగా కళాకారులకు సరైన ప్రోత్సాహం లేనందువలన కళారంగం దుర్భరమైన పరిస్థితిలో నేడు కొట్టుమిట్టాడుతూ వున్నదని, తరతరాలుగా మన జిల్లాలో జానపద, గ్రామీణ, పౌరాణిక, పద్య, నాటక రంగాలలో కళారూపాలు వున్నాయని, వాటికి ప్రభుత్వం నుండి సరైన ఆదరణ, ప్రోత్సాహం కరువైందని, ఆయా కళారంగాల లోనైపుణ్యం కలిగిన కళాకారులకు గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు. గతంలో కళాకారులకు ప్రత్యేకమైన పెన్షన్ విధానం వుండేదని ఇప్పుడు పెన్షన్ విధానమే లేకుండా పోయిందని, కళాకారులకు ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని, సమాజాన్ని చైతన్యవంతులను చేస్తూ వినోదాన్ని, విజ్ఞానాన్ని పంచే కళాకారుల పరిస్థితి దుర్భరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర సాంస్కృతిక శాఖకు ప్రతి ఏటా 500 కోట్ల రూపాయలు కేటాయించాలని, అర్హత కలిగిన 50 సంవత్సరాలు నిండిన ప్రతి పేద కళాకారుడికి నెలకు 10 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రం మాదిరిగా మన రాష్ట్రంలో కూడా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సారథిని ఏర్పాటు చేసి కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రతి కళాకారునికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, నెలలో కనీసం 15 రోజులు పాటు వేతనంతో కూడిన కళా ప్రదర్శనలకు అవకాశాలు కల్పించాలని, నంది నాటకోత్సవాలలో గ్రామీణ, జానపద కళారూపాల విభాగాన్ని పోటీలలో చేర్చి ప్రతి ఏటా తప్పనిసరిగా నిర్వహించాలని, పేద కళాకారులకు మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించి ప్రభుత్వ ఖర్చులతో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, పురస్కారాల ఎంపికలో పారదర్శకత పాటించి అర్హులైన వారికి మాత్రమే అవార్డులు ఇవ్వాలని, విజయనగరం జిల్లా కేంద్రంలో గురజాడ కళాక్షేత్రాన్ని నిర్మించి మండల కేంద్రాలలో ఓపెన్ థియేటర్లను ఏర్పాటు చేయాలని, కళాకారులకు బస్, రైలు ప్రయాణాలలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.

అనికో ప్రొడక్షన్స్ సంస్థ 'టైమ్ పారడాక్స్' చిత్రం ముహూర్తపు షాట్ ప్రారంభం

ఎన్ ఏ డి ,మనసులోమాట ఆగస్టు 25:





నగరంలోని ద్వారకానగర్, క్వాలిటీ ఇన్ బెంజ్ కృష్ణ హోటల్‌లో మంగళవారం అనికో ప్రొడక్షన్స్ సంస్థ 'టైమ్ పారడాక్స్' సినిమా ముహూర్తం షాట్ తో ప్రారంభమైంది. ఈ చిత్రానికి కళ్యాణ్ కౌశిక్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తెలుగులో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రధాన పాత్రల్లో కొత్తవారికి అవకాశం కల్పిస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ముహూర్తం కార్యక్రమానికి సినిమా మెయిన్ లీడ్స్ నటులతో పాటు చిత్ర బృందం హాజరయ్యారు. ఈ చిత్రంలో నిఖిల్ మంగళంపల్లి, సాత్విక్, శ్రీవల్లి, నికిత ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. హిమబిందు లైన్ ప్రొడక్షన్‌లో భాగస్వామ్యం కాగా, కార్తీక్ డీఓపీగా, శివ అసిస్టెంట్ డైరెక్టర్‌గా (ఏడీ) బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొత్తవారిని ప్రోత్సహిస్తూ రూపొందుతున్న 'టైమ్ పారడాక్స్' సినిమా షూటింగ్ నేటి నుంచి ప్రారంభం కావడంతో చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేసింది. సినిమా విజయవంతం కావాలని చిత్ర యూనిట్ ఆకాంక్షించింది.

ముగిసిన జ్ఞాన జ్యోతి రెండో విడత శిక్షణ కార్యక్రమం.....

- అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యకు పెద్దపీట.
- అనంతగిరి ఐసీడీఎస్ పీఓ ఎన్ సుగుణ.

అనంతగిరి ఆగస్టు 25 మనసులో మాట





అల్లూరి జిల్లా అనంతగిరి మండలం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరింత మెరుగైన విద్యా బోధన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగానే 'జ్ఞాన జ్యోతి' రెండో విడత శిక్షణా తరగతులను విజయవంతంగా నిర్వహించినట్లు అనంతగిరి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ సుగుణ తెలిపారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల 1 లో గత ఆరు రోజులుగా జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో అనంతగిరి మండలానికి చెందిన మొత్తం 250 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారని సిడిపిఓ ఎన్. సుగుణ పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలను పటిష్టమైన ప్రీస్కూల్స్ తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ, ఐసీడీఎస్ శాఖల సమన్వయంతో ఈ తరగతులు నిర్వహించినట్లు పీఓ సుగుణ వివరించారు. ముఖ్యంగా అంగన్వాడీ పిల్లల ఆరోగ్యం, పౌష్టికాహారం, రక్షణ, సంరక్షణలతో పాటు విద్యా బోధనలో డిజిటల్ సాధనాల వినియోగంపై కార్యకర్తలకు నైపుణ్యాభివృద్ధి కల్పించామన్నారు. 'ఆధార్ శిల నవ చేతన వంటి వినూత్న కార్యక్రమాల అమలు, బడికి పిల్లలను సన్నద్ధం చేయడం, వారి సర్వతో ముఖాభివృద్ధిలో తల్లిదండ్రులను ఎలా భాగస్వాములను చేయాలనే కీలక అంశాలపై నూతన ఒరవడిలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ అందించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఆధునిక విద్యాబోధనపై కార్యకర్తల్లో పూర్తి అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారుఈ 'జ్ఞాన జ్యోతి' కార్యక్రమంలో సూపర్వైజర్లు జి కృష్ణ వేణి, సరస్వతి, సునీత,వరలక్ష్మి, లక్ష్మీదేవి, షకిల,సంతోషి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కాంప్లెక్స్ తీర్చిదిద్దుతాం

- జిల్లా ప్రజా రవాణా అధికారిణి ప్రవీణా



రావికమతం ఆగస్టు 25 (మనసులో మాట):

రావికమతం ఆర్టీసీ కాంప్లెక్స్ ను ప్రయాణికులు అవసరానికి తగిన విధంగా తీర్చిదిద్దుతామని అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా అధికారిని ప్రవీణా తెలిపారు. మంగళవారం ఆమె రావికమతం ఆర్టీసీ కాంప్లెక్స్ పరిశీలించారు. ఈ కాంప్లెక్స్ మొత్తం తమ శాఖ అద్దెకి ప్రాతిపదికన ఇచ్చారని తనకు ఇటీవల తెలిసిందన్నారు. దీనిని ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా ఖాళీ చేయించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ కు వ్యక్తిగతంగా తనకు పలువురు యువకులు ఫిర్యాదులు ఇచ్చారన్నారు. ఈ మేరకు ఆర్టీసీ కాంప్లెక్స్ ఏ స్థితిలో ఉందో పరిశీలించేందుకు వచ్చానని తెలిపారు. అన్ని దుకాణాలు అద్దె ప్రాతిపదికన ఇచ్చినందున, మరొక ఐదు సంవత్సరాలకు కూడా అద్దెకు ఇవ్వడానికి ఇటీవల టెండర్లు కూడా పూర్తి అయ్యాయని సిబ్బంది ద్వారా తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో కాంప్లెక్స్ లో షాపులు అద్దెకు తీసుకున్న వారికి, ప్రయాణికుల కు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా ప్రయాణికులకు వేచి ఉండేందుకు అవసరమైన కుర్చీలు, మరుగుదొడ్లు, త్రాగునీరు తదితర సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డిపో మేనేజర్ ఆచారి పాల్గొన్నారు.

రేబాక గూడుపమ్మ తల్లిని దర్శించుకున్న వైసీపీ నేతలు

- అమ్మవారికి కుంకుమ పూజలు.. భక్తులతో సందడిగా ఆలయ పరిసరాలు



నక్కపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట) :

మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పాయకరావుపేట పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ జగతా శ్రీనులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తమ గోత్రనామాలతో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీనులను ఘనంగా సత్కరించారు. అమ్మవారి దర్శనం కోసం మండలంలోని పలు గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడాయి. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఆలయానికి వచ్చిన పలువురు భక్తులు అక్కడే వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. రోజంతా ఆహ్లాదకర వాతావరణంలో గడుపుతూ అమ్మవారి ఆశీస్సులు పొందారు.

లవ్ జిహాద్ ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలి: బీజేపీ



వి మాడుగుల ఆగస్టు 25 (మనసులో మాట)

మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో లవ్ జిహాద్ పేరుతో జరుగుతున్న ఘటనలపై పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ ఆదేశాల మేరకు మండల బీజేపీ అధ్యక్షుడు మెలిపాక స్వామి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మాడుగుల సబ్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.
పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సాధి ఖాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చట్టపరమైన నిబంధనల ప్రకారం సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

ఆసియా జూనియర్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలో ఎస్ రాయవరం బాలికకు 6 వ స్థానం

ఎస్. రాయవరం, ఆగష్టు 25, (మనసుమాట):



ఈనెల 16 నుండి 25 వతేదీ వరుకు జరిగిన ఆసియా జూనియర్ గర్ల్స్ చెస్ ఛాంపియన్ షిప్ 2026 పోటీలలో ఎస్. రాయవరం గ్రామానికిచెందిన భీమరశెట్టి శ్రావ్య శ్రీ 6 వ స్థానంలో నిలిచింది. మహారాష్ట్ర ముంబై లోనిఐటిసి మార్తాలో జరిగిన ఈ పోటీలలో ఆసియాలో 7 దేశాలుకుచెందిన 66మంది చెస్ క్రీడాకారులు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ నుండి శ్రావ్యశ్రీ పాల్గొన్నారు. శ్రావ్యశ్రీ అడ్డురోడ్డులోని ప్రవేట్ పాఠశాలలో 9 వతరగతి చదువుతుంది. ఇప్పటికే శ్రావ్య శ్రీ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి చెస్ పోటీలలోపాల్గొని పలు పతకాలు ను సాధించి తన తల్లిదండ్రులుకు,ఎస్. రాయవరం గ్రామానికి ప్రతిష్టను సాధించి పెట్టింది.

మోటారు బైకు ఢీ కొనడంతో మహిళ దుర్మరణం..

ఎన్ ఏ డి ,మనసులోమాట ఆగస్టు 25:



మధురవాడ, చంద్రంపాలెం హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక సాయిప్రియ గార్డెన్స్ లోని మెట్రో హైట్స్ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న జగ్గుపిల్లా పాపయ్యమ్మ (53) సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో చంద్రంపాలెం వద్ద సర్వీస్ రోడ్డు దాటుతుండగా, వేగంగా నిర్లక్ష్యంగా వచ్చిన బైక్ ఆమెను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను వేదాంత ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం అపోలో ఆసుపత్రిలో చేర్చగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆమె మృతి చెందారు. మృతురాలి కుమారుడు జగ్గుపిల్లా నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. పీఎం పాలెం పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

పెయింటర్ హత్య కేసులో ముగ్గురు అరెస్ట్...

ఎన్ ఏ డి ,మనసులోమాట ఆగస్టు 25:



చిన్నపాటి వివాదానికి పెయింటర్ ను స్తంభానికి కట్టి వేసి కొట్టి, హత్య చేసిన కేసులో ముగ్గురుని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కంచరపాలెం రైతు బజార్ పక్కన శ్రీనగర్ ప్రాంత వాసి పెయింటర్ దమ్ము రాజు (36) ఈ నెల 9న, పువ్వుల వ్యాపారి సిమ్మ లక్ష్మీ నుండి ఓ పూలదండ తీసుకొని రేపు డబ్బులు ఇస్తానని చెప్పి అక్కడి నుండి వెళ్తుండగా, ఆమె రెండో కుమారుడు సుమంత్, కృష్ణ కలిసి రాజుని రోడ్డు పక్కన స్తంభానికి కట్టేసి దాడి చేసి తీవ్రంగా గాయపరచగా చికిత్స పొందుతూ కేజీహెచ్ లో మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో రాజు భార్య అన్నపూర్ణ పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటన స్థలం వద్ద సీసీ కెమెరాల ద్వారా పైన పేర్కొన్న నిందితులను గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం సాయంత్రం పెయింటర్ రాజు మృతదేహాన్ని సంఘటన స్థలం వద్దకు తీసుకొని వచ్చి నిందితులపై, వారికి సహకరిస్తున్న రౌడీ షీటర్ మణికంఠపై తగిన చర్యలు తీసుకోవాలని ధర్నా చేశారు. అనంతరం మృతదేహాన్ని జై భారత్ నగర్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. సీఐ కోరాడ రామారావు ఆధ్వర్యంలో కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రీ సర్వే, పాస్ పుస్తకాల పంపిణీ వేగవంతం చెయ్యాలి.....

- **జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్**

విజయనగరం, ఆగస్టు 25 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :





జిల్లాలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, సమగ్ర భూ సర్వే ప్రక్రియలను మరింత వేగవంతం చేయాలని సంయుక్త కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు విజయనగరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలల లక్ష్యాలు, వెబ్లాండ్ మ్యుటేషన్లు, రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ మరియు పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలలో చేపట్టనున్న పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి ఈకేవైసీ ప్రక్రియను పెండింగ్ లేకుండా సత్వరమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఈకేవైసీ 85 శాతానికి పైగా పూర్తయ్యేలా చూసి, పోర్టింగ్ సర్టిఫికెట్లను డిసెక్షన్‌కు సమర్పించి వెబ్లాండ్2 కు పోర్ట్ చేయాలని ఆదేశించారు. అలాగే, అక్టోబర్ నెలకు సంబంధించి ప్రతిపాదించిన 80 గ్రామాల్లో లాగిన్ పెండింగ్‌లను తక్షణమే క్లియర్ చేయాలని, తహశీల్దార్, ఆర్డీఓ మరియు జేసీ లాగిన్‌లలో ఎటువంటి జాప్యం జరగకుండా నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి కావాలని హెచ్చరించారు. జిల్లాలో నాలుగో మరియు ఐదవ విడతల సమగ్ర భూ సర్వే పురోగతిపై సమీక్షిస్తూ, గ్రౌండ్ ట్రూథింగ్ పూర్తయిన గ్రామాల్లో వెక్టరైజేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ భోగాపురం, బొండపల్లి, డెంకాడ మండలాల్లో వంద శాతం పూర్తయిందని, మిగిలిన మండలాల్లో కూడా తహశీల్దార్ ఆమోద ప్రక్రియను త్వరగా ముగించాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే పీజీఆర్ఎస్ అర్జీలు మరియు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా అందే విజ్ఞప్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, నిర్దేశిత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జేసీ కోరారు. వెబ్లాండ్ మ్యుటేషన్లు మరియు ఐవీఆర్ఎస్ కాల్స్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అరుణకుమారి, సర్వే ఏడి విజయకుమార్, ఆన్లైన్ ద్వారా ఆర్డీఓలు, తహశీల్దార్లు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందాలి

- **జిల్లా కలెక్టర్ నిషాంతి టి.**

పాడేరు రూరల్, ఆగస్టు 25 మనసులో మాట



జిల్లాలో వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, కాఫీ, మత్స్య, ఏపీసీఎన్ యాప్, సీరికల్చర్, ఏపీఎంఐపీ తదితర ప్రాథమిక రంగాల అభివృద్ధితో పాటు అమలులో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతిపై జిల్లా కలెక్టర్ నిషాంతి టి. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాలతో రైతులు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలను శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు.

ప్రభుత్వ పథకాల అమలులో సాంకేతిక, పరిపాలనాపరమైన సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సమయానుకూలంగా, పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ప్రాథమిక రంగాలను మరింత బలోపేతం చేసేందుకు శాఖల వారీగా కార్యాచరణ రూపొందించి, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు, లబ్ధిదారులకు పథకాలపై పూర్తి అవగాహన కల్పించి, వారికి అందాల్సిన ప్రయోజనాలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌కు సంబంధించిన ఐవీఆర్ఎస్ కాల్స్‌పై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌కు సంబంధించిన అంశాలపై రైతులందరికీ అవగాహన కల్పించాలని, రైతులు స్పందించేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.బి. నంద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి. కర్ణ, జిల్లా సీరికల్చర్ అధికారి రాజేంద్ర ప్రసాద్ బాబు, కాఫీ బోర్డు ఏ.డి. ఆయంత్, పశుసంవర్ధక శాఖ అధికారి కరుణాకర్, మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

నిజాలు వెలికి తీసి వార్తలు రాయాలి : టెక్కలి సీఐ విజయ్ కుమార్

టెక్కలి, ఆగస్టు 25 (మనసులో మాట) :



ప్రతి పాత్రికేయుడు నిజాలను వెలికి తీసి వార్తలు రాసి సమాజానికి అందించాలని టెక్కలి సర్కిల్ ఇన్స్పెక్టర్ అంబటి విజయ్ కుమార్ పాత్రికేయులకు సూచించారు. టెక్కలి లోని సుదర్శన కళ్యాణ మండపంలో మంగళవారం టెక్కలి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సిఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టెక్కలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కూన సుదర్శన రావు, బగాది వాసు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదన రావు మాట్లాడుతూ రైతుల బాధలు, రైతులకు అవగాహన కల్పించే వార్తలను పాత్రికేయులు రాయాలని కోరారు.

ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన కూన సుదర్శనరావు, ఉగాది వాసు, రాష్ట్ర ఉత్తమ పాత్రికేయుడు మెలియాపుట్టి సీనియర్ రిపోర్టర్ మాధవరావులను సీఐ విజయ్ కుమార్ చేతుల మీదుగా దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన టెక్కలి సర్కిల్ ఇన్స్పెక్టర్ అంబటి విజయ్ కుమార్ ను టెక్కలి ప్రెస్ క్లబ్ తరుపున జర్నలిస్టులు దుస్సాలువతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో టెక్కలి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సుంకు గోపీనాథ్, ప్రధాన కార్యదర్శి మార్పు పద్మలోచన,వట్టికూల్ల కీర్తికుమార్ గనియ శ్రీనివాస్, రమణ, హనుమంతు, రామరాజు, దండాశి ఈశ్వరరావు, భాస్కర్, హరి, బాలకృష్ణ, ప్రవీణ్, డొక్కరి కృష్ణ, టోకాల గణేష్, సత్తారు రాజశేఖర్, రాంబాబు, హరి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇలం.. అదే మా ఇర్మలం.. సంచలన తెలుగు దిన పత్రిక

ఎమ్మెల్యే సుందరపు బైకు మీద పర్యటిస్తూ అభివృద్ధి పనులు పరిశీలించారు





ఎలమంచిలి, ఆగస్టు 25, మనసులో మాట,

స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మంగళవారం మున్సిపాలిటీలో పర్యటించి అభివృద్ధి పనులు పరిశీలించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సుమారు 25 వార్డుల్లో స్వయంగా పరిశీలించారు.

సుమారు రూ.7.5 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు, కార్యకర్తలు, అధికారులు, బైక్ ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్‌కుమార్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మున్సిపల్ శాఖ మంత్రి సహకారంతో ఎలమంచిలి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఇంకా అభివృద్ధి చెందాల్సిన రహదారులు, రోడ్ల అభివృద్ధి, స్ట్రీట్ లైటింగ్ వంటి మౌలిక వసతుల కోసం సుమారు రూ.24 కోట్ల నిధుల ప్రతిపాదనలను పరిశీలించినట్లు వెల్లడించారు.

పర్యటన సందర్భంగా వివిధ వార్డుల ప్రజలు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఘన స్వాగతం పలికారు. “థాంక్యూ ఎమ్మెల్యే సార్” అంటూ నినాదాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రజలతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన చోట మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు హామీ ఇచ్చారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పర్యటనపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాదరాజు, ఏఈ నానాజీ, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు ,కూటమి నాయకులు బొద్దపు శ్రీను, ఊటకూటి రమేష్, కొటారి శ్రీను, కొటారు సాంబ, పిట్టా శ్రీను, పల్లా సత్యనారాయణ,కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతోనే భూసార రక్షణకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి

- **ఆత్మ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులపై రైతులకు శిక్షణ.**

అనంతగిరి ఆగస్టు 25 మనసులో మాట



వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో అనంతగిరి మండలం చిలకలగెడ్డ రైతు భరోసా కేంద్రం లో రైతులకు సేంద్రియ ఎరువుల వినియోగం మరియు ప్రాధాన్యతపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన రావు, అనంతగిరి మండల వ్యవసాయ అధికారి రంగా రావు మాట్లాడుతూ. రైతులు రసాయన ఎరువులపైనే పూర్తిగా ఆధారపడకుండా, సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. సేంద్రియ ఎరువుల రకాలు, వాటిని పంటలకు వినియోగించే విధానాలను రైతులకు వివరించారు. అధికంగా రసాయన ఎరువులను వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, సమతుల్య ఎరువుల వినియోగంతో పాటు సేంద్రియ ఎరువులను కూడా ఉపయోగించాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వల్ల నేలలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది, పోషకాల లభ్యత పెరగడంతో పాటు భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. సరైన పద్ధతుల్లో వీటిని వాడటం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించుకుని, అధిక పంట దిగుబడిని సాధించవచ్చని పిలుపునిచ్చారు.

అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలకు అధికారులు నివృత్తి చేశారు. ప్రకృతి అనుకూలమైన, సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రతి ఒక్కరూ విస్తృతంగా అవలంబించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు రాంబాబు, మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ జ్యోతి మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

పెదబయలులో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ కార్యక్రమం...

పెదబయలు ఆగస్టు 25 మనసులో మాట:



అల్లూరి సీతారామరాజు జిల్లా లో ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ కార్యాచరణ ప్రారంభించింది.జాతీయ అంధత్వ నియంత్రణ, దృష్టి లోపల నివారణ కార్యక్రమం (ఎన్ పి సి బి & వి ఐ) లో భాగంగా 20262027 విద్యా సంవత్సరానికి నిర్వహించే పాఠశాల విద్యార్థుల కంటి పరీక్ష కార్యక్రమం ప్రారంభమై ఫిబ్రవరి 2027 వరకు కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.విద్యార్థుల్లో దృష్టి లోపాలు ఆరంభ దశ లోనే గుర్తుంచి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందించటం ద్వారా వారి విద్యాభ్యాసనికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ విశవేశ్వరానాయుడు అన్నారు.అలాగే జిల్లా లోని ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ వంటి లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించింది.జిల్లా లోని అన్ని మండలాల్లో ప్రత్యేక బృందలని ఏర్పాటు చేసారు.పెదబయలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 202మంది విద్యార్థులకు కంటి పరీక్ష మంగళవారం నాడు పెదబయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్. నిఖిల్ పర్యవేక్షణ లో దృష్టి ఐ కేర్ ఒప్టోమెట్రిస్ట్ గాలి జగన్ నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థుల కంటి సమస్యల మీద అవగాహనా కల్పించారు. అలాగే పెదబయలు ప్రభుత్వ ఆసుపత్రి లో సోమవారం నుండి గురువారం వరకు ప్రత్యేక కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందని కంటి సమస్యలతో బాధ పడ్తున్న వారు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్. ఆర్. నిఖిల్,పి. సత్య శ్రీ పిలుపునిచ్చారు. అత్యాధునికమైన కంటి పరికారాలు అందుబాటులో ఉంది. ఉచిత శస్త్ర చికిత్సలు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యం తో దృష్టి ఐ కేర్ ప్రతి నెల నిర్వహిస్తుంది.సుధీర్ఘ అనుభవగనుడైన గాలి జగన్ నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల దూర భారాన్ని గ్రహించి ఈ సేవలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు కపూర్ తదితరులు పాల్గొన్నారు.

అరకు పంచాయతీ కేంద్రంలో అక్రమ కట్టడాలపై చర్యలు ఏది?

- **ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు.**

డుంబ్రిగూడ, ఆగస్టు 25, మనసులో మాట:-



మండలంలో అరకు పంచాయతీ కేంద్రంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై చర్యలు ఏవి అని ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి టి సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు పి సురేష్ కుమార్ ప్రశ్నించారు. అరకు పంచాయతీ కేంద్రం నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా గిరిజనేతరులు,బినామీ దారులు అక్రమ కట్టడాలు నిర్మాణం చేసుకుంటున్నారనీ, 1/70చట్టాన్నిపూర్తిగా విస్మరించిప్రభుత్వ భూములు, గ్రామ కంఠం భూములు ఆక్రమణలు చేసుకొని దర్జాగా షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మాణం చేసుకుంటున్నారనీ చెప్పారు. తూతూ మంత్రంగా పంచాయతీ,రెవెన్యూ అధికారులు నోటిసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనీ విమర్శించారు. నేరేడు వలస ప్రభుత్వ పాఠశాలకు సంబందించిన స్థలం కబ్జా చేసి గిరిజనేతరుడు అయిన ఏరుబంటి. శ్రీను,కోరుకొండ. రమేష్ ఇద్దరు కలిసి బినామీ పేర్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసుకుంటున్న కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా అధికారులు నిద్ర పోతున్నారనీ మండిపడ్డారు.కొయ్యల నంధీశ్వరరావు వెల్డింగ్ షాపు యజమాని ఇప్పటికే అనేక భవనాలు నిర్మాణం చేసుకున్నారనీ, అతని పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. టి అప్పలనాయుడు అనే గిరిజనేతరుడు నేషనల్ హైవే, హనుమాన్ జంక్షన్ దగ్గర పెద్ద రెస్టారెంట్ నిర్మాణం చేసుకున్నారనీ, సాక్షాత్తు జాయింట్ కలెక్టర్ ఎంక్వరీ చేసిన ఎటువంటి చర్యలు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అరకు పంచాయితీలో పూర్తిగా 1/70చట్టం దురాక్రమణ జరుగుతుందనీ, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ, పీఓ, జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి గిరిజనేతరులు నిర్మాణం చేస్తున్న భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు కూల్చాలని డిమాండ్ చేశారు.

సీతంపేట లో ఇంటింటికీ మన్యం పోలీస్

పాలకొండ, ఆగస్టు 24,మనసులో మాట :



పాలకొండ నియోజకవర్గం లోశక్తి టీమ్ సీతంపేట మండలంలో “ఇంటింటికీ మన్యం పోలీస్” కార్యక్రమంలో పాల్గొంది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు, ఇబ్బందుల గురించి తెలుసుకోవడం జరిగింది. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులకు తెలియజేయాలని వారికి సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడి, పోలీసులపై నమ్మకం పెంపొందించేలా పాలకొండ శక్తి టీం ఇంచార్జ్ మహిళా ఏఎస్ఐ ఝాన్సీ భాయ్, మహిళా హెడ్ కానిస్టేబుల్ ప్రకృతి, కానిస్టేబుల్ రాము ఈగల్ టీం కానిస్టేబుల్ వెంకటరమణ ఈ అవగాహన కార్యక్రమం పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

ఎస్. రాయవరం, ఆగష్టు 25, (మనసులో మాట):



ఎస్. రాయవరం మండలం కోనవానిపాలెం జంక్షన్ సమీపంలో సోమవారం అర్ధరాత్రి ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నక్కపల్లిషమండలం సిహెచ్ ఎల్ పురం గ్రామానికి చెందిన కోడి వెంకి (చిన్నా)అనేయువకుడు మృతి చెందినట్లు ఎస్ ఐ రమేష్ తెలిపారు. కోరుప్రోలులో తన డ్యూటీ పూర్తిచేసుకుని సిహెచ్ ఎల్ పురం బైక్ పై వెళ్తుండగా కోనవానిపాలెం జంక్షన్ వద్ద ముందువెళ్తున్న వాహానాన్ని ఓవర్టేక్ చేసే ప్రయత్నంలో బైక్ డివైండర్ నుఢీకొట్టి పల్టీ పడింది.తల డివైండర్ కు తగలటంతో తీవ్రంగా గాయపడి అక్కడక్కడే మృతి చెందాడు. మంగళవారం నక్కపల్లిప్రభుత్వ ఆసుప్రత్రి లోశవపరీక్ష నిర్వహించి, కేసు నమోదుచేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్మలజం.. సంచలన తెలుగు దిన పత్రిక

జనసేన జానీ చేతుల మీదుగా శ్రీ సిద్ధి వినాయక స్వీట్ బేకరీ ప్రారంభోత్సవం



కురపాం, ఆగస్టు 25,మనసులో మాట :

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం. గరుగుబిల్లి మండలం. గిజబ గ్రామంలోజనసేన పార్టీ ఉద్యమి సభ్యులు దండేల చందు, దండేల వంశీ సోదరుల ఆహ్వానం మేరకుజనసేన పార్టీ సీనియర్ నాయకులు. అరకు పార్ల మెంటు జనసేన పార్టీ సమాచార కమిటీ ఆబ్జర్వలు జనసేన జానీ చేతుల మీదుగా శ్రీ సిద్ధి వినాయక ఆంధ్ర పిండి వంటలు స్వీట్ బేకరీ షాపును ప్రారంభించడం జరిగిందని జనసేన జానీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ గిజబ పరిసర ప్రాంతంలో గల ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిం దిగా కోరుతున్నాం. అదేవిధంగా స్వశ కితో స్వీట్ & బేకరీ షాప్ పెట్టి స్వయం ఉపాధి పొందుతున్న దండేల చందు, వంశీ లు నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని జనసేన జానీ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సభ్యుడు మత్స పుండరీకం, గిజబ జనసేన నాయకులు సుధా, పోల శంకర నారాయణ, దండేల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు బహుమతుల ప్రధానం

పాలకొండ, ఆగస్టు 24, మనసులో మాట :



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్మీ డియట్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థిని విద్యార్థులకు స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ ఎర్రమల్లి సోమశేఖర్ బహుమతులు ప్రిన్సిపాల్ హరగోపాల్ చేతుల మీదుగా అందజేశారు..కళాశా లలో చదువుతున్న 120 మంది విద్యా ర్థులకు ఒక్కొక్కరికి 200 రూపాయలు విలువగల లంచ్ బాక్స్ లను అందజేశా రు. వాటి విలువ 24 వేల రూపాయలు ఉంటుందని తెలియజేశారు.ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అంటే తనకు ఎంతో అభిమానం అని అలాగే తన మిత్రుడు వేమూరి హర గోపాల్ ఈ కళాశాల ప్రిన్సిపాల్ గా ఉండడం తనకు ఆనందంగా ఉందని జిల్లాలోఫిజిక్స్ సబ్జెక్టులో పేరు పొందిన హరగోపాల్ ఈ కళాశాలలో ఉండడం విద్యార్థుల అదృష్టమని, అందుకే తన వంతు సాయంగా విద్యార్థులకు ఈ బహుమతులు అందజేయడం జరిగిం దని ఎర్రమల్లి సోమశేఖర్ తెలియజే శారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటుగా కళాశాల ఏజీఎంఓ పైల శంకర్ రావు, సీనియర్ అధ్యాపకులు గోవిందరావు, వెలమల అప్పారావు పాల్గొన్నారు.

నిర్మాణంలో విషాదం విద్యుత్ షాక్ తో మేస్త్రీ బలి

నాతవరం ఆగస్టు 25 (మనసులో మాట)



నాతవరం మండలం వై.బి.పట్నంలో విషాదం చోటుచేసుకుంది. ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ తో తాపీ మేస్త్రీ మృతి చెందాడు. కాకినాడ జిల్లా తుని మండలం మరువాడ గ్రామానికి చెందిన తంగేళ్ల శ్రీనివాసరావు (37) వై.బి.పట్నంలో ఒక ఇంటి నిర్మాణ పనిలో ఉన్నాడు. సోమవారం సాయంత్రం సిమెంట్ తొ లగిస్తుండగా విద్యుత్ వైరును పక్కకు తప్పించే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ వై. తారకేశ్వర రావు మంగళవారం తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో గన్నెల, రామకృష్ణనగర్‌లో తనిఖీలు నిర్వహణ

అరకులోయ,ఆగస్టు 25 (మనసులో మాట):



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు రాబోయే పర్యటనను పురస్కరించుకునిఅరకులోయ మండలం గన్నెల పంచాయతీ పరిధిలోని గన్నెల,రా మకృష్ణ నగర్ గ్రామాల్లో అధికారులు ము మ్మరంగాతనిఖీలునిర్వహించారు.మంగళ వారం జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ అధికారులతో కలసి ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి అసౌకర్యలు, ఆవాంఛ నియా సంఘటనలు జరగకుండా, అలాగే పర్యటనను విజయవంతం చేసేందుకు గాను స్థానిక పరిపాలనా యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు ముందస్తు ఏర్పా ట్లను పరిశీలించారు. అలాగే గన్నెల, కృష్ణ నగర్ గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సం దర్భంగా గ్రామంలోని హెలిప్యాడ్ స్థలాలు, సభా ప్రాంగణాలు, విఐపి రూట్లు ముఖ్య మంత్రి ప్రజాప్రతినిధులతోమాట్లాడేందు కుకేటాయించినప్రాంతాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో పా ల్గొన్న అధికారులు గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, తాగునీరు, రహదారుల మరమ్మతులపై దృష్టి సారించి, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సిబ్బం దిని ఆదేశించారు. అలాగే భద్రతా పరమైన చర్యల నిమిత్తం పోలీసు యంత్రాంగంతో కలిసి వివిధమార్గాలనుసమీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడురాక సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజల సమ స్యలు తెలుసుకునే అవకాశం ఉన్నందున, గ్రామాల్లోని అన్ని శాఖల పనితీరు, సంక్షేమ పథకాల అమలు తీరుపై సమాచారాన్ని సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఉత్తమ నినాద విజేతలకు ఘనంగా బహుమతులు ప్రధానం

విజయనగరం, ఆగస్టు 25 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :





అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ సంద ర్భంగా జిల్లా యంత్రాంగం నిర్వహిం చిన ఉత్తమ నినాదం పోటీల విజేతలకు జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్ చే తులమీదుగా మంగళవారం బహుమతి ప్రధానం జరిగింది. ఉత్తమ నినాదానికి లక్ష రూపాయల బహుమతి ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఉత్తమంగా రెండు నినాదాలు ఎంపిక కావడంతో, బహుమతి కింద చెరో రూ.50 వేలు చొప్పున ఇద్దరికి అందజేశారు. "ఉత్తరాం ధ్రకు మణిహారం స్వర్ణాంధ్రకు శ్రీకారం" నినాదాన్నిచ్చిన పల్నాడుకు చెందిన, వివిఐటీ విద్యార్థి చెరుకూరి నాగసాయి, "స్వర్ణాంధ్రకు ధృవతార ఉత్తరాంధ్ర ప్ర గతికి తార" నినాదాన్ని రూపొందించిన విజయనగరం జిల్లా పిఎస్సార్ పాఠశాల విద్యార్థి ఏ.శ్రీకైరవి కి రూ.50 వేలు విలువైన చెక్కులను జేసి అందజేశారు. ఈ బహుమతిని సిఎంఆర్ టెక్నోల్స్ అండ్ జ్యూయలర్స్, విశాఖపట్నం స్పాన్సర్ చేసింది. బహుమతి పంపిణీ కార్యక్రమంలో డీఈవో మాణిక్యం నాయుడు, విజేతల తల్లితండ్రులు పాల్గొన్నారు.

అరకులోయలో మండల జనసేనలో ఆశావహుల సమన్వయ కమిటీ ఏర్పాటు

అరకులోయ, ఆగస్టు 25 (మనసులో మాట):



అరకులోయ మండల జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్ట్యా ఆశావహుల సమ న్వయకమిటీనిఏర్పాటుచేసినట్లు అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి తెలిపారు. ఆయన మంగళవా రం విలేకరులతోమాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అరకులోయ మండల పరిధిలో పార్టీ తరపునపోటీచేయాలనుకుంటున్న ఆశావహు లనుగుర్తించి,వారి వివరాలను పార్టీఅధిష్టానా నికి నివేదించడమే ఈ కమిటీ ప్రధాన ఉద్దేశ్యం గా ఆయన పేర్కొన్నారు.మండల పరిధిలోని ఆయా స్థానాల్లో పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న ఆశావహులతో కమిటీ సభ్యులు సమన్వయం చేసుకుని, వారికి రాజకీయం లో పట్టు, ప్రజ ల్లో ఉన్న ఆదరణ, పార్టీ కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యం, స్థానికంగా పార్టీ బలోపేతాని కి చేసిన కృషి తదితర అంశాలను పరిశీలిం చడంజరుగుతుందన్నారు. అందుకుఅనుగు ణంగా గుర్తించిన ఆశావహుల వివరాలను సమగ్రంగా సేకరించి పార్టీ అధిష్టానానికి ని వేదికఅందజేయనున్నామన్నారు.అనంతరం పార్టీ అధిష్టానం సూచనలు, నిర్ణయాలకు అనుగుణంగా తదుపరి ఎన్నికల కార్యాచ రణ కొనసాగనుందని చిరంజీవి తెలిపారు. ఆశావహుల సమన్వయ కమిటీ సభ్యులుగా అల్లంగి రామకృష్ణ,సమర్ది నరేష్,అర్మానైని చిన్నా,పాంగి అప్పన్న,గరం గిరిబాబు,గత్తుం లక్ష్మణ్ రావులను ఎంపిక చేసినట్లు ఆయనప్ర కటించారు.

ఏటీఎం కార్డు మార్చి.. రూ.2.75 లక్షలు కాజేశాడు

- **వృద్ధుడి కార్డుతో హైదరాబాద్ నుంచి కోయంబత్తూరు వరకు నగదు డ్రా.. నిందితుడి అరెస్టు**

విశాఖపట్నం సిటీ, ఆగస్టు 25 (మనసులో మాట) :



సాయం చేస్తానంటూ ఏటీఎం కేంద్రం లోకి వచ్చిన ఓ వ్యక్తి.. 70 ఏళ్ల వృద్ధుడి ఏటీఎం కార్డును చాకచక్యంగా మార్చేసి రూ.2.75 లక్షలు కాజేశాడు. హైదరా బాద్, బెంగళూరు, కోయంబత్తూరు, గాజువాక ప్రాంతాల్లో నగదు తీసుకు న్న నిందితుడిని ఎంవీపీ నేర విభాగం పోలీసులు నిఘా కెమెరాల ఆధారంగా పట్టుకున్నారు. ఎంవీపీ కాలనీకి చెందిన అరంగి జగదీష్ (70) జూలై 25న రాత్రి 7.25 గంటలకు వెంకోజిపాలెంలోని ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రానికి వెళ్లారు. నగదు తీసుకుంటుండగా సాయం చేస్తా నంటూ వచ్చిన వ్యక్తి.. ఆయనకు తెలియ కుండా అసలు కార్డును మరో కార్డుతో మార్చేశాడు. అనంతరం అసలు కార్డుతో హైదరాబాద్, కూకట్‌పల్లి, బెంగళూరు, కోయంబత్తూరులో రూ.2.40 లక్షలు, గాజువాకలో రూ.35 వేల నగదును తీసు కున్నాడు. ఖాతా వివరాలను పరిశీలించిన జగదీష్ ఆగస్టు 23న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి ఉప పరి శీలకుడు ఎస్.రాజు దర్యాప్తు చేపట్టారు. వెంకోజిపాలెం, నగర నిఘా నియంత్రణ కేంద్రంలోని కెమెరాల దృశ్యాలు, ఫోన్ సంప్రదింపుల వివరాలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇలం.. అదే మా ఇర్మలజం.. సంచలన తెలుగు దిన పత్రిక

నీట్ పీజీ పరీక్షకు జిల్లాలో 3 కేంద్రాలు : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25, మనసులో మాట:



ఈ నెల 30న ఆదివారం జరగనున్న నీట్ పీజీ2026 పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఆదివారం ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. ఎచ్చెర్ల మండలంలోని శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ చిలకపాలెం జంక్షన్ లో 270 సీటింగ్ సామర్థ్యం, శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ ప్రక్కన లో 100 సామర్థ్యం, నరసన్నపేట లోని కోర్ టెక్నాలజీస్ లో 312 సీటింగ్ సామర్థ్యంతో కలిపి మొత్తం 682 సీటింగ్ సామర్థ్యంతో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద ఎస్పీ పర్యవేక్షణలో గట్టి భద్రతతో పాటు అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నిరోధక ఉత్తర్వుల కింద 163 2 బిఎన్ఎస్ఎస్ నిబంధనలు అమలు చేసి సమీపంలోని జిరాక్స్, నెట్ సెంటర్లను మూసివేయించాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు తీసుకు రాకూడదని, నిరంతర సీసీ కెమెరాల్లో నిఘా ఉంచుతామని చెప్పారు. అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడపాలని, నిరంతర విద్యుత్, ఇంటర్నెట్ సరఫరా, వైద్య సిబ్బందితో కూడిన ప్రథమ చికిత్స, అంబులెన్స్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలు పర్యవేక్షించేందుకు శ్రీకాకుళం ఆర్డీవో నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారని, కేంద్రాల లోపలికి ప్రసార మాధ్యమాల వారికి అనుమతి ఉండదని తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర రావు, ఆర్డీవో సాయి ప్రత్యూష, వైద్య ఆరోగ్య, ఆర్టీసీ, పోలీసు శాఖల అధికారులు, ఆయా పరీక్షా కేంద్రాల ప్రతినిధులు హాజరయ్యారు.

తెలుగుకు గొడుగు పట్టిన గిడుగు: రాష్ట్ర అధికారభాషా సంఘం అధ్యక్షులు త్రివిక్రమరావు

విజయనగరం టౌన్, ఆగస్టు 25 (మనసులో మాట) :



వ్యావహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు తెలుగు వారికి చిరస్మరణీయుడని, తెలుగుకు గొడుగు పట్టిన గిడుగుకు మన గుండెల్లో సుస్థిర స్థానం పదిలపరచాలని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.త్రివిక్రమరావు పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక వైభవం పేరుతో గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని సన్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భాషకోసమే తన జీవితమంతా పోరాటం చేసిన కలం యోధుడు, తెలుగు భాషకు దశ, దిశ నిర్దేశించిన భాషా వైతాళికులు, గ్రాంధిక భాష మార్గం మార్చి, వాడుక భాషకు ప్రాణం పోసిన మేరునగధీరుడు గిడుగు రామమూర్తి పంతులు అని, 'కావ్య భాష వద్దు వ్యవహారిక భాష ముద్దు" అనే నినాదంతో ఉద్యమం చేపట్టి తెలుగు సాహిత్యంలో చారిత్రాత్మక మార్పుకు శ్రీకారం చుట్టారని అన్నారు. సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ మన తెలుగు ప్రాచీన భాష, శాతవాహనుల కాలంలో జనించి, మధ్యయుగకాలంలో ప్రరిఢవిల్లి, 'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్న కీర్తిగడించిన తెలుగు వారిగా పుట్టినందుకు గర్వపడాలని అన్నారు.

గిడుగు రామమూర్తి సేవా పురస్కారాల ప్రదానం

మధురమైన మాతృభాషను పరిరక్షణకు విశేష కృషి చేస్తున్నందులకు వాగ్దేవీ సమారాధనమ్ వ్యవస్థాపకురాలు ప్రొఫెసర్ స్వప్న హైందవికి, అయోధ్య బాలక్ రామమందిర్ ట్రస్ట్ అధ్యక్షులు కుసుమంచి సుబ్బారావుకు, భాష, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలో కృషిచేస్తున్నందులకు సన్ స్కూల్‌కు గిడుగు రామమూర్తి సేవా పురస్కారాలను గురుప్రసాద్‌తో కలసి అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.త్రివిక్రమరావు ప్రదానం చేసారు.ఈ కార్యక్రమాన్ని ప్రాజక్టు ఛైర్ పర్సన్ గురాన రాధిక జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సమావేశంలో సన్ స్కూల్ డీన్ రంగా, సమైక్య భారతి సమన్వయకర్త కన్నయ్య, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు సీతారామమూర్తి, తెలుగు భాషా పరిరక్షణ సమితి సలహాదారులు ముళ్లపూడి సుభద్రాదేవి, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళావిభాగం అధ్యక్షురాలు గిరిజా ప్రసన్న,ప్రధాన కార్యదర్శి సాలూరు సంతోషి, ఈపు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార శుద్ధి రంగంలో సరికొత్త చరిత్ర..జిల్లాకు రెండు జాతీయ పురస్కారాలు

శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 మనసులో మాట,:





ఆహార శుద్ధి రంగాన్ని విస్తరించడంలోనూ, 'ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల పథకం' (పీఎంఎఫ్ఎంఈ) ను అత్యంత సమర్థవంతంగా అమలు చేయడంలోనూ శ్రీకాకుళం జిల్లా జాతీయ స్థాయిలో మెరిసింది. పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నిరంతర ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తూ ఆదర్శంగా నిలిచిన జిల్లాకు రెండు ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారాలు లభించాయి. న్యూఢిల్లీలో కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ అంగరంగ వైభవంగా నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ చేతుల మీదుగా జిల్లా అధికారులు ఈ అవార్డులను అందుకున్నారు.

జాతీయ స్థాయిలో మెరిసిన అధికారులు:

డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ విభాగం కేటగిరీలో పీఎంఎఫ్ఎంఈ పథకాన్ని జిల్లాలో వేగవంతంగా ముందుకు తీసుకెళ్లినందుకు గానూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్. శ్రీనివాసరావు జాతీయ పురస్కారాన్ని స్వీకరించారు. అలాగే జిల్లా వనరుల వ్యక్తి (డీఆర్పీ) విభాగంలో క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు పూర్తి చేయూతనందించినందుకు జి.సునీల్ కుమార్ ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, ఉన్నతాధికారుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, ఏపీఎఫ్పీఎస్ సీఈఓ జి. శేఖర్ బాబు పాల్గొని విజేతలను, శ్రీకాకుళం జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం శ్రీకాకుళం జిల్లా ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో మరింత ఇనుమడింపజేసిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అభినందించారు. భవిష్యత్తులో జిల్లాలో ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు, కొత్త ఔత్సాహికులను ప్రోత్సహించడానికి ఈ పురస్కారాలు మరింత స్ఫూర్తినిస్తాయని వెల్లడించారు.

న్యూ ఢిల్లీలో బిసి కమిషన్ ఛైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేసిన అశోక్ చక్రవర్తి....

పాయకరావుపేట,ఆగస్టు 25 మనసులో మాట :



మండలంలోని పాల్మన్ పేట గ్రామానికి చెందిన మత్స్యకార నాయకుడు మైలపల్లి అశోక చక్రవర్తి మంగళవారం న్యూ ఢిల్లీలోని మోతీబాగ్ బంగ్లా నంబర్ 14 లో జాతీయ బిసి కమిషన్ ఛైర్ పర్సన్ సాధ్వి నిరంజన్ జ్యోతిని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ బిసి కులాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను వివరిస్తూ బిసి వర్గాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని. వినతిపత్రం అందజేశారు. బిసిలకు విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. వెనుకబడిన బిసి వర్గాల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కోరారు. బిసిల్లోని ప్రతీ కులం సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం లోని బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలపై తాను అందజేసిన వినతిపత్రాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని బిసి కమీషన్ ఛైర్ పర్సన్ సాధ్వి నిరంజన్ జ్యోతి హామీ ఇచ్చారని అశోక్ చక్రవర్తి తెలిపారు.

ప్రజారోగ్యానికి విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించం : కమిషనర్





విజయనగరం టౌన్, ఆగస్టు 25 (మనసులో మాట) :

ప్రజారోగ్యానికి విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించబోమని కమిషనర్ బాలస్వామి స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, పారిశుద్ధ్యపర్యవేక్షకులు,సిబ్బందినగరంలోపలు హోటళ్ళ పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. హోటళ్ళ పరిసరాలను గమనించారు.కొన్ని హోటళ్ళలో నిల్వ ఉన్న ఆహార పదార్థాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని అపరాధ రుసుములను విధించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏ ఒక్కరూ వ్యవహరించకూడదని ప్రజల ఆరోగ్యమే ముఖ్యమన్న విషయాన్ని గుర్తించాలని కమిషనర్ బాల స్వామి ఈ సందర్భంగా తెలిపారు. నిల్వ ఉన్న పదార్థాల వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని అన్నారు.హోటళ్ళలో కూడా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ప్రజలకు అందించాలని సూచించారు. పరిసరాలను, పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆకస్మిక దాడులలో పారిశుధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ, పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

పిలకల దశలో వరిసాగుకు యూరియా, పోటాష్ వేసుకోవాలి

టెక్కలి,ఆగస్టు 25: (మనసులో మాట) :



ప్రస్తుతం వరి పంట పిలకలు పెట్టే దశలో ఉన్నందున ఒక ఎకరాకు 25 కేజీల యూరియాతో పాటు 20కేజీల పోటాష్‌ను కలిపి వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు అన్నారు. కోటబొమ్మాళి మండలం లోని మాసాహెబపేట, తాటిపర్తి గ్రామాల్లో మంగళవారం ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ గ్రామాల్లో వరి సాగు పిలకలు పెట్టే దశలో ఉన్నందున యూరియా, పోటాష్ వేసుకోవడం వలన పిలకలు సమృద్ధిగా పెట్టి చీడపీడలను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీ.ఏ.ఏ దుర్గాప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇలం.. అదే మా ఇర్మలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక


"వెల్ఫేర్" దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(మొదటిపేజీ తరువాయి)

సేకరించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ సంస్థలో ప్రధానంగా నకిలీ రియల్ ఎస్టేట్ పథకాలు ప్లాట్ల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లోని మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేసి నిండా ముంచేసినట్లు ఈడీ గుర్తించింది. విశాఖపట్నంలో 'సొంత ఇల్లు హౌస్ ప్లాట్' (Own Your House Plot) ఇస్తామంటూ ఆకర్షణీయమైన మోసపూరిత పథకాలను ప్రవేశపెట్టి అమాయక పెట్టుబడిదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు సుస్పష్టం అయింది. పొంజీ/చిట్ ఫండ్ తరహా మోసానికి పాల్పడి, డబ్బులు రెట్టింపు చేస్తామనే ఆశ కల్పించి, కొన్ని పథకాల ద్వారా డిపాజిట్ చేసిన డబ్బును కొద్ది రోజుల్లోనే రెట్టింపు చేస్తామని పెట్టుబడిదారులను నమ్మించారు. ఈడీ దర్యాప్తు ప్రకారం, వీరు పాత పెట్టుబడిదారులకు మెచ్యూరిటీ సొమ్మును చెల్లించడానికి కొత్తగా చేరిన ఇన్వెస్టర్ల నుండి వసూలు చేసిన నిధులను ఉపయోగించారు. వెల్ఫేర్ గ్రూపు ద్వారా సేకరించిన ప్రజల సొమ్మును రియల్ ఎస్టేట్ ల్యాండ్ లావాదేవీలకు ఉపయోగించకుండా, సంస్థ డైరెక్టర్లు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు లగ్జరీ వస్తువుల కొనుగోలుకు మళ్లించినట్లు నిర్ధారణ అయింది. నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజల నుండి అనధికారికంగా సేకరించిన డిపాజిట్ల వివరాలను దాచిపెట్టేందుకు సంస్థ యొక్క ఆర్థిక నివేదికలు మరియు అకౌంట్ బుక్స్‌ను తారుమారు చేసినట్లు తెలుస్తోంది. భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా అసలు విలువను తొక్కిపెట్టి, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టేలా అక్రమ లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో వేలాది మంది నుండి వందల కోట్లు వసూలు చేసిన తర్వాత, వీరు ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయాలను (బ్రాంచ్‌లను) రాత్రికి రాత్రే మూసివేసి బోర్డు తిప్పేశారు. దీంతో పెట్టుబడిదారులకు అటు ప్లాట్లు రాక, ఇటు డబ్బులు తిరిగి దొరక్క రోడ్డున పడ్డారు. ఈ అక్రమాలపై ఒడిశా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగి విజయ ప్రసాద్ నివాసాలపై దాడులు నిర్వహించింది. ఈ సోదాలలో భాగంగా రూ. 1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లను సీజ్ చేయడంతో పాటు సంస్థకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. వెల్ఫేర్ గ్రూప్ సంస్థకు సంబంధించిన ఆర్థిక అక్రమ లావాదేవీలు మరియు రియల్ ఎస్టేట్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చట్టపరంగా కఠినమైన దర్యాప్తు చర్యలను చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఆగస్టు 2026 లో ఈడీ అధికారిక ప్రకటన విడుదల చేస్తూ .. తమ సోదాల్లో అక్రమ లావాదేవీలకు సంబంధించిన రూ. 1.01 కోట్ల విలువైన పక్కా నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. వెల్ఫేర్ నిధుల మళ్ళింపు ద్వారా కొనుగోలు చేసినట్లు భావిస్తున్న 6 హైఎండ్ లగ్జరీ కార్లను ఈడీ సీజ్ చేసింది. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును దాచేందుకు మరియు ఇతర లావాదేవీల కోసం ఉపయోగించిన సంస్థ మరియు దాని డైరెక్టర్లకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను ఈడీ తక్షణమే స్తంభింపజేసింది. దీనివల్ల నిధులు మరికొన్ని చోట్లకు చేతులు మారకుండా అడ్డుకట్ట వేసింది. నిందితుల ఆస్తులు, మనీ ట్రయిల్ గుర్తింపు, ఒడిశా క్రైమ్ బ్రాంచ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ లోతైన దర్యాప్తు చేస్తోంది. రూ. 2,000 కోట్లకు పైగా వసూలు చేసిన డిపాజిట్లు ఏ విధంగా మళ్లించబడ్డాయి అనే మనీ ట్రయిల్ (ఆర్థిక మూలాలు) ను తెలుసుకోవడానికి స్వాధీనం చేసుకున్న కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు మరియు హార్డ్ డిస్క్‌లను ఈడీ క్షుణ్ణంగా విశ్లేషిస్తోంది. బాధిత పెట్టుబడిదారులకు న్యాయం చేసేలా, అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను ముందస్తుగా అటాచ్ చేసేందుకు ఈడీ తదుపరి చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, పలు ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థల ద్వారా నమోదైన కోర్టు కేసులు మరియు వాటి ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జార్ఖండ్‌లోని సీబీఐ ఆర్థిక నేరాల విభాగం (EOW, Ranchi) మరియు అవినీతి నిరోధక శాఖ (ACB, Dhanbad) సెప్టెంబర్ 13, 2017న వెల్ఫేర్ సంస్థపై ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేసింది. ప్రజల నుండి డిపాజిట్లు వసూలు చేసి మోసం చేయడం (Deposit Mobilisation), నమ్మకద్రోహం (Criminal Breach of Trust) వంటి చట్టవిరుద్ధ చర్యలపై ఈ కేసు నడుస్తోంది. జార్ఖండ్‌లోని కోడెర్మా బ్రాంచ్‌లో పెట్టుబడిదారుల నుండి భారీగా వసూలు చేసిన నిధులను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టారనే ఆరోపణలపై సీబీఐ ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్లు మరియు విచారణ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఒడిశాలో సుమారు రూ. 2 కోట్లకు పైగా నగదు డిపాజిట్లను వసూలు చేసి, బోర్డు తిప్పేసిన కేసులో ఒడిశా క్రైమ్ బ్రాంచ్ (EOW) పోలీసులు మళ్ల విజయ ప్రసాద్‌ను సెప్టెంబర్ 2021లో విశాఖపట్నంలో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఒడిశాకు తరలించారు. ఈ కేసు ఒడిశా డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణ చట్టం, 2011 (OPID Act, 2011) మరియు ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధ) చట్టం, 1978 కింద నమోదైంది. ఒడిశాలోని ప్రత్యేక కోర్టులో ఈ కేసు విచారణ దశలో ఉంది. జార్ఖండ్ సీఐడీ మరియు లోకల్ పోలీస్ కేసులు జార్ఖండ్‌లోని చైబాసా వంటి పలు ప్రాంతాల్లో స్థానిక బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జార్ఖండ్ సీఐడీ మరియు స్థానిక పోలీసులు కంపెనీ డైరెక్టర్లపై ఐపీసీ సెక్షన్లు 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం), 120బి (క్రిమినల్ ప్లాన్) కింద కేసులు నమోదు చేశారు. ఎన్‌సిఎల్‌టి (NCLT) మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) విచారణ జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు కోల్‌కతా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ సంస్థపై కంపెనీల చట్టం కింద ప్రత్యేక విచారణ జరిపింది. ఈ సంస్థ అక్రమాలకు పాల్పడిందని తేలడంతో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) లో కూడా దీనికి సంబంధించిన కార్పొరేట్ మరియు దివాలా ప్రక్రియల లీగల్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ కేసు (2026)పైనున్న సీబీఐ, ఒడిశా మరియు జార్ఖండ్ కేసులను (Predicate Offences) ప్రాతిపదికగా తీసుకుని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద ఒక సమగ్ర లీగల్ కేసును నమోదు చేసింది. ఆగస్టు 2026 లో జరిపిన సోదాల అనంతరం ఈ కేసు పరిధి మరింత విస్తరించింది. నిందితులపై కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లైంట్ (చార్జ్‌షీట్) దాఖలు చేసేందుకు మరియు సేకరించిన రూ. 2,000 కోట్ల నిధుల మళ్ళింపుపై లీగల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చేందుకు ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఈ సంస్థపై ఐదుకు పైగా రాష్ట్రాల్లో క్రిమినల్, సివిల్ మరియు మనీ లాండరింగ్ కోణాల్లో వివిధ కోర్టుల్లో సమాంతరంగా విచారణలు నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా వెల్ఫేర్ బాధితులు సరస్వతి వేసిన కేసు, ఆంధ్రప్రదేశ్ లో గుడివాడలో నమోదు చేసిన కేసుతో పాటు వివిధ ప్రాంతాల్లో బాధితులు నమోదు చేసిన కేసులు కూడా కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా తనకు ఏమీ పట్టనట్టు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వెల్ఫేర్ ఎమ్డి మళ్ల విజయ ప్రసాద్, ఆ సంస్థ డైరెక్టర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుపై బాధితులు అగ్రహోదాగ్రులు అవుతున్నారు.




మనసులోమాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

అమరావతి

ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ
గుంటూరు | బాపట్ల | ప్రకాశం

బుధవారం 26 ఆగస్టు 2026 పేజీలు 16



1. Central Agency Investigations (Pan India Jurisdiction)

- **The Enforcement Directorate (ED) Case (Bhubaneswar Zonal Office):** The ED is actively tracking the money laundering angle and mapping the "proceeds crime" under the *Prevention of Money Laundering Act (PMLA)*. They initiated intensi multi-city raids across Hyderabad and Visakhapatnam, freezing 182 corporate bank accounts and seizing assets worth crores.

THE HONOURABLE SRI JUSTICE HARINATH.N

IA Nos.2 & 3 of 2024

infand

Criminal Petition No:3438 of 2024

13. In the result, it is directed that the petitioner be released on bail on furnishing a bail bond of Rs.1,00,000/- (rupees one lac) with two local solvent sureties for the like amount each to the satisfaction of the learned Court below with the conditions, such as, he shall deposit a property security of Rs. 30,00,000/- (rupees thirty lac); shall submit an undertaking to return and deposit the invested amounts of the account holders of the company as and when intimated, modalities of which, are to be fixed by the court below; and shall submit to the jurisdiction of the investigating authority, whenever directed, without default.

14. In case of any of the above conditions is/are violated, it shall forthwith entail cancellation of bai petitioner.

15. The BLAPL is accordingly disposed of

16. An urgent certified copy of this order rules.

TUDU (R.K. Pattanaik) Judge

Case Type: Criminal Leave Petition
Reg no: 12970/2024
Filing no: 15109/2024
CNR: HBHC010573532024
Case Category: Crlp Criminal Petition U/S 482 Criminal Procedure Code Other Offences Not Covered(Misc.)
Judicial Section: Crim
Bench Type: Single Bench

2. Odisha State Cases

- **EOW Odisha Crime Branch Case (2021):** The case that resulted in his actual arrest. Lodged by the Economic Offences Wing (Bhubaneswar), it charges him with establishing fake branch offices to dupe rural investors.
  - **Key Acts Invoked:** Booked under multiple sections of the IPC (420, 406, 467, 468, 471, 120-B) along with **Section 6 of the Odisha Protection of Interests of Depositors (in Financial Establishments) Act (OPID), 2011** and the Price Chits and Money Circulation Schemes (Banning) Act, 1978.

3. Jharkhand State Cases

- **Jharkhand High Court Litigations:** Multiple local criminal miscellaneous petitions (such as *Cr.M.P. No. 323 of 2023*) have been active in the **High Court of Jharkhand.** These involve criminal proceedings filed by local police jurisdictions in districts where *Welfare Buildings* collected public funds and shut down offices overnight. Prasad has filed several quashing petitions attempting to dismiss these regional FIRs.

4. Andhra Pradesh & Telangana Cases

- **Andhra Pradesh High Court Cases:** Prasad is facing regional corporate litigation and criminal quashing petitions (such as *Criminal Petition No. 3436/2024*) in the **High Court of Andhra Pradesh at Amaravati.** These stem from local collection branches operating in the coastal Andhra region.
- **Local Police FIRs:** Dozens of scattered individual and group FIRs have been lodged by depositors at police stations across Visakhapatnam, Vijayawada, and Hyderabad, which have now collectively subsumed into the larger ED asset

PRESENT: THE HONOURABLE SMT JUSTICE K. SUJANA

AND

Dhanbad EOW Case

(2017):

Chit Fund FIRs (2016):

మళ్ల విజయ ప్రసాద్

"వెల్ఫేర్" దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(విశాఖపట్నం - మనసులో మాట) :
మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ గ్రూప్ సంస్థలపై గతంలో కొన్ని ఆర్థిక లావాదేవీలకు చెందిన అక్రమాల ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆగస్టు 2026 లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విశాఖపట్నం, హైదరాబాద్‌లలోని ఆయన నివాసాలు, కార్యాలయాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డబ్లుబిఇపిఎల్) సంస్థలో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. చట్ట పరమైన నిబంధనలను ఉల్లంఘించి ప్రజల నుండి రూ. 2,000 కోట్ల కంటే ఎక్కువ డిపాజిట్లను

..మిగతా 16లో

మళ్ల విజయ ప్రసాద్ విశాఖపట్నం రాజకీయాల్లో గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త మరియు సినిమా నిర్మాత. మళ్ల విజయ ప్రసాద్ తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రారంభించారు. 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, టీడీపీ అభ్యర్థి గణబాబు (పి.జి.వి.ఆర్. నాయుడు) చేతిలో ఓటమి పాలయ్యారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఎపిఇడబ్లూఐడిసి) చైర్మన్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 సెప్టెంబర్‌లో ఆయనను విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త (ఇన్‌ఛార్జ్)గా పార్టీ నియమించింది. ఆయన రాజకీయ ప్రస్థానం అలా సాగుతుండగా వేరొక వైపు ఆయన 'వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్' వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. రియల్ ఎస్టేట్, రవాణా రంగాల్లో వ్యాపారాలు నిర్వహించారు. ఆయన సినీ రంగంలో నిర్మాతగా మారి 'వెల్ఫేర్ క్రియేషన్స్' బ్యానర్‌పై కొన్ని తెలుగు సినిమాలను నిర్మించారు. విశాఖపట్నంలో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కాలేజీలను స్థాపించారు. 1999లో విశాఖపట్నం కేంద్రంగా ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంటుగా సాదాసీదా జీవితం కొనసాగించిన విజయ ప్రసాద్ కోట్ల రూపాయలకు అధిపతిగా, సినిమా నిర్మాతగా, ఎమ్మెల్యేగా ఎదిగే తీరు అబ్బుర పరుస్తోంది. అది తెలుసుకునే ముందు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది



ఇంటింటికీ తెలుగుదేశంతో ప్రభుత్వ విజయాలు పథకాలపై ప్రజల్లో చైతన్యం

- విభిన్న కార్యక్రమాన్ని రూపొందించడం ద్వారా, చంద్రబాబు, లోకేశ్ లు ప్రజా ప్రతినిధుల్ని, పార్టీశ్రేణుల్ని ప్రజలకు చేరువ చేశారు
- కూటమి ప్రభుత్వ తిరుగులేని విజయాలు.. సంక్షేమ పథకాల్ని ప్రజలు గుర్తించాలి
- ఇంటింటికీ తెలుగుదేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి
- పట్టణంలోని 12, 17, 18, 25 వ వార్డుల ప్రజలతో మమేకమైన ప్రత్తిపాటి

2



కృష్ణవేణి నర్సింగ్ కళాశాలలో అంబరాన్నంటిన 'ఫ్రెషర్స్ డే' సంబరాలు

- వైద్యరంగంలో నర్సింగ్ వృత్తి అత్యంత పవిత్రమైనది: ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్ బాబు
- నర్సింగ్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అపార అవకాశాలు: ఎం.ఏ.ఎం విద్యాసంస్థల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరి రావు

6

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఐశ్వర్యం.. సంచలన తెలుగు దిన పత్రిక





రోగులకు తక్షణ వైద్య సేవలు అందించాలి

- **వైద్యశాల విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు**
- **శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**

చీరాల ఆగస్టు 25 (మనసులో మాట)

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు తక్షణ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ హాస్పటల్ వైద్యులకు సూచించారు. మంగళ వారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలను శాసనసభ్యులు మరియు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సందర్భంలో మాట్లాడారు. ఆసు పత్రిలోని పలు విభాగాలతో పాటు అత్యవసర విభాగం, చిన్నపిల్లల వార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలిం చడం జరిగింది. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేప ట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రూ.23.75 కోట్లతో నిర్మి స్తున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. క్రిటికల్ కేర్ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే అత్యవసర వైద్య సేవలు మరింత మెరు గుపడతాయని పేర్కొన్నారు. ఈనాటి తనిఖీలలో ఎమ్మెల్యే కలెక్టర్ తో పాటు స్థానిక కూటమి నాయకులు తదితరు లు ఉన్నారు.





ఇంటింటికీ తెలుగుదేశంతో ప్రభుత్వ విజయాలు పథకాలపై ప్రజల్లో చైతన్యం

- **ఇంటింటికీ తెలుగుదేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి**
- **పట్టణంలోని 12, 17, 18, 25 వ వార్డుల ప్రజలతో మమేకమైన ప్రత్తిపాటి**

చిలకలూరిపేట ఆగస్టు 25 మనసులోమాట

ప్రజా ప్రతినిధులు ప్రజల్ని నేరుగా కలిసి, వారి ఆలోచనలు, అభిప్రా యాలు, సమస్యలు తెలుసుకునేలా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్ర బాబు, యువనేత, మంత్రి నారాలో కేశ్ లు ప్రవేశపెట్టిన గొప్ప కార్యక్ర మమే ఇంటింటికీ తెలుగుదేశమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో ప్ర భుత్వ విజయాలు పథకాలపై ప్రజల్లో మంచి అవగాహన, చైతన్యం ఏర్పడ్డా యన్నారు ఇంటింటికీ తెలుగుదేశం లో భాగంగా మంగళవారం ఆయన పట్టణంలోని 12, 17, 18, 25 వార్డుల్లో పర్యటించారు. కూటమి ప్ర భుత్వ రెండేళ్ల పాలనా విజయాలు.. సాధించిన అభివృద్ధిని ప్రత్తిపాటి స్వయంగా ప్రజలకు వివరించారు. ప్రభుత్వ ప్రచార కరపత్రాలను ప్రజ లకు అందించిన ప్రత్తిపాటి ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలు తెలు సుకున్నారు. ఈ సందర్భంగా వారు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని అధికారు ల్ని ఆదేశించారు. పట్టణాభివృద్ధిలో రాజీలేదని, మౌలిక వసతుల కల్పన. సమస్యల పరిష్కారంలో అధికా రులు చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి మరోసారి స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాటి ఆయా వార్డుల్లో ప్రజలను, పార్టీ శ్రే ణుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

ఇంటింటికీ తెలుగుదేశంతో చంద్రబాబు మరో ఘనత సాధించారు

ఇంటింటికీ తెలుగుదేశం ద్వారా ప్రజా నాయకుడు చంద్రబాబు మరో ఘనత సాధించారని, ప్రజలతో తనకున్న సత్సంబంధాలు, తనపై వారికున్న నమ్మకాన్ని మరింత మె రుగుపరుచుకొని గొప్ప విజయం సాధించారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా పాలనా వ్యవస్థల్ని సామాన్యు లకు దగ్గర చేయడంలో చంద్రబాబు ఎప్పుడూ విభిన్నంగానే వ్యవహరి స్తారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డా రు. గతంలో ఆయన ప్రవేశపెట్టిన జన్మభూమి, ప్రజలవద్దకు పాలన కార్యక్రమాలూ ప్రజల మనసులు గెలిచాయన్నారు. కూటమి ప్రభుత్వ తిరుగులేని సంక్షేమ పథకాలు.. రెండేళ్లలో సాధించిన విజయాల్ని ప్రజలు గుర్తించాలని, స్థానిక ఎన్ని కల్లో అధికారపార్టీ అభ్యర్థుల్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సం దర్భంగా ప్రత్తిపాటి కోరారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాలు, ఎన్నికల్లో lగెలుపు కోసం ప్రజల్ని, రాష్ట్రాన్ని వి చ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న వైసీపీ నేతలకు సరైన సమాధానం చె ప్పాలని ప్రత్తిపాటి పట్టణవాసులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివ రావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షు లు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వర రావు, టీడీపీ నాయకులు సయ్యద్ వహబ్, పిల్లి లెనిన్, గెరా రాము, షేక్ మౌలాలి, వడ్డని చంద్రశేఖర్, గట్టుపల్లి మాణిక్యాలరావు, అరెకట్ల కోటేశ్వరరావు, షేక్ కరిముల్లా, కొండా శ్రీను, మచ్చా వెంకటేశ్వర్లు, నక్క నరసింహారావు, అన్నలదాసు నాగబాబు, మాధవ సింగ్, పూర్ణ సింగ్, రవి, అనిత భాయి, వనిత భాయి, బాలాజీ సింగ్, ఉదయ్ శంకర్ సింగ్, టీడీపీ నాయకులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బొల్లా ఆరోపణలు అర్థరహితం

- **జీడిసిసి చైర్మన్ మక్కెన**
- **బొల్లా పద్ధతి మార్చుకో ఆత్మ విమర్శలు చేసుకో**
- **జీడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన సలహా**



వినుకొండ- ఆగస్టు 25, (మనసులో మాట)

వినుకొండ పట్టణంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని సర్వ నాశనం చేసిన బొల్లా బ్రహ్మనాయుడు తగుదు నమ్మ అంటూ ఎదుటి వారిపై నిందలు వేయడం సిగ్గుచే టని జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కె న మల్లికార్జునరావు అన్నారు. తప్పులు, అక్రమాలుఅన్ని ఆయనే చేస్తూ వాటిని కప్పిపుచ్చుకునేం దు కోసం ఇతరులపై నిందలు వేయటం బొల్లా బ్రహ్మనాయు డు కు వెన్నతో పెట్టిన విద్య అని మక్కెన అన్నారు అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల దగ్గర,డాలర్ సిటీ దగ్గర,వెల్లటూరు రోడ్డు నందు ఇలా అనేక చోట్ల నిబంధనలకు వ్యతిరేకంగా వెంచర్లు వేసి కోట్లు కూడబెట్టిన బొల్లా బ్రహ్మనాయు డు అవి చాల వన్నట్లు పక్క రాష్ట్రం తెలంగాణలో కూడా భూకబ్జా నేరాలకు పాల్పడి అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్లడం ఆయన పతనానికి నిదర్శనం అని మక్కెన మల్లికార్జునరావు అన్నారు. బోల్లాకు రైతుల గూర్చి మాట్లాడే అర్హత లేదని, ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన స్వగ్రామ్ లోనే సొంత పార్టీకి చెందిన రైతు నరేంద్ర పై చెప్పుతో దాడి చేసి అక్రమ కేసులు బనయించిన బొల్లా నేడు రైతుల గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది అని మక్కెన ప్రశ్నించారు. చంద్ర బాబు ప్రభుత్వాన్ని వెన్నుపోటు ప్రభుత్వం అంటూ బోల్లా మాట్లా డటం అభ్యంతరమన్నారు. బొల్లా జీవితమే వెన్నుపోట్ల తో సాగిందని మక్కెన ఎద్దేవా చేశారు. నమ్మకం తో వ్యాపార భాగస్వామిగా ఉన్న నాగేశ్వరావు లాంటి ఎంతోమంది బొల్లా బ్రహ్మనాయుడు మోసాలకు గురి యై చనిపోయారనే వాస్తవా న్ని గుర్తించాలన్నారు. అలాగే అనే కమంది వ్యాపారస్తులను బొల్లా తన స్వార్థం కోసం నట్టేట ముంచి వారి మృతికి కారకుడు అయ్యాడ ని మక్కెన ఆరోపించారు. తెలంగా ణలో అక్రమ కబ్జా కేసులలో జైలు జీవితం అనుభవించిన బొల్లా విడుదలై ఊరేగింపుగా రావడం సిగ్గు మాలిన చర్య గా మక్కెన అభి వర్ణించారు బొల్లా కొనుగోలు చేసిన భూములన్నిటిలో పూర్తిస్థా యి అక్రమాలు జరిగాయని ఈ సందర్భంగా మొక్కిన మల్లికార్జు నరావు ఆరోపించారు. దమ్ముంటే బొల్లా బ్రహ్మనాయుడు వాటిని నిరూపించుకోవాలని మక్కెన సవాల్ విసిరారు ఇన్ని నేరాలు చేసిన బొల్లా బ్రహ్మనాయుడు ఏమాత్రం ఆత్మ విమర్శ లేకుండా పరు లపై విమర్శనాస్త్రాలు, నిందలు వేయడం తగదని మల్లి కార్జునరావు హెచ్చరించారు. ఆధారాలు లేకుండా నిందలు వేస్తే ఇకపై సహించేది లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా పద్ధతి మా ర్చుకోవాలని మక్కెన మల్లికార్జున రావు సలహా ఇచ్చారు

ఎస్.సి, ఎస్.టి, బి.సి ముసాయిదా ఓటరు జాబితా విడుదల

గుంటూరు, ఆగస్టు 25 (మనసులో మాట):

ఎస్.సి, ఎస్.టి, బి.సి ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రక టన విడుదల చేశారు. జిల్లాలో 16 మండలాలలో 257 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఎస్.సి, ఎస్.టి, బి.సి ముసాయిదా ఓటరు జాబితాను మంగళవారం విడుదల చేయడం జరిగిందని వి వరించారు.

సంబంధిత గ్రామ పంచాయతీల లో ముసాయిదా ఓటరు జాబితా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే మండల ప్రజా పరిషత్ కా ర్యాలయంలో ఈ నెల 28వ తేదీ లోగా సమర్పించాలని కోరారు.



జెండర్‌అవగాహన
లింగసమానత్వం

పెదనందిపాడు ఆగస్టు 25 (మనసులో మాట)

పెదనందిపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో గత కొన్ని రోజుల నుండి ఐసిడిఎస్. అధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసినది. ముగింపు సమావేశంలో భాగంగా ,జెండర్ అవగాహన , లింగ సమానత్వం, పిల్లలలో అభ్యాసన స్థాయి మరియు ప్రగతిని తల్లి దండ్రులకు వివరించటం, పిల్లల లో 5 రకాల అభివృద్ధులను గురించి మరియు గ్రామ స్థాయిలో పిల్లల అభివృద్ధి గురించి.తల్లి దండ్రులకు గృహ సందర్శన ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు ను తెలియ చేయమని ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని డి ఆర్ పి ఎల్ యుగా వ్యవహరిస్తున్న ఎం డి జరీనా. ఆర్ సునీత. సిహెచ్ గోపి రాజు డి ప్రేమ కుమార్ లు వివరించారు, ఈ శిక్షణ లో మండలంలోని పలు గ్రామాల నుండి హాజరైన అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్నారు.శిక్షణ విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా ఆనందంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు.



తాగునీరు వృథా జారుడు బండగా మారిన రోడ్లు అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

చిలకలూరిపేట ఆగస్టు 25 మనసులోమాట

ఒకవైపు పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొనడంతో ప్రజలు ట్యాంకర్ల నీటి కోసం బిందెలతో ఎదురుచూస్తుంటే, మరోవైపు పైపులైన్ల లీకేజీలతో తాగునీరు నెలల తరబడి రోడ్లపాలవుతోంది. స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపం ఎదురుగా చైత్ర సెంటర్ కు వెళ్లే చిన్న బజారులో గత కొన్ని నెలలుగా తాగునీటి పైపులైన్ లీకై నీరంతా మురుగు కాలువలు, రోడ్లపై ఏరులై పారుతోంది. నిరంతరం నీరు నిలవడంతో దారిపై నాచు పేరుకు పోయి జారుడు బండగా మారింది.ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు బ్రేకులు వేస్తే అదుపుతప్పి కిందపడి మోకాళ్లకు తీవ్ర గాయాలవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నీరు వృథా అవుతూ, నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదా అని స్థానిక ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేపట్టి, నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నారు.

వైద్య చికిత్సకు ఆర్థిక భరోసా..

- **లోకేష్ చొరవతో రూ.4 లక్షల ఎల్వోసీ మంజూరు,ఆసుపత్రికి వెళ్లి ఎల్వోసీని అందజేసిన నాయకులు**

మంగళగిరి ఆగస్టు25 మనసులో మాట:

మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.4,00,000 విలువైన ఎల్వోసీని మంగళగిరి 27వ వార్డుకు చెందిన ఇర్ల వాసుదేవరావుకు నాయకులు అందజేశారు. ప్రస్తుతం ఎన్నారై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వాసుదేవరావును ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన నాయకులు, ఎల్వోసీని అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. "మంత్రి నారా లోకేష్ చొరవతో అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందుతోంది. వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసాగా నిలుస్తోంది. వాసుదేవరావు కుటుంబానికి కూడా రూ.4 లక్షల ఎల్వోసీ మంజూరు కావడం సంతోషకరం. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవాలన్నదే మంత్రి నారా లోకేష్ లక్ష్యం" అని అన్నారు. ఎల్వోసీ మంజూరుకు సహకరించిన మంత్రి నారా లోకేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు చెప్పారు.



ఎల్వోసీ ని అందజేసిన వారిలో మంగళగిరి పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, మంగళగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి రాయపాటి విజయ్, గజ్జల వెంకట రమణ తదితరులు ఉన్నారు.

మిలాద్ ఉన్ నబి సందర్భంగా ముస్లిం సోదర,
సోదరీమణులకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు

మచిలీపట్నం ఆగష్టు 25 (మనసులో మాట):

మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పుర స్కరించుకుని కృష్ణాజిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపిఎస్ జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ గారి జన్మదినాన్ని స్మరించుకుంటూ జరుపుకునే మిలాద్ ఉన్ నబి పర్వదినం శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, మానవతా విలువలు, సమాజ సేవ వంటి గొప్ప సందేశాలను అందిస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రవక్త ముహమ్మద్ గారి బోధనలు న్యాయం, సమానత్వం, దయ, సహనం, పరస్పర గౌరవం, శాంతి వంటి విలువలను పెంపొందించేలా మార్గనిర్దేశం చేస్తాయని తెలిపారు. ఈ విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించడం ద్వారా సమాజంలో ప్రేమ, సోదరభావం మరింత బలపడుతుందని అన్నారు. మిలాద్ ఉన్ నబి పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని, ప్రతి హృదయంలో శాంతిని నింపాలని, ప్రజల మధ్య పరస్పర విశ్వాసం, ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ మత సామరస్యాన్ని, శాంతి, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు కోరారు.



22వ వార్డులో మున్సిపల్ కమిషనర్ ఫీల్డ్ విజిట్

- **ప్రజల సమస్యలపై ప్రత్యక్ష సమీక్ష**

చిలకలూరిపేట ఆగస్టు 25 మనసులోమాట



మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలోపర్యటించి, ప్రాథమిక సౌకర్యాల పరిస్థితిని ఆకస్మికంగా పరిశీలించింది.మాజీ కౌన్సిలర్ ప్రమీల, మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు నేతృత్వంలోని బృందంలో శానిటేషన్ సిబ్బంది, ట్యాప్ ఇన్స్పెక్టర్లు పాల్గొని కాలినడకన వార్డంతా తిరిగారు.ఈపర్యటనలో ప్రధానంగా తాగునీటి సరఫరా క్రమబద్ధత, వీధుల పారిశుధ్యం, డ్రైనేజీల నిర్వహణపై దృష్టి సారించారు. కమిషనర్ శ్రీహరి బాబు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, ఎలాంటిపరిస్థితుల్లోనూ పారిశుధ్యం విధిలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రతిరోజూ కచ్చితమైన శుభ్రత పాటించాలని సూచించారు.ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి, స్థానికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మురుగు కాలువల మూసుకుపోవడం, తాగునీటి ఒత్తిడి లోపం, వీధి దీపాలు మండకపోవడం వంటి సమస్యలపైనివాసితులు విన్నవించగా - వెంటనే స్పందిస్తామని, సమస్యల పరిష్కారానికి కృతనిశ్చయంతో వ్యవహరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. దీంతో ప్రజల్లో సంతృప్తి నెలకొంది.
అనంతరం మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు వార్డు పరిధిలోని అన్నా క్యాంటీన్లను ఆకస్మికంగా తనిఖీ చేసింది.వంటశాలల పరిశుభ్రత,ఆహార పదార్థాల నాణ్యత, రోజువారీ మెనూ ప్రణాళికను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్నా క్యాంటీన్ నిర్వాహకులకు పేదలకు అందించే భోజనంనాణ్యమైనదిగా, పరిశుభ్రంగా ఉండాలని, ఆరోగ్య ప్రమాణాలు కఠినంగా పాటించాలని కమిషనర్ ఆదేశించారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇంటి... అదే మా ఐశ్వర్యమని... సంచలన తెలుగు దిన పత్రిక





కంటి సమస్యలపై నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

యడ్లపాడు ఆగస్టు 25
మనసులో మాట

విటమిన్ 'ఎ' మన కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో మరియు కళ్ళను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ 'ఎ' లోపం వల్ల వచ్చే కంటి సమస్యలపై నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని యడ్లపాడు, సందెపూడి, తుర్లపాడు గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విటమిన్ 'ఎ' లోపం వల్ల కలిగే కంటి సమస్యలు:
రేచీకటి : ఇది విటమిన్ 'ఎ' లోపం వల్ల వచ్చే మొదటి మరియు ముఖ్యమైన సమస్య. దీనివల్ల మసక వెలుతురులో లేదా రాత్రి పూట సరిగ్గా కనిపించదు.
కళ్ళు పొడిబారడం: కళ్ళల్లో తగినంత తేమ లేకపోవడం వల్ల కళ్ళు పొడిబారడం జరుగుతుంది. దీనివల్ల కళ్ళు ఎర్రబడటం, దురద మరియు మంట పుట్టడం జరుగుతుంది.
బిటోట్స్ స్పాట్స్: కంటిలోని తెల్ల గుడ్డుపై తెల్లటి లేదా నురుగు లాంటి మచ్చలు ఏర్పడతాయి.
కార్నియల్ అల్సర్లు: లోపం తీవ్రమైనప్పుడు కంటి ముందు పొర అయిన కార్నియా పై పుండ్లు పడతాయి.
శాశ్వత అంధత్వం: సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే, కార్నియా దెబ్బతిని శాశ్వత అంధత్వం వచ్చే ప్రమాదం ఉంది.
ముందస్తు లక్షణాలు:
రాత్రి పూట చూడటంలో ఇబ్బంది.
కళ్ళు ఎల్లప్పుడూ పొడిగా లేదా అలసటగా అనిపించడం.
కళ్ళలో పదేపదే ఇన్ఫెక్షన్లు రావడం.
విటమిన్ 'ఎ' లభించే ఆహారాలు:
సహజమైన ఆహారం ద్వారా విటమిన్ 'ఎ' ను పుష్కలంగా పొందవచ్చు.
ఆకుకూరలు: పాలకూర, తోటకూర.
పండ్లు: బొప్పాయి, మామిడి, పుచ్చకాయ.
కూరగాయలు: క్యారెట్, గుమ్మడికాయ, చిలకడదుంప.
ఇతరత్రా: గుడ్డు సొన, చేపలు, పాలు మరియు పాల ఉత్పత్తులు.
నివారణ చర్యలు:
పైన పేర్కొన్న విటమిన్ 'ఎ' అధికంగా ఉండే ఆహారాన్ని మీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.
చిన్న పిల్లల్లో విటమిన్ 'ఎ' లోపం రాకుండా చూసుకోవాలి.
కంటి చూపులో ఏవైనా మార్పులు లేదా రేచీకటి లక్షణాలు కనిపిస్తే వెంటనే నేత్ర వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని ఆమె అన్నారు. ఫీడ్ బ్యాక్ ఆధారంగా సరైన సమాధానం ఇచ్చిన విద్యార్థులకు పెన్నులు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు నరేంద్ర సువర్ణ కుమారి, ఉపాధ్యక్షులు వై ప్రసాదరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధ శవానికి అంతక్రియలు

వినుకొండ- ఆగస్టు 25,
(మనసులో మాట)



అనాధ శవానికి అంతక్రియలు జరిపి యువకులు మానవత్వాన్ని చాటుకున్నారు. నూజెండ్ల మండలం అయినవోలు గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి గత ఐదు రోజుల క్రితం గుండె పోటుతో మరణించగా ఆచూకీ కోసం పోలీసులు మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రి లో ని శవాగారంలో ఉంచారు. మృతుని ఆచూకీ తెలియక పోవటంతో పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు అనాధ శవానికి సాంప్రదాయబద్ధంగా అంతక్రియలు చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ ఫౌండేషన్ అధ్యక్షులు పివి సురేష్ బాబు మాట్లాడుతూ అనాధ శవాలకు అన్ని తామై ఫౌండేషన్ సభ్యులు అంత క్రియలు చేయడం జరుగుతుందన్నారు. కరోనా సమయంలో అనేక అనాధ శవాలకు ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకోవడం జరిగిందన్నారు. ఎవరు దిక్కులేని అనాధ శవాలకు అన్ని తామై అంతక్రియలు చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన సభ్యులను ఆయన అభినందించారు.









శారద హైస్కూల్ పక్కనే స్మశాన వాటిక వద్ద చెత్త కుప్పలు

- **విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమా?**

చిలకలూరిపేట ఆగస్టు 25
మనసులోమాట

విద్యార్థులు నిత్యం రాకపోకలు సాగించే శారద హైస్కూల్ పక్కనే చెత్తాచెదారం గుట్టలుగా పేరుకుపోవడం తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. పాఠశాల సమీపంలోనే పెద్దఎత్తున చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
రద్దీగా ఉండే పాఠశాల పరిసరాలను చెత్త డంపింగ్ ప్రాంతంగా మార్చడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా, పాఠశాల పక్కనే విచ్చలవిడిగా పడేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. రోజురోజుకూ చెత్త కుప్పలు పెరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెత్త పేరుకుపోవడంతో ఈగలు, దోమలు వృద్ధి చెందడంతో పాటు దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. పాఠశాలకు వచ్చే చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సమీపంలో పరిశుభ్రతను కాపాడాల్సిన అధికారులు, అదే ప్రాంతంలో చెత్త పేరుకుపోయే పరిస్థితిని ఎందుకు అనుమతిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ఇంత పెద్దమొత్తంలో చెత్త పేరుకుపోయే వరకు అధికారులు ఎందుకు స్పందించలేదని స్థానికులు నిలదీస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించడంతో పాటు, భవిష్యత్తులో అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థుల ఆరోగ్యం, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారా.. లేక విద్యార్థులు, ప్రజల ఇబ్బందులు ఇలాగే కొనసాగుతాయా అనేది వేచి చూడాల్సి ఉంది.

ఘనంగా ముగిసిన 120 రోజుల 'జ్ఞానజ్యోతి' శిక్షణా తరగతులు

నరసరావుపేట, ఆగస్టు 25
(మనసులో మాట)::

అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహించిన 120 రోజుల 'జ్ఞానజ్యోతి' శిక్షణా తరగతులు ఈరోజుతో విజయవంతంగా ముగిశాయి. పూర్వ ప్రాథమిక దశలో పిల్లల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంలో డిజిటల్ కంటెంట్ ప్రాముఖ్యత, పిల్లల ఎదుగుదలపై వివిధ సందేశాల ద్వారా తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించే విధానాలపై ఈ కార్యక్రమంలో విస్తృతంగా చర్చించారు. అలాగే చిన్నారుల్లో సరైన పోషణ, ఆరోగ్య సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, పిల్లల సమగ్రాభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. ఈ ముగింపు కార్యక్రమంలో విద్యాశాఖ నుంచి డీఆర్పీలు ఇలయ్య, యోగానంద, నాగరాజు పాల్గొనగా, సూపర్‌వైజర్లు వాణి, పార్వతి, జోజ్జిఅమ్మ, గౌసియా, జోష్ణ, తులసితో పాటు పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయుధం... అదే మా బలం... సంచలన తెలుగు దిన పత్రిక



వ్యవసాయ అధికారి కార్యాలయంలో
సమీక్ష సమావేశం

మాచర్ల ఆగస్టు : 25 (మనసులో మాట)

మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయంలో మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. యం. జగ్గారావు గారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఈ క్రాప్ బుకింగ్, పంట ఆరోగ్య సంరక్షణ, AP ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి, ఫార్మర్ యాప్ డౌన్లోడ్స్ మరియు ఇతర శాఖ పరమైన అంశాలపై సమీక్ష సమావేశం జరిగినది. సిబ్బంది అందరూ సమయ పాలన పాటించి, విధులు నిర్వహించాలని తెలియచేశారు. రైతులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ. వి. జగదీశ్వర రెడ్డి గారు, మండల వ్యవసాయ అధికారులు వై. పుల్లా రెడ్డి, కె.లక్ష్మారెడ్డి గార్లు మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బంది మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

చిలకలూరిపేటరూరల్ ఆగస్టు 25 మనసులో మాట

వేలూరుకేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామంలో ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించిన సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టడానికి ముందు కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోయిందని, స్కాములు జరిగాయని చెప్పిన బీజేపీ నేతలు... తాము వస్తే దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని పూర్తిగా మారుస్తామని ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు నాటి కీలక నేతలు ఎం.వెంకయ్య నాయుడు, అరుణ్ జైట్లీ, సుష్మా స్వరాజ్, ప్రమోద్ మహాజన్ తదితరులు టీవీలలో ఇచ్చిన ఉపన్యాసాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని పేర్కొన్నారు. గత 12 ఏళ్ల ఎన్డీఏ పాలనలో దేశంలో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక వ్యవస్థ తీవ్ర విధ్వంసానికి గురైందని ఆయన విమర్శించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వామపక్ష నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







కోటి 18లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కన్నా

- **బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి**

సత్తెనపల్లి,ఆగస్టు 25 (మనసులో మాట):

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 27 నెలల్లోనే 1001 మంది లబ్ధిదారులకు 10 కోట్ల 52లక్షల 24,751 రూపాయలు కూటమి ప్రభుత్వం అందించింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తున్నారని, పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలియజేశారు. సీఎం సహాయ నిధి బాధితులకు అండగా వుందని,గత ప్రభుత్వంలో సీఎం సహాయ నిధి నిర్వీర్యం అయిపోయిందని,గత ఐదు సంవత్సరాలతో పోల్చుకుంటే సత్తెనపల్లి నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుందని, కూటమి ప్రభుత్వంలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని, రానున్న రోజుల్లో సత్తెనపల్లి నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని కన్నా తెలిపారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 61 మంది లబ్ధిదారులకు,48 మంది ఎల్వోసీలకు మంజూరైన ఒక కోటి 18లక్షల 18వేల 881రూపాయల విలువగల చెక్కులను తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,పట్టణ, మండల,గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ కులాంతర వివాహ ప్రోత్సాహక పథకం త్వరితగతిన అమలు చేయాలి

- **సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ**

పెదకాకాని, ఆగస్టు25 మనసులో మాట :

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కులాంతర వివాహ ప్రోత్సాహక పథకం ద్వారా అందిస్తున్న ₹2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్రంలో త్వరితగతిన అమల్లోకి తీసుకురావాలని కోరుతూ టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్ ఐఏఎస్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొర్రపాటి సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఫౌండేషన్ ద్వారా అందించే ఈ ప్రోత్సాహక నిధులను రాష్ట్రాలకు కేటాయించే పథకాల్లో విలీనం చేసినందున, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇది విజయవంతంగా అమలు జరుగుతోందని గుర్తుచేశారు. పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎస్సీలకు ₹2.50 లక్షల ప్రోత్సాహకాన్ని అందిస్తున్నారని వివరించారు. మన రాష్ట్రంలో కూడా ఈ పథకానికి సంబంధించి నూతన విధివిధానాలను త్వరగా రూపొందించి, అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, నీట్ ఎక్సలెన్స్ పథకం ద్వారా ప్రతిభావంతులైన ఎస్సీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఉన్నత విద్యావకాశాలు కల్పిస్తున్నందుకు ప్రభుత్వానికి మరియు అధికారులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ హామీ టిడిపి నాయకుల వినతిపై సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్ సానుకూలంగా స్పందించారు. అంబేద్కర్ కులాంతర వివాహ ప్రోత్సాహక పథకం అమలుకు సంబంధించి నూతన విధానాలను రూపొందించి, ఎస్సీ లబ్ధిదారులకు ఎటువంటి సాంకేతిక లేదా కాలయాపన ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా అమల్లోకి తీసుకొచ్చేందుకు తగిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు.







గ్రామస్తుల ఐక్యతతో సాన పోరంబోకు భూమి పరిరక్షణ

వేటపాలెం ఆగస్టు 25 మనసులో మాట

మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని జబ్బర్ కాలనీ సచివాలయం-2 పరిధిలో సర్వే నంబర్ 432లో ఉన్న సాన పోరంబోకు భూమిని కొంతమంది ఆక్రమించుకునేందుకు ప్రయత్నించడంతో గ్రామస్తులు ఏకమై ఆక్రమణలను తొలగించారు. ప్రభుత్వ భూమిని కాపాడుకునేందుకు గ్రామస్తులంతా సంఘటితంగా ముందుకు వచ్చి ఆక్రమణలను అడ్డుకున్నారు. అధికారులకు ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కావడం లేదని, అధికారులపై ఆధారపడటం కంటే గ్రామస్తులంతా ఏకమై భూమిని పరిరక్షించుకోవాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు. సాన పోరంబోకు భూమిని అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ణయించి, భవిష్యత్తులో ఆక్రమణలకు అవకాశం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కృష్ణవేణి నర్సింగ్ కళాశాలలో అంబరాన్నంటిన 'ఫ్రెషర్స్ డే' సంబరాలు

- **వైద్యరంగంలో నర్సింగ్ వృత్తి అత్యంత పవిత్రమైనది: ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్ బాబు**
- **నర్సింగ్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అపార అవకాశాలు: ఎం.ఏ.ఎం విద్యాసంస్థల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరి రావు**

నరసరావుపేట, ఆగస్టు 25 (మనసులో మాట)::



స్థానిక కృష్ణవేణి నర్సింగ్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో నర్సింగ్ వృత్తికి విశిష్టమైన స్థానం ఉందని, రోగులకు నిస్వార్థంగా అందించే సేవలే నర్సులను ఉన్నత స్థానంలో నిలబెడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, అంకిత భావంతో విద్యనభ్యసించి సమాజ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఎం.ఏ.ఎం విద్యా సంస్థల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరి రావు మాట్లాడుతూ తమ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ ప్రాక్టికల్ శిక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కోర్సు పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో అపారమైన ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యాసంస్థల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ స్వయం సమృద్ధి సాధించాలని, నర్సింగ్ వృత్తిని ఎంచుకున్న విద్యార్థినులు భవిష్యత్తులో గ్లోబల్ స్థాయిలో మంచి అవకాశాలు దక్కించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎన్. జోష్నా కళాశాల వార్షిక నివేదికను సమర్పించి, విద్యాసంస్థ సాధించిన విజయాలను వివరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ మరియు సమకాలీన నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆత్మీయ స్వాగతం పలికారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బీసీ ఓటర్ లిస్ట్ ను పరిశీలించిన జిల్లా అధికారులు

పెదకాకాని, ఆగస్టు 25. మనసులో మాట :

పెదకాకాని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గుంటూరు జిల్లా పంచాయతీ శాఖ అధికారి బి. నాగ సాయికుమార్ బీసీ ఓటర్ లిస్టును పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ శాఖ అధికారి మాట్లాడుతూ బీసీ ఓటర్ లిస్టులో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే మార్పులు చేర్పుల కోసం పెదకాకాని పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసి మార్పులు చేర్పులు సరిచేసుకోవాల్సిందిగా తెలిపారు. ప్రజలందరూ గమనించి ఆగస్టు నెల 28వ తేదీ లోపు ఎవరైతే మార్పులు చేర్పుల కోసం అర్జీలు ఇచ్చి తమ పేర్లను సరి చేసుకోవలసినదిగా కోరారు. ఈ అర్జీలను పరిశీలించి ఎలక్షన్ కమిషన్కు దృష్టికి తీసుకెళ్లి వాటిని సరి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డెవలప్మెంట్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ పెదకాకాని పంచాయతీ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా పీహెచ్.డీ పట్టా

పెదనందిపాడు ఆగస్టు 25 (మనసులో మాట)

పెదనందిపాడు గ్రామానికి చెందిన ప్రముఖ లాయర్ మరియు నోటరీ డాక్టర్.నిమ్మగడ్డ వెంకట సుబ్బారావు, గోపీ చెల్లెలు డాక్టర్. నిమ్మగడ్డ రాజ్యలక్ష్మి విశాఖపట్నంలోని ప్రతిష్టాత్మక గీతం డీమ్డ్ యూనివర్సిటీ నుండి పీహెచ్.డీ పట్టాను సాధించారు. ఈ సందర్భంగా ఆమెను విశాఖపట్నంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మన గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా పి హెచ్ డి పట్టాను అందుకున్నారు. నరసరావుపేట మండలం పెట్లూరు వారి పాలెం ఏ.ఎమ్ రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల అధ్యవకురాలుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్. రాజ్యలక్ష్మి, ' ఫార్మాసూటికల్ ఎనాలసిన్ విభాగంలో పి.హెచ్.డి పట్టా' అందుకున్నారు. వారి పరిశోధనకు మార్గదర్శకులుగా డాక్టర్. గుమ్మడి సౌజన్య



వ్యవహరించినారు . పీహెచ్డీ పట్టా సాధించిన సందర్భంగా డాక్టర్. నిమ్మగడ్డ రాజ్యలక్ష్మి కి కళాశాల యాజమాన్యం . బంధువులు. శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.



ప్రముఖ సామాజిక వేత్త, రోడ్ సేఫ్టీ ఎన్జీవో అధ్యక్షుడు

మజ్జి అప్పారావుకు డాక్టరేట్ ప్రదానం

నరసరావుపేట ఆగస్టు 25 (మనసులో మాట)::

సమాజ హితం కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న విజయనగరం జిల్లా రోడ్ సేఫ్టీ ఎన్జీవో ప్రెసిడెంట్ మజ్జి అప్పారావు విశేష సేవలకు అరుదైన గౌరవం దక్కింది. ఆయన సమాజానికి అందించిన విస్తృత సేవలను గుర్తించి, 'డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ' మరియు 'చేయూత ఫౌండేషన్' సంయుక్తంగా ఆయనకు ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేశాయి. విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు ఈ డాక్టరేట్ అవార్డును ఘనంగా అందజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారి ప్రాణాలను కాపాడే 'గోల్డెన్ అవర్' ప్రాధాన్యతను వివరిస్తూ వివిధ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించడంలో మజ్జి అప్పారావు గారు నిరంతరం కృషి చేశారు. ఈ సందర్భంగా డా.మజ్జి అప్పారావు ని పలువురు ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఆయనను అభినందించిన వారిలో తూర్పు కాపు నాయకులు గొర్లె శ్రీనివాస నాయుడు, లోగిస గణేష్, ఎల్. ఈశ్వరరావు, ఎస్ఐ బి. కామేశ్వరరావు మరియు విజయనగరం జిల్లా తూర్పు కాపు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శనీయమని వక్తలు కొనియాడారు.

స్పెషల్ టెట్ నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలని యూటీఎఫ్ నిరసన

నరసరావుపేట, ఆగస్టు 25 (మనసులో మాట)::



స్పెషల్ టెట్‌లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలని ముందుగానే ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, ఎలాంటి మార్పులు చేయకుండా నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లోని డీఈఓ కార్యాలయం వద్ద సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డీఈఓ పీవీజే రామారావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం లోని సెక్షన్ 23(1) ను సవరించి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పెషల్ టెట్‌లో పాస్ మార్కులను అందరికీ 40 శాతానికి తగ్గించాలని కోరారు. ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టుల వారీగా పరీక్షలు నిర్వహించేలా విధానాన్ని మార్చడంతో పాటు, సిలబస్ లోనూ తగిన మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ విధానానికి బదులుగా ఆఫ్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు పి.ప్రేమ్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్. సుందరరావు, జిల్లా కార్యదర్శి ఎం. రామాంజనేయులు,జిల్లా సౌహార్ద ప్రతినిధి టి.వెంకటేశ్వర్లు తదితరులతో పాటు వివిధ మండలాల బాధ్యులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అంగన్వాడి కేంద్రాలను ఆహ్లాదకరంగా నిర్వహించాలి

వినుకొండ- ఆగస్టు 25,h (మనసులో మాట)

పిల్లల శారీరక మానసిక భావోద్వేగా అంశాలపై అంగన్వాడీ ఉపాధ్యాయినీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిడిపిఓ ఈపూరు వాణి సూచించారు ఈపూరు మండలంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది ఈ సందర్భంగా లింగ నిర్ధారణ డిజిటల్ కంటెంట్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ వాణి మాట్లాడుతూ అంగన్వాడి కార్యక్రమాలలో తరచూ తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేస్తూ పిల్లల అభివృద్ధికి పాటుపడాలని ఆమె కోరారు అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తూ పిల్లలకు ఆరోగ్యకరమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో వారి అభివృద్ధికి తోడ్పడాల్సిన అవసరం ఉందని సిడిపిఓ వాణి సూచించారు శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాలలో తప్పనిసరిగా అమలు పరచాలని ఆమె ఆదేశించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు

జ్ఞాన జ్యోతి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగింపు

యడ్లపాడు ఆగస్టు 25 మనసులో మాట



వంకాయలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐసిడిఎస్ సూపర్వైజర్లు కే వెంకటరమణ, వి అరుణ ఆధ్వర్యంలో, డిఆర్ పి ఎస్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఎన్ ఉదయ్ కుమార్, పి ఆర్ వి దుర్గాంబ, శిక్షణ లో ఆరు రోజులపాటు నిర్వహించిన జ్ఞాన జ్యోతి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ద్వారా చిన్నారుల సమగ్ర వికాసానికి అవసరమైన అనేక అంశాలను బోధించారు.

ఈ శిక్షణలో ప్రధానంగా బోధించిన అంశాలు:

ఆటపాటల ద్వారా బోధన: చిన్నారులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆటలు, పాటలు, కథలు, మరియు చిత్రలేఖనం ద్వారా విషయాలను సులభంగా నేర్పించే పద్ధతులు.

ప్రాథమిక విద్య

ప్రాథమిక స్థాయి అక్షర జ్ఞానం, అంకెలు, మరియు భాషా నైపుణ్యాలను పెంపొందించడం.

మేధో, శారీరక వికాసం

చిన్నారుల ఆలోచనా శక్తిని పెంచడం, యోగా మరియు ఆటల ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం.

ఆరోగ్యం - పోషకాహారం:

పిల్లల ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, మరియు పౌష్టికాహారం అందించే విధానాలపై అవగాహన.

సామాజిక, మానసిక వికాసం:

పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం, తోటి పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండేలా చేయడం, మరియు వారి భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేలా ప్రోత్సహించడం.

ప్రత్యేక అవసరాలు

గల పిల్లల సంరక్షణ:

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించడం, వారిని ఇతర పిల్లలతో సమానంగా గౌరవిస్తూ ప్రత్యేక శ్రద్ధతో విద్యను అందించడం.

సృజనాత్మకత పెంపు

పిల్లల్లో కళలు, నృత్యం, మరియు ఇతర సృజనాత్మక అంశాలను వెలికితీసే విధానాలు. డి ఆర్ పి ఎస్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఉదయ్ కుమార్, దుర్గాంబ మాట్లాడుతూ చిన్నారుల్లో కనిపించే వివిధ రకాల వైకల్యాలను ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యమన్నారు. అంధత్వం, తక్కువ దృష్టి, వినికిడి లోపం, భాషా లోపం, శారీరక వైకల్యం, బుద్ధిమాంద్యం, అభ్యసన వైకల్యం, మస్తిష్క పక్షవాతం, ఆటిజం, బహుళ వైకల్యం, కుష్టు వ్యాధి, మరుగుజ్జుతనం, దీర్ఘకాలిక సరాల సమస్యలు, కండరాల క్షీణత, బహుళ నాడీ బలహీనత, మానసిక రుగ్మతలు, యాసిడ్ దాడి బాధితుల్లో ఏర్పడే వైకల్యాలు, తల సేమియా, రక్తం గడ్డకట్టని స్థితి, రక్తహీనత తదితర సమస్యలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి లక్షణాలు ఉన్న పిల్లలను గుర్తించిన వెంటనే భవిత కేంద్రాలకు పంపించేందుకు అంగన్వాడీ వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గౌరవించాలని, ఇతర పిల్లలతో సమానంగా వారికి విద్య, సంరక్షణ అందించాలనే అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

ఈ నెల 31న ముఖ్యమంత్రి చేతుల మీదుగా
వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల

- **భారీ బహిరంగ సభా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత.**
- **5 కి.మీ. పాలాల్లో పర్యటించి పార్కింగ్ స్థలాలను పరిశీలించిన ఉన్నతాధికారులు.**
- **ఫీడర్ కెనాల్, క్రషర్ గేట్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం.**

మార్కాపురం ఆగష్టు 25.(మనసులో మాట)



ఈ నెల 31వ తేదీన గౌరవ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారు వెలిగొండ ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయనున్న శుభసందర్భంగా, దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ముఖ్యమంత్రి గారి పర్యటన మరియు బహిరంగ సభా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత గురువారం పరిశీలించారు.ముఖ్యమంత్రి బహిరంగ సభా స్థలాన్ని, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.పార్కింగ్ స్థలాలకు సంబంధించిన సరైన ఏర్పాట్లను ప్రత్యక్షంగా సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్వయంగా పొలాల గుండా సుమారు 5 కిలోమీటర్ల మేర పర్యటించారు.ప్రస్తుతం చివరి దశలో ఉన్న ఫీడర్ కెనాల్ పనులను, క్రషర్ గేట్ల బిగింపు ప్రక్రియను అత్యంత వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యమంత్రి బహిరంగ సభకు సంబంధించిన వేదిక, విఐపి/సాధారణ ప్రజల గ్యాలరీలు, తాగునీరు, పారిశుధ్యం తదితర పనులను తక్షణమే ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి ఎరిక్షన్ బాబు, వెలుగొండ ప్రాజెక్ట్ సూపరింటెండింగ్ ఇంజనీర్ అబుతాలిం తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

పెదకాకాని, ఆగస్టు25. మనుసులో మాట :



పెదకాకాని భారత కమ్యూనిస్టు పార్టీ పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ (బుజ్జి)జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి.రంగారెడ్డి లు మాట్లాడుతూ . జాతీయ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిలుపుమేరకు సెప్టెంబర్ 1వ తేదీ నాడు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించబడుతుందని తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి రాక మునుపు నిత్యావసర సరుకుల ధరలను నియంత్రిస్తామని, విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి తెస్తామని కేంద్ర స్విచ్ బ్యాంకు లోని నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి మనిషికి 15 లక్షల రూపాయలు జమ చేస్తామని. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించి రైతుల ఆదుకుంటామని నమ్మించి గద్దెనెక్కి 12 సంవత్సరములు నిండినప్పటికీ ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వమైతే పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వటంతో పాటు గృహ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని నమ్మబలికి రెండు సంవత్సరాల్లో గడిచినప్పటికీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం జరగలేదు అన్నారు, నిరుద్యోగ భృతి అమలు చేస్తామని ప్రతి మహిళకు 1500 రూపాయలు నెలనెలా చెల్లిస్తామని నమ్మించి గద్దె నెక్కటం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్ 33% అమలు చేయాలని దళితులు, ఆదివాసీలపై దాడులను అరికట్టాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వమే నడపాలని పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం, ఇవ్వడంతోపాటు ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. దేశంలో మార్పు లేకుంటే విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగదన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. కనుక సీపీఐ జాతీయ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగే భారీ ర్యాలీ, ధర్నాకు పొన్నూరు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు, కార్మికులు, రైతులు, యువజనులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 26న గుంటూరు మల్లయ్య లింగమంలో సిపిఐ రైతు కార్మిక నాయకులు కామ్రేడ్ ఆలా నాగేశ్వరావు . శాంతి స్నేహ సంఘం నాయకులు పి ఆర్ ప్రకాష్ రావు అరసం నేత విశాలాంధ్ర పబ్లిక్ సింగ్ హౌస్ పూర్వ సంపాదకులు ఏటుకూరి ప్రసాద్ గార్ల సంస్మరణ సభ సాయంత్రం ఐదు గంటలకు జరుగుతుందని ఈ కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గంలోని పార్టీ సభ్యులు సానుభూతిపరులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి శ్రీనివాసరావు మలబంటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు

మనసులోమాట KANCHARLA నిజమే మా ఊపిరి.. అదే మా బర్త్‌లైఫ్.. సంచలన తెలుగు దిన పత్రిక

పేదలకు కార్పొరేట్ విద్య విద్య, ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి

- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ఒంగోలులో రూ. 4 కోట్ల 40 లక్షలతో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నిర్మాణం
- ఉత్తర్వులు జారీ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి డిఎస్ బీవీ స్వామి కృతజ్ఞతలు

ఒంగోలు ఆగస్టు 25, (మనసులో మాట)



ఒంగోలులో రూ. 4 కోట్ల 40 లక్షలతో డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవనాలు నిర్మాణం కోసం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న ఒంగోలులోని యువ భవన్ స్థలంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... పేదల విద్య, ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఒంగోలులో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. 2014 19 లో టీడీపీ ప్రభుత్వం ఒంగోలులో యువ భవన్ నిర్మాణం కోసం కృషి చేస్తే.. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని పట్టించుకోకుండా నిర్వీర్యం చేసిందన్నారు. నేడు ఆ సైట్ లో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఒంగోలులో ఈ ఏడాదిలోనే నిరుద్యోగ యువతకు స్కిల్ సెంటర్ కూడా ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలో ఇప్పటికే రూ. 100 కోట్లతో పలు భవనాలు నిర్మించినట్టు మంత్రి తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఐఐటీ, నీట్, ఎక్సలెన్సీ సెంటర్లను ఈ నెలలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

మండలంలో పలువురిని పరామర్శించిన ప్రతిపాటి

యడ్లపాడు ఆగస్టు 25 మనసులో మాట

మండలం లోని బోయపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాన్ సాహెబ్ సతీమణి షాబిరాబీ మరణించడం జరిగింది, ఈ విషయం తెలుసుకొని బోయపాలెం గ్రామంలోని వారి స్వగృహం నందు ఉంచిన పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. కారుచోల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ కరీముల్లా గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉంచిన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించరు. తుర్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలినేని సుబ్బారావు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉంచిన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించరు. చెంగిజ్ ఖాన్ పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ కోటేశ్వరరావు ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకొని గ్రామంలోని వారి స్వగృహం వద్ద ఉంచిన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించరు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి వెంట వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.





విద్యుత్ స్తంభాన్ని సరిచేయండి మహాప్రభో

- ప్రమాదం జరిగేదాకా పట్టించుకోరా?

చిలకలూరిపేట ఆగస్టు 25 మనసులోమాట

పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ నందు నివాస గృహం పైకి విద్యుత్ స్థంభం వాలుతున్నదని ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని దీనిని పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆదిమూలం గురుస్వామి పలుమార్లు ఏ ఇ కి విన్నయించి నప్పటికి అధికారులు ఎ విధమైన చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్థంభను సరిచేయాలని కాలనీవాసులు శివ, అన్నపూర్ణ,పావని,సుభాని,నాగరాజు, అంజి కోరుతున్నారు.





పురపాలక సంఘంలో మూడు గ్రామాల విలీనం రద్దు

- ఏపీ హైకోర్టు తీర్పు

చిలకలూరిపేట ఆగస్టు 25 మనసులోమాట

మున్సిపాలిటీలో పసుమర్రు, గణపవరం, మానుకొండవారిపాలెం గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ 2020లో ప్రభుత్వం జారీ చేసిన జీవోలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది. నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన జీవో ఎంఎస్ నం. 83, జీవో ఎంఎస్ నం. 260లను రద్దు చేస్తూ న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్.ఎన్ ఉత్తర్వులు జారీ చేశారు.గ్రామసభల నిర్వహణకు సంబంధించి కనీసం 48 గంటల ముందు డండోరా/నోటీసు ఇవ్వాలనే నిబంధనను పాటించలేదని, సమర్పించిన తీర్మాన పత్రాల్లో తేదీలు, దిద్దుబాట్లు ఉన్నాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. సరైన చట్టబద్ధ ప్రక్రియను అనుసరించకుండా చేసిన విలీనం చెల్లదని పేర్కొంటూ దాఖలైన రిట్ పిటిషన్ (డబ్ల్యూ పి నే . 19692/2020) ను హైకోర్టు ఆమోదించింది. అదే సమయంలో, ఈ గ్రామాలను మున్సిపాలిటీ నుంచి తిరిగి వేరుచేసి (డీమెర్జర్) పంచాయతీలుగా కొనసాగించేందుకు అధికారులు అనుసరించిన ప్రక్రియను సమర్థిస్తూ, అందుకు వ్యతిరేకంగా దాఖలైన మరో పిటిషన్ (డబ్ల్యూ పి నే. 7523/2026) ను న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో ఆయా గ్రామాలు తిరిగి గ్రామ పంచాయతీలుగా కొనసాగేందుకు మార్గం సుగమమైంది.

మంగళగిరిలో మోడల్ రైతు బజార్‌కు శంకుస్థాపన

- శంకుస్థాపనకు హాజరుకానున్న మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్

మంగళగిరి ఆగష్టు 25 (మనసులో మాట):



మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేయనున్న మోడల్ రైతు బజార్‌కు ఈ నెల 27న శంకుస్థాపన చేయనున్నారు. మంగళగిరి టౌన్‌లోని నిడమర్రు రైల్వే గేట్ వద్ద ఉదయం 9 గంటలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ ఈ కార్యక్రమానికి హాజరై మోడల్ రైతు బజార్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు

మంగళగిరి ప్రాంతంలోని రైతులు తమ పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునేలా మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడమే మోడల్ రైతు బజార్ ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా తమ వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ పొందేందుకు ఈ బజార్ ఉపయోగపడనుంది. స్థానిక రైతులకు అనుకూలమైన వాతావరణం కల్పించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రణాళిక రూపొందించారు.

చంపేయకండిరా...!

- **అక్షరాలకు రక్తపు మరకలు అంటించకండిరా...**
- **"ఆచార్య దేవో భవ" అన్న నానుడిని బ్రతకనివ్వండిరా!**

గుంటూరు ఆగష్టు 25 (మనసులో మాట)::

"ఒరేయ్!" అని పిలుస్తాం... అది మీపై ఉన్న చనువు. మీలో మా పిల్లలను చూసుకుంటాం. మీ తల్లిదండ్రులు మీకు జన్మనిస్తే, ఆ జన్మకు అర్థం, పరమార్థం తెలియ జేసే బాధ్యత మాది. సమాజంలో మీకో స్థితిని, స్థాయిని కల్పించేది మేమే. మీ జీవితానికి దిక్సూచి, మీ ఆలోచనలకు అంకురం వేసేది మేమే.

అ.. ఆ..లతో బీజం వేసి, ఆలోచన అనే అద్భుతాన్ని సృష్టించేది గురువే. మీ ఉన్నతిని, మీ విజయాన్ని, మీ పదోన్నతిని చూసి తల్లిదండ్రుల తర్వాత అంతగా మురిసిపోయేది కూడా గురువే. మీ అమ్మానాన్నల ప్రతిరూపాన్ని మాలో చూసుకోండి. మీ బాగు కోసమే కొన్నిసార్లు మందలిస్తాం. ఇంటికి వెళ్లాక మీ గురించి ఆలోచిస్తూ బాధపడతాం. తప్పు చేస్తే శిక్షిస్తాం.. కానీ ఆ శిక్ష వెనుక కూడా మీ భవిష్యత్తు బాగుండాలన్న ఆవేదనే ఉంటుంది.

మీరు ఒక్కసారి గౌరవంగా నమస్కరిస్తే మేము పులకించిపోతాం. "సార్.. సార్", "మేడం.. మేడం" అంటూ ప్రేమగా పిలిస్తే మా పిల్లలే అనుకుంటాం. మీ భవిష్యత్తు కోసం ఎన్నో మార్గాలు చూపిస్తాం. కానీ... మీ జీవితాన్ని తప్పుదోవ పట్టించే మార్గాలు కూడా పెరుగుతున్నాయి.

అందులో సెల్‌ఫోన్ ఒకటి.

వాట్సాప్ సందేశాలు, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా వేదికలు... ఇవన్నీ జ్ఞానాన్ని అందించే సాధనాలే. అయితే వాటిని విచక్షణ లేకుండా ఉపయోగిస్తే అదే సాంకేతికత ప్రమాదకరంగా మారుతుంది. అరచేతిలో ఉన్న సెల్‌ఫోన్‌లో జ్ఞానం ఉంది... అజ్ఞానం కూడా ఉంది. మంచి ఉంది... చెడు కూడా ఉంది. ఏది తీసుకోవాలన్నది మన విచక్షణపై ఆధారపడి ఉంటుంది. చూసిన ప్రతిదాన్ని అనుకరించే వయసులో ఉన్న యువత మరింత జాగ్రత్తగా ఉండాలి. ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాలను ప్రభావితం చేయకూడదు. హింస, నేరాలు, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనలు, విచ్చలవిడి వినోదానికి బానిసత్వం... ఇవన్నీ యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదం ఉంది.

గురువును శత్రువుగా చూడకండి

గురువు మందలిస్తే అది ద్వేషంతో కాదు. విద్యార్థి జీవితంలో మంచి మార్పు రావాలనే ఆప్యాయతతో. తప్పు చేస్తే ప్రశ్నిస్తాం. క్రమశిక్షణ నేర్పుతాం. కానీ ఆ ప్రతి చర్య వెనుక మీ భవిష్యత్తుపై బాధ్యత ఉంటుంది.

దైవ సమానులైన గురువులను హింసించకండి. మానవత్వానికి మచ్చ తీసుకురాకండి. అక్షరాలకు రక్తపు మరకలు అంటించకండి. బతుకుదెరువు కోసం బతుకుతున్న ఉపాధ్యాయులను గౌరవించండి. మీకు విద్యను అందించి, మీ భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గురువుల విలువను గుర్తించండి.

అక్షరాన్ని చంపకండి...
అజ్ఞానాన్ని పెంచకండి...
ఆవేశానికి బానిసలు కాకండి...
హింసకు దూరంగా ఉండండి...
"ఆచార్య దేవో భవ" అన్న గొప్ప నానుడిని కేవలం మాటగా కాకుండా మన జీవితాల్లో నిలబెట్టుకుందాం.
గురువును గౌరవిద్దాం...
అక్షరాన్ని గౌరవిద్దాం...
మానవత్వాన్ని కాపాడుకుందాం.



— కె. ప్రసాదరావు
ప్రిన్సిపాల్





రెండేళ్ళ నమ్మకం సంక్షేమం,అభివృద్ధి కన్నా ఇంటింటి ప్రచారం

- **ఫణిదం,లక్ష్మీపురం గ్రామాల్లో 68లక్షల నూతన భవనాలను ప్రారంభించిన కన్నా**

సత్తెనపల్లి ,ఆగస్టు 25 (మనసులో మాట):

సత్తెనపల్లి రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామం,ఫణిదం గ్రామాల్లో, సత్తెనపల్లి పట్టణం 2వ వార్డు నందు జరిగిన 2ఏళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు,శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

సత్తెనపల్లి రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో 32లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయం,ఫణిదం గ్రామంలో 36లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామీణ ఆరోగ్యకేంద్రం ప్రారంభించిన కన్నా కూటమి నాయకులు, కార్యకర్తలు ,నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను శాసన సభ్యులు కన్నా వివరించారు.ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసి చూపించిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చేందుతుందని, ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి గర్వంగా వారికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించగలుగుతున్నామని,కూటమి నాయకులు అందరూ ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలని శాసన సభ్యులు కన్నా సూచించారు. గత ప్రభుత్వంలో ప్రచార పిచ్చితో జగన్ తన ఫోటోలు ముద్రించుకున్నాడని, గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థని జగన్ నాశనం చేసారని, రాజధానిపై 2019 ఎన్నికల్లో ప్రజలను జగన్ మోసం చేశారని,మూడు రాజధానులంటూ ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని,గెలిస్తే రాజధానిపై ఒక మాట, ఓడితే ఒక మాట జగన్ వైఖరి అని, జగన్ ఎన్ని నాటకాలాడినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాజధాని కలలు సాకారం అవుతాయని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామని కన్నా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,పట్టణ, వార్డు కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పొట్లూరులో పోలీసుల కార్డన్ సెర్చ్.. 52 బైకులు స్వాధీనం

శావల్యాపురం --ఆగస్టు 25, (మనసులో మాట)

పల్నాడు జిల్లా శావల్యపురం మండలం పొట్లూరు గ్రామంలో నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో మంగళవారం 100 మందికి పైగా పోలీసులతో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 52 బైకులు, 2 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ హనుమంతరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. గ్రామ ప్రజలు ఎన్నికల సమయంలో ఎటువంటి అల్లర్లకు ఘర్షణలకు తావు లేకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు అలాగే యువకులు స్మార్ట్ ఫోన్ల ద్వారా సందేశాలను పంపించి క్రమంలో రాజకీయ లేదా వ్యక్తిగత ద్వేషాలను కలిగించే విధంగా సమాచారం బదిలీ చేయరాదని అన్నారు అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాలకు



యువతరం దూరంగా ఉండాలన్నారు వాహనాలు నడిపే వ్యక్తులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని వాహనాలకు సంబంధించిన ట్రో పత్రాలను కలిగి ఉండాలని డిఎస్పి కోరారు ఈ కార్యక్రమంలో గ్రామీణ సీఐ, శావల్యపురం మండల ఎస్సై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నేడు నాగార్జునసాగర్ నుంచి తాగునీటి విడుదల

- **ఉదయం 10 గంటలకు 2,000 క్యూసెక్కుల నీరు విడుదల**
- **కాలువల్లోకి ఎవరూ దిగవద్దు.. అధికారుల నిరంతర పెట్రోలింగ్**

నరసరావుపేట, ఆగస్టు 25 (మనసులో మాట)::

నాగార్జునసాగర్ జలాశయం నుండి బుధవారం ఉదయం 10:00 గంటలకు 2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నందున, పల్నాడు జిల్లాలోని కాలువ పరివాహక గ్రామాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనా సింహ తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ మరియు పంచాయతీ అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. విడుదల చేస్తున్న నీటిని గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి చెరువులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపేందుకు మాత్రమే వినియోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సాగు అవసరాలకు మళ్లించరాదని స్పష్టం చేశారు. నీటి చౌర్యం జరగకుండా రెవెన్యూ, పోలీస్, ఎంపీడీవో, వీఆర్వో సిబ్బంది కాలువల వెంబడి నిరంతరం గస్తీ (పెట్రోలింగ్) నిర్వహించాలని ఆదేశించారు. కాలువల్లో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు, ఈత కోసం పిల్లలు ఎవరూ కాలువల్లోకి దిగకుండా, పశువులను వదలకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరుస్తూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని జేసీ సూచించారు.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయుధం.. అదే మా బలమయం.. సంచలన తెలుగు దిన పత్రిక

చదలవాడలో ఫైవ్ స్టార్ హోటల్....

- ఈనెల 28న మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా భూమి పూజ...
- భూమి పూజలో పాల్గొననున్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- రవిశంకర్ గ్రూప్స్ అధినేత కంది రవిశంకర్ వెల్లడి

ఒంగోలు ఆగస్టు 25, (మనసులో మాట)



సంతనూతలపాడు నియోజకవర్గం లోని నాగులుప్పలపాడు మండలం చదలవాడలోని చతుర్వాటికలో ఈ వెల 28వ తేదీన ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాడిసన్ ఫైవ్ స్టార్' హోటల్ భూమి పూజ మహోత్సవం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు రవిశంకర్ గ్రూప్స్ అధినేత కంది రవిశంకర్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఒంగోలులోని రవి ప్రియా మాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేశారు. ఏపిలోనే తొలి ప్రాజెక్టుగా చదలవాడలో రాడిసన్ ఫైవ్ స్టార్ హోటల్ ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రతిష్టాతన ప్రాజెక్టుకు ఈనెల 28వ తేదీన రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ చేతుల మీదగా భూమి పూజ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రవిశంకర్ గ్రూప్స్ నేతృత్వంలో మరో కొత్త ప్రాజెక్టుకు అంకురార్పణ జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. భూమి పూజ మహోత్సవానికి మంత్రి నారా లోకేష్ తో పాటు మంత్రులు, ఎంపిలు, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల చైర్మన్లు, కూటమి నేతలు హాజరుకానున్నట్లు వివరించారు. ఈ హోటల్ మొత్తం 151 ప్రీమియం రూములు ఉంటాయన్నారు. సుమారు 2 లక్షల చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంతో ఆధునిక ప్రమాణాలతో అనుగుణంగా హోటల్ను నిర్మించనున్నారు. 1,250 కెడబ్ల్యు సోలార్ పవర్ సిస్టంను ఏర్పాటు చేయనున్నారు. సుమారు 600 మంది కూర్చునే విధంగా కాన్ఫిరెన్స్ హాల్, రెస్టారెంట్స్, డిన్నర్ సౌకర్యాలు, స్విమ్మింగ్ పూల్స్, సోషల్ ఈవెంట్స్ కోసం ప్రత్యేక సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. ఈ హోటల్ చీరాల, బాపట్ల, కనపర్తి, సూర్యలంక వంటి ముఖ్యమైన తీర ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలకు సమీపంలో ఉంది. అలాగే గుంటూరు హైవేకు సుమారు 7 కి.మీ ,నెల్లూరు హైవేకు సుమారు 7 కి.మీ దూరంలో ఉండటంతో ఒంగోలు, పరిసర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు సులభమైన రవాణా సౌకర్యం ఉంటుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 250 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. అదే విధంగా హోటల్కు అనుబంధంగా పని చేసే సప్లయిర్స్, కాంట్రాక్టర్లు, రవాణా, ఇతర సర్వీస్ల ద్వారా పరోక్ష ఉ పాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫైవ్ స్టార్ హోటల్ ఇక్కడ నిర్మించడంతో సమీప గ్రామాలు, ప్రాంతాలతో పాటు సముద్ర తీర ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. చీరాల, బాపట్ల, సూర్యలంక లాంటి తీర ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు కూడా ఈ హోటల్ సమీప అందుబాటులో ఉంటుందన్నారు. ఇలాంటి ప్రాజెక్టు ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు సమీపంలో ఏర్పాటుకు అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని రవి శంకర్ పేర్కొన్నారు. అందరి ఆశీస్సులతో ఈ ప్రాజెక్టు ప్రతిష్టాత్మంగా భవన నిర్మాణ పనులు పూర్తి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుంకర సాయిబాబా, రాంబాబు, ముత్యాల కళ్యాణ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం


దాచేపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట):

పునాది అభ్యాసనం పెంపొందించే దానిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర శిశు, మహిళా సంక్షేమ శాఖ, విద్యా శాఖ ల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు రెండు విడతలుగా ఆరు రోజుల పాటు దాచేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా గురజాల సిడిపిఓ ఆపరంజి జ్యోత్స్న మాట్లాడుతు పునాది ఆభ్యసన అభివృద్ధి కి సంబందించి ఈ నెల 11,12,13తేదీలు, రెండవ విడతగా 22,24,25 తేదీలలో మొత్తం ఆరు రోజుల పాటు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. విద్యా శాఖ కె ఆర్ పి, డి ఆర్ పి లు కోటేశ్వరరావు, సందకిషోర్ లు అంగన్వాడీ కార్యకర్తలకు క్లాసులు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ సూపర్ వైజర్ లు పరలక్ష్మి,శ్రీలత,అరుణశ్రీలు పర్యవేక్షించారు. దాచేపల్లి ఎంఇవో 2పి నాకపాణి ముఖ్య అతిధిగా హాజరై అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ పై సూచనలు చేశారు.

ఈ నెల 29న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా వార్షిక సర్వసభ్య సమావేశం

నరసరావుపేట, ఆగస్టు 25 (మనసులో మాట)::

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ వార్షిక సర్వ సభ్య సమావేశాన్ని ఈ నెల 29వ తేదీ శనివారం సాయంత్రం 5:00 గంటలకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక శంకర మఠం సమీపంలోని రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయ భవనంలో ఈ సమావేశం జరగనుంది. పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కృతిక శుక్లా అధ్యక్షతన ఈ సమావేశం ప్రారంభం కానుంది. గత సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, విపత్తు నిర్వహణ చర్యలు, మరియు రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళికలు, ఆదాయ వ్యయాల నివేదికలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నారు. పల్నాడు జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్లు, పాట్రన్లు, వైస్ పాట్రన్లు, యూత్ రెడ్ క్రాస్ ప్రతినిధులు మరియు మేనేజింగ్ కమిటీ సభ్యులందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై, సమావేశాన్ని విజయవంతం చేయాలని రెడ్ క్రాస్ పాలకవర్గం కోరింది. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు సభ్యులు తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని జిల్లా చైర్మన్ ఎం.ఆర్.శేషగిరి రావు,వైస్ చైర్మన్ కె.ఎం.ఎన్.వి. శ్రీనివాస గుప్త, ట్రెజరర్ డాక్టర్ ఎన్.రాం ప్రసాద్ రెడ్డి మరియు మేనేజింగ్ కమిటీ సభ్యులు సంయుక్తంగా విడుదల చేశారు. సమావేశం ముగిసిన అనంతరం విచ్చేసిన సభ్యులందరికీ రాత్రి భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.







ఫణిదం పీఏసీఎస్ ఛైర్మన్ గా కొర్నె శ్రీనివాసరావు

- ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా.

సత్తెనపల్లి రూరల్,ఆగస్టు 25(మనసులో మాట):

సత్తెనపల్లి రూరల్ ఫణిదం గ్రామంలో ఫణిదం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్) వైర్మన్,మెంబర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.టీడీపీ నాయకులు, కార్యకర్తల నడుమ ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.ఫణిదం పీఏసీఎస్ చైర్మన్ గా కొర్నె శ్రీనివాసరావు, మెంబర్లు గా దేవరపల్లి సునీత, యర్రగుంట్ల వెంకటేశ్వరావుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ "గ్రామీణ అభివృద్ధిలో కో ఆపరేటివ్ సొసైటీల పాత్ర ఎంతో కీలకమని ,కొత్తగా నియమితులైన సొసైటీ ప్రతినిధులు సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని,సొసైటీలో బకాయిలు త్వరగా చెల్లించేలా చూసి అభివృద్ధి పథంలో నడిపించమని, సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఫణిదం పీఏసీఎస్ ఛైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన కొర్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫణిదం పీఏసీఎస్ పరిధిలోని రైతులకు అండగా వుంటానని,సొసైటీని అభివృద్ధి పథంలో నడుపుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, మండల,పట్టణ,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వేమూరు నియోజకవర్గానికి రూ.7.77 లక్షల CMRF వైద్య సహాయం





వేమూరు ఆగష్టు 25 (మనసులో మాట)::

ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF LOC) ద్వారా వేమూరు నియోజకవర్గానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.7,77,260 విలువైన వైద్య సహాయం మంజూరైంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల వైద్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా CMRF కార్యాలయానికి పంపించారు. పరిశీలించిన అనంతరం ప్రభుత్వం లెటర్ ఆఫ్ క్రెడిట్ (LOC) రూపంలో ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.

మంజూరైన వైద్య సహాయం వివరాలు

మోదుకూరు, చుండూరు మండలం: శ్రీ ముళ్లపూడి గౌతమ్ (చైల్డ్) - రూ.2,51,305

తాడిగిరిపాడు, కొల్లూరు మండలం: శ్రీ కనపర్తి మోహన్ రావు - రూ.1,01,030

జంపని, వేమూరు మండలం: శ్రీ కొల్లిపర వెంకటేశ్వరరావు - రూ.1,22,941

ప్యాపర్రు, అమృతలూరు మండలం: శ్రీ లిగినేని మోహన్ రావు - రూ.2,51,460

చుండూరు గ్రామం, చుండూరు మండలం: శ్రీమతి కోట సూర్యవతి - రూ.50,524

మొత్తం: రూ.7,77,260

మంజూరైన LOC పత్రాలను ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ నక్కా ఆనంద బాబు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అత్యవసర వైద్య చికిత్స అవసరమైన పేద, మధ్యతర గతి కుటుంబాలకు CMRF ఎంతో భరోసాగా నిలుస్తోందని తెలిపారు. వేమూరు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నానని, అవసరమైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. CMRF ద్వారా ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్, అలాగే ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే శ్రీ నక్కా ఆనంద బాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

బోధనా నైపుణ్యాలతో విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలి



వినుకొండ --ఆగష్టు 25, (మనసులో మాట)

నూజెండ్ల మండల కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న 'జ్ఞానజ్యోతి' రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమం మంగళవారం ఘనంగా ముగిసింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ ముగింపు వేడుకలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శిక్షణలో నేర్చుకున్న బోధనా నైపుణ్యాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాధ్యతగా పునాది వేయాలని పాల్గొన్న వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ శిక్షణా శిబిరంలో మండలంలోని ఉపాధ్యాయులు ఘంటా నాగేశ్వరరావు, అజయ్ కుమార్, సుజాత మరియు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఇన్నాశమ్మ, శివ నాగలక్ష్మిలు రీసోర్స్ పర్సన్స్ (RPs) గా వ్యవహరించి, పలు విద్యా విషయాలపై అవగాహన కల్పించారు. ఈ ముగింపు కార్యక్రమంలో మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలకు వెళ్లాలంటే భయమేస్తుంది ? ఎదురుగా స్మశానం

- స్మశానవాటిక చుట్టూ ప్రహరీ లేక విద్యార్థుల భయం
- పాఠశాలకు వెళ్లేందుకు జంకుతున్న చిన్నారులు
- పిల్లలను స్కూలుకు పంపేందుకు తల్లిదండ్రుల ఆందోళన
- విద్యార్థుల భద్రతపై అధికారుల నిర్లక్ష్యం వద్దు
- వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని గిరిజన తల్లిదండ్రుల డిమాండ్
- పిల్లల భద్రతపై అధికారుల దృష్టి సారించాలని గిరిజన తల్లిదండ్రుల విజ్ఞప్తి







వేటపాలెం ఆగస్టు 25 మనసులో మాట

వేటపాలెం: మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధి జగన్నాధపురం సచివాలయం-2 పరిధిలోని సర్వే నంబర్ 424 వద్ద ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న స్మశానవాటిక విద్యార్థులకు భయాందోళన కలిగిస్తోంది. స్మశానవాటిక చుట్టూ ప్రహరీ లేకపోవడంతో పాఠశాలకు రాకపోకలు సాగించే చిన్నారులు భయపడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లే సమయంలో స్మశానవాటిక వైపు నుంచి ఒంటరిగా వెళ్లేందుకు చిన్నారులు జంకుతున్నారని, కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించేందుకు కూడా వెనుకాడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో విద్యార్థుల హాజరుపై కూడా ప్రభావం పడుతోందని పేర్కొంటున్నారు. "మా పిల్లలను చదివించాలనే ఉద్దేశంతో గిరిజన పాఠశాలకు పంపిస్తున్నాం. కానీ వారు ఒంటరిగా పాఠశాలకు వెళ్లేందుకు భయపడుతున్నారు. పిల్లల భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే స్పందించాలి" అని గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్మశానవాటిక చుట్టూ వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని, పంచాయతీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. చిన్నారుల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేయకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు.
- రూ.60 లక్షలతో జి.కొండూరు–కొత్తూరు రహదారి అభివృద్ధి.
- 900 మీటర్ల మేర నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన.





ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు, ఆగస్టు 25 (మనసులో మాట):

రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మైలవరం నియోజకవర్గంలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గారు తెలిపారు. జి.కొండూరు నుంచి కొత్తూరు వరకు 900 మీటర్ల పొడవునా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారుల బలోపేత ప్రాజెక్ట్ నుంచి మంజూరైన రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన రహదారి నిర్మాణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జి.కొండూరు-కొత్తూరు మార్గంలో రహదారి నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. త్వరలోనే జి.కొండూరు స్మశానవాటికకు వంతెన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేస్తామన్నారు. ప్రజల రోజువారీ అవసరాలతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రహదారి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మైలవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన రహదారులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంతో పాటు గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఐక్యబలం.. సంచలన తెలుగు దిన పత్రిక

చంద్రబాబు అరెస్ట్ సమయంలో బళ్ళారి తెలుగువారు చూపిన ధైర్యాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటా

- ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా వారి సంక్షేమమే టీడీపీ ధ్యేయం
- దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా దక్షిణ భారతదేశాన్ని నంబర్-1గా నిలబెట్టాలి
- ఆంధ్రప్రదేశ్‌లో తెలుగువారికి అద్భుతమైన అవకాశాలు.. రాష్ట్రానికి తిరిగి రండి!
- బళ్ళారిలోని తెలుగు ప్రజలకు మంత్రి నారా లోకేష్ పిలుపు





బళ్ళారి, కర్ణాటక ఆగస్టు25 (మనసులో మాట):-

బళ్ళారి మండలం కుడితినిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు స్థానిక తెలుగు ప్రజానీకం, యువత, టీడీపీ అభిమానులు ఘనస్వాగతం పలికారు. స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో భారీ గజమాలతో మంత్రిని సత్కరించి, పెద్దఎత్తున బాణసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...

ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగువారి సంక్షేమమే టీడీపీ ధ్యేయం

"దశాబ్దాల క్రితం ఉపాధి కోసం బళ్ళారికి వచ్చి స్థిరపడినా... మీ హృదయంలో ఆంధ్రప్రదేశ్ స్థానం ఎప్పటికీ పదిలమే. ఇక్కడ ఆర్థికంగా ఎదుగుతున్నప్పటికీ, మీ మనసంతా నిరంతరం మన రాష్ట్ర శ్రేయస్సు పైనే ఉంటుంది. నాడు ఆత్మ గౌరవ నినాదంతో, తెలుగుజాతి ఐక్యత, ఉన్నతి కోసం నందమూరి తారకరామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడున్నా వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ తెలుగుదేశం. ఆనాడు ఉత్తరాఖండ్ విపత్తులో చిక్కుకున్న మన వారిని కాపాడేందుకు స్వయంగా చంద్రబాబు గారే రెస్క్యూ బృందంతో వెళ్లారు. 'మీరు తెలుగు వారైతే ధైర్యంగా విమానం ఎక్కండి... మిమ్మల్ని సురక్షితంగా ఇంటికి చేర్చే బాధ్యత నాది' అని భరోసానిచ్చి వారిని కాపాడిన ఘనత ఆయనది. అన్ని రంగాల్లోనూ తెలుగువారు నంబర్ 1గా నిలవాలన్నదే మన అందరి లక్ష్యం. బళ్ళారిలో నివసిస్తూ కూడా ఐక్యతతో మెలుగుతూ, ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్న మీ కృషి అభినందనీయం" అని అన్నారు.

బళ్ళారి గడ్డపై మీ పోరాటం మాకు కొండంత అండనిచ్చింది

"2023 సెప్టెంబర్ 9న ఏ తప్పూ చేయని మన నాయకుడు చంద్రబాబు గారిని అరెస్ట్ చేసినప్పుడు మా కుటుంబం ఎంతో వేదనకు, ఆందోళనకు గురైంది. అలాంటి క్లిష్టమైన సమయంలో మా కుటుంబానికి కొండంత అభయంగా నిలిచింది మీరే. భయానక వాతావరణం నెలకొన్న ఆ రోజుల్లో, ధైర్యంగా బయటకు వచ్చి బళ్ళారి గడ్డపై మీరు చేసిన ధర్నా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరిలో కొత్త స్ఫూర్తిని నింపింది. మీరు అందించిన ఆ ధైర్యాన్ని మేము ఎప్పటికీ గుండెల్లో పెట్టుకుంటాం. మిమ్మల్ని జీవితాంతం గుర్తుపెట్టుకుని, మీకు అండగా నిలబడే బాధ్యత నాది. ఆంధ్ర రాష్ట్రానికి రండి, మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం. తెలుగువారందరూ ఎక్కడున్నా ఐక్యంగా ఉండాలనేదే మా ఆశయం" అని అన్నారు.

దక్షిణ భారత అభివృద్ధికి కర్ణాటక–ఆంధ్రప్రదేశ్ కలిసి ముందడుగు వేయాలి

"కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఎప్పటినుంచో అన్నదమ్ముల్లా కలసిమెలసి ఉంటున్నాయి. నాడు కర్ణాటక మాజీ సీఎం ఎస్.ఎం.కృష్ణ గారు, అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి మధ్య ఉన్న ఆరోగ్యకరమైన అభివృద్ధి పోటీతత్వమే నేడు బెంగళూరు, హైదరాబాద్ నగరాలను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టింది. అదే స్ఫూర్తితో మనం మళ్లీ ముందడుగు వేయాలి. ఇటీవల దక్షిణ భారత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ గారు "దక్షిణ భారతదేశమంతా ఒక్కటై కలిసికట్టుగా అభివృద్ధి సాధించాలి" అని పిలుపునిచ్చారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా మన రాష్ట్రాల మధ్య విబేధాలను పక్కనబెట్టి, దక్షిణ భారతదేశంలోని నదులన్నింటినీ అనుసంధానం చేయాలని ఆకాంక్షించారు. చివరి ఎకరా వరకు సాగునీటిని అందిస్తేనే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని నొక్కి చెప్పారు. దీనికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గారు సైతం స్పందిస్తూ, ఉత్తర భారతదేశంలో మాదిరిగానే దక్షిణాన కూడా నదుల అనుసంధానానికి సహకరిస్తామని స్పష్టం చేశారు. దక్షిణ భారతదేశాన్ని అన్ని రంగాల్లోనూ దేశంలోనే నెంబర్ 1గా నిలబెట్టాలంటే మనమందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు.

బళ్ళారి తెలుగు ప్రజల సేవాభావం, ఎన్టీఆర్‌పై అభిమానం అభినందనీయం

"బళ్ళారిలో మీ సొంత నిధులతో 'అన్న క్యాంటీన్' ఏర్పాటు చేసి, ఎంతోమంది పేదల ఆకలి తీర్చడం ప్రశంసనీయం. ఇక్కడి స్థానిక ప్రభుత్వంతో పోరాడి, ఎన్టీఆర్ గారి పేరుమీద 'ఎన్టీఆర్ సర్కిల్' ఏర్పాటుకు జీవో సాధించడం చూస్తుంటే ఆయనపై మీకు ఉన్న అభిమానం, గౌరవం స్పష్టమవుతున్నాయి. తెలుగుజాతి ఆత్మగౌరవానికి, ప్రగతికి ప్రతీక మన నందమూరి తారక రామారావు గారు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా ఆయనకు ఘన నివాళిగా విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటారు. త్వరలోనే ఇక్కడ కూడా ఎన్టీఆర్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించాలనే మీ సంకల్పానికి నా పూర్తి మద్దతు ఉంటుంది. తెలుగువారు ఎక్కడున్నా వారికి అండగా నిలవడమే మా బాధ్యత. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. మీకు ఎంతో ఆప్తుడైన పయ్యావుల కేశవ్ గారు ఆర్థిక మంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు ఎనలేని సేవలు అందిస్తున్నారు. ఆయన మీకు నిరంతరం అందుబాటులో ఉంటారు. మీరు కూడా ఆంధ్ర రాష్ట్రానికి వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానిస్తున్నాను. మీ అభివృద్ధికి, సంక్షేమానికి మేము ఎల్లవేళలా అండగా ఉంటాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్, బళ్ళారి టీడీపీ నాయకులు రాము, అనూప్ కుమార్ మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి



వినుకొండ -ఆగస్టు 25, (మనసులో మాట)

గ్రామీణ ప్రాంతాల పారిశుద్ధ్యం కోసం పాటుపడే పారిశుద్ధ్య కార్మికులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని నూజెండ్ల మండల పరిషత్ అధ్యక్షులు మేడం జయరామిరెడ్డి సూచించారు. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆసిస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నూజెండ్లలో గ్రీన్ అంబాసిడర్ల ఆరోగ్య శిబిరం మరియు వెల్‌బీయింగ్ కార్యక్రమం నిర్వహించారు. అసిస్ట్ ఎస్ డబ్ల్యూ ఎం కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడం జయరామిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన గ్రామీణ ప్రాంతాలు దేశ పటిష్టతకు ఉపయోగపడతాయని అన్నారు.

కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సింగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పారిశుద్ధ్యకార్మికులు ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసి,షెడ్డు దగ్గరికి తీసుకెళ్లి, తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మి తయారు చేయాలని సూచించారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లకు ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (PMSBY) గురించి అవగాహన కల్పించారు. సంవత్సరానికి కేవలం రూ.20 ప్రీమియం చెల్లించడం ద్వారా రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చని, 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు.అలాగే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (PMJJBY) పథకం ద్వారా. సంవత్సరానికి రూ.436 ప్రీమియం చెల్లించి రూ.2 లక్షల జీవిత బీమా పొందవచ్చని, 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు వారు ఈ పథకానికి అర్హులని వివరించారు.అనంతరం గ్రీన్ అంబాసిడర్ల కోసం ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో సావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) వైద్య సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందించారు.

అమ్మవారి మంగళసూత్రం పూజారులు తీయలేదు



పెదకాకాని, ఆగస్టు 25. మనసులో మాట:

పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారి మంగళ సూత్రం కనపడకుండా పోయిన మాట వాస్తవమేనని, మంగళ సూత్రం పూజారులు తీయలేదని ప్రధాన పూజారులు మంగళవారం ఉదయం దేవస్థానం ఆఫీసులో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన పూజారులు మాట్లాడుతూ అమ్మవారికి చేసిన అలంకరణను తీసివేసే క్రమంలో పూలదండల్లోనూ, పూలలోనూ పడిపోయి ఉండవచ్చునని తెలిపారు. 40 సంవత్సరాల నుంచి ఎన్నడూ ఇలాంటి సంఘటనలు జరగలేదని అన్నారు. ఆలయ ఎక్స్ అఫీషియో సభ్యులు ధన మహేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ మా పూర్వీకుల నుంచి ఈ ఆలయంలో అర్చకులుగా పనిచేస్తున్నామని ఎప్పుడు కూడా ఈ ఆలయంలో ఇలాంటి సంఘటనలు జరగలేదని అన్నారు. ఈ విషయంపై దేవస్థానం అధికారులు పోలీస్ కేసు నమోదు చేశారని. పోలీస్ అధికారులు సీసీ టీవీ పుట్టేజిల్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. కొంతమంది రాజకీయ లబ్ధి కోసం కోట్ల మంది భక్తుల మనోభావాలను, గుడి ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా దేవస్థానంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాద్, స్థానాచార్యులు పుత్తూరి సాంబశివరావు, ఉప ప్రధాన అర్చకులు చదలవాడ జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఐక్యబలం.. సంచలన తెలుగు దిన పత్రిక

శాస్త్రీయ పద్ధతులతో లాభసాటిగా వ్యవసాయం



- ఎల్నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

మైలవరం, ఆగస్టు 25
(మనసులో మాట):

రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా-2026 మంగళవారం మైలవరంలోని ఎస్.ఎస్. కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొని రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు.

రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి

కిసాన్ మేళాలో రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. పంటల సాగు, దిగుబడుల పెంపు, తెగుళ్ల నివారణ, ఆధునిక సాగు పద్ధతులపై నిపుణులు అవగాహన కల్పించారు. రైతులు తమ పంటలకు సంబంధించిన సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా, వాటికి అనుసరించాల్సిన పరిష్కార మార్గాలను నిపుణులు వివరించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన రైతులను ఆకట్టుకుంది. వివిధ పంటల సాగు విధానాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పద్ధతులు, రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రదర్శన ద్వారా వివరించారు.

ఎల్నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నిపుణుల సూచనలు అందించడంలో కిసాన్ మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎల్నినో పరిస్థితుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. బిందు సేద్యం వంటి నీటి పొదుపు పద్ధతులను వినియోగించుకోవాలని కోరారు. ఆగస్టు నెలలో ఇప్పటివరకు సాధారణ స్థాయిలో కేవలం 60 శాతం మేర వర్షపాతం నమోదైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్షాలు కురిసినప్పటికీ ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో భూమిలోని తేమ శాతం త్వరగా తగ్గిపోతుందని తెలిపారు. అందువల్ల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని పంటలు సాగు చేయాలని సూచించారు. భూగర్భ జలాలు కూడా తగ్గుతున్నాయని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి రాష్ట్రానికి రావాల్సిన నీటిని ఎగువ రాష్ట్రం వాటా ప్రకారం విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం

అందుబాటులో ఉన్న సేంద్రియ ఎరువులు, జీవ ఎరువులు, సహజ వ్యవసాయ పద్ధతులను అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణుల సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని కోరారు. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన, ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం అందించడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో విస్తృతంగా వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, వివిధ అనుబంధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన బి.పీ. మండల్



మంగళగిరి ఆగష్టు 25
(మనసులో మాట):

అనాదిగా సామాజిక అన్యాయానికి గురై, అన్ని రంగాల్లో వెనుకబడిన ఓబీసీల జీవితాల్లో వెలుగులు నింపిన బడుగుల ఆరాధ్య దైవం బిందేశ్వరి ప్రసాద్ (బి.పీ.) మండల్ అని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. ఆగస్టు 25న బి.పీ. మండల్ జయంతి సందర్భంగా మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బీసీ నాయకులు పూలమాలలు వేసి, స్వీట్లు పంచుకుని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో కేసన శంకరరావు మాట్లాడారు. బీహార్‌లోని మధేపురాకు చెందిన బి.పీ. మండల్ యాదవ కుటుంబంలో జన్మించారని, సంపన్న కుటుంబంలో పుట్టినప్పటికీ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారని కేసన తెలిపారు. బీహార్ ముఖ్యమంత్రిగా, పార్లమెంటేరియన్‌గా, రెండో వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్‌గా ఆయన సేవలందించారని పేర్కొన్నారు.మండల్ కమిషన్ చైర్మన్‌గా దేశవ్యాప్తంగా పర్యటించి ఓబీసీల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులను అధ్యయనం చేసి 42 ప్రధాన సిఫారసులతో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని తెలిపారు. దేశ జనాభాలో ఓబీసీలు 52 శాతం ఉన్నారని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేసిన సిఫారసు చారిత్రాత్మకమైందన్నారు. ఆ సిఫారసుల అమలుతో దేశవ్యాప్తంగా ఎంతోమంది ఓబీసీ యువతకు ప్రయోజనం కలిగిందని చెప్పారు. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. విద్యాపరంగా, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన ఓబీసీల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు మండల్ కమిషన్ చేసిన మిగిలిన సిఫారసులను కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బి.పీ. మండల్ పలుమార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన మంత్రివర్గంలో ఓబీసీలకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. మండల్ కమిషన్ నివేదికను కొంతకాలం అమలు చేయకుండా ఉంచారని, అనంతరం ప్రధానమంత్రి వీ.పీ. సింగ్ హయాంలో మండల్ సిఫారసుల్లోని 27 శాతం రిజర్వేషన్‌ను అమలు చేశారని క్రాంతి కుమార్ తెలిపారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అప్పట్లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. జనాభాలో సగభాగంగా ఉన్న ఓబీసీలతో పాటు ఓబీసీ మహిళలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని బి.పీ. మండల్ సిఫారసు చేశారని ఆయన తెలిపారు. ఆ స్ఫూర్తితోనే గత మూడు దశాబ్దాలుగా చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్‌కోటా కల్పించేలా చట్ట సవరణ చేయాలని గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ.. బి.పీ. మండల్ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలు, లక్ష్యాల స్ఫూర్తితో ఓబీసీల న్యాయమైన డిమాండ్ల సాధనకు బీసీ సమాజం మొత్తం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేక వెంకటేశ్వరరావు, వాకా వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా మహిళా కన్వీనర్ కాగితాల స్వాతి గౌడ్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు జొన్నాదుల వెంకటకృష్ణ, దానా గౌడ్ తదితర బీసీ నాయకులు పాల్గొని బి.పీ. మండల్‌కు ఘన నివాళులర్పించారు.

'డ్రగ్స్ వద్దు బిడ్డ'.. యువతకు అవగాహన కల్పించే యాడ్ ఫిలిం

గుంటూరు ఆగష్టు 25
(మనసులో మాట):

యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలనే సందేశంతో రూపొందించిన 'డ్రగ్స్ వద్దు బిడ్డ' యాడ్ ఫిలిం ప్రివ్యూ కార్యక్రమం గుంటూరులో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై అవగాహన కల్పించాలి: ఎస్పీ వకుల్ జిందాల్

డైరెక్టర్ దిలీప్ రాజా సహకారంతో 'డ్రగ్స్ వద్దు బిడ్డ' యాడ్ ఫిలింను రూపొందించినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గత 10 నెలల్లో డ్రగ్స్ వినియోగానికి సంబంధించి 400 మందికి పైగా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. డ్రగ్స్ విక్రయించే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించి జైలుకు పంపించినట్లు చెప్పారు. డ్రగ్స్‌ను అరికట్టడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని ఎస్పీ సూచించారు. పిల్లల ప్రవర్తన, అలవాట్లను తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ ఉండాలని కోరారు. కేవలం రెండు నిమిషాల వ్యవధిలో ఈ యాడ్ ఫిలింను రూపొందించినట్లు తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మీడియా ప్రతినిధులు



యాడ్ ఫిలింను విస్తృతంగా ప్రచారం చేయాలని ఎస్పీ కోరారు.

డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి: భాష్యం రామకృష్ణ

యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎస్పీ వకుల్ జిందాల్ రూపొందించిన ఈ యాడ్ ఫిలిం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ అన్నారు.సమాజంలో డ్రగ్స్ ప్రభావం పిల్లలపై తీవ్రంగా ఉంటుందని పేర్కొంటూ, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని కోరారు. ఒక్కసారి మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే ఆ వ్యసనం జీవితాన్ని ఛిద్రం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

సమాజ హితం కోసమే యాడ్ ఫిలిం: దిలీప్ రాజా

డైరెక్టర్ దిలీప్ రాజా మాట్లాడుతూ తాను ఇప్పటివరకు ఎన్నో సినిమాలు రూపొందించానని, వాటిలో కొన్ని వాణిజ్యపరమైన ఉద్దేశాలతో తెరకెక్కించినవేనని తెలిపారు. అయితే 'డ్రగ్స్ వద్దు బిడ్డ' యాడ్ ఫిలింను మాత్రం సమాజ హితం కోసం రూపొందించినట్లు చెప్పారు. ఈ యాడ్ ఫిలిం కనీసం లక్ష మంది పిల్లలు, వారి తల్లిదండ్రులకు చేరితే తమ ప్రయత్నం విజయవంతమైనట్లేనని అన్నారు. యాడ్ ఫిలిం రూపకల్పనకు సహకరించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కు దిలీప్ రాజా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గుడివాడలో టీడీపీ డోర్ టు డోర్‌కు మరింత వేగం పెంచాలి: ఎమ్మెల్యే రాము





గుడివాడ, ఆగస్టు 25 (మనసులో మాట):

గుడివాడ పట్టణంలో చేపట్టిన టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పార్టీ వార్డు కమిటీలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని తన దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పట్టణ టీడీపీ వార్డు కమిటీలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్‌ల వారీగా జరుగుతున్న డోర్ టు డోర్ కార్యక్రమం, సర్వే నివేదికలపై సమీక్ష నిర్వహించారు. ఏ ప్రాంతాల్లో కార్యక్రమం పూర్తయింది, ఎక్కడ వేగం పెంచాల్సి ఉంది, ప్రజల నుంచి ఎలాంటి సమస్యలు వస్తున్నాయనే అంశాలపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుడివాడలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పనులను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, ఏ సమస్య ఉన్నా నాయకులు, కార్యకర్తలు నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు. గుడివాడ అభివృద్ధే అందరి లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

"మన పనితీరు అధిష్టానం దృష్టిలో పడింది"

గుడివాడలో జరుగుతున్న అభివృద్ధి, పార్టీ నాయకుల మధ్య ఉన్న ఐక్యతను మంత్రులు సైతం అభినందిస్తున్నారని ఎమ్మెల్యే రాము తెలిపారు. తమ పనితీరు అధిష్టానం దృష్టిలో పడిందని పేర్కొన్నారు. దీంతో సమావేశంలో పాల్గొన్న నాయకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.

టిడ్కో కాలనీపై ప్రత్యేక దృష్టి

టిడ్కో కాలనీ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాలనీ ప్రజల అవసరాలకు అనుగుణంగా పీహెచ్‌సీ, అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ అంశాలపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే పనులు కార్యరూపం దాల్చుతాయని తెలిపారు. కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రచారం కోసం కాకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడమే తన లక్ష్యమని రాము అన్నారు.

రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు

గుడివాడలో రోడ్లు, స్ట్రీట్ లైట్లు, పార్కుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు కానున్నాయని చెప్పారు. మెయిన్ రోడ్డును ఎండ్ టు ఎండ్ అభివృద్ధి చేయడంతో పాటు పట్టణవ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

సెప్టెంబర్ 4లోగా డోర్ టు డోర్ పూర్తి చేయాలి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు ఐక్యతతో పనిచేయాలని రాము పిలుపునిచ్చారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 4వ తేదీలోగా వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 5 నుంచి వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి ఆయా ప్రాంతాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులను కూటమి నాయకులకు వివరించనున్నట్లు తెలిపారు. విలీన గ్రామాలతో సంబంధం లేకుండా గుడివాడకు 48 వార్డులతో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని పేర్కొంటూ, ఇప్పటి నుంచే ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేసుకోవాలని సూచించారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని, కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని రాము తెలిపారు. గుడివాడ అభివృద్ధి పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు నిర్వహించే స్థాయికి పట్టణాన్ని తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

"ప్రతి ఇంటికీ వెళ్లాలి"

ఏపీ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో డోర్ టు డోర్ కార్యక్రమం వేగంగా సాగుతున్నప్పటికీ గుడివాడ పట్టణంలోని కొన్ని వార్డుల్లో కొంత మందకొడిగా కొనసాగుతోందన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలవడం ద్వారా వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించవచ్చన్నారు. కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

టీడీపీ కార్యక్రమాలకు జనసేన పూర్తి సహకారం

జనసేన గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కూటమి పార్టీల మధ్య సమన్వయంతోనే స్థానికంగా మరింత బలమైన ఫలితాలు సాధించగలమన్నారు. టీడీపీ నిర్వహించే కార్యక్రమాలకు జనసేన పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని, ఎమ్మెల్యే రాము నాయకత్వంలో కూటమి పార్టీలన్నీ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సీనియర్ టీడీపీ నాయకులు పిన్నమనేని బాబ్జి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు పండ్రాజు సాంబయ్య తదితరులు సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో గుడివాడ టీడీపీ ప్రధాన కార్యదర్శి బొంబాయి శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్‌రావు, శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ చైర్మన్ ఈడే మోహన్, క్లస్టర్ ఇన్‌చార్జులు పంచుమర్తి శ్రీనివాసరావు, సయ్యద్ జబీన్, మాదాల సురేష్, వార్డు కమిటీలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాపట్లలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



- **ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల అందజేత**

బాపట్ల ఆగస్టు 25 (మనసులోమాట):

అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) అండగా నిలిచింది. బాపట్ల నియోజకవర్గానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనుకోకుండా ఎదురయ్యే అనారోగ్య సమస్యలు ఆర్థికంగా భారంగా మారకుండా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు.

పేదల వైద్యానికి ప్రభుత్వం అండ

ఖరీదైన వైద్య చికిత్స అవసరమైన సందర్భాల్లో ఆర్థిక ఇబ్బందులతో బాధపడే కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందించడం ద్వారా వారికి భరోసా కల్పించడమే లక్ష్యమని తెలిపారు. వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు CMRF ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం కొంత ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు భరోసాగా CMRF

బాపట్ల నియోజకవర్గంలో తన దృష్టికి వచ్చిన వైద్య సహాయం అవసరమైన కేసులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హత ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనకు ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు చేతికందడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వైద్య చికిత్స సమయంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

మధ్యవర్తిత్వంపై న్యాయ అవగాహన సదస్సు

వినుకొండ-- ఆగస్టు 25, (మనసులో మాట)

గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల తో గుంటూరు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం వినుకొండ మండలం ఏనుగుపాలెం గ్రామం మరియు శావల్యాపురం మండలం కారుమంచి గ్రామం నందు నందు 'మధ్యవర్తిత్వం'పై న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు.. గుంటూరు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ న్యాయమూర్తి సయ్యద్ జియావుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ సదస్సులో న్యాయమూర్తి సయ్యద్ జియావుద్దీన్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో తక్కువ కేసులు నమోదైన గ్రామాలలో మొదటగా ఏనుగుపాలెం గ్రామం ఎంపికిందని ఈ గ్రామంలో కేవలం ఒక కేసు మాత్రం నమోదయిందని తెలియజేశారు. అలాగే కారుమంచి లో తక్కువగా 2 కేసులు మాత్రమే నమోదు అయినవి తెలియజేశారు. మధ్యవర్తిత్వం యొక్క ఉపయోగాలు తెలియజేశారు. ప్రతి గ్రామంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి మధ్యవర్తిత్వం పై అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. పల్లెటూర్లో అందరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలని తగాదాలు జోలికి గొడవల జోలికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ చిన్నచిన్న తగాదాలకు కోర్టుల చుట్టూ మరియు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి





తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోరాదని తెలిపారు. పల్లెటూరులో సహజంగా చిన్నచిన్న తగాదాలు,పొలం గట్ల తగాదాలు, భార్యాభర్తల తగాదాలు, ఇతర తగలైనా సామరస్యంతో పరిష్కరించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్, సెక్రటరీ మారెళ్ళ సీతారామాంజనేయులు, ట్రెజరర్ డి నాగరాజు, ఏ మహేశ్వర్ రెడ్డి, పివి రమణారెడ్డి, ఎస్సై నరేష్ కుమార్ , ఏఎస్ఐ లక్ష్మి,పారా లీగల్ వాలంటీర్లు, లోక్ అదాలత్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణలో అందరూ భాగస్వాములు కావాలి



చిలకలూరిపేట రూరల్ ఆగస్టు 25
(మనసులో మాట)

పసుమర్రు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (దిశ) ఆదేశాల మేరకు, లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పసుమర్రు గ్రామంలోని శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఐఈసీ క్యాంపెయిన్ 2026' నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ సమాజంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో పనిచేస్తున్న ఐసీడీఎస్ సిబ్బందికి ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ్రాజ్యం, జోనల్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, క్లస్టర్ లింక్ వర్కర్ ఎం. మెర్సీ ఫ్లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద కుటుంబానికి శివశక్తి ఫౌండేషన్ సహాయం



వినుకొండ -ఆగస్టు 25
(మనసులో మాట)

వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ వారి కార్యాలయంలో బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన వంకర బోయిన సాంబయ్య కుటుంబానికి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం అందించారు. మంగళవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదం లో సాంబయ్య ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెంటనే స్పందించి విచారం వ్యక్తం చేశారు . ఆయన ఆదేశాల మేరకు ఫౌండేషన్ మేనేజర్ ఫణి బాధిత కుటుంబానికి వంట సామాన్లు, బియ్యం బస్తా, బట్టలు మరియు దుప్పట్లను పంపిణీ చేశారు. AMC చైర్మన్ గోవింద నాయక్ , గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ వలి తదితరు పాల్గొన్నారు.

'ఈపంట నమోదు, ఫార్మర్ ఐడీ తప్పనిసరి': ఎం ఏ ఓ దేవదాస్



NKL 1, 25 ఆగస్ట్ 2026,
మనసులో మాట

నకరికల్లు మండలం, చీమలమర్రి గ్రామంలో నిర్వహించిన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో నకరికల్లు మండల వ్యవసాయ అధికారి కే. దేవదాస్ పాల్గొని రైతులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ఖరీఫ్ సీజన్2026లో సాగు చేస్తున్న అన్ని రకాల పంటల వివరాలను రైతు లందరూ తప్పనిసరిగా 'ఈపంట' నందు నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే, వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి ఎపిఎఫ్ఆర్ (APFR) పోర్టల్‌లో నమోదు చేసుకుని 'రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య' (ఫార్మర్ ఐడీ) పొందడం అత్యంత ఆవశ్యకమని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు మొబైల్ నంబరును తీసుకుని స్థానిక రైతు సేవా కేంద్రాల (RSK) సిబ్బందిని సంప్రదించి ఈ ఐడీని పొందోచ్చని ఆయన సూచించారు.

ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్

- **బీసీ సంఘాల నాయకులు**
- **బీపీ మండల్ కు 108వ జయంతి నివాళులు**



సత్తెనపల్లి,ఆగస్టు 25
(మనసులో మాట):

సత్తెనపల్లి పట్టణంలోని ఎన్జీవో సెంటర్లో మంగళవారం బీసీ సంఘ నాయకులు ప్రత్తిపాటి హరే కృష్ణ ఆధ్వర్యంలో బీపీ మండల్ 108వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ అని కొనియాడారు. బీపీ మండల్ 40 సూత్రాలు ప్రవేశ పెడితే,1990 సంవత్సరంలో అనాడు ప్రధాని వీపీ సింగ్ ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.మిగతా 39 సూత్రాల సాధనకు బీసీలు ఏకమై పోరాటం చేయాలని అన్నారు.భారత ప్రభుత్వం 2001వ సంవత్సరంలో బీపీ మండల్ గౌరవార్థం ఒక పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసిందని గుర్తు చేశారు.1979 నుంచి 1980 వరకు రెండు సంవత్సరాలు వెనకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గా అధ్యయనం చేసి రిపోర్టును భారత ప్రభుత్వానికి సమర్పించారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు తొరటి వెంకట్రావు,దూళ్ల వెంకటప్పయ్య,గుంటూరు గోవిందు,షేక్ చిన్న షరీఫ్, చింకా అంకమ్మరావు,కుమ్మరి దస్తగిరి,ఎర్రగొర్ల శ్రీనివాస్, చావల వెంకటేశ్వర్లు, వీరాటం సైదారావు, బూసిరాజు వెంకటేశ్వర్లు, మార్కాపురం వేలాద్రి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి నగర పంచాయతీ చైర్ పర్సన్స్ గా పని చేసింది వీరే..!









దాచేపల్లి, ఆగస్టు 25
(మనసులో మాట)

రాజకీయ చైతన్యానికి మారుపేరైన దాచేపల్లి నగర పంచాయతీ మరోమారు ఎన్నికలకు సిద్ధమవుతోంది. దాచేపల్లి నగర పంచాయతీ 2020లో ఏర్పడింది. వైసీపీ నుంచి తొలి చైర్‌పర్సన్‌గా మునగా రమాదేవి పున్నారావు ఎన్నికై రికార్డుల్లోకి ఎక్కారు. అనంతరం ఆమె అనారోగ్యంతో సెలవు పెట్టి కొంతకాలం తర్వాత మృతి చెందారు. ఈ నేపథ్యంలో కొంతకాలం మైనార్టీ వర్గానికి చెందిన షేక్ మస్తాన్ బీ ఇన్‌ఛార్జ్ ఛైర్మన్‌గా పనిచేశారు. అనంతరం కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య గతంలో దాచేపల్లి మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేశారు దాచేపల్లి నగర పంచాయతీలో గతంలో 20 వార్డులు ఉండగా అధికారులు సర్వే జరిపి 28 వార్డులకు పెంచారు. రాజకీయ ఉద్దండు లకు జన్మనిచ్చిన దాచేపల్లి నగర పంచాయతీ ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

విద్యార్థులకు భూసార పరీక్ష పై అవగాహన

పెదకాకాని ఆగస్టు 25.
మనసులో మాట:

మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ స్కూల్ పి ఎం శ్రీ మోడల్ స్కూల్ లో సెంట్రల్ ప్రోగ్రామ్ లో భాగంగా స్కూల్ సాయిల్ హెల్త్ కార్డ్ స్కీం కింద నేల ఆరోగ్యం మరియు పరిరక్షణ కార్యక్రమం క్రింద మట్టి నమూనాలను తీయుట మరియు ఫలితాలను విశ్లేషించుటపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం,మరియు జిల్లా పరిషత్ స్కూలు సమన్వయంతో నిర్వహించబడినది. జిల్లా పరిషత్ స్కూల్ హెడ్ మాస్టర్,టీచర్స్, ల తో భూసార పరీక్ష కేంద్రం గుంటూరు వ్యవసాయ అధికారిణి యం.ఝాన్సీ వాణి రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్, యం.గంగా దేవి.జిల్లా వనరుల కేంద్రం వ్యసాయ అధికారిణి యం. రాజ వంశీ అధర్వంలో 9 మరియు ఫస్ట్ ఇంటర్ తరగతుల విద్యార్థులకు భూసార పరీక్షల ఆవశ్యకత మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. విద్యార్థులు మట్టి నమూనాలను సేకరించి వాటిని పరీక్ష చేసి భూసార ఫలితాలను మొబైల్ సాయిల్ హెల్త్ కార్డు యాప్ లో పొందుపరచడం జరుగును. భూమిలోని ముఖ్య పోషకాలు అయిన నత్రజని భాస్వరము పొటాషియం యొక్క లభ్య మోతాదు తెలుసుకొని తదనగుణంగా నత్రజని భాస్కరము పొటాష్ ఎరువులను సరైన మోతాదులో వాడుకొని రైతులు అనవసర ఖర్చును తగ్గించుకొనవాలని తెలిపారు.భూసార పరీక్షల వల్ల నేలలోని జింక్, ఇనుము, బోరాను తదితర లోపాలను తెలుసుకొనవచ్చునని తెలిపారు. గుంటూరుభూసార పరీక్ష కేంద్రం ఏవో ఝాన్సీ వాణి మాట్లాడుతూ భూసార పరీక్షలు వల్ల చౌడు నేలలు గుర్తించి వాటిని సరిచేసుకునవచ్చునని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ మాట్లాడుతూ నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకొనవలసిన బాధ్యత మన అందరిదీ అని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు ఎం రాజవంశీ మాట్లాడుతూ నేల ఆరోగ్యం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని మన తర్వాత తరాలకి ఆరోగ్యవంతమైన నేలను అందించాలని సూచించారు. విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ఎం. దుర్గా నాయక్ జిల్లా పరిషత్ టీచర్స్ విద్యార్థులతో పాటు పాల్గొన్నారు.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఇంటి... అదే మా బ్రహ్మణ... సంచలన తెలుగు దిన పత్రిక


"వెల్ఫేర్" దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(మొదటిపేజీ తరువాయి)

సేకరించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ సంస్థలో ప్రధానంగా నకిలీ రియల్ ఎస్టేట్ పథకాలు ప్లాట్ల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లోని మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేసి నిండా ముంచేసినట్లు ఈడీ గుర్తించింది. విశాఖపట్నంలో 'సొంత ఇల్లు హౌస్ ప్లాట్' (Own Your House Plot) ఇస్తామంటూ ఆకర్షణీయమైన మోసపూరిత పథకాలను ప్రవేశపెట్టి అమాయక పెట్టుబడిదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు సుస్పష్టం అయింది. పొంజీ/చిట్ ఫండ్ తరహా మోసానికి పాల్పడి, డబ్బులు రెట్టింపు చేస్తామనే ఆశ కల్పించి, కొన్ని పథకాల ద్వారా డిపాజిట్ చేసిన డబ్బును కొద్ది రోజుల్లోనే రెట్టింపు చేస్తామని పెట్టుబడిదారులను నమ్మించారు. ఈడీ దర్యాప్తు ప్రకారం, వీరు పాత పెట్టుబడిదారులకు మెచ్యూరిటీ సొమ్మును చెల్లించడానికి కొత్తగా చేరిన ఇన్వెస్టర్ల నుండి వసూలు చేసిన నిధులను ఉపయోగించారు. వెల్ఫేర్ గ్రూపు ద్వారా సేకరించిన ప్రజల సొమ్మును రియల్ ఎస్టేట్ ల్యాండ్ లావాదేవీలకు ఉపయోగించకుండా, సంస్థ డైరెక్టర్లు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు లగ్జరీ వస్తువుల కొనుగోలుకు మళ్లించినట్లు నిర్ధారణ అయింది. నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజల నుండి అనధికారికంగా సేకరించిన డిపాజిట్ల వివరాలను దాచిపెట్టేందుకు సంస్థ యొక్క ఆర్థిక నివేదికలు మరియు అకౌంట్ బుక్స్‌ను తారుమారు చేసినట్లు తెలుస్తోంది. భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా అసలు విలువను తొక్కిపెట్టి, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టేలా అక్రమ లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో వేలాది మంది నుండి వందల కోట్లు వసూలు చేసిన తర్వాత, వీరు ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయాలను (బ్రాంచ్‌లను) రాత్రికి రాత్రే మూసివేసి బోర్డు తిప్పేశారు. దీంతో పెట్టుబడిదారులకు అటు ప్లాట్లు రాక, ఇటు డబ్బులు తిరిగి దొరక్క రోడ్డున పడ్డారు. ఈ అక్రమాలపై ఒడిశా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగి విజయ ప్రసాద్ నివాసాలపై దాడులు నిర్వహించింది. ఈ సోదాలలో భాగంగా రూ. 1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లను సీజ్ చేయడంతో పాటు సంస్థకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. వెల్ఫేర్ గ్రూప్ సంస్థకు సంబంధించిన ఆర్థిక అక్రమ లావాదేవీలు మరియు రియల్ ఎస్టేట్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చట్టపరంగా కఠినమైన దర్యాప్తు చర్యలను చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఆగస్టు 2026లో ఈడీ అధికారిక



ప్రకటన విడుదల చేస్తూ .. తమ సోదాల్లో అక్రమ లావాదేవీలకు సంబంధించిన రూ. 1.01 కోట్ల విలువైన పక్కా నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. వెల్ఫేర్ నిధుల మళ్ళింపు ద్వారా కొనుగోలు చేసినట్లు భావిస్తున్న 6 హైఎండ్ లగ్జరీ కార్లను ఈడీ సీజ్ చేసింది. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును దాచేందుకు మరియు ఇతర లావాదేవీల కోసం ఉపయోగించిన సంస్థ మరియు దాని డైరెక్టర్లకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను ఈడీ తక్షణమే స్తంభింపజేసింది. దీనివల్ల నిధులు మరికొన్ని చోట్లకు చేతులు మారకుండా అడ్డుకట్ట వేసింది. నిందితుల ఆస్తులు, మనీ ట్రయిల్ గుర్తింపు, ఒడిశా క్రైమ్ బ్రాంచ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ లోతైన దర్యాప్తు చేస్తోంది. రూ. 2,000 కోట్లకు పైగా వసూలు చేసిన డిపాజిట్లు ఏ విధంగా మళ్లించబడ్డాయి అనే మనీ ట్రయిల్ (ఆర్థిక మూలాలు) ను తెలుసుకోవడానికి స్వాధీనం చేసుకున్న కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు మరియు హార్డ్ డిస్క్‌లను ఈడీ క్షుణ్ణంగా విశ్లేషిస్తోంది. బాధిత పెట్టుబడిదారులకు న్యాయం చేసేలా, అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను ముందస్తుగా అటాచ్ చేసేందుకు ఈడీ తదుపరి చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, పలు ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థల ద్వారా నమోదైన కోర్టు కేసులు మరియు వాటి ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జార్ఖండ్‌లోని సీబీఐ ఆర్థిక నేరాల విభాగం (EOW, Ranchi) మరియు అవినీతి నిరోధక శాఖ (ACB, Dhanbad) సెప్టెంబర్ 13, 2017న వెల్ఫేర్ సంస్థపై ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేసింది. ప్రజల నుండి డిపాజిట్లు వసూలు చేసి మోసం చేయడం (Deposit Mobilisation), నమ్మకద్రోహం (Criminal Breach of Trust) వంటి చట్టవిరుద్ధ చర్యలపై ఈ కేసు నడుస్తోంది. జార్ఖండ్‌లోని కోడెర్మా బ్రాంచ్‌లో పెట్టుబడిదారుల నుండి భారీగా వసూలు చేసిన నిధులను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టారనే ఆరోపణలపై సీబీఐ ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్లు మరియు విచారణ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఒడిశాలో సుమారు రూ. 2 కోట్లకు పైగా నగదు డిపాజిట్లను వసూలు చేసి, బోర్డు తిప్పేసిన కేసులో ఒడిశా క్రైమ్ బ్రాంచ్ (EOW) పోలీసులు మళ్ల విజయ ప్రసాద్‌ను సెప్టెంబర్ 2021లో విశాఖపట్నంలో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఒడిశాకు తరలించారు. ఈ కేసు ఒడిశా డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణ చట్టం, 2011 (OPID Act, 2011) మరియు ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధ) చట్టం, 1978 కింద నమోదైంది. ఒడిశాలోని ప్రత్యేక కోర్టులో ఈ కేసు విచారణ దశలో ఉంది. జార్ఖండ్ సీఐడీ మరియు లోకల్ పోలీస్ కేసులు జార్ఖండ్‌లోని చైబాసా వంటి పలు ప్రాంతాల్లో స్థానిక బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జార్ఖండ్ సీఐడీ మరియు స్థానిక పోలీసులు కంపెనీ డైరెక్టర్లపై ఐపీసీ సెక్షన్లు 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం), 120బి (క్రిమినల్ ప్లాన్) కింద కేసులు నమోదు చేశారు. ఎన్‌సిఎల్‌టి (NCLT) మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) విచారణ జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు కోల్‌కతా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ సంస్థపై కంపెనీల చట్టం కింద ప్రత్యేక విచారణ జరిపింది. ఈ సంస్థ అక్రమాలకు పాల్పడిందని తేలడంతో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) లో కూడా దీనికి సంబంధించిన కార్పొరేట్ మరియు దివాలా ప్రక్రియల లీగల్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ కేసు (2026)పైనున్న సీబీఐ, ఒడిశా మరియు జార్ఖండ్ కేసులను (Predicate Offences) ప్రాతిపదికగా తీసుకుని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద ఒక సమగ్ర లీగల్ కేసును నమోదు చేసింది. ఆగస్టు 2026 లో జరిపిన సోదాల అనంతరం ఈ కేసు పరిధి మరింత విస్తరించింది. నిందితులపై కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లైంట్ (చార్జ్‌షీట్) దాఖలు చేసేందుకు మరియు సేకరించిన రూ. 2,000 కోట్ల నిధుల మళ్ళింపుపై లీగల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చేందుకు ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఈ సంస్థపై ఐదుకు పైగా రాష్ట్రాల్లో క్రిమినల్, సివిల్ మరియు మనీలాండరింగ్ కోణాల్లో వివిధ కోర్టుల్లో సమాంతరంగా విచారణలు నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా వెల్ఫేర్ బాధితులు సరస్వతి వేసిన కేసు, ఆంధ్రప్రదేశ్ లో గుడివాడలో నమోదు చేసిన కేసుతో పాటు వివిధ ప్రాంతాల్లో బాధితులు నమోదు చేసిన కేసులు కూడా కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా తనకు ఏమీ పట్టనట్టు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వెల్ఫేర్ ఎమ్డీ మళ్ల విజయ ప్రసాద్, ఆ సంస్థ డైరెక్టర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుపై బాధితులు అగ్రహోదాగ్రులు అవుతున్నారు.

మనసులోమాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ
అమలాపురం | తణుకు | ఏలూరు | భీమవరం

బుధవారం 26 ఆగస్టు 2026 పేజీలు 16



మళ్ల విజయ ప్రసాద్

"వెల్ఫేర్" దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(విశాఖపట్నం - మనసులో మాట) :
మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ గ్రూప్ సంస్థలపై గతంలో కొన్ని ఆర్థిక లావాదేవీలకు చెందిన అక్రమాల ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆగస్టు 2026 లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విశాఖపట్నం, హైదరాబాద్‌లలోని ఆయన నివాసాలు, కార్యాలయాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డబ్లుబిఇపిఎల్) సంస్థలో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించి ప్రజల నుండి రూ. 2,000 కోట్ల కంటే ఎక్కువ డిపాజిట్లను

..మిగతా 16లో

మళ్ల విజయ ప్రసాద్ విశాఖపట్నం రాజకీయాల్లో గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త మరియు సినిమా నిర్మాత. మళ్ల విజయ ప్రసాద్ తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రారంభించారు. 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, టీడీపీ అభ్యర్థి గణబాబు (పి.జి.వి.ఆర్. నాయుడు) చేతిలో ఓటమి పాలయ్యారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఎపిఇడబ్లూఐడిసి) చైర్మన్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 సెప్టెంబర్‌లో ఆయనను విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త (ఇన్‌ఛార్జ్)గా పార్టీ నియమించింది. ఆయన రాజకీయ ప్రస్థానం అలా సాగుతుండగా వేరొక వైపు ఆయన 'వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్' వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. రియల్ ఎస్టేట్, రవాణా రంగాల్లో వ్యాపారాలు నిర్వహించారు. ఆయన సినీ రంగంలో నిర్మాతగా మారి 'వెల్ఫేర్ క్రియేషన్స్' బ్యానర్‌పై కొన్ని తెలుగు సినిమాలను నిర్మించారు. విశాఖపట్నంలో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కాలేజీలను స్థాపించారు. 1999లో విశాఖపట్నం కేంద్రంగా ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంటుగా సాదాసీదా జీవితం కొనసాగించిన విజయ ప్రసాద్ కోట్ల రూపాయలకు అధిపతిగా, సినిమా నిర్మాతగా, ఎమ్మెల్యేగా ఎదిగే తీరు అబ్బుర పరుస్తోంది. అది తెలుసుకునే ముందు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది



అఖండ గోదారిని ఆరాధించేలా పుష్కరాలు

- గోదావరి పుష్కరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

4

నిడదవోలులో రూ.3.69 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టు పనులు శరవేగం



6

మనసులోమాట KANCHARLA నమ్మే మా ఆయం... అదే మా ఆర్థబలం.. కంచర్ల తెలుగు దిన పత్రిక

సామర్లకోటలో అభివృద్ధి పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే







సామర్లకోట (మనసులో మాట)ఆగస్టు 25;

సామర్లకోటలో ఇటీవల చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అభివృద్ధి సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు.స్థానిక అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామికి ఎమ్మెల్యే చినరాజప్ప, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు రాజు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. తెలుగుదేశం పార్టీ సామర్లకోట టౌన్ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, జనసేన టౌన్ అధ్యక్షులు సరోజ వాసు, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో నేతలు కంటే జగదీష్ మోహన్, అడబాల కుమార్ స్వామి, యార్లగడ్డ రవిచంద్ర, బలుసు వాసు, గోళ్ళి సత్యనారాయణ, పడాల వీరబాబు, వల్లూరి శివశంకర్ (దొరబాబు) కాపవరపు కుమార్,కాళ్ల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులు ఐక్యం కావాలి... ఐఎఫ్‌టీయూ నేత వెంకటేశ్వరావు



మండపేట (మనసులో మాట ఆగస్టు 25:

కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండి పోరాటాలకు సిద్ధం కావాలని ఐఎఫ్‌టీయూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామం లో మంగళవారం కౌజులకొంపలలోని బీసీ కమిటీ హాలులో కల్లుగీత కార్మిక సంఘ మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సంఘ సంఘం అధ్యక్షులు గుత్తుల ఏడుకొండలు అధ్యక్ష తన జరిగిన ఈ సమావేశానికి అంగర, కండ్రిక, తాతపూడి, కౌజులకొంపలు తదితర గ్రామాలకు చెందిన సుమారు 70 మంది కల్లుగీత కార్మికులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు చట్ట పరం గా కనీస సౌకర్యాలు లేక అనేక అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా గీత కార్మికులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రత్యేక జీవోను ఆంధ్రప్రదేశ్‌లోనూ తీసుకురావాలని డిమాండ్ చేశారు.కల్లుగీత కార్మికులకు వృత్తిపరమైన భద్రత, సంక్షేమం, ఉపాధి రక్షణ కల్పించడంతో పాటు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మికులు సంఘటితమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ అనుబంధంగా కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడినందుకు కార్మికులను ఆయన అభినందించారు. రాబోయే కాలంలో కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమాలను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్.కె. కమల్ భాష, పిల్లి శ్రీనివాస్, కోణాల రాంబాబు, దూలం వెంకటేష్, పోలినాటి శ్రీనివాస్, దాయం శ్రీనివాస్, సందాల గోవిందు, గంటా భూలోకం తదితరులు పాల్గొన్నారు.



సామర్లకోటలో లారీ బ్యాటరీలు చోరీ



సామర్లకోట (మనసులో మాట) ఆగస్టు 25;

సామర్లకోటలో వాహనాలకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందని వాహనదారులు వాపోతున్నారు. సోమవారం రాత్రి సామర్లకోటలో పార్క్ చేసిన మూడు లారీల నుండి అత్యంత విలువైన సెల్ఫ్ మోటర్ బ్యాటరీలు చోరీకి గురైనట్లు వాహనదారులు వివరించారు. ఒక్కొక్క బ్యాటరీ 50 నుండి 60 వేల రూపాయలు ధర ఉంటుందన్నారు. సామర్లకోట పట్టణంలో పోలీసుల నిఘా, రాత్రి గస్తీ సక్రమంగా లేకపోవడంతో ఇళ్ళ ముందు పార్కు చేస్తున్న బైకులు, స్కూటర్లు తరచూ చోరీలకు గురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. మోటార్ సైకిళ్ళు స్కూటర్లు చోరీకి గురైనప్పటికీ పోలీసులు కూడా కేసు నమోదు చేయని విషయం బహిరంగ రహస్యమే. ఇప్పటికైనా వాహనాలకు రక్షణ కల్పించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు

గ్రామీణ ప్రాంతాల్లో రియామని ఇంటర్నేషనల్ మనీ ట్రాన్స్ఫర్ సేవలు



అమలాపురం(మనసులోమాట) ఆగస్టు 25:

భారత ప్రభుత్వం తపాల శాఖ అనుబంధ సంస్థ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రియామని ఇంటర్నేషనల్ మనీ ట్రాన్స్ఫర్ సేవలు అందుబాటులోకి వచ్చాయని అమలాపురం డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ చెరుకూరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జీవనోపాధి కోసం ఇతర దేశాలు వెళ్లేవారు వారి గ్రామాలకి మనీ ట్రాన్స్ఫర్ చేసుకోవడానికి ఆయా గ్రామాల పోస్ట్ ఆఫీస్ లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ మనీ ట్రాన్స్ఫర్ సేవలు మీ గ్రామంలోని తపాలా శాఖ కార్యాలయంలో బ్రాంచ్ తపాల శాఖ పోస్ట్ మాస్టర్ వద్ద అతి సులభంగా పొందుకొనే సౌకర్యం కల్పించడం జరిగిందని ప్రజలు విదేశాల నుండి నగదు పంపిణీ జరుపుకునే వాళ్లు సంబంధిత లబ్ధిదారు ఆధార్ పాన్ లావా దేవి పిన్ నెంబర్ వివరాలతో సొమ్ములు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని ఆయన సూచించారు.

మనసులోమాట KANCHARLA

అమలాపురంలో నూతన డిఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం(మనసులోమాట)ఆగస్టు 25:

అమలాపురం పట్టణంలోని పాత పోలీస్ క్వార్టర్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (డిఎస్పీ) కార్యాలయాన్ని శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఏలూరు రేంజ్ డి ఐజి జివిజి అశోక్ కుమార్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించడానికి, పోలీసు సేవల పరిధిని విస్తరించడానికి ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా , అడిషనల్ ఎస్పీ, డీఎస్పీలు, సీఐల తో పాటు ముమ్మిడివరం ఎమ్మెల్యే బుచ్చిబాబు ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కూటమి నాయకులు పెచ్చేట్టి చంద్రమౌళి, మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు నిర్వహించాలి డి.ఎస్.పి బాలగంగాధర్ తిలక్






సామర్లకోట (మనసులో మాట) ఆగస్టు 25;

పెద్దాపురం డివిజన్ పరిధిలో మిలాద్ ఉన్ నబి వేడుకలను చక్కటి వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించాలని పెద్దాపురం డి.ఎస్.పి బాలగంగాధర్ తిలక్ ఆదేశించారు. మంగళవారం సామర్లకోట పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలు సర్కిల్ ఇన్స్పెక్టర్లు కృష్ణ భగవాన్ (సామర్లకోట) వై ఆర్ కే శ్రీనివాసరావు (పెద్దాపురం) ఎస్ఐ రాజా ఎస్ఐ మూర్తి తదితర పోలీసులు సమీక్షలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు డి.ఎస్.పి బాలగంగాధర్ తిలక్ తెలిపారు. ముస్లిం మత పెద్దలు యువత కూడా వేడుకలను చక్కటి వాతావరణంలో ఆహ్లాద భరితంగా నిర్వహించాలని, పోలీసులకు సహకరించాలని డిఎస్పి తిలక్ కోరారు. అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా మత పెద్దలు ముందుగానే జాగ్రత్తలు చేపట్టాలని కూడా డీఎస్పీ తిలక్ ఆదేశించారు. పెద్దాపురం డివిజన్లో వేడుకలను పురస్కరించుకుని పోలీసులు పూర్తి భద్రత, నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు కూడా డి.ఎస్.పి తెలిపారు

కేవలం మ్యాప్‌లు చూపించి సంతకాలు/ఆప్షన్లు తీసుకోవడం ఏంటి స్థలాలు చూపించకుండా ఆప్షన్లా?



వి.ఆర్.పురం.(మనసులోమాట) ఆగస్టు 25;

పోలవరం నిర్వాసిత కుటుంబాలకు తాడ్వాయి, తిరువూరు వంటి ప్రాంతాలలో పునరావాసం కల్పిస్తామని చెబుతున్న అధికారులు, నిర్వాసితులకు క్షేత్రస్థాయిలో స్థలాలను చూపించకుండా కేవలం మ్యాప్‌లు చూపించి సంతకాలు/ఆప్షన్లు తీసుకోవడంపై స్థానిక విఆర్ పురం నిర్వాసిత ప్రజలు మండిపడుతున్నారు."మా జీవితాలు, మా భవిష్యత్తుపై నిర్ణయం తీసుకునే హక్కు మాకు లేదా? అధికారులు ఎక్కడికి పొమ్మంటే అక్కడికి వెళ్లాలా?" అని పోలవరం ప్రాజెక్ట్ వీఆర్ పురం మండల నిర్వాసితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభ నిర్వహించకుండా, కేటాయించే స్థలాలను నేరుగా చూపించకుండా పునరావాస ఆప్షన్లు తీసుకోవడంపై నిరసన వ్యక్తమవుతోంది.



బొర్ర సూరిబాబు (వడ్డిగూడెం కాలనీ)

"తడ్వాయిలో పునరావాసం అంటున్నారే తప్ప, ఇప్పటివరకు అక్కడ స్థలం గానీ, గ్రామం గానీ చూపించలేదు. మ్యాప్‌లో చూపించి నిర్ణయం తీసుకోమంటే ఎలా?" అని నిర్వాసితుడు వాపోతున్నాడు.

గూటాల రవికుమార్ (వడ్డిగూడెం కాలనీ)

"గ్రామస్తుల నిర్ణయం లేకుండా, గ్రామసభ పెట్టకుండా అధికారులే ఏకపక్షంగా పునరావాసం ఖరారు చేయడం ఇది న్యాయమేనా?

అధికారుల తొందరపాటు నిర్ణయాల వల్ల, నివాసాలు, జీవనోపాధి కోల్పోతున్న నిర్వాసితులు శాశ్వతంగా నష్టపోతున్నారని ప్రజలు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం పునరావాసం జరగాల్సిందేనని, నిర్వాసితులకు ప్రతిపాదిత పునరావాస స్థలాలను నేరుగా చూపించాలనీ, చట్ట ప్రకారం ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి, నిర్వాసితుల సంపూర్ణ సమ్మతి తీసుకోవాలనీ, పునరావాస ప్రాంతంలో తాగునీరు, రోడ్లు, విద్యుత్, పాఠశాలలు, జీవనోపాధి అవకాశాలు స్పష్టంగా చూపించిన తర్వాతే ఆప్షన్ల ప్రక్రియ చేపట్టాలనీ, తమ భవిష్యత్తుతో ఆడుకోవద్దని, చట్టబద్ధంగా గ్రామసభలు నిర్వహించి స్థల పరిశీలన చేయించిన తర్వాతే తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు.

హైవేపై రాకపోకలు నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు: రుద్రరాజు

రాజోలు(మనసులోమాట)ఆగష్టు 25:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం శివకోటి గ్రామంలో హైవే పై రాకపోకలు నిలుపుదల చేయడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శివకోటి హైవేలో జరుగుతున్న టవర్ నిర్మాణపరులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైవే రోడ్డు పై 132 కె.వి విద్యుత్ తీగలు కిందకి వేలాడుతుండడంతో పెద్ద వాహనాలు వెళ్లేటప్పుడు ఇబ్బంది ఉంటుందని, ప్రస్తుతం రాకపోకలు నిలుపుదల చేశారు. చించినాడ బ్రిడ్జి పనులు నిమిత్తం దాదాపు ఏడాదిపైగా పారి వాహనాలు నిలిపివేశారు. బ్రిడ్జి నిర్మాణం పనులు చేస్తున్నప్పుడే 132 కెవి పనులు చేసి ఉంటే ఇప్పుడు ఇబ్బంది ఉండేది కాదన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయి భారీ వాహనాలకు అనుమతి ఇచ్చిన సమయంలో హైవే నిర్బంధించడంపై ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రోడ్ క్రాసింగ్ టవర్లలో ఒక టవరు పిల్లర్ల పని పూర్తయింది అన్నారు. రెండవ టవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏపీ ట్రాన్స్ కో, ఎన్ హెచ్ ఆర్ అండ్ బి సమన్వయంతో కలిసి పనిచేసి హైవే పై రాకపోకలను వెంటనే పున రుద్దరించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయం.. అదే మా బర్నలయం.. సంచలన తెలుగు దిన పత్రిక

నాలుగేళ్ల బాలుడి ప్రాణాల కోసం.. విద్యార్థులు రూ 65 వేల సహాయం

మండపేట (మనసులో మాట) ఆగష్టు 25:



బుడిబుడి అడుగులతో అమ్మానాన్నల ఒడిలో ఆడుకుంటూ, తోటి చిన్నారులతో ఆనందంగా గడపాల్సిన నాలుగేళ్ల వయసు. కానీ విధి ఆ చిన్నారిపై పగబట్టినట్లైంది. రోడ్డు ప్రమాదం రూపంలో వచ్చిన పెను విషాదం ఆ బాలుడిని నెలల తరబడి మంచానికే పరిమితం చేసింది. విధి వక్రీకరించి ప్రాణాలతో బయటపడినా పూర్తిగా కోలుకోని పరిస్థితిలో వైద్యం కొనసాగుతోంది. కన్న కొడుకును ఎలాగైనా కాపాడుకోవాలన్న తపనతో తల్లిదండ్రులు ఉన్నదంతా అమ్ముకున్నారు. అప్పులు చేశారు. ఇప్పటి వరకు సుమారు రూ.25 లక్షలు ఖర్చు చేశారు. అయినా తమ బిడ్డను సాధారణ స్థితికి తీసుకురావాలన్న ఆశను మాత్రం వదులుకోలేదు. మండపేట పట్టణంలోని గొల్లపుంత కాలనీకి చెందిన సాల నాగరాజు, ఆయన భార్య దంపతులకు శ్రీలక్కీ అనే నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. గతేడాది డిసెంబరులో తల్లిదండ్రులు బాలుడిని ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని పట్టణంలో పనిమీద వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం వెనుక టైర్ ఒక్కసారిగా పేలిపోవడంతో అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ ఘటనలో బాలుడు ఎగిరి పడటంతో తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలోకి వెళ్లిన చిన్నారిని తల్లిదండ్రులు హుటాహుటిన రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు బాలుడు కోమాలోకి వెళ్లాడని, స్పృహలోకి రావడానికి నెలలు పట్టవచ్చని తెలిపారు. అయినా తల్లిదండ్రులు వెనుకడుగు వేయలేదు. తమ కళ్ల ముందే పెరిగిన బిడ్డను ఎలాగైనా బతికించుకోవాలన్న తపనతో నెలల తరబడి ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులోనే వైద్యం అందిస్తూ వచ్చారు. చికిత్స కోసం ఇప్పటికే సుమారు రూ.25 లక్షలు ఖర్చు చేశారు. ఉన్న ఆస్తులు అమ్ముకోవడంతో పాటు అప్పులు చేసి మరీ కుమారుడి ప్రాణాలను నిలబెట్టుకునేందుకు పోరాడుతున్నారు. ప్రస్తుతం కూడా బాలుడికి వైద్యం కొనసాగాల్సి ఉండటంతో మరింత ఆర్థిక సాయం అవసరమైంది.

మొక్కజొన్న బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలి.....

- ఏపీ కౌలు రైతు సంఘం డిమాండ్

చింతలపూడి (మనసులో మాట) ఆగస్టు 25:



సిపి స్వీట్ మొక్కజొన్న రైతుల బకాయిలు విడుదల చేయాలి ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా.కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లింగపాలెం మండలం బోగోలు గ్రామపంచాయతీ శివారు వెంకటాపురం గ్రామంలో సిపి సీడ్ మొక్కజొన్న వేసిన రైతులు ఆర్గనైజర్ చెప్పిన దానికి పండిన పంటకు చాలా వ్యత్యాసం వచ్చిందని ఆర్గనైజర్ ఎకరానికి నాలుగు టన్నులు పండుతుందని చెప్పగా ఈ సీడ్ అరటను మాత్రమే పండిందని సీడ్ ఆర్గనైజర్ పనుగంటి. వీరభద్రరావు రైతులను మోసగించాడని కొంతమంది రైతులకు టన్నున్నర పండిందని కనీసం వారికి కూడా డబ్బులు ఇవ్వకుండా ఆర్గనైజర్ ఈరోజు రేపు అని గడుపుతున్నాడని సిపి సీడ్ మొక్కజొన్న పొత్తులు విరిసిన కనీసం కూలీలకు డబ్బులు కూడా ఇవ్వలేదని,ఈ విషయంపై చర్య తీసుకోవాలని చింతలపూడి అగ్రికల్చర్ ఏడి సుబ్బారావు కి సిపి సీడ్ మొక్కజొన్న రైతులు వినతిపత్రం సమర్పించారు. సిపి సీడ్ మొక్కజొన్న తో పాటు సింజంట కంపెనీ ఆర్గనైజర్ మన్నే ప్రసాద్ కూడా రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు చాలా ఉన్నాయని అవి కూడా ఇప్పించాలని వీరు ఏడి కి విన్నవించారు.ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా. కృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి.బాబు, ఏపీ రైతు సంఘం నాయకులు తక్కిలపాటి. ప్రసాదరావు, ఆచంట.నాగేశ్వరావు మారిన సతీష్ సిపి సీడ్ మొక్కజొన్న బాధితులు మద్దిపాటి.వెంకటేశ్వరరావు, బొంతు.లింగారావు, బొంతు. సుధాకర్, బొప్పన. వెంకటేశ్వరరావు, బొంతు. బాబురావు తదితరులు ఉన్నారు.

అఖండ గోదారిని ఆరాధించేలా పుష్కరాలు

మనసులో మాట రాజమహేంద్రవరం, ఆగస్టు 25 :



ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక చింతన మమేకమయ్యేలా గోదావరి పుష్కరాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గోదావరి పవిత్రతకు భంగం వాటిల్లకుండా ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలని సూచించారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా రూ.4,026 కోట్లతో చేపట్టిన 4,932 పనుల పురోగతిపై మంగళవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. పుష్కరాలకు 10 నెలల సమయం మాత్రమే ఉన్నందున పనులను వేగంగా ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. ఇప్పటికే రూ.899 కోట్లను ఆర్థిక శాఖ కేటాయించినట్లు అధికారులు తెలిపారు.అవసరమైన నిధుల సమీకరణతో పాటు కేంద్ర సాయం పొందాలని సీఎం సూచించారు. 2015 మహా పుష్కరాల్లో సుమారు 4.86 కోట్ల మంది పుణ్యస్నానాలు చేయగా, 2027లో 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.రోజుకు కోటి మంది వరకు వచ్చే అవకాశం ఉండటంతో 440 ఘాట్లను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న 259 ఘాట్లను అభివృద్ధి చేయడంతో పాటు 181 కొత్త ఘాట్లను నిర్మించనున్నారు.

ఆలయాల అనుసంధానంతో టూరిజం సర్క్యూట్

పిఠాపురం శక్తిపీఠం, నాలుగు పంచారామ క్షేత్రాలు, ద్వారకా తిరుమల, అన్నవరం, వాడపల్లి, అంతర్వేది తదితర ఆలయాలను అనుసంధానిస్తూ టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. పుష్కర భక్తులకు ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పించేందుకు హోమ్‌స్టేలను ప్రోత్సహించాలని, హోటళ్లకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేసి ఆరు జిల్లాల్లో రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని, వంతెనల సామర్థ్యాన్ని పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. గోదావరిలోకి మురుగునీరు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఏఐతో రద్దీ నియంత్రణ

భద్రత, రద్దీ నిర్వహణ కోసం ఏఐ ఆధారిత క్రౌడ్ అనలిటిక్స్, సీసీటీవీ మానిటరింగ్, డ్రోన్ సర్వైలెన్స్, క్యూఆర్ ఆధారిత వాహన గుర్తింపు వంటి సాంకేతికతను వినియోగించనున్నారు. వైద్య సేవల కోసం అంబులెన్స్‌లు, ఫస్ట్‌ఎయిడ్ కేంద్రాలు, మెడికల్ క్యాంపులతో పాటు 30 తాత్కాలిక ఫీల్డ్ ఆస్పత్రులు ఏర్పాటు చేయనున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని 260 గ్రామ పంచాయతీల్లో 50 పంచాయతీలను మోడల్ పుష్కర పంచాయతీలుగా అభివృద్ధి చేయనున్నారు. పుష్కరాలను కాలుష్య రహితంగా నిర్వహించేందుకు 487 గ్రీన్ ఎనర్జీ బస్సులను వినియోగించడంతో పాటు 11 బస్‌స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. నదిలో భక్తుల భద్రత కోసం 2,697 రెస్క్యూ బోట్లు, 8,955 మంది శిక్షణ పొందిన ఈత గాళ్లను అందుబాటులో ఉంచనున్నారు.

రేపు మిలద్ ఉన్ నబీ వేడుకలు



- మహనీయ మహా ప్రవక్త ముహమ్మద్ జయంతి....
- మండపేట లో శాంతి ర్యాలీ....

మండపేట (మనసులో మాట) ఆగష్టు 26:

మహనీయ మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లెం వారి జయంతి వేడుకలు రేపు బుదవారం ఘనంగా నిర్వహించనున్నారు. మిలాద్‌ఉన్‌నబీ దయామయ ప్రవక్త జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు. మిలాద్‌ఉన్‌నబీ, ఈద్‌ఎమిలాద్, మౌలిద్ అని కూడా పిలుస్తారు. ఇస్లాం లో చివరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పుట్టినరోజును పురస్కరించుకుని జరుపుకునే పవిత్ర దినం. ఇస్లామీయ క్యాలెండర్ ప్రకారం మూడవ నెల అయిన రబీఉల్‌అవ్వల్ నెల 12వ తేదీన ఈ పండుగ జరుపుకుంటారు. ఈ ఏడాది 2026 లో మిలాద్‌ఉన్‌నబీ ఆగస్టు 26, బుధవారం నాడు వస్తుంది. ఇది 1448 హిజ్రీ సంవత్సరంలో 12 రబీ ఉల్ అవ్వల్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఅధికారిక సెలవు దినంగా ప్రకటించాయి.

సీనియర్ జర్నలిస్ట్ సంపర శ్రీనివాస్ మృతి

- పలువురి సంతాపం...

మండపేట (మనసులో మాట) ఆగష్టు 25



కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామానికి చెందిన సంపర లక్ష్మి నరసింహ భాస్కర్ శ్రీవాసచార్యులు(శ్రీనివాస్) ఆకస్మికంగా మృతి చెందారు. మూడేళ్ల క్రితం ఈయన కి బ్రెయిన్ సర్జరీ చేశారు. అప్పటి నుండి ఇంటి వద్దే ఉంటున్నారు. ఈ నేపద్యంలో ఆరోగ్యం క్షీణించి అంగర లోని ఆయన స్వగృహం లో మృతి చెందారు. ఈయనకు భార్య వెంకటసూర్య శేష లక్ష్మీ తాయారు,కుమార్తు వాసుదేవ నాగ సాయి సుమంత్ భాస్కర్, కుమార్తె సీతా శ్రీ రమ్య ఉన్నారు. కుమార్తె కు వివాహం అయింది. శ్రీనివాస్ విలువలకు కట్టుబడి జర్నలిజం లో పనిచేశారు. తొలిరోజుల్లో స్థానిక లోకల్ దిన పత్రికలో పని చేశారు. అనంతరం వార్త లో చేశారు. 2002 నుండి కపిలేశ్వర పురం మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గా దీర్ఘకాలం పనిచేశారు. తర్వాత ఆంధ్రప్రభ, సాక్షి పత్రికల్లో పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఏపీ యూ డబ్ల్యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షులు కే స్వాతి ప్రసాద్, ఏపీ డబ్ల్యూ జె జిల్లా ఉపాధ్యక్షులు కోసూరి అప్పారావు, రామచంద్రాపురం డివిజన్ ఏపీ యుడబ్ల్యూజే అధ్యక్షులు టపా రామకృష్ణ,యూనియన్ సీనియర్ నాయకులు ఐ జె యూ మాజీ సబ్యులు సయ్యద్ హుస్సేన్, యూనియన్ నాయకులు యార్లగడ్డ ప్రసాద్,ఆంధ్రజ్యోతి గోపి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలియజేశారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయుధం.. అదే మా బలం.. సంచలన తెలుగు దిన పత్రిక

నేడు రాజమహేంద్రవరానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగష్టు 25:



రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం సాయంత్రం రాజమహేంద్రవరానికి చేరుకోంటారు .ఈ పర్యటన సందర్భంగా రాజమహేంద్రవరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు క్వారీ మార్కెట్ వద్ద ఉన్న తూర్పుగోదావరి జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించే బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు.అనంతరం 27వ తేదీ గురువారం ఉదయం 10.30 గంటలకు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించే దిశా సమావేశంలో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొంటారు.

లింగ నిర్ధారణ, బాల్య వివాహాల చట్టాలపై అవగాహన



నూజివీడు(మనసులో మాట) ఆగస్టు 25:

నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గర్భధారణ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం(పిసి, పిఎన్ డీటీ) సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షల పై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలు పరిపూర్ణమైన ఆరోగ్యవంతులుగా ఉండేందుకు అన్ని సలహాలు సూచనలు అందించాలన్నారు. బాల్యవివాహాలు, ఫోక్సో చట్టాలు, శిక్షలపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన పెంపొందించాలన్నారు. చట్టాలను అతిక్రమించి బాల్య వివాహాలు నిర్వహిస్తే ఏ విధమైన శిక్షలకు గురి అవుతారో వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూజివీడు డివిస్పి కేవీవిఎన్వి ప్రసాద్ చట్టాలను వివరించారు. సబ్ డివిజన్ పరిధిలో కొన్ని గ్రామాలు ఇప్పటికీ రెడ్ మార్క్ పరిధిలో ఉన్నాయన్నారు. నేటికీ బాల్యవివాహాల పట్ల అవగాహన లేక దురాగతాలు కొనసాగుతున్నయని విచారం వ్యక్తం చేశారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టాలను వివరించడం ద్వారా, బాల్యవివాహాల నుండి బాలికలను రక్షించవచ్చు అన్నారు. అందుకోసం పోలీసు సిబ్బంది రక్షణ కల్పించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మావతి, ఏఎన్ఎం, అంగన్వాడి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే వాటర్ ట్యాంక్ స్లాబ్ కూలింది

- **సమగ్ర విచారణ జరపాలని నక్కెళ్ళ శ్రీనివాస్ డిమాండ్.**

తుని (మనసులో మాట) ఆగష్టు 25.





అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఆర్అండ్ఆర్ కాలనీలో సుమారు 2 లక్షల కిలోలీటర్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే కాంక్రీట్ శ్లాబ్ కూలిపోయి ప్రమాదం జరిగిందని అనకాపల్లి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చందక రామకృష్ణ, తుని సీఐటీయూ నాయకులు నక్కెళ్ళ శ్రీనివాస్ ఆరోపించారు. వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను కాంట్రాక్టర్ చేపడుతున్నప్పటికీ, నిర్మాణ నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాల్సిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, ఉన్నతాధికారులు సరైన పర్యవేక్షణ చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో కాంక్రీట్ శ్లాబ్ కూలిపోవడంతో ఇద్దరు కార్మికులు శిథిలాల్లో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం . కాకినాడ జిల్లా తుని మమత హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. తుని మండలం ఉప్పరగూడెంకు చెందిన షేక్ నబీన్, జగ్గంపేట మండలం జగ్గంపేటకు చెందిన ఆదిశంకర్ లను చందక రామకృష్ణ, నక్కెళ్ళ శ్రీనివాస్ పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఉపయోగించిన మెటీరియల్ నాణ్యత, కాంక్రీట్ మిశ్రమం, శ్లాబ్ నిర్మాణ పద్ధతి, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్ర సాంకేతిక విచారణ జరపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత కాంట్రాక్టర్‌పై, అలాగే నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా నిర్మాణ పనులు చేపట్టకుండా ప్రతి దశలో నాణ్యత, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదానికి పూర్తి బాధ్యత వహించి, క్షతగాత్రులైన కార్మికులకు మెరుగైన వైద్యం, తగిన ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని చందక రామకృష్ణ, నక్కెళ్ళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

అఖండ గోదావరి పుష్కరాలు 2027ను పటిష్ట ప్రణాళికతో విజయవంతంగా నిర్వహించాలి

- **శాఖల సమన్వయంతో భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలి**
- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

కాకినాడ (మనసులో మాట)ఆగస్టు 25





అఖండ గోదావరి పుష్కరాలు2027ను అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో నిర్వ హించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు,పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పుష్కరాల ప్రత్యేక అధికారి జి.వీర పాండ్యన్ అమరావతి నుండి అఖండ గోదావరి పరివాహక ప్రాంతానికి సంబంధించిన ఆరు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అఖండ గోదావరి పుష్కరాలు 2027 నిర్వ హణ కు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, శాఖల మధ్య సమన్వయం, భక్తులకు కల్పించాల్సిన మౌలిక వసతు లు, పర్యాటక అభివృద్ధి, సర్క్యూట్ టూరిజం, హోమ్‌స్టేలు, స్నానం దానం పితృతర్పణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రకృతిని ఆరాధించడం, నదులను పూజించే భారతీయ సంస్కృతి, గోదావరి నది పవిత్రత, పర్యాటక సాంస్కృతిక ప్రాధాన్యత, జాతీయ భావన తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి పుష్కరాల ఏర్పాట్లపై పలు కీలక సూచ నలు చేశారు. జిల్లా పరిధిలోని గోదావరి నదీ తీర ప్రాంతాల్లో ప్రధాన ఘాట్లను గుర్తించి,భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే సమకూర్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా లో గోదావరి తీర ప్రాంతాల్లో ఐదు ప్రధాన ఘాట్లను అన్ని వసతులతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.అదే విధంగా గోదావరి కాలువల వెంబడి జిల్లాలోని 9 మండలాల్లో 82 సీకేటగిరీ ఘాట్లను గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయా ఘాట్ల వద్ద భక్తుల రాకపోకలు,భద్రత,పారి శుద్ధ్యం తాగునీరు, విద్యుత్,వైద్య సేవలు, మరుగు దొడ్లు,పార్కింగ్, రహదారి సౌకర్యాలు తదితర అంశాలను దృష్టి లో ఉంచుకుని ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఘాట్ల వద్ద బారికేడింగ్, రక్షణ ఏర్పాట్లు, అవసరమైన చోట్ల అప్రోచ్ రోడ్లు, పార్కింగ్ ప్రాంతాలు తదితర మౌలిక వసతులను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్లు,బస్టాండ్ల నుంచి భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకునేలా రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన చోట్ల దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.రాజమండ్రి కాకినాడ కాలువ రోడ్డు, తదితర మార్గాలను పుష్కరాల సమయంలో పెరిగే భక్తుల రద్దీకి అనుగుణంగా తీర్చి దిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్రౌడ్ మేనేజ్ మెంట్‌కు ప్రత్యేక కార్యాచరణ పుష్కర ఘాట్ల వద్ద భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున క్రౌడ్ మేనేజ్ మెంట్, ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్, అత్యవసర పరిస్థితుల నిర్వహణకు పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. భక్తుల రాక పోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఘాట్ల వద్ద మహిళలు, వృద్ధులు,చిన్నారులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలురూపొందించాలని ,అవసరమైన చోట్ల సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సర్క్యూట్ టూరిజం అభివృద్ధి కి చర్యలు గోదావరి పుష్కరాలను ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు జిల్లాలోని ప్రముఖ దేవాలయాలు,చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలతో అనుసంధానం చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా సర్క్యూట్ టూరిజం ప్లాన్ రూపొందించాలని పర్యాటక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల సమన్వయంతో సమగ్ర ప్రణాళిక అఖండ గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణకు సంబంధించి ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టాల్సిన పనులను స్పష్టంగా గుర్తించి కాల పరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయం తో పనిచేస్తూ పనుల పురోగతిని నిరంతరం సమీక్షించాలని తెలిపారు.పుష్కరాలకు వచ్చే ప్రతి భక్తుడికి సురక్షితమైన,సౌకర్య వంతమైన,ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించ డమే లక్ష్యంగా ఏర్పాట్లు ఉండాలని,ఎటువంటి అవాంఛనీయ సంఘట నలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి. తిప్పే నాయక్, జడ్పీ సీఈఓ వి.వి.ఎస్.లక్ష్మణరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మహమ్మద్ అబ్దుల్ మతిన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. అనిత, జలవనరుల శాఖ ఇంజనీర్లు,పోలీసు ఉన్నతాధికారులు ,ఇతర సంబంధిత శాఖల అధి కారులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయుధం.. అదే మా బర్కలబం.. సంచలన తెలుగు దిన పత్రిక

నిడదవోలులో రూ.3.69 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టు పనులు శరవేగం

- డిసెంబర్ నాటికి పనుల పూర్తికి చర్యలు
- సెప్టెంబర్ 6 నుండి నిడదవోలులో ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ హాల్ట్
- మోడల్ జంక్షన్‌గా నిడదవోలు రైల్వే స్టేషన్..
- కేంద్ర, రాష్ట్రాల సహకారంతో కల్పించిన అధునాతన సదుపాయాలు పరిశీలించిన మంత్రి దుర్గేష్





నిడదవోలు (మనసులో మాట) ఆగష్టు 25

మునుపెన్నడూ లేని విధంగా నిడదవోలు పట్టణ రూపురేఖలను మారుస్తున్నామని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లు నిర్మిస్తూ పుష్కరాల నాటికి నిడదవోలును సుందర నందనవనంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.సోమవారం నిడదవోలు పట్టణంలోని చినకాశీరేవు, బాసివిరెడ్డిపేట ప్రాంతాలలో గోదావరి పుష్కరాలు 2027 పనుల కింద పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అదే విధంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో భాగంగా పర్యాటక శాఖ ద్వారా జరుగుతున్న పనులను స్వయంగా పర్యవేక్షించారు. తొలుత గోదావరి పుష్కరాలు 2027 ప్రత్యేక గ్రాంట్ రూ. 35 లక్షల వ్యయంతో 2వ, 3వ వార్డులలో అన్న పూర్ణ నగర్ నుండి చినకాశీరేవు వరకు 730 మీటర్ల పొడవునా మెటల్ రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు..ప్రస్తుతం మట్టిరోడ్డుగా ఉన్న దీనిని మెటల్ రోడ్డుగా మార్చడం ద్వారా చినకాశీరేవు, హిందూ శ్మశానవాటికకు రాకపోకలు సులువవుతాయని, అమృత్ 2.0 కింద పట్టణానికి తాగునీరు అందించే నీటిసేకరణ బావి నిర్మాణానికి మరియు పుష్కర భక్తులకు ఇది ప్రధాన అనుసంధాన రహదారిగా ఉపకరిస్తుంది అని అన్నారు. అనంతరం 11వ వార్డులోని రైల్వే స్టేషన్ రోడ్డులో రూ. 1.34 కోట్ల వ్యయంతో నిర్మించిన 265 మీటర్ల సీసీ రోడ్డు, 500 మీటర్ల డ్రెయిన్ మరియు 9 పోల్స్‌తో కూడిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవ ఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు.రైలు మార్గం ద్వారా నిడదవోలు జంక్షన్‌కు చేరుకునే పుష్కర భక్తులకు, చినకాశీరేవు ఘాట్‌కు వెళ్లే యాత్రికులకు మరియు రాజమహేంద్రవరం వైపు నుండి వచ్చేవారికి ఈ డివైడర్ రోడ్డు మరియు లైటింగ్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఆ తర్వాత వివిధ శాఖల అధికారులతో కలిసి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చినకాశీరేవులోని శివాలయాన్ని సందర్శించారు. త్వరలోనే నిధులు సమకూర్చి సంబంధిత ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలకు వచ్చే లక్షలాదిమంది భక్తులకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించేందుకు రూ. 7 కోట్లతో ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని వెల్లడించారు. అందులో భాగంగా రూ. 2.50 కోట్ల వ్యయంతో నిడదవోలులోని 11 ప్రధాన ఘాట్లను ఆధునికీకరించి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు.రూ.1.45 కోట్ల అంచనాతో ప్రధాన రహదారులు, అప్రోచ్ రోడ్ల నిర్మాణ పనులు , రూ. 20 లక్షలతో భక్తుల వాహనాల నిలిపివేతకై 6 విశాలమైన పార్కింగ్ ఏరియాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ. 1 కోటి వ్యయంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనుల్లో భాగంగా 34 టాయిలెట్ల నిర్మాణం, రూ. 90 లక్షలతో సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు, రూ. 50 లక్షలతో నిడదవోలు పట్టణ వ్యాప్తంగా సెంట్రల్ విద్యుత్ దీపాలంకరణ, రూ. 45 లక్షలతో తాగునీటి సరఫరా కోసం 2 బోర్‌వెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు.రూ.30 లక్షలతో చినకాశీరేవు వద్ద భక్తులకు త్రాగునీటి సౌకర్యంతో పాటు స్నానాలకు షవర్స్, రూ.1.25 కోట్లతో పిండ ప్రదానం షెడ్లు, ఘాట్ల ఆధునికీకరణ, రూ.30 లక్షలతో ఫ్లోరింగ్, రివర్ ఫ్రంట్ పార్క్ అభివృద్ధి తదితర పనులు చేస్తున్నామన్నారు. చినకాశీరేవు వద్ద రూ.4.47 కోట్ల రైల్వే నిధులతో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో భాగంగా రూ. 3.69 కోట్లతో టూరిజం హబ్ గా నిడదవోలు

కేంద్ర ప్రభుత్వ నిధులు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రూ. 3.69 కోట్ల అంచనాతో నిడదవోలు ప్రాంతాన్ని అఖండ గోదావరి ప్రాజెక్టులో అంతర్భాగం చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ముఖ్యంగా చినకాశీరేవులోనిమూడు ఘాట్లలో పర్యాటక శాఖ ద్వారా శాస్కి స్కీమ్ లో భాగంగా రూ. 24 లక్షలతో దివ్యమైన 'గోదావరి హారతి' నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శెట్టిపేట వద్ద గోదావరి కెనాల్‌లో బోటింగ్, వేసైడ్ రెస్టారెంట్, చిన్నారులకు ప్లే జోన్, పచ్చదనంతో కూడిన గ్రీనరీ,లిఫ్ట్ సౌకర్యంతో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయన్నారు. అదే విధంగా శెట్టిపేట వద్ద 'టూరిజం హరిత రిసార్ట్స్' ఏర్పాటుతో పాటు చినకాశీరేవులోని పలు దేవాలయాల ఆధునికీకరణ, తిమ్మరాజుపాలెంలోని కోటసత్తెమ్మ ఆలయంలో భక్తులకు వసతి సౌకర్యాలతో పాటు అన్నదాన సత్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టి కలిగిన నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ విశేష భాగస్వామ్యంతో నిడదవోలు నియోజకవర్గ పరిధిలోని 7 ప్రధాన ఘాట్లతో పాటు ఇరిగేషన్ శాఖతో చర్చించి ఖండవల్లి, మల్లేశ్వరం ఘాట్లను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.చినకాశీరేవును దివ్యమైన ఆధ్యాత్మిక కేంద్రంగా, నిడదవోలును సుందర పర్యాటక నిలయంగా మారుస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

అధునాతన సౌకర్యాలతో మోడల్ స్టేషన్‌గా నిడదవోలు రైల్వే జంక్షన్

నిడదవోలు రైల్వే జంక్షన్‌ను ప్రయాణికులకు అత్యాధునిక మౌలిక వసతులతో అందుబాటులోకి తీసుకువస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నిడదవోలు రైల్వే స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్కలేటర్లు, ప్లాట్‌ఫారమ్‌లు మరియు ఇతర ప్రజా సౌకర్యాలను మంత్రి దుర్గేష్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్కలేటర్‌పై ప్రయాణించి స్టేషన్ అంతటా కలియ దిరిగి అధికారులతో మాట్లాడారు.నిడదవోలు పట్టణం పరిసర ప్రాంత ప్రజలకు రైల్వే జంక్షన్ అత్యంత కీలకమైన కేంద్రమని పేర్కొన్నారు. మున్సిపాలిటీ ప్రత్యేక చొరవతో రైల్వే స్టేషన్‌కు అనుసంధానంగా ఉన్న అప్రోచ్ రోడ్డు అభివృద్ధి, ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, ఆకర్షణీయమైన సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లతో రైల్వే స్టేషన్ పరిసరాలు పట్టణానికే శోభ తెచ్చేలా మారుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.చుట్టుపక్కల అనేక గ్రామాలు, మండలాల ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిడదవోలు జంక్షన్‌లో ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి ఇప్పటికే రైల్వేశాఖ ఉన్నతాధికారులతో చర్చలు జరిపినట్లు వెల్లడించారు.లోకమాన్య తిలక్ టెర్మినస్ ఎక్స్‌ప్రెస్ రైలు నిడదవోలు స్టేషన్‌లో ఆగేలా ఏర్పాట్లు పూర్తయ్యాయని సెప్టెంబర్ 6వ తేదీన ఈ రైలుకు స్వయంగా జెండా ఊపి ప్రారంభించ నున్నట్లు ప్రకటించారు.విజయవాడ భువనేశ్వర్ మార్గంలో నడిచే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలును నిడదవోలులో నిలపడం ఇక్కడి ప్రయాణికులకు అత్యంత ఆవశ్యకమని, దీనిపై రైల్వే శాఖకు ఇప్పటికే అధికారికంగా విజ్ఞప్తి చేశామని, త్వరలోనే సానుకూల నిర్ణయం రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు రైల్వే అధికారులు పాల్గొన్నారు



భూమిపుత్ర కిసాన్ వాహిని సేవా కమిటీ ఆధ్వర్యంలో

- రైతులకు అవగాహన సదస్సు

ఏలేశ్వరం (మనసులో మాట) ఆగష్టు 25

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో భూమిపుత్ర కిసాన్ వాహిని సేవా కమిటీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా భూమిపుత్ర కిసాన్ రాష్ట్ర అధ్యక్షుడు పేముల మోజేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మోజేష్ మాట్లాడుతూ. రైతులు పంట అధిక దిగుబడి ఇచ్చేందుకు ఆర్గానిక్ ఎరువులు వాడితే బాగుంటుందని, రైతులకు కేంద్రం ద్వారా వచ్చే సబ్సిడీ లోన్స్ ను కమిటీ సభ్యుల ద్వారా అవగాహన కల్పించి లోన్స్ ఇచ్చే ఏర్పాటును చేయడం జరుగుతుందన్నారు.అలాగే గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని రైతులకు తెలియజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భూమిపుత్ర కిసాన్ వాహిని సేవా కమిటీ రాష్ట్ర నాయకులు దాకే వెంకటేశ్వరరావు, చల్ల రమేష్, మాచారి నాగమృత్యుంజయ శర్మ, మల్లాడి రవికుమార్, బాధ మోహనావు, జీవి సత్యనారాయణ,కృష్ణారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు



మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయం.. అదే మా బర్మలయం.. సంచలన తెలుగు దిన పత్రిక

నన్నయ వర్సిటీకి సిమెంట్ బెంచ్ లు బహుకరించిన



- **రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ**

రాజానగరం (మనసులో మాట) ఆగష్టు 25

రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ వారు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి 30 సిమెంటు బెంచీలను బహుకరించారు. మంగళవారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ నాయకులతో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సిటీ వారు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ ఎదురుగా చెరువు సమీపంలో ఆహ్లాదకరమైన స్థలంలో రోటరీ క్లబ్ వారు అందించిన సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని ప్రగతి కార్యక్రమాలు విశ్వవిద్యాలయంలో నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు భాస్కరరామ్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థిగా, రొటేరియన్ గా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీకి మెడికల్ అంబులెన్స్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ నాయకులను విసి ఆచార్య ప్రసన్న శ్రీ సన్మానించి నన్నయ జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె వి స్వామి, రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ ప్రెసిడెంట్ పుట్టా రాజేంద్ర, సెక్రటరీ కల్లూరి రాంబాబు, పూర్వ అధ్యక్షులు కాశీ విశ్వేశ్వర రావు, సి.పి.రెడ్డి, భాస్కర్ రామ్, పి.వి. ఎస్.ఎస్. దొరబాబు, పూర్వ సెక్రటరీ చంద్రశేఖర్, రొటేరియన్స్ రత్న, డా.కె.రమణేశ్వరి, ఆచార్య పి.సురేష్ వర్మ, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ నారే వాసు కి ఆత్మీయ వీడ్కోలు



రంపచోడవరం (మనసులో మాట) ఆగస్టు 25

పోలవరం జిల్లా అడ్డతీగల మండలం సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత రెండు సంవత్సరాలుగా తన సేవలను అందిస్తూ, ఎంతోమంది రోగులకు కౌన్సెలింగ్ ద్వారా అండగా నిలిచిన కౌన్సిలర్ నారే వాసు కి ఈరోజు ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. వాసు రాజమండ్రి ప్రభుత్వ టీచింగ్ హాస్పిటల్‌లోని డీఅడిక్షన్ సెంటర్‌లో ఉద్యోగం లభించిన సందర్భంగా ఈ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గత రెండు సంవత్సరాలుగా అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయన అందించిన సేవలు, రోగుల పట్ల చూపిన ఆప్యాయత, అంకితభావం మరియు సహకారం ఎప్పటికీ మరువలేనివి.కొత్త బాధ్యతల్లో కూడా ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి మరెన్నో సేవలు అందించాలని అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మరియు సిబ్బంది మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

మాతృశ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ





- **పెంటపల్లి గ్రామంలో వైభవంగా బోనాల పండుగ**

గోకవరం, (మనసులో మాట) ఆగస్టు 25 :

గోకవరం మండలం రంపయ్రంపాలెం పంచాయతీ పరిధిలోని పెంటపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ మాతృశ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి 4వ వార్షికోత్సవం, 5వ జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటపల్లి గ్రామానికి చెందిన యువతులు, చిన్నారులు, మహిళలు, గ్రామ ఆడపడుచులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్త మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను ఎత్తుకుని అమ్మవారి నామస్మరణ చేస్తూ గ్రామ పుర వీధుల్లో భక్తి పారవశ్యంతో ఊరేగింపుగా సాగారు. డప్పు వాయిద్యాలు, మంగళవాయిద్యాల నడుమ బోనాల ఊరేగింపు ఉత్సాహభరితంగా సాగింది. అమ్మవారి ఆలయానికి చేరుకున్న భక్తులు తమ బోనాలను సమర్పించి మాతృశ్రీ ముత్యాలమ్మ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబాల్లో శాంతి నెలకొనాలని భక్తులు ప్రార్థించారు.

బోనాల సమర్పణ సందర్భంగా పెంటపల్లి గ్రామం మొత్తం భక్తి వాతావరణంతో నిండిపోయింది. మహిళల భక్తి నృత్యాలు, అమ్మవారి నామస్మరణలు, మంగళవాయిద్యాల నడుమ సాగిన బోనాల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.జాతర మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ మాతృశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మరింత వైభవంగా కొనసాగుతుండటంతో పెంటపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది



కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- **సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలతో కాంట్రాక్టు సిబ్బంది నిరసన**

ఏలేశ్వరం (మనసులో మాట) ఆగష్టు 25

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రం కాంట్రాక్టు సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో సిహెచ్ సి బయట నిలబడి నిరసన తెలిపారు. అనంతరం ఏలేశ్వరం సిహెచ్సి సూపర్డెంట్ వి రమేష్‌కు వినతి పత్రం అందజేసి శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జంపా త్రిమూర్తులు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ప్రభుత్వం కోరారు. కాంట్రాక్టు ఉద్యోగుల 5 సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.1,క్రమబద్ధీకరణ పూర్తయ్యే వరకు కాంట్రాక్టు ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు.2, విధి నిర్వహణలో మృతి చెందిన కాంట్రాక్టు ఉద్యోగి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు.3, మృతుడి కుటుంబంలో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.4, ఉద్యోగులకు ఈపీఎఫ్, వైద్య సెలవులు, ఆరోగ్య కార్డుల సౌకర్యాలు కల్పించాలని కోరారు.5, కాంట్రాక్టు ఉద్యోగులకు బదిలీల సౌకర్యం కూడా కల్పించాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 8వ వరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని కాంట్రాక్టు సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ జంపా త్రిమూర్తులు, ల్యాబ్ టెక్నీషియన్ గణేష్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ మధు, ఐసిడిసి టెక్నీషియన్ రవి, ఎక్సే టెక్నీషియన్ రాజేష్, ఫార్మసిస్ట్ ముత్తయ్య స్టాఫ్ నర్సు ఏ దేవి, రజిని, పరిమళ, మెయిల్ నర్సింగ్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు



నూజివీడులో వ్యక్తి అదృశ్యం

నూజివీడు(మనసులో మాట) ఆగస్టు 25:

నూజివీడు పట్టణానికి చెందిన ఉప్పు రాఘవ (40) రెండు రోజుల నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని పట్టణ ఎస్సై కే నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిన రాఘవ తిరిగి రాక పోవడంతో తెలిసిన ప్రాంతాలు వెతికిన ఆచూకీ లభించలేదని, కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. వివరాలు తెలిస్తే 9398097012,9505455678 నంబర్లకు సమాచారం అందించాలన్నారు.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయుధం.. అదే మా బర్మలయం.. కంచరలన తెలుగు దిన పత్రిక

తాటి వనం తీరానికి రక్షణ కవచం

- గ్రేట్ గ్రీన్ వాల్ రెండో అంచెలో తుపాను గాలి నిరోధక వ్యవస్థగా తాటి చెట్లు
- 5,499 హెక్టార్ల విస్తీర్ణంలో 55 లక్షల తాటి గింజలు నాటడం లక్ష్యం
- తాటి వనాల ఏర్పాటు ప్రక్రియలో ప్రజలంతా
- భాగస్వాములు కావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు





కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25

సుదీర్ఘ తీర ప్రాంతానికి సహజ రక్షణ కవచం ఏర్పాటు దిశగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న గ్రేట్ గ్రీన్ వాల్ సంకల్పంలో కీలకమైన తాటి వనాల ఏర్పాటు ప్రక్రియ మొదలయ్యింది. తాటి కాయల సీజన్ ప్రారంభం కావడంతో తాటి గింజల సేకరణ, నాటే కార్యక్రమానికి రాష్ట్ర అటవీ శాఖ శ్రీకారం చుట్టింది. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రకృతి విపత్తుల సమయంలో గాలి నిరోధక వ్యవస్థగా తాటి వనాలు తీర ప్రాంత గ్రామాలకు తీవ్ర గాలుల నుంచి రక్షణ కల్పించ నున్నాయి.మూడంచెల గ్రేట్ గ్రీన్ వాల్ ఏర్పాటు ప్రక్రియలో తాటి వనాల ఏర్పాటుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.

ఉప్పు నీరు, హోరు గాలులతో ఉండే తీర ప్రాంతాల కఠిన వాతావరణ పరిస్థితులకు తాటి చెట్టు అత్యంత అనుకూలమైన వృక్ష జాతి. ఉప్పు నేలలు, ఇసుక, బుసకతో కూడిన తీర ప్రాంత ఒండ్రు నేలల్లో సైతం పెరిగే సామర్థ్యం తాటి చెట్టుకు ఉంది. ఎత్తుగా పెరిగే జాతి కావడంతో బలమైన సముద్ర గాలులకు సహజ నిరోధక వ్యవస్థగా పని చేస్తుంది. అంతే కాదు బలమైన తాటి వేర్లు నేలను గట్టిగా పట్టి ఉండడం వల్ల తీర ప్రాంతాల్లో కోత నిరోధక వ్యవస్థగా కూడా ఉంటుంది. పక్షులు, కొన్ని రకాల సరీసృపాలకు ఆవాసంగా ఉండే తాటి చెట్లు జీవ వైవిధ్యానికి ప్రతీకగా ఉంటాయి. వాతావరణ మార్పుల ప్రభావాన్ని కూడా తట్టుకోగల శక్తి తాటి చెట్టు సొంతం. అందుకే పవన్ కళ్యాణ్ రూపొందించిన మూడంచెల గ్రేట్ గ్రీన్ వాల్ ప్రణాళికల్లో మొదటి అంచె మడ అడవులకు, రెండో అంచె తాటి వనాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతం వెంబడి 5,499 హెక్టార్ల పరిధిలో తాటి వనాల ఏర్పాటును లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. అందుకు దాదాపు 55 లక్షల తాటి గింజలు అవసరం అవుతాయని అటవీ శాఖ భావిస్తోంది. ఈ ఏడాది తాటి కాయల సీజన్ మొదలైన నాటి నుంచి ఇప్పటి వరకు గ్రామీణ ప్రజలు, వివిధ వ్యవస్థల భాగస్వామ్యంతో 13 లక్షల తాటి గింజలు సేకరించారు. ఇప్పటికే 1 లక్ష 65 వేల తాటి గింజలను పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు, స్కూలు విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యం తో నాటే ప్రక్రియను రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో పూర్తిచేశారు. ఈ సీజన్‌లో పవన్ కళ్యాణ్ నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్న బలమైన సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు ఆ శాఖ అధికారులు స్పష్టం చేశారు.తాటి గింజల సేకరణ, నాటడం, తాటి మొక్కల పెంపకం వంటి అంశాల్లో రాష్ట్ర అటవీ శాఖకు ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. మొలకెత్తే తాటి మొక్కల స్వీయ సంరక్షణ చర్యలు చేపట్టాలని, మొలకెత్తిన మొక్కల పైకి పశువులను తోలడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. విలువైన సహజ సంపదను కాపాడుకునే చర్యల్లో అటవీ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బందికి సహకరించాలని కోరారు. స్థానిక ప్రజలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. తీర ప్రాంతాల వెంబడి అనుకూల ప్రదేశాల్లో శాస్త్రీయ పద్ధతిలో తాటి గింజల నాటాలని పేర్కొన్నారు.

గ్రేట్ గ్రీన్ వాల్‌తోపాటు 50 శాతం గ్రీన్ కవర్, పర్యావరణ పునరుద్ధరణ, రాష్ట్రంలో సహజ వనరుల పరిరక్షణ చర్యల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించే ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



ఆలమూరులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

కొత్తపేట (మనసులో మాట) ఆగస్టు 26

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ బంక్‌లో ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలు ఉంటాయని, ప్రజలు ఈ బంకుల్లో పెట్రోల్ ఫిల్ చేయించుకుని పోలీస్ శాఖకు సహకరించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులో పోలీసు శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు ప్రారంభోత్సవంలో ఆయన ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి నరేష్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీసులు సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకులను ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



సాధిక్ ఖాన్‌ను కఠినంగా శిక్షించాలి

- ముస్లిం జేఏసీ కన్వీనర్ ఎండీ అస్గర్ డిమాండ్

కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25

పంచాయతీ రాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు కారణమైన నిందితుడు సాధిక్ ఖాన్‌ను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ముస్లిం జేఏసీ కన్వీనర్ ఎండీ అస్గర్ డిమాండ్ చేశారు. బాధితుడైన ఏఈ కుటుంబానికి వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మంగళవారం కాకినాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సాధిక్ ఖాన్ చేసిన నేరపూరిత చర్యను యావత్ ముస్లిం సమాజం తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. సమాజంలో ఇటువంటి నేరాలకు పాల్పడే వ్యక్తులను స్వేచ్ఛగా తిరగనివ్వకూడదని, నిందితుడిపై ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై బాధితులకు పూర్తి న్యాయం చేయాలని ఇప్పటికే జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమేనని, నేరం చేసిన వ్యక్తి ఏ మతానికి చెందినవాడైనా శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు.



ఒక వ్యక్తి చేసిన దుర్మార్గాన్ని సాకుగా చూపి మొత్తం ముస్లిం సమాజాన్ని నిందించడం, ఉగ్రవాదులుగా లేదా దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేయడం గర్హనీయమని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసమో, వర్గాల మధ్య విభేదాలు సృష్టించడానికో ఇలాంటి సున్నితమైన అంశాలను అడ్డుపెట్టుకుని మత విద్వేషాలు రెచ్చగొట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

దశాబ్దాలుగా కాకినాడలో హిందూముస్లింలు ఎంతో ఐకమత్యంతో, సోదరభావంతో జీవిస్తున్నారని గుర్తుచేస్తూ శాంతి సామరస్యాలను కాపాడాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు యంత్రాంగం నిష్పాక్షికంగా వ్యవహరించి, తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని వారు విజ్ఞప్తి చేశారు

నూతన పుస్తక నిక్షిప్త కేంద్రాలకు అనుమతి నిచ్చిన

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు

కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 25

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నాలుగు పుస్తక నిక్షిప్త కేంద్రం (బుక్ డిపాజిట్) కేంద్రాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ (సాయిబాబు రాజు) కేశవరం, కాట్రేనిపాడు ,రాజుల పాలెం ,జువ్విగూడెం, పుస్తక నిక్షిప్త కేంద్రాలకు అనుమతులు ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా అనుమతులు తీసుకున్న పరిరక్షకులకు సాయిబాబు రాజు ఈ కేంద్రాలను పాఠకులకు గ్రామాల్లో యువత కు ఉపయోగపడేలా ఈ కేంద్రాలను అందుబాటులో ఉండేవిధంగా చూడాలని కేర్ టేకర్స్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ కే జే ఎస్ ఎల్ కుమారి, కే కిషోర్, ఎం శ్రావ్య, సాయి తదితర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తాళ్ళరేవు గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులతో ముచ్చటించారు.



మనసులోమాట KANCHARLA

రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు



రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగష్టు 25

రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి డాక్టర్లు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ

సర్వేంద్రియానాం నయనం ప్రధానం సమస్త

జ్ఞానేంద్రియాలలో కన్నులు అత్యంత ప్రధానమైనవి మరియు ముఖ్యమైనవి అని. మానవ శరీరంలో అన్ని ఇంద్రియాల కంటే దృష్టి శక్తి కలిగిన నేత్రాలు మనిషికి సమస్త లోకాన్ని చూపించడంలో కీలకపాత్ర పోషిస్తాయని, విద్యార్థి దశలో కంటి చూపు చాలా అవసరమని,మనకు లభించే మొత్తం జ్ఞానంలో దాదాపు 80 శాతం దృష్టి ద్వారానే కలుగుతుందని,బాహ్య ప్రపంచాన్ని,రంగులను,రూపాలను అంచనా వేయడానికి కళ్ళు ఆధారం అని మిగతా ఇంద్రియాలకంటే కళ్లకు మెదడులో ఎక్కువ స్పేస్, ప్రాధాన్యత ఉంటుందని, అటువంటి కళ్ళకు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ కళ్ళను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచిస్తూ, రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్లో ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రిన్సిపాల్ టివిడి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలని,క్యారెట్, ఆకుకూరలు వంటి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉన్నప్పుడు అప్పుడప్పుడు కళ్లకు విశ్రాంతి ఇవ్వాలని, తరచుగా చల్లని నీటితో కళ్లను శుభ్రం చేసుకోవాలని, ఏదాదికి ఒకసారైనా కంటి వైద్యుడిచే కళ్ళకు పరీక్షలు చేయించుకోవడం మంచిదని అన్నారు. మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ నుంచి వచ్చిన వైద్య బృందం డాక్టర్ టి సుధాకర్ డాక్టర్ కె అరుణ డాక్టర్ బి సాయి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

రేపు కలెక్టరేట్‌లో మినీ ఉద్యోగ మేళా

- **నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్**

అమలాపురం (మనసులోమాట) ఆగస్టు 25:

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 27వ తేదీ గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో మినీ ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.

ఈ ఉద్యోగ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని తమకు అనుకూలమైన ఉద్యోగ అవకాశాలను పొందాలని కలెక్టర్ సూచించారు. యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఉద్యోగ మేళాలో ఇంటర్వ్యూలు ఉదయం 10.00 గంటల నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు.



వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ మాట్లాడుతూ ఈ మినీ ఉద్యోగ మేళాలో వివిధ ప్రముఖ ఎంఎన్‌సీ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఉద్యోగ మేళాకు హాజరు కావచ్చని పేర్కొన్నారు.

19 నుంచి 28 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు అవసరమైన విద్యార్హతల ధ్రువపత్రాలను తీసుకుని ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. నెల్లూరు, బెంగళూరు, అనంతపురం ప్రాంతాల్లో పనిచేసేందుకు 300కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకు మంచి ఉద్యోగాన్ని సాధించుకోవాలని వికాస అధికారులు కోరారు.

అమ్మవారి బోనాలు ఎత్తుకున్న 300 మంది మహిళలకు కంబాల పట్టు చీరలు పంపిణి

గోకవరం, (మనసులో మాట) ఆగస్టు 25 :

గోకవరం మండలం పెంటపల్లి గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు కంబాల శ్రీనివాసరావుకు కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ ఎడ్లబండిపై ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువెళ్లారు. అనంతరం ఆలయంలో ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి గ్రామంలో పండుగలు, జాతర ఉత్సవాలను మన సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. అనంతరం ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా బోనాలు ఎత్తుకున్న 300 మంది మహిళలకు కంబాల శ్రీనివాసరావు పట్టు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు







వైఎస్ఆర్సిపి కార్యకర్త కృష్ణారెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

- **బాధిత కుటుంబానికి వైఎస్ఆర్సిపి మండల నాయకులు 5వేలు ఆర్థికసాయం**
- **మృతుని కుటుంబానికి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా**

వి.ఆర్.పురం.(మనసులోమాట) ఆగస్టు25:

శ్రీరామగిరి గ్రామపంచాయతీ చొక్కానపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ కార్యకర్త కృష్ణారెడ్డి అనారోగ్యంతో కాకినాడ హాస్పటల్ వద్ద చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మరణించడం జరిగినది. వైఎస్ఆర్సిపి సీనియర్ కార్యకర్త కృష్ణారెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు అని వైయస్సార్సీపి మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు అన్నారు. మంగళవారం వైఎస్ఆర్సిపి మండల నాయకులు వారి ఇంటికి వెళ్లి భార్యా పిల్లలను పరామర్శించి ఆర్థికసాయంగా 5000 రూపాయలు బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా వి ఆర్ పురం మండలం వైఎస్ఆర్సిపి మండల నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ సీనియర్ కార్యకర్త కృష్ణారెడ్డి చనిపోవడం బాధాకరమని, పార్టీలో చురుకుగా పనిచేసే కార్యకర్తని కోల్పోయామని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలానే వారి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అండగా ఉంటుందని ఏ ఆపద వచ్చిన ఆదుకుంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికారి ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, ఐటీ వింగ్ అధ్యక్షులు ముత్యాల గౌతం ప్రభాకర్, మండల వైస్ ప్రెసిడెంట్ వడ్డాణపు రాజారావు, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు , మండల నాయకులు జొన్నాడ నాగేశ్వరరావు, సొందిచిరంజీవి, నాలారపు లక్ష్మణరావు, నాలారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయుధం.. అదే మా బలం.. సంచలన తెలుగు దిన పత్రిక

నిరుద్యోగ యువతకు బృహత్తర పథకం

- ప్రతి నిరుద్యోగి బయోడేటా వెబ్ సైట్ లో ఎక్కువ మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తా
- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (మనసులో మాట) ఆగస్టు 26:

స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గ డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సోషల్ మీడియా ప్రతినిధులతో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న నిరుద్యోగులను గుర్తించి వారి విద్యార్హతను బట్టి పూర్తి బయోడేటాను సేకరించి ప్రత్యేక వెబ్ సైట్ లో పొందుపరుస్తామని, తద్వారా ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి నోటిఫికేషన్ వారికి చేరేలా చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10,060 పోస్టుల జాబ్ క్యాలెండర్ నోటిఫికేషన్ తో పాటు రాష్ట్రంలో రాబోయే భారీ పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని అన్నారు. కాకినాడ గ్రీన్ ఎనర్జీ, నక్కపల్లి స్టీల్ ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్, భోగాపురం ఎయిర్ పోర్ట్ వంటి సంస్థల ద్వారా రాబోయే రోజుల్లో దాదాపు మూడు లక్షల ఉద్యోగాలు రానున్నాయని, వాటిలో అర్హతను బట్టి జగ్గంపేట యువతకు ప్రాధాన్యత కల్పించేలా కృషి చేస్తానని తెలిపారు.ఇవే కాకుండా ఉద్యోగం రాని వారికి స్వయం ఉపాధి అవకాశాలు కూడా వారి అర్హతను బట్టి కల్పించేలా ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు.గతంలో జరిగిన మెగా డీఎస్సీలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 450 మందికి ఉచిత శిక్షణ ఇస్తే 350 మంది క్వాలిఫై అయ్యారని, 150 మంది ఉత్తీర్ణులై 30 మందికి ఉద్యోగాలు వచ్చాయని, జగ్గంపేట నియోజకవర్గం నుండి 112 మంది టీచర్ పోస్టులు సాధించారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈసారి కూడా ఎక్కువ మంది నియోజకవర్గ యువత ఉద్యోగాలు సాధించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ తో రాష్ట్రంలో పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని, ఆ అవకాశాలను జగ్గంపేట యువత అందిపుచ్చుకునేలా చేయడమే తన లక్ష్యమని అన్నారు. ప్రతి నిరుద్యోగి ఉద్యోగం సాధించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్, కిర్లంపూడి ఎంపీడీవో హరికృష్ణ, గండేపల్లి ఎంపీడీవో హరికృష్ణ సత్య రెడ్డి,గోకవరం ఎంపీడీవో గోవిందు, నియోజకవర్గంలోని డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల ప్రాణాలకు భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి



- కాట్రావులపల్లిలో 12 మందికి 5,38,244 విలువైన చెక్కుల పంపిణీ
- ఇంటింటికి వెళ్లి పరామర్శించి చెక్కులు అందజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

జగ్గంపేట, (మనసులో మాట) ఆగస్టు 26:

జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో 12 మందికి 5,38,244 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు కావడంతో మంగళవారం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటికి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై 12 మంది ఇండ్లకు స్వయంగా వెళ్లి ప్రభుత్వం నుండి వచ్చిన చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకోలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు వరంగా మారాయని అన్నారు.ముఖ్యంగా జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పార్టీల భేదాలు లేకుండా అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకున్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పేరుకే పరిమితమైందని, కూటమి ప్రభుత్వం వచ్చాక పేదలకు వైద్యం అందని ద్రాక్షగా మారకుండా సీఎం సహాయనిధి ద్వారా నేరుగా లబ్ధి చేకూరుస్తున్నామని అన్నారు.ఈరోజు నుండి ఏ గ్రామంలో చెక్కుల పంపిణీ ఉన్నా ఆ గ్రామానికి స్వయంగా వెళ్లి బాధితులను పరామర్శించి చెక్కులు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి, పవన్ కళ్యాణ్ కి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రజల కష్టంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, అడబాల వెంకటేశ్వరరావు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



వైభవంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం

- పిల్లంక ఆలయానికి పూల మొక్కలు బహుకరణ

తాళ్లరేవు (మనసులో మాట), ఆగష్టు 25:

మండల పరిధిలోని పిల్లంక గ్రామంలో గౌతమి గోదావరి పుష్కర ఘాట్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ నిర్మాణ కర్త వేలూరి వెంకట కామేశ్వర శర్మ (కాశిబాబు) నేతృత్వంలో ఆలయ అర్చకులు కొండవీటి చందు, కొండవీటి సాయి స్వామివారి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. ఇటీవల వివాహం జరిగిన నూతన దంపతులు అప్పల శ్రీవత్స వెంకట సత్య సాయి పవన్ గణేష్ భాస్కర శర్మ, నాగ లలిత యజ్ఞేశ్వరిలచే స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి కళ్యాణం జరిపించారు. అనంతరం సంతాన గోపాల స్వామి పూజను భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ఆలయానికి వివిధ రకాల పూల మొక్కలను అందజేశారు. ఈ ఆలయంలో నూతన దంపతులు ఎవరు కళ్యాణం చేయించుకున్నా ఆలయ ధర్మకర్తచే నూతన దంపతులకు స్వామివారి శేష వస్త్ర బహుకరణ, కళ్యాణం చూడడానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కమిటీ వారు ఏర్పాటు చేస్తారని కాశి బాబు తెలిపారు. అలాగే నూతన దంపతులచే సంతాన గోపాల స్వామి పూజ కూడా చేయించడం జరుగుతుందన్నారు. నూతన దంపతులచే చేయించ బడిన కళ్యాణోత్సవానంతరం భక్తులకు స్వామివారి తలంబ్రాల బియ్యం, తీర్థ ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో అప్పల సూర్య కామేశ్వరరావు, మోదేకుర్తి లక్ష్మీ నాగరామ సోమయాజులు శర్మ, తోలేటి శ్రీనివాసరావు, సాగి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.



మురికి నీటితో ప్రయాణికులకు ప్రాణ సంకటం.. స్పందించిన అధికారులు

- మనసులో మాట కథనంతో సమస్యకు పరిష్కారం.. హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికులు

గోకవరం, (మనసులో మాట) ఆగస్టు 25 :

గోకవరం-రంపయర్రంపాలెం రహదారి పై మురుగునీరు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమస్యపై మనసులో మాట ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రహదారిపై రోజుల తరబడి నిలిచిన మురుగునీటిని తొలగించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో ప్రయాణికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గోకవరం మేజర్ పంచాయతీ పరిధిలోని గోకవరం-రంపయర్రంపాలెం రహదారిపై మురుగునీరు రోడ్డుపైకి చేరి నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులు, బాటసారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని మనసులో మాట వెలుగులోకి తీసుకువచ్చింది. వర్షాలు పడిన సమయంలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుండటంతో ప్రమాదాల ముప్పు ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు స్పందించి రహదారిపై నిలిచిన మురుగునీటిని తొలగించే చర్యలు చేపట్టారు. దీంతో రహదారిపై రాకపోకలు సులభతరమయ్యాయని ప్రయాణికులు తెలిపారు.

పత్రిక కథనానికి స్పందన

ప్రజా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి మార్గం చూపిన మనసులో మాటకు స్థానికులు, వాహనదారులు అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వాటి పరిష్కారం జరిగేలా పత్రికలు చేస్తున్న కృషికి ఇది నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే



సమస్యలపై అధికారులు ఇదే విధంగా తక్షణ స్పందన కనబరిస్తే మరిన్ని సమస్యలు పరిష్కారమవుతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు

గోదావరి పుష్కరాల సన్నద్ధతపై పుష్కర ఘాట్ల నిర్వహణ పనులు వేగవంతం చేయాలి.

- **జిల్లా జాయింట్ కలెక్టర్ వై ఖోమ్ నిధియాదేవి.**

అమలాపురం(మనసులో-మాట) ఆగస్టు25:



గోదావరి పుష్కరాల సన్నద్ధతపై పుష్కర ఘాట్ల నిర్వహణ పనులు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియా దేవి తెలిపారు.

మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి జూమ్ మీటింగ్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో గోదావరి పుష్కరాల ఘాట్ల అభివృద్ధి, ఆధ్యాత్మిక దేవాలయాల నిర్వహణ, పర్యాటకం, మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

జూమ్ మీటింగ్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలు 2027 అఖండ గోదావరి పరివాహక ప్రాంతాలైన వాడపల్లి ,అంతర్వేది, కోటిపల్లి, అప్పనపల్లి, కుండలేశ్వరం గోదావరి తీరంలో ఆధ్యాత్మికత, దైవ భక్తి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని గోదావరి విశిష్టత పెంపొందించే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు.

గోదావరి పుష్కర ఘాట్ల నిర్వహణ పనులపై దృష్టి సారించి శాఖల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు.

పోలీస్, దేవాదాయ, పర్యాటకం ఇరిగేషన్,పంచాయతీ శాఖల సమన్వయంతో నిర్దిష్టమైన ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆమె తెలిపారు.

గోదావరి పుష్కరాల సమయంలో భక్తులు రద్దీ నియంత్రణ పై దృష్టి సారించి, బస్సులు రాకపోకలు విషయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అధికారులు డివిజన్ మండల స్థాయి అధికారులు రెవెన్యూ, దేవాదాయ, ఇరిగేషన్ పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంచరామ క్షేత్రంలో కలెక్టర్ సతీమణి ప్రత్యేక పూజలు



సామర్లకోట (మనసులో మాట) ఆగస్టు 25;

సామర్లకోట పంచరామ భీమేశ్వర స్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ సతీమణి దివ్య ప్రసాద్ మంగళవారం సామర్లకోట పంచరామ క్షేత్రాన్ని దర్శించారు. ఈవో బల్ల నీలకంఠం ఆధ్వర్యంలో అధికారులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలోని శివలింగానికి దివ్య ప్రసాద్ జలాభిషేకం నిర్వహించారు. బాల త్రిపుర సుందర సమేత భీమేశ్వర స్వామిని దర్శించి పూజలు చేశారు. అర్చకులు రాంబాబు శర్మ వెంకన్న శర్మ రాజగోపాల్ శర్మ సోమేశ్వర శర్మ వినయ్ శర్మ తదితర పండితులు కలెక్టర్ సతీమణి దివ్య ప్రసాద్ కు వేద ఆశీస్సులు అందించగా, ఈ ఓ నీలకంఠం శేష వస్త్రాలను ప్రసాదాన్ని అందించారు. దేవాదాయ శాఖ ప్రతినిధులు వీరభద్రరావు, మనోజ్, బిక్కిన నాని, సూపర్డెంట్ ఈశ్వరరావు, అన్నదానం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

జగ్గంపేట తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

జగ్గంపేట (మనసులో మాట) ఆగస్టు25:



మంగళవారం జగ్గంపేట మండల తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లోని విభాగాలను జేసి క్షుణ్ణంగా పరిశీలించారు.కార్యాలయాల రికార్డు రూమ్, సిబ్బంది హాజరు పట్టికలను జేసీ తనిఖీ చేసి వివరాలు ఆరా చేశారు. ప్రధానంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చిన అర్జీల పరిష్కార పురోగతిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండలంలోని ఆయా గ్రామాల వీఆర్వోలు, సర్వేర్లతో సమీక్ష నిర్వహించారు. మీ సేవ డాష్ బోర్డులోని వివరాలు ఆధారంగా రీ సర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు, 22ఏ, మ్యూటేషన్ భూ సమస్యలపై అందిన దరఖాస్తులకు తిసుకున్న చర్యలను ఈ సందర్భంగా జేసీ సమీక్షించారు.ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ..ప్రజలకు సకాలంలో రెవెన్యూ సేవలు అందేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అందిస్తున్న సుపరిపాలనను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. ఇందుకు అధికారులు ఎల్లాపుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రధానంగా పీజీఆర్ఎస్, 22ఏ, రీ సర్వేలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జేసీ అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అంశాల పట్ల ప్రతివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూ పరిపాలన ముఖ్య కమిషనర్లు.. భూ పరిపాలనా అంశాలపై సమీక్షిస్తున్నారని ఆ దిశగా ఆశించిన పురోగతిని కనబరచాలన్నారు. అనంతరం కార్యాలయం పరిసరాలను, రికార్డు రూమ్ లను ఆయన పరిశీలించి కార్యాలయ ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అధికారులకు, సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో జేసీ వెంట తహసిల్దార్ జేవీఆర్.రమేష్, డిప్యూటీ తహశీల్దార్, రీ సర్వే తహసీల్దార్లు, అధికారులు ఇతర కార్యాలయ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

నీట్ పీజీ పరీక్ష నిర్వహణ కు పటిష్ట ఏర్పాట్లు

- **జిల్లాలో 5 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ**
- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 25:



జాతీయ స్థాయిలో ఈ నెల 30న జరగనున్న నీట్ పీజీ (జాతీయ అర్హత) పరీక్షను కాకినాడ జిల్లాలో అత్యంత ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నీట్ పీజీ జాతీయ అర్హత పరీక్ష నిర్వహణపై న్యూఢిల్లీ కర్తవ్యం 1 నుంచి భారత ప్రభుత్వం ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి.తిప్పే నాయక్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి హాజరయ్యారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే నీట్ పీజీ జాతీయ అర్హత పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 30వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు ఈ పరీక్ష జరగనుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ, గట్టి పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

గత రెండేళ్లుగా నిరంతర సేవ.. 500 మందికి అన్నదానం

- **డొక్కా సీతమ్మ క్యాంటీన్ లక్ష్యం ఆకలి తో ఉన్నవారికి అన్నం పెట్టడం**
- **జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.**

జగ్గంపేట (మనసులో మాట) ఆగష్టు 25:



పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా..
ప్రతి మంగళవారం అన్నదానం

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట టౌన్‌లోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో గత రెండు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గారి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పేదలు, నిరుపేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈరోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మందికి ఉచితంగా భోజనం అందించారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని పేదలకు స్వయంగా భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సేవలో భాగంగా ఆకలితో ఉన్న వారికి అన్నం అందించడం ఎంతో గొప్ప సేవ అని, ఎలాంటి ప్రచారం ఆశించకుండా గత రెండు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో 500 మందికి భోజనం అందించడం అభినందనీయమని అన్నారు.పవన్ కళ్యాణ్ గారి సేవా సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తూ.. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా డొక్కా సీతమ్మ కాంటీన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో సూరంపాలెం బాలు,మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, పులి ప్రసాద్,టాటా శ్రీను, యర్రా సాయి, గండికోట శ్రీను పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయం.. అదే మా ఐశ్వర్యం.. కంచరలన తెలుగు దిన పత్రిక

కాకినాడలో ఘనంగా 'నశా ముక్త్ భారత్' బైక్ ర్యాలీ





- **డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ఈగల్ టీమ్**
- **బ్రహ్మకుమారీస్ పిలుపు**

కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25

సమాజంలో చాపకింద నీరులా విస్తరిస్తున్న మత్తు పదార్థాల నుంచి యువతను రక్షించి, వ్యసన రహిత భారత్‌ను నిర్మించే దిశగా డ్రగ్స్ మహమ్మద్ కేవలం వ్యక్తిగత లేదా సామాజిక సమస్య మాత్రమే కాదని అది దేశ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశమని ఈగల్ విభాగ సీఏ జి వెంకటేశ్వర్లు, ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు పిలుపునిచ్చారు.కాకినాడలో భారీ అవగాహన కార్యక్రమం బ్రహ్మకుమారీస్ సంస్థ, ఈగల్ టీమ్ సంయుక్త ఆధ్వర్యంలో 'నశా ముక్త్ భారత్ అభియాన్', 'మిషన్ స్పందన్'లో భాగంగా మంగళవారం 150కి పైగా బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ర్యాలీ కార్యక్రమం సర్పవరం జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కుళాయి చెరువు జంక్షన్ మీదుగా వివేకానంద పార్క్ వరకు సాగింది. దేశాన్ని వ్యసనాల బారి నుంచి కాపాడాలనే సందేశంతో పాటు, భారత మాత వేషధారణ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా యువత అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈగల్ సిఐ జి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ యువశక్తి సరైన మార్గంలో నడిచినప్పుడే ప్రగతి సాధ్యమని అన్నారు.గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే '1972' టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలి. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతారు. మాదకద్రవ్యాల కేసుల్లో పట్టుబడితే కఠిన శిక్షలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. క్రిమినల్ రికార్డు నమోదైతే యువత విద్యా, ఉద్యోగ అవకాశాలు కోల్పోయి భవిష్యత్తు నాశనమవుతుందని స్పష్టం చేశారు.వ్యసనాలకు బానిసలైన వారి సమాచారాన్ని ఈగల్ టీమ్‌కు అందిస్తే, వారికి కౌన్సిలింగ్ మరియు బ్రహ్మకుమారీస్ ద్వారా ధ్యానం (మెడిటేషన్) నేర్పించి మానసిక ప్రశాంతత చేకూరుస్తారు.ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగ ద్రవ్యాల నిర్మూలన కఠిన చర్యలు తీసుకుంటున్నాయని దేశాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అన్నారు.

ఈ పోరాటం కేవలం వ్యసనపరుల కోసమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి దేశాభివృద్ధికి, భావితరాల భద్రతకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుర్రి పద్మశ్రీ, రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు, ట్రస్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కళ్యాణచక్రవర్తి, బ్రహ్మకుమారీస్ ఇన్‌చార్జ్ రజనీ దీదీ, ఈగల్ టీమ్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం అందరితో వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించారు.

ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు



- **రెండు విడతలుగా శిక్షణా కార్యక్రమం**
- **అంగన్వాడీల బోధనా సామర్థ్యాల మెరుగుదలకు జ్ఞానజ్యోతి తోడ్పాటు**

కాజులూరు, మనసులో మాట, ఆగస్టు 25

తాళ్లరేవు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించిన జ్ఞానజ్యోతి రెండో విడత శిక్షణా తరగతులు మంగళవారం ముగిశాయి. గొల్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్. లక్ష్మి ఆధ్వర్యంలో రెండు విడతలుగా నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఆగస్టు 22, 24, 25 తేదీల్లో మూడు రోజులపాటు జరిగిన రెండో విడత శిక్షణలో అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరింత సమర్థవంతంగా బోధన అందించేందుకు అవసరమైన పద్ధతులు, విద్యా కార్యకలాపాలపై శిక్షణ ఇచ్చారు. జ్ఞానజ్యోతి శిక్షణ ద్వారా అంగన్వాడీ కార్యకర్తల బోధనా సామర్థ్యాలు మెరుగుపడి, చిన్నారుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు దోహదపడుతుందని తాళ్లరేవు సీడీపీఓ వై. శ్రీదేవి తెలిపారు. చిన్నారుల వయస్సు, అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధనా పద్ధతులను అనుసరించడం, ఆసక్తికరమైన విద్యా కార్యకలాపాల ద్వారా పిల్లల్లో నేర్చుకునే ఉత్సాహాన్ని పెంపొందించడం వంటి అంశాలపై శిక్షణలో దృష్టి సారించినట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణలో నేర్చుకున్న అంశాలను కేంద్రాల్లో ఆచరణలో పెట్టడం ద్వారా చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీలు ఎన్. వెంకటలక్ష్మి, పి. కనకరత్నం, కె. సత్యనారాయణ, కె. రవికుమార్, మండల విద్యాధికారి డేవిడ్, గొల్లపాలెం హైస్కూల్ హెచ్ఎం సుశీలమణి, గొల్లపాలెం, కాజులూరు, కోలంక సెక్టర్ లీడర్లు వరలక్ష్మి, హనుమావతి, అన్నవరం, మాత శేష్, సలాది లక్ష్మి, నందికోళ్ల నాగమణి, వై. వరలక్ష్మి, రాయుడు సుజాత, పొలుగుమాటి నాగమణి, అరుణ, పద్మావతి, కళ్యాణి, లక్ష్మీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

నన్నయలో క్రీడా పోటీలు ప్రారంభించిన వీసీ ప్రసన్న శ్రీ



రాజానగరం (మనసులో మాట) ఆగష్టు 25

ఈనెల 29వ తేదీన నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ మైదానంలో మెన్ క్రికెట్ పోటీలను వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ ప్రారంభించారు. టాస్ వేసి బ్యాటింగ్ చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యార్థులందరూ క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో పోటీలు నిర్వహిస్తున్నామని అందరూ ఉత్సాహంగా దీనిలో పాల్గొనాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. క్రికెట్ వాలీబాల్ త్రో బాల్ వంటి పోటీలు ఈనెల 28వ తేదీ వరకు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు

దివ్యాంగుల పాఠశాలలో ఆలయన్స్ క్లబ్ అల్పాహార వితరణ



కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25

కాకినాడ ఆలయన్స్ వివేకానంద క్లబ్ ఆధ్వర్యంలో మహర్షి బులుసు సాంబమూర్తి దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం (టిఫిన్స్) పంపిణీ చేశారు. స్థానిక సూర్యారావుపేట శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన్ అర్చకులు రవీంద్ర భట్ సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వేదాశీర్వచనాలు అందించిన అర్చకులు రవీంద్ర భట్‌ను క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. అనంతరం రవీంద్ర భట్ కుటుంబ సమేతంగా విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారికి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ కె. సతీష్, క్లబ్ ట్రెజరర్ పద్మారామ్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కొమ్మన తాతారావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు



ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి



- **యూటీఎఫ్ డిమాండ్**

కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25

యూటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద యూటీఎఫ్ కాకినాడ పీ సీ ఈ జె 9యూ అధ్యక్షుడు సీ హెచ్ సూరిబాబు ఆధ్వర్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని కోరుతూ నిరసన ప్రదర్శన చేయడం జరిగింది.ఈ నిరసన ప్రదర్శన ను ఉద్దేశించి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి రవి చక్రవర్తి మాట్లాడుతూ ఇటీవల ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా నిర్వహించడానికి విడుదల చేసిన స్పెషల్ టెట్ ను ఉపాధ్యాయులకు ఎటువంటి మినహాయింపులు లేకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(1) కి సవరణ చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.యూటీఎఫ్ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి వి నగేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న స్పెషల్ టెట్ నందు అర్హత మార్కులు 60 గా ఉండాలని , ఏ సబ్జెక్ట్ బోధించే ఉపాధ్యాయులకు ఆ సబ్జెక్ట్ లోనే టెట్ పరీక్ష నిర్వహించాలని, టెట్ పరీక్షలు ఆఫ్లైన్ లో నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన ప్రదర్శన అనంతరం కలెక్టర్ కి మెమోరెండం ఇవ్వడం జరిగింది.

ఈ నిరసన కార్యక్రమంలో యూటీఎఫ్ కాకినాడ జిల్లా సహాధ్యక్షురాలు బి నాగమణి, సహాధ్యక్షుడు ఎన్ గోవిందరాజులు, కోశాధికారి పి వి ఎన్ గణేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు కె పెద్దిరాజు, ఆర్ జయప్రకాష్, సీ హెచ్ ఆశీర్వాదం, జీ సతీష్, వి సోనీ తదితరులు పాల్గొన్నారు

మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించుకుందాం.

- **ఎస్సై టి రామకృష్ణ**

కోటనందూరు (మనసులో మాట) ఆగష్టు 25

మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించుకుందామని ఎస్సై టి రామకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు మైక్ అనౌన్స్మెంట్ ద్వారా వివరించారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం,అల్లిపూడి, కే కొట్టాం, పి కొట్టాం, కేవీ మల్లవరం, కే ఓ అగ్రహారం గ్రామాల్లో కోటనందూరు పోలీసులు మాదకద్రవ్యాల వినియోగంపై మరియు దాని వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో యువత చెడు వ్యసనాలకు బానిసలు అయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు. మండల వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నియంత్రణ కొరకు ప్రత్యేక యంత్రాంగం పనిచేస్తుందన్నారు

ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసు నిందితుడు సాదిక్‌ను కఠినంగా శిక్షించాలి

- **కలెక్టర్‌ను కలిసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**

కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25



సంచలనం సృష్టించిన పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌ను కలిశారు. నూకరాజు మనవడు రిలయన్స్ కార్తికేయ రెడ్డితో కలిసి కలెక్టరేట్‌కు వెళ్లిన ఎంపీ, బాధిత బాలుడికి భద్రత కల్పించాలని, వారి కుటుంబ ఆస్తులను పరిరక్షించాలని మరియు సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతూ వినతిపత్రం జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ నిందితుడిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు సాదిక్ వేధింపులే కారణమని, కెనడా నుంచి తెచ్చిన విషపూరిత పౌడర్‌ను ప్రోటీన్ షేక్స్‌లో కలిపి హత్యలకు పాల్పడ్డాడని ఆరోపించారు. తల్లి సౌజన్య రాసిన లేఖలో సాదిక్ పెట్టిన శారీరక, మానసిక వేధింపులు, 24 గంటల ఫోన్ ట్రాకింగ్, మతమార్పిడి ఒత్తిడుల వివరాలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఇంట్లో దేవుడి ఫొటోలు తొలగించి ఖురాన్ చదవాలని, నమాజ్ చేయాలని బెదిరించాడని వివరించారు.

పిల్లలను అడ్డం పెట్టుకుని తల్లులను టార్గెట్ చేస్తూ పక్కా ప్రణాళికతో సాగించిన కుట్ర ఇదని ఆయన విమర్శించారు.

నూకరాజు కుటుంబానికి చెందిన పూర్తి ఆస్తులు బాలుడు కార్తికేయ రెడ్డికే దక్కేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు ఎంపీ తెలిపారు. అలాగే, సాదిక్ వద్ద కోచింగ్ తీసుకున్న మిగతా పిల్లల పరిస్థితిపై విచారణ జరిపి వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించి నిందితుడికి ఉరిశిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. నిందితుడి తరపున ఎవరూ వాదించవద్దని బార్ అసోసియేషన్‌కు విజ్ఞప్తి చేశారు.

అనంతరం బాలుడు కార్తికేయ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తన కుటుంబానికి జరిగిన ఘోరాన్ని వివరించి కన్నీటిపర్యంతమయ్యాడు.

తాను మూడో తరగతిలో రైఫిల్ షూటింగ్ నేర్చుకుంటున్న సమయంలో సాదిక్ కోచ్‌గా పరిచయమై తమ కుటుంబంలోకి ప్రవేశించాడని తెలిపాడు.తన తల్లి సౌజన్యను ప్రతిరోజూ చిత్రహింసలకు గురిచేసేవాడని, తండ్రికి ప్రొటీన్ షేక్‌లో కెమికల్ కలిపి ఇచ్చి కిరాతకంగా చంపేశాడని ఆరోపించాడు.

ఈ విషయాలు బయటకు చెబితే ఉగ్రవాదులకు అమ్మేస్తానని బెదిరించేవాడని, కుటుంబాన్ని నాశనం చేసి తనను అనాథను చేశాడని, ప్రస్తుతం బయటకు రావాలంటేనే తీవ్ర భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు

కార్యకర్తల సంక్షేమానికి తెదేపా ప్రాధాన్యం

- **మంత్రి వాసంశెట్టి సుభాష్**

రామచంద్రపురం (మనసులో మాట) ఆగష్టు 25



తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.

ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును మంత్రి సుభాష్ అందజేశారు. రామచంద్రపురం మండలం కందులపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వినకోటి స్టాలిన్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ నేపథ్యంలో టీడీపీ సభ్యత్వం ద్వారా లభించే ప్రమాద బీమా కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కును స్టాలిన్ భార్య అనూషకు మంగళవారం మంత్రి సుభాష్ తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలను ఆదుకునేందుకు పార్టీ రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తోందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

కార్యకర్త కష్టాల్లో ఉంటే పార్టీ కుటుంబంలా అండగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. కోటి మందికి పైగా సభ్యులతో బలమైన కుటుంబంగా ఉన్న తెలుగుదేశం పార్టీ, కార్యకర్తలకు కష్టకాలంలో భరోసాగా నిలుస్తోందన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రమాద బీమా కార్యక్రమాన్ని అమలు చేయడం అభినందనీయమన్నారు.ప్రమాద బీమా ద్వారా స్టాలిన్ కుటుంబానికి కొంతమేర ఆర్థిక భరోసా లభిస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. కార్యకర్తల సంక్షేమం, వారి కుటుంబాల భద్రత కోసం టీడీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, టీడీపీ మహిళా నాయకురాలు వయిట్ల గజలక్ష్మి, పలివెల ప్రకాష్ తదితరులుపాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఐ బ్యాంకు ఆధ్వర్యంలో జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు

కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25

ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరుకు జరిగే జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలను పురస్కరించుకుని "లకంసాని విరీస్ మానస్ రెడ్ క్రాస్ ఐ బ్యాంకు" యొక్క నేత్రదాన అవగాహన గోడ పత్రికను కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.లావణ్య కుమారి రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామా రావు లు ఈరోజు విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎస్ .లావణ్య కుమారి మాట్లాడుతూ మరణానంతరం మనం చేసే నేత్ర దానం ఇద్దరు అంధులకు ద్రుష్టి ని ఇస్తుందని కాబట్టి నేత్రదానం గురించి ప్రజలలో మరింత అవగాహన కల్పించడమే తమ ఉద్దేశం అని కావున ప్రజలు నేత్ర దాన ప్రతిజ్ఞకు ముందుకు రావాలని తెలియ చేసారు. రెడ్ క్రాస్ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేసారు .పై డి రామా రావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ ద్వారా ఇప్పుడు 8 కేంద్రాలలో నేత్ర సేకరణ చేస్తున్నామని భవిష్యత్తులో అన్ని జిల్లాలలో నేత్ర సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలియచేసారు .ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏ డి రమణమ్మ, ఐ బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



ఏ పి ఎస్ పి లో పని చేయుటకు

- ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థానిక అర్హులైన
- అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం
- కమాండెంట్ పి. సత్తిబాబు

రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగష్టు 25

రాజమహేంద్రవరంలోని 4వ (ఐఆర్) బెటాలియన్, ఏ పి ఎస్ పి లో వివిధ అవుట్సోర్సింగ్ పోస్టుల భర్తీకి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థానిక అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు 4వ (ఐఆర్) బెటాలియన్, ఏ పి ఎస్ పి కమాండెంట్ పి. సత్తిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి. రికార్డు అసిస్టెంట్ 1 పోస్టు,ఆఫీస్ సబార్డినేట్ 1 పోస్టు, స్వీపర్ 9 పోస్టులు, స్కావెంజర్ 3 పోస్టులు, కుక్ 14 పోస్టులు, ధోబీ 5 పోస్టులు,బార్బర్ 4 పోస్టులుమొత్తం 37 పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు.పూర్తి నోటిఫికేషన్, దరఖాస్తు నమూనా తదితర వివరాలు eastgodavari.ap.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎంపిక విధానం, రిజర్వేషన్లు, విద్యార్హతలు, వయోపరిమితి, ఇతర అర్హతలు, నిబంధనల కోసం అభ్యర్థులు పూర్తి నోటిఫికేషన్‌ను పరిశీలించాలని సూచించారు. అభ్యర్థులు ఈ నెల 27 ఉదయం 10 గంటల నుంచి సెప్టెంబర్ 5 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. పూర్తిగా నింపిన దరఖాస్తులను కమాండెంట్, 4వ (ఐఆర్) బెటాలియన్, ఏ పి ఎస్ పి , ఏ వి అప్పారావు రోడ్డు, లాలాచెరువు, రాజమహేంద్రవరం 533106 చిరునామాకు ప్రత్యక్షంగా లేదా పోస్టు ద్వారా సమర్పించాలని కమాండెంట్ తెలిపారు

కోటనందూరులో మస్జిద్ ఏ రసూల్ నూతన మసీదు ప్రారంభం



కోటనందూరు (మనసులో మాట)ఆగస్టు 25

కాకినాడ జిల్లా కోటనందూరులో మసీద్ ఏ రసూల్ నూతన మసీదు ప్రారంభించారు. సుమారు 35 లక్షల రూపాయలతో నిర్మించిన ఈ మసీదు ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు అనంతరము మంగళవారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనాబ్ మహమ్మద్ రఫీ, జనాభా ఎస్కే అల్తాఫ్ విచ్చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉత్తమ సమాజ నిర్మాణం సర్వమత సమ్మేళనం హిందూ ముస్లిం క్రిస్టియన్ ఐక్యతతోనే సమ సమాజ స్థాపన కొనసాగుతుందని అన్నారు. మస్జిద్ ఏ రసూల్ ప్రెసిడెంట్ షేక్ మీరాబాయి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కుల మతాలకు అతీతంగా ఐక్యతతోనే ఉంటామని తెలియజేస్తూ, మిత్రులకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నజీర్ అహ్మద్ ఖాన్, షేక్ యాకుబ్, అబ్దుల్ సత్తార్, మహమ్మద్ రిజ్వాన్, ఖురేషి ద్దాయి, స్థానిక మసీదు పెద్దలు దర్గా మదీనా, బడా హుస్సేన్, షేక్ ఇసాక్ మరియు కోటనందూరు గ్రామ పెద్దలు అమల కంటి కొండలరావు, వెలగా గంగాధర రంగనాయకులు, డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, కొరుప్రోలు రఘు, బోడపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

సాదిక్ ఖాన్ కేసులో వైసీపీకి సంబంధం లేదు

- తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుంకర విద్యాసాగర్

కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25



కాకినాడలో ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు కారణమైన నిందితుడు సాదిక్ ఖాన్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు సుంకర విద్యాసాగర్ మంగళవారం స్పష్టం చేశారు. కాకినాడ వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ
సాదిక్ ఖాన్‌ను బహిరంగంగా ఉరితీయాలినిందితుడు సాదిక్ ఖాన్ వల్ల ఒక నిండు కుటుంబం బలైపోయి, చిన్నారి అనాథగా మిగిలిపోవడం అత్యంత బాధాకరమని విద్యాసాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. మత మార్పిడి పేరుతో వేధింపులకు పాల్పడి, ఆస్తులు లాక్కునే వారిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. బాధితురాలు రాసిన లేఖలోని అంశాలపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, సాదిక్ ఖాన్‌తో పాటు సహకరించిన వారందరికీ కఠిన శిక్ష పడేలా చూడాలని, అవసరమైతే బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు.శవాలపై కుల, మత రాజకీయాలు సరికాదు
నగరంలో ఏ ఘటన జరిగినా వైసీపీకి, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి ఆపాదించడం దుర్మార్గమని విద్యాసాగర్ మండిపడ్డారు. ప్రోటోకాల్ ప్రకారం గతంలో ప్రజాప్రతినిధులుగా వివిధ ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఫోటోలను పట్టుకుని, కేవలం సోషల్ మీడియా వ్యూస్, డబ్బుల కోసం తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాదిక్ తమ పార్టీ సభ్యుడు కాదని, అతనితో ఎటువంటి సంబంధాలు లేవని తేల్చిచెప్పారు. శాదిక్ తో పాటు మరో తొమ్మిది మంది టెర్రరిస్ట్ ముట్టాలు కాకినాడ రాజమండ్రిలో 15 కుటుంబాలను వేధించాయని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఆరోపణపై పోలీసులు లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించి నిజాలు వెలుగు తీయాలని పేర్కొన్నారు. ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి హయాంలో కాకినాడ ఎంతో అభివృద్ధి చెందిందని, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా పేద, మైనార్టీ ప్రజలకు అండగా నిలిచారని, ఇలాంటి చిల్లర రాజకీయాలతో ఆయన ప్రతిష్టను దెబ్బతీయలేరని స్పష్టం చేశారు.
ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు ఆపకపోతే సంబంధిత సోషల్ మీడియా ఛానళ్లు, వ్యక్తులపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం
వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ బషీరుద్దీన్ మాట్లాడుతూ సాదిక్‌తో పాటు ఉగ్రవాదులు ఉన్నారని, 15 కుటుంబాలను వేధించారని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి చేస్తున్న ఆరోపణలపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు.కాకినాడ నగరంలో హిందూ ముస్లింలు ఎంతో సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తున్నారని, ఇక్కడ ఉగ్రవాదులు ఉన్నారంటూ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని ఖండించారు. కాకినాడ శాంతిభద్రతలకు మారుపేరని, రాజకీయ మైలేజీ కోసం మైనార్టీలపై, వైఎస్సార్‌సీపీపై బురదజల్లే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు. అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ కేసులో పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, ఎవరు తప్పు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. అలాగే సోషల్ మీడియా వేదికగా నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు ఎండి ఆస్కర్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కరీం బాషా, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అలీషా, జిల్లా అధ్యక్షుడు ఎండి బాషా, మాజీ పక్ష్ బోర్డు చైర్మన్ రెహమాన్ ఖాన్, జిల్లా సెక్రెటరీ మహమ్మద్ కరీం, అజ్జు తదితరులు పాల్గొన్నారు

ఎస్ అగ్రహారంలో "జనతా వారధి" కార్యక్రమం



రౌతులపూడి(మనసులో మాట)ఆగష్టు25:

మండలంలోని ఎస్ అగ్రహారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు లవుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు చిలుకూరు రాంకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలను అర్జీల రూపంలో ప్రజల నుండి తీసుకున్నారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ కు గ్రామస్తులు లారీలు అధికంగా తిరగడం ప్రధాన సమస్యగా మారిందని దీనిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. రామ్ కుమార్ మాట్లాడుతూ మీ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు.

బిజెపిలోకి భారీ చేరికలు

భారతీయ జనతా పార్టీలోకి రామ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు అల్లురాజుబాబు సమక్షంలో సుమారు 30 మంది చేరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు లవుడు శ్రీను కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరు రాంకుమార్ చేసే సేవా కార్యక్రమాలు చూసి ఆకర్షితులై పార్టీలకు చేరామని అటువంటి నాయకుడితో పని చేయడం మా అదృష్టమని ఎస్ అగ్రహారం గ్రామ ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువమోర్చా అధ్యక్షుడు చిట్రా పాపారావు, భారతీయ జనతా పార్టీ నాయకులు గజ్జన్న దొర, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయుధం.. అదే మా బలం.. సంచలన తెలుగు దిన పత్రిక

ఇళ్ల తొలగింపు రగడ తగదు..

- **ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆరోపణలపై ఎమ్మెల్యే వేగుళ్ళ కౌంటర్...**
- **ప్రశాంతంగా ఉన్న మండపేటలో అల్లర్లు సృష్టించాలని చూస్తే ఊరుకోం...**
- **పెద్దకాలువ వద్ద 10 ఎకరాలు ఉన్నట్లు చూపిస్తే 6.80 ఎకరాలు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తా...**

మండపేట (మనసులో మాట) ఆగష్టు 25



మండపేట పట్టణంలోని పెద్దకాలువ వంతెన వద్ద ఇళ్ల తొలగింపు అంశంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనపై చేసిన ఆరోపణలను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దకాలువ వంతెన వద్ద ఆక్రమణల తొలగింపు ప్రక్రియను మున్సిపల్ అధికారులు న్యాయస్థానం ఇచ్చే అనుమతితోనే చేపట్టారని స్పష్టం చేశారు. బాధితులకు ముందస్తుగానే ప్రత్యామ్నాయ వసతి సదుపాయాలు చూపించారని పేర్కొన్నారు. నాలుగు నెలల క్రితం పెద్దకాలువ వంతెన ప్రాంతానికి చెందిన 14 కుటుంబాల వారు తనను కలసి మున్సిపల్ అధికారులు తమకు నోటీసులు ఇచ్చి ఇళ్లు ఖాళీ చేయమంటున్నారని, తమకు నివసించడానికి వేరే ఆధారం లేదని చెప్పరన్నారు. వారందరికీ టిడ్కో అపార్ట్‌మెంట్లలో నివాసాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. కేవలం సాంకేతిక మ్యాపింగ్ లోపాలు వల్ల ఇద్దరికి మాత్రమే ఇళ్లు కేటాయించలేదని తెలిసిందని చెప్పి ఆ ఇద్దరితో పాటు అర్హులైన బాధితులు ఎంతమంది ఉన్నా వారందరికీ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పటంతో వారంతా అక్కడి నుండి వెళ్లిపోయారన్నారు. అనంతరం నివాసాలను ఖాళీ చేయడానికి సిద్ధపడిన బాధితులను వైసీపీ నాయకుడు పిల్లి శ్రీనివాస్ అడ్డుకుని దగ్గరుండి వారిని రెచ్చగొట్టేందుకు చేసిన కుట్రల వీడియోలను చూపించారు. వెళ్ళిపోవడానికి సిద్ధపడిన వాళ్ళని ఎక్కడికీ వెళ్ళొద్దు ఇక్కడే ఉండండి తాము తోట త్రిమూర్తులు తో సహా కనీసం 100 మంది ఇక్కడే ఉంటాం .. ఏమి వచ్చినా తమదే బాధ్యత అని చెప్పటం వైసీపీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఇళ్ళు తొలగించటానికి ఉదయం 5 గంటలకు వెళ్తే అర్ధరాత్రి వెళ్లారు అంటున్నారని అంటే మీరు అర్ధరాత్రి 2 గంటలకు వచ్చి అక్కడ పడుకున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తుంటే, అసూయతో ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి శాంతిభద్రతల సమస్యలు తీసుకురావాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న కుట్రలలో భాగంగానే మండపేటలో కూడా ఆందోళనలు సృష్టించాలని వైసీపీ నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ఉద్రిక్తతలు పెంచాలని చూసినప్పటికీ, మున్సిపల్ పోలీస్ శాఖ అధికారులు ఎంతో సంయమనంతో వ్యవహరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరిస్థితిని చక్కదిద్దారని కొనియాడారు. పెద్దకాలువ వంతెన వద్ద తనకు 10 ఎకరాల స్థలం ఉందని, లేఅవుట్ కోసం దారి లేక ఇళ్లను కూల్చివేస్తున్నారనే ఆరోపణలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఆ 10 ఎకరాలు ఎక్కడ ఉన్నాయో చూపిస్తే, అందులోని 6 ఎకరాల 80 సెంట్ల భూమిని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడానికి సిద్ధమని సవాల్ విసిరారు. లేదా తాను తప్పు మాట్లాడాను అని చెప్పి పత్రికా ముఖంగా బహిరంగంగా చెప్పాలన్నారు. ఆ ఆస్తి తాను సంపాదించింది కాదని, తాతల కాలం నుంచి వారసత్వంగా సంక్రమించిందని తెలిపారు. అది కూడా తన ఒక్కరి సొంతం కాదని ఫరం ఆస్తి అని అన్నారు. 1931లో నిర్మించిన సీతారామాంజనేయ రైస్ మిల్లు 15 ఏళ్ల క్రితమే మూతపడిందని పేర్కొన్నారు. రోడ్డు దారి లేకపోతే ఇన్నేళ్లు రైస్ మిల్లులో ధాన్యం, బియ్యం బస్తాలు ఎలా రవాణా చేశారని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే అయ్యే నాటికి ఉన్న ఆస్తులు, తోట ఎమ్మెల్యే అయ్యే నాటికి ఉన్న ఆస్తులు, ఇప్పటి ఇద్దరి ఆస్తుల వివరాలు న్యాయమూర్తి, న్యాయవాది లేదా ఆడిటర్ సమక్షంలో ఎక్కడైనా చూపించడానికి సిద్ధం అని తోట త్రిమూర్తులకు సవాల్ చేశారు. తమ కుటుంబం వారసత్వంగా వస్తున్న ఆస్తులు అమ్ముకుని రాజకీయం చేస్తుంటే, తోట కోట్లు కోట్లు దోచుకుంటూ ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్లు ఫరం భూమి 3 యకరాల 20 సెంట్లు కు మద్యలో రెండు కాలువలు ఉన్నాయని అలాంటప్పుడు ఏరకంగా రైస్ మిల్లు కు దారి చేసుకుంటామో చెప్పాలన్నారు. ఇలాంటివన్నీ బహుశా తోట త్రిమూర్తులు రామచంద్రపురంలో చేసి ఉండవచ్చునని అందుకనే అక్కడి ప్రజలు ఆయన్ని తన్ని తరిమేసారన్నారు. మండపేట వైసీపీ ఇన్ చార్జ్ గా ఉన్న సమయంలో ఓం సిటీ 23 ఎకరాలు ఏ రకంగా గుంజుకున్నారో ఆ విషయాలన్ని జనం ఎవరూ మర్చిపోలేదన్నారు. 2 నుంచి 3 కోట్లు చేసే పొలాన్ని కోటి 10 లక్షలకి బలవంతంగా బెదిరించి రిజిస్ట్రేషన్ చేయించుకుని, వాళ్లకి డబ్బులు కూడా ఇవ్వకుండా ఆ స్థలాన్ని గజం 22 వేలకి అమ్ముకుని ఎకరం మీద 4 కోట్ల రూపాయలు సంపాదించారని తోట త్రిమూర్తులపై తీవ్ర ఆరోపణలు చేశారు. గుమ్మిలేరులో తాత, తండ్రి నుంచి తనకు సంక్రమించిన సుమారు 6 ఎకరాల ఆస్తిని మాత్రమే తాను 2024 ఎన్నికల ఖర్చుల కోసం రియల్ ఎస్టేట్‌గా మార్చినట్లు స్పష్టం చేశారు. ప్రతీ ఎన్నికల సమయంలో తన ఆస్తులనే అమ్ముకుంటూ రాజకీయం చేస్తున్నానని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తోట మాత్రం వైజాగ్ నుంచి నెల్లూరు, చిత్తూరు వరకు, అలాగే హైదరాబాద్, కర్ణాటక లో వేల కోట్ల ఆస్తులు సంపాదించారన్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేశారని అంటున్నారని కూటమి ప్రభుత్వం వచ్చాక తన అనుచరులు ఏ ఆస్తిని కబ్జా చేశారో నిరూపించాలని సవాల్ చేశారు. అంతకముందు కబ్జాలు చేసిఉంటే గతంలో ఉన్నది వైసీపీనే కదా అప్పుడు ఆ ఆస్తులను ఎందుకు స్వాధీనం చేసుకోలేదని, లేదా అందులో ఏమైనా వాటాలు తీసుకున్నారా అని నిలదీశారు. నోరుంది కదా అని వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని, రాజకీయాల్లో ఉన్నది ఉన్నట్లుగానే మాట్లాడాలని ఈ సందర్భంగా హెచ్చరిక జారీ చేశారు. మండపేట పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేకనే ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇకనైనా అభివృద్ధికి అడ్డుపడకుండా మారాలని హెచ్చరించారు. వైసీపీ నాయకుల బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని, మండపేట నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వేగుళ్ళ జోగేశ్వరరావు స్పష్టం చేశారు. అనంతరం పెద్దకాలువ వంతెన వద్ద ఉన్నతన సొంత ఆస్తిని, దానికి ఉన్న దారిని స్వయంగా మీడియా ప్రతినిధులకు తీసుకెళ్లి చూపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, రాష్ట్ర టిఎన్ టియుసి అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, అమలాపురం పార్లమెంట్ టీడీపీ వాణిజ్యవిభాగం అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మాజీ కౌన్సిలర్ కాశిన కాశీవిశ్వనాధం, జన సేన నాయకులు మామిడాల మనోకృష్ణ, బిజెపి నాయకులు మద్దుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ కి ఎంఓయు ప్రకారం జీతాలు చెల్లించాలి

- **క్యాజువల్ లీవులు అమలు చేయాలి**
- **సంబంధిత అధికారులు కాంట్రాక్టు సంస్థను ఆదేశించాలి**
- **సిఐటియు అనుబంధ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ డిమాండ్**

కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 25



కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి రంగరాయ వైద్య కళాశాలల్లో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ఎంఓయూ ప్రకారం జీతాలు చెల్లించాలని క్యాజువల్ లీవులు అమలు చేయాలని అందుకు తగిన విధంగా సంబంధిత అధికారులు శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యాన్ని ఆదేశించాలని సిఐటియు అనుబంధ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ డిమాండ్ చేసింది. మంగళవారం మధ్యాహ్నం కచేరి పేట సిఐటియు కార్యాలయంలో యూనియన్ సమావేశం లంకే ధర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ మాట్లాడుతూ శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ జిజిహెచ్ ఆర్ ఎం సి లలో 2025 జూన్ 1 నుండి సేవలు ప్రారంభించినప్పటికీ సెక్యూరిటీ గార్డ్స్ కి నెలకు కేవలం 12,099 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు.గత చాలాకాలంగా అమలవుతున్న క్యాజువల్ సెలవులను ఈ కాంట్రాక్ట్ వచ్చిన తర్వాత రద్దు చేశారని తెలిపారు.సెక్యూరిటీ గార్డ్స్ బ్యాంకు రుణాల కొరకు పేస్లిప్ అడుగుతున్నా యాజమాన్యం తిరస్కరించడం జరుగుతుందన్నారు. ప్రిన్సిపల్ ఎంప్లాయ్ గా ఉన్న జిజిహెచ్ అధికారులు కార్మికుల శ్రేయస్సు పట్ల శ్రద్ధ వహించి ఎంఓయూ ప్రకారం కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ జీతాలు చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ అక్రమంగా విధులకు దూరం చేయబడిన సెక్యూరిటీ గార్డ్స్ ను విధుల్లోకి తీసుకోవడం పట్ల జిల్లా కలెక్టర్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ సమస్యల పరిష్కారానికి సిఐటియు ఆధ్వర్యంలో దశలవారీగా జరిగే ఉద్యమం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నగర నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు కాదా భాగ్యలక్ష్మి, చెక్క ధర్మారావు, శేరు దుర్గ, బాలరాజు, ఏ శ్రీనివాస్, షఫీ ఖాన్, భాస్కరరావు, రోజా, ఆదినారాయణ, కుమారి తదితరులు పాల్గొన్నారు

మనసులోమాట KANCHARLA


"వెల్ఫేర్" దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(మొదటిపేజీ తరువాయి)

సేకరించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ సంస్థలో ప్రధానంగా నకిలీ రియల్ ఎస్టేట్ పథకాలు ప్లాట్ల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లోని మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేసి నిండా ముంచేసినట్లు ఈడీ గుర్తించింది. విశాఖపట్నంలో 'సొంత ఇల్లు హౌస్ ప్లాట్' ఇస్తామంటూ ఆకర్షణీయమైన మోసపూరిత పథకాలను ప్రవేశపెట్టి అమాయక పెట్టుబడిదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు నుస్పష్టం అయింది. పొంజీ/చిట్ ఫండ్ తరహా మోసానికి పాల్పడి, డబ్బులు రెట్టింపు చేస్తామనే ఆశ కల్పించి, కొన్ని పథకాల ద్వారా డిపాజిట్ చేసిన డబ్బును కొద్ది రోజుల్లోనే రెట్టింపు చేస్తామని పెట్టుబడిదారులను నమ్మించారు. ఈడీ దర్యాప్తు ప్రకారం, వీరు పాత పెట్టుబడిదారులకు మెచ్యూరిటీ సొమ్మును చెల్లించడానికి కొత్తగా చేరిన ఇన్వెస్టర్ల నుండి వసూలు చేసిన నిధులను ఉపయోగించారు. వెల్ఫేర్ గ్రూపు ద్వారా సేకరించిన ప్రజల సొమ్మును రియల్ ఎస్టేట్ ల్యాండ్ లావాదేవీలకు ఉపయోగించకుండా, సంస్థ డైరెక్టర్లు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు లగ్జరీ వస్తువుల కొనుగోలుకు మళ్లించినట్లు నిర్ధారణ అయింది. నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజల నుండి అనధికారికంగా సేకరించిన డిపాజిట్ల వివరాలను దాచిపెట్టేందుకు సంస్థ యొక్క ఆర్థిక నివేదికలు మరియు అకౌంట్ బుక్స్‌ను తారుమారు చేసినట్లు తెలుస్తోంది. భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా అసలు విలువను తొక్కిపెట్టి, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టేలా అక్రమ లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో వేలాది మంది నుండి వందల కోట్లు వసూలు చేసిన తర్వాత, వీరు ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయాలను (బ్రాంచ్‌లను) రాత్రికి రాత్రే మూసివేసి బోర్డు తిప్పేశారు. దీంతో పెట్టుబడిదారులకు అటు ప్లాట్లు రాక, ఇటు డబ్బులు తిరిగి దొరక్క రోడ్డున పడ్డారు. ఈ అక్రమాలపై ఒడిశా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగి విజయ ప్రసాద్ నివాసాలపై దాడులు నిర్వహించింది. ఈ సోదాలలో భాగంగా రూ. 1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లను సీజ్ చేయడంతో పాటు సంస్థకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. వెల్ఫేర్ గ్రూప్ సంస్థకు సంబంధించిన ఆర్థిక అక్రమ లావాదేవీలు మరియు రియల్ ఎస్టేట్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చట్టపరంగా కఠినమైన దర్యాప్తు చర్యలను చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఆగస్టు 2026 లో ఈడీ అధికారిక ప్రకటన విడుదల చేస్తూ .. తమ సోదాల్లో అక్రమ లావాదేవీలకు సంబంధించిన రూ. 1.01 కోట్ల విలువైన పక్కా నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. వెల్ఫేర్ నిధుల మళ్మింపు ద్వారా కొనుగోలు చేసినట్లు భావిస్తున్న 6 హైఎండ్ లగ్జరీ కార్లను ఈడీ సీజ్ చేసింది. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును దాచేందుకు మరియు ఇతర లావాదేవీల కోసం ఉపయోగించిన సంస్థ మరియు దాని డైరెక్టర్లకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను ఈడీ తక్షణమే స్తంభింపజేసింది. దీనివల్ల నిధులు మరికొన్ని చోట్లకు చేతులు మారకుండా అడ్డుకట్ట వేసింది. నిందితుల ఆస్తులు, మనీ ట్రయిల్ గుర్తింపు, ఒడిశా క్రైమ్ బ్రాంచ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ లోతైన దర్యాప్తు చేస్తోంది. రూ. 2,000 కోట్లకు పైగా వసూలు చేసిన డిపాజిట్లు ఏ విధంగా మళ్లించబడ్డాయి అనే మనీ ట్రయిల్ (ఆర్థిక మూలాలు) ను తెలుసుకోవడానికి స్వాధీనం చేసుకున్న కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు మరియు హార్డ్ డిస్క్‌లను ఈడీ క్షుణ్ణంగా విశ్లేషిస్తోంది. బాధిత పెట్టుబడిదారులకు న్యాయం చేసేలా, అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను ముందస్తుగా అటాచ్ చేసేందుకు ఈడీ తదుపరి చట్ట పరమైన ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, పలు ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థల ద్వారా నమోదైన కోర్టు కేసులు మరియు వాటి ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జార్ఖండ్‌లోని సీబీఐ ఆర్థిక నేరాల విభాగం మరియు అవినీతి నిరోధక శాఖ సెప్టెంబర్ 13, 2017న వెల్ఫేర్ సంస్థపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ప్రజల నుండి డిపాజిట్లు వసూలు చేసి మోసం చేయడం నమ్మకద్రోహం వంటి చట్టవిరుద్ధ చర్యలపై ఈ కేసు నడుస్తోంది. జార్ఖండ్‌లోని కోడెర్మా బ్రాంచ్‌లో పెట్టుబడిదారుల నుండి భారీగా వసూలు చేసిన నిధులను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టారనే ఆరోపణలపై సీబీఐ ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్లు మరియు విచారణ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఒడిశాలో సుమారు రూ. 2 కోట్లకు పైగా నగదు డిపాజిట్లను వసూలు చేసి, బోర్డు తిప్పేసిన కేసులో ఒడిశా క్రైమ్ బ్రాంచ్ పోలీసులు మళ్ల విజయ ప్రసాద్‌ను సెప్టెంబర్ 2021లో విశాఖపట్నంలో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఒడిశాకు తరలించారు. ఈ కేసు ఒడిశా డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణ చట్టం, 2011 మరియు ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధ) చట్టం, 1978 కింద నమోదైంది. ఒడిశాలోని ప్రత్యేక కోర్టులో ఈ కేసు విచారణ దశలో ఉంది. జార్ఖండ్ సీఐడీ మరియు లోకల్ పోలీస్ కేసులు జార్ఖండ్‌లోని చైబాసా వంటి పలు ప్రాంతాల్లో స్థానిక బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జార్ఖండ్ సీఐడీ మరియు స్థానిక పోలీసులు కంపెనీ డైరెక్టర్లపై ఐపీసీ సెక్షన్లు 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం), 120 బి (క్రిమినల్ ప్లాన్) కింద కేసులు నమోదు చేశారు. ఎన్‌సిఎల్‌టి మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ విచారణ జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు కోల్‌కతా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ సంస్థపై కంపెనీల చట్టం కింద ప్రత్యేక విచారణ జరిపింది. ఈ సంస్థ అక్రమాలకు పాల్పడిందని తేలడంతో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో కూడా దీనికి సంబంధించిన కార్పొరేట్ మరియు దివాలా ప్రక్రియల లీగల్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసు (2026)పైనున్న సీబీఐ, ఒడిశా మరియు జార్ఖండ్ కేసులను ప్రాతిపదికగా తీసుకుని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఒక సమగ్ర లీగల్ కేసును నమోదు చేసింది. ఆగస్టు 2026 లో జరిపిన సోదాల అనంతరం ఈ కేసు పరిధి మరింత విస్తరించింది. నిందితులపై కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లైంట్ (చార్జ్‌షీట్) దాఖలు చేసేందుకు మరియు సేకరించిన రూ. 2,000 కోట్ల నిధుల మళ్మింపుపై లీగల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చేందుకు ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఈ సంస్థపై ఐదుకు పైగా రాష్ట్రాల్లో క్రిమినల్, సివిల్ మరియు మనీలాండరింగ్ కోణాల్లో వివిధ కోర్టుల్లో సమాంతరంగా విచారణలు నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా వెల్ఫేర్ బాధితులు సరస్వతి వేసిన కేసు, ఆంధ్రప్రదేశ్‌లో గుడివాడలో నమోదు చేసిన కేసుతో పాటు వివిధ ప్రాంతాల్లో బాధితులు నమోదు చేసిన కేసులు కూడా కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా తనకు ఏమీ పట్టనట్లు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వెల్ఫేర్ ఎమ్డీ మళ్ల విజయ ప్రసాద్, ఆ సంస్థ డైరెక్టర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుపై బాధితులు అగ్రహోదాగ్రులు అవుతున్నారు.




మనసులో మాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

చిత్తూరు | అన్నమయ్య | అనంతపురం
కర్నూలు | కడప | నెల్లూరు

బుధవారం 26 ఆగస్టు 2026 పేజీలు 16



మల్ల విజయ ప్రసాద్

"వెల్ఫేర్" దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(విశాఖపట్నం - మనసులో మాట) :

మల్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ గ్రూప్ సంస్థలపై గతంలో కొన్ని ఆర్థిక లావాదేవీలకు చెందిన అక్రమాల ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆగస్టు 2026 లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విశాఖపట్నం, హైదరాబాద్‌లలోని ఆయన నివాసాలు, కార్యాలయాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మల్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డబ్లుబిఇపిఎల్) సంస్థలో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. చట్ట పరమైన నిబంధనలను ఉల్లంఘించి ప్రజల నుండి రూ. 2,000 కోట్ల కంటే ఎక్కువ డిపాజిట్లను

..మిగతా 16లో

మల్ల విజయ ప్రసాద్ విశాఖపట్నం రాజకీయాల్లో గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త మరియు సినిమా నిర్మాత. మల్ల విజయ ప్రసాద్ తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రారంభించారు. 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ తరపున విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, టీడీపీ అభ్యర్థి గణబాబు (పి.జి.వి.ఆర్. నాయుడు) చేతిలో ఓటమి పాలయ్యారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఎపిఇడబ్లూఐడిసి) చైర్మన్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 సెప్టెంబర్‌లో ఆయనను విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త (ఇన్‌ఛార్జ్)గా పార్టీ నియమించింది. ఆయన రాజకీయ ప్రస్థానం అలా సాగుతుండగా వేరొక వైపు ఆయన 'వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్' వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. రియల్ ఎస్టేట్, రవాణా రంగాల్లో వ్యాపారాలు నిర్వహించారు. ఆయన సినీ రంగంలో నిర్మాతగా మారి 'వెల్ఫేర్ క్రియేషన్స్' బ్యానర్‌పై కొన్ని తెలుగు సినిమాలను నిర్మించారు. విశాఖపట్నంలో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కాలేజీలను స్థాపించారు. 1999లో విశాఖపట్నం కేంద్రంగా ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంటుగా సాదాసీదా జీవితం కొనసాగించిన విజయ ప్రసాద్ కోట్ల రూపాయలకు అధిపతిగా, సినిమా నిర్మాతగా, ఎమ్మెల్యేగా ఎదిగే తీరు అబ్బురపరుస్తోంది. అది తెలుసుకునే ముందు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది



పులివెందుల ప్రజానీకానికి తాగునీరు ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ముత్తుకూరు ఆగష్టు 25 (మనసులో మాట):

గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండి కనీసం పులివెందుల ప్రజలకి గుక్కెడు మంచినీళ్లు కూడా ఇవ్వ లేదని నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పులివెందుల ప్రజల దాహార్తిని తీర్చేందుకై తాగునీటిని ఇవ్వడం జరిగిందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జనసేన సర్వేపల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన

..మిగతా 02లో

జెన్ జీ యువత ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తా



మనసులోమాట KANCHARLA నిజమే మా ఊపిరి.. అదే మా ఐశ్వర్యం.. సంచలన తెలుగు దిన పత్రిక

హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహనకు ఎల్ఈడీ ప్రచార రథం ప్రారంభం

రాయచోటి ఆగస్టు 25 మనసులో మాట :



హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ ప్రచార వాహనాన్ని డీఎల్ఏటీఓ డా. ఎల్. రాధిక, డీసీహెచ్ఎస్ డా. లక్ష్మీ ప్రసాద్ సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ, వ్యాధిపై ఉన్న అపోహల తొలగింపు, హెచ్ఐవీ పరీక్షల ప్రాధాన్యత, చికిత్స విధానం, ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎల్ఈడీ వాహనం ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు.హెచ్ఐవీ వ్యాప్తికి సంబంధించిన అపోహలను తొలగించడంతో పాటు, హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి సామాజికంగా, మానసికంగా అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.దిశ క్లస్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవీని ముందుగానే గుర్తించి, వైద్యుల సూచనల మేరకు ఏఆర్టీ చికిత్సను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చని తెలిపారు. పీసీఎస్ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. చెన్నారెడ్డి మాట్లాడుతూ ఎల్ఈడీ ప్రచార వాహనం ద్వారా హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ, 959599 లక్ష్యాలు, హెచ్ఐవీ పరీక్షలు, ఏఆర్టీ చికిత్స, సురక్షిత ప్రవర్తన, అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లువెల్లడించారు.ఈ కార్యక్రమంలో దిశ క్లస్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి. ఆనంద్ కుమార్, పీసీఎస్ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ టి. స్వాతి, పీసీఎస్ఎస్ సిబ్బంది, ఏరియా హాస్పిటల్, ఐసీటీసీ సిబ్బంది, జనచేతన ప్రాజెక్ట్ మేనేజర్, ఎల్‌డబ్ల్యూఎస్ ఆరోగ్య కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పులివెందుల ప్రజానీకానికి తాగునీరు ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



ముత్తుకూరు ఆగష్టు 25 (మనసులో మాట):

గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండి కనీసం పులివెందుల ప్రజలకి గుక్కెడు మంచినీళ్లు కూడా ఇవ్వ లేదని నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పులివెందుల ప్రజల దాహార్తిని తీర్చేందుకై తాగునీటిని ఇవ్వడం జరిగిందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయ కర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జనసేన సర్వేపల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులకు తాగునీటిని కూడా అందించిన దాఖలాలు లేవని ఆయన తెలిపారు. నీరు ఇవ్వకపోగా కోట్ల రూపాయల నిధులు జలధార మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం కేటాయించిన వాటిని వినియోగించుకోకుండా కాలయాపన చేసినటువంటి దుస్థితి గత ప్రభుత్వంలో జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అమరజీవి పొట్టి శ్రీరాములు జలధార పేరుతో స్వచ్ఛమైన తాగునీరు పులివెందు ల ప్రజలకి 280 కోట్ల రూపాయల అంచనాల నిధులతో ఏడు మండలాలు ఐదు లక్షల 50 వేల మంది ప్రజానీకానికి దాహార్తిని తీర్చడం కోసం శ్రీకారం చుట్టి 96% పనిని పూర్తి చేయడం జరిగిందన్నారు. 2024 సంవత్సరానికి జలధార మిషన్ కి కేటాయించిన సమయం అయిపోయిన నిధులు పుష్కలంగా ఉండి ఉపయోగంలో లేకపోవడం జరిగిందన్నారు. అయితే రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించిన వెంటనే పవన్ కళ్యాణ్ జలధార మిషన్ నాలుగు సంవత్సరాల పాటు కొనసాగాలని కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావడం పులివెందులలో ఆగిపోయిన మెగా వాటర్ మిషన్ శ్రీ పొట్టి శ్రీరాములు జలధర ద్వారా 280 కోట్ల రూపాయలతో పూర్తి చేయడం కోసం శ్రీకారం చుట్టి పూర్తి స్థాయిలో పనిని కొనసాగించడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ పులివెందుల విషయంలో కులం చూడలేదు, ప్రాంతం చూడలేదు, మన ఎమ్మెల్యే ఉండాడా లేదా అనేటువంటి విషయాన్ని కూడా చూడకుండా ప్రజలకి మంచి జరుగుతుంది వారి దాహార్తిని తీర్చాలనేటువంటి ఆలోచనతో పూర్తి చేయడం జరిగిందన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రజలందరూ కూడా ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి ఆలోచించాలి ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి ఐదు సంవత్సరాలు అధికారపక్షంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా ఉండి మళ్ళీ కూటమి ప్రభుత్వం గెలిచిన తర్వాత ఎమ్మెల్యేగా కూడా గెలిచినటువంటి పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి ఎందుకు పులివెందుల ప్రజలకు తాగునీరు అందించలేదు. అదేవిధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో రెండు మండలాలకి తాగునీరు అందించేటువంటి వాటర్ ప్లాంట్ మూత వేసి కనీసం తాగునీరు కూడా అందించకుండా తొమ్మిది కోట్ల రూపాయలు ప్రజల సొమ్ము తుప్పు పట్టి పోతుంటే పట్టించుకోని వైసిపి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆయన సొంత మండలం అని చెప్పుకునే పొదలకూరు మండలంలో కూడా ఐదు రూపాయలకి 20 లీటర్ల మంచి నీళ్లు ఇచ్చే వాటర్ ప్లాంట్ మరియు ట్యాంకర్లు ఇవన్నీ కూడా ఉంటే కనీసం ఆ వాటర్ ప్లాంట్ ను కూడా గత ఐదు సంవత్సరాలు మూత ఏసి ట్యాంకర్లన్నీ కూడా తుప్పు పట్టి పోయే విధంగా చేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వానికి ప్రజలకు మంచి చేసే ఆలోచన లేదు ప్రజలు ముఖి కూటమి ప్రభుత్వం మంచి చేస్తుంటే ఓర్వలేనటువంటి పరిస్థితి వీటన్నిటిని కూడా దృష్టిలో పెట్టుకొని రాబోయే స్థానిక ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు గ్రామపంచాయతీలలో కూటమి నాయకులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడతారని మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, వెంకటాచల మండలం నాయకులు సందూరి శ్రీహరి, పొట్లూరు సుబ్రహ్మణ్యం, మనుబోలు మండల నాయకులు శివరాత్రి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో పాలిచ్చే ఆవు మృతి



తొట్టంబేడు, ఆగష్టు 25 (మనసులో మాట) :

తొట్టంబేడు మండలం చోడవరం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొర్రా మల్లమ్మకు చెందిన ఆవులు పంట పొలాల్లో మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ ఆవును పాము కాటేసింది. దీంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.80 వేల వరకు ఉంటుందని బాధిత కుటుంబం తెలిపింది. పాలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న కుటుంబానికి ఈ ఆవే ప్రధాన ఆధారంగా ఉండటంతో, ఆవు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.కుటుంబ పోషణకు ఆధారంగా ఉన్న ఆవును కోల్పోవడంతో తాము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయామని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది.ప్రభుత్వం స్పందించి తగిన ఆర్థిక సహాయం అందించాలని వారు కోరుతున్నారు.

కాంట్రాక్టు వైద్య సిబ్బంది దశలవారీ నిరసన



ముదిగుబ్బ, ఆగస్టు 25: (మనసులో మాట):

కాంట్రాక్టు మెడికల్, పారా మెడికల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఏపీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా శాంతియుత నిరసనలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ముదిగుబ్బ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో రాష్ట్రం జేఏసీ నాయకుల సూచనల మేరకు వైద్య సిబ్బంది నిరసన తెలిపారు. ఆగస్టు 24 నుంచి 27 వరకు విధులకు హాజరవుతూనే నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆగస్టు 28, 29 తేదీల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఆన్‌లైన్ విధుల బహిష్కరణ 3వరకు పెన్‌డౌన్, 5 వరకు అత్యావసర సేవలు మినహా విధులు బహిష్కరణ నిరసన కార్యక్రమంలో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 6న ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద, 7న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోతే సెప్టెంబర్ 8 నుంచి జేఏసీ నిర్ణయం మేరకు విధుల బహిష్కరణకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముదిగుబ్బ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి మరియు వైద్య సిబ్బంది మద్దతునిస్తు నిరసన వ్యక్తం చేసారు..

మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయం.. అదే మా బర్మలయం.. సంచలన తెలుగు దిన పత్రిక

స్టాంప్ పేపర్లు లేక ప్రజల అవస్థలు

శ్రీకాళహస్తి, ఆగష్టు 25 (మనసులో మాట): శ్రీకాళహస్తి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు స్టాంప్ పేపర్ల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా రూ.10, రూ.20, రూ.50, రూ.100 విలువైన స్టాంప్ పేపర్లు అందుబాటులో లేకపోవడంతో వివిధ ప్రభుత్వ, న్యాయపరమైన పనుల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి పన్ను పేరుమార్పు, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పనులు, విద్యుత్ మీటర్ పేరుమార్పు, కొత్త విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తులు, కోర్టుల్లో నకళ్లు పొందడం తదితర అవసరాలకు స్టాంప్ పేపర్లు తప్పనిసరిగా ఉండటంతో ప్రజలు పనులు పూర్తి చేసుకోలేక పోతున్నారు. స్టాంప్ పేపర్ల కోసం పలుచోట్ల తిరగాల్సి వస్తోందని, అయినప్పటికీ లభించకపోవడంతో సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వివిధ పనుల కోసం కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలకు స్టాంప్ పేపర్ల కొరత మరింత ఇబ్బందికరంగా మారింది. ముఖ్యంగా



అత్యవసరంగా రిజిస్ట్రేషన్లు, విద్యుత్ సంబంధిత పనులు, కోర్టు వ్యవహారాలు పూర్తి చేసుకోవాల్సిన వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అన్ని విలువల స్టాంప్ పేపర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు. స్టాంప్ పేపర్ల కొరతను తక్షణమే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పలమనేరు రేంజ్‌లో డ్రోన్ ద్వారా 6,000 విత్తన బంతుల వెదజల్లే కార్యక్రమం



పలమనేరు 25 (మనసులో మాట): అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పలమనేరు రేంజ్, కలువపల్లి సెక్షన్ పరిధిలో వినూత్న రీతిలో డ్రోన్ సహాయంతో విత్తనపు బంతుల వెదజల్లే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వాచ్ టవర్, లోతువంక ప్రాంతం (కంపార్ట్‌మెంట్ నెం. 295, మోర్డానా రిజర్వ్ ఫారెస్ట్, ఎం.కోటూరు బీట్) నల్లగట్టు ప్రాంతం (కంపార్ట్‌మెంట్ నెం. 304, టేకు మంద రిజర్వ్ ఫారెస్ట్, టేకు మంద బీట్) లలో సుమారు 6000 విత్తనపు బంతులనుడ్రోన్ ద్వారా వెదజల్లారు.ఈ సందర్భంగా అధికారులుమాట్లాడుతూ.అడవుల పునరుద్ధరణ,పచ్చదనం పెంపుదల జీవవైవిధ్య పరిరక్షణలో భాగంగా, వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ వల్ల మనుషులు చేరుకోలేని కష్టతరమైన ప్రాంతాల్లో కూడా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తనాలు వెదజల్లడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంప్లా నాయక్, సెక్షన్, బీట్ అధికారులు రమేష్, సుకుమార్, యుగంధర్, శ్రీలక్ష్మి,అటవీ శాఖ సిబ్బంది, కాలపల్లి హై స్కూల్ విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేట్ల వద్ద ఫ్లైఓవర్లు నిర్మించాలి



ముదిగుబ్బ, ఆగస్టు 25: (మనసులో మాట)

ముదిగుబ్బ-కదిరి మార్గంలోని 42వ రైల్వే గేట్‌తో పాటు ముదిగుబ్బ-పుట్టపర్తి ఆర్‌అండ్‌బీ రహదారిలోని రైల్వే గేట్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించి, ప్రజలకు రాకపోకల ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ నేషనల్ హైవే అధికారులకు నాయకులు వినతిపత్రం అందజేశారు. నేషనల్ హైవే రీజినల్ ఆఫీసర్ కేశక్రాంత్ సింగ్‌ను కలిసి వినతిపత్రం అందించిన నాయకులు, రైల్వే గేట్ల వద్ద తరచూ వాహనాలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో రైల్వే గేట్లు మూసివేయడంతో ప్రయాణికులు, గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఆయా ప్రాంతాల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని నేషనల్ హైవే అధికారులను కోరారు. మండల ప్రజలు, గ్రామస్తుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి భాషను రమేష్ బాబు, వేలూరు సూర్యనారాయణ, పసుపులేటి వెంకటేష్, శివకుమార్, దేసునారాయణ, నాగభూషణ, లక్ష్మీనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరుడ్ని దర్శించుకున్న ఎస్వీబీసీ చైర్మన్ శ్రీధర్ వర్మ



- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో మర్యాదపూర్వక భేటీ..!

శ్రీకాళహస్తి, ఆగస్టు 25 (మనసులో మాట) : శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానెల్ (ఎస్వీబీసీ) నూతన చైర్మన్‌గా నియమితులైన శ్రీధర్ వర్మ మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. స్వామివారి, అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక దర్శనం చేసుకున్న అనంతరం ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అభినందనలు తెలిపారు.అంతకుముందు శ్రీధర్ వర్మ ఉరందూరు గ్రామంలోని మాజీ మంత్రి, స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్మృతి వనాన్ని సందర్శించారు. అక్కడ ఆయన సమాధి వద్ద నివాళులర్పించి, చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అందించిన సేవలను, ఆయనతో ఉన్న అనుబంధాన్ని శ్రీధర్ వర్మ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తాను ఈ స్థాయికి ఎదగడంలో స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అందించిన సహకారం, ప్రోత్సాహం మరువలేనిదని పేర్కొన్నారు. అనంతరం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూలబొకే అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎస్వీబీసీ చైర్మన్‌గా ఆధ్యాత్మిక రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు. భక్తులకు ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత చేరువ చేయడంలో ఎస్వీబీసీ కీలక పాత్ర పోషించాలని, శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో ఛానెల్ మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శ్రీశైలం విషాద ఘటనపై మంత్రి సత్యకుమార్ యాదవ్ దిగ్భ్రాంతి

బత్తలపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట) శ్రీశైలంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు మృతి చెందిన విషాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఘటనపై సమాచారం అందిన వెంటనే నంద్యాల జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. మృతదేహాల తరలింపు, అధికారిక లాంఛనాలు, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలను ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. “ప్రతి ఒక్కరి జీవితం ఎంతో విలువైనది. జీవితంలో ఎలాంటి సమస్య ఎదురైనా దానికి పరిష్కారం ఉంటుంది. సమస్యలను మనసులోనే దాచుకోకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవాలి. కష్టకాలంలో ఒంటరిగా బాధపడకుండా ఇతరుల సహాయం తీసుకోవాలి. ఆవేశంలో జీవితాన్ని ముగించుకునేలా తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దు” అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఆయం.. అదే మా ఐశ్వర్యం.. కంచరలను తెలుగు దిన పత్రిక

అంగన్వాడి పిల్లల్లో సమగ్ర అభివృద్ధిని పెంపొందించాలి. సిడిపిఓ



పలమనేరు ఆగస్టు 25(మనసులో మాట):

అంగన్వాడి పిల్లల్లో సమగ్ర అభివృద్ధిని పెంపొందించాలని సిడిపిఓ ఉమారాణి పిలుపునిచ్చారు. పలమనేరు జూనియర్ కళాశాల ఆవరణలో అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారంతో ముగింపు కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ ఉమారాణి హాజరైనట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.సిడిపిఓ ఉమారాణి శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు... 6రోజులు పాటు నిర్వహించిన జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులలో నేర్చుకున్న అంశాలను ప్రతి అంగన్వాడి వర్కర్ ఆయా సెంటర్లలో తప్పనిసరిగాఅమలుపరచడానికి ప్రయత్నించాలన్నారు. అలా చేయడం వలన పిల్లల్లో జ్ఞానోదయంతో పాటు సమగ్ర అభివృద్ధి పెంపొందించడానికి అవకాశం ఉందన్నారు. ఇటువంటి విలువైన అంశాలను గుర్తుపెట్టుకుని పిల్లలకు గర్భవతులు బాలింతలకు అవగాహన కల్పించాలని కోరారు.నవ చేతన, ఆధార్ శీలా ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు.ఈ ట్రైనింగ్ లో పిల్లలలో జరిగే 03 సంవత్సం నుండి 36 సంవత్సరం పిల్లలలో జరిగే సమగ్ర అభివృద్ధి, మెదడు అభివృద్ధి గురించి, మదర్ ఐడియా కార్డ్స్ గురించి,ఎఫ్ ఎల్ ఎన్ గురించి,ఇంగ్లీష్ ని పరిచయం చేయడం గురించి, ఫ్రీస్కూల్ నమోదు శాతాన్ని ఎలా పెంచుకోవాలి. అనే విషయాలు పైన క్లుప్తంగా అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. సూపర్వైజర్ నజ్మా మాట్లాడుతూ... అంగన్వాడి వర్కర్లకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంత ఎక్కువ తీసుకుంటే అంత మంచిదని వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు తెలుగు, భాషతోపాటు ఇంగ్లీష్ పదాలను కూడా ఎక్కువ నేర్పించాల్సి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అంగన్వాడి కార్యకర్తల్లో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం చిన్నారుల ఆరోగ్యం పోషణ పై అవగాహన పెంచడం. అంగన్వాడీ ద్వారా చిన్నారులు, గర్భవతులు బాలింతలు అందించే సేవలు గురించి అవగాహన కల్పించడం. ఆరోగ్యకరమైన బాల్యం బంగారు భవిష్యత్ అనే నినాదంతో ప్రతి అంగన్వాడి కార్యకర్త జ్ఞానం, సేవ భావం, బాధ్యతగా పనిచేస్తే మంచి ఫలితాలు, స్థానికులు పట్ల మంచి విశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివరించే అంశాలను అంగన్వాడి కార్యకర్తలు క్షుణ్ణముగా జ్ఞానోదయం చేసుకొని అంగన్వాడి కేంద్రాల్లో అమలు పరిచే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు లీలారాణి,వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు,సుజాత,డిఆర్పీలు నాగరాజు, త్రిలోక్ చందు, సతీష్, సువర్ణాచారి, కుబేర్ నాయుడు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

28న కొండపేటలో శ్రీ బలరామ పూర్ణిమ మహోత్సవం

చెన్నూరు , మనసులో మాట, ఆగస్టు ,25:



చెన్నూరు మండలం కొండపేట రామాలయం వేదికగా ఈనెల 28వ తేదీ శుక్రవారం శ్రీ బలరామ పూర్ణిమ నిర్వహించడానికి కొండపేట శ్రీకృష్ణ మందిరం ఇస్కాన్ నిర్వాహకులు ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ బలరామ పూర్ణిమ నిర్వహిస్తున్నారు, సాయంత్రం 4: 40 నిమిషాలకు ఇస్కాన్ భక్తులచే నగర సంకీర్తన సాయంత్రం6:00 గంటలకు శ్రీ శ్రీ కృష్ణ బలరాముల దివ్య దర్శనం, హరే నామ సంకీర్తన, సాయంత్రం6:50 నిమిషాలకు మహా శంఖాభిషేకం, మహా పుష్పాభిషేకం, మహా హారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహిస్తారు, రాత్రి7:20 నిమిషాలకు నాటక ప్రదర్శన భగవద్గీత ప్రవచనం ఏర్పాటు చేశారు, సాయంత్రం6:20 నిమిషముల నుండి మహా అన్న ప్రసాద వితరణ 7వేలు మంది భక్తులకు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి చెన్నూరు కాజీపేట మైదుకూరు కడప కమలాపురం ప్రొద్దుటూరు ప్రాంతాల నుంచి ఇస్కాన్ భక్తులు భారీగా తరలివస్తున్నారు, ఈ కార్యక్రమాన్ని చెన్నూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొండపేట ఇస్కాన్ కమిటీ నిర్వాహకులు కోరుతున్నారు,

విశ్రాంత ఉద్యోగుల సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా వి.గురురాజారావు



పలమనేరు ఆగస్టు 25(మనసులో మాట) :

ఈనెల 23వ తేదీ ఏలూరులో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికల్లో చిత్తూరు జిల్లాకు చెందిన గురు రాజారావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా నన్ను ఎంపిక చేయడానికీ నాకు సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సభ్యులం దరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి అనేది ఒక హోదా కాదని నాకు అప్పచెప్పిన భాధ్యతగా భావించి రాష్ట్ర సంఘం వారు నిర్దేశించిన కార్యక్రమాలను నిర్వహించుటకు మీ అందరి సహకారం వుండాలని కోరుకుంటూ రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులకు, సంఘ సభ్యులకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

చిత్తూరు మాజీ కార్పొరేటర్ వసంత కుమార్ మృతికి నివాళులు



పలమనేరు ఆగస్టు 25(మనసులో మాట) :

చిత్తూరు మాజీ కార్పొరేటర్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వసంత కుమార్ మృతికి పలమనేరు టీడీపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. పలమనేరు పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద వసంత కుమార్ ఫ్లెక్సీ కి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి అనుచరుడిగా నియోజకవర్గంలోనూ తనదైన ముద్ర వేసుకున్న వసంత కుమార్ లేని లోటు భర్తీ చేయలేనిదని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు. అనంతరం చిత్తూరులో జరిగిన వసంత కుమార్ అంత్యక్రియలకు ఇక్కడి నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ సంతాప కార్యక్రమంలో నాయకులు కుట్టి, గిరి, ఖాజా, శ్రీధర్, నాగరాజు, రూపేష్, మబ్బాషా, రామ్మూర్తి నాయుడు, సురేష్, లోకేష్, చిన్నీ, సుబ్బు పర్వీన్, వీరప్ప, శ్రీనివాసులు, జనసేన నాయకులు పూల చైతన్య, నాగరాజు, రమేష్ తదితరులున్నారు.

64 మంది వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు



ముదిగుబ్బ, ఆగస్టు 25 (మనసులో మాట):

ముదిగుబ్బ మండలం మలకవేముల క్రాస్‌లోని అవధూత కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో మలకవేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ బి. నాగేంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 64 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో 12 మందికి బీపీ, 11 మందికి షుగర్, ఆరుగురికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రతినెలా నాలుగో మంగళవారం ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని డాక్టర్ నాగేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు ప్రతిరోజూ యోగా, వాకింగ్‌ను అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఆశ్రమ నిర్వాహకులు ముని రామిరెడ్డి, భయపరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడుతూ వృద్ధులకు మంచి పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మంజునాథ శర్మ, మహీధర్ శర్మ, హరి స్వామి, ఆరోగ్య విస్తరణ అధికారి వేణుగోపాల్‌రెడ్డి, పీహెచ్ఎన్ మంజుల, ఎంహెచ్ఈపీఎస్ఎన్ రవిశంకర్, సీహెచ్ఓ డి.మీన, ఎంహెచ్ఏ కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు శాంతమ్మ, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు కాశిరెడ్డి నాయన ఆశ్రమం చైర్‌పర్సన్ డాక్టర్ యు. ఆశ్రిత శంకర్ నారాయణరాజు ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి రూపొందించిన సీఎంఎస్ కు ప్రతిష్టాత్మక అవార్డు



అన్నమయ్య జిల్లా బ్యూరో ఆగస్టు 25 మనసులో మాట

ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, రూపొందించిన వినూత్న 'కోర్టు మానిటరింగ్ సిస్టమ్' సి ఎం ఎస్ ప్రాజెక్టుకు జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. జైపూర్‌లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఎస్పీ 'టెక్నాలజీ సభా ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026'ను అందుకున్నారు. కోర్టు కేసులు, నిందితుల వివరాలు, కేసు స్థితి మరియు పర్యవేక్షణ, కోర్టు సమన్లు, వారెంట్ల ప్రక్రియ డిజిటలైజ్ కావడం వల్ల కేసుల విచారణ వేగవంతమై, నేరస్థులకు సకాలంలో శిక్షలు పడేలా సి ఎం ఎస్ వ్యవస్థ ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

- ఏ ఒక్క అర్జీ కూడా నిర్లక్ష్యానికి గురికాకుండా చూడాలి ఎమ్మెల్యే స్పష్టం

శ్రీకాళహస్తి, ఆగష్టు 25 (మనసులో మాట) :

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పట్టణంలోని పంచాయతీరాజ్ భవనం (పీఆర్ గెస్ట్‌హౌస్)లో ప్రజా దర్బార్ (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ వ్యక్తిగత, స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తమ సమస్యలను వివరిస్తూ ఎమ్మెల్యేకు వినతిపత్రాలు, అర్జీలు సమర్పించారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల మరమ్మతులు, వీధుల్లో పారిశుద్ధ్య సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు, విద్యుత్, మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు సంబంధించిన పలు వినతులు ఎమ్మెల్యేకు అందాయి.ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. సమస్యల తీవ్రత, పరిష్కారానికి అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలు నమ్మకంతో తమ వద్దకు వచ్చి తమ సమస్యలను తెలియజేస్తున్నందున ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకుని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజా దర్బార్‌లో పాల్గొన్న వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను కేవలం స్వీకరించి వదిలివేయకుండా, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అవసరమైన సందర్భాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించి, వాస్తవ పరిస్థితులను తెలుసుకుని త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చొరవ చూపాలని, పింఛన్లు, రేషన్ కార్డులు తదితర సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం జరగకూడదని ఎమ్మెల్యే సూచించారు. అదే విధంగా తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి ప్రజలకు నిత్యజీవితంలో అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతికి ప్రాధాన్యత ఇచ్చి, సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా పనిచేయాలని, ఏ ఒక్క అర్జీ కూడా నిర్లక్ష్యానికి గురికాకుండా చూడాలని స్పష్టం చేశారు.ప్రజా దర్బార్ ద్వారా తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చే అవకాశం లభించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు.



జెన్ జీ యువత ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తా





- 51 రోజులపాటు 51 ప్రాంతాల్లో జెన్-జీ యువతతో ఆత్మీయ భేటీలు
- దాదాపు 20 వేల మంది విద్యార్థులతో నేరుగా మమేకం
- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు,ప్రతినిధి ఆగస్టు 25,మనసులోమాట:

జెన్ జీ యువత ఆకాంక్షలు, అభిప్రాయాలు, ఆలోచనలను తెలుసుకుని వాటికి అనుగుణంగా ప్రజా ప్రతినిధిగా పనిచేస్తానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. 51 రోజులపాటు 51 ప్రాంతాల్లో జెన్ జీ యువతతో ఆత్మీయ భేటీలు నిర్వహించి, దాదాపు 20 వేల మంది విద్యార్థులతో నేరుగా మమేకమయ్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రూరల్ నియోజకవర్గం పరిధిలోని పార్థసారధి నగర్‌లో ఉన్న జెనెక్స్ కాలేజీలో మంగళవారం విద్యార్థినీ విద్యార్థులతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆత్మీయ భేటీ నిర్వహించారు. సుమారు 1,000 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం దాదాపు నాలుగు గంటల పాటు కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎమ్మెల్యే నేరుగా సంభాషిస్తూ వారి అభిప్రాయాలు, ఆశయాలు, భవిష్యత్ లక్ష్యాలు, సమాజం పట్ల వారి ఆలోచనలను తెలుసుకున్నారు. యువత తమ సమస్యలపై ప్రశ్నించడం, అవసరమైన సందర్భాల్లో ఉద్యమించడం సమాజానికి ఎంతో అవసరమని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. అయితే ప్రశ్నించేటప్పుడు సంప్రదాయ భాషను గౌరవిస్తూ, నలుగురూ మెచ్చే విధంగా మాట్లాడటం కూడా ముఖ్యమని సూచించారు. యువతలో ప్రశ్నించే తత్వం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యువతతో జరిగిన చర్చలో రాష్ట్ర రాజకీయాలు, పాలన, భవిష్యత్ అభివృద్ధి, యువతకు అవసర మైన అవకాశాలు తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. విద్యార్థులు తమ అభిప్రాయాలను, ఆకాంక్షలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వ్యవస్థలను విధ్వంసం చేసే ముఖ్యమంత్రి మాకు వద్దు. విజన్ ఉన్న నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ వంటి నాయకత్వం మాకు కావాలి అని యువత తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జెన్ జీ యువత ఆకాంక్షలు, మనోభావాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్తానని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెప్పారు. యువతకు సంబంధించిన అంశాలను కేవలం చర్చలకే పరిమితం చేయకుండా, వాటిపై ప్రభుత్వ స్థాయిలో కూడా చర్చ జరిగేలా కృషి చేస్తానన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో యువతతో మరింత విస్తృతంగా మమేకం కావడమే లక్ష్యంగా 51 రోజులపాటు 51 ప్రాంతాల్లో ఆత్మీయ భేటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 20 వేల మంది విద్యార్థులను నేరుగా కలుసుకుని వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జెన్ జీ యువతలో ఉన్న కొత్త ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతను సమాజ అభివృద్ధికి వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. యువత తమ లక్ష్యాల సాధనలో ముందుకు సాగేందుకు అవసరమైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.జెన్ జీ యువత ఆకాంక్షలకు అనుగుణంగా నెల్లూరు రూరల్‌లో స్థానిక శాసనసభ్యుడిగా పనిచేస్తా. యువత గొంతుకను వినిపించడంతో పాటు వారి సమస్యలు, ఆకాంక్షలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా అని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. జెనెక్స్ కాలేజీలో నాలుగు గంటల పాటు విద్యార్థులతో సాగిన ఈ ఆత్మీయ భేటీలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విద్యార్థుల ప్రశ్నలు, అభిప్రాయాలను ఓపికగా విని వారితో నేరుగా సంభాషించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువతతో నిరంతరం మమేకమై వారి ఆలోచనలను తెలుసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బ్రహ్మాస్త్రం.. సంచలన తెలుగు దిన పత్రిక

అర్హత మార్కులను తగ్గించాలి మీడియా ఇంచార్జి కరెడ్ల వెంకటేశ్వర్లు



లక్కిరెడ్డిపల్లి ఆగస్టు,25(మనసులోమాట):

లక్కిరెడ్డిపల్లి మండలం లో మార్పులు లేకుండా స్పెషల్ టెట్ పేరుతో నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయడాననీ నిరసిస్తూ జడ్పీహెచ్ స్కూల్ గర్ల్స్ లక్కిరెడ్డిపల్లి నందు నిరసన తెలియజేసిన ఉపాధ్యాయులు ఈ నిరసనలో పాల్గొన్న ఏపీ యు ఎస్ జిల్లా మీడియా ఇంచార్జి కరెడ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతం లో నిర్వహించిన టీ ఈ టీ కు ఎటువంటి మార్పులు లేకుండా స్పెషల్ టీ ఈ టీ నోటిఫికేషన్ విడుదల చేయడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు ఆగస్టు లో నిర్వహించిన టీ ఈ టీ ఫలితాలు విడుదల చేసిన తర్వాత స్పెషల్ టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలి కానీ ప్రభుత్వం తో అత్యుత్సాహంతో ముందుగానే స్పెషల్ టెట్ నిర్వహించడం విచారకరం కావున ప్రభుత్వం వెంటనే గతంలో జరిగిన టెట్ పరీక్ష ఫలితాలు విడుదల చేసి స్పెషల్ టెట్ పరీక్షలో అర్హతమార్కులను అన్ని కేటగిరీలకు 40%(60 మార్కులు) గా నిర్ణయిస్తే ఉపాధ్యాయులందరికీ మేలు జరిగినట్లు అవుతుంది. అంతేగాక టెట్ పరీక్షను ఆన్లైన్ విధానంలో కాకుండా ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు వారు బోధించే సబ్జెక్టులో మాత్రమే టెట్ పరీక్షలు నిర్వహించాలని ఉపాధ్యాయినులు పేర్కొన్నారు.

తలారివెట్టు దగ్గర రోడ్డు ప్రమాదం



బి.ఎన్. కండ్రిగ ఆగస్టు25(మనసులో మాట)

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలం తలారివెట్టు బస్టాండ్ వద్ద మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో పెద్ద పాండూరు వెంకటేశ్వర కాలనీకి చెందిన కటారి వెంకటేష్, వయస్సు 29 సంవత్సరాలు, తండ్రి పేరు వెంకటేష్, తన ఇంటి నిర్మాణం కోసం టైల్స్ కొనుగోలు చేయడానికి తన భార్య శిరీషతో కలిసి శ్రీకాళహస్తిలోని ఒక షాపుకు వెళ్లి, తిరిగి వారి స్వగ్రామమైన పెద్దపాండూరుకు మోటార్ సైకిల్ నంబర్ AP 39 M 0516పై వెళ్తుండగా, తలారిపేట బస్టాండ్ వద్దకు చేరుకున్న సమయంలో ఎదురుగా వస్తున్న కారు నంబర్ AP 16 DN 3331ను దాని డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా నడిపి, వారు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టాడు. దీంతో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న వెంకటేష్ మరియు అతని భార్య శిరీష ఇద్దరూ రోడ్డుపై కిందపడిపోయారు. అక్కడ ఉన్న స్థానికులు వెంటనే వారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

నేతన్న నేస్తం 25 వేలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి

- ఏపీ చేనేత కార్మిక సంఘం డిమాండ్.



ధర్మవరం ఆగస్టు 25 (మనసులో మాట)

నేతన్న నేస్తం పథకములో ఇంకను రాని వారి చేనేత కార్మికులకు ప్రభుత్వం వెంటనే 25వేల రూపాయలు విడుదల చేయాలని చేనేత నాయకులు జింక చలపతి, సిపిఐ నాయకులు మధు, కార్యదర్శి రవి, రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు భుజంగం తదితరులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు కరపత్రాలను కదిరి గేటు నేతన్న విగ్రహం వద్ద విడుదల చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. స్వాతంత్రం అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక పారిశ్రామిక విధానాల ఫలితంగా కార్పొరేట్ వ్యాపారులు పెద్ద ఎత్తున సాంప్రదాయ చేతి వృత్తులలో సేవా రంగాలలో ప్రవేశించడం వల్ల చేతి వృత్తిదారుల జీవనం మరింత దుర్భరంగా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెం.187 ప్రకారం ఒక్కో కుటుంబానికి 25000 అయితే 51.952 మందికి 129.88 కోట్ల రూపాయలు అవుతుంది అని తెలిపారు. 2019 20 అఖిలభారత చేనేత గణన ప్రకారం రాష్ట్రంలో 1.2 లక్షల మందికి పైగా చేనేత కార్మికులు ఉన్నారు అని, 7 తేదీ జాతీయ చేనేత దినోత్సవం రోజు జీవో ఆర్ టి నెం.44 ప్రకారం 7.90 కోట్లు చేనేత కుటుంబాలకు ఇచ్చారు అని తెలిపారు. ఆగస్ట్ 20 లోపు కార్మికులందరికీ ఇచ్చేస్తామని చేనేత మంత్రి హామీ ఇచ్చినా అమలకు నోచుకోలేదు అని దుయ్యబట్టారు. చేనేత కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కాక తప్పదు 28వ తేదీ ఉదయం 10.30.కి. గంటల నుండి ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా చేపట్టడం జరుగుతున్నది అని తెలిపారు. చేనేత మిత్రులు కార్మికులు 25000 ఇంకా రాని ధర్మవరంలో చేనేత కార్మికులు అందరూ హాజరు కావలసిందిగా వారు పిలుపునిచ్చారు. చేనేత కార్మికులందరికీ ఒకేసారి 25000 బ్యాంకు ఖాతాల్లోకి వేయాలి అని, నేతన్నలకు ఎగ్గొట్టిన 202425 రెండు సంవత్సరాలు మొత్తం కూడా ప్రభుత్వం ఇవ్వాలి ఇవ్వాలి అని, కుల కార్పొరేషన్ల ద్వారా వికేంద్రీకరణ కాకుండా హ్యాండ్లూమ్ డిపార్ట్మెంట్ ద్వారా ఇవ్వాలి అని, చేనేత కార్మికుల డేటా బేస్ ను ఆన్ లైన్ లో బహిరంగపరచాలి అన్ని డిమాండ్ చేశారు. అనుబంధ చేనేత కార్మికులకు వస్త్ర తయారీలో భాగస్వామ్యం అవుతున్న కార్మికులందరికీ 25 వేలు ఇవ్వాలి అని,టెక్స్ టైల్ పాలసీ 202429 లో చేనేత రంగానికి ప్రత్యేక చాప్టర్ బడ్జెట్ కేటాయించాలి అని, జీవో.29.2019 యాక్ట్ అమలు చేయాలి అని, ఫుల్ మిక్స్ హాట్ మిక్స్ నేస్తున్న పవర్లూమ్ కార్మికులకు కూలీలు తగ్గిస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శ్రీ శ్రీనివాసులు సీనియర్ నాయకులు, భుజంగం ఇతర చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి - యూటీఎఫ్ డిమాండ్

ధర్మవరం ఆగస్టు 25 (మనసులో మాట)

విద్యా హక్కు చట్టం సెక్షన్ 23(1) ను సవరించి, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలు రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టెట్ రద్దుపై యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారీ పోరాటాల్లో భాగంగా ధర్మవరం పట్టణంలోని పొట్టి శ్రీరాములు కూడలి నందు యూటీఎఫ్ ధర్మవరం డివిజన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యుటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ వారిని ఉన్నత పౌరులుగా తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయులను టెట్ పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తూ వారి యొక్క బోధనపై ప్రభావం చూపేలా చేయడం సరికాదని తెలిపారు. అందువల్ల విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(1) ని సవరించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలను రద్దుచేసే విధంగా తమిళనాడు ప్రభుత్వం చేసిన విధంగానే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేయాలని అనుకుంటే ప్రభుత్వం నిన్న విడుదల చేసిన స్పెషల్ టెట్ నోటిఫికేషన్ లో ఉపాధ్యాయులందరికీ పాస్ మార్కులు 40 శాతము కి తగ్గింపు చేయాలని, ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టు వారిగా పరీక్షలు నిర్వహించే విధంగా సిలబస్ లో మార్పు చేయాలని, అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులను దృష్టిలో ఉంచుకొని టెట్ పరీక్షను ఆన్లైన్లో కాకుండా ఆఫ్ లైన్ విధానంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్నారాయణ రెడ్డి, ధర్మవరం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జింక హరికృష్ణ, హెచ్ రామాంజనేయులు, సీనియర్ నాయకులు ఆంజనేయులు, రాంప్రసాద్, వెంకట కిషోర్, రఫీ అహమ్మద్, రవి శేఖర్, సాయి గణేష్, నాగిరెడ్డి, రామకృష్ణ, పెద్దకోట్ల సురేష్, వెంకట సురేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఇదం.. అదే మా ఇర్పలదం.. సంచలన తెలుగు దిన పత్రిక

ప్రవేటు విద్యతో పోటిపడాలి- సిడిపిఓ

బాలాయపల్లి (మనసులో మాట) :



గనవాడి కేంద్రాల్లో ప్రవేటు విద్యతో పోటిపడాల ని వెంకటగిరి క్లష్టర్ స్త్రీ సంక్షేమ శాఖ అధికారి ని శంషాద్ బేగం పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగనవాడి కార్యకర్తలకు జ్ఞానజ్యో తి కార్యక్రమంలో సిడిపిఓ పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు అంగనవాడి కేంద్రాల్లో చక్కన విద్యను అందిస్తూ పౌష్టికాహారం కూడా అందజేస్తున్నామన్నారు. 0 వయసు గల పిల్లలను కు పౌష్టికాహారం అం దజేయడంతో పాటు వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేకమైన దృష్టి సారించడం తరపున తెలియజే శారు. అంతేకాకుండా అంగనవాడి కేంద్రాలకు ప్రతి పిల్లవాడిని పంపించేలా కార్యకర్తల పని చేయాలన్నారు. చక్కన విద్దును అంగనవాడి కేంద్రాల ద్వారా అందిస్తున్నామన్నారు. పిల్లల యొక్క మనస్తత్వాలను బట్టి విద్య బోధన చేయా లన్నారు అవసరమైతే పిల్లలతో పాటు కార్యకర్త లు కూడా ఆటలు పాటలు పాడుతూ పిల్లలతో మమేకమై విద్యాబోధన చేయాలని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టు ప్రదీప్ కుమార్, రిసోర్స్ పర్సన్ రత్నాకర్, సూపర్వైజర్ శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలి

- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు/బుచ్చిరెడ్డిపాళెం, ఆగస్టు 25, మనసులో మాట:



నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ కార్మికులకు, రోజువారీ కూలీలకు ప్రయోజనం కలిగేలా ప్రభు త్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. మంగళవారం బుచ్చిరెడ్డిపాళెం లో మీడియాతో మాట్లాడుతూ ఇసుక సమస్యను భవన నిర్మాణ కా ర్మికులు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందినవారు, రోజువారీ కూలీలు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న సమస్యపై ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి, నిబంధనలకు లోబడి ఉచితంగా ఇసుక తీసుకెళ్లే అవకాశం కల్పించారని చెప్పారు. ప్రభుత్వం నిర్దే శించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించుకోవాలని, ఇందుకోసం ట్రాక్టర్లు, కూలీల సాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. జేసీబీలు, టిప్పర్లు వినియోగించకూడద ని, రాత్రి వేళల్లో ఇసుక తవ్వకాలు జరపకూడదని స్పష్టం చేశారు. నిబంధనలు పాటిస్తే అందరికీ ప్ర యోజనం కోవూరు నియోజకవర్గం లో ఉచిత ఇసుక విధానం సజావుగా అమలయ్యేలా ప్రజలం తా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. నిబంధన లు ఉల్లంఘించే వారిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని, అవసరమైతే అరెస్టులతో పాటు వాహనాలను సీజ్ చేస్తారని తెలిపారు. ఉచిత ఇసుక విధానం ద్వారా నిర్మాణ రంగం, కార్మికులకు ప్రయోజనం కలిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవ హరించాలని విజ్ఞప్తి చేశారు.

27 నుంచి బుచ్చిరెడ్డిపాళెంలో వీపీఆర్ నేత్

పేదలకంటి చూపును రక్షించాలనే లక్ష్యంతో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలోని వీపీఆర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న వీపీఆర్ నేత్ర ఉచిత కంటి వైద్య సేవలు ఈ నెల 27వ తేదీ నుంచి బుచ్చిరెడ్డిపా ళెం శాంతినగర్‌లో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. కోవూరు నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో ఇప్పటికే వీపీఆర్ నేత్ర సేవలు పూర్తయ్యా యని, 27వ తేదీ నుంచి బుచ్చిరెడ్డిపాళెం మండలం లోనూ సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత కంటి పరీక్షలు చే యించుకోవాలని కోరారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి అక్కడికక్కడే ఉచితంగా కళ్లజో ళ్లు అందజేస్తారని తెలిపారు. ఇప్పటి వరకు నెల్లూరు జిల్లాలో లక్షకు పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిం చగా, 65 వేలకు పైగా కళ్లజోళ్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. పేదల కంటి చూపును కాపాడే సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కేవీ ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి, ఆగష్టు 25 (మనసులో మాట) :



శ్రీకాళహస్తి పట్టణ నాయకులు, టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కేవీ ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళ హస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కేవీ ప్రతాప్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేవీ ప్రతాప్‌రెడ్డితో కేక్ కట్ చేయించి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాల తో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేవీ ప్రతాప్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ మణి కుమార్తిని ఆశీర్వదించినా పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి



వాకాడు మనసులో మాట అగస్ట్ 25

వాకాడు మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మణి కుమార్తె వివాహ సందర్భంగా సోమవారం వైయస్సార్సీపి సి ఈ సి సభ్యులు పేర్నెట్ శ్యాంప్రసాద్ రెడ్డి పెళ్లి కుమార్తె ఇంటికి వెళ్లి మనపాటి సుమను ఆశీర్వదించారు. అదేవిధంగా ఫారెస్ట్ అధికారి గాయం శ్రీనివాసులు కుమారుడు అనిల్ కుమార్ ను ఆశీర్వదించి. నూతన వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈయన వెంట రామలింగారెడ్డి, వైసిపి నాయకులు పాల్గన్నారు .

ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులు



ముత్తుకూరు. ఆగష్టు.25(మనసులో మాట):

ఐసిడిఎస్ ఇందుకూరుపేట ప్రాజెక్టు పరిధిలోని ముత్తుకూరు మండలం పరిధిలోని ముత్తుకూరు, పంటపాలెం, పిడత పోలూరు సెక్టార్ల పరిధిలోని 73 అంగన్వాడి కేంద్రాల్లో పని చేస్తున్న అంగన్వా డి వర్కర్లకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నిర్వహించ డం జరిగిందని ఐసిడిఎస్ సిడిపిఓ. లక్ష్మీదేవి తెలిపారు. చివరి రోజు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ అంగన్వాడి కేంద్రాల్లో చదివే పిల్లలకు, గర్భవతులకు, పెద్దలకు అవసరమైనటువంటి జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడి వర్కర్లకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ జెండర్, ఈ క్వాలిటీ, ఆధార్, నవ చేతన గురించి వివరించడం జరిగింది. ఈ శిక్షణను ప్రసాద్, రాంబాబు లు ఇవ్వడం జరిగిందన్నా రు ఈ శిక్షణతో మూడవ సంవత్సర జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ ముగిసింది అని తెలిపారు. ఈ సందర్భంగా జ్ఞానజ్యోతి కిట్లను అంగన్వాడి వర్కర్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హేమ సుందర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్ల శ్రీనివాసులు రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అమ్మనమ్మ, సుబ్బ మ్మ, 73 అంగన్వాడి కేంద్రాల అంగనవాడి వర్కర్లు పాల్గొన్నారు .



ఫిజియోథెరపీ క్యాంపు విజయవంతం - డాక్టర్ సత్య నిర్ధారన్



ధర్మవరం ఆగస్టు 25 (మనసులో మాట):

పట్టణంలోని 37 వార్డు నందు 25 మంది వయోవృద్ధులకు వారి మోకాళ్ళ సమస్యల ఉపశమనం కోసం ఫిజియోథెరపీ కార్యక్రమం విజయవంతం అయిందని డాక్టర్ సత్య నిర్ధారన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పి వి రాజు, లాయర్ సుమలత, పట్టణ బిజెపి అధ్యక్షుడు జింక చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. వార్డ్ సచివాలయం ఏఎన్ఎం ఎల్ ద్వారా ఫిజియోథెరపీ చేయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఫిజియోథెరపిస్ట్ నజీమా, మసాజ్ నిపుణురాలు హారిక ఉచిత సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమం గొడుగు వారి సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగింది. ముమ్ముందు పట్టణంలోని అన్ని వార్డులలో ఫిజియోతెరపి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మోకాళ్ళ బాధితుల సంక్షేమ సమితి అధ్యక్షులు పుచ్చ గింజల మల్లికార్జున మాట్లాడుతూ రెండవసారి ఏర్పాటు చేసే ఫిజియోథెరపీ క్యాంపులో ఆర్థోపెడిక్ విభాగం ఇతర విభాగాల వైద్య సేవలను వయోవృద్ధులకు అందజేస్తామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రమణారెడ్డి, బాలాజీ నాయక్, విశ్వనాథ్, ఓబులేష్, దంపట్ల చెర్లపల్లి మాజీ సర్పంచ్ వెంగముని తదితరులు పాల్గొన్నారు.

28 లోపు అభ్యంతరాలు తెలియజేయాలి....ఎంపీడీవో

బాలాయపల్లి (మనసులో మాట) :



మండలంలోని 24 పంచాయతీలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద ఈనెల 28వ తేదీ లోపు అభ్యంతరాలు తెలియజేయాలని ఎంపీడీవో ఏవి నారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు, వెనకబడిన కులాలకు సంబంధించిన వారు పంచాయితీ ఓటర్ల జాబితాలో ఏమైనా పొరపాట్లు ఉన్న వాటి పై అభ్యంతరాలను ఈనెల 28వ తేదీ లోపు తెలియజేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు చెందిన వారు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి కి రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని తెలిపారు. మంత్రాలు సేకరణలో ఎటువంటి లోపాలు జరిగిన బూతు లెవల్ అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ రెండు రోజులు ఓటర్లకు అందుబాటులో లేని వారు తమ దృష్టికి వస్తే వెంటనే వారిని సస్పెండ్ చేయడం జరిగిన హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, సూపర్డెంట్ వినీల్ కుమార్ ఇతరులు పాల్గొన్నారు.

ధర్మవరం యువతకు ఉద్యోగాల పండుగ... సెప్టెంబర్ 8న మెగా జాబ్ మేళా

- **మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ కుమార్ వెల్లడి.**



ధర్మవరం ఆగస్టు 25 (మనసులో మాట)

ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా తేదీలో మార్పు చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా ఆగస్టు 28వ తేదీన నిర్వహించాల్సిన ఈ మెగా జాబ్ మేళాను సెప్టెంబర్ 8వ తేదీ మంగళవారం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సంస్కృతి సేవా సమితి సహకారంతో నిర్వహించనున్న ఈ మెగా జాబ్ మేళా ధర్మవరం యువతకు ఉద్యోగ అవకాశాలను నేరుగా అందించే వేదికగా నిలవనుందని పేర్కొన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 100కు పైగా ప్రముఖ జాతీయ కంపెనీలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వివిధ రంగాల్లోని కంపెనీలు తమకు అవసరమైన సిబ్బంది ఎంపిక కోసం అభ్యర్థులకు ప్రత్యక్షంగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగం కోసం యువత కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కంపెనీలనే ధర్మవరం యువత వద్దకు తీసుకురావడం ఈ మెగా జాబ్ మేళా ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంతో పాటు సమీప ప్రాంతాల నుంచి అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, నర్సింగ్, డిగ్రీ, బీటెక్, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు ఈ ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 8వ తేదీన ఉదయం 9 గంటలకు ధర్మవరం-బత్తలపల్లి రోడ్డులోని సి ఎన్ బి ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హరీష్ బాబు వెల్లడించారు. అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని, జాబ్ మేళాకు హాజరయ్యే సమయంలో తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, అవసరమైన ఇతర పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నైపుణ్యం పోర్టల్ ద్వారా లేదా పోస్టర్‌లో అందించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సంప్రదించండి: 8688466361, 9390176421, 9966682246, సంప్రదించాలన్నారు..

పన్నుల వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలి



- **నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్**

నెల్లూరు, ప్రతినిధి, ఆగస్టు 25, మనసులో మాట:

నగర పరిధిలో ఆర్థిక సంవత్సరం 2026, 27 మొదటి అర్ధ సంవత్సరం ముగింపునకు కేవలం 36 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను సిబ్బంది ప్రతి ఒక్కరూ సాధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ. నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షా సమావేశంలో భాగంగా మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ సిబ్బందితో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో కొత్తగా నిర్మించిన భవనాలు, ఖాళీ స్థలాలు, అదనపు అంతస్తులు నిర్మించిన భవనాలను గుర్తించి పన్నుల పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని అడ్మిన్ కార్యదర్శులతో కలిసి ప్రతిరోజూ ఉదయం సచివాలయాల పరిధిలో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. లోక్ అదాలత్ ద్వారా పన్ను బకాయిదారులకు



నోటీసులు అందించినప్పటికీ ఇప్పటికీ బకాయిలు చెల్లించని వారిపై తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా సిబ్బంది లాగిన్‌లలో ఉన్న వివిధ పౌర సేవల దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిశీలించి, తదుపరి అనుమతుల కోసం సంబంధిత అధికారులకు పంపాలని కమిషనర్ ఆదేశించారు. అడ్మిన్ కార్యదర్శులు ప్రతిరోజూ బకాయిదారులను నేరుగా కలిసి పన్ను బకాయిల వసూళ్లకు చర్యలు చేపడుతున్నారా లేదా అనే అంశాన్ని సంబంధిత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రతిరోజూ పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసుబాబు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ పరిపాలనా కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA

బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగుల చోరీ

- 46.500 గ్రా. బంగారు ఆభరణాలు స్వాధీనం
- ఇద్దరు మహిళల అరెస్ట్
- కడప చిన్న చౌక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి వెల్లడి



కడప, ఆగస్టు 25 (మనసులో మాట):

కడప ఆర్టీసీ బస్టాండ్‌లో రద్దీని ఆసరాగా చేసుకుని మహిళా ప్రయాణికులను ఏమార్చి వారి బ్యాగుల్లోని బంగారు ఆభరణాలను దొంగిలించిన ఇద్దరు మహిళలను చిన్నచౌక్ పోలీసులు అరెస్ట్ చేసి, సుమారు రూ.5 లక్షల విలువైన 46.500 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. రామకృష్ణారెడ్డి పాత్రికేయులకు తెలిపారు. కడప జిల్లా ఎస్పీ షేల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు, కడప ఇన్‌చార్జ్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఈ. బాలస్వామిరెడ్డి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ బి. రామకృష్ణారెడ్డి, సబ్‌ఇన్స్పెక్టర్ టి. హరిప్రసాద్, సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితులపై నిఘా ఉంచారు. చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్‌లో 14వ వేదిక వద్ద నెల్లూరుకు వెళ్లే బస్సు ఎక్కుతున్న మహిళా ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని వారి లగేజ్ బ్యాగుల జిప్పులు తీసి బంగారు వస్తువులను దొంగిలించిన కేసులో, మంగళవారం బస్టాండ్‌లోని గ్యారేజీ సమీపంలో నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి సుశీల, తమ్మిశెట్టి రేణుకలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 46.500 గ్రాముల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఐదు పొరల నల్లపూసల దండ 20 గ్రాములు, మూడు పెద్దవారి బంగారు ఉంగరాలు 5.120 గ్రాములు, బంగారు రాళ్ల నెలవంక 2.040 గ్రాములు, గుండ్ల డిజైన్‌లోని మోహన్ మాల 15.700 గ్రాములు, రెండు చిన్న పిల్లల బంగారు ఉంగరాలు 1.440 గ్రాములు, ఒక జత బుట్ట కమ్మలు 2.260 గ్రాములు ఉన్నాయని తెలిపారు. దర్యాప్తులో తమ్మిశెట్టి సుశీల, తమ్మిశెట్టి రేణుకలు రాంబాయి అనే మహిళతో కలిసి దొంగతనానికి పాల్పడినట్లు, వీరికి బుజ్జి బాబు అనే వ్యక్తి సహకరిస్తున్నట్లు వెల్లడైందని, మరికొన్ని బంగారు వస్తువులు రాంబాయి వద్ద ఉన్నట్లు, కొన్ని వస్తువులను ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సంస్థలో తాకట్టు పెట్టినట్లు నిందితులు తెలిపారని సీఐ తెలిపారు. ఈ కోణంలో సమగ్ర దర్యాప్తు చేసి మిగిలిన బంగారు వస్తువులను రికవరీ చేయాల్సి ఉందన్నారు. కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన సీఐ, ఎస్ఐ టి. హరిప్రసాద్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ శివకుమార్, కానిస్టేబుళ్లు ప్రదీప్ కుమార్, ఖాదర్ హుస్సేన్, మాధవరెడ్డి, నాగరాజు, సుధాకర్ యాదవ్, మహిళా సిబ్బంది శ్రీదేవి, మహేశ్వరిలను ఇన్‌చార్జ్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఈ. బాలస్వామిరెడ్డి అభినందించి రివార్డుల కోసం సిఫార్సు చేసినట్లు తెలిపారు. బస్టాండ్‌లలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, బస్సు ఎక్కే సమయంలో రద్దీని ఆసరాగా చేసుకుని దొంగలు తోసుకుంటూ లేదా తొందరపెడుతూ దృష్టి మరల్చి చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్, పర్స్, నగదు వంటి విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని, బంగారు ఆభరణాలను వీలైనంత వరకు బయటకు కనిపించకుండా ఉంచాలని, హ్యాండ్‌బ్యాగ్‌లను ముందువైపు పెట్టుకుని పట్టుకోవాలని, వెనుకకు వేలాదదీయకూడదని తెలిపారు. ఎవరైనా కావాలనే తోసినా, తగిలినా లేదా అనవసరంగా మాట్లాడి దృష్టి మరల్చినా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

ముదిగుబ్బ యువ క్రికెటర్ పల్లా పునీత్ తాగూర్ ప్రతిభ



ముదిగుబ్బ, ఆగస్టు 25: (మనసులో మాట):

ఉమ్మడి అనంతపురం జిల్లా 14 ఏళ్లలోపు సంభావ్య క్రికెట్ జట్టు ఎంపిక పోటీల్లో ముదిగుబ్బకు చెందిన పల్లా పునీత్ తాగూర్ సత్తా చాటాడు. ఆర్డీటీ క్రీడా మైదానంలో జరిగిన మ్యాచ్‌లో పునీత్ తాగూర్ ప్రారంభ ఆటగాడిగా బరిలోకి దిగి అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. బౌండరీలతో కదం తొక్కిన పునీత్ 17 ఫోర్లతో మొత్తం 107 పరుగులు సాధించి శతకం నమోదు చేశాడు. చిన్న వయసులోనే క్రికెట్‌లో ప్రతిభ కనబరుస్తున్న పునీత్ భవిష్యత్తులో మంచి క్రికెటర్‌గా ఎదిగే అవకాశాలు ఉన్నాయని క్రీడాభిమానులు అభిప్రాయపడుతున్నారు. పునీత్ తాగూర్ ప్రతిభపై ముదిగుబ్బ ప్రాంతానికి చెందిన క్రికెట్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, అతడికి మరింత ప్రోత్సాహం అందించాలని కోరుతున్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి





- వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- ముఖ్య నేతల సమావేశానికి హాజరైన

నెల్లూరు జిల్లా నేతలు

నెల్లూరు, ప్రతినిధి, ఆగస్టు 25, మనసులో మాట:

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశమై ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి డా కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి చోటా బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని జగన్ సూచించారు. ఎక్కడా ఏకగ్రీవ ఎన్నికలకు అవకాశం ఇవ్వకుండా పార్టీ తరపున పోటీ చేయాలని, అభ్యర్థుల ఎంపికలో అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో లీగల్‌సెల్, మీడియా సెల్, సోషల్ మీడియా విభాగాలను బలోపేతం చేయాలని సూచించారు. గ్రామ, వార్డు స్థాయిలో ఇంటింటా ప్రచారం నిర్వహించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రస్తుత ప్రభుత్వ పాలనపై పార్టీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. సెప్టెంబర్ 5 నుంచి 7 వరకు జిల్లా స్థాయి సమావేశాలు, 8 నుంచి 11 వరకు నియోజకవర్గ స్థాయి సమావేశాలు, 12 నుంచి 22 వరకు మండల, వార్డు స్థాయి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 23 నుంచి ఇంటింటా ప్రచారం ప్రారంభించి పార్టీ రూపొందించిన బుక్‌లెట్లను ప్రజలకు అందించాలని జగన్ సూచించారు. పార్టీ కార్యకర్తల్లో నమ్మకం కల్పిస్తూ, ఎన్నికల కోసం ఇప్పటి నుంచే బలమైన అభ్యర్థులను గుర్తించి సిద్ధం చేయాలని నేతలకు జగన్ పిలుపునిచ్చారు.

బీసీల ఆరాధ్య దైవం బీపీ మండల్ బద్వేలులో 108వ జయంతి



బద్వేలు, మనసులో మాట,ఆగస్టు 25:

బద్వేలు ఆర్టీసీ ప్రాంగణంలోని మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో బి.పి.మండల్ 108వ జయంతి వేడుకలను మండల్ ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కావేటి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి నిస్వార్థంగా పనిచేసిన మహనీయుడు బి.పి. మండల్ అని, బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించినప్పుడే ఆయన ఆశయాలు నెరవేరుతాయన్నారు. నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలవలి వేణుగోపాల్, కావేటి రమేష్ యాదవ్ లు మండల్ జీవిత విశేషాలను వివరించారు.ఈ కార్యక్రమంలో గంటా వెంకటయ్య, ఎస్.ఎ.సత్తార్, అన్వర్ భాషా, సొద్దల పెంచలయ్య, మస్తానయ్య, నరేంద్ర, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ తిరుపతి గంగమ్మ గుడి వద్ద అన్నదానం



పలమనేరు ఆగస్టు 25 (మనసులో మాట):

పట్టణ సమీపంలోని ఘంటావూరు బీసీ కాలనీలో వెలసి ఉండు శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానంలో మంగళవారం సాయంకాలం శ్రీ గంగమ్మ గుడి చైర్మన్ స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ ఆధ్వర్యంలో శ్రీ తిరుపతిగంగమ్మ తల్లికి విశేష పుష్పా లంకరణతో పాటు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. గంగమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను రాముస్వామి పంచిపెట్టారు. అనంతరం గంగమ్మ దేవాలయం వద్దకు చేరుకున్న భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పట్టణ అభివృద్ధికై స్లమ్ ఏరియాల్లో సర్వే



- సెప్టెంబర్ 28 చలో ఆర్డీఓ - సీపీఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.

బద్వేలు, మనసులో మాట,ఆగస్టు 25:

బద్వేలు స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో మంగళవారం సీపీఎం పట్టణ కమిటీ సమావేశం పి.చాంద్ భాషా అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. బద్వేలు జనాభా లక్షా 50 వేలు దాటిందని, వలసలు, ఫ్లైవుడ్ పరిశ్రమతో స్లమ్ ఏరియాల్లో పేదలు పెరుగుతున్నా మౌలిక సౌ కర్యాలు కల్పించడం లేదని విమర్శించారు. ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 28 వరకు మున్సిపాలిటీలో ప్రజా సమస్యలపై సర్వే చేసి, సెప్టెంబర్ 28న "చలో ఆర్డీఓ ఆఫీస్" కార్యక్రమం చేపడతా మన్నారు. వామపక్షాల పోరాటంతో వచ్చిన ఉపాధి హామీ చట్టా న్నిప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, ప్రజల సామాజిక, ఆర్థిక హక్కులను హరిస్తున్నాయని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కె.శ్రీను, సుబ్బరాయుడు, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

పేదలు నివాసమున్న ప్రాంతానికి వర్తించిన సుప్రీంకోర్టు ఉత్తరువు కబ్జాదారులకు వర్తించదా?

- పేదల కోసం పోరాడిన మాపై కేసులు - కబ్జాదారులతో మీరు లాలూచీలా!
- రెవిన్యూ ఇరిగేషన్ అధికారుల అన్నదండలతోనే నాగల చెరువు కబ్జా.
- జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ



బద్వేలు , మనసులో మాట, ఆగస్టు 25:

నాగుల చెరువు ఆక్రమిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, కబ్జాదారులు ఇస్తున్న మామూళ్ల మత్తులో మునిగితేలుతున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు కళ్ళు తెరవాలని, కోట్ల రూపాయల విలువైన నాగలిచెరువును ఆక్రమి స్తుంటే మీరేం చేస్తున్నారో సమాధానం చెప్పాలని సిపిఐ ఎం ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం వారి పార్టీ బృంద సభ్యుల తో కలిసి ఆక్రమిత భూములలో ఆయన పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఎస్ చంద్రశేఖర్ మాట్లా డుతూ బద్వేల్ పట్టణంలో నాగల చెరువు ఆక్రమ ణదారుల చేతుల్లో పడి రోజు రోజుకి కుదించకపో తున్నదని, ఇప్పటికే రెవిన్యూ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంతో సగానికి పైగా ఆక్రమణలతో నిండిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బద్వేల్ పట్టణంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాల యం పస్తే ఆక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఆశించిన ప్రజలకు నిరాశ ఎదురైందని వారు ఎద్దేవా చేశారు. పేదలు ప్రభుత్వ స్థలంలో రెండు సెంట్ల స్థలంలో జెండా వాన గాలి నుండి రక్షించు కోవడానికి చిన్నపాటి గుడిసె వేసుకుంటే అప్పటిక ప్పుడు ఆగమేఘాల మీద ఇక్కడ సుప్రీంకోర్టు ఉత్త ర్వుంది మీరు తక్షణమే ఖాళీ చేయాలంటూ కేసులు నమోదు చేసి పోలీసు బలగాలతో వచ్చి పేదలపై దాడి చేసి జైలుకు పంపించిన సుప్రీంకోర్టు ఉత్తరువు నేడు కబ్జాదారులపై పనిచేయదా సమాధానం చె ప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మేము రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుకున్నాము మా




ఇష్టం అంటూ ఇష్టారాజ్యంగా నాగల చెరువును కబలిస్తున్న వారిపై మీరు ఉదాహరణంగా వ్యవ హరించడం పలు అనుమానాలను కలిగిస్తున్నదని వీటికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే నాగర్ చెరువు కుదించకపోయి ఔట్లెట్లు ఆక్రమణకు గురై అనుకున్న రీతిన నీరు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని, మీ యొక్క రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో సరైన సమయంలో నీరు అందక రైతాంగం ఇబ్బంది పడే పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కబ్జాదారులు ఇచ్చిన మామూళ్ల మత్తు నుండి మేల్కొని ప్రజల ఇబ్బందుల పట్ల చర్యలు తీసుకుని తక్షణమే కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నాగల చెరువును కాపాడాలని లేని పక్షంలో రెవెన్యూ ఇరిగేసిన్ అధికారుల అవినీతిని బహిరంగంగా ఎండ కట్టాల్సి వస్తుందని వారు హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవ ర్గ కార్యదర్శి పి చంద్రమోహన్ రాజు, జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్య నియోజకవర్గ కమిటీ సభ్యులు రామరాజు, బాబు, సంజీవ రాయుడు, జయరామ రాజు, నారాయణ, మహబూబ్ బాషా, పోతురాజు రమణ, ఈశ్వర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల సమరానికి వైఎస్సార్‌సీపీ సన్నాహాలు

- మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో కీలక నేతల భేటీ

రైల్వే కోడూరు ఆగస్టు 25 మనసులో మాట:

తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నివాసంలో పలువురు పరామర్శలు, ముఖ్య నాయకుల భేటీలతో రాజకీయ సందడి నెలకొంది. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజ కవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు కొరము ట్ల శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసా ద్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, మాజీ మంత్రి వె ల్లంపల్లి శ్రీనివాస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలసి వివిధ రాజకీయ అంశాలపై చర్చించారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పు రస్కరించుకుని పార్టీని సమాయత్తం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం సాగింది. గ్రామ స్థాయి



నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేయడం, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడంపై ఈ భేటీలో అధినేత కీలక సూచనలు చేసినట్లు నాయకులు వివరించారు. రాబోయే ఎన్నికల్లో పూర్తి ప్రజాబలంతో ముందుకు సాగేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్ల డించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా లేదా ఎన్నికల మార్గదర్శకాలకు సంబంధించిన అధికారిక వివరాల కోసం రా జ్యాంగబద్ధమైన సమాచారాన్ని అందించే భారత ఎన్నికల సంఘం లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక పోర్టల్స్‌ను పరిశీలించవచ్చు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇలం.. అదే మా ఐశ్వర్యం.. సంచలన తెలుగు దిన పత్రిక

"స్పెషల్ టెట్" తో ఒరిగేదేముంది ?



- 40% అర్హత మార్కులతో, ఆఫ్ లైన్ విధానంలో పరీక్ష నిర్వహించాల్సిందే !
- యుటిఎఫ్ కడప జిల్లా శాఖ డిమాండ్.

బద్వేలు, మనసులో మాట, ఆగస్టు 25:

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రాయితీలు లేని అర్హత మార్కులతో, ఆన్లైన్ విధానంతో పరీక్షలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్పెషల్ టెట్ వల్ల ఒనగూరే ప్రయోజనం ఏమీ లేదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కడపలోని జిల్లా కలెక్టరేట్ వద్ద ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రయోజనం లేని స్పెషల్ టెట్ విధానాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు 40% అర్హత మార్కులతో, ఆఫ్ లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించాలని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు చేసిన విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా పాత విధానాన్నే కొనసాగిస్తూ స్పెషల్ టెట్ పేరుతో నోటిఫికేషన్ జారీ చేయడం సహేతుకమైన చర్య కాదన్నారు. స్పెషల్ టెట్ నిర్వహణ విషయంలో ప్రభుత్వ వైఖరి చూస్తే "కొత్త సీసాలో పాత సారా" చందంగా ఉందన్నారు. ఉపాధ్యాయ నియమాకాలకు టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం 2010 సంవత్సరంలో విద్యాహక్కు చట్టాన్ని రూపొందించిందని, ఈ విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23 (1) కు వివరణ ఇస్తూ చట్టంలో చేర్చిన అంశాల ఆధారంగా ఉపాధ్యాయ నియామకాలకే కాకుండా, సర్వీసులో కొనసాగాలన్నా, పదోన్నతి పొందాలన్నా టెట్ అర్హతను తప్పనిసరి చేస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చిందన్నారు. 2010 సంవత్సరానికి ముందు ఉద్యోగ నియమాకాలు పొందిన ఉపాధ్యాయులందరూ ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు సాధించి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చారన్నారు. 30 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకుని, 50 ఏళ్ల వయసు పైబడిన వారే ఎక్కువ మంది ఉన్నారని వారు తెలిపారు. దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పును సాకుగా చూపి రాష్ట్ర ప్రభుత్వం ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు సైతం టెట్ ఉత్తీర్ణత సాధించాల్సిందేనని నిబంధనలు పెట్టి ఉపాధ్యాయుల మెడపై కత్తి వేలాడదీయడం తగదన్నారు. విద్యాహక్కు చట్టం2010 సెక్షన్ 23 (1)కి చట్ట సవరణ చేయడం ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించడానికి పాలకవర్గాలు ఏమాత్రం కృషి చేయడం లేదని విమర్శించారు. పరీక్షలలో ఇస్తున్న ప్రశ్నలు స్థాయి నోటిఫికేషన్ లో పేర్కొన్న సిలబస్ కంటే పై స్థాయిలో, అత్యంత కఠినంగా ఉంటున్నదన్నారు. దీంతోపాటు ఉపాధ్యాయుల బోధనకు సంబంధం లేని సబ్జెక్టులోని అంశాలపై పరీక్ష రాయాలనటం దుర్మార్గమన్నారు. ఉపాధ్యాయులు ఒకవైపు పాఠశాలల్లో విద్యా బోధన చేస్తూ, మరోవైపు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ, వయసు రీత్యా వచ్చిన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ టెట్ ఉత్తీర్ణత సాధించడం కష్టతరంగా ఉందన్నారు. ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ టెట్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ, అందులో సంఘాలు కోరిన రాయితీలు ఏ ఒక్కటీ లేకపోవడం సరికాదన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రిజర్వేషన్లతో నిమిత్తం లేకుండా అర్హత మార్కులను 40 శాతంగా నిర్ణయించాలని, ఆఫ్ లైన్ విధానం ద్వారా పరీక్ష నిర్వహించాలని, గణితం మరియు సైన్సు ఉపాధ్యాయులకు వారు బోధిస్తున్న సబ్జెక్టుల లో మాత్రమే పరీక్ష నిర్వహించాలని చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. విద్యాహక్కు చట్టం 23 (1) కి సవరణ చేయడం ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపుకు కృషి చేయడానికి కేంద్ర ప్రభుత్వం తో చర్చించాలనే విజ్ఞప్తిని సైతం రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం తగదన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేసి తమిళనాడు ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల ఆందోళనను పరిగణలోకి తీసుకొని, స్పెషల్ టెట్ లో 40 శాతం అర్హత మార్కులను ప్రవేశపెట్టాలని, ఆఫ్ లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించాలని, టెట్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు విద్యాహక్కు చట్టం 23(1) కి సవరణ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరుబాట పట్టక తప్పదని హెచ్చరించారు. తక్షణం ప్రభుత్వం స్పందించకపోతే 26వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో బైక్ ర్యాలీలు నిర్వహిస్తామని, సెప్టెంబర్ 3వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహ్మద్, జి.గోపీనాథ్, డి.వి.సుబ్బారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రాజశేఖర రాహుల్, సరస్వతి, యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రామ కేశవ, చెన్నయ్య, హిపాజ తుల్లా, కాయపాటి రామాంజనేయులు, నాగేంద్ర, నాగరాజు, గీత తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బలై 26 ఏళ్ల యువకుడు మృతి




- మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి ఆవేదన.

బద్వేలు, మనసులో మాట,ఆగస్టు 25:

రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని, యువత బానిసలై ప్రాణాలు కోల్పోతున్నారని మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాందీ షాపులే కాకుండా ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు, హోటళ్లు, కూలింగ్ షాపులు, ధాబాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారని, చిన్న వయసులోనే లివర్, కిడ్నీలు పాడై చనిపోతున్నారని అన్నారు. బద్వేలులో నాయబ్ అనే 26 ఏళ్ల యువకుడు మద్యానికి బానిసై చనిపోవడం బాధాకరమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక తాగుబోతుల సంఖ్య విపరీతంగా పెరిగిందని, మహిళలు గతంలో మాదిరిగా బెల్ట్ షాపులపై ఉద్యమించి తమ కుటుంబాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి వైద్యాధికారికి వినతి



బద్వేలు, మనసులో మాట,ఆగస్టు 25:

వైద్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ ఏపీ మెడికల్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు వి.మహేంద్ర ఆధ్వర్యంలో తొట్టిగారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి రాజేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.రెగ్యులరైజేషన్ అయ్యేవరకు 100% గ్రాస్ వేతనం ఇవ్వాలని, విధి నిర్వహణలో మరణిస్తే కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఈపీఎఫ్, హెల్త్ కార్డు, పూర్తి వేతనంతో సెలవులు, రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్లు కల్పించాలని కోరారు. ఈ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని వైద్యాధికారి తెలిపారు.

గొబ్బూరువారిపల్లిలో శోకసంద్రం: నారాయణ పార్థివదేహానికి బత్యాల నివాళి

రైల్వేకోడూరు ఆగస్టు 25 మనసులో మాట:

రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం గొబ్బూరువారిపల్లి గ్రామానికి చెందిన అక్కమ్మగారి నారాయణ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న మాజీ శాసనమండలి సభ్యులు బత్యాల చెంగల్రాయుడు వెంటనే గ్రామానికి చేరుకుని నారాయణ భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నారాయణ మృతి కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఎల్లవేళలా అండగా ఉంటామని బత్యాల చెంగల్రాయుడు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నారాయణ మృతిపట్ల గ్రామస్తులు, నాయకులు



సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నారాయణ భౌతికకాయానికి నివాళులర్పించారు..

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం..అదే మా ఐశ్వర్యం.. సంచలన తెలుగు దిన పత్రిక

కనపర్తిలో స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన



చెన్నూరు, మనసులో మాట, ఆగస్టు,25:

జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు, చెన్నూరు సి.ఐ చాంద్ బాషా ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చెన్నూరు మండలం కనపర్తి గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు స్పష్టంగా సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా సంయమనం పాటించాలని సి.ఐ చాంద్ బాషా సూచించారు.మంగళవారం గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు స్పష్టంగా సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా సంయమనం పాటించాలని సి.ఐ చాంద్ బాషా సూచించారు.

అంగన్ వాడీ సిబ్బందికి ఎమ్మెల్యే సోమిరెడ్డి అభినందన



వెంకటాచలం ఆగస్టు 25 (మనసులో మాట):

సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలో ఇటీవల అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలుగా నియమితులైన 36 మంది నియామక ఉత్తర్వులు అందుకుని నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో మంగళవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా నియమితులైన వారికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అంగన్ వాడీ కేంద్రాల్లో అంకితభావంతో పనిచేసి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు.



జనసేన సిద్ధాంత పటిష్టతకు యనమల నిబద్ధతే పునాది: గుర్రంకొండ వంశీ వెల్లడి





రైల్వే కోడూరు ఆగస్టు 25 మనసులో మాట:

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు ప్రాంతంలో జనసేన సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో డాక్టర్ యనమల భాస్కర్ పాత్ర ప్రశంసనీయమని ఆ పార్టీ నాయకుడు గుర్రంకొండ వంశీ పేర్కొన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, స్థానిక ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకులలో భాస్కర్ ముందు వరుసలో ఉంటారని కొనియాడారు.రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహరహం శ్రమిస్తున్న భాస్కర్ వ్యక్తిత్వం ఆదర్శనీయమని వంశీ స్పష్టం చేశారు. ఎంతటి ఎత్తుకు ఎదిగినా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే ఆయన తత్వం, నియోజకవర్గ ప్రజలతో ఆయనకు ఉన్న ప్రేమానురాగాలను చాటిచెబుతోందన్నారు. ప్రజా క్షేత్రంలో నిరంతరం అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ ప్రగతికి పాటుపడుతున్న ఆయన నిజమైన జననాయకుడని అభివర్ణించారు. పార్టీ అధినాయకత్వం అందించిన గుర్తింపుతో స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించడం ఎంతో గౌరవంగా, గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా వంశీ హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో యనమల భాస్కర్ నాయకత్వంలో మరియు సమర్థవంతమైన దిశా నిర్దేశంలో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం కానుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం దిశగా రైల్వేకోడూరులో జనసేన నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతుందని, ప్రజా పోరాటాలలో పార్టీ జెండా మరింత ఉత్సాహంతో రెపరెపలాడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

హెచ్.ఐ.వీ పై అవగాహనకు ఎల్ఈడీ ప్రచార రథం ప్రారంభం

అన్నమయ్య జిల్లా బ్యూరో మనసులో మాట ఆగస్టు 25:

హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ ప్రచార వాహనాన్ని డీఎల్ఏటీఓ డా. ఎల్. రాధిక, డీసీహెచ్ఎస్ డా. లక్ష్మీ ప్రసాద్ సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ, వ్యాధిపై ఉన్న అపోహల తొలగింపు, హెచ్ఐవీ పరీక్షల ప్రాధాన్యత, చికిత్స విధానం, ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎల్ఈడీ వాహనం ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు.హెచ్ఐవీ వ్యాప్తికి సంబంధించిన అపోహలను తొలగించడంతో పాటు, హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి సామాజికంగా, మానసికంగా అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.దిశ క్లస్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవీని ముందుగానే గుర్తించి, వైద్యుల సూచనల మేరకు ఏఆర్టీ చికిత్సను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చని తెలిపారు.పీసీఎస్ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. చెన్నారెడ్డి మాట్లాడుతూ ఎల్ఈడీ ప్రచార వాహనం ద్వారా హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ, 959599 లక్ష్యాలు, హెచ్ఐవీ పరీక్షలు, ఏఆర్టీ చికిత్స, సురక్షిత ప్రవర్తన, అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో దిశ క్లస్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి. ఆనంద్ కుమార్, పీసీఎస్ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ టి. స్వాతి, పీసీఎస్ఎస్ సిబ్బంది, ఏరియా హాస్పిటల్, ఐసీటీసీ సిబ్బంది, జనచేతన ప్రాజెక్ట్ మేనేజర్, ఎల్డబ్ల్యూఎస్ ఆరోగ్య కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



వినియోగదారులు సొంత బ్యాగులు తెచ్చుకోవాలి- కమిషనర్

పలమనేరు ఆగస్టు 25 (మనసులో మాట):

పలమనేరు పురపాలక సంఘం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై దుకాణదారులకు మున్సిపల్ అధికారుల విస్తృత అవగాహన కల్పించారు.పలమనేరు పురపాలక సంఘం పరిధిలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ పట్టణ సాధనలో భాగంగా ఒకసారి మాత్రమే వాడి పారేసే ప్లాస్టిక్ (సింగిల్ యూజ్ ప్లాస్టిక్) వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), శానిటరీ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) వార్డు శానిటరీ సెక్రటరీల బృందం పట్టణంలోని ప్రధాన వాణిజ్య ప్రాంతాలు, కూరగాయల మార్కెట్, కిరాణా దుకాణాలు, హోటళ్లు ఇతర వ్యాపార సముదాయాలను సందర్శించి దుకాణదారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.అవగాహన సదస్సులోని నిషేధిత వస్తువులు 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లు, స్ట్రాలు, థర్మోకోల్ వస్తువులు ప్లాస్టిక్ ఫ్లెక్సీల వినియోగాన్ని తక్షణమే నిలిపివేయాలి.ప్రత్యామ్నాయాల ప్రోత్సాహం: ప్లాస్టిక్‌కు బదులుగా బట్ట సంచులు (క్లాత్ బ్యాగులు), జనపనార (జూట్) బ్యాగులు, పేపర్ బ్యాగులు అరటి ఆకులు/ఇస్తరాకులు వాడాలని సూచించారు. దుకాణాలకు వచ్చే వినియోగదారులు సొంత సంచులు తెచ్చుకునేలా ప్రోత్సహించాలి.పర్యావరణ హితం: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల డ్రైనేజీలు పూడికపోయి దోమలు వృద్ధి చెందడం, పశువుల ఆరోగ్యం క్షీణించడం నేల సారం తగ్గడం వంటి తీవ్ర నష్టాలు జరుగుతున్నాయని వివరించారు. జరిమానాలు చట్టపరమైన చర్యలు: ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిషేధిత ప్లాస్టిక్ వాడినా, విక్రయించినా భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. పలమనేరు పట్టణాన్ని "ప్లాస్టిక్ రహిత స్వచ్ఛ పట్టణం"గా తీర్చిదిద్దేందుకు వ్యాపార వర్గాలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలందరూ పురపాలక సంఘానికి పూర్తి సహకారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- రాయచోటి మార్కెట్ యార్డ్‌లో ఈవీఎం గోదాము తనిఖీ

రాయచోటి, ఆగస్టు 25 మనసు మాట :



ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మాసవారీ తనిఖీల్లో భాగంగా.... మంగళవారం ఉదయం రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ లో అంతర్భాగాలను రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ ఏ. శ్రీనివాస్, ఎలక్షన్ విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్ 27న నెల్లూరు జిల్లా పర్యటన

నెల్లూరు, ప్రతినిధి, ఆగస్టు 25, మనసులో మాట:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ఈ నెల 27న జిల్లాలో పర్యటించనున్నారు. కమిషన్ సభ్యులతో కలిసి ఆయన జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం వెల్లడించారు. ఆగస్టు 27న ఉదయం 10.30 గంటలకు నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజల నుంచి చైర్మన్ కేఎస్ జవహర్ వినతి పత్రాలను స్వీకరించ నున్నారు. అనంతరం జిల్లా అధికారులతో పాటు మండల స్థాయి పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ప్రత్యేకంగా షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజలు సంక్షేమ పథకాల అమలు, అత్యాచార నిరోధక చట్టాల అమలు, భూ సంబంధిత సమస్యలు, రిజర్వేషన్లు తదితర అంశాలపై తమ ఫిర్యాదులు, వినతిప త్రాలను నేరుగా చైర్మన్‌కు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రజలు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

దేవాలయం భూములు పై ఆరా తీసిన దేవాదాయ శాఖ అధికారులు

వీరబల్లి ఆగస్టు 25 మనసులో మాట :



వీరబల్లి మండలంలోని మట్లి పంచాయతీలో మాండవ్య నదిన ఒడ్డున వెలసిన అతి పురా తనమైన శ్రీ కోదండ రామస్వామి ఆలయం యొక్క భూములపై మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు ఈవో దేవదాస్ ఆరాదీశారు. ఆయన ఉదయం దేవాలయాన్ని సందర్శించి స్వామి దర్శనం చేసుకుని చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన గ్రామస్థులతో దేవాలయం యొక్క భూములను వాటి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించడం జరిగింది. మట్లి పంచా యతీలో ఈ భూములు కొందరు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయని అవి తిరిగి దేవాదాయ శాఖకు అప్పజె ప్పాలని మట్లి పెద్దూరు కస్పా కు చెందిన నరేంద్ర నాయుడు అధికారులకు తెలపడం జరిగింది. దాదాపు 400 ఎకరాలు ఈ గుడికి సంబంధించిన భూములు ఉన్నాయని వాటిని తిరిగి దేవాలయానికి అప్పజెప్పాలని ఆయన కోరారు. సంబంధించిన రికార్డులను సర్వే నెంబర్ల ప్రకారం రికార్డులను వెలికి తీసి అధికారులకు చూపించడం జరిగింది. ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధి కారులను ఆయన కోరారు. క్షుణ్ణంగా రికార్డులను పరిశీలించి ఉన్నతస్థాయి అధికారులకు ఈ సమ స్యలను తీసుకెళ్తానని ఈవో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాకులు అర్చ కులు తదితరులు పాల్గొన్నారు.

పురపాలక ఎన్నికల నేపథ్యంలో సిబ్బందికి దిశానిర్దేశం



- బద్వేలు అర్బన్ సీఐ రామకృష్ణ.

బద్వేలు, మనసులో మాట,ఆగస్టు 25:

బద్వేలు వృత్త పర్యవేక్షకుల ఆధ్వర్యంలో మంగళవారం అర్బన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో మహిళా సహాయ కేంద్రం మరియు పోలీసు స్థావరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ.. రానున్న పురపాలక ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు, ఎన్ని కల వేళ పాటించాల్సిన నియమాలపై సూచనలు ఇచ్చారు. అదేవిధంగా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, విధి నిర్వహణలో ఇబ్బందులపై చర్చించి పరిష్కార మార్గాలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



లక్ష్మీనారాయణ మృతికి డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నివాళి



రామాపురం ఆగస్టు 25 మనసులో మాట :

రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ మేదరపల్లెలో మాజీ ఎంపీటీసీ బ్రహ్మయ్య సోదరుడు లక్ష్మీనారాయణ ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లక్ష్మీనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదిం చాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



మనసులోమాట KANCHARLA

గనుల రవాణాను వెంటనే ఆపాలంటూ మట్లి గ్రామస్తులు



వీరబల్లి ఆగస్టు 25 మనసులో మాట :

మండల పరిధిలో మట్లి పంచాయతీలో మాండవ్య ఒడ్డున వెలిసిన కోదండ రామస్వామి దేవాలయం వెలిసిన నల్ల గుట్టలో నిలువైన ఉన్నకనులను నల్లరాతిని గత కొన్ని సంవత్సరాల నుండి రాత్రి వేళల్లో తరలించడం జరుగుతున్నది. అయితే గనులు తీయడానికి ఉపయోగించిన నల్లమందు నాట్లు వలన దేవాలయము దెబ్బతింటున్నదని గ్రామస్తులు వాపోతున్నారు. మంగళవారం దేవాలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ అధికారి అయిన ఈవో దేవదాసు దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లడం జరిగింది. ఇప్పటికే దేవాలయం పది మీటర్ల దూరం సమీపంలో రాలను నాట్లు పెట్టి పేల్చడంతో దేవాలయం పూర్తిగా దెబ్బ తినడమే కాకుండా గోడలు నీలిపోతున్నాయని వీటిని వెంటనే ఆపాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించిన కాంట్రాక్టర్ ను ఫోన్లు ద్వారా సమాచారం అడిగి తెలుసుకునగా మాకు మైనింగ్ అధికారులు 20 సంవత్సరాలు లీజుకు ఇచ్చారని అందుకు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించడం కూడా జరిగిందని కాంట్రాక్టర్ తెలిపారు. ఆపకపోతే అతి పురాతనమైన దేవాలయం దెబ్బతింటుందని గ్రామస్తులంతా తిరగబడి మైనింగ్ పనులను ఆపడం జరిగింది. అక్కడికి వచ్చిన ప్రజలు ఈ మైనింగ్ పనులు ఆపాలంటూ పంచాయతీ విఆర్ఓ కు రాతపూర్వకంగా రాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల నిఘా!



- **తప్పిపోయిన 80 ఏళ్ల వృద్ధురాలిని కాపాడిన రాయచోటి పోలీసులు**

రాయచోటి ఆగస్టు 25 మనసులో మాట :

రాయచోటిలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయ దర్శనానికి వచ్చి తప్పిపోయిన కర్ణాటకకు చెందిన 80 ఏళ్ల వృద్ధురాలు గుర నింగవను రాయచోటి అర్బన్ పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో సురక్షితంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.బాధితుల ఫిర్యాదుతో ఇన్స్పెక్టర్ బి.వి. చలపతి ఆదేశాల మేరకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఆపరేటర్ సురేందర్ సీసీ ఫుటేజ్‌ను వేగంగా విశ్లేషించి ఆమె ఆచూకీ కనుగొన్నారు. సమయస్ఫూర్తితో పనిచేసిన సిబ్బందిని ఇన్స్పెక్టర్ అభినందించారు. నేరాల నియంత్రణ, భద్రత కోసం ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.అత్యవసర సహాయం, సమాచారం కోసం రాయచోటి పోలీస్ నంబర్లు 9121100559, 9121100560 లను సంప్రదించాలి.అని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

కూటమి పాలనలోనే అభివృద్ధి రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్

రాయలసీమ బ్యూరో., ఆగష్టు 25(మనసులో మాట):



కూటమి ప్రభుత్వ పాలనలోనే అన్ని విధాలుగా రాష్ట్రం అభివృది చెందుతుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం కోట మండలంలోని గూడలి గ్రామంలోనీ గిరిజన కాలనీ లో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. రెండేళ్లలో చేప ట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎమ్మెల్యే తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల మన్ననలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పొందారన్నా రు.ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పింఛన్ల పెంపు తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో గూడలి పంచాయతీ లో ఎటువంటి అభివృద్ధి జరగలేదు అని తెలిపారు. గ్రామం లో 40 లక్షలతో 4 సీసీ రోడ్లు వేయించాం.2014 నుండి 2019 మధ్య టీడీపీ ప్రభుత్వం లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో వేసిన సీసీ రోడ్లు వేశారు తప్ప ఒక్క రోడ్డు కూడ గత వైసీపీ ప్రభుత్వంలో వేయలేదు అని తెలిపారు.కూటమి ప్రభుత్వంలోగూడలి పంచాయతీ లో 755 పెన్షన్లు అందిస్తున్నాం.అన్నదాత సుఖీభవ కింద 260 మందికి 7 లక్షల 20 వేలు అందించాం.తల్లికి వందనం 665 మందికి విద్యార్థులకు 86 లక్షలు అందించాం. వెలుగు డిపార్ట్మెంట్ ద్వారా బ్యాంక్ లింకేజ్, వడ్డీలేని రుణాలు ప్రజల ఉన్నతికి వివిధ పథకాలు ద్వారా 9 కోట్ల 50 లక్షల రూపాయలు అందించామని తెలిపారు.ఇరిగేషన్ శాఖ ద్వారా 14 లక్షల పనులు చేసామని గుర్తు చేశారు.ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ ద్వారా 26 లక్షల పనులు చేసాం,సీఎం ఆర్ ఎఫ్ ద్వారా 22 మందికి 11 లక్షల 27 వేల రూపాయలు అందించామని తెలిపారు.ఈ రెండేళ్లలో పంచాయతీ నందు దాదాపుగా 13 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమంకార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ 2ఏళ్ళ పాలన కూటమి విజయాలు, మరియు అభివృద్ధి కార్యక్రమాలపై కర పత్రాలు పంపిణీ చేయబడ్డాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందాలని ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేయాలని వాటి పరిష్కారానికి సత్వరమే మేము చర్యలు తీసుకుంటామని ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. చివరిలో గూడలి గ్రామానికి చెందిన పల్లె మల్లు వెంకట కృష్ణా రెడ్డి టీడీపీ విధేయుడు అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,టీడీపీ తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, మాజీ టీడీపీ మండల అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి, పల్లె మల్లు వెంకట కృష్ణా రెడ్డి, పాదార్తి కోటేశ్వరరెడ్డి, మర్రి ప్రమీల,వాకా విజయ్ భాస్కర్ రెడ్డి, చాపల శ్రీనివాసులు, కొకర్ల మధు యాదవ్,రఘు, రఘు నాథ్, బాలాజీ, చోటా భాయ్, జనసేన చంద్ర, షేక్ షం షూద్దీన్, దార సురేష్, షేక్ నౌషాద్,టీడీపీ నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తెలుగుదేశం గూడూరు నియోజకవర్గం లో క్లస్టర్ 8 ప్రధమ స్థానం

నెల్లూరు జిల్లా బ్యూరో, ఆగష్టు 25(మనసులో మాట):



29వ రోజూ విజయవంతంగా కోట మండలంలోని కోస్టల్ ఏరియా లోని క్లస్టర్ 8 లో.. క్లస్టర్ 8 ఇంచార్జి పాదర్తి కోటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. దింతో ఇప్పటి వరకు గూడూరు నియోజకవర్గంలోని క్లస్టర్ వారీగా నమోదు శాతన్ని పరిగణలోకి తీసుకోవడం తో క్లస్టర్ 8 పరిధిలో 84.14 శాతం నమోదు కావడం తో గూడూరు నియోజకవర్గం లోనే నెంబర్ 1 స్థానం కైవసం చేసుకొంది.కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన 'ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం క్లస్టర్ 8 ఇంచార్జి మరియు మాజీ కోట మండల అధ్యక్షులు పాదర్తి కోటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పంజివాక, సిద్ధవరం, కర్లపూడి గ్రామ పంచాయతీ లో 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమం విజయవంతం గా నిర్వహించారు.ఈ సందర్భంగా క్లస్టర్ 8 ఇంచార్జి పాదర్తి కోటేశ్వరరెడ్డి మాట్లాడుతూ..ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా పార్టీ శ్రేణులు ప్రతి గడపకూ వెళ్లి, ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటున్నాము .రెండేళ్ల కూటమి పాలనలో రైతులు, మహిళలు, యువత, పేద, మధ్యతరగతి వర్గాలకు అందుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను వివరిస్తున్నట్లు తెలిపారు .అదే సమయంలో గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటం తో ఈ కార్యక్రమం మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది. టీడీపీ నాయకులు, కార్యకర్తల తో పాటు ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు . ప్రజా భాగస్వామ్యంతో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం మరింత విస్తృతంగా మారుతోందని ఆయన తెలిపాయి. ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమం లో భాగంగా క్లస్టర్ 8 గూడూరు నియోజకవర్గం లో ప్రధమ స్థానం సాధించడం చాలా సంతోషంగాఉందని కోటేశ్వరరెడ్డి తెలిపారు. ఇందుకు సహకరించిన బూతు ఇంచార్జిలు, టీడీపీ నాయుకులు, కార్యకర్తలు అందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్లస్టర్ 8 ఇంచార్జి పాదర్తి కోటేశ్వరరెడ్డి కి ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ తో పాటు కోట మండలం టీడీపీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి టీడీపీ నాయుకులు పలువురు అభినందనలు తెలిపారు.

నాలుగేళ్ల బాలుడి ప్రాణాల కోసం.. విద్యార్థులు రూ 65 వేల సహాయం

మండపేట (మనసులో మాట) ఆగష్టు 25:



బుడిబుడి అడుగులతో అమ్మానాన్నల ఒడిలో ఆడుకుంటూ, తోటి చిన్నారులతో ఆనందంగా గడపాల్సిన నాలుగేళ్ల వయసు. కానీ విధి ఆ చిన్నారిపై పగబట్టినట్లైంది. రోడ్డు ప్రమాదం రూపంలో పచ్చిన పెను విషాదం ఆ బాలుడిని నెలల తరబడి మంచానికే పరిమితం చేసింది. విధి వక్రీకరించి ప్రాణాలతో బయటపడినా పూర్తిగా కోలుకోని పరిస్థితిలో వైద్యం కొనసాగుతోంది. కన్న కొడుకును ఎలాగైనా కాపాడుకోవాలన్న తపనతో తల్లిదండ్రులు ఉన్నదంతా అమ్ముకున్నారు. అప్పులు చేశారు. ఇప్పటి వరకు సుమారు రూ.25 లక్షలు ఖర్చు చేశారు. అయినా తమ బిడ్డను సాధారణ స్థితికి తీసుకురావాలన్న ఆశను మాత్రం వదులుకోలేదు. మండపేట పట్టణంలోని గొల్లపుంత కాలనీకి చెందిన సాల నాగరాజు, ఆయన భార్య దంపతులకు శ్రీలక్కీ అనే నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. గతేడాది డిసెంబరులో తల్లిదండ్రులు బాలుడిని ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని పట్టణంలో పనిమీద వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం వెనుక టైర్ ఒక్కసారిగా పేలిపోవడంతో అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ ఘటనలో బాలుడు ఎగిరి పడటంతో తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలోకి వెళ్లిన చిన్నారిని తల్లిదండ్రులు హుటాహుటిన రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు బాలుడు కోమాలోకి వెళ్లాడని, స్పృహలోకి రావడానికి నెలలు పట్టవచ్చని తెలిపారు. అయినా తల్లిదండ్రులు వెనుకడుగు వేయలేదు. తమ కళ్ల ముందే పెరిగిన బిడ్డను ఎలాగైనా బతికించుకోవాలన్న తపనతో నెలల తరబడి ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులోనే వైద్యం అందిస్తూ వచ్చారు. చికిత్స కోసం ఇప్పటికే సుమారు రూ.25 లక్షలు ఖర్చు చేశారు. ఉన్న ఆస్తులు అమ్ముకోవడంతో పాటు అప్పులు చేసి మరీ కుమారుడి ప్రాణాలను నిలబెట్టుకునేందుకు పోరాడుతున్నారు. ప్రస్తుతం కూడా బాలుడికి వైద్యం కొనసాగాల్సి ఉండటంతో మరింత ఆర్థిక సాయం అవసరమైంది.

మొక్కజొన్న బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలి.....

- ఏపీ కౌలు రైతు సంఘం డిమాండ్

చింతలపూడి (మనసులో మాట) ఆగస్టు 25:



సిపి స్వీట్ మొక్కజొన్న రైతుల బకాయిలు విడుదల చేయాలి ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా.కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లింగపాలెం మండలం బోగోలు గ్రామపంచాయతీ శివారు వెంకటాపురం గ్రామంలో సిపి సీడ్ మొక్కజొన్న వేసిన రైతులు ఆర్గనైజర్ చెప్పిన దానికి పండిన పంటకు చాలా వ్యత్యాసం వచ్చిందని ఆర్గనైజర్ ఎకరానికి నాలుగు టన్నులు పండుతుందని చెప్పగా ఈ సీడ్ అరటను మాత్రమే పండిందని సీడ్ ఆర్గనైజర్ పనుగంటి. వీరభద్రరావు రైతులను మోసగించాడని కొంతమంది రైతులకు టన్నున్నర పండిందని కనీసం వారికి కూడా డబ్బులు ఇవ్వకుండా ఆర్గనైజర్ ఈరోజు రేపు అని గడుపుతున్నాడని సిపి సీడ్ మొక్కజొన్న పొత్తులు విరిసిన కనీసం కూలీలకు డబ్బులు కూడా ఇవ్వలేదని,ఈ విషయంపై చర్య తీసుకోవాలని చింతలపూడి అగ్రికల్చర్ ఏడి సుబ్బారావు కి సిపి సీడ్ మొక్కజొన్న రైతులు వినతిపత్రం సమర్పించారు. సిపి సీడ్ మొక్కజొన్న తో పాటు సింజంట కంపెనీ ఆర్గనైజర్ మన్నే ప్రసాద్ కూడా రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు చాలా ఉన్నాయని అవి కూడా ఇప్పించాలని వీరు ఏడి కి విన్నవించారు.ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా. కృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి.బాబు, ఏపీ రైతు సంఘం నాయకులు తక్కిలపాటి. ప్రసాదరావు, ఆచంట.నాగేశ్వరావు మారిన సతీష్ సిపి సీడ్ మొక్కజొన్న బాధితులు మద్దిపాటి.వెంకటేశ్వరరావు, బొంతు.లింగారావు, బొంతు. సుధాకర్, బొప్పన. వెంకటేశ్వరరావు, బొంతు. బాబురావు తదితరులు ఉన్నారు.

అఖండ గోదారిని ఆరాధించేలా పుష్కరాలు

మనసులో మాట రాజమహేంద్రవరం, ఆగస్టు 25 :



ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక చింతన మమేకమయ్యేలా గోదావరి పుష్కరాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గోదావరి పవిత్రతకు భంగం వాటిల్లకుండా ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలని సూచించారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా రూ.4,026 కోట్లతో చేపట్టిన 4,932 పనుల పురోగతిపై మంగళవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. పుష్కరాలకు 10 నెలల సమయం మాత్రమే ఉన్నందున పనులను వేగంగా ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. ఇప్పటికే రూ.899 కోట్లను ఆర్థిక శాఖ కేటాయించినట్లు అధికారులు తెలిపారు.అవసరమైన నిధుల సమీకరణతో పాటు కేంద్ర సాయం పొందాలని సీఎం సూచించారు. 2015 మహా పుష్కరాల్లో సుమారు 4.86 కోట్ల మంది పుణ్యస్నానాలు చేయగా, 2027లో 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.రోజుకు కోటి మంది వరకు వచ్చే అవకాశం ఉండటంతో 440 ఘాట్లను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న 259 ఘాట్లను అభివృద్ధి చేయడంతో పాటు 181 కొత్త ఘాట్లను నిర్మించనున్నారు.

ఆలయాల అనుసంధానంతో టూరిజం సర్క్యూట్

పిఠాపురం శక్తిపీఠం, నాలుగు పంచారామ క్షేత్రాలు, ద్వారకా తిరుమల, అన్నవరం, వాడపల్లి, అంతర్వేది తదితర ఆలయాలను అనుసంధానిస్తూ టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. పుష్కర భక్తులకు ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పించేందుకు హోమ్‌స్టేలను ప్రోత్సహించాలని, హోటళ్లకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేసి ఆరు జిల్లాల్లో రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని, వంతెనల సామర్థ్యాన్ని పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. గోదావరిలోకి మురుగునీరు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఏఐతో రద్దీ నియంత్రణ

భద్రత, రద్దీ నిర్వహణ కోసం ఏఐ ఆధారిత క్రౌడ్ అనలిటిక్స్, సీసీటీవీ మానిటరింగ్, డ్రోన్ సర్వైలెన్స్, క్యూఆర్ ఆధారిత వాహన గుర్తింపు వంటి సాంకేతికతను వినియోగించనున్నారు. వైద్య సేవల కోసం అంబులెన్స్‌లు, ఫస్ట్‌ఎయిడ్ కేంద్రాలు, మెడికల్ క్యాంపులతో పాటు 30 తాత్కాలిక ఫీల్డ్ ఆస్పత్రులు ఏర్పాటు చేయనున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని 260 గ్రామ పంచాయతీల్లో 50 పంచాయతీలను మోడల్ పుష్కర పంచాయతీలుగా అభివృద్ధి చేయనున్నారు. పుష్కరాలను కాలుష్య రహితంగా నిర్వహించేందుకు 487 గ్రీన్ ఎనర్జీ బస్సులను వినియోగించడంతో పాటు 11 బస్‌స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. నదిలో భక్తుల భద్రత కోసం 2,697 రెస్క్యూ బోట్లు, 8,955 మంది శిక్షణ పొందిన ఈత గాళ్లను అందుబాటులో ఉంచనున్నారు.

రేపు మిలద్ ఉన్ నబీ వేడుకలు



- మహనీయ మహా ప్రవక్త ముహమ్మద్ జయంతి....
- మండపేట లో శాంతి ర్యాలీ....

మండపేట (మనసులో మాట) ఆగష్టు 26:

మహనీయ మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లెం వారి జయంతి వేడుకలు రేపు బుదవారం ఘనంగా నిర్వహించనున్నారు. మిలాద్‌ఉన్‌నబీ దయామయ ప్రవక్త జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు. మిలాద్‌ఉన్‌నబీ, ఈద్‌ఎమిలాద్, మౌలిద్ అని కూడా పిలుస్తారు. ఇస్లాం లో చివరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పుట్టినరోజును పురస్కరించుకుని జరుపుకునే పవిత్ర దినం. ఇస్లామీయ క్యాలెండర్ ప్రకారం మూడవ నెల అయిన రబీఉల్‌అవ్వల్ నెల 12వ తేదీన ఈ పండుగ జరుపుకుంటారు. ఈ ఏడాది 2026 లో మిలాద్‌ఉన్‌నబీ ఆగస్టు 26, బుధవారం నాడు వస్తుంది. ఇది 1448 హిజ్రీ సంవత్సరంలో 12 రబీ ఉల్ అవ్వల్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఅధికారిక సెలవు దినంగా ప్రకటించాయి.

సీనియర్ జర్నలిస్ట్ సంపర శ్రీనివాస్ మృతి

- పలువురి సంతాపం...

మండపేట (మనసులో మాట) ఆగష్టు 25



కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామానికి చెందిన సంపర లక్ష్మి నరసింహ భాస్కర్ శ్రీవాసచార్యులు(శ్రీనివాస్) ఆకస్మికంగా మృతి చెందారు. మూడేళ్ల క్రితం ఈయన కి బ్రెయిన్ సర్జరీ చేశారు. అప్పటి నుండి ఇంటి వద్దే ఉంటున్నారు. ఈ నేపద్యంలో ఆరోగ్యం క్షీణించి అంగర లోని ఆయన స్వగృహం లో మృతి చెందారు. ఈయనకు భార్య వెంకటసూర్య శేష లక్ష్మీ తాయారు,కుమార్తు వాసుదేవ నాగ సాయి సుమంత్ భాస్కర్, కుమార్తె సీతా శ్రీ రమ్య ఉన్నారు. కుమార్తె కు వివాహం అయింది. శ్రీనివాస్ విలువలకు కట్టుబడి జర్నలిజం లో పనిచేశారు. తొలిరోజుల్లో స్థానిక లోకల్ దిన పత్రికలో పని చేశారు. అనంతరం వార్త లో చేశారు. 2002 నుండి కపిలేశ్వర పురం మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గా దీర్ఘకాలం పనిచేశారు. తర్వాత ఆంధ్రప్రభ, సాక్షి పత్రికల్లో పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఏపీ యూ డబ్ల్యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షులు కే స్వాతి ప్రసాద్, ఏపీ డబ్ల్యూ జె జిల్లా ఉపాధ్యక్షులు కోసూరి అప్పారావు, రామచంద్రాపురం డివిజన్ ఏపీ యుడబ్ల్యూజే అధ్యక్షులు టపా రామకృష్ణ,యూనియన్ సీనియర్ నాయకులు ఐ జె యూ మాజీ సబ్యులు సయ్యద్ హుస్సేన్, యూనియన్ నాయకులు యార్లగడ్డ ప్రసాద్,ఆంధ్రజ్యోతి గోపి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలియజేశారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్ఫంబం.. సంచలన తెలుగు దిన పత్రిక


"వెల్ఫేర్" దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(మొదటిపేజీ తరువాయి)

సేకరించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ సంస్థలో ప్రధానంగా నకిలీ రియల్ ఎస్టేట్ పథకాలు ప్లాట్ల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లోని మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేసి నిండా ముంచేసినట్లు ఈడీ గుర్తించింది. విశాఖపట్నంలో 'సొంత ఇల్లు హౌస్ ప్లాట్' (Own Your House Plot) ఇస్తామంటూ ఆకర్షణీయమైన మోసపూరిత పథకాలను ప్రవేశపెట్టి అమాయక పెట్టుబడిదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు సుస్పష్టం అయింది. పొంజీ/చిట్ ఫండ్ తరహా మోసానికి పాల్పడి, డబ్బులు రెట్టింపు చేస్తామనే ఆశ కల్పించి, కొన్ని పథకాల ద్వారా డిపాజిట్ చేసిన డబ్బును కొద్ది రోజుల్లోనే రెట్టింపు చేస్తామని పెట్టుబడిదారులను నమ్మించారు. ఈడీ దర్యాప్తు ప్రకారం, వీరు పాత పెట్టుబడిదారులకు మెచ్యూరిటీ సొమ్మును చెల్లించడానికి కొత్తగా చేరిన ఇన్వెస్టర్ల నుండి వసూలు చేసిన నిధులను ఉపయోగించారు. వెల్ఫేర్ గ్రూపు ద్వారా సేకరించిన ప్రజల సొమ్మును రియల్ ఎస్టేట్ ల్యాండ్ లావాదేవీలకు ఉపయోగించకుండా, సంస్థ డైరెక్టర్లు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు లగ్జరీ వస్తువుల కొనుగోలుకు మళ్లించినట్లు నిర్ధారణ అయింది. నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజల నుండి అనధికారికంగా సేకరించిన డిపాజిట్ల వివరాలను దాచిపెట్టేందుకు సంస్థ యొక్క ఆర్థిక నివేదికలు మరియు అకౌంట్ బుక్స్‌ను తారుమారు చేసినట్లు తెలుస్తోంది. భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా అసలు విలువను తొక్కిపెట్టి, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టేలా అక్రమ లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో వేలాది మంది నుండి వందల కోట్లు వసూలు చేసిన తర్వాత, వీరు ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయాలను (బ్రాంచ్‌లను) రాత్రికి రాత్రే మూసివేసి బోర్డు తిప్పేశారు. దీంతో పెట్టుబడిదారులకు అటు ప్లాట్లు రాక, ఇటు డబ్బులు తిరిగి దొరక్క రోడ్డున పడ్డారు. ఈ అక్రమాలపై ఒడిశా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగి విజయ ప్రసాద్ నివాసాలపై దాడులు నిర్వహించింది. ఈ సోదాలలో భాగంగా రూ. 1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లను సీజ్ చేయడంతో పాటు సంస్థకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. వెల్ఫేర్ గ్రూప్ సంస్థకు సంబంధించిన ఆర్థిక అక్రమ లావాదేవీలు మరియు రియల్ ఎస్టేట్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చట్టపరంగా కఠినమైన దర్యాప్తు చర్యలను చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఆగస్టు 2026లో ఈడీ అధికారిక



ప్రకటన విడుదల చేస్తూ .. తమ సోదాల్లో అక్రమ లావాదేవీలకు సంబంధించిన రూ. 1.01 కోట్ల విలువైన పక్కా నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. వెల్ఫేర్ నిధుల మళ్ళింపు ద్వారా కొనుగోలు చేసినట్లు భావిస్తున్న 6 హైఎండ్ లగ్జరీ కార్లను ఈడీ సీజ్ చేసింది. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును దాచేందుకు మరియు ఇతర లావాదేవీల కోసం ఉపయోగించిన సంస్థ మరియు దాని డైరెక్టర్లకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను ఈడీ తక్షణమే స్తంభింపజేసింది. దీనివల్ల నిధులు మరికొన్ని చోట్లకు చేతులు మారకుండా అడ్డుకట్ట వేసింది. నిందితుల ఆస్తులు, మనీ ట్రయిల్ గుర్తింపు, ఒడిశా క్రైమ్ బ్రాంచ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ లోతైన దర్యాప్తు చేస్తోంది. రూ. 2,000 కోట్లకు పైగా వసూలు చేసిన డిపాజిట్లు ఏ విధంగా మళ్లించబడ్డాయి అనే మనీ ట్రయిల్ (ఆర్థిక మూలాలు) ను తెలుసుకోవడానికి స్వాధీనం చేసుకున్న కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు మరియు హార్డ్ డిస్క్‌లను ఈడీ క్షుణ్ణంగా విశ్లేషిస్తోంది. బాధిత పెట్టుబడిదారులకు న్యాయం చేసేలా, అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను ముందస్తుగా అటాచ్ చేసేందుకు ఈడీ తదుపరి చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, పలు ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థల ద్వారా నమోదైన కోర్టు కేసులు మరియు వాటి ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జార్ఖండ్‌లోని సీబీఐ ఆర్థిక నేరాల విభాగం (EOW, Ranchi) మరియు అవినీతి నిరోధక శాఖ (ACB, Dhanbad) సెప్టెంబర్ 13, 2017న వెల్ఫేర్ సంస్థపై ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేసింది. ప్రజల నుండి డిపాజిట్లు వసూలు చేసి మోసం చేయడం (Deposit Mobilisation), నమ్మకద్రోహం (Criminal Breach of Trust) వంటి చట్టవిరుద్ధ చర్యలపై ఈ కేసు నడుస్తోంది. జార్ఖండ్‌లోని కోడెర్మా బ్రాంచ్‌లో పెట్టుబడిదారుల నుండి భారీగా వసూలు చేసిన నిధులను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టారనే ఆరోపణలపై సీబీఐ ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్లు మరియు విచారణ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఒడిశాలో సుమారు రూ. 2 కోట్లకు పైగా నగదు డిపాజిట్లను వసూలు చేసి, బోర్డు తిప్పేసిన కేసులో ఒడిశా క్రైమ్ బ్రాంచ్ (EOW) పోలీసులు మళ్ల విజయ ప్రసాద్‌ను సెప్టెంబర్ 2021లో విశాఖపట్నంలో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఒడిశాకు తరలించారు. ఈ కేసు ఒడిశా డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణ చట్టం, 2011 (OPID Act, 2011) మరియు ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధ) చట్టం, 1978 కింద నమోదైంది. ఒడిశాలోని ప్రత్యేక కోర్టులో ఈ కేసు విచారణ దశలో ఉంది. జార్ఖండ్ సీఐడీ మరియు లోకల్ పోలీస్ కేసులు జార్ఖండ్‌లోని చైబాసా వంటి పలు ప్రాంతాల్లో స్థానిక బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జార్ఖండ్ సీఐడీ మరియు స్థానిక పోలీసులు కంపెనీ డైరెక్టర్లపై ఐపీసీ సెక్షన్లు 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం), 120బి (క్రిమినల్ ప్లాన్) కింద కేసులు నమోదు చేశారు. ఎన్‌సిఎల్‌టి (NCLT) మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) విచారణ జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు కోల్‌కతా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ సంస్థపై కంపెనీల చట్టం కింద ప్రత్యేక విచారణ జరిపింది. ఈ సంస్థ అక్రమాలకు పాల్పడిందని తేలడంతో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) లో కూడా దీనికి సంబంధించిన కార్పొరేట్ మరియు దివాలా ప్రక్రియల లీగల్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ కేసు (2026)పైనున్న సీబీఐ, ఒడిశా మరియు జార్ఖండ్ కేసులను (Predicate Offences) ప్రాతిపదికగా తీసుకుని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద ఒక సమగ్ర లీగల్ కేసును నమోదు చేసింది. ఆగస్టు 2026 లో జరిపిన సోదాల అనంతరం ఈ కేసు పరిధి మరింత విస్తరించింది. నిందితులపై కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లైంట్ (చార్జ్‌షీట్) దాఖలు చేసేందుకు మరియు సేకరించిన రూ. 2,000 కోట్ల నిధుల మళ్ళింపుపై లీగల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చేందుకు ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఈ సంస్థపై ఐదుకు పైగా రాష్ట్రాల్లో క్రిమినల్, సివిల్ మరియు మనీలాండరింగ్ కోణాల్లో వివిధ కోర్టుల్లో సమాంతరంగా విచారణలు నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా వెల్ఫేర్ బాధితులు సరస్వతి వేసిన కేసు, ఆంధ్రప్రదేశ్ లో గుడివాడలో నమోదు చేసిన కేసుతో పాటు వివిధ ప్రాంతాల్లో బాధితులు నమోదు చేసిన కేసులు కూడా కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా తనకు ఏమీ పట్టనట్లు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వెల్ఫేర్ ఎమ్డీ మళ్ల విజయ ప్రసాద్, ఆ సంస్థ డైరెక్టర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుపై బాధితులు అగ్రహోదాగ్రులు అవుతున్నారు.

మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..

సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ : విశాఖపట్నం -పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర -సంపుటి : 1 -సంచిక : 357-బుధవారం-26 ఆగస్టు 2026-ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు- పేజీలు :8+16-వెల రూ.7/-

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం,తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ,గుంటురు,ప్రకాశం,తిరుపతి,నెల్లూరు,కర్నూలు,కడప,హైదరాబాద్

అమెరికాలో అత్యంత లోతైన ల్యాబ్.. ఒకప్పటి బంగారు గనిలో అద్భుతం

- ఒకప్పుడు అతిపెద్ద బంగారు గనిగా హోమ్‌స్టేక్ మైన్
- ఇప్పుడు పరిశోధన కేంద్రంగా మారిన గని
- ప్రయోగాలను కాపాడేందుకు 1.5 కిలోమీటర్ల లోతున ల్యాబ్
- డార్క్ మ్యాటర్, న్యూట్రినోలపై కీలక ప్రయోగాలు



4

రెండు వారాల్లోగా లొంగిపొండి

- 2013 నాటి అత్యాచారం కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కి 10 ఏళ్ల జైలు శిక్ష విధించిన బాంబే హైకోర్టు
- శిక్షపై అప్పీల్ విచారించే వరకు లొంగిపోవడం నుంచి మినహాయింపు ఇవ్వాలని తరుణ్ పిటిషన్
- లొంగిపోతేనే విచారణ చేపడతామన్న సుప్రీంకోర్టు




4

పైలట్ల డ్రగ్ టెస్టులపై కొత్త రూల్...

- దేశంలోని పైలట్లందరికీ ఏటా డ్రగ్ టెస్టులు తప్పనిసరి చేసే యోచనలో కేంద్రం
- ప్రస్తుత 10 శాతం రాండమ్ టెస్టింగ్ విధానాన్ని మార్చాలని ప్రతిపాదన



4



'వెల్ఫేర్' దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎమ్డీ పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(విశాఖపట్నం - మనసులో మాట)

మల్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ గ్రూప్ సంస్థలపై గతంలో కొన్ని ఆర్థిక లావాదేవీలకు చెందిన అక్రమాల ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆగస్టు 2026లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విశాఖపట్నం, హైదరాబాద్‌లలోని ఆయన నివాసాలు, కార్యాలయాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మల్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డబ్లుబిఇపిఎల్) సంస్థలో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించి ప్రజల నుండి రూ. 2,000 కోట్ల కంటే ఎక్కువ డిపాజిట్లను సేకరించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ సంస్థలో ప్రధానంగా నకిలీ రియల్ ఎస్టేట్ పథకాలు ప్లాట్ల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లోని మధ్యతరగతి మిగతా 2వ పేజీలో..

> మల్ల విజయ ప్రసాద్ విశాఖపట్నం రాజకీయాల్లో గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త మరియు సినిమా నిర్మాత. మల్ల విజయ ప్రసాద్ తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రారంభించారు. 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, టీడీపీ అభ్యర్థి గణబాబు (పి. జి.వి.ఆర్. నాయుడు) చేతిలో ఓటమి పాలయ్యారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఎపిఇడబ్లూఐడిసి) చైర్మన్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 సెప్టెంబర్‌లో ఆయనను విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త (ఇన్‌ఛార్జ్)గా పార్టీ నియమించింది. ఆయన రాజకీయ ప్రస్థానం అలా సాగుతుండగా వేరొక వైపు ఆయన 'వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్' వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. రియల్ ఎస్టేట్, రవాణా రంగాల్లో వ్యాపారాలు నిర్వహించారు. ఆయన సినీ రంగంలో నిర్మాతగా మారి 'వెల్ఫేర్ క్రియేషన్స్' బ్యానర్‌పై కొన్ని తెలుగు సినిమాలను నిర్మించారు. విశాఖపట్నంలో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కాలేజీలను స్థాపించారు. 1999లో విశాఖపట్నం కేంద్రంగా ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంటుగా సాదాసీదా జీవితం కొనసాగించిన విజయ ప్రసాద్ కోట్ల రూపాయలకు అధిపతిగా, సినిమా నిర్మాతగా, ఎమ్మెల్యేగా ఎదిగి తీరు అబ్బుర పరుస్తోంది. అది తెలుసుకునే ముందు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది

జీవో 77పై రగడ..

- టికెట్ ధరల జీవో ఏకపక్షమంటూ సీఎంకు ఎగ్జిబిటర్ల ఫిర్యాదు
- నిబంధనలు నిర్మాతలకు అనుకూలంగా ఉన్నాయని ఆరోపణ
- సింగిల్ స్క్రీన్లను ఏసీలుగా మార్చాలనడం భారమంటున్న ఓనర్లు
- జీవో 77తో గ్రామీణ థియేటర్లు మూతపడతాయని ఆందోళన
- జీవోను సవరించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



తెలంగాణ బ్యురో (మనసులో మాట):

తెలంగాణలోసినిమా టికెట్ ధరల నియంత్రణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 77పై వివాదం ముదురుతోంది. ఈ జీవో ఏకపక్షంగా ఉందని, కేవలం నిర్మాతలకు మేలు చేసేలా రూపొందించారని మిగతా 3వ పేజీలో..

భాజపా దీక్షలో రామచందర్‌రావుకు అస్వస్థత

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు డిమాండ్‌గా 48 గంటల దీక్షకు పిలుపు
- రక్తపోటు పడిపోవడంతో రెండో రోజే దీక్షను ముగించాలని సూచించిన సీనియర్ నేతలు
- నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసిన ఎంపీ కె. లక్ష్మణ్
- రూ.15,000 కోట్ల బకాయిలతో 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమన్న బీజేపీ



2

ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?

- 22ఏ బాధితుల సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- లక్షలాది మందికి కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపాటు
- పాంగులేటి అత్యాశ ఆయన దుఃఖానికి కారణమవుతుందని వ్యాఖ్య

తెలంగాణ బ్యురో (మనసులో మాట):

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన 22ఏ (22A) బాధితుల మిగతా 2వ పేజీలో..



కొండా సురేఖ, చిన్నారెడ్డిపై వేటు తప్పదా?..

- కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు సిఫార్సు
- టీపీసీసీ చీఫ్‌కు క్రమశిక్షణా కమిటీ నివేదిక
- వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమన్న మల్లు రవి
- కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని ప్రతిపాదించినట్లు సమాచారం
- చిన్నారెడ్డిని ప్లానింగ్ కమిషన్ నుంచి తొలగించాలని సూచించినట్లు సమాచారం



తెలంగాణ బ్యురో (మనసులో మాట):

కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండా సురేఖ వివాదం కీలక మలుపు తిరిగింది. ఈ వ్యవహారంపై పార్టీ క్రమశిక్షణా కమిటీ తన నివేదికను టీపీసీసీ అధ్యక్షుడికి అందించింది. అలాగే మరో సందర్భంలో సీనియర్ నేత చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా కమిటీ తన అభిప్రాయాన్ని నివేదికలో పొందుపర్చినట్లు మిగతా 2వ పేజీలో..

ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేరు కానీ.. విదేశీ విద్య అందిస్తారంట!

- కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన బండి సంజయ్
- ఫీజు బకాయిలు అందకపోవడంతో విద్యార్థులు మానసిక క్షోభకు గురవుతున్నారన్న ఆవేదన
- బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్న సంజయ్



2



మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్త్‌లిజం.. సంచలన తెలుగు దిన పత్రిక



భాజపా దీక్షలో రామచందర్‌రావుకు అస్వస్థత

- **ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు డిమాండ్‌గా 48 గంటల దీక్షకు పిలుపు**
- **రక్తపోటు పడిపోవడంతో రెండో రోజే దీక్షను ముగించాలని సూచించిన సీనియర్ నేతలు**
- **నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసిన ఎంపీ కె. లక్ష్మణ్**
- **రూ.15,000 కోట్ల బకాయిలతో 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమన్న బీజేపీ**

తెలంగాణ బ్యూరో, మనసులో మాట

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రెండో రోజే విరమించారు. దీక్షలో ఉండగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో, పార్టీ సీనియర్ నేతల సూచన మేరకు మంగళవారం దీక్షను ముగించారు. సోమవారం ప్రారంభమైన ఈ దీక్షలో రాంచందర్ రావు ఆరోగ్యం మంగళవారం క్షీణించింది. ఆయన రక్తపోటు (బీపీ) గణనీయంగా పడిపోవడంతో పార్టీ శ్రేణులు ఆందోళనకు గురయ్యాయి. దీంతో, సీనియర్ నేతలు దీక్షను విరమించాలని ఆయనకు సూచించారు. అనంతరం, పార్టీ సీనియర్ నేత, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్.. రాంచందర్ రావుకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

అంతకుముందు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర నేతలు దీక్షా శిబిరానికి వచ్చి రాంచందర్ రావుకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించాలని హితవు పలికారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

దీక్ష విరమించడానికి ముందు రాంచందర్ రావు 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "తెలంగాణ విద్యార్థుల గొంతుక.. 58 ఏళ్ల యువ నేతగా చెప్పుకునే వ్యక్తికి కానీ, హైదరాబాద్‌లోని ఆయన గులాంకు కానీ వినిపించడం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కావడంతో 40 లక్షల మంది విద్యార్థులు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమవుతున్నారు" అని ఆయన ఆరోపించారు. దాదాపు రూ.15,000 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "యువతకు తామే సంరక్షకులమని చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఓ బూటకం. తెలంగాణ యువత మేల్కొంది, ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉంది" అని రాంచందర్ రావు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్ర విద్యావ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, రేపు ఇదే యువత ప్రభుత్వాన్ని గద్దె దించుతుందని ఆయన అన్నారు.

కొండా సురేఖ, చిన్నారెడ్డిపై వేటు తప్పదా?..

మొదటిపేజీ తరువాయి

కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి వెల్లడించారు.

మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో వ్యక్తుల కంటే పార్టీ, క్రమశిక్షణే ముఖ్యమని స్పష్టం చేశారు. పార్టీకి నష్టం కలిగించే వ్యాఖ్యలను ఉపేక్షించబోమని చెప్పారు. నేతలు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ అంశాన్ని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మల్లు రవి చెప్పారు. అధిష్ఠానమే తుది నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని పార్టీ క్రమశిక్షణా కమిటీ ప్రతిపాదించినట్లు సమాచారం. గతంలో హెచ్చరికలు చేసినా ఆమె వైఖరిలో మార్పు రాలేదని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

ఇదే సమయంలో క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా పనిచేసిన చిన్నారెడ్డిపై కూడా చర్యలకు సిఫార్సు చేసినట్లు రవి చెప్పారు. ఆయనను ప్లానింగ్ కమిషన్ నుంచి తొలగించాలని కమిటీ ప్రతిపాదించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

ఇద్దరు నేతలపై చర్యలు తీసుకోకపోతే పార్టీకే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడినట్లు సమాచారం. పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే నేతల విషయంలో కఠినంగా ఉండాలని కమిటీ సూచించినట్లు తెలుస్తోంది.

మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత పరకాల అసెంబ్లీ టికెట్ అంశంలో సీఎం రేవంత్‌రెడ్డిని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అభ్యర్థిని ఎన్నుకోవడానికి రేవంత్ రెడ్డి ఎవరంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని సవాల్ విసిరారు. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సీరియస్‌గా స్పందించి సురేఖకు షోకాజ్ నోటీసు ఇచ్చింది.


ఇక వనపర్తి రాజకీయాల విషయంలో చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు మరో వివాదానికి దారితీశాయి. తనకు కాకుండా డబ్బులకు ఆశపడి ఇతరులకు టికెట్ ఇచ్చారని ఆయన ఆరోపించారు. పార్టీ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సీనియర్ నేత జీవన్‌రెడ్డిలా తాను కూడా తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీ చిన్నారెడ్డికి నోటీసు ఇచ్చింది.



'వెల్ఫేర్' దగాకోర్

మొదటిపేజీ తరువాయి

ప్రజలను టార్గెట్ చేసి నిండా ముంచేసినట్లు ఈడీ గుర్తించింది. విశాఖపట్నంలో 'సొంత ఇల్లు హౌస్ ప్లాట్' (Own Your House Plot) ఇస్తామంటూ ఆకర్షణీయమైన మోసపూరిత పథకాలను ప్రవేశ పెట్టి అమాయక పెట్టుబడిదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు సుస్పష్టం అయింది. పొంజీ/చిట్ ఫండ్ తరహా మోసానికి పాల్పడి, డబ్బులు రెట్టింపు చేస్తామనే ఆశ కల్పించి, కొన్ని పథకాల ద్వారా డిపాజిట్ చేసిన డబ్బును కొద్ది రోజుల్లోనే రెట్టింపు చేస్తామని పెట్టుబడిదారులను నమ్మించారు. ఈడీ దర్యాప్తు ప్రకారం, వీరు పాత పెట్టుబడిదారుల మెచ్యూరిటీ సొమ్మును చెల్లించడానికి కొత్తగా చేరిన ఇన్వెస్టర్ల నుండి వసూలు చేసిన నిధులను ఉపయోగించారు. వెల్ఫేర్ గ్రూపు ద్వారా సేకరించిన ప్రజల సొమ్మును రియల్ ఎస్టేట్ ల్యాండ్ లావాదేవీలకు ఉపయోగించకుండా, సంస్థ డైరెక్టర్లు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు లగ్జరీ వస్తువుల కొనుగోలుకు మళ్లించినట్లు నిర్ధారణ అయింది. నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజల నుండి అనధికారికంగా సేకరించిన డిపాజిట్ల వివరాలను దాచిపెట్టేందుకు సంస్థ యొక్క ఆర్థిక నివేదికలు మరియు అకౌంట్ బుక్స్‌ను తారుమారు చేసినట్లు తెలుస్తోంది. భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా అసలు విలువను తొక్కిపెట్టి, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టేలా అక్రమ లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో వేలాది మంది నుండి వందల కోట్లు వసూలు చేసిన తర్వాత, వీరు ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయాలను (బ్రాంచ్‌లను) రాత్రికి రాత్రే మూసివేసి బోర్డు తిప్పేశారు. దీంతో పెట్టుబడిదారులకు అటు ప్లాట్లు రాక, ఇటు డబ్బులు తిరిగి దొరక్క రోడ్డున పడ్డారు. ఈ అక్రమాలపై ఒడిశా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగి విజయ ప్రసాద్ నివాసాలపై దాడులు నిర్వహించింది. ఈ సోదాలలో భాగంగా రూ. 1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లను సీజ్ చేయడంతో పాటు సంస్థకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. వెల్ఫేర్ గ్రూప్ సంస్థకు సంబంధించిన ఆర్థిక అక్రమ లావాదేవీలు మరియు రియల్ ఎస్టేట్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చట్టపరంగా కఠినమైన దర్యాప్తు చర్యలను చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఏ) కింద ఆగస్టు 2026 లో ఈడీ అధికారిక ప్రకటన విడుదల చేస్తూ .. తమ సోదాల్లో అక్రమ లావాదేవీలకు సంబంధించిన రూ. 1.01 కోట్ల విలువైన పక్కా నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. వెల్ఫేర్ నిధుల మళ్మింపు ద్వారా కొనుగోలు చేసినట్లు భావిస్తున్న 6 హైఎండ్ లగ్జరీ కార్లను ఈడీ సీజ్ చేసింది. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును దాచేందుకు మరియు ఇతర లావాదేవీల కోసం ఉపయోగించిన సంస్థ మరియు దాని డైరెక్టర్లకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను ఈడీ తక్షణమే స్తంభింపజేసింది. దీనివల్ల నిధులు మరికొన్ని చోట్లకు చేతులు మారకుండా అడ్డుకట్ట వేసింది. నిందితుల ఆస్తులు, మనీ ట్రయిల్ గుర్తింపు, ఒడిశా క్రైమ్ బ్రాంచ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ లోతైన దర్యాప్తు చేస్తోంది. రూ. 2,000 కోట్లకు పైగా వసూలు చేసిన డిపాజిట్లు ఏ విధంగా మళ్లించబడ్డాయి అనే మనీ ట్రయిల్ (ఆర్థిక మూలాలు) ను తెలుసుకోవడానికి స్వాధీనం చేసుకున్న కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు మరియు హార్డ్ డిస్క్‌లను ఈడీ క్షుణ్ణంగా విశ్లేషిస్తోంది. బాధిత పెట్టుబడిదారులకు న్యాయం చేసేలా, అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను ముందస్తుగా అటాచ్ చేసేందుకు ఈడీ తదుపరి చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, పలు ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థల ద్వారా నమోదైన కోర్టు కేసులు మరియు వాటి ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జార్ఖండ్‌లోని సీబీఐ ఆర్థిక నేరాల విభాగం (EOW, Ranchi) మరియు అవినీతి నిరోధక శాఖ (ACB, Dhanbad) సెప్టెంబర్ 13, 2017న వెల్ఫేర్ సంస్థపై ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేసింది. ప్రజల నుండి డిపాజిట్లు వసూలు చేసి మోసం చేయడం (Deposit Mobilisation), నమ్మకద్రోహం (Criminal Breach of Trust) వంటి చట్టవిరుద్ధ చర్యల పై ఈ కేసు నడుస్తోంది. జార్ఖండ్‌లోని కోడెర్మా బ్రాంచ్‌లో పెట్టుబడిదారుల నుండి భారీగా వసూలు చేసిన నిధులను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టారనే ఆరోపణలపై సీబీఐ ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్లు మరియు విచారణ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఒడిశాలో సుమారు రూ. 2 కోట్లకు పైగా నగదు డిపాజిట్లను వసూలు చేసి, బోర్డు తిప్పేసిన కేసులో ఒడిశా క్రైమ్ బ్రాంచ్ (EOW) పోలీసులు మళ్ల విజయ ప్రసాద్‌ను సెప్టెంబర్ 2021లో విశాఖపట్నంలో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఒడిశాకు తరలించారు. ఈ కేసు ఒడిశా డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణ చట్టం, 2011 (OPID Act, 2011) మరియు ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధ) చట్టం, 1978 కింద నమోదైంది. ఒడిశాలోని ప్రత్యేక కోర్టులో ఈ కేసు విచారణ దశలో ఉంది. జార్ఖండ్ సీఐడీ మరియు లోకల్ పోలీస్ కేసులు జార్ఖండ్‌లోని చైబాసా వంటి పలు ప్రాంతాల్లో స్థానిక బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జార్ఖండ్ సీఐడీ మరియు స్థానిక పోలీసులు కంపెనీ డైరెక్టర్లపై ఐపీసీ సెక్షన్లు 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం), 120బి (క్రిమినల్ ప్లాన్) కింద కేసులు నమోదు చేశారు. ఎన్‌సిఎల్‌టి (NCLT) మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) విచారణ జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు కోల్‌కతా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ సంస్థపై కంపెనీల చట్టం కింద ప్రత్యేక విచారణ జరిపింది. ఈ సంస్థ అక్రమాలకు పాల్పడిందని తేలడంతో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) లో కూడా దీనికి సంబంధించిన కార్పొరేట్ మరియు దివాలా ప్రక్రియల లీగల్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ కేసు (2026)పైనున్న సీబీఐ, ఒడిశా మరియు జార్ఖండ్ కేసులను (Predicate Offences) ప్రాతిపదికగా తీసుకుని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద ఒక సమగ్ర లీగల్ కేసును నమోదు చేసింది. ఆగస్టు 2026 లో జరిపిన సోదాల అనంతరం ఈ కేసు పరిధి మరింత విస్తరించింది. నిందితులపై కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లైంట్ (చార్జ్‌షీట్) దాఖలు చేసేందుకు మరియు సేకరించిన రూ. 2,000 కోట్ల నిధుల మళ్మింపుపై లీగల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చేందుకు ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఈ సంస్థపై ఐదుకు పైగా రాష్ట్రాల్లో క్రిమినల్, సివిల్ మరియు మనీ లాండరింగ్ కోణాల్లో వివిధ కోర్టుల్లో సమాంతరంగా విచారణలు నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా వెల్ఫేర్ బాధితులు సరస్వతి వేసిన కేసు, ఆంధ్రప్రదేశ్‌లో గుడివాడలో నమోదు చేసిన కేసుతో పాటు వివిధ ప్రాంతాల్లో బాధితులు నమోదు చేసిన కేసులు కూడా కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా తనకు ఏమీ పట్టనట్టు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వెల్ఫేర్ ఎమ్డీ మళ్ల విజయ ప్రసాద్, ఆ సంస్థ డైరెక్టర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుపై బాధితులు అగ్రహోదాగ్రులు అవుతున్నారు.



ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేరు కానీ..

- **విదేశీ విద్య అందిస్తారంట!**
- **కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన బండి సంజయ్**
- **ఫీజు బకాయిలు అందకపోవడంతో విద్యార్థులు మానసిక క్షోభకు గురవుతున్నారన్న ఆవేదన**
- **బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్న సంజయ్**

తెలంగాణ బ్యూరో, మనసులో మాట

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఉన్న విద్యా సంస్థలకే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని... అలాంటప్పుడు విదేశీ విద్యను అందిస్తామని, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రాష్ట్రానికి రప్పిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఫీజు బకాయిలు అందకపోవడంతో రాష్ట్రంలో అనేక కళాశాలలు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయని బండి సంజయ్ తెలిపారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని, అయినా సీఎంకు పట్టకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. బకాయిలు అడిగిన కళాశాల యాజమాన్యాలను బెదిరించడం తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదని, ఈ రీయింబర్స్‌మెంట్ నిలిచిపోవడం వల్ల ముఖ్యంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఒకేసారి (వన్ టైం సెటిల్‌మెంట్) బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశారు. హామీలు ఇచ్చి మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతోందని విమర్శించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించే వరకు తమ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో తలెత్తే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?

మొదటిపేజీ తరువాయి

సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానందతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తప్పు చేసింది ప్రభుత్వమైతే, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని ప్రశ్నించారు.

వందలాది కాలనీల అధ్యక్షులు, వేలాది మంది బాధితులు తమ భూములను నిషేధిత 22ఏ జాబితాలో పెట్టారంటూ ఆవేదనతో ఇక్కడికి వచ్చారని హరీశ్ రావు పేర్కొన్నారు. "భూములను 22ఏలో పెట్టడం మీ వంతు.. మళ్లీ వాటిని తొలగించుకోవడానికి దరఖాస్తులు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరగడం ప్రజల వంతా?" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సూటిగా నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పును వెంటనే సవరించాల్సిన బాధ్యత మంత్రిపైనే ఉందన్నారు. లక్షలాది మంది ఆస్తులను రాత్రికి రాత్రి 22ఏ జాబితాలో చేర్చి, ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపడ్డారు.

30 శాతం కమీషన్ల దురాశతోనే ఈ భూములన్నింటినీ 22ఏలో పెట్టారంటూ హరీశ్ రావు ఆరోపించారు. మంత్రి అత్యాశ ఏదో ఒకరోజు ఆయన దుఃఖానికి కారణమవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ కుట్రల వల్ల లక్షలాది మంది జీవితాలు నాశనమవుతున్నాయని... పిల్లల పెళ్లిళ్లు ఆగిపోతున్నాయని, దవాఖాన ఖర్చుల కోసం ఆస్తులను బ్యాంకుల్లో కుదువ పెడదామంటే బ్యాంకులు సైతం తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాపర్టీల విలువలు పడిపోయి, అప్పు పుట్టక, ఆస్తులు అమ్ముకోలేక బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కాబట్టి ప్రజలతో ఆన్‌లైన్ దరఖాస్తులు పెట్టించకుండా, ప్రభుత్వం వెంటనే ఈ 22ఏ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్త్‌లిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

జీవో 77పై రగడ..

మొదటిపేజీ తరువాయి

ఆరోపిస్తూ తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసింది. స్టేట్ ఫిల్మ్ ఛాంబర్, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి కీలక భాగస్వామ్య పక్షాలను సంప్రదించకుండా, కేవలం తెలుగు యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ ధరల పెంపు వల్ల ఎగ్జిబిటర్లకు ఎటువంటి లాభం లేదని, థియేటర్ల నిర్వహణ, సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు వంటి ఆర్థిక భారాలన్నింటినీ తామే భరిస్తున్నామని వారు స్పష్టం చేశారు. కరోనా అనంతర కాలంలో ప్రేక్షకులకు మెరుగైన అనుభూతిని అందించేందుకు గత మూడేళ్లలో సుమారు రూ. 300 కోట్లు వెచ్చించి థియేటర్లను ఆధునికీకరించామని, అయితే ప్రస్తుత నిబంధనల వల్ల టికెట్ ధరలను నిర్ణయించే హక్కును కూడా కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నూతన నిబంధనల ప్రకారం టైర్2, టైర్3 పట్టణాల్లోని ఎయిర్‌కూల్డ్ థియేటర్లను ఏసీ థియేటర్లుగా మార్చాలంటే ఒక్కో స్క్రీన్‌కు సుమారు రూ. 60 నుండి 80 లక్షల వరకు వ్యయమవుతుందని, ఈ ఆర్థిక భారాన్ని భరించలేక ఇప్పటికే అనేక థియేటర్లు మూతపడ్డాయని వారు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 400కు పైగా సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఉండగా, వాటిపై సుమారు 20,000 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని గుర్తుచేశారు. ఈ జీవో అమలులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని థియేటర్లు మూతపడి, ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో, చిత్ర పరిశ్రమకు వెన్నెముకగా నిలిచే ఎగ్జిబిటర్ల ప్రయోజనాలను కాపాడే విధంగా జీవో 77ను పునఃసమీక్షించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఆయన చొరవ తీసుకుని తమ సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.



రేవంత్ అమెరికా టూర్ రద్దు.. కిషన్ రెడ్డి కౌంటర్..!

- పర్యటన రద్దుపై రాజకీయ దుమారం
- అనుమతులు నిరాకరించడం కొత్త కాదన్న కిషన్ రెడ్డి
- రేవంత్‌పై కేంద్ర మంత్రి సంచలన ఆరోపణలు
- విదేశీ టూర్‌పై కాంగ్రెస్-బీజేపీ వార్



తెలంగాణ బ్యూరో, మనసులో మాట

తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించడంపై దిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పర్యటనకు అడ్డంకులు సృష్టించిందని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఆయన పూర్తిగా ఖండించారు. విదేశీ పర్యటనలకు అనుమతులు నిరాకరించడం అనేది కేవలం ఒక సాధారణ పరిపాలనా ప్రక్రియ మాత్రమేనని, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

నిబంధనలు కొత్తవి కావు..

కాంగ్రెస్ హయాం నుంచే ఉన్నాయి

కేంద్రమంత్రులు లేదా రాష్ట్రాల ముఖ్యమంత్రులు అధికారిక విదేశీ పర్యటనలకు వెళ్లేటప్పుడు విదేశాంగ శాఖ అనుమతి తీసుకోక తప్పదని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విదేశాంగ నియమావళి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి, గతంలో కాంగ్రెస్ హయాం నుంచే అమల్లో ఉందని గుర్తుచేశారు. గతంలో 2005లో నరేంద్ర మోదీ గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వలేదని చెప్పారు. ఈ ఏడాది జనవరిలో రేవంత్ రెడ్డి హార్వర్డ్ బిజినెస్ స్కూల్ వెళ్లేందుకు, ఆ తర్వాత లండన్ పర్యటనలకు కేంద్రమే అనుమతులు ఇచ్చిందని, కాబట్టి ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు.

అర్హత లేని వ్యక్తులను కలిసేందుకు ప్రయత్నం?

ముఖ్యమంత్రి పర్యటనల విషయంలో అధికారులు అనేక అంశాలను సేకరించి, ఆయా సమావేశాల్లో పాల్గొనే వ్యక్తుల స్థాయి, వారి బ్యాక్‌గ్రౌండ్ , దేశ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటారని విశ్లేషించారు. రేవంత్ రెడ్డి తన హోదాకు తగిన వ్యక్తులను కాకుండా అర్హత లేని వారిని కలవాలని నిర్ణయించుకున్నారని ఆరోపించారు. భారత ప్రధానిని ఉగ్రవాదితో పోల్చి, పాకిస్తాన్‌కు అనుకూలంగా ఉండే న్యూయార్క్ మేయర్ మమ్దానీని కలవడానికి సీఎం ప్రయత్నించారని, దీనిపై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కేంద్రమంత్రులకు కూడా

పర్యటనలు నిరాకరిస్తారు

విదేశాంగ విధానాలు, క్లియరెన్సులు లభించకపోవడం వంటి సాధారణ సాంకేతిక కారణాల వల్ల గతంలో తాను కెనడా, రష్యాలకు వెళ్లే పర్యటనలను కూడా విదేశాంగ శాఖ తిరస్కరించిందని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇలా అనేకమంది కేంద్రమంత్రుల విషయంలో జరుగుతుందని, ఇది ఏదో రేవంత్ రెడ్డికి మాత్రమే జరిగిన అన్యాయంలాగా ప్రచారం చేయడం హాస్యాస్పదమని దుయ్యబట్టారు. సీఎం తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే కేంద్రంపై నిందలు వేస్తున్నారని వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ రోడ్లపై పెరిగిన దుమ్ము కాలుష్యం

తెలంగాణ బ్యూరో, మనసులో మాట:

హైదరాబాద్‌లో రోడ్లపై దుమ్ము కాలుష్యం పెరుగుతోంది. టీజీపీసీబీ, ఐఐటీ కాన్పూర్ నిర్వహించిన అధ్యయనంలో రోడ్డు దుమ్ము PM10లో సుమారు 32శాతం, PM2.5లో 26శాతం వరకు కారణమవుతున్నట్లు గుర్తించారు. అధ్యయనం ప్రకారం రోడ్లపై సిల్ట్ పేరుకుపోవడం 5 నుంచి 15 g/m□ వరకు ఉంది. అయితే, ఇది 3 g/m□ కంటే తక్కువగా ఉండాలని అధికారులు వెల్లడించారు. సనత్‌నగర్‌లోని టీజీపీసీబీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం అన్ని భాగస్వామ్య శాఖలతో వర్క్ షాపు నిర్వహించారు. క్యూర్ పరిధిలో స్వీపింగ్ యంత్రాల సామర్థ్యాన్ని పెంచడంతోమ రోడ్డు దుమ్మును తగ్గించి, వాయు నాణ్యతను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని వర్క్ షాపు నిర్ణయించింది. క్యూర్ ప్రాంతంలో స్వీపింగ్ యాంత్రాల ద్వారా సిల్ట్ తొలగింపు సామర్థ్యంపై టీజీపీసీబీ, ఐఐటీ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయన ఫలితాలను సంబంధిత అధికారులకు వివరించారు. ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ ఖురేషీ స్వీపింగ్ యంత్రాల పనితీరు, వాటి నిర్వహణ విధానం మరియు పనితీరును మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు.

టీజీపీసీబీ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ బి. రఘు మాట్లాడుతూ, ఈ అధ్యయనం ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. స్వీపింగ్ యంత్రాలను సమర్థవంతంగా వినియోగించినట్లయితే, పరిసర వాయు నాణ్యత 15-20శాతం వరకు మెరుగుపడే అవకాశం ఉందని, తద్వారా జాతీయ పరిసర వాయు నాణ్యత ప్రమాణాలను చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎన్వీఏపీ నోడల్ అధికారి డా. డి. ప్రసాద్, ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్టు జయశ్రీ వాయు కాలుష్య మూలాల నియంత్రణ కోసం చేపడుతున్న చర్యలను వివరించారు.

వన మహోత్సవంలో 86 శాతం లక్ష్యం పూర్తి

తెలంగాణ బ్యూరో, మనసులో మాట:

రాష్ట్రంలో ఇటీవల కురుస్తున్న వర్షాలను సద్వినియోగం చేసుకుంటూ వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు, ఉపాధి హామీ పనులు, నీటి సంరక్షణ, జీవనోపాధి, ఆస్తుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లాస్థాయి అధికారులతో మంత్రి సీతక్క మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముందుగానే ప్రారంభించి ఇప్పటికే 86 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 5.32 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు వెల్లడించారు. మిగిలిన లక్ష్యాన్ని కూడా వర్షాలు అనుకూలంగా ఉన్న ఈ సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాగులు, వంకలు, రహదారులకు ఇరువైపులా, చెరువుల పరిసరాలు, శ్మశాన వాటికలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు తదితర ప్రాంతాలను వినియోగించుకుని మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తయినట్లు భావించకుండా వాటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేసి వన మహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలన్నారు.



పని కల్పించడమే ప్రథమ బాధ్యత..

ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందాలని, కూలీలు తమ నివాస ప్రాంతానికి సమీపంలోనే పని పొందేలా ప్రతి ఆవాసంలో తగిన పనులను ప్రారంభించాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో సరిపడా పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బందికి కూలీల సమీకరణ బాధ్యతలను స్పష్టంగా అప్పగించాలన్నారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని సీతక్క ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాల రీచార్జ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆదివాసీ, గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా

వనమహోత్సవం..

రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ప్రత్యేక వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అటవీ దళాల అధిపతి వినయ్ కుమార్ మంఖాల్ రేంజ్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యమన్నారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.

పించన్లపై సమగ్ర పరిశీలన జరగాలి..

చేయూత పింఛన్లకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. వచ్చేనెల నుంచి కొత్త పింఛన్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అర్హతను నిర్ధారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్‌లను కుట్టే అవకాశం మహిళా సంఘాలకు లభించిందని, ఈ అవకాశాన్ని మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు మరింత బలం చేకూర్చే విధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడా ఫిర్యాదులు రాకుండా, మహిళా సంఘాల పనితీరుకు ప్రశంసలు వచ్చేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. వన మహోత్సవం, ఉపాధి హామీ, నీటి సంరక్షణ తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి మంచి ఫలితాలు సాధించే అధికారులు, సిబ్బందిని ప్రోత్సహిస్తామని సీతక్క తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకాలు అందించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

టిమ్స్‌లో ఇక సర్జరీలు..

- నిమ్స్ తరహాలో తక్కువ ధరకే వైద్యం.!
- రోజుకు 600 మందికి ఓపీ సేవలు
- త్వరలోనే పూర్తిస్థాయి సర్జరీలకు గ్రీన్ సిగ్నల్
- నిమ్స్ తరహాలో చవకైన టారిఫ్‌లు
- మల్టీ లెవల్ పార్కింగ్, పీజీ హాస్టళ్లకు ఆమోదం



హైదరాబాద్, మనసులో మాట

హైదరాబాద్ వాసులతో పాటు తెలంగాణ నలుమూలల నుంచి వచ్చే రోగులకు అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్) ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి సమావేశం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన మంగళవారం నాడు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో జరిగింది. ఈ భేటీలో ఆసుపత్రి అభివృద్ధి, కొత్త సేవల ప్రారంభం , మౌలిక వసతుల కల్పనకు సంబంధించి పలు ఆసక్తికరమైన నిర్ణయాలకు ఈసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

త్వరలోనే సర్జరీలు ప్రారంభం..

రోజుకు 600 మందికి ఓపి

ప్రస్తుతం టిమ్స్ ఆసుపత్రికి ప్రతి రోజూ సగటున 600 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారని, వారికి నాణ్యమైన వైద్య సేవలతో పాటు డే కేర్ ప్రొసీజర్లను కూడా అందిస్తున్నామని డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ మంత్రికి వివరించారు. రోగులకు మెరుగైన ఆపరేషన్ సేవలు అందించేందుకు ఆసుపత్రిలోని ఐసీయూలు, ఆపరేషన్ థియేటర్లు , డయాగ్నస్టిక్ పరికరాలను పూర్తిస్థాయిలో స్టెరిలైజేషన్ చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే పూర్తిస్థాయి సర్జరీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

నిమ్స్ టారిఫ్‌లు, సర్వీస్ రూల్స్ అమలు

టిమ్స్‌లో వైద్యులు, సిబ్బంది నియామకాల కోసం నిజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) సర్వీస్ రూల్స్‌ను అనుసరించాలని ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నిర్ణయించింది. దీనికి తోడు నిమ్స్‌లో అమలులో ఉన్న చవకైన, సమగ్రమైన టారిఫ్‌లనే టిమ్స్‌లో కూడా అమలు చేయడానికి ఆమోదం తెలిపారు. దీనివల్ల రెండు ప్రధాన ప్రభుత్వ వైద్య సంస్థల మధ్య చార్జీల విధానంలో ఏకరూపత రావడంతో పాటు, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం తక్కువ ధరకే అందుబాటులోకి రానుంది. అలాగే ఆసుపత్రి ఆర్థిక లావాదేవీలను ట్రస్ట్ అండ్ రిటెన్షన్ అకౌంట్ (TRA) ద్వారా నిర్వహించేందుకు అవసరమైన బ్యాంకింగ్ సేవలను సమన్వయం చేసేందుకు ఈసీ ఆమోదముద్ర వేసింది.

మల్టీ లెవల్ పార్కింగ్, పీజీ హాస్టళ్ల నిర్మాణం

రోగులు, వారి సహాయకులు , ఆసుపత్రి సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులను భారీగా విస్తరించనున్నారు. ఆసుపత్రికి వచ్చే వాహనాల కోసం మల్టీ లెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటుతో పాటు రోగుల సహాయకుల సౌకర్యార్థం అదనపు టాయిలెట్ కాంప్లెక్స్ నిర్మించే ప్రతిపాదనలకు ఈసీ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా, నిమ్స్ తరహాలోనే టిమ్స్‌లోనూ పీజీ మెడికల్ కాలేజీని ప్రారంభించనున్న నేపథ్యంలో, పీజీ వైద్య విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్‌ను అత్యాధునిక వైద్యం, వైద్య విద్య , పరిశోధనలకు కేంద్ర బిందువుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవిందర్ నాయక్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ తదితర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

గాయత్రి త్రిసాకు సీఎం రేవంత్ అభినందనలు..

- సీఎంను కలిసిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ పతక విజేతలు
- శాలువాతో సత్కరించిన రేవంత్ రెడ్డి
- క్రీడాకారులకు అండగా తెలంగాణ ప్రభుత్వం
- ఒలింపిక్స్‌లోనూ సత్తా చాటాలని ఆకాంక్ష



తెలంగాణ బ్యూరో, మనసులో మాట

తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించడంపై దిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పర్యటనకు అడ్డంకులు సృష్టించిందని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఆయన పూర్తిగా ఖండించారు. విదేశీ పర్యటనలకు అనుమతులు నిరాకరించడం అనేది కేవలం ఒక సాధారణ పరిపాలనా ప్రక్రియ మాత్రమేనని, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

నిబంధనలు కొత్తవి కావు..

కాంగ్రెస్ హయాం నుంచే ఉన్నాయి

కేంద్రమంత్రులు లేదా రాష్ట్రాల ముఖ్యమంత్రులు అధికారిక విదేశీ పర్యటనలకు వెళ్లేటప్పుడు విదేశాంగ శాఖ అనుమతి తీసుకోక తప్పదని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విదేశాంగ నియమావళి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి, గతంలో కాంగ్రెస్ హయాం నుంచే అమల్లో ఉందని గుర్తుచేశారు. గతంలో 2005లో నరేంద్ర మోదీ గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వలేదని చెప్పారు. ఈ ఏడాది జనవరిలో రేవంత్ రెడ్డి హార్వర్డ్ బిజినెస్ స్కూల్ వెళ్లేందుకు, ఆ తర్వాత లండన్ పర్యటనలకు కేంద్రమే అనుమతులు ఇచ్చిందని, కాబట్టి ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు.

అర్హత లేని వ్యక్తులను కలిసేందుకు ప్రయత్నం?

ముఖ్యమంత్రి పర్యటనల విషయంలో అధికారులు అనేక అంశాలను సేకరించి, ఆయా సమావేశాల్లో పాల్గొనే వ్యక్తుల స్థాయి, వారి బ్యాక్‌గ్రౌండ్ , దేశ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటారని విశ్లేషించారు. రేవంత్ రెడ్డి తన హోదాకు తగిన వ్యక్తులను కాకుండా అర్హత లేని వారిని కలవాలని నిర్ణయించుకున్నారని ఆరోపించారు. భారత ప్రధానిని ఉగ్రవాదితో పోల్చి, పాకిస్తాన్‌కు అనుకూలంగా ఉండే న్యూయార్క్ మేయర్ మమ్దానీని కలవడానికి సీఎం ప్రయత్నించారని, దీనిపై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కేంద్రమంత్రులకు కూడా

పర్యటనలు నిరాకరిస్తారు

విదేశాంగ విధానాలు, క్లియరెన్సులు లభించకపోవడం వంటి సాధారణ సాంకేతిక కారణాల వల్ల గతంలో తాను కెనడా, రష్యాలకు వెళ్లే పర్యటనలను కూడా విదేశాంగ శాఖ తిరస్కరించిందని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇలా అనేకమంది కేంద్రమంత్రుల విషయంలో జరుగుతుందని, ఇది ఏదో రేవంత్ రెడ్డికి మాత్రమే జరిగిన అన్యాయంలాగా ప్రచారం చేయడం హాస్యాస్పదమని దుయ్యబట్టారు. సీఎం తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే కేంద్రంపై నిందలు వేస్తున్నారని వ్యాఖ్యానించారు.



బంగారు రుణాలు: శ్రేయస్సా?

ఆర్థిక ఒత్తిడా?

ఇటీవల ఒక వార్త దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. భారత్‌లో బంగారంపై రుణాల పరిమాణం బైక్ లోన్లను అధిగమించింది. చాలా మంది దీన్ని బ్యాంకింగ్ రంగ విజయంగా, గోల్డ్ లోన్ వ్యాపార విస్తరణగా విశ్లేషిస్తున్నారు. కానీ, ఇది ప్రజల బాగోగులకు గుర్తు అని గమనించాలి. ప్రతి గణాంకం వెనక ఒక సామాజిక వాస్తవం దాగుంటుందన్న సంగతిని మర్చిపోకూడదు.

ఆర్‌బీఐ తాజా ఆర్థిక స్థిరత్వ నివేదిక ప్రకారం, 2024 మార్చి నుంచి గోల్డ్ లోన్లు సుమారు 42 శాతం వార్షిక సమ్మిళిత వృద్ధి (సీఏజీఆర్)ని నమోదు చేశాయి. గృహ రుణాలను మినహాయిస్తే, రిటైల్ రుణాల్లో అత్యంత వేగంగా పెరుగుతున్న విభాగాల్లో గోల్డ్ లోన్లు ఒకటిగా మారాయి. ఈ సంఖ్యలు వృద్ధిని సూచిస్తున్నా, అది శ్రేయస్సుకు సంకేతమా, ఆర్థిక ఒత్తిడికి సూచనా అనేది పెద్ద ప్రశ్న. బైక్ లోన్, గోల్డ్ లోన్ రెండూ ఒకే రకమైన రుణాలు కాదనేది విస్పష్టం. బైక్ లోన్ తీసుకునే వ్యక్తి భవిష్యత్తుపై నమ్మకంతో ముందడుగు వేస్తాడు. ఉద్యోగానికి వెళ్లడానికి, వ్యాపారాన్ని విస్తరించడానికి, కుటుంబ సౌకర్యం కోసం కొత్త వాహనాన్ని కొనుగోలు చేస్తాడు. అంటే బైక్ లోన్ అనేది కొత్త ఆస్తిని సృష్టించే రుణం. ఈ అప్పు వెనక భవిష్యత్తులో ఆదాయం పెరుగుతుందనో, విలువైన సమయం మిగులుతుందనో ఆశ ఉంటుంది.

ఆర్థిక లావాదేవీగా చూడకూడదు...


గోల్డ్ లోన్ అనేది కొత్త ఆస్తిని కొనుగోలు చేయడానికి తీసుకునే అప్పు కాదు. ఇప్పటికే ఇంట్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి నగదు సమకూర్చుకోవడం. వైద్య ఖర్చులు, పిల్లల చదువులు, వ్యవసాయ పెట్టుబడులు, చిన్న వ్యాపార నిర్వహణ, రోజువారీ జీవన వ్యయాలు వంటి అత్యవసర అవసరాల కోసం కుటుంబాలు తమ దగ్గర బంగారం రూపంలో ఉన్న ఆస్తిని తాత్కాలికంగా బ్యాంకులో కుదువపెట్టి రుణం తీసుకుంటాయి. అందుకే గోల్డ్ లోన్ అనేది చాలాసార్లు ఆర్థిక అవకాశానికి కాదు, ఆర్థిక ఒత్తిడికి ప్రతిబింబం. భారతీయ కుటుంబాల్లో బంగారం ఒక విలాస వస్తువు కాదు. అది అత్యవసర నిధి. ప్రపంచ గోల్డ్ కౌన్సిల్ అంచనా ప్రకారం, భారతీయ కుటుంబాల వద్ద 25వేల టన్నులకు పైగా బంగారం ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గృహ బంగారం నిల్వ అని భావిస్తారు. అందుకే బంగారాన్ని తాకట్టు పెట్టడం అంటే కేవలం ఒక ఆర్థిక లావాదేవీ కాదు, ఒక కుటుంబం తన చివరి భరోసాను వినియోగించుకోవడం. గత కొన్నేళ్లలో బంగారం ధరలు గణనీయంగా పెరగడంతో, స్వర్ణంపై ఎక్కువ రుణం పొందే అవకాశం ఏర్పడింది. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు గోల్డ్ లోన్లను వేగంగా, తక్కువ పత్రాలతో అందించడం కూడా ఈ రంగం విస్తరణకు దోహదపడింది.

బైక్ లోన్ల వృద్ధి మందగించడం కూడా చిన్న విషయం కాదు. కొత్త వాహనం కొనుగోలు చేయడం అంటే భవిష్యత్తుపై నమ్మకం. ఉద్యోగ భద్రత, ఆదాయ స్థిరత్వం, వినియోగదారుల విశ్వాసాల కలయిక. ఆ నమ్మకం బలహీనపడితే కుటుంబాలు కొత్త కొనుగోళ్లను వాయిదా వేస్తాయి. అంటే ఒకవైపు కొత్త ఆస్తుల సృష్టి మందగిస్తోంది. మరోవైపు ఇప్పటికే ఉన్న ఆస్తులను తాకట్టు పెట్టి నగదు సమకూర్చుకునే పరిస్థితులు పెరుగుతున్నాయి. ఇదంతా కుటుంబాల నగదు ప్రవాహంలో ఏర్పడుతున్న ఒత్తిడికి సంకేతం. రిజర్వ్ బ్యాంక్ మరో ఆసక్తికరమైన విషయాన్ని చెబుతోంది. భారతీయ కుటుంబాల మొత్తం అప్పులు 2025 నాటికి దేశ జీడీపీలో సుమారు 45 శాతానికి చేరుకున్నాయి. ఇది అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే మరీ ఎక్కువేమీ కాకపోయినా, వేగంగా పెరుగుతున్న వినియోగ రుణాల ధోరణిని విధాన నిర్ణేతలు గమనిస్తున్నారు. ఎందుకంటే అప్పులు పెరగడం కంటే, వాటినెందుకు తీసుకుంటున్నారన్నదే ఆర్థిక వ్యవస్థకు కీలకం.

కుటుంబాలపై ఒత్తిడికి సూచన

ఉత్పాదక ఆస్తులను సృష్టించే రుణాలు సంపదను పెంచుతాయి. ఇప్పటికే ఉన్న ఆస్తులను తాకట్టు పెట్టి వినియోగ వ్యయాలను తీర్చే రుణాలు ఆర్థిక బలహీనతకు సంకేతాలుగా మారవచ్చు. అందుకే గోల్డ్ లోన్లు బైక్ లోన్లను అధిగమించాయనేది భారతీయ కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై ఒక హెచ్చరిక కూడా కావచ్చు. గణాంకాలు ఎప్పుడూ అబద్ధం చెప్పవు. అలాగని పూర్తి సత్యాన్నీ వెల్లడించవు. ఆ సత్యం గణాంకాల వెనక దాగి ఉన్న కుటుంబాల జీవితాల్లో, ఉద్యోగం కోల్పోయిన వ్యక్తిలో, పెరుగుతున్న వైద్య ఖర్చుల్లో, వ్యవసాయ సంక్షోభంలో, చిన్న వ్యాపారుల నగదు కొరతలో ఉంటుంది. గోల్డ్ లోన్లు పెరగడం ఒక బ్యాంకింగ్ విజయగాథ కావచ్చు. కానీ అదే సమయంలో అది భారతీయ కుటుంబాల ఆర్థిక ఆరోగ్యంపై మోగుతున్న హెచ్చరిక గంట కూడా కావచ్చు. కొత్త ఆస్తిని కొనడానికి తీసుకునే రుణం అభివృద్ధికి సంకేతం. ఉన్న ఆస్తిని తాకట్టు పెట్టి జీవన అవసరాలు తీర్చుకునే రుణం ఆర్థిక ఒత్తిడికి సూచన అన్న ప్రాథమిక సూత్రాన్ని అందరూ గుర్తుంచుకుంటే మేలు.

డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక



అమెరికాలో అత్యంత లోతైన ల్యాబ్..

ఒకప్పటి బంగారు గనిలో అద్భుతం

- ఒకప్పుడు అతిపెద్ద బంగారు గనిగా హోమ్‌స్టేక్ మైన్
- ఇప్పుడు పరిశోధన కేంద్రంగా మారిన గని
- ప్రయోగాలను కాపాడేందుకు 1.5 కిలోమీటర్ల లోతున ల్యాబ్
- డార్క్ మ్యాటర్, న్యూట్రినోలపై కీలక ప్రయోగాలు

నేషనల్ బ్యూరో, మనసులో మాట



ఒకప్పుడు ఉత్తర అమెరికాలోనే అతిపెద్ద, అత్యంత లోతైన బంగారు గనిగా గుర్తింపు పొందిన 'హోమ్‌స్టేక్ గోల్డ్ మైన్' ఇప్పుడు సరికొత్త రూపం దాల్చింది. విలువైన లోహం కోసం తవ్విన ఈ గని, నేడు విశ్వంలోని అంతు చిక్కని రహస్యాలను ఛేదించే ప్రయోగశాలగా రూపాంతరం చెందింది. అమెరికాలోని సౌత్ డకోటాలో ఉన్న ఈ చారిత్రక గని, ప్రస్తుతం ఆ దేశంలోనే అత్యంత లోతైన భూగర్భ పరిశోధన కేంద్రంగా సేవలందిస్తోంది. శాస్త్రవేత్తలు భూమికి 4,850 అడుగుల (సుమారు 1.5 కిలోమీటర్లు) లోతున డార్క్ మ్యాటర్, న్యూట్రినోల వంటి అంశాలపై కీలక పరిశోధనలు నిర్వహిస్తున్నారు. సుమారు 125 ఏళ్ల పాటు కార్యకలాపాలు సాగించిన ఈ గని నుంచి 41 మిలియన్ ఔన్సుల బంగారం, 9 మిలియన్ ఔన్సుల వెండిని వెలికితీశారు. 2001లో గనిని మూసివేసిన అనంతరం, దీనిని శాస్త్రీయ ప్రయోగశాలగా మార్చే ప్రయత్నాలు 2006లో ప్రారంభమయ్యాయి. దాతల సహకారంతో 2007లో ఇది అధికారికంగా పరిశోధన కేంద్రంగా ఆవిర్భవించింది.

ఎందుకంత లోతులో ప్రయోగాలు?

భూఉపరితలంపై ఉండే కాస్మిక్ కిరణాలు, ఇతర రేడియేషన్ ప్రభావం సున్నితమైన ప్రయోగాలపై పడకుండా ఉండేందుకు శాస్త్రవేత్తలు ఇంత లోతును ఎంచుకున్నారు. ఇక్కడి దట్టమైన రాతి పొరలు ఒక సహజ కవచంలా పనిచేయడం వల్ల డార్క్ మ్యాటర్ వంటి అరుదైన కణాలను గుర్తించడం సులభతరమవుతుంది. గతంలో అంటే 1960వ దశకంలో ఇక్కడ నిర్వహించిన ప్రయోగాలకు గానూ రేమండ్ డేవిస్ జూనియర్ భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ కొనసాగుతున్న 'లక్స్‌జెప్లిన్' ప్రయోగం, ప్రపంచంలోనే అత్యంత సున్నితమైన డార్క్ మ్యాటర్ డిటెక్టర్‌గా 2022లో గుర్తింపు పొందింది. కేవలం భౌతిక శాస్త్రమే కాకుండా, భూగర్భ జీవజాలం, భూఉష్ణ శక్తి వంటి పలు ఇతర అంశాలపై కూడా ఇక్కడ పరిశోధనలు జరుగుతున్నాయి. ఒకప్పుడు బంగారం కోసం వెలికితీత సాగిన ఈ ప్రదేశం, నేడు విశ్వం గురించిన అమూల్యమైన జ్ఞానాన్ని అందిస్తూ ఒక శాస్త్రీయ అద్భుతంగా విరాజిల్లుతోంది.

రెండు వారాల్లోగా లొంగిపొండి

- 2013 నాటి అత్యాచారం కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కి 10 ఏళ్ల జైలు శిక్ష విధించిన బాంబే హైకోర్టు
- శిక్షపై అప్పీల్ విచారించే వరకు లొంగిపోవడం నుంచి మినహాయింపు ఇవ్వాలని తరుణ్ పిటిషన్
- లొంగిపోతేనే విచారణ చేపడతామన్న సుప్రీంకోర్టు

నేషనల్ బ్యూరో, మనసులో మాట



తహెల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కి సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలింది. 2013 నాటి అత్యాచారం కేసులో తనకు విధించిన 10 ఏళ్ల జైలు శిక్షపై అప్పీల్ విచారించే వరకు లొంగిపోవడం నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. జస్టిస్ అలోక్ అరాధేతో కూడిన ఏకసభ్య ధర్మాసనం తేజ్‌పాల్‌ను రెండు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. తేజ్‌పాల్ లొంగిపోయినట్లు ధృవీకరణ పత్రాన్ని దాఖలు చేస్తేనే ఆయన అప్పీల్‌పై విచారణను సెప్టెంబర్ 22న చేపడతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2013లో గోవాలోని ఒక హోటల్ లిఫ్ట్‌లో జూనియర్ సహోద్యోగిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో తేజ్‌పాల్‌ను 2021లో కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. అయితే, ట్రయల్ కోర్టు తీర్పును తప్పుబడుతూ బాంబే హైకోర్టు (గోవా బెంచ్) ఆయనను దోషిగా నిర్ధారించి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పుపై తేజ్‌పాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా... అప్పీల్ విచారణకు రావాలంటే ముందుగా నిందితుడు లొంగిపోవాల్సిందేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.

పైలట్ల డ్రగ్ టెస్టులపై కొత్త రూల్...

- దేశంలోని పైలట్లందరికీ ఏటా డ్రగ్ టెస్టులు తప్పనిసరి చేసే యోచనలో కేంద్రం
- ప్రస్తుత 10 శాతం రాండమ్ టెస్టింగ్ విధానాన్ని మార్చాలని ప్రతిపాదన
- ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా ఘటన నేపథ్యంలో భద్రతా చర్యలపై దృష్టి
- డీజీసీఏ భాగస్వాములతో చర్చిస్తోందని తెలిపిన మంత్రి రామ్మోహన్ నాయుడు

నేషనల్ బ్యూరో, మనసులో మాట



దేశంలోని పైలట్లందరికీ ఏటా తప్పనిసరిగా డోప్ టెస్టులు నిర్వహించే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న పైలట్లలో కేవలం 10 శాతం మందికి మాత్రమే రాండమ్‌గా ఈ పరీక్షలు నిర్వహిస్తుండగా, ఈ విధానాన్ని మార్చేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కసరత్తు చేస్తోందని ఆయన వెల్లడించారు. మంగళవారం ఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు, ప్రతిపాదిత నూతన విధానం ప్రకారం ప్రతి పైలట్‌కు ఏడాదికి ఒకసారి ఏదో ఒక సమయంలో విధిగా డ్రగ్ టెస్ట్ నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. ఈ విధానం అమలు వల్ల కలిగే భద్రతా ప్రయోజనాలు, కార్యాచరణపరమైన అంశాలపై డీజీసీఏ భాగస్వామ్య పక్షాలతో చర్చిస్తోందని, ఆ తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ఈ నెలలో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా ఫుకెట్-ఢిల్లీ విమాన ఘటన నేపథ్యంలో విమాన యాన భద్రతా నిబంధనలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఆగస్టు 4న జరిగిన ఈ ఘటనలో విమానం అకస్మాత్తుగా ఎత్తు కోల్పోవడంతో 17 మంది గాయపడ్డారు. ఆ తర్వాత సదరు పైలట్ డ్రగ్ టెస్టులో పాజిటివ్‌గా తేలినట్లు వార్తలు వచ్చాయి. ఈ ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) విచారణ జరుపుతోందని, త్వరలోనే ప్రాథమిక నివేదిక వెలువడవచ్చని మంత్రి తెలిపారు.

ఈ ఘటన అనంతరం ఎయిర్ ఇండియా తమ పైలట్లకు డ్రగ్ స్క్రీనింగ్‌ను మరింత విస్తృతం చేసింది. మరోవైపు, అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో వినియోగిస్తున్న వేగవంతమైన లాలాజల ఆధారిత డ్రగ్ టెస్టింగ్ పద్ధతులను పరిగణనలోకి తీసుకోవాలని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ డీజీసీఏను కోరింది.

కుల గణన ప్రశ్నావళి రద్దు చేయండి

నేషనల్ బ్యూరో, మనసులో మాట:



రాబోయే జనాభా లెక్కల్లో కుల సమాచారాన్ని సేకరిస్తున్న పద్ధతిపై కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రశ్నావళి తప్పుదోవ పట్టించేలా ఉందని, దానిని వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి సంయుక్తంగా లేఖ రాశారు. కుల గణన కోసం ప్రస్తుతం రూపొందించిన ప్రశ్నావళిని రద్దు చేసి, వెరిఫై చేసిన కులాల జాబితా ఆధారంగా కొత్త కొశ్చనీర్‌ను రూపొందించాలని కోరారు. మంగళవారం మోడీకి రాసిన లేఖలో, ప్రస్తుత ఓపెన్‌ఎండెడ్ విధానం వల్ల ప్రజలు తమ కులం, ఉపకులం లేదా స్థానికంగా వాడే పేరును చెప్పడం ద్వారా ఒకే కులం అనేక పేర్లతో విడివిడిగా నమోదయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. దీంతో ఆయా వర్గాల సంఖ్య వాస్తవానికి మించి కనిపించడంతో పాటు, సేకరించిన డేటాను విశ్లేషించడం, సామాజిక న్యాయ విధానాల రూపకల్పనలో ఉపయోగించడం కష్టమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కచ్చితమైన కుల గణాంకాలు లేకుండా సామాజిక న్యాయ విధానాలను సమర్థవంతంగా అమలు చేయలేమని ఖర్గే, రాహుల్ అన్నారు. ఒక సమాజం జనాభా తప్పుగా నమోదైతే, ఆ వర్గం సామాజిక, ఆర్థిక పరిస్థితిని కూడా తప్పుగా అంచనా వేసే అవకాశం ఉంటుందని, దీనివల్ల వెనుకబడిన, అత్యంత వెనుకబడిన(ఓబీసీ, ఈబీసీ), ఇతర అణగారిన వర్గాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తప్పుల తడకగా మారే ఈ డేటా వల్ల భవిష్యత్తులో సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు దెబ్బతింటాయని, అందుకే నూతన పద్ధతిలో కుల గణన చేపట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

'ఆ సరస్సు పేరు మారుస్తాం'.. కెనడాతో ట్రంప్ మరో చిచ్చు

ఇంటర్నేషనల్, మనసులో మాట

కెనడాతో వాణిజ్య విభేదాలు కొనసాగుతున్న వేళ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ట్రూత్ సోషల్' వేదికగా కీలక పోస్ట్ పెట్టారు. కెనడా, అమెరికాలతో సరిహద్దు పంచుకుంటున్న 'లేక్ ఆంటారియో' పేరును 'లేక్ అమెరికా'గా మార్చే ప్రతిపాదనను సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. తాము ఇకపై ఆంటారియోతో పెద్దగా వాణిజ్యం చేయాలనుకోవడం లేదని పేర్కొన్నారు. ఒకవేళ అగ్రరాజ్యం తమపై సుంకాలను విధిస్తే.. ఆ దేశానికి విద్యుత్తు సరఫరాను నిలిపేస్తామని, కీలక ఖనిజాల ఎగుమతిని ఆపేస్తామని ఆంటారియో ప్రభుత్వాధినేత డగ్ ఫోర్డ్ హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది.

మరో పోస్టులో కెనడా ప్రధాని మార్క్ కార్నీ, డగ్ ఫోర్డ్‌లపై ట్రంప్ విరుచుకుపడ్డారు. "డగ్ ఫోర్డ్ గొప్పలకు పోతున్నారు. దశాబ్దాలుగా కెనడాకు అమెరికా అండగా నిలిచింది. కానీ ఇకపై అలా జరగదు. మేం లేకపోతే కెనడా మనుగడ సాగించలేదు. ఆ దేశంతో పోలిస్తే అమెరికా సంపన్నమైన, శక్తిమంతమైన దేశం. ఆ దేశానికి అవసరమయ్యే విద్యుత్, చమురు, గ్యాస్‌లో ఎక్కువ భాగం అమెరికా మీదుగానే రవాణా అవుతాయి. కెనడాలో నిరుద్యోగిత రేటు వేగంగా పెరుగుతోంది. వారి వ్యాపారాలు మా దేశానికి తరలివస్తున్నాయి. ఇదంతా మార్క్ కార్నీ, డగ్ ఫోర్డ్ విఫల విధానాలు, అసమర్థ నాయకత్వం వల్లే జరుగుతోంది" అని పేర్కొన్నారు.

అమెరికా 'మాలిస్' రేంజే వేరు..!

ఆధునిక యుద్ధ వ్యూహాలపై పదునుపెడుతోన్న అమెరికా తాజాగా సరికొత్త ఆయుధాన్ని సిద్ధం చేసింది. సుదూరం నుంచే శత్రు ముప్పును ఛేదించేలా సరికొత్త ఎయిర్‌టుఎయిర్ క్షిపణిని యూఎస్ నేవీ ఆవిష్కరించింది. 'మాలిస్'గా పిలిచే ఈ దీర్ఘశ్రేణి క్షిపణి వందల కిలోమీటర్ల దూరం నుంచే విమానాలను కూల్చగలదని అగ్రరాజ్యం చెబుతోంది. ఇంతకీ ఏంటీ క్షిపణి..? దీని ప్రత్యేకతలేంటీ..?

మాలిస్.. 'రేంజ్' వేరు..

మాలిస్ క్షిపణి సాంకేతిక పేరు AIM 424 LRAAM. రేథియాన్ సంస్థతో కలిసి అమెరికా నౌకాదళం ఈ అత్యాధునిక ఎయిర్‌టుఎయిర్ క్షిపణిని అభివృద్ధి చేసింది. పొడవు 4.11 మీటర్లు.. 680 కిలోల బరువుండే ఈ క్షిపణిలో సాలిడ్ ప్రొపెల్లెంట్ రాకెట్ మోటార్ ప్రొపల్షన్ అమర్చారు. దీని సాంకేతికతను యూఎస్ నేవీ పూర్తిగా బయటపెట్టనప్పటికీ.. శత్రువు టార్గెట్‌ను గుర్తించిన వెంటనే.. దాన్ని కూల్చివేసేలా రూపొందించారు. 250 నాటికల్ మైళ్ల (463 కిలోమీటర్ల) దూరంలో ఉండే లక్ష్యాలను ఇది ఛేదించగలదు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

చైనా ఉపాధ్యక్షుడు హన్ జెంగ్‌తో అజిత్ దోవల్ భేటీ.. సరిహద్దు వివాదంపై చర్చ

నేషనల్ బ్యూరో (మనసులో మాట):



జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్నారు. మంగళవారం ఆయన చైనా ఉపాధ్యక్షుడు హన్ జెంగ్‌తో భేటీ అయ్యారు. ఇండియాచైనా మధ్య నేటి నుంచి 25వ ప్రత్యేక ప్రతినిధుల భేటీ జరగనుంది. చైనా విదేశాంగ మంత్రి, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా సెంట్రల్ కమిటీ సభ్యుడు వాంగ్ యి ఆహ్వానం మేరకు అజిత్ దోవల్ అక్కడ పర్యటిస్తున్నారు. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదంపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఇందుకోసం అజిత్ దోవల్ సోమవారం చైనా చేరుకున్నారు. మంగళవారం నుంచి చైనాకు చెందిన వివిధ ప్రజా ప్రతినిధులతో భేటీ కానున్నారు. దీనిలో భాగంగా చైనా ఉపాధ్యక్షుడు హన్ జెంగ్‌తో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య శాంతి నెలకొల్పే అంశాలతోపాటు, సరిహద్దు వివాదంపై కూడా చర్చలు జరిపారు. సరిహద్దులో వివాదాలు, ఉద్రిక్త పరిస్థితులు నెలకొనకుండా చూడటమే లక్ష్యం గా ఈ భేటీ జరిగింది.అలాగే, ఆర్థిక, రాజకీయ అంశాలతోపాటు ఇతర ద్వైపాక్షిక అంశాలపై కూడా చర్చించారు. అనంతరం వాంగ్ యితో కూడా చర్చిస్తారు. రెండు దేశాల మధ్య సరిహద్దు వివాదంపై 2003 నుంచి ప్రత్యేక ప్రతినిధుల సమావేశాలు జరుగుతున్నాయి. ఇండియాచైనా మధ్య 3,488 కిలోమీటర్ల మేర సరిహద్దు సమస్య నెలకొంది. దీంతో ఉద్రిక్త, ఘర్షణ వాతావరణం నెలకొంది. పలుసార్లు రెండు దేశాల మధ్య సరిహద్దులో జరిగిన ఘర్షణల్లో సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అందుకే, సరిహద్దులో శాంతి నెలకొనాలని ఇండియా, చైనా భావిస్తున్నాయి.మరోవైపు వచ్చే నెలలో ఇండియాలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరుకానున్నారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఈ సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా జిన్‌పింగ్.. భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యే అవకాశాలున్నాయి.

ఇరాన్‌పై అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలు విధించిన అమెరికా..

ఎదుర్కొనేందుకు సిద్ధమన్న టెహ్రాన్

నేషనల్ బ్యూరో (మనసులో మాట):



ఇరాన్‌పై మొన్నటి వరకు భౌతిక దాడులకు పాల్పడిన అమెరికా ఇప్పుడు రూటు మార్చింది. సరికొత్త ఆంక్షల పేరుతో టెహ్రాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ఇరాన్‌పై చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను ప్రకటించారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌క్యాస్ట్' పేరుతో ఈ కొత్త ఆంక్షల ప్యాకేజీని ప్రకటించారు. ఇరాన్ ఆర్థిక మూలాలను పూర్తిగా దెబ్బతీయడమే లక్ష్యం గా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. టెహ్రాన్‌పై ఇది ఒక 'ఆర్థిక డిడే' లాంటిదని హెచ్చరించారు. డిజిటల్ ఆస్తులు, టెక్నాలజీ, బంగారం, విమానయానం, నౌకా రవాణా వంటి కీలక రంగాలను ఈ ఆంక్షల పరిధిలోకి తీసుకొచ్చారు. ఇరాన్‌తో వ్యాపారం కొనసాగించే ఇతర దేశాలు, సంస్థలపై కూడా ద్వితీయ స్థాయి ఆంక్షలు విధించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.దీంతో పాటు ఇరాన్ చమురు ఆదాయం, ఆయుధాల సేకరణ, సైబర్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న 60కి పైగా వ్యక్తులు, కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్షలు విధించారు. ఇరాన్‌తో ఆర్థిక పోరులో ఇది చివరి అంకమని అమెరికా ప్రకటించింది. ఇరాన్‌తో సంబంధాలు తెంచుకోవాలని ప్రపంచ దేశాల నాయకులను కోరారు. మీరు మా వైపు ఉంటారా లేక మాకు వ్యతిరేకంగా ఉంటారా'' అని అల్టిమేటం జారీ చేశారు. ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ఇస్తున్న సుమారు 60 సంస్థలు, విదేశీ నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. సహకరించే ఇతర దేశాలకూ ఆంక్షల భయం ఉంటుందని తెలిపారు. ఇరాన్‌తో ఆర్థికంగా భాగస్వామ్యం వహించే ఏ దేశమైనా ఏకాకిగా మిగిలిపోతుందని బెసెంట్ తెలిపారు. యూఎస్ ప్రకటనపై ఇటు ఇరాన్ ప్రభుత్వం కూడా ఘాటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కొవడానికి మా వద్ద రెండేండ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార దాడులు తప్పవని బదులిచ్చింది.ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదనీ జాదేహ్ మాట్లాడుతూ.. "అమెరికా ఆంక్షలను ఎదుర్కొనేందుకు మేం సర్వసన్నద్ధంగా ఉన్నాం. శత్రువులు మాపై ఆర్థిక ఉగ్రవాద దాడికి పాల్పడాలని చూస్తున్నారు. కానీ, మా వద్ద కూడా తగిన సాధనాలు ఉన్నాయి. ఇకపై మాది కేవలం రక్షణే కాదు, శత్రువులు మా దాడి కోసం ఎదురుచూడాలి" అని హెచ్చరించారు. అమెరికా ఆంక్షలను చైనా, రష్యా అంగీకరించలేదని, ఇతర దేశాలు కూడా ప్రతిఘటిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయ్ మరింత ఘాటుగా స్పందించారు. అమెరికాకు సహకరించే ఏ దేశమైనా 'భూకంపం లాంటి' ప్రతీకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పొరుగు దేశాలు సహకరిస్తే పర్షియన్ గల్ఫ్ లేదా హార్మూజ్ జలసంధి నుంచి చుక్క నూనె కూడా బయటకు వెళ్లనివ్వబోమని తేల్చి చెప్పారు. కాగా, ఇరాన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాలపై ప్రభావం చూపుతున్నది. పెరిగిన చమురు ధరలు జీవన వ్యయంపై ఆందోళనలను పెంచాయి. పెట్రోల్,డీజిల్ ధరలు ఏడాది క్రితం కంటే చాలా ఎక్కువగా ఉండంతో అమెరికాతో పాటు అన్ని దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. మరో వైపు ఇరాన్‌పై ఆంక్షలను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు స్వాగతించారు.

463కి.మీల దూరం నుంచే కూల్చేస్తుంది.. అమెరికా 'మాలిస్' రేంజే వేరు..!



నేషనల్ బ్యూరో (మనసులో మాట):

ఆధునిక యుద్ధ వ్యూహాలపై పదునుపెడుతోన్న అమెరికా తాజాగా సరికొత్త ఆయుధాన్ని సిద్ధం చేసింది. సుదూరం నుంచే శత్రు ముప్పును ఛేదించేలా సరికొత్త ఎయిర్‌టుఎయిర్ క్షిపణిని యూఎస్ నేవీ ఆవిష్కరించింది. 'మాలిస్ 'గా పిలిచే ఈ దీర్ఘశ్రేణి క్షిపణి వందల కిలోమీటర్ల దూరం నుంచే విమానాలను కూల్చగలదని అగ్రరాజ్యం చెబుతోంది. ఇంతకీ ఏంటీ క్షిపణి..? దీని ప్రత్యేకతలేంటీ..?

మాలిస్.. 'రేంజ్' వేరు..

మాలిస్ క్షిపణి సాంకేతిక పేరు AIM424 LRAAM. రేథియాన్ సంస్థతో కలిసి అమెరికా నౌకాదళం అత్యాధునిక ఎయిర్‌టుఎయిర్ క్షిపణిని అభివృద్ధి చేసింది. పొడవు 4.11 మీటర్లు.. 680 కిలోల బరువుండే ఈ క్షిపణిలో సాలిడ్ ప్రొపెల్లెంట్ రాకెట్ మోటార్ ప్రొపల్షన్ అమర్చారు. దీని సాంకేతికతను యూఎస్ నేవీ పూర్తిగా బయటపెట్టనప్పటికీ.. శత్రువు టార్గెట్‌ను గుర్తించిన వెంటనే.. దాన్ని కూల్చివేసేలా రూపొందించారు. 250 నాటికల్ మైళ్ల (463 కిలోమీటర్ల) దూరంలో ఉండే లక్ష్యాలను ఇది ఛేదించగలదు. గగనతల లక్ష్యాలను టార్గెట్ చేసే క్షిపణిల్లో ఇదే ఇప్పటివరకు అత్యంత లాంగ్ రేంజ్ మిసైల్. దీంతో అమెరికా యుద్ధ విమానాలు లక్ష్యాలకు చేరువగా వెళ్లాల్సిన పని ఉండదు. అప్పుడు యుద్ధ క్షేత్రంలో అగ్రరాజ్యం వైపు తక్కువ నష్టం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

ఏ యుద్ధ విమానాల్లో వాడుతారు?

ఏఐఎం424 క్షిపణిని ప్రధానంగా ఎఫ్35సీ యుద్ధ విమానాల కోసం డిజైన్ చేశారు. దీంతో పాటు F/A18E/F సూపర్ హార్నెట్ ఫైటర్ జెట్లలోనూ వీటిని అమర్చేందుకు కూడా పరీక్షలు జరుపుతున్నారు. ఇటీవల జరిగిన టెస్ట్ ఈవెంట్‌లో ఈ క్షిపణులను యుద్ధ విమానాలకు అమర్చిన ఫొటోలను అమెరికా నేవీ విడుదల చేసింది.

టార్గెట్స్ ఇవే..

శత్రుదేశ యుద్ధ విమానాలు, దీర్ఘశ్రేణి బాంబర్లు, గగనతల నియంత్రణ విమానాలు, ఇంటెలిజెన్స్, నిఘా, గూఢచర్య విమానాలు, ఏరియల్ రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను ఈ క్షిపణులు లక్ష్యంగా చేసుకుంటాయని అగ్రరాజ్యం వెల్లడించింది. ప్రస్తుతానికి ఈ క్షిపణిని నేవీ ఆవిష్కరించినా.. వాటిని ఎప్పుడు, ఎక్కడ వినియోగిస్తారన్న వివరాలను మాత్రం అమెరికా బయటపెట్టలేదు.

'వేల మైళ్ల'పై చైనా గురి..

మరోవైపు, చైనా కూడా ఇలాంటి దీర్ఘశ్రేణి క్షిపణులపై దృష్టి పెట్టింది. వేల మైళ్ల దూరంలో ఉన్న గగనతల లక్ష్యాలను ఛేదించే హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్స్‌ను తయారుచేస్తున్నట్లు సమాచారం. ఈ క్షిపణులు దాదాపు 2414 కిలోమీటర్ల ప్రయాణించగలవని అంచనా. అంటే.. చైనా నుంచి అమెరికా గగనతలాన్ని లక్ష్యంగా చేసుకోవచ్చని సమాచారం. అయితే, ఈ క్షిపణికి సంబంధించిన వివరాలు ఇంకా బయటకు రాలేదు. ప్రస్తుతం బీజింగ్ వద్ద కనీసం 3150 బాలిస్టిక్ క్షిపణులు, 300 గ్రౌండ్ క్రూజ్ మిసైళ్లు ఉన్నాయని అంచనా.

దిల్లీలో 2,300 దాటిన స్వైన్‌ఫ్లూ కేసులు.. అత్యవసర సమావేశానికి సీఎం పిలుపు

నేషనల్ బ్యూరో (మనసులో మాట):



దేశ రాజధాని దిల్లీలో స్వైన్‌ఫ్లూ (H1N1) కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. తాజాగా ఈ సంఖ్య 2,300 దాటింది. ఈ ఏడాది దిల్లీలో ఇప్పటివరకు దాదాపు మూడు వేల ఇన్‌ఫ్లుయెంజా కేసులు నమోదయ్యాయని.. వాటిలో 2,308 హెచ్1ఎన్1 కేసులు ఉన్నాయని దిల్లీ వైద్యశాఖ మంత్రి పంకజ్ కుమార్ సింగ్ వెల్లడించారు. ఇన్‌ఫ్లుయెంజా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో.. ముఖ్యమంత్రి రేఖా గుప్తా అత్యవసర సమీక్షా సమావేశానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.''పరిస్థితి అదుపులో ఉంది. తగినంత మంది వైద్యులు, సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయి. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రతి ఆసుపత్రిలో ఐసొలేషన్ వార్డులను ఏర్పాటు చేశాం. తమకు బెడ్ కేటాయించడం లేదని ఏ రోగి అయినా ఫిర్యాదు చేస్తే.. ఆ ఆసుపత్రిపై చర్యలు తీసుకుంటాం'' అని మంత్రి పంకజ్ కుమార్ సింగ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతానికి కొత్తరకం స్వైన్‌ఫ్లూ వైరస్‌నేమీ గుర్తించలేదని, ఆ విషయంలో ఆందోళన చెందాల్సిన పని లేదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ఇప్పటికే ప్రకటించింది.


హెచ్-1బీ, ఓపీటీపై కొత్త ఫీజులు!.. విద్యార్థులు, యువతకు షాక్



న్యూయార్క్ (మనసులో మాట):

అమెరికాలో చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని భావించేవారికి ఆ దేశం గట్టి షాక్ ఇవ్వబోతున్నది. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే H1B and పై భారీగా ఫీజులు విధించగా.. ఇప్పుడు వాటిని మరింత పెంచే అవకాశం ఉందని తెలుస్తున్నది. యూఎస్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ విభాగం ఇందుకు సంబంధించిన చర్యలను ప్రారంభించిందని న్యూయార్క్‌కు చెందిన ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ తెలిపింది. కొత్త ఫీజుల వల్ల ఎక్కువగా భారతీయ విద్యార్థులే ఇబ్బంది పడుతారు. ఎందుకంటే యూఎస్‌సీఐఎస్ నివేదిక ప్రకారం హెచ్ 1బీ వీసా పొందుతున్న వారిలో ఎక్కువగా భారతీయులే ఉన్నారు.గతేడాది ఈ వీసా పొందిన వారిలో 71 శాతం భారతీయులే కావడం గమనార్హం. అలాగే 3 లక్షల మంది భారతీయ విద్యార్థులు గతేడాది ఓపీటీ ద్వారా అమెరికాలో ఉపాధి పొందారు. ఈ ప్రక్రియపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన అనంతరం ఫీజులు ఖరారు చేసే అవకాశాలున్నాయి. ఒకవేళ ఈ సారి ఫీజులు ఎక్కువ మొత్తంలో పెంచితే భారత విద్యార్థులు అమెరికాలో చదువుకుంటూ తాత్కాలిక ఉద్యోగాలు చేయడం కష్టతరం అవుతుంది.

బస్సు మిస్ అయితే ఏం చేస్తారు?.. CBSE రీ-ఎవాల్యూయేషన్‌పై సుప్రీం




నేషనల్ బ్యూరో (మనసులో మాట):

సీబీఎస్ఈ పునఃసమీక్షపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 12వ తరగతి జవాబు పత్రాల పునఃసమీక్ష కోసం సీబీఎస్ఈ పోర్టల్‌ను మళ్లీ అందుబాటులోకి తెచ్చేలా ఆదేశాలివ్వాలంటూ వేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. దీనికోసం ఇప్పటికే విద్యార్థులకు నిర్ణీతకాలం పాటు అవకాశం కల్పించినట్లు తెలిపింది. మళ్లీ దానిని తిరిగి తెరవడం వల్ల మొత్తం పరీక్ష ప్రవేశల ప్రక్రియపై ప్రభావం పడొచ్చని పేర్కొంది. నిర్ణీత గడువులోగా వేలమంది విద్యార్థులు దరఖాస్తులు సమర్పించినప్పుడు.. ఆ సమయంలో అప్లై చేసుకోనివారికి మరో అవకాశం ఎందుకు ఇవ్వాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. బస్సు ఉన్నప్పుడు ఎక్కకుండా..దానిని మిస్ చేసుకుంటే ఎవరు మాత్రం ఏం చేస్తారని అన్నారు. ఇలాంటి కేసులు ప్రతి ఏటా వస్తుంటాయని.. గతేడాది కూడా తాము ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోలేదని పేర్కొన్నారు.తమ సీబీఎస్ఈ మార్కులకు సంబంధించి ఇంకా సమస్యలు ఎదుర్కొంటున్నామని కొందరు విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. 12వ తరగతి జవాబు పత్రాల పునఃసమీక్ష కోసం సీబీఎస్ఈ పోర్టల్‌ను మళ్లీ అందుబాటులోకి తెచ్చేలా ఆదేశాలివ్వాలని కోరారు. కాగా.. ఇప్పటికే ఈ పోర్టల్ ద్వారా సుమారు 1.68 లక్షల మంది విద్యార్థులు రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారని కేంద్రం న్యాయస్థానానికి వెల్లడించింది. CBSE మార్కులు ప్రవేశ పరీక్షలు, కళాశాల ప్రవేశాలతో ముడిపడి ఉన్నందున, ఈ దశలో విండోను తిరిగి తెరవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది.

ఉత్తర ప్రదేశ్‌లో కూడా ఉచిత బస్సు సర్వీస్.. కానీ, వారికి మాత్రమే.. క్యాబినెట్ ఆమోదం

నేషనల్ బ్యూరో (మనసులో మాట):



తెలంగాణ, ఏపీ, కర్ణాటకలలో అమలవుతున్న మహిళలకు ఉచిత బస్సు స్కీం ఇప్పుడు ఉత్తర ప్రదేశ్‌లోనూ అమలులోకి రానుంది. ఈ మేరకు ఉత్తర ప్రభుత్వ క్యాబినెట్ ఈ పథకానికి మంగళవారం ఆమోదం తెలిపింది. అయితే, ఇది 60 సంవత్సరాలు దాటిన మహిళలకు మాత్రమే. లోకమాత అహిల్యాబాయ్ మాతృశక్తి యోజన పేరుతో ఈ పథకాన్ని అమలు చేయాలని యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం నిర్ణయించింది.ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్నట్లు అందరు మహిళలకు కాకుండా.. 60 సంవత్సరాలు దాటిన మహిళలకు మాత్రమే ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించనున్నారు. ఈ పథకం జీవితాంతం వర్తిస్తుంది. ఉత్తర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (యూపీఎస్ఆర్టీసీ) బస్సులలో ఈ పథకం అమలవుతుంది. ఈ విషయాన్ని యూపీ రవాణా శాఖ మంత్రి దయాశంకర్ సింగ్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ బస్సుల్లో ఈ పథకం అమలవుతుందన్నారు.ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రాష్ట్రంలోని కోటి మందికిపైగా మహిళలకు దీని ద్వారా ప్రయోజనం చేకూరనుంది. అర్హులైన మహిళలు వోటర్ ఐడీ, ఆధార్ సహా వయసును సూచించే ఇతర ప్రభుత్వ, అధికార గుర్తింపు కార్డులను చూపించి ఈ పథకాన్ని పొందవచ్చు. ఈ పథకాన్ని రక్షా బంధన్ సందర్భంగా రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న కానుకగా ప్రభుత్వం అభివర్ణించింది. వృద్ధులకు ప్రయాణ ఖర్చుల భారం పడకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.మరోవైపు గంగా ఎక్స్‌ప్రెస్ వేను యూపీలోని హరిద్వార్ వరకు పొడిగించేందుకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.10,761 కోట్లు ఖర్చు కానున్నాయి. దీని ద్వారా బిజ్నూర్ నుంచి హరిద్వార్‌కు రవాణా మెరుగవుతుంది.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

మళ్లీ చైనా పెట్టుబడులు!



న్యూఢిల్లీ (మనసులో మాట):

గత కొన్నేండ్లుగా భారత్‌లోకి ఆగిన చైనా ఆధారిత పెట్టుబడులు మళ్లీ మొదలవుతున్నాయి. సరిహద్దుల్లో గల్వాన్ వద్ద ఇరు దేశాల సైనికుల కొట్లాట, చైనా దుశ్చర్యను ఖండిస్తూ 2020 ఏప్రిల్‌లో దేశంలోకి డ్రాగన్ పెట్టుబడులకు కేంద్రం నో ఎంట్రీ బోర్డు పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మార్చిలో మోదీ సర్కార్ ఈ వైఖరిలో కొంత మెత్తబడింది. ఇందుకు సంబంధించి దాదాపు ఆరేండ్లుగా అనుసరించిన కఠిన విధానాన్ని సడలించింది.ఇలా జరిగిన కేవలం 3 నెలల వ్యవధిలోనే సుమారు రూ.5,000 కోట్ల విదేశీ పెట్టుబడులు మారిన నిబంధనలకు అనుగుణంగా దేశంలోకి రావడం గమనార్హం. మరోవైపు వచ్చే నెలలో భారత్‌లో బ్రిక్స్ దేశాల సదస్సు జరుగనున్న క్రమంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సోమవారం బీజింగ్‌కు వెళ్లారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో సరిహద్దు చర్చలు, బ్రిక్స్ సమావేశాలకు ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ వచ్చే వీలుండటంతో చేపట్టాల్సిన సన్నాహాలపై మాట్లాడనున్నారు. ఈ నేపథ్యంలో భారత్‌లోకి చైనా పెట్టుబడుల వార్తలు ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి.నిజానికి 2024 ద్వితీయార్ధం నుంచే భారత్‌చైనా మధ్య నేరుగా విమాన రాకపోకలు మొదలయ్యాయి. వ్యాపార నిమిత్తం ప్రయాణాలు, సరిహద్దు వాణిజ్యం, దౌత్యపరమైన సంబంధాలు బలోపేతమయ్యాయి. ఈ క్రమంలో వాంగ్ యీతో భారత విదేశాంగ మంత్రి ఎస్ జయశంకర్ ఇటీవల రాజకీయపరంగానేగాక మార్కెటింగ్ అనుమతులు, ఎగుమతులుదిగుమతులు, వాణిజ్య లోటు గురించి చర్చలు కూడా జరిపారు. దీంతో ఇక భారత్‌లోకి చైనా పెట్టుబడుల ప్రవాహం పుంజుకోవచ్చన్న అంచనాలు ఇప్పుడు గట్టిగానే వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో పెరిగే చైనా పెట్టుబడులు.. స్వదేశీ ఉత్పాదకతను దెబ్బతీయవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇది మేక్ ఇన్ ఇండియాకు గట్టి దెబ్బేనన్న వాదనలూ లేకపోలేదు.

విమాన సేవలు 32%ప్రియం

దిల్లీ (మనసులో మాట):

విమాన ప్రయాణికుల సేవల ధరలు 2025 జూన్ త్రైమాసికంతో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్ జూన్‌లో 32% పెరిగాయి. ప్రధానమైన 7 రకాల సేవల్లో అత్యధిక పెరుగుదల ఈ విభాగానిదే కావడం గమనార్హం. సోమవారం కేంద్రం విడుదల చేసిన సేవల తయారీ ధరల సూచీ (పీపీఐ) గణాంకాల ప్రకారం.విమాన ప్రయాణికుల సేవల ధరల సూచీ 31.94% పెరిగింది. అంతక్రితం త్రైమాసిక ద్రవ్యోల్బణ గణాంకాలు ఈ రంగానికి లేవు. రైల్వే ప్రయాణికుల సేవల ధరల సూచీ వార్షికంగా 3.5% పెరిగింది. మార్చి త్రైమాసికంలోనూ ఇంతే వృద్ధి కనిపించింది. బ్యాంకింగ్ సేవల ధర సూచీ 3.35%, సెక్యూరిటీ లావాదేవీ సేవల ధరల సూచీ 1.32% తగ్గాయి. అంతక్రితం త్రైమాసికంలోనూ ఇవి వరుసగా 4.10%, 0.55% క్షీణతను ప్రదర్శించాయి. పెన్షన్ ఫండ్‌లు, బీమా, టెలికాం రంగాలు వరుసగా 5.2%, 0.98%, 0.72% చొప్పున ద్రవ్యోల్బణాన్ని నమోదు చేశాయి. మార్చి త్రైమాసికంలో వీటిలో వరుసగా 0.76%, 0.68%, 0.99% మేర మార్పులు కనిపించాయి. సేవల పీపీఐలో ప్రభుత్వం మరిన్ని సేవలను జత చేయనుంది. వచ్చే అయిదేళ్లలో టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణ గణాంకాలను దశలవారీగా నిలిపేసేందుకు జూన్‌లో వస్తువులు, సేవలకు తొలి పీపీఐ గణాంకాలతో కేంద్రం ముందుకొచ్చింది.

తులం రూ.1.64 లక్షలు..

నేషనల్ బ్యూరో (మనసులో మాట):

బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. గత కొన్ని రోజులుగా పుంజుకుంటు వచ్చిన పుత్తడి సోమవారం ఐదు నెలల గరిష్ఠ స్థాయిని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పెరుగడంతోపాటు అమెరికాఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు రోజురోజుకూ ముదురుతుండటంతో మదుపర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన గోల్డ్ వైపు మళ్లించడంతో వీటి ధరలు పుంజుకుంటున్నాయి. అంతర్జాతీయ పరిణామాలతోపాటు దేశీయంగా పండుగ సీజన్ కూడా ప్రారంభంకావడంతో అమ్మకాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల గోల్డ్ ధర రూ.1.64 లక్షలు దాటింది. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి 99.9 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.900 ఎగబాకి రూ.1,64,400 పలికింది. గత వారంలో రూ.1,63,500గా ఉన్నది. ఈ విషయాన్ని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. మార్చి 9న నమోదైన రూ.1,64,300 తర్వాత ఇదే గరిష్ఠ స్థాయి కావడం విశేషం.

వెండి మరో రూ.3,500

బంగారంతోపాటు వెండి ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతోపాటు రిటైల్ విక్రయాలు అధికమవడంతో కిలో వెండి రూ.2.53 లక్షలు దాటింది. గతవారం ముగింపుతో పోలిస్తే రూ.,3500 ఎగబాకి రూ.2,53,500 పలికింది. వరుసగా మూడు రోజులుగా వెండి రూ.10 వేలకు పైగా ఎగబాకినట్టు అయింది. అలాగే ఏప్రిల్ 17న నమోదైన రూ.2.53 లక్షల తర్వాత ఇదే గరిష్ఠ స్థాయి. డాలర్ బలహీనపడటంతో ధరలు పెరిగాయని కొటక్ సెక్యూరిటీస్ రీసర్చ్ హెడ్ కైనత్ చైనావాలా తెలిపారు. రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం, ద్రవ్యోల్బణ భయాలు కూడా ధరలు పెరుగడానికి కారణాలన్నారు. గోల్డ్ ధర 42.45 డాలర్లు లేదా ఒక్క శాతం ఎగబాకి 4,646.54 డాలర్లకు చేరుకోగా, వెండి 69 డాలర్ల వద్ద ఉన్నది.



భారత్,అమెరికా రక్షణ ఒప్పందాలు మరింత బలోపేతం

హైదరాబాద్ (మనసులో మాట):

భారత్, అమెరికా దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ, పారిశ్రామిక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతోందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్ లిమిటెడ్ (టీఎల్ఎంఏఎల్) ప్లాంటును ఆయన సందర్శించారు. భారత వైమానిక దళానికి అవసరమైన సుమారు 80 మధ్య శ్రేణి ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంటీఏ) కొనుగోలుకు సంబంధించిన రూ. వేల కోట్ల టెండర్ రేసులో లాక్‌హీడ్ మార్టిన్ నిలిచిన నేపథ్యంలో, ఈ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్లాంట్‌లో తయారవుతున్న సీ130జేసూపర్ హెర్క్యులస్ విమాన తోక భాగాల (ఎంపైనేజ్) ఉత్పత్తి విభాగాన్ని గోర్ పరిశీలించి, మాట్లాడారు. అమెరికా, భారత్ రక్షణ దళాలు ఉపయోగిస్తున్న సీ130జే విమాన కీలక నిర్మాణ భాగాలను భారతీయ ఇంజినీర్లు, కార్మికులు ఇక్కడే తయారు చేయడం.. రెండు దేశాల రక్షణ సహకారానికి బలమైన నిదర్శనమని ప్రశంసించారు. ‘ఈ భాగస్వామ్యం అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో కూడిన ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది. సురక్షితమైన ఇండోపసిఫిక్ ప్రాంతం కోసం రెండు దేశాల భాగస్వామ్యం ఎంతో కీలకమ’ని అన్నారు.

2010లో ప్రారంభం

టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏసీఎల్), లాక్‌హీడ్ మార్టిన్ సంయుక్త భాగస్వామ్య సంస్థ 2010లో ప్రారంభమైంది. అమెరికాలో తయారయ్యే సీ130జే విమానాలకు తోగ భాగాలను ఈ సంస్థ సరఫరా చేస్తోంది. ప్రస్తుతం భారత వైమానిక దళం వద్ద సీ 130జే రవాణా విమానాలు 12 అందుబాటులో ఉన్నాయి. భారత వైమానిక దళం పాత రవాణా విమానాల స్థానంలో దాదాపు 80 కొత్త ఎంటీఏలను కొనుగోలు చేయనుంది. ఈ కాంట్రాక్టు కోసం లాక్‌హీడ్ మార్టిన్‌కు చెందిన సీ130జేతో పాటు, బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయెర్ డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ సి390 మిలీనియం, ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్‌కు చెందిన ఎ400ఎమ్ విమానాలు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి. ఈ భారీ ఆర్డర్ దక్కించుకునేందుకు తాము సన్నద్ధంగా ఉన్నామని, ఉత్పత్తిని వేగంగా పెంచేందుకు హైదరాబాద్ ప్లాంట్ అనుకూలంగా ఉందని టాటాలాక్‌హీడ్ సంస్థలు పేర్కొన్నాయి.



త్వరలోనే ఎంఆర్ఓ సేవలు

విమానాల మరమ్మతు, నిర్వహణ సేవలకు సంబంధించిన (ఎంఆర్ఓ) కేంద్రాన్ని డిసెంబరు నాటికి అందుబాటులోకి తెస్తామని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏసీఎల్) సీఈఓ, ఎండీ సుకరన్ సింగ్ వెల్లడించారు. 2027 ఏప్రిల్ నాటికి సర్వీసింగ్ కోసం తొలి విమానం ఈ కేంద్రానికి వస్తుందని వివరించారు. లాక్‌హీడ్ మార్టిన్ ఎయిర్ మొబిలిటీ అండ్ మారిటైమ్ మిషన్స్ వైస్ ప్రెసిడెంట్ త్రిష్ పేగన్ మాట్లాడుతూ.. మార్కెట్లోకి కొత్తగా వచ్చినవారు తమ సాంకేతికతకు నకళ్లు తయారు చేయాలని చూస్తున్నారని.. దశాబ్దాల కాలంగా తాము సాధించిన ఫలితాలు, నైపుణ్యం తమ సొంతం అని వ్యాఖ్యానించారు.

నష్టాల్లో స్టాక్ మార్కెట్లు సెన్సెక్స్ 171, నిఫ్టీ 33 పాయింట్ల పతనం



ముంబై (మనసులో మాట):

దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు తోడు క్రూడాయిల్ తగ్గుముఖం పట్టినప్పటికీ మదుపర్లను అమ్మకాలవైపు నడిపించాయి. అమెరికాఇరాన్ దేశాల మధ్య మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటుండటం పెట్టుబడిదారుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరికి 171.72 పాయింట్ల నష్టంతో 77,369.11 వద్ద స్థిరపడింది.మరో సూచీ నిఫ్టీ సైతం 32.95 పాయింట్లు కోల్పోయి 24,219.05 వద్ద నిలిచింది. సూచీల్లో అదానీపోర్ట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, టీసీఎస్ షేర్లు నష్టపోగా..టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యునిలీవర్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర 1.68 శాతం తగ్గి 92.80 డాలర్లకు పడిపోయింది. ఆసియా మార్కెట్లు బలహీనంగా ట్రేడయ్యాయని, దీంతో బ్యాంకింగ్, ఆర్థిక రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడం సెంటిమెంట్‌ను నీరుగార్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి.

తిరుపతి ఎయిర్‌పోర్ట్ ప్రైవేట్‌పరం!

న్యూఢిల్లీ (మనసులో మాట):

తిరుపతి విమానాశ్రయం ప్రైవేట్‌పరం కాబోతున్నది. వారణాసి సహా దేశంలోని మరో 10 ఎయిర్‌పోర్టులనూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థల చేతికి అప్పగించాలని యోచిస్తున్నది. ప్రభుత్వప్రైవేట్‌భాగస్వామ్యం (పీపీపీ) విధానం కింద 5 గ్రూపులుగా విభజించి మొత్తం 11 విమానాశ్రయాలను ప్రైవేటీకరించాలని మోదీ సర్కార్ చూస్తున్నది. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ప్రతిపాదించగా.. ఈ నెల 4న ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అనురాధా ఠాకూర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీపీపీ అప్రైజల్ కమిటీ ఇందుకు సూత్రప్రాయ ఆమోదం కూడా తెలిపిందని ఓ అధికారిక డాక్యుమెంట్ ప్రకారం తెలుస్తున్నది.

పెద్దవి.. చిన్నవి..

5 పెద్ద ఎయిర్‌పోర్టులు, 6 చిన్న ఎయిర్‌పోర్టులను ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తున్నారు. వీటిలో తిరుపతి, తిరుచిరాపల్లి ఎయిర్‌పోర్టులు ఒక గ్రూపుగా ఉండగా.. అమృత్‌సర్, కంగ్రాగగ్గల్ ఎయిర్‌పోర్టులు మరొక గ్రూపుగా ఉన్నాయి. అలాగే వారణాసి, గయా, ఖుషీనగర్ విమానాశ్రయాలను ఇంకో గ్రూపులో పెట్టారు. ఇక భువనేశ్వర్‌హుబ్బళ్లి, రాయ్‌పూర్‌జెరంగాబాద్ ఎయిర్‌పోర్టులు మిగతా రెండు గ్రూపులు. ఒక్కో గ్రూపును ఒక్కో బిడ్డర్‌కు అప్పగించే అవకాశాలున్నాయని సమాచారం. 50 ఏండ్ల రాయితీ కాల వ్యవధితో లీజుకు ఇవ్వనున్నారని డాక్యుమెంట్ ప్రకారం తెలుస్తున్నది.

ఇదీ సంగతి..

ఈ ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణకు రాయితీదారులు మొత్తం రూ.8,622 కోట్ల పెట్టుబడులు పెట్టవచ్చని అంచనా. ఇక ప్రైవేటీకరణ ప్రక్రియ మొదలైతే ప్రస్తుతం ఈ ఎయిర్‌పోర్టుల్లో పనిచేస్తున్న ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఉద్యోగుల నిర్వహణ బాధ్యతను తొలి ఏడాది ప్రభుత్వం, బిడ్ గెల్చుకున్న ప్రైవేట్ సంస్థలు సంయుక్తంగా చూసుకుంటాయి. ఆ తర్వాత ఉద్యోగుల్ని ఉంచాలా? తీసేయాలా? అన్నది ప్రైవేట్ సంస్థల ఇష్టానుసారమే. అయితే మూడేండ్లపాటు ఉద్యోగుల్లో 60 శాతం మందిని తప్పక పనిలో పెట్టుకోవాలన్న నిబంధన ఉన్నట్టు సమాచారం.

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ విస్తరణ

హైదరాబాద్, న్యూఢిల్లీ ఎయిర్‌పోర్టులను రూ.19,400 కోట్ల (2 బిలియన్ డాలర్లు) వ్యయంతో జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్ లిమిటెడ్ విస్తరించాలని భావిస్తున్నది. వచ్చే పదేండ్లలో




భారతీయ విమానయాన రంగం మరింత రద్దీగా మారబోతున్నదన్న అంచనాల నడుమ ఇది ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. కాగా, వచ్చే 57 ఏండ్లలో ఈ విస్తరణ పనులు పూర్తయ్యే వీలున్నదని, విమానాశ్రయాల సామర్థ్యం పెంపు, ఆధునికీకరణ, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని కంపెనీ ఆర్థిక, వ్యూహ రచన విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సౌరభ చావ్లా చెప్తున్నారు.కాగా, హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం విస్తరణకు రూ.13,800 కోట్లు ఖర్చు పెట్టనున్న జీఎమ్మార్.. న్యూఢిల్లీలోని విమానాశ్రయం విస్తరణకు రూ.5,600 కోట్లను పెట్టుబడిగా పెట్టనున్నది. ఇక విస్తరణ పనులు పూర్తయితే హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ ప్రయాణికుల వార్షిక సామర్థ్యం దాదాపు 8 కోట్లకు చేరగలదని అంచనా. ప్రస్తుతం 3.4 కోట్లుగానే ఉన్నది. రాబోయే 14 ఏండ్లలో భారతీయ విమాన ప్రయాణికుల రద్దీ 110 కోట్లకు చేరుతుందని అంచనా. ఇప్పుడున్న దానితో పోల్చితే ఇది 6 రెట్లు ఎక్కువ. దేశీయ విమానాశ్రయ నిర్వహణ రంగంలో అదానీ, జీఎమ్మార్ గ్రూపుల మధ్య గట్టి పోటీ నెలకొన్న విషయం తెలిసిందే.

టీసీఎస్ చేతికి పోర్షే అనుబంధ ఐటీ సంస్థ ఎంహెచ్‌పీ

దిల్లీ (మనసులో మాట):

దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), జర్మనీ విలాస కార్ల సంస్థ పోర్షే ఏజీ అనుబంధ ఐటీ సంస్థ ఎంహెచ్‌పీ మేనేజ్‌మెంట్ ఉండ్ ఐటీబెరాటుంగ్ జీఎంబీహెచ్ (ఎంహెచ్‌పీ)లో 100% వాటా కొనుగోలు చేయనున్నట్లు సోమవారం ప్రకటించింది. ఎంహెచ్‌పీ ఎంటర్‌ప్రైజ్ విలువ 320 మిలియన్ యూరోలు (దాదాపు రూ.3,574 కోట్లు). టీసీఎస్ పోర్షే మధ్య కుదిరిన 1.25 బిలియన్ యూరోల (దాదాపు రూ.14,000 కోట్ల) . అనుబంధ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నెదర్లాండ్స్ బీవీ ద్వారా ఈ కొనుగోలును పూర్తి చేయనున్నట్లు ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో టీసీఎస్ పేర్కొంది. ఎంహెచ్‌పీలో 100% ఈక్విటీ షేర్లను 320 మి.యూరోలకు కొనుగోలు చేయడానికి టీసీఎస్ నెదర్లాండ్స్ బీవీ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. యూరోపియన్ కమిషన్, జర్మనీ, రొమేనియా, నియంత్రణ సంస్థల అనుమతులకు లోబడి రాబోయే 34 నెలల్లో ఈ లావాదేవీ పూర్తి కానుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా పోర్షే కోసం ప్రత్యేకంగా ‘ఏఐ మొబిలిటీ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్’ను టీసీఎస్ ఏర్పాటు చేయనుంది. తయారీ, ఇంజినీరింగ్, కార్యకలాపాలు, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ రంగాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని పెంచడంపై ఇది దృష్టిపెట్టనుంది.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్త్‌లిజం.. సంచలన తెలుగు దిన పత్రిక



సెమీస్ రేసు నుంచి భారత్ నిష్క్రమణ!

హాకీ ప్రపంచకప్‌లో భారత దశాబ్దాల పతక నిరీక్షణకు ఈసారీ తెరపడలేదు. పురుషుల జట్టుకు మళ్లీ రిక్తహస్తమే మిగిలింది. పతక అంచనాలతో బరిలో దిగిన హర్మన్‌ప్రీత్ బృందం సెమీఫైనల్ చేరడంలో విఫలమైంది. సెమీస్ రేసులో ఉండాలంటే ఘనంగా (కనీసం 3 గోల్స్ తేడా) నెగ్గాల్సిన పూల్ఇ పోరులో సోమవారం భారత్ 35తో అర్జెంటీనా చేతిలో ఓడింది. టోర్నీ రెండో దశలో ఆడిన రెండు మ్యాచ్‌లూ ఓడి రేసు నుంచి నిష్క్రమించింది. అర్జెంటీనా (6 పాయింట్లు) సెమీస్ చేరింది. అన్నే పాయింట్లు సాధించిన నెదర్లాండ్స్ ఇప్పటికే ముందంజ వేసింది. ఇంగ్లాండ్ (3) మూడో స్థానంలో నిలిచింది. ఇక భారత్ 56 స్థానాల వర్గీకరణ మ్యాచ్ ఆడనుంది.

అర్జెంటీనాతో మ్యాచ్‌లో ఆరంభం నుంచి భారత్‌ది వెనుకడుగే. తొలి క్వార్టర్ తొలి నిమిషంలోనే అర్జెంటీనా గోల్ కొట్టేసింది. గోల్‌కు ఎడమవైపు నుంచి దూసుకొచ్చిన టాస్కని కీపర్ మోహిత్‌ను బోల్తా కొట్టిస్తూ బంతిని నెట్‌లోకి పంపించాడు. కాసేపటికే భారత్‌కు ఇంకో షాక్! నికోలాస్ డెలా (6వ నిమిషం) పెనాల్టీకార్నర్‌ను గోల్‌గా మలిచి అర్జెంటీనా ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. కాసేపటికి భారత్ పుంజుకుంది. సుఖ్‌జీత్ సింగ్ (10వ నిమిషం) ఓ సూపర్ ఫీల్డ్ గోల్‌తో భారత్ ఖాతా తెరిచాడు. రెండో క్వార్టర్‌లోనూ అర్జెంటీనా దూకుడు కొనసాగినా.. ఆ జట్టు దాడులను భారత డిఫెండర్లు కాచుకున్నారు. మూడో క్వార్టర్‌లోనూ అర్జెంటీనా వద్దే బంతి ఎక్కువగా కనబడింది. హర్మన్‌ప్రీత్ బృందానికి ప్రత్యర్థిని కాచుకోవడమే సరిపోయింది. ఎదురుదాడికి అవకాశం లేకుండాపోయింది. భారత కష్టాలను పెంచుతూ థామస్ (33, 45 నిమిషాలు) తక్కువ సమయంలో రెండు గోల్స్ కొట్టడంతో అర్జెంటీనా 4తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. మూడో క్వార్టర్‌లో భారత్‌కు వరుసగా 4 పెనాల్టీ కార్నర్లు దక్కినా ఉపయోగించుకోలేకపోయింది. పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తూ అర్జెంటీనా ఆధిక్యం 5గా మారిపోయింది. ఈసారి లుకాస్ (53వ) గోల్ కొట్టాడు. దీంతో భారత్‌కు ఘోర పరాభవం తప్పదనిపించింది. మరో రెండు నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా సుఖ్‌జీత్ (58వ), హార్దిక్ (60వ) సఫలం కావడంతో జట్టు కాస్త గౌరవప్రదంగా ఓడింది. భారత్ ఆఖరి గోల్.. పెనాల్టీ స్ట్రోక్ ద్వారా లభించింది. పెనాల్టీ కార్నర్లను వీలైనన్ని సద్వినియోగం చేసుకోలేకపోవడం, పాసింగ్‌లో గందరగోళం, ఫినిషింగ్ లేకపోవడం, బలహీనమైన ఎటాకింగ్ హర్మన్‌ప్రీత్ బృందాన్ని ముంచింది.

మూడో రోజు ముగిసిన ఆట..

- **శ్రీలంక స్కోర్ 265/8**

కొలంబో: భారత్, శ్రీలంక మధ్య జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ మూడో రోజు ఆట ముగిసింది. 84వ ఓవర్లో జడేజా బౌలింగ్ చేస్తుండగా వర్షం పడింది. దీంతో ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లిపోయారు. స్టేడియం సిబ్బంది మైదానాన్ని కవర్లతో కప్పేశారు. ఆటను కొనసాగించే వీలు లేకపోవడంతో కొంత సమయం ఉండగానే 83.4 ఓవర్ల వద్ద ఈ రోజుకు మ్యాచ్‌ను ముగించారు. ఆట ముగిసే సమయానికి శ్రీలంక స్కోర్ 265/8. క్రీజులో లాహిరు(8), సోనల్(85) ఉన్నారు. ఇప్పటి వరకు భారత బౌలర్లలో ప్రసిద్ధ్, మానవ్ మూడేసి వికెట్లు తీశారు. సిరాజ్, జడేజా చెరో వికెట్ పడగొట్టారు. శ్రీలంక 238 పరుగులు వెనుకంజలో ఉంది.

గత పది ఓవర్లుగా వికెట్ కోసం భారత బౌలర్లు కష్టపడుతున్నారు. సోనల్(83), లాహిరు(8) వికెట్ పడకుండా అప్రమత్తంగా ఆడుతున్నారు. భారత్ కొత్త బాల్‌తో బౌలింగ్ మొదలుపెట్టింది. సారాంశ్ వేసిన 81వ ఓవర్లో లాహిరు ఎల్బీడబ్ల్యూ అంటూ భారత్ అప్పీల్ చేయగా ఎంపైర్ ఔటిచ్చారు. కానీ, శ్రీలంక డీఆర్ఎస్‌కు వెళ్లి సానుకూల ఫలితం దక్కించుకుంది. అనంతరం డ్రింక్స్ బ్రేక్ తీసుకున్నారు. ప్రస్తుతం శ్రీలంక స్కోర్ 262/8. ఇంకా 241 పరుగులు వెనుకంజలో ఉంది.

ఒకవైపు వికెట్లు పడుతున్నా సోనల్(77) మాత్రం క్రీజులో పాతుకుపోయాడు. ఆచితూచి ఆడుతూ.. అదును చూసి బౌండరీలు సాధిస్తున్నాడు. 69వ ఓవర్లో మానవ్ వేసిన బంతిని ఎదుర్కొన్న కేశర(13).. సారాంశ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో లాహిరు(5) బ్యాటింగ్‌కు వచ్చాడు. 74 ఓవర్లకు శ్రీలంక స్కోర్ 253/8. ఇంకా 250 పరుగులు వెనుకంజలో ఉంది. గత పది ఓవర్లలో 37 పరుగులు, ఒక వికెట్ వచ్చాయి.

భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మూడో రోజు టీ విరామం సమయానికి శ్రీలంక 7 వికెట్లు కోల్పోయి 216 పరుగులు చేసింది. లంక బ్యాటర్ సోనల్ దినుషా(52)(82 బంతుల్లో) అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. మానవ్ వేసిన 62వ ఓవర్‌లో ఒక ఓవర్‌త్రో కారణంగా ప్రత్యర్థి జట్టుకు భారత్ బౌండరీ సమర్పించుకుంది. అంతకుముందు జడేజా వేసిన 59వ ఓవర్‌లో కేశర(13) బ్యాటింగ్ చేస్తుండగా.. ఐదో బంతికి ఎల్బీడబ్ల్యూ కోసం గిల్ డీఆర్ఎస్ తీసుకున్నాడు. అయితే, ఫలితం ప్రతికూలంగా వచ్చింది. దీంతో భారత్ ఒక రివ్యూ కోల్పోయింది. సోనల్, కేశర కలిసి 43 పరుగులు జోడించారు. 65 ఓవర్లకు శ్రీలంక స్కోర్ 216/7. ఇంకా 287 పరుగులు వెనుకంజలో ఉంది. భారత్ తొలి ఇన్నింగ్స్ 503/9.

సోనల్(38) క్రీజులో నిలదొక్కుకొని జట్టు స్కోరును క్రమంగా పెంచుతున్నాడు. మరోవైపు కేశర(13) సహకారం అందిస్తున్నాడు. ఈ క్రమంలో అతిథ్య జట్టు స్కోర్ 200 దాటింది. సారాంశ్ వేసిన 52వ ఓవర్లో చివరి బంతిని సోనల్ సిక్స్‌గా మలిచాడు. 54వ ఓవర్లో సారాంశ్. 55ఓవర్‌లో జడేజా ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. 57 ఓవర్లకు శ్రీలంక స్కోర్ 202/7.

భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టులో శ్రీలంక వరుసగా రెండు ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయింది. పసిందు సూర్యబండార (80)ను రవీంద్ర జడేజా ఔట్ చేశాడు. ఆ తర్వాత ఓవర్‌లో డిక్వెలాను మహ్మద్ సిరాజ్ డకౌట్‌గా పెవిలియన్‌కు పంపించాడు. శ్రీలంక స్కోరు: 45.3 ఓవర్లలో 173/7. ఆ జట్టు ఇంకా 330 పరుగులు వెనుకబడి ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 503/9 స్కోరు చేసిన విషయం తెలిసిందే. శ్రీలంక బ్యాటర్లు సోనల్(15), పసిందు(75) నిలకడగా ఆడుతున్నారు. 41వ ఓవర్‌లో మానవ్ వేసిన నాలుగో బంతిని సోనల్ డీప్ మిడ్ వికెట్ మీదుగా భారీ సిక్స్ కొట్టాడు. 41 ఓవర్లకు శ్రీలంక స్కోర్ 160/5. ఇంకా



343 పరుగులు వెనుకబడి ఉంది. లంచ్ బ్రేక్ తర్వాత వర్షం పడటంతో మ్యాచ్ కాస్త ఆలస్యంగా ప్రారంభమైంది. అయితే, కాసేపటికే లంక ఐదో వికెట్ కోల్పోయింది. మానవ్ వేసిన బంతి(34.5ఓవర్) ధనంజయ(8) బ్యాట్ ఎడ్జ్‌కి తాకి రాహుల్ చేతికి చిక్కింది. ధనంజయ ఔట్ కావడంతో అతడి స్థానంలో సోనల్ దినుషా క్రీజులోకి వచ్చాడు. మరో ఎండ్‌లో పసిందు(68) నిలకడగా ఆడుతున్నాడు. 35 ఓవర్లకు శ్రీలంక స్కోర్ 137/5. లంచ్ బ్రేక్ సమయంలో వర్షం కురవడంతో ఆట ఇంకా మొదలుకాలేదు. ప్రస్తుతం కప్పి ఉంచిన కవర్లను తొలగించారు. అంపైర్లు వచ్చి మైదానాన్ని పరిశీలిస్తున్నారు.

భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మూడో రోజు భోజన విరామ సమయానికి శ్రీలంక 4 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది. పసిందు(65) అర్ధశతకం నమోదు చేసుకున్నాడు. మరో ఎండ్‌లో ధనంజయ(4) ఉన్నాడు. తొలి సెషన్‌లో లంక జట్టు కమిల్(19), కమిందు(32) వికెట్లు కోల్పోయింది. వీరిద్దరూ ప్రసిద్ధ్ బౌలింగ్‌లోనే ఔటయ్యారు. ఆతిథ్య జట్టు ఇంకా 373 పరుగులు వెనుకంజలో ఉంది. ఆటగాళ్లు డ్రెస్సింగ్‌రూమ్‌కు వెళ్లగానే మైదానాన్ని స్టేడియం సిబ్బంది కవర్లతో కప్పేశారు. వర్షం పడకపోయినా.. ముందస్తు చర్యల్లో భాగంగా కవర్లు కప్పినట్లు తెలుస్తోంది.

శ్రీలంక నాలుగో వికెట్ కోల్పోయింది. ప్రసిద్ధ్ బౌలింగ్(29.6)లో కమిందు(32).. జడేజా చేతికి చిక్కాడు. నాలుగో వికెట్‌కి పసిందుతో కలిసి 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అతడి స్థానంలో ధనంజయ డి సెల్వ క్రీజులోకి వచ్చాడు. నాలుగు వికెట్లలో మూడు ప్రసిద్ధ్‌వే. శ్రీలంక స్కోర్ మూడంకెలు దాటింది. జడేజా వేసిన 24వ ఓవర్‌లో కమిందు రనౌట్ అయ్యేలా కనిపించాడు. కానీ, థర్డ్ ఎంపైర్ నాటౌట్‌గా ప్రకటించారు. పసిందు 76 బంతుల్లో అర్ధశతకం నమోదు చేశాడు. కమిందుతో కలిసి 71 పరుగులు జోడించాడు. 26 ఓవర్లకు లంక స్కోర్ 106/3

ఇటు వికెట్ కోసం భారత బౌలర్లు శ్రమిస్తున్నారు. అటు లంక బ్యాటర్లు స్కోర్ బోర్డు నెమ్మదిగా సాగుతున్నా వికెట్ కాపాడుకుంటూ ముందుకెళ్తున్నారు. సిరాజ్ వేసిన 16వ ఓవర్‌లో 6 పరుగులు వచ్చాయి. సారాంశ్ వేసిన 17వ ఓవర్లో లెగ్‌బైతో కమిందు 3 పరుగులు రాబట్టాడు.

ఆసీస్ తరఫున క్రికెట్ ఆడనున్న సంజయ్ బంగర్ కుమార్తె!



భారత మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయా బంగర్ (ట్రాన్స్‌జెండర్) సంచలన ప్రకటన విడుదల చేసింది. భారత్ తరఫున క్రికెట్ ఆడబోయేది లేదని, ఆస్ట్రేలియా తరఫునే ఫీమేల్ కమ్యూనిటీ క్రికెట్ ఆడాలనుకుంటున్నట్లు మనసులోని మాటను బయటపెట్టింది. మంగళవారం ఒక మీడియా చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనయా బంగర్ మాట్లాడుతూ.. ఒక దశలో తాను క్రికెట్‌లోకి తిరిగి వచ్చే ఆశలను పూర్తిగా కోల్పోయానని, ఆ సమయంలో క్రికెట్ ఆస్ట్రేలియా తనకు క్రికెట్ ఆడే అవకాశం కల్పించిందని చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ.. "నేను క్రికెట్ ఆడగలనని తెలిసిన రోజు నాకు స్పెషల్ డే. నేను మళ్లీ క్రికెట్ ఆడలేనేమో అనుకున్న రోజులున్నాయి. కానీ ఇవాళ ఫీమేల్ కమ్యూనిటీ క్రికెట్‌లో ఆడే అవకాశం కల్పించిన క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) కు కృతజ్ఞతలు. ఇది నాకు కచ్చితంగా మరో అవకాశం లాంటిది" అని చెప్పుకొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో థాయ్‌లాండ్‌లో అనయా బంగర్ ట్రాన్స్‌జెండర్ మార్పిడి ఆపరేషన్ (వెజినోప్లాస్టీ) చేయించుకుని అబ్బాయి నుంచి అమ్మాయిగా మారింది. సర్జరీ పూర్తయ్యి ఆరు నెలల కావడంతో ఇప్పుడు అనయా బంగర్ క్రికెట్ ఆడేందుకు సిద్ధమైంది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా ఒక షరతుతో అనయా బంగర్ తమ దేశం తరఫున ఎలైట్ క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుంది. అయితే బీబీఎల్ (బిగ్‌బాష్ లీగ్) వంటి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలంటే మాత్రం టెస్టోసిరాన్ లెవెల్స్ తక్కువ ఉన్నట్లు నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. క్రికెట్ ఆస్ట్రేలియా ఎలైట్ క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్, లింగ వైవిధ్య ఆటగాళ్ల విధానం ప్రకారం, సదరు ప్లేయర్ అర్హత పొందాలంటే ఒక ఆటగాడి సీరం టెస్టోస్టెరాన్ కనీసం 12 నెలల పాటు 10 nmol/L (నానోమోల్స్ పర్ లీటర్) కంటే తక్కువగా ఉండాలి. ఇప్పటికే అనయా బంగర్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా నిబంధనలకు సంబంధించిన లేఖను పంపించినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై క్రికెట్ ఆస్ట్రేలియా ఇంటిగ్రిటీ హెడ్ జాక్వి పార్టిడ్జ్ మాట్లాడుతూ.. ''క్రికెట్ ఆస్ట్రేలియా తరఫున అనయా బంగర్ ఎలైట్ క్రికెట్‌లో ఆడాలనుకుంటే, మీ సీరం టెస్టోస్టెరాన్ గాఢత 10 nmol/L (నానోమోల్స్ పర్ లీటర్) తక్కువగా ఉన్నట్లు నిరూపిస్తూ వివరాలు అందించాలని కోరుతున్నాం. ఒకవేళ షరతులకు లోబడి నివేదిక ఉంటే అర్హత ప్రకారం ఆడేందుకు అనుమతిస్తాం.'' అని చెప్పుకొచ్చారు. ట్రాన్స్‌జెండర్లకు అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడే అవకాశం లేదని, 2023 వన్డే ప్రపంచకప్ సమయంలో వారిపై నిషేధం విధించింది. దీంతో మన దేశంలో ట్రాన్స్‌జెండర్ల క్రికెటర్ల భవిష్యత్తుపై బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.



100 మీటర్లు 9.39 సెకన్లలో..

9.58 సెకన్లలో 100 మీటర్ల పరుగు.. జమైకా దిగ్గజ స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ 2009లో నెలకొల్పాడు ఈ రికార్డు. ఇన్నేళ్లలో ఎవరూ దీని దరిదాపుల్లోకి కూడా రాలేదు. మనుషులకు అసాధ్యంగా మారిన ఈ వేగాన్ని మరమనిషి అధిగమించడం విశేషం. బీజింగ్‌లో జరిగిన ప్రపంచ హ్యూమనాయిడ్ రోబో క్రీడల 100 మీటర్ల పరుగును ఒక రోబో 9.39 సెకన్లలోనే పూర్తి చేసింది. ఈ మర మనిషిని బీజింగ్ హ్యూమనాయిడ్ రోబో ఇన్నోవేషన్ సెంటర్ తయారు చేసింది. ఈ రేసులో మరో రోబో (హానర్స్ లైట్నింగ్) 9.47 సెకన్లలో లక్ష్యాన్ని చేరి రెండో స్థానంలో నిలిచింది. గత ప్రపంచ హ్యూమనాయిడ్ రోబో క్రీడల కంటే ఈసారి 100 మీటర్లలో ప్రదర్శన ఎంతో మెరుగైంది. నిరుడు ఈ 100 మీటర్ల రేసును టియాన్‌గాంగ్ అల్ట్రా తయారు చేసిన రోబో 21.50 సెకన్లలో పూర్తి చేయగలిగింది. ఇంతకుముందు చైనాకు చెందిన షెన్‌జెన్ హనర్స్ కంపెనీ రూపొందించిన 'ఫ్లాష్' అనే రోబో.. హాఫ్ మారథాన్‌లో 50 నిమిషాల 26 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరింది. ఉగాండా రన్నర్ జకోబ్ పేరిట ప్రపంచ రికార్డు (57 నిమిషాల 20 సెకన్లు) ఉంది.

ఆధిక్యంలో ప్రజ్ఞానంద!

గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్ టోర్నీ తొలి సెమీఫైనల్లో భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద ఆధిక్యంలోకి వెళ్లాడు. విన్సెంట్ కీమెర్ (జర్మనీ)తో జరుగుతున్న సెమీఫైనల్లో రెండు క్లాసికల్ గేమ్‌లు ముగిశాక ప్రజ్ఞానంద 9-3తో ఆధిక్యంలో ఉన్నాడు. వీరిద్దరి మధ్య తొలి గేమ్ 80 ఎత్తుల్లో 'డ్రా'గా ముగిసింది. రెండో గేమ్‌లో ప్రజ్ఞానంద 55 ఎత్తుల్లో కీమెర్‌ను ఓడించాడు. ప్రజ్ఞానంద, కీమెర్‌ల మధ్య ర్యాపిడ్ ఫార్మాట్‌లో రెండు గేమ్‌లు, బ్లిట్జ్ ఫార్మాట్‌లో నాలుగు గేమ్‌లు జరగాల్సి ఉన్నాయి. మూడు ఫార్మాట్‌ల గేమ్‌లు ముగిశాక అత్యధిక పాయింట్లు సాధించిన ప్లేయర్ ఫైనల్ చేరుకుంటాడు. టోర్నీ నిబంధనల ప్రకారం క్లాసికల్ గేమ్‌లో గెలిస్తే 6 పాయింట్లు... 'డ్రా' చేసుకుంటే 3 పాయింట్లు లభిస్తాయి. క్లాసికల్ రెండు గేమ్‌లు 'డ్రా'గా ముగిస్తే బ్లిట్జ్ బోనస్ గేమ్‌ను నిర్వహిస్తారు. ఇందులో నెగ్గిన ప్లేయర్‌కు 2 పాయింట్లు దక్కుతాయి. ర్యాపిడ్ గేమ్‌లో గెలిస్తే 4 పాయింట్లు.... 'డ్రా' చేసుకుంటే 2 పాయింట్లు... బ్లిట్జ్ గేమ్‌లో గెలిస్తే 2 పాయింట్లు... 'డ్రా' చేసుకుంటే 1 పాయింట్ లభిస్తాయి. వెస్లీ సో- కరువానా (అమెరికా) మధ్య జరుగుతున్న రెండో సెమీఫైనల్లో క్లాసికల్ గేమ్‌లు ముగిశాక కరువానా 8-6తో ముందంజలో ఉన్నాడు.


వీరిద్దరి మధ్య క్లాసికల్ గేమ్‌లు 'డ్రా' కాగా ... బ్లిట్జ్ బోనస్ గేమ్‌లో కరువానా 33 ఎత్తుల్లో వెస్లీ సోపై గెలిచి 8-6తో ఆధిక్యంలోకి వెళ్లాడు.



మహిళల ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌కు రంగం సిద్ధం..

- **ఉత్కంఠగా సాగిన ప్లేయర్ల వేలం**

ఏపీ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తున్న విషయం తెలిసిందే. అయితే క్రీడారంగంలోనూ వారిని ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ACA)ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు తాజాగా టీ20 టోర్నీ పోటీలను ప్రకటించింది. ఈ టోర్నీకి 'విమెన్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్' (WAPL)గా నామకరణం చేసింది. టీమ్ఇండియా మహిళల జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న ఈ టోర్నీకి అమరావతి ఈఛాంపియన్స్, వైజాగ్ ఫైర్ బర్డ్స్, గోదావరి గోల్డెన్ ఈగిల్స్, రాయలసీమ జెన్ స్టార్స్ జట్లు ఎంపికయ్యాయి. ఈ ట్రోర్నీలో భాగంగా క్రీడాకారులను ఫ్రాంచైజీలు వేలంలో కొనుగోలు చేశాయి. ఈ వేలం ప్రక్రియ



ను విజయవాడలో నిర్వహించారు. మొత్తం 74 మంది మహిళా క్రికెటర్లను ఫ్రాంచైజీలు తమ జట్లలోకి తీసుకున్నారు. సెప్టెంబర్ 15 నుంచి 26 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. మంగళగిరి వేదికగా అన్ని మ్యాచ్‌లు జరగనున్నాయి.

అమరావతి ఈ-ఛాంపియన్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసిన క్రీడాకారిణులు వీరే..

నీరగట్టు అనూష రూ. 2.10 లక్షలు
కాట్రగడ్డ దీక్ష (వికెట్ కీపర్) రూ.1.90 లక్షలు
పరసా రంగలక్ష్మి (బ్యాటర్) రూ.1 లక్ష
విశాఖకు చెందిన కట్టా మహంతి శ్రీను (బ్యాటర్) రూ. 85 వేలు
అంకం విష్ణుప్రియ (బౌలర్) రూ. 60 వేలు
చిత్తూరుకు చెందిన కె.హంస (ఆల్ రౌండర్) రూ. 60 వేలు
హేమసాయి రమ్య (ఆల్ రౌండర్) రూ. 55 వేలు
నక్కా సనా (బౌలర్) రూ.45 వేలు
ఓరుగంటి సాహితీ శ్రీను (బ్యాటర్) రూ. 40 లక్షలు
రుక్సర్ తబసుమ్ (బౌలర్) రూ.30 వేల బేస్ ప్రైస్
సహస్రరెడ్డి (ఆల్ రౌండర్) రూ.30 వేలు
బొడ్డుపల్లి తనిష్క (ఆల్ రౌండర్) రూ.30 వేలు
తాళ్లూరి మల్లిక (ఆల్ రౌండర్) రూ. 30 వేల బేస్ ప్రైస్
బి. సాయి దీప్తి (ఆల్ రౌండర్) రూ. 30 వేల బేస్ ప్రైస్

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్త్‌లిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

ఐపీఎస్ నుంచి సిల్వర్ స్క్రీన్ వరకు!

అవకాశం వస్తే చాలు.. సినీరంగంలోకి వచ్చి తెరపై తమని తాము చూసుకొని మురిసిపోవాలనుకుంటుంటారు చాలా మంది. కానీ బాలీవుడ్ నాయిక యామీ గౌతమ్ మాత్రం.. చిత్రపరిశ్రమకు రావాలని అనుకోలేదట. ఐఏఎస్ అధికారి కావాలని అనుకుందట. శక్తిమంతమైన పాత్రలు, వైవిధ్యమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే కథానాయికీమె. తనదైన నటనతో మెప్పించే ఈ తార.. ఓ సందర్భంలో కెరీర్ తొలినాళ్ల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. ''కెరీర్ గురించి పలు ఆలోచనలు ఉండటంతో చిత్రపరిశ్రమ ఎప్పుడూ నా ప్రాధాన్యతగా ఉండేది కాదు. ఒక భిన్నమైన రంగంలో రాణించాలనుకుంటున్నానని నాన్నతో చెప్పా. అందుకే న్యాయ శాస్త్రం కూడా చదివాను. నేను మంచి విద్యార్థినని. నటన గురించి బయట పెద్దగా మాట్లాడే దాన్ని కాదు. కానీ సినిమాలంటే అమితమైన ఇష్టం ఉండేది. సినిమాలు చూస్తూ.. ఆ పాత్రలను నేను పోషిస్తున్నట్లు మనసులో ఊహించుకునేదాన్ని. నా ఊహలు కలలుగానే మిగిలిపోతాయనుకున్నా. ఎందుకంటే నటన దిశగా అడుగులు వేసే ధైర్యం నాకుంటుందని ఎప్పుడూ అనుకోలేదు. ఆ తర్వాత ఒక టెలివిజన్ షో కోసం ఆడిషన్ ఇవ్వమని కుటుంబ సభ్యులు, స్నేహితులు చాలా ప్రోత్సహించారు. మా నాన్న ఇంట్లోనే నా ఆడిషన్‌ను ఫోన్లో చిత్రీకరించి.. దర్శకుడికి పంపించార''ని ఆనాటి సంగతుల్ని గుర్తుచేసుకుంది యామి. ప్రస్తుతం ఆమె 'సయీ నవేలి'తో బిజీగా ఉంది.



'టాక్సిక్' మేనియా: బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు!



కోడి కూయకముందే తెల్లారినట్టు.. విడుదల కాకముందే ఓ చిత్రం కాసుల వర్షం కురిపిస్తుంది. అడ్వాన్స్ బుకింగ్‌లో సరికొత్త రికార్డు సృష్టిస్తోంది. అదే టాక్సిక్. కేజీఎఫ్ 2' తర్వాత రాకింగ్ స్టార్ యశ్ నటించిన ఈ చిత్రం రేపు(ఆగస్టు 26)న తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ కాబోతుంది. పలు భాషల్లో రేపు ఉదయం 6 గంటలకే షోలు ప్రారంభం కానున్నాయి. అయితే విడుదలకు ముందే.. అడ్వాన్స్ బుకింగ్ ద్వారా ఈ చిత్రం భారీ వసూళ్లను సాధించింది. కర్ణాటకలోనే కాకుండా తెలుగు, హిందీలోనూ ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టాలీవుడ్‌లో అయితే ఈ రోజు బుకింగ్స్ ఓపెన్ కాగా.. హాట్ కేకుల్లా టికెట్స్ అమ్ముడు పోయాయి. హిందీ వెర్షన్ గానూ భారీగానే టికెట్స్ బుక్ అవుతున్నాయి. మొత్తంగా అడ్వాన్స్ బుకింగ్ రూపంలోనే ఈ చిత్రానికి రూ. 40 కోట్లకు పైగా వసూళ్లు వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు.

తెలుగులోనూ హవా.. తెలుగులో ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడుదల చేస్తున్నాడు. ఈ రోజు ఉదయం బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఏపీ, తెలంగాణలో తెల్ల వారుజామున 6.30 గంటల నుంచే తొలి షోను ప్రదర్శించనున్నారు. మరోవైపు టికెట్లు ధరలను పెంచేందుకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు అనుమతి ఇచ్చాయి. ఆగస్టు 26 నుంచి సెప్టెంబర్ 4 వరకు మొత్తం 10 రోజుల పాటు సవరించిన ధరలు అమల్లో ఉండనున్నాయి. ప్రభుత్వాలు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్‌పై అదనంగా రూ.50, మల్టీప్లెక్స్‌లు, ప్రత్యేక థియేటర్లలో రూ.100 వరకు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చారు. తెలంగాణలో జీఎస్‌టీతో కలిపి సింగిల్ స్క్రీన్‌లో టికెట్ ధర రూ.227గా, మల్టీప్లెక్స్‌లు, ప్రత్యేక థియేటర్లలో రూ.395గా ఉండనుంది. ఏపీలో ఆగస్టు 26న ఉదయం 6 గంటల స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించారు. బుకింగ్స్ ఓపెన్ అయిన గంటలోనే టికెట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. హైదరాబాద్‌లోని పలు మల్టీప్లెక్స్‌లో రేపటి షోలన్నీ హౌస్‌ఫుల్ అయ్యాయి. ఫస్ట్‌డే.. 100 కోట్లు పక్కా.. ప్రస్తుతం ఉన్న ఊపుని బట్టి చూస్తే బాక్సాఫీస్ వద్ద టాక్సిక్ సరికొత్త రికార్డులను సృష్టించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఈ చిత్రానికి కర్ణాటక బాక్సాఫీసే అతి పెద్దది. యశ్ సొంత రాష్ట్రంలో రికార్డు స్థాయి కలెక్షన్స్ సాధించడం పక్కా. ఆ తర్వాత తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ చిత్రానికి భారీగా వసూళ్లు వచ్చే అవకాశం ఉంది. తమిళ, హిందీ భాషలతో కలుపుకొని మొత్తంగా ఫస్ట్‌డే రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫస్ట్ షోకి హిట్ టాక్ వస్తే.. తొలి రోజే రూ. 150 కోట్లను కూడా సాధించే అవకాశం ఉందని చెబుతున్నారు. మరి రిలీజ్ తర్వాత ఈ చిత్రం ఎన్ని రికార్డులను క్రియేట్ చేస్తుందో చూడాలి.

కేవీఎన్ ప్రొడక్షన్స్, మోన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్‌లపై వెంకట్ కే నారాయణ, యశ్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహించారు. యశ్‌తో కలిసి ఆమె కథ, స్క్రీన్‌ప్లేను రూపొందించారు. నయనతార, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా, రుక్మిణీ వసంత్‌లు హీరోయిన్లుగా నటించగా, అక్షయ్ ఒబెరాయ్, డారెల్ డిసిల్వ, సుదేవ్ నాయర్, సంజీదా షేక్, కైల్ పాల్, అమిత్ తివారీ, సుర్జీత్ గోపీనాథ్‌లు కీలకపాత్రలు పోషిస్తున్నారు. రాజీవ్ రవి సినిమాటోగ్రాఫర్‌గా, ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్‌గా వ్యవహరించారు. రవి బస్రూర్ నేపథ్య సంగీతం అందించాడు.

ఊహించని విధంగా నా మనసుకు హత్తుకుంది..

మాస్ మహారాజా రవితేజ ఖాతాలో చాలాకాలం తర్వాత 'ఇరుముడి' రూపంలో భారీ బ్లాక్ బస్టర్ హిట్ పడింది. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆగస్టు 21న విడుదలై, బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతోంది. కేవలం నాలుగు రోజుల్లోనే ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి సరికొత్త సంచలనం సృష్టించిందని సమాచారం. సామాన్య ప్రేక్షకుల నుంచే కాకుండా సినీ ప్రముఖుల నుంచి కూడా ఈ చిత్రానికి విశేష ప్రశంసలు లభిస్తున్నాయి. ఇప్పటికే విజయ్ దేవరకొండ, సందీప్ రెడ్డి వంగా ఈ చిత్రాన్ని మెచ్చుకోగా, తాజాగా నేషనల్ క్రష్ రష్మిక మందన్న 'ఇరుముడి' చిత్రంపై సోషల్ మీడియా ద్వారా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఈ సినిమా తన మనసును ఎంతగానో హత్తుకుందని ఆమె పేర్కొన్నారు. చిన్నతనంలో మనకు ఏదైనా బాధ కలిగితే అమాయకత్వంతో పెద్దవాళ్లకు చెబుతామని, కానీ ఆ తర్వాత ఏం జరిగినా నోరు మూసుకుని ఊరుకోవాలని నేర్పిస్తారనే నిజాన్ని ఈ సినిమాలో చాలా బాగా చూపించారని ఆమె తెలిపారు. ఈ చిత్రం ఒక అద్భుతమైన సర్‌ప్రైజ్ అని, సమాజంలో కచ్చితంగా మాట్లాడాల్సిన అంశాలనే సినిమాలో ధైర్యంగా ప్రస్తావించారని రష్మిక ప్రశంసించారు. ఈ సందర్భంగా రవితేజకు ప్రత్యేక అభినందనలు తెలిపిన ఆమె, ఆయన విజయం చూసి తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే నటి నక్షత్ర తన నటనతో సూర్యకాంతిలా మెరిసిందని, ఆమె నవ్వు తన పెదవులపై చిరునవ్వు నింపిందని మెచ్చుకున్నారు. దర్శకుడు శివ నిర్వాణ ఈ విజయానికి అన్ని విధాలా అర్హుల్ని పొగుడుతూ.. ఇంతటి సుందరమైన చిత్రాన్ని అందించినందుకు చిత్రబృందానికి ధన్యవాదాలు తెలిపారు.



సాయిపల్లవిలోని మరో కోణం: చిత్రకారిణి!



వైవిధ్యభరితమైన కథలకు చిరునామాగా నిలుస్తూ.. నటనా ప్రాధాన్యమున్న పాత్రలతో మెప్పిస్తూ వరుస విజయాలతో జోరు చూపిస్తోంది నటి సాయిపల్లవి. అయితే ఆమెలో సహజ నటితో పాటు ఓ అద్భుతమైన చిత్రకారిణి కూడా ఉందంట. కానీ, తనలోని ఆ మరో కళని నైట్ షూట్స్‌లోనే చూసే అవకాశముందని చెబుతోంది. దీనికి వెనకున్న ఆసక్తికర విషయాన్ని తను ఇటీవల పంచుకుంది.

''నాకు రాత్రిపూట చిత్రీకరణలు సవాల్‌గా అనిపిస్తాయి. ఎందుకంటే నేను నిద్రకి ఆగలేను. అందుకే నైట్ షూట్స్‌లో మేల్కొని ఉండేందుకు నాలోని చిత్రకారిణికి పని చెబుతుంటా. నా బ్యాగ్‌లో ఎప్పుడూ డ్రాయింగ్ బుక్, స్కెచెస్, క్రేయాన్స్ కచ్చితంగా ఉంటాయి. రాత్రిపూట షూట్స్‌లో నిద్రొస్తుందంటే చాలు.. వెంటనే ఆ బుక్ బయటకు తీసి బొమ్మలేయడం.. వాటికి రంగులు దిద్దడం లాంటివి చేస్తుంటా. అలా నన్ను నేను పెయింటింగ్‌లో బిజీగా ఉంచడం వల్ల నిద్ర దరి చేరకుండా ఉంటుంది. అలా ఇప్పటి వరకు చాలా డ్రాయింగ్ బుక్స్‌ని నింపాను'' అని సాయిపల్లవి ఓ ఇంటర్వ్యూలో పంచుకుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 'రామాయణ' సినిమాతో పాటు తమిళంలో 'ఓం', మణిరత్నం చిత్రాల్లో నటిస్తోంది.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAOPUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/A2169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 08914540746


మనసులోమాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

హైదరాబాద్	రంగారెడ్డి	మహబూబ్ నగర్	మెదక్	నల్గొండ
నిజామాబాద్	ఆదిలాబాద్	కరీంనగర్	వరంగల్	ఖమ్మం

బుధవారం 26 ఆగస్టు 2026 పేజీలు 16



మల్ల విజయ ప్రసాద్

"వెల్ఫేర్" దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(విశాఖపట్నం - మనసులో మాట) :

మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ గ్రూప్ సంస్థలపై గతంలో కొన్ని ఆర్థిక లావాదేవీలకు చెందిన అక్రమాల ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆగస్టు 2026 లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విశాఖపట్నం, హైదరాబాద్‌లలోని ఆయన నివాసాలు, కార్యాలయాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డబ్లుబిఇపిఎల్) సంస్థలో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. చట్ట పరమైన నిబంధనలను ఉల్లంఘించి ప్రజల నుండి రూ. 2,000 కోట్ల కంటే ఎక్కువ డిపాజిట్లను

..మిగతా 16లో

మళ్ల విజయ ప్రసాద్ విశాఖపట్నం రాజకీయాల్లో గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త మరియు సినిమా నిర్మాత. మళ్ల విజయ ప్రసాద్ తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రారంభించారు. 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, టీడీపీ అభ్యర్థి గణబాబు (పి.జి.వి.ఆర్. నాయుడు) చేతిలో ఓటమి పాలయ్యారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఎపిఇడబ్లూవిడిసి) చైర్మన్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 సెప్టెంబర్‌లో ఆయనను విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త (ఇన్‌ఛార్జ్)గా పార్టీ నియమించింది. ఆయన రాజకీయ ప్రస్థానం అలా సాగుతుండగా వేరొక వైపు ఆయన 'వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్' వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. రియల్ ఎస్టేట్, రవాణా రంగాల్లో వ్యాపారాలు నిర్వహించారు. ఆయన సినీ రంగంలో నిర్మాతగా మారి 'వెల్ఫేర్ క్రియేషన్స్' బ్యానర్‌పై కొన్ని తెలుగు సినిమాలను నిర్మించారు. విశాఖపట్నంలో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కాలేజీలను స్థాపించారు. 1999లో విశాఖపట్నం కేంద్రంగా ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంటుగా సాదాసీదా జీవితం కొనసాగించిన విజయ ప్రసాద్ కోట్ల రూపాయలకు అధిపతిగా, సినిమా నిర్మాతగా, ఎమ్మెల్యేగా ఎదిగి తీరు అబ్బుర పరుస్తోంది. అది తెలుసుకునే ముందు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది



పర్యావరణ హితంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

11

- శ్రీకారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

విద్యార్థుల భవిష్యత్తే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కొనసాగిస్తున్నాం
- విద్యా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు: మంత్రి పొన్నం ప్రభాకర్



14

మనసులోమాట KANCHARLA

కల్తీ ప్రజారోగ్యానికి పెనుముప్పు ఆహార కల్తీపై అప్రమత్తతే ఆయుధం

• సామాజిక విశ్లేషకులు బండారు వినోద్ కుమార్

ఎల్బీనగర్, ఆగస్ట్ 25 (మనసులో మాట)





ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత

ఆహారం మానవ జీవనానికి ప్రాథమిక అవసరం. అయితే నేడు అదే ఆహారం లాభాపేక్ష, నియంత్రణలో లోపాలు, నైతిక విలువల క్షీణత కారణంగా ప్రజారోగ్యానికి అతిపెద్ద ముప్పుగా మారుతోంది. ఉద్యోగరీత్యా ఉరుకుల పరుగుల జీవితాలతో, ఇంట్లో సమయం లేక హోటళ్లను ఆశ్రయిస్తున్నారు. ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్స్‌ను నమ్ముకుంటున్నారు. వీధి వీధినా ఫాస్ట్‌ఫుడ్, బిర్యానీ సెంటర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పాలు, నెయ్యి, తేనె, నూనెలు, మసాలా దినుసులు, పన్నీర్, టీ పొడి, ఐస్‌క్రీమ్, బేకరీ ఉత్పత్తులు, రెడీటు ఈట్ ఆహారాలు వంటి అనేక వస్తువుల్లో యూరియా, డిటర్జెంట్లు, చక్కెర సిరప్, వనస్పతి, పామాయిల్, సింథటిక్ రంగులు, స్టార్చ్ వంటి హానికర పదార్థాలను కలిపి విక్రయిస్తున్నారు.ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వ్యవస్థలు, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, 'ఫ్యూ', 'నేచురల్', 'ఆర్గానిక్' సొగసైన ఆఫర్లతో, డిస్కౌంట్ వంటి ప్రచారాలతో సొమ్ము చేసుకుంటూ, వినియోగదారుల విశ్వాసాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ ప్రత్యేక తనిఖీల్లో భారీగా కల్తీ, కుళ్లిన ఆహార పదార్థాలు 100 టన్నులు స్వాధీనం కావడం, నకిలీ నెయ్యి, కల్తీ అల్లంవెల్లుల్లి పేస్ట్, పాడైపోయిన మాంసం, ప్రసిద్ధ ఆహార ఉత్పత్తుల్లో నిషేధిత పదార్థాలు బయటపడటం ఈ సమస్య తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇది కేవలం వినియోగదారులను మోసం చేయడం మాత్రమే కాదు. సమాజ ఆరోగ్యంపై జరుగుతున్న నిశ్శబ్ద దాడి.శాస్త్రీయంగా పరిశీలిస్తే ఆహార కల్తీ ప్రభావాలు అత్యంత ప్రమాదకరమైనవి. విషపూరిత రసాయనాలు శరీర కణాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపి క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధులకు కారణమవుతాయి.గుండె జబ్బులు, దయాబెటిస్, నాడీ సంబంధిత సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉంది. చిన్నారుల్లో ఎదుగుదల లోపాలు, ఓబీసిటీ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణమవుతున్నాయి.యూపీలో ఒక బాలిక కలుషిత క్యాబేజీని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో తినడం వల్ల టేప్ వార్మ్ లార్వా ఒంట్లో నుంచి మెదడులోకి చేరి తిత్తులు ఏర్పడి ప్రాణాలు విడిచింది. అపరిశుభ్రమైన ఆహారం వల్ల డయేరియా, టైఫాయిడ్, హెపటైటిస్, ఫుడ్‌బోర్న్ ఇన్ఫెక్షన్లు విస్తరిస్తున్నాయి. పునర్వినియోగ నూనెలు, బూజు పట్టిన మాంసం, కాలం చెల్లిన పదార్థాలు, అపరిశుభ్రమైన వంటశాలలు అత్యంత మురికి కూపంగా ఉండి, బొద్దింకలు, ఎలుకలు, బల్లులు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. కల్తీ ఆహారం కారణంగా ప్రజల ప్రాణాలు గాల్లో దీపాలు అవుతున్నాయి. దేశంలో ఏటా 10 కోట్ల మంది ఆహార కల్తీ కారణంగా జబ్బుల బారిన పడుతున్నారు. ఆహార కల్తీ వల్ల ప్రజారోగ్య వ్యయాలు పెరగడం, శ్రమ ఉత్పాదకత తగ్గడం, కుటుంబాల ఆర్థిక స్థితి దెబ్బతినడం వంటి పరోక్ష ప్రభావాలు దేశ ఆర్థికాభివృద్ధిపైనా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అందువల్ల ఆహార కల్తీని కేవలం వినియోగదారుల సమస్యగా కాకుండా జాతీయ ప్రజారోగ్య సంక్షోభంగా గుర్తించాల్సిన అవసరం ఉంది.సంస్థలను అత్యల్ప సంఖ్యలో ఉన్న ఆహార భద్రతాధికారులు మాత్రమే పర్యవేక్షిస్తున్నారు. అనేక రాష్ట్రాల్లో ఖాళీ పోస్టులు, ఆధునిక ప్రయోగశాలల కొరత, నమూనాల పరీక్షల్లో జాప్యం, కేసుల విచారణలో ఆలస్యం, చట్టాల అమలులో నిర్లక్ష్యం వంటి అంశాలు కల్తీదారులకు అనుకూల పరిస్థితులు సృష్టిస్తున్నాయి. అమెరికాలో ఫుడ్ సేఫ్టీ మోడరనైజేషన్ యాక్ట్, యూరప్‌లో యూరోపియన్ ఫుడ్ సేఫ్టీ అథారిటీ, రాపిడ్ అలర్ట్ సిస్టం ఫర్ ఫుడ్ అండ్ ఫీడ్ వంటి వ్యవస్థలు ముందస్తు నివారణ, శాస్త్రీయ పరీక్షలు, డిజిటల్ ట్రేసబిలిటీ ద్వారా ఆహార భద్రతను బలోపేతం చేస్తున్నాయి.డీఎన్ఏ బార్‌కోడింగ్, స్పెక్ట్రోస్కోపీ, బ్లాక్‌చైన్ ఆధారిత సరఫరా గొలుసు పర్యవేక్షణ వంటి ఆధునిక సాంకేతికతలు కల్తీని సమర్థంగా అరికట్టగలవు. భారత్ కూడా ఈ అంతర్జాతీయ అనుభవాలను స్వీకరించి తన ఆహార భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.ఆహార కల్తీపై విజయవంతమైన పోరాటం ప్రభుత్వం ఒక్కటే చేయలేదు. ఉత్పత్తిదారులు, వ్యాపారులు, వినియోగదారులు, శాస్త్రవేత్తలు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేసినప్పుడే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుంది. ప్రతి వినియోగదారుడు



లైసెన్స్, లేబులింగ్, తయారీ తేదీ, గడువు తేదీని తప్పనిసరిగా పరిశీలించాలి. నమ్మకమైన విక్రేతల నుంచే ఉత్పత్తులు కొనుగోలు చేయాలి. అనుమానాస్పద ఆహార పదార్థాలపై వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలి.స్వచ్ఛమైన ఆహారం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన ఆరోగ్య హక్కులో భాగం. దానిని పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా. ఆరోగ్యవంతమైన భారత నిర్మాణానికి కల్తీ రహిత ఆహార వ్యవస్థ అత్యవసరం.

అడవులతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం



ఆదిలాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:

అడవులు పెరిగితేనే పర్యావరణ పరిరక్షణ, జీవివైవిధ్యం సాధ్యం అవుతుందని యాపల్గూడ రెండో బెటాలియన్ కమాండెంట్ బి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఆదిలాబాద్ ఎఫ్‌హో విశ్వనాథ చిన బూసరెడ్డి పేర్కొన్నారు. పట్టణ శివారులోని దుర్గానగర్‌లో నిర్వహించిన వన మహోత్సవంలో వారు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అడవులు అంతరించటం వల్లనే ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నెలకొని పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్నదన్నారు. ఈ పరిస్థితులను ఎదుర్కోవటానికి వనాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఎఫ్ఏవో ప్రథమేశ్ కేశవ్ తిజారె, తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌లో 12 మంది నకిలీ వైద్యుల అరెస్ట్

హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:

నకిలీ ధ్రువపత్రాలతో వైద్యులుగా చలామణి అవుతోన్న 12 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో ప్రత్యేక ఆపరేషన్ పేరిట పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సెలైన్లు, ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. పారామెడికల్ కోర్సు చేసిన ఓ మహిళ అనుమతులు లేకుండా నాలుగేళ్లుగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన 12 మంది నకిలీ వైద్యులను అదుపులోకి తీసుకుని పెద్ద ఎత్తున సెలైన్ బాటిళ్లు, బీపీ పరికరాలు, సర్జికల్ కత్తెరలు మందులను స్వాధీనం చేసుకున్నారు.





మనసులోమాట KANCHARLA

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ..
లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారుల ఎంపిక



మందమర్రి (మనసులో మాట) ఆగస్టు 25:

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియ మంగళవారం ప్రశాంతంగా కొనసాగింది. పోలీసు బందోబస్తు మధ్య తహసీల్దార్ సతీష్ ఆధ్వర్యంలో కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్‌తో పాటు అధికారులు లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇంటి నెంబర్లను కేటాయించారు. మొత్తం 307 ఇళ్లకు గాను 1800 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు రెండు సార్లు పకడ్బందీగా సర్వే నిర్వహించి 485 మందిని అర్హులుగా తేల్చారు. మంగళవారం లక్కీ డ్రా ద్వారా 296 మందికి ఇళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పారదర్శకంగా అర్హుల జాబితా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లు ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతామన్నారు.

స్పష్టమైన మార్పు.. ఐఎస్ఓ మార్కు

- ప్రణాళికల అమలుతో పల్లెల్లో అద్భుతాలు



ఆదిలాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:

జిల్లాలో అన్ని పంచాయతీలు ఏటా ప్రగతి ప్రణాళికలు రూపొందిస్తాయి. కానీ కొన్ని గ్రామాలే సంపూర్ణంగా అమలు చేస్తాయి. అందులో ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని వాన్‌వట్, నార్నూర్, బజార్‌హత్నూరు మండలంలోని పిప్రి, ఇచ్చోడ మండలంలోని ముఖరా(కే), ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూరు పంచాయతీలు ప్రగతి పథంలో నిలిచాయి. అందుకే ఈ అయిదు పంచాయతీలకు గత ఏప్రిల్‌లో ఐఎస్ఓ(అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ) గుర్తింపు లభించింది.

పథకాలను వినియోగించుకుని

అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిన కొన్ని గ్రామాలు సరైన ప్రణాళికలను రచించుకుని, ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకోవడంతో వృద్ధిలోకి వచ్చాయి. ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, మురుగు కాలువలు, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకున్నారు. పారిశుద్ధ్యంపై ఇంటింటా చైతన్యం తీసుకొచ్చారు. విద్య, ఆరోగ్యం, పోషణ అంశాలలో అవగాహన పెంచి ఆదర్శంగా నిలిచాయి.

ముఖరా(కే):

గ్రామంలో జరిగిన అభివృద్ధికి జాతీయ, రాష్ట్ర స్థాయిలో పలుమార్లు పురస్కారాలు అందుకున్నాయి. రోడ్లకు ఇరువైపులా పచ్చని చెట్లు, వీధుల్లో సౌర విద్యుత్తు దీపాలు, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలతో ఆదర్శంగా ఉంది. పథకాలను సక్రమంగా వినియోగించుకుని ఈ పనులు ఇతర గ్రామాల్లో చేయవచ్చు.

నార్నూర్:

అంగన్‌వాడీలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య సంరక్షణ, పోషకాహారంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జి స్ట్రక్చర్ల నిర్మాణంతో భూగర్భ జలాల సంరక్షణకు కృషి చేశారు. ఈ కార్యక్రమాలు అన్ని గ్రామాల్లోనూ అమలుకు ఆస్కారముంది.

పిప్పిరి:

ఉపాధి హామీ పథకం కింద పంచాయతీల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. గ్రామస్థులకు ఆన్‌లైన్‌లో పౌర సేవలు అందించడంలో ముందంజలో నిలిచింది. పాలక వర్గాలకు తపన ఉంటే ఆయా అంశాలలో వృద్ధి సాధించడం కష్టమేమీ కాదు.

వాన్‌వట్:

ఏజెన్సీ గ్రామ పంచాయతీ పచ్చదనంలో మెరిసింది. రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షించారు. తడి, పొడి చెత్త సేకరణలో, సేంద్రియ ఎరువుల తయారీలో ఆదర్శంగా నిలిచింది. వ్యక్తిగత, సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణంలో ముందజంలో నిలిచింది.

పకడ్బందీగా అమలు చేస్తే అభివృద్ధి సాధ్యమే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సంపూర్ణంగా వినియోగించుకోవడంతో ముఖరా(కే) పంచాయతీ జాతీయ, రాష్ట్ర స్థాయిలో పలు పురస్కారాలకు ఎంపికైంది. ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తే అన్ని గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమే.

కళాశాలలో అదనపు తరగతి గదులను
ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఆదిలాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:

విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. స్థానిక బొక్కల్‌గూడ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బండారి అనూషతో కలిసి అదనపు తరగతి గదులను ప్రారంభించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా జిల్లా అకడమిక్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అత్యధికంగా 1,200 మంది విద్యార్థులతో నాలుగు మాధ్యమాల్లో విద్యాబోధన సాగుతున్న ఈ కళాశాల జిల్లాకే తలమానికమని కొనియాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు సాధించి, కళాశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



రాజకీయ పోరు.. జనం బేజారు

నిర్మల్ (మనసులో మాట) ఆగస్టు 25:

నిర్మల్ పట్టణంలోని శాస్త్రినగర్‌కు వెళ్లే రహదారి దుస్థితి ఇది. ఇక్కడ రూ.20 లక్షలతో సీసీ రహదారి నిర్మించాలని కౌన్సిల్ తీర్మానించింది. పనులు జరగకపోవడంతో ఈ గుంతల దారిపై వెళ్లాలంటే వాహనదారులు, పాదాచారులు జంకుతున్నారు.జిల్లా కేంద్రంలో ఒకే ఒక క్రీడామైదానం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఉంది. ఉదయం, సాయంత్రం ఇక్కడ వాకింగ్ చేయడానికి వందలాది మంది వస్తారు. చిన్న జల్లులతో మైదానం చిత్తడిగా మారుతోంది. వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించినా పనులు ప్రారంభం కాలేదు.నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న నిర్మల్ పురపాలికకు రాష్ట్ర ప్రభుత్వం నగరాభివృద్ధి కింద గతేడాది రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ పనులకు సంబంధించి టెండరు ప్రక్రియలో జాప్యంతోపాటు, కొత్త 'పుర' పాలకవర్గం కొలువుదీరడంతో రాజకీయ పోరు కారణంగా అంతా తారుమారైంది.నగరాభివృద్ధి కింద విడుదలైన నిధుల వ్యవహారంలో రాజకీయ వివాదం తలెత్తింది. కొత్తగా 'పుర'పాలకవర్గం ఏర్పాటుకు ముందు మంజూరైన ఈ నిధులకు సంబంధించి టెండరు ప్రక్రియ పూర్తయింది. ప్రత్యేక అధికారి పాలనలో అభివృద్ధి పనులు చేపట్టాల్సిన వార్డుల్లో కాకుండా ఇతరచోట్ల పనులు చేపట్టడానికి నిర్ణయం తీసుకున్నారన్న వాదనతో నూతన 'పుర'పాలకవర్గం కొలువుదీరిన తర్వాత ఆ పనులను రద్దు చేసింది. 42 వార్డుల్లో 47 పనులు (సీసీ రహదారులు, డ్రైనేజీల నిర్మాణాలు) చేపట్టాలని, ఎన్టీఆర్ మినీ స్టేడియం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కౌన్సిల్ తీర్మానం చేసింది. ఈ పనులకు సంబంధించి మరోసారి టెండరు ప్రక్రియ చేపట్టడానికి సిద్ధమవుతున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీ భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రత్యేక పాలనలో టెండర్లు పూర్తయిన పనులే చేపట్టాలని ఉన్నతాధికారులకు వినతులు అందించారు. ఇలా ఎవరికి వారే పట్టు వీడకపోవడంతో అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది.

అంతా అస్తవ్యస్తం

అన్ని వార్డుల్లోనూ అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రియదర్శినినగర్,



గాజుల్‌పేట్, ఆదర్శనగర్, రాంనగర్, విద్యానగర్, ఇందిరాగర్, గొల్లపేట్, విశ్వనాథ్‌పేట్, వైఎస్సార్‌నగర్, విజయనగర్, శాంతినగర్, వెంకటాపూర్, తదితర కాలనీల్లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లపై జనం పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. పార్టీలు పంతాలు పక్కన పెట్టి రహదారులు బాగు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు. 'జిల్లా కేంద్రంలోని 42 వార్డుల్లో 47 సీసీ రహదారులు, డ్రైనేజీల నిర్మించాలని కౌన్సిల్ తీర్మానం చేసింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నగరాభివృద్ధి కింద విడుదలైన నిధులతో పనులు చేపడుతాం' అని మున్సిపాలిటీ డీఈ హరిభువన్ పేర్కొన్నారు.

మనసులోమాట KANCHARLA

యూనివర్సిటీలను ఫ్యూచర్ సిటీకి తెస్తానని రేవంత్ రెడ్డి అబద్దాలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుదీర్ఘ చరిత్ర గలిగిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యూనివర్సిటీలను ఫ్యూచర్ సిటీకి తెస్తానని అబద్దాలు చెబుతున్నాడని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హార్వర్డ్ యూనివర్శిటీ 385 సంవత్సరాల చరిత్రలో ఎప్పుడూ కూడా బోస్టన్ అనే ప్రాంతంలో తప్ప ప్రపంచంలో ఎక్కడా తమ క్యాంపస్ ఓపెన్ చేయలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) వాళ్లు ఓపెన్‌గా చెప్పారు.. మేము బోస్టన్ తప్ప ఎక్కడా కూడా క్యాంపస్ ఓపెన్ చేయడం లేదు.కేంబ్రిడ్జి యూనివర్సిటీ కూడా తాము లండన్‌లో తప్ప ఎక్కడా క్యాంపస్ ఓపెన్ చేయడం లేదు. 900 సంవత్సరాల చరిత్ర ఉన్న ప్రపంచంలోనే పురాతనమైన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ కూడా ప్రపంచంలో ఆక్స్‌ఫర్డ్ అనే ప్రాంతంలో తప్ప వేరే ఎక్కడా తమ క్యాంపస్ ఓపెన్ చేయడం లేదని వాళ్లు చాలా క్లియర్‌గా చెప్పారు. మీరు హైవీలీక్స్ అంటున్నరు.. అంటే హార్వర్డ్, ప్రిన్స్‌టన్, యేల్, డార్ట్‌మౌత్, బ్రౌన్, కొలంబియా, కార్నేల్ ఈ కాలేజీలు ఏవీ కూడా ఈ యూనివర్సిటీలు వాళ్ల యూనివర్సిటీల క్యాంపస్‌ల నుంచి బయటకు రావు రేవంత్ రెడ్డి అని సూచించారు.మీకు మీ ఆఫీసర్లు ఎందుకు చెప్పలేదో నాకు తెలియదు. ప్రపంచంలో చాలా ఈ 200300 సంవత్సరాల వయస్సున్న ఈ యూనివర్సిటీలు వేరే దేశాల్లో ఎక్కడా కూడా క్యాంపస్‌లు పెట్టరన్నారు. మీరు కేవలం వాళ్లను హెలికాప్టర్‌లో తీసుకొచ్చి ఇక్కడ ల్యాండ్ చేయాలని చూస్తున్నరు.. అది ఇంపాజిబుల్ అని అన్నారు.

నిధులను పొదుపుగా ఉపయోగించాలి: కలెక్టర్



కమాన్‌బజార్ (మనసులో మాట) ఆగస్టు 25:

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా మౌలిక వసతులు కల్పించాలని, నిధులను పొదుపుగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి వైద్య, ఆరోగ్య, ఇంజినీరింగ్ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోగులకు అత్యవసరమైన పనులకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అనవసర పనులకు నిధులు ఖర్చు చేయొద్దన్నారు. పీహెచ్‌సీల్లో రూ. 5.20 కోట్లతో చేపడుతున్న సివిల్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట ప్రీఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాలను వినియోగించాలన్నారు. సత్తుపల్లి, మధిర ఏరియా ఆసుపత్రులకు రూ.30 లక్షల చొప్పున, కల్లూరు సీహెచ్‌సీకి రూ.20 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. ఒకే యంత్రంతో ఎక్కువ పరీక్షలు చేసే, సర్వీసింగ్ గ్యారెంటీ ఉన్న పరికరాలనే ఎంపిక చేయాలన్నారు. కెనరా బ్యాంక్ అందించే 10 ఆర్ఓ ప్లాంట్లను అవసరమైన ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయాలన్నారు. వైద్యులు కచ్చితంగా సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రుల్లో సమస్యలుంటే వెంటనే క్షేత్రస్థాయి అధికారులు తమ దృష్టికి తేవాలని సూచించారు. స్థానిక సంస్థల సమన్వయంతో ప్రతి 15 రోజులకోసారి ఆసుపత్రులను శుభ్రం చేయాలన్నారు.

యువకుడితో వివాహేతర సంబంధం.. భర్తను హతమార్చిన భార్య



హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:

మానవ సంబంధాలు రోజురోజుకు మంటగలిపోతున్నాయి. వరుసకు కొడుకు అయిన యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ కట్టుకున్న భర్తను కర్కశంగా హతమార్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇల ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంకు చెందిన రాపోలు దానయ్య (36), శారద అనే దంపతులకు 15 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరి ముగ్గురు పిల్లలతో కలిసి గ్రామంలోనే వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు.కాగా, దానయ్య సోదరుడి కొడుకు శివ(19)తో శారద వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఇది గమనించిన దానయ్య పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు వారిని హెచ్చరించాడు. ఈ నెల 23వ తేదీన శారద తన భర్తతో పొలం వద్దకు వెళ్తానని చెప్పి వెళ్లింది. అప్పటికే అక్కడ పొదల్లో ఉన్న శివ వద్దకు చేరుకుంది. ఆమె ఎంతకూ తిరిగి రాకపోవడంతో చెట్ల పొదల్లో వెతకగా.. శివ, శారద సన్నిహితంగా ఉండడం చూసిన దానయ్య కోపంతో పక్కనే ఉన్న కర్రతో వాళ్లను కొట్టేందుకు ప్రయత్నించాడు.దీంతో ఆ కర్రను లాక్కుని శివ



దానయ్య తలపై బలంగా కొట్టాడు. ఈ క్రమంలో పారిపోతున్న దానయ్యను శివ రాయితో కొట్టడంతో అతను కిందపడిపోగా, అతని కాళ్లను శారద గట్టిగా పట్టుకుంది. వెంటనే పెద్ద బండరాయితో తలపై శివ గట్టిగా కొట్టడంతో దానయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం ఏమీ తెలియనట్లు శారద మీ అన్న కనిపించడం లేదని దానయ్య తమ్ముడు శ్రీనుకు ఫోన్ చేసి చెప్పింది. విగతజీవిగా పడి ఉన్న దానయ్యను చూసి శ్రీను పోలీసులకు సమాచారమిచ్చాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అనుమానంతో శారదను అదుపులోకి తీసుకుని విచారించగా, శివతో కలిసి తానే హత్య చేసినట్లు అంగీకరించింది. నిందితులిద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.

పూసుగుప్ప శివారులో ట్రాక్టర్ బోల్తా

చర్ల (మనసులో మాట) ఆగస్టు 25:

చర్ల మండలంలోని మారుమూల పూసుగుప్ప గ్రామ శివారులో మంగళవారం ట్రాక్టర్ బోల్తా పడింది. చర్ల నుంచి ఓ రైతు యూరియా బస్తాలు తీసుకెళ్తున్న క్రమంలో రహదారి పక్కనున్న గుంతలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికి ప్రాణం నష్టం జరగలేదు.



మనసులోమాట KANCHARLA

కొండా సురేఖ మాజీ ఓఎస్డీ కేసు.. జూబ్లీహిల్స్ సీఐ సస్పెన్షన్..!

హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:



మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ కేసులో జూబ్లీహిల్స్ సీఐ సస్పెండ్ అయ్యారు. ఎఫ్ఐఆర్ నమోదు విషయంలో అలసత్వంపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధితుడు ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు విషయంలో జాప్యం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. దాంతో విచారణ చేసిన ఉన్నతాధికారులు జూబ్లీహిల్స్ CI ముత్తు యాదవ్పై చర్యలు తీసుకున్నారు. కాగా సస్పెండైన జూబ్లీహిల్స్ సీఐ ముత్తు యాదవ్ మూడు వారాల క్రితమే బాధ్యతలు తీసుకున్నారు.పోలీసుల నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో జూబ్లీహిల్స్ సీఐ సస్పెన్షన్ హాట్ టాపిక్ అయింది. కాగా సురేఖ మాజీ OSD సుమంత్పై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్టయ్యారు. సుమంత్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ డ్రైవర్ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. తెల్లాపూర్లోని సుమంత్ నివాసం ఎదుట డ్రైవర్ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. పోలీసుల సమాచారం ప్రకారం.. ఓ వ్యాపారిని రూ.10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఇనుప రాడ్లతో దారుణంగా దాడి చేశారనే ఆరోపణలపై సుమంత్పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు కొనసాగిస్తున్న పోలీసులు, కేసులో భాగంగా డ్రైవర్ను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సుమంత్ కోసం కూడా పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

తెగిస్తున్న రేషన్ 'మాఫియా'



సత్తుపల్లి (మనసులో మాట) ఆగస్టు 25:

లాభాల రుచిమరిగిన రేషన్ బియ్యం మాఫీయా బరితెగిస్తోంది. కాసుల కక్కుర్తితో అక్రమార్కులు సర్కారు ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు. పోలీసులు, పౌర సరఫరాల శాఖ అధికారులు కేసులు నమోదు చేస్తున్నా.. దందాను వీడటం లేదు. పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగిస్తున్నా.. భయపడటం లేదు. గత ఏప్రిల్ నుంచి ఈ నెల 24 వరకు నాలుగు నెలల్లోనే ముగ్గురిపై పీడీ యాక్ట్ పెట్టారంటే జిల్లాలో దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.జిల్లాలో 4,73,271 రేషన్ కార్డులు ఉండగా.. ప్రతి నెలా 13.36 లక్షల మందికి 80.16 లక్షల కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. కొందరు డీలర్లు కార్డుదారులకు బియ్యం ఇవ్వకుండా నేరుగా డబ్బులు ఇస్తున్నారు. వీటిని చిరువ్యాపారులు రూ.15 లోపు కొనుగోలు చేసి మరొకరికి విక్రయిస్తున్నారు. ఇలా చేతులు మారి చివరకు పెద్ద వ్యాపారులకు చేరుతున్నాయి.సొంత పొలంలో సన్న వడ్లు పండిన వారు,అక్రమంగా కార్డులు పొందిన వారి నుంచి కిలో రూ.12 చొప్పున కొని చివరకు రూ.3035కు విక్రయిస్తున్నారు. తరచూ పట్టుబడుతున్న నలుగురు వ్యక్తులపై పోలీసులు పీడీయాక్ట్ పెట్టారు. ఇటీవల ఒక వ్యాపారిపై నున్న పాత కేసులు వీగిపోవడంతో జైలు నుంచి బయటికొచ్చినట్లు పోలీసులు తెలిపారు. ప్రవర్తన మార్చుకోకపోవడంతో మరోసారి జైలుకు తరలించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

పీడీ కేసులు

రేషన్ బియ్యాన్ని బయట రాష్ట్రాలకు తరలిస్తున్న ఖమ్మంకు చెందిన ఎ.జగదీశ్పై జిల్లాతోపాటు సూర్యాపేట, వరంగల్ జిల్లాలో కేసులు ఉండటంతో గత ఏప్రిల్ 17న పీడీయాక్ట్ పెట్టి జైలుకు తరలించారు. పీడీఎస్ బియ్యాన్ని అంతరాష్ట్రాలకు తరలిస్తున్న కె.రామారావు(జయంతి రామారావు)పై ఈ నెల 19న పీడీయాక్ట్ పెట్టారు. ఈయనది ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా. లబ్ధిదారుల బయోమెట్రిక్ వేలిముద్రలను దుర్వినియోగం చేస్తున్న ఇతనిపై ఉమ్మడి జిల్లాలో పలు కేసులు నమోదయ్యాయి.తల్లాడ మండలం మిట్టపల్లికి చెందిన మీర్జా జిలానీ బేగ్ పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా నాలుగు కేసులు పెట్టారు. మార్పు రాకపోవడంతో సోమవారం పీడీయాక్ట్ కింద చంచల్గూడ జైలుకు తరలించారు.పేదలకు అందాల్సిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనడం, నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్కు తరలించడం నేరం. రేషన్ మాఫీయాపై కఠిన చర్యలు తీసుకుంటాం.

డబ్బు దురాశలో రాత్రికి రాత్రి భూములన్నీ పొంగులేటి 22Aలో పెట్టాడు: హరీశ్ రావు



హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:

కుత్బుల్లాపూర్లో నిర్వహించిన 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానంద, మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. 22ఏ నిషేధిత జాబితాలో భూములను చేర్చడం వల్ల లక్షలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.ఇంతమంది వివిధ కాలనీల అధ్యక్షులు, బాధితులు తమ భూములను 22ఏ జాబితాలో చేర్చారంటూ ఎందుకు ఇక్కడికి రావాల్సి వచ్చిందని హరీశ్ రావు ప్రశ్నించారు. భూములను నిషేధిత జాబితాలో చేర్చింది ప్రభుత్వం అయితే.. వాటిని తొలగించేందుకు ప్రజలే దరఖాస్తులు చేసుకుని, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఏముందని నిలదీశారు.''తప్పు చేసింది ప్రభుత్వం.. శిక్ష అనుభవించేది ప్రజలా?'' అని ఆయన ప్రశ్నించారు. రాత్రికి రాత్రే లక్షలాది మంది ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చడంతో వారు నిద్రలేని పరిస్థితికి చేరుకున్నారని అన్నారు. ప్రజలు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవడం, కార్యాలయాల చుట్టూ తిరగడం ఎందుకు అని ప్రశ్నించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అత్యాశ, డబ్బు సంపాదించాలనే దురాశతోనే భూములను 22ఏలో చేర్చారని ఆరోపించారు. ఈ నిర్ణయం వెనుక కమీషన్ల వ్యవహారం ఉందని, 30 శాతం వరకు వసూలు చేయాలనే కుట్ర జరిగిందని ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను ఆయన ప్రస్తావించలేదు.22ఏ సమస్య కారణంగా ప్రజల జీవితాలు అస్తవ్యస్తమవుతున్నాయని హరీశ్ రావు అన్నారు. పెళ్లిళ్లు వాయిదా పడుతున్నాయని, వైద్య ఖర్చుల కోసం బ్యాంకుల్లో ఆస్తులను తనఖా పెట్టాలన్నా రుణాలు లభించడం లేదని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో అప్పు చేసేందుకు కూడా అవకాశం లేకుండా పోయిందన్నారు. భూములు అమ్ముకోవాలనుకున్నా కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, దీంతో ఆస్తుల విలువ పడిపోయిందని హరీశ్ రావు పేర్కొన్నారు. 22ఏ జాబితాలో చేర్చిన భూముల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రజలపై భారం మోపకుండా ప్రభుత్వం చేసిన తప్పును ప్రభుత్వమే సరిదిద్దాలని ఆయన అన్నారు. బాధితుల నుంచి కొత్తగా దరఖాస్తులు తీసుకోవడం, వారిని కార్యాలయాల చుట్టూ తిప్పడం కాకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

పిల్లి అడ్డం రావడంతో కూలీల ఆటో బోల్తా..

10 మందికి గాయాలు

వేంసూరు (మనసులో మాట)

ఆగస్టు 25:



పిల్లి అడ్డం రావడంతో కూలీల ఆటో బోల్తాపడిన ఘటన వేంసూరు మండలం ఎర్రగుంటపాడు వద్ద చోటుచేసుకుంది.వివరాల్లోకివెళ్తే..వేంసూరునుంచికల్లూరుగూడెంకు 10 మంది కూలీలు కూలీ పనుల కోసం ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎర్రగుంటపాడువద్దపిల్లిఅడ్డంరావడంతోఆటోడ్రైవర్సడెన్బ్రేక్వేశాడు. దీంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పది మందికి గాయాలు కాగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను సత్తుపల్లి ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు.

మనసులోమాట KANCHARLA

కన్నుల పండువగా ఆదివరాహ స్వామి కల్యాణం



కమాన్‌పూర్ (మనసులో మాట) ఆగస్టు 25:

కమాన్‌పూర్ మండలంలోని సుప్రసిద్ధ స్వయంభూ శ్రీ ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాలు మంగళవారం వైభవంగా కొనసాగాయి. ఆలయ కమ్యూనిటీ హాల్లో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి స్వామివారికి అభిషేకాలు, విశేష అలంకరణలు చేశారు. అనంతరం స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దామోదర్ రెడ్డి, ప్రధానార్చకులు వరప్రసాదాచార్యులు, వేణుగోపాలచార్యులు, ఆర్జీ3 జీఎం మధుసూదన్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సారంపల్లి మల్లారెడ్డికి అశ్రునివాళి



హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:

రైతు ఉద్యమ నాయకుడు, అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ఉపాధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నేత సారంపల్లి మల్లారెడ్డి (88) సోమవారం కన్నుమూసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలతో ఆయనను పార్టీ నేతలు ఈ నెల 22న నిమ్స్‌లో చేర్చగా.. సోమవారం తెల్లవారుజామున కార్డియాక్ అరెస్టుతో తుదిశ్వాస విడిచారు. మల్లారెడ్డి భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం మంగళవారం ఉదయం 8 గంటల నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సీపీఎం కార్యాలయం ఎంబీ భవన్‌లో ఉంచారు. ప్రముఖుల, కుటుంబ సభ్యుల , అభిమానులు, పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులర్పించి కన్నీటి పర్యంతమయ్యారు.

ఏంటో ఆ మాస్టర్‌ప్లాన్?

వరంగల్ (మనసులో మాట) ఆగస్టు 25:

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) అధికారులు రెండేళ్లుగా వరంగల్ నూతన మాస్టర్‌ప్లాన్ విజన్ 2041 సమగ్ర వివరాలు గోప్యంగా ఉంచుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించి, జీవో జారీ చేసినా.. వివరాలు బహిరంగ పర్చక పోవడంతో భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి ఇబ్బందిగా మారింది. సోమవారం లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్(ఎల్‌టీపీ)లు వరంగల్ కలెక్టర్ డా.సత్యశారద, హనుమకొండ కలెక్టర్, 'కుడా' వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్‌ని ప్రజావాణిలో కలిసి వినతిపత్రం అందజేశారు. విజన్2041 కొత్త మాస్టర్ ప్లాన్ కేఎంఎల్ ఫార్మాట్ ఫైల్ అందుబాటులోకి తీసుకురావాలని విన్నవించారు. సమగ్ర వివరాలు లేకపోవడంతో సాంకేతికపరమైన సమస్యలు వస్తున్నాయని తెలిపారు.

ప్రత్యేకంగా 'యాప్'

కొత్త మాస్టర్ ప్లాన్ సమగ్ర వివరాలు తెలిపే కేఎంఎల్ ఫార్మాట్ ఫైల్ బహిరంగపరిస్తే పలు సమస్యలు వస్తాయని 'కుడా' ప్రణాళిక విభాగం అధికారులు అంటున్నారు. కేఎంఎల్ ఫైల్ అందుబాటులోకి తెస్తే మాస్టర్‌ప్లాన్‌లో మార్పులు, చేర్పులు చేసే అవకాశాలుంటాయని తెలిపారు.



హైదరాబాద్ హెచ్ఎండీఏలో కూడా కేఎంఎల్ ఫైల్ ఇవ్వలేదని గుర్తు చేశారు.విజన్2041 వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను సమగ్రంగా వీక్షించేందుకు ప్రత్యామ్నాయంగా ఆధునిక, సాంకేతిక పద్ధతులతో కొత్తగా యాప్ అందుబాటులోకి తెవాలని గతంలోనే నిర్ణయించారు. మూడేళ్లుగా యాప్ తయారీ ప్రాథమిక దశలోనే ఉంది. 'కుడా' మాస్టర్ ప్లాన్ యాప్ అందుబాటులోకి వస్తే అన్ని వర్గాల వారికి ఉపయోగపడుతుంది. ఎల్‌టీపీలు, సివిల్ ఇంజినీర్లు, ఆర్కిటెక్చర్లు, డెవలపర్స్ తదితరులు యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే సరిపోతుంది.మాస్టర్ ప్లాన్ యాప్ తయారు చేస్తామని 'కుడా' అధికారులు పలుమార్లు చెప్పారు. సంవత్సరాలు గడుస్తున్నా.. అందుబాటులోకి రావడం లేదని నిపుణులు అంటున్నారు. ఇంత వరకు యాప్ రూపకల్పనపై ప్రైవేటు సంస్థతో ఒప్పందం కాలేదని తెలిసింది.

ప్రకృతి, అడవులు, చెట్లు మానవాళికి ప్రాణాధారం: ఎమ్మెల్యే



భూపాలపల్లి (మనసులో మాట) ఆగస్టు 25:

ప్రకృతి, అడవులు, చెట్లు మానవాళికి ప్రాణాధారమని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని బుగులోని దేవాలయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి పెంచాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని, విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎంపీ అరవింద్ జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

మెట్‌పల్లి (మనసులో మాట) ఆగస్టు 25:

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పుట్టినరోజును పురస్కరించుకుని జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో భాజపా నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మెట్‌పల్లి పురపాలక పరిధిలోని ఏడో వార్డు కౌన్సిలర్, పురపాలక ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అరుణలు ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రముఖ వైద్యులు గుండె, బీపీ, షుగర్, నొప్పులు తదితర రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చుట్టుపక్కల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున రావడంతో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి కావలసిన మందులను ఉచితంగా అందించారు. అనంతరం పార్టీశ్రేణులు ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షుడు దొనికెలా నవీన్, నాయకులు సదాశివ్, నరేందర్ రెడ్డి, ఆనంద్, అనిల్ గౌడ్, జగదీశ్వర్, దత్తు, ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మనసులోమాట KANCHARLA

భట్టి నాయకత్వంలో సింగరేణి మరింత బలోపేతం: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:



రాష్ట్రానికి ఆత్మలాంటి అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిని కాపాడుకుంటూ, భవిష్యత్ తరాలకు కూడా లాభదాయక సంస్థగా అందించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం దిశానిర్దేశం చేస్తూ, కంపెనీ మనుగడకు కీలకమైన బొగ్గు బ్లాక్‌లు సాధించడంలో సంపూర్ణ సహకారం అందిస్తున్న భట్టి విక్రమార్కకు సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు సోమవారం సచివాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కొత్త బొగ్గు బ్లాక్‌లను తీసుకోకపోవడం, ఉన్న గనులను మూసివేయడం వల్ల సింగరేణికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఐదారు సంవత్సరాల్లో సంస్థ మూతపడే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేబినెట్ మంత్రులు గట్టి పట్టుదలతో నైనీ కోల్ బ్లాక్‌ను సాధించారని తెలిపారు. 2013లో యూపీఏ ప్రభుత్వం సింగరేణికి రీఅసైన్ చేసిన తాడిచర్ల-2 కోల్ బ్లాక్ విషయంపై కేంద్రంతో మాట్లాడి మైనింగ్ లీజు దక్కించుకోవడంలో ప్రభుత్వం సఫలమైందన్నారు. జెన్‌కోను ఒప్పించి సింగరేణికి వేలంలో మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్-2 దక్కేలా కృషి చేశామని చెప్పారు. ఒడిశాలోని నైనీ బ్లాక్ సమస్యల పరిష్కారానికి స్వయంగా వెళ్లి స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి మార్గం సుగమం చేశామని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిలో సోలార్, విండ్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులోకి వస్తున్నాయని భట్టి తెలిపారు. భవిష్యత్తులో థర్మల్ పవర్ డిమాండ్, బొగ్గు వినియోగం తగ్గే అవకాశం ఉందన్నారు. కేవలం బొగ్గుపైనే ఆధారపడితే సింగరేణి కూడా ఒకప్పటి బీఎస్ఎన్ఎల్‌లా వెనుకబడిపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే ప్రపంచ మార్పులకు అనుగుణంగా కాపర్, గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్ వంటి 'క్రిటికల్ మినరల్స్' మైనింగ్ వైపు సింగరేణిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కర్ణాటకలోని ఒక గోల్డ్ మైన్ వేలంలో పాల్గొని సాధించామని భట్టి విక్రమార్క తెలిపారు. ఆ గని ద్వారా భవిష్యత్‌లో మైనింగ్ చేపడితే సింగరేణికి నిరంతరం రాయల్టీ లేదా ఆదాయం వస్తుందని చెప్పారు.

భట్టి నాయకత్వంలో కొత్త గనుల విస్తరణ

అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమర్థవంతమైన, డైనమిక్ నాయకత్వంలో సింగరేణి సంస్థ కొత్త గనుల ప్రారంభం, వ్యాపార విస్తరణ, నూతన ప్రాజెక్టులతో శరవేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. భవిష్యత్తులో సింగరేణిని దేశంలోనే అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటిగా నిలిపేందుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. సింగరేణి గొప్పతనాన్ని ఎన్నో వేదికలపై ప్రశంసించానని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుర్తుచేశారు. సింగరేణి మన మందరం గర్వపడాల్సిన ప్రతిష్టాత్మకమైన సంస్థ అన్నారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్ మాట్లాడారు. ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీపతి గౌడ్, పెద్ది నర్సింహులు, అన్ని ఏరియాలకు సంబంధించిన గుర్తింపు, ప్రతినిధ్య, అధికార సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఐటీఐల్లో మూడో విడత ప్రవేశాలకు దరఖాస్తులు



యాదాద్రి భువనగిరి (మనసులో మాట) ఆగస్టు 25:

ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలు, ఏటీసీల్లో 202627 విద్యా సంవత్సరానికి మూడో విడత, వాక్‌ఇన్ ప్రవేశాలకు ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు భువనగిరి ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వి. లలిత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు www.iti.telangana.gov.inలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపిక చేసుకున్న ఐటీఐలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు ఒరిజినల్ ధ్రువపత్రాలు, రెండు జిరాక్స్ సెట్లతో రిపోర్ట్ చేయాలని తెలిపారు.

మిల్లర్ల మాయాజాలం



వరంగల్ (మనసులో మాట) ఆగస్టు 25:

పేదల ఆకలి తీర్చే ఆలోచనతో రేషన్ షాపుల్లో ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యం అక్రమంగా రవాణా అవుతూ పట్టుబడుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ కేసులు ఇటీవల పెరిగాయి. పలువురు ఈ వ్యాపారాన్నే ఉపాధిగా మలుచుకొని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ కొంత లాభంతో మిల్లర్లకు విక్రయిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ విభాగం పోలీసుల ఎదుట పట్టుబడిన వారు చెబుతున్నారు. సీఎంఆర్ కోసం ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని పక్కదారి పట్టించిన కొందరు మిల్లర్లు వాటిని కొనుగోలు చేస్తున్నారు. సొంతానికి వాడుకున్న మేరకు సర్దుబాటు చేసి లెక్కలు చూపేందుకు రేషన్ బియ్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు విషయం బయటపడింది. అప్పట్లో దొడ్డు బియ్యం బేవరేజస్ కంపెనీలో బీర్ల తయారీలో వినియోగించటం వల్ల డిమాండ్ ఉండేది. బీరు తయారీలో సన్న రకానికి అంతగా డిమాండ్ లేదని చెబుతున్నారు. మరోపక్క సర్కారు అందించేవి తినేందుకు వీలుగా ఉంటున్నాయి. ఇంతగా ఎందుకు అక్రమ మార్గంలో తరలుతున్నాయని టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆరా తీశారు. . ఆయా ప్రాంతాల్లోని డీలర్ దుకాణాల్లో తనిఖీలు చేసేందుకు వెళ్లిన క్రమంలో గతంలో వివాదాలు తలెత్తిన క్రమంలో తాము రవాణా జరిగే సమయంలోనే పట్టుకుంటున్నట్లు ఓ పోలీసు అధికారి వివరించారు. ఈ అక్రమ దందాను నియంత్రించాల్సిన శాఖ స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయటం లేదని చెబుతున్నారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో 29, మహబూబాబాద్ జిల్లాల్లో 14 కేసులు, భూపాలపల్లి జిల్లాలో 16, ములుగులో 10 కేసులు పోలీసులు నమోదు చేశారు. పట్టుబడిన బియ్యం వేల క్వింటాళ్లలో ఉండటం గమనార్హం.

ఎలుకలు కొరికిన సరుకులు.. కిరాణా దుకాణంలో కలకలం

కొత్తగూడెం (మనసులో మాట) ఆగస్టు 25:

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 59వ డివిజన్ కూలీలైన్ మెయిన్‌రోడ్డులో ఉన్న ఓ హోల్‌సేల్ కిరాణా దుకాణం పై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దుకాణంలో గడువు ముగిసిన నిల్వ సరుకులతో పాటు పందికొక్కులు, ఎలుకలు కొరికిన, తిన్న సరుకులను సైతం విక్రయిస్తున్నారంటూ కొంతమంది ఫాస్ట్‌ఫుడ్ వ్యాపారులు ఆరోపిస్తున్నారు. దుకాణం నుంచి కొత్తగూడెం పట్టణంలోని కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, చిన్నపాటి బిర్యానీ హోటళ్లకు సరుకులు సరఫరా అవుతున్నాయని, వాటిని కొనుగోలు చేసే సమయంలో సరుకుల నాణ్యత, గడువు తేదీలను గుర్తించకపోవడంతో వ్యాపారులు తెలియకుండానే వినియోగిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. దీంతో ప్రజల ఆరోగ్య భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

అధికారులు తనిఖీలు చేపట్టాలి :

గడువు ముగిసిన ఆహార పదార్థాలు, దెబ్బతిన్న సరుకులు విక్రయిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో సంబంధిత ఆహార భద్రత, మున్సిపల్ అధికారులు దుకాణాన్ని తనిఖీ చేసి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. నిల్వ సరుకుల గడువు తేదీలు, నాణ్యత, నిల్వ చేసే విధానం తదితర అంశాలను పరిశీలించి, ఆరోపణలు నిజమైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకున్నా మళ్లీ కొనసాగింపు ? :



ఈ విషయంపై పలుమార్లు సంబంధిత వ్యక్తుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని కొంతమంది వ్యాపారులు చెబుతున్నారు. గతంలో మున్సిపల్ అధికారులు సైతం దుకాణంపై చర్యలు తీసుకున్నప్పటికీ, ప్రస్తుతం మళ్లీ అదే విధంగా వ్యాపారం కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు, దుకాణం వద్ద సరుకుల విషయంలో గట్టిగా ప్రశ్నించిన వారిని దుకాణ యజమాని బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఆరోపణలపై దుకాణ యజమాని వివరణ తెలియాల్సి ఉంది.

చర్యలు తీసుకున్నా మళ్లీ కొనసాగింపు ? : ఈ విషయంపై పలుమార్లు సంబంధిత వ్యక్తుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని కొంతమంది వ్యాపారులు చెబుతున్నారు. గతంలో మున్సిపల్ అధికారులు సైతం దుకాణంపై చర్యలు తీసుకున్నప్పటికీ, ప్రస్తుతం మళ్లీ అదే విధంగా వ్యాపారం కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు, దుకాణం వద్ద సరుకుల విషయంలో గట్టిగా ప్రశ్నించిన వారిని దుకాణ యజమాని బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఆరోపణలపై దుకాణ యజమాని వివరణ తెలియాల్సి ఉంది.

షోయబుల్లాఖాన్ భవనంగా
ఆలేరు ప్రెస్ క్లబ్



ఆలేరు టౌన్ (మనసులో మాట) ఆగస్టు 25:

నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తన కలంతో గళం విప్పి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం అక్షర పోరాటం సాగించిన ప్రముఖ పాత్రికేయుడు, ఇమ్రోజ్ పత్రిక సంపాదకుడు, స్వర్గీయ షోయబుల్లాఖాన్ స్మారకార్థం ఆలేరు ప్రెస్ క్లబ్‌కు ఆయన పేరు పెట్టారు. మంగళవారం ఆలేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సోయాబుల్లా ఖాన్ భవనంగా ఆలేరు ప్రెస్ క్లబ్ భవనానికి నామకరణం చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ కుర్షిత్ పాషా, జంపాల దశరథ మాట్లాడుతూ.. షోయబుల్లాఖాన్ తన రచనల ద్వారా నిజాం నిరంకుశ పాలనను ప్రశ్నించి ప్రజల పక్షాన నిలిచిన ధైర్యవంతమైన జర్నలిస్టుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటితరం పాత్రికేయులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం సభ్యులు మొరిగాడి మహేశ్, చింతకింది వెంకటేశ్వర్లు, సామల సిద్ధులు, ముల్లెక్కల రవి, సందెన శంకర్, కొరుటూరు ఉపేందర్, మంచాన మల్లేశం, ఆకుల సత్యనారాయణ పాల్గొన్నారు.

అంచెలంచెలుగా ఎదిగి..
ఉప్పల్ వాసికి ఐపీఎస్ హోదా!



కమలాపూర్ (మనసులో మాట) ఆగస్టు 25:

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన పుల్ల కరుణాకర్ ఐపీఎస్ హోదా పొందారు. 2009 సంవత్సరంలో గ్రూప్ 1కు ఎంపికై కడప జిల్లా ప్రొద్దుటూరులో 2010 సంవత్సరంలో డీఎస్పీగా విధుల్లో చేరారు. అనంతరం వివిధ జిల్లాల్లో డీఎస్పీగా, 2017లో అదనపు ఎస్పీగా పదోన్నతి పొందారు. వివిధ శాఖల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 2021 సంవత్సరంలో ఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన.. హైదరాబాద్‌లో డీసీపీ (ట్రాఫిక్)గా విధులు నిర్వర్తించారు. పలు జిల్లాల్లో నాన్ కేడర్ ఎస్పీగా కీలక బాధ్యతలు చేపట్టారు.ప్రస్తుతం హైదరాబాద్‌లో ఇంటెలిజెన్స్ ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సోమవారం కేంద్ర హోం శాఖ రాష్ట్రంలోని పలువురు నాన్ కేడర్ ఎస్పీలకు ఐపీఎస్ హోదా కల్పించగా.. వారిలో కరుణాకర్ ఒకరు. ఎంతో కష్టపడి డీఎస్పీ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఐపీఎస్‌గా ఎదిగిన ఆయన ప్రతిభను ఉప్పల్ గ్రామస్థులు, కుటుంబసభ్యులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఒక క్లిక్‌తో గ్రామ సమగ్ర సమాచారం

ములుగు (మనసులో మాట) ఆగస్టు 25:

చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాల గురించి తెలుసుకునే మనం.. సాధారణంగా ఎమ్మెల్యేలు, మంత్రుల స్వగ్రామాల పేర్లను మాత్రమే గుర్తుంచుకుంటాం. కానీ అడవుల జిల్లాగా పేరొందిన ములుగు జిల్లాలోని మారుమూల గ్రామాల పేర్లు, వాటి వివరాలను తెలుసుకోవడం అంత సులభం కాదు. ఈ సమస్యకు సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వం పరిష్కారం చూపింది. గ్రామ పంచాయతీల సమగ్ర సమాచారాన్ని డిజిటల్ రూపంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో ఒక్క క్లిక్‌తో తమ పంచాయతీకి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకునే అవకాశం కల్పించింది.



ప్రతి పంచాయతీకి ప్రత్యేక వెబ్‌సైట్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీఎస్ఏపీ)ను రూపొందించింది. 2026 నుంచి వచ్చే మూడేళ్లకు సంబంధించిన వార్షిక అభివృద్ధి ప్రణాళికను ఇందులో పొందుపరిచింది. రెండు నెలల క్రితం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఈ నెల 21 నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఫొటోలతో ప్రారంభించారు.జిల్లా, మండలం, గ్రామ పంచాయతీ పేర్లను ఎంపిక చేసుకోవడం ద్వారా సంబంధిత గ్రామానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలుసుకునేలా వెబ్‌సైట్‌ను రూపొందించారు. ములుగు జిల్లాలోని పది మండలాల్లో ఉన్న 171 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా ఈ డిజిటల్ వేదికను అందుబాటులోకి తీసుకొచ్చారు.

అభివృద్ధి పనుల నుంచి జనాభా వరకు..

గ్రామ పంచాయతీకి కేటాయించిన లోకల్ గవర్నమెంట్ డైరెక్టరీ (ఎల్‌జీడీ) కోడ్ నంబర్ నుంచి గ్రామంలోని వివిధ అంశాల వరకు పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. గ్రామ ప్రస్తుత జనాభా, వైశాల్యం, గృహాల సంఖ్య, శివారు గ్రామాలు, వార్డుల వివరాలను నమోదు చేశారు. గ్రామ ముఖచిత్రంతో పాటు సర్పంచి, వార్డు సభ్యుల పేర్లను కూడా అందుబాటులో ఉంచారు.అదేవిధంగా ఉపాధి హామీ కూలీల కార్డులు, స్వయం సహాయక సంఘాల మహిళల వివరాలు, రేషన్ కార్డులు, అక్షరాస్యత శాతం వంటి సమాచారం కూడా పొందుపరిచారు. వచ్చే మూడేళ్ల గ్రామ వార్షిక అభివృద్ధి ప్రణాళికతో పాటు అవసరమైన నిధుల అంచనాలను సైతం వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.

మౌలిక వసతుల వివరాలు సైతం..

పంచాయతీ కార్యాలయ భవనం, గదుల సంఖ్య, గ్రామంలోని రహదారులు, వ్యవసాయ ఆధారిత వనరులు, చెరువులు, కుంటలు, మిషన్ భగీరథ కుళాయిలు, పైపులైన్లు, పార్కులు, చెత్త సేకరణ వాహనాలు, పాఠశాలల వివరాలను కూడా ప్రజలు ఆన్‌లైన్‌లో వీక్షించవచ్చు. దీంతో గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమాచారం పారదర్శకంగా ప్రజల ముందుకు రానుంది. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల ప్రణాళిక, గ్రామంలోని మౌలిక వసతుల స్థితిగతులను ఒకే వేదికపై తెలుసుకునే అవకాశం కలగడంతో పల్లెకో వెబ్‌సైట్ గ్రామీణ ప్రజలకు ఉపయోగకరమైన డిజిటల్ సాధనంగా మారనుంది.

పార్టీ క్రమశిక్షణే ముఖ్యం.. వర్గాలు కాదు!

- చిన్నారెడ్డిపై కఠిన చర్యలకు క్రమశిక్షణ కమిటీ సిఫార్సు
- పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా వ్యవహరించారు
- కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి
- క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి



వనపర్తి (మనసులో మాట) ఆగస్టు 25:

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పార్టీ క్రమశిక్షణ కమిటీ నివేదిక సమర్పించారు. చిన్నారెడ్డి వ్యవహారశైలి పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా ఉందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి ఆధ్వర్యంలో రూపొందించిన నివేదికను పార్టీ అధిష్ఠానానికి సమర్పించినట్లు సమాచారం. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించినందుకు అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని నివేదిక సమర్పించారు. దీంతో వనపర్తి కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత విభేదాల వ్యవహారం మరింత కీలక మలుపు తిరిగింది. కాంగ్రెస్ పార్టీలో వర్గాల కంటే పార్టీ క్రమశిక్షణకే ప్రాధాన్యం ఉంటుందని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి అన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డిని ఆ పదవి నుంచి తప్పించాలని అధిష్ఠానానికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని మల్లు రవి స్పష్టం చేశారు. పార్టీకి నష్టం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని, ఒక్కరు ఎక్కువ.. ఒక్కరు తక్కువ అనే భావనకు తావులేదన్నారు.చిన్నారెడ్డి గతంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా పనిచేసిన నేపథ్యంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని మల్లు రవి సూచించారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని, వ్యక్తిగత విభేదాలను పార్టీ వేదికలపైకి తీసుకురావద్దని పేర్కొన్నారు.

మనసులోమాట KANCHARLA

అంతర్గత కుమ్ములాటలతో ప్రజా సమస్యలను గాలికి వదలడం తగదు "తక్కళ్ల పల్లి"

- ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు విఫలం
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు ఆగ్రహం

మనసులో మాట వరంగల్, ఆగస్టు 25:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాల్సిన అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు పరస్పర విమర్శలు, అంతర్గత కుమ్ములాటలకే పరిమితం కావడం దురదృష్టకరమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం వరంగల్ శివనగర్ లోని తమ్మెర భవన్ లో దిడ్డి పార్థసారథి అధ్యక్షతన జరిగిన సిపిఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రజలు ఎన్నో సమస్యలతో సతమతమవుతుంటే, నాయకులు వరంగల్ జిల్లా అభివృద్ధిని విస్మరించి వ్యక్తిగత ప్రయోజనాలు, కుర్చీలాట కోసం పాకులాడుతున్నారని మండిపడ్డారు. నిరుద్యోగం, రైతుల సమస్యలు, తాగునీరు, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలపై దృష్టి పెట్టకుండా గ్రూపు రాజకీయాలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తక్షణమే నాయకులు తమ అంతర్గత విభేదాలను పక్కనబెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ బాషుమియా, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, మేకల రవి, వల్లి ఉల్లా ఖాద్రి, జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, గన్నారపు రమేష్, సంగి ఏలేందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు సమస్యలు లేవా ?.. అధికారులపై భరోసా లేదా ?



జిన్నారం (మనసులో మాట) ఆగస్టు 25:

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లభించలేదు. గుమ్మడిదలలో నిర్వహించిన రెండో వారం ప్రజావాణికి మండల వ్యాప్తంగా కేవలం ఒక్కటే ఫిర్యాదు రాగా, మున్సిపాలిటీ పరిధి నుంచి ఒక్క వినతి కూడా రాకపోవడం గమనార్హం. ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన కరువైంది. గుమ్మడిదల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రెండో వారం ప్రజావాణికి రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్య, వైద్య, వ్యవసాయ శాఖలతో పాటు పలు కీలక విభాగాల అధికారులు హాజరయ్యారు. అధికారులందరూ అందుబాటులో ఉన్నప్పటికీ, ఆర్జీలు ఇచ్చేందుకు ప్రజలు ముందుకు రాలేదు. మండల పరిధిలోని రాంరెడ్డిబావి చెందిన ఒక మహిళ సమర్పించిన వినతి మినహా, ఏ గ్రామం నుంచి కూడా మరే ఇతర ఫిర్యాదులు రాలేదు. ఇక మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు సంబంధించి ఒక్క ఆర్జీ కూడా నమోదు కాకపోవడం గమనార్హం. అసలు ప్రజలకు సమస్యలు లేవా, లేక అధికారులకు విన్నవించినా ఫలితం ఉండదనే భరోసా లేకపోవడంతోనే రావడంలేదా అనే కోణంలో స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది.

'యోగా.. ఆరోగ్యానికి, ఏకాగ్రతకు మార్గం'



బీబీనగర్ (మనసులో మాట) ఆగస్టు 25:

యోగా ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణను పెంపొందిస్తుందని తెలంగాణ యోగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి అన్నారు. మంగళవారం బీబీనగర్ మండలంలోని రాఘవాపూర్ గ్రామ పరిధిలోని రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జిల్లా స్థాయి యోగా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహద పడుతుందన్నారు. జిల్లా స్థాయి పోటీలకు రాక్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆతిథ్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో యోగా పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించడం సంతోషకరమని తెలిపారు. పోటీ అనంతరం విద్యార్థులకు బమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యోగా అసోసియేషన్ కార్యదర్శి సిద్ధారెడ్డి, ట్రస్మా వైస్ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జాతీయ రిఫరీ ఆనంద్ పాల్గొన్నారు.

బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ దీక్షకు మద్దతుగా నిరసన

తుంగతుర్తి, (మనసులో మాట) ఆగస్టు 25:

సూర్యాపేటలో బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్చొద్దని చేపట్టిన నిరాహార దీక్షకు తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం మద్దతు తెలిపింది. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద సూర్యాపేట రైల్వే సాధన సమితి కమిటీకి మద్దతుగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ.. హైదరాబాద్ నుండి విజయవాడ బుల్లెట్ ట్రైన్ మార్గం పాత అలైన్‌మెంట్‌ను మార్చకుండా జాతీయ రహదారికి అనుసంధానంగా యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు తాటికొండ సీతయ్య, ఈగ నాగన్న, బండారు రామచంద్రయ్య, ఓరుగంటి శ్రీనివాస్, గుండా శ్రీనివాస్, తల్లాడ శ్రీనివాస్, మాశెట్టి వెంకన్న, తల్లాడ శ్రీనివాస్, తాళ్లపల్లి సోమన్న, కాసం రమేశ్, తల్లాడ కేదారి, తల్లాడ భిక్షం, గుమ్మడివెల్లి శ్రీనివాస్, తల్లాడ నారాయణ, తల్లాడ శ్రీహరి పాల్గొన్నారు.



మనసులోమాట KANCHARLA

ఘనంగా వన మహోత్సవం - గుండె నెమలి ఫారెస్ట్‌లో మొక్కలు నాటిన అధికారులు



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా (మనసులో మాట) ఆగస్టు 25:

వన మహోత్సవం పురస్కరించుకొని మంగళవారం గుండె నెమలి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని 329 కంపార్ట్‌మెంట్ లో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా పిట్లం రేంజ్ ఆఫీసర్ ఆర్. రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం "మొక్కలను కాపాడుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద సెక్షన్ అధికారి సంతోష్ రెడ్డి, బీట్ అధికారులు హన్మాండ్లు, శ్రీనివాస్, ప్రభు, గుండె నెమలి సర్పంచ్ కె. మోహన్ రెడ్డి, రాజాపూర్ సర్పంచ్ సాయిలు, ఎల్లారం సర్పంచ్ శేషాబాయి, గోపాల్,ప్రధానోపాధ్యాయులు ఉమాకాంత్ రావు, వసంత్ రావు, శ్రీరామ్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బందికి మూడు రకాల యాప్ లతో ఇబ్బందులు



- **సీఎం ప్రజావాణిలో 187 దరఖాస్తులు**

హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:

రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ సిబ్బందికి మూడు రకాల యాప్ లతో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని, ఆ ఇబ్బందుల నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ మంగళవారం సీఎం ప్రజావాణిలో ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కేంద్ర, రాష్ట్రాలలో యాప్ లకు అదనంగా జిల్లాల్లో కలెక్టర్స్ మూడో యాప్ ను అమలులోకి తెచ్చారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన చిన్నారెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. దీంతో అంగన్వాడీ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. కాగా మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో మంగళవారం నిర్వహించిన 250వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో 187 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ శాఖకు 58, బీసీ సంక్షేమ శాఖకు 32, ఆర్థిక శాఖకు 11, ప్రవాసి ప్రజావాణికి 04, ఇతర శాఖలకు 82 దరఖాస్తులు అందాయి. సీఎం ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ దరఖాస్తులు స్వీకరించి ఎండార్స్‌మెంట్ చేసి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏసిపి ఉమేందర్, ఎన్.ఆర్.ఐ. సలహా మండలి చైర్మన్ అంబా సదర్ డాక్టర్ బీ.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాస్ రావు, సమన్వయకర్త బొజ్జ అమరేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గిరిజనుల సమగ్ర ప్రగతి కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలి

- **గిరిజన సర్పంచ్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్**

హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:



గిరిజన తండాలు, గూడాల సమగ్ర ప్రగతి కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, దానికి ఐదు వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గిరిజన సర్పంచ్‌లకు పూర్తి అధికారాలు, పరిపాలనా స్వేచ్ఛను కల్పించాలని గిరిజన సర్పంచ్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచ్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచ్ ఫోరం ఆవిర్భావ సదస్సులో ఆయన మాట్లాడుతూ..గిరిజన తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని..2018 పంచాయతీ చట్టం ముందు ఏ విధంగా అయితే సర్పంచులకు గ్రామాలపై పూర్తి అధికారం ఉందో ఆ విధంగా ఉండాలన్నారు. సర్పంచ్ నెలవారి వేతనం కనీసం 30 వేల రూపాయలకు పెంచాలి.. విధుల్లో మరణించిన సర్పంచ్ కు 50 లక్షల రూపాయలు కేటాయించాలని. ప్రతి తండా గ్రామపంచాయితీలో డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయడంతో పాటు, గిరిజనులకు సబ్సిడీ నిధులు విడుదల చేసి, తండాల్లో ఇందిరమ్మ ఇళ్లుని ప్రత్యేకంగా కేటాయించాలన్నారు. ప్రతి తండా గ్రామపంచాయితీకి ప్రైమరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి. జీవో నెంబర్.3ని పునరుద్ధరించాలి. తండాల్లో పాఠశాలను ప్రైవేట్ మాదిరిగా అభివృద్ధి చేసి నాణ్యమైన విద్యను అందించాలని ఆయన కోరారు. అలాగే పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలి. గిరిజన పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి. గిరిజనులకు క్యాబినేట్ లో స్థానం కల్పించాలి. ఐటీడీఏ గిరిజన గ్రామాల్లో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి. ప్రతి గిరిజన గ్రామాల్లో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. తండాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించి సర్పంచులకు భరోసా కల్పించాలని ఆయన కోరారు. తండాల జనాభా ప్రాతిపదికన నేరుగా గ్రామ పంచాయతీలకే బడ్జెట్ నిధులు విడుదల చేయాలి. రాజ్యాంగ బద్ధమైన హక్కుల ప్రకారం గిరిజన తండాలలో స్వయంపాలనను మరింత బలోపేతం చేయాలన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల (రోడ్లు, తాగునీరు, విద్యుత్) కల్పన కోసం కృషి చేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న సర్పంచ్‌లకు అండగా నిలవడానికి ఒక ఉమ్మడి వేదికను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. గిరిజన తండాలు ,గూడాలలో రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతులు లేక గిరిజనులు పడుతున్న ఇబ్బందులపై ఫోరం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. తండాల స్థాయిలోనే గిరిజన హక్కులపై, రాజ్యాంగం కల్పించిన స్వయంపాలన అధికారాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావలసిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం నిధుల కొరత కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా వంటి కనీస పనులను కూడా కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు చేయలేకపోతున్నారని.. ఈ ఆర్థిక ఇబ్బందుల నుండి సర్పంచ్‌లను ఆదుకోవడానికి ఫోరం వ్యూహాలు రచిస్తోందన్నారు. సర్పంచ్‌ల అధికారాలను అధికారులు కానీ, స్థానిక రాజకీయ నాయకులు కానీ తొక్కేయాలని చూస్తే వారికి న్యాయపరమైన అండగా నిలవడానికి ఫోరం తరఫున ఒక 'లీగల్ సెల్' ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీలకు నేరుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులు (రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు) సకాలంలో విడుదలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం మా లక్ష్యమని అన్నారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా సర్పంచ్‌ల గౌరవ వేతనాన్ని పెంచాలని, వారికి సామాజిక భద్రత కల్పించాలని ఉమ్మడి వేదిక ద్వారా డిమాండ్ చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది గిరిజన సర్పంచ్‌లను ఒకే నెట్‌వర్క్ లోకి తీసుకువచ్చి, ఏ ఒక్క సర్పంచ్‌కు సమస్య వచ్చినా అందరూ కలిసికట్టుగా స్పందించే వ్యవస్థను నిర్మించడం జరుగుతుందన్నారు. తండాల అభివృద్ధి మనచేతుల్లోనే ఉంది. రాజ్యాంగపరమైన అధికారాలు, బడ్జెట్ సాధనకై మన పోరాటం జరుగుతుందని, సమస్యల పరిష్కారం కోసం మనమంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందు లోగో ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిరంజీవి, రాంజీ నాయక్, లైలా పరమేష్, సునీత, బానోజీ సతీష్ కుమార్, సుధాకర్ నాయక్, కుర్ర రాజేందర్ నాయక్, మహేందర్, రాంసింగ్ నాయక్ తదితరులు మాట్లాడారు. ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడుగా సంతోష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

ఫీజుల బకాయిపై బీజేపీ లడాయ్ - హైదరాబాద్ లో 2 రోజుల నిరాహార దీక్షలో పాల్గొన్న బిచ్కుంద బీజేపీ నేతలు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా (మనసులో మాట) ఆగస్టు 25:



రాష్ట్రంలో రూ. 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీజేపీ చేపట్టిన "2 రోజుల నిరాహార దీక్ష"కు బిచ్కుంద మండలం నుండి బీజేపీ నేతలు తరలివెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నాయకత్వంలో రాష్ట్ర పార్టీ కార్యాలయం,నాంపల్లి, హైదరాబాద్ లో జరిగిన ఈ దీక్షలో బిచ్కుంద మండల అధ్యక్షులు శెట్పల్లి విష్ణు ఆధ్వర్యంలో మండల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ బూత్ అధ్యక్షుడు మాసాని సంతోష్, కొట్టం సాయిలు, డీజే సాయిలు తదితరులు పాల్గొని, విద్యార్థుల భవిష్యత్తు కోసం జరుగుతున్న ఈ మహా పోరాటానికి మద్దతు తెలిపారు. పెండింగ్ ఫీజులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

మనసులోమాట KANCHARLA

పర్యావరణ హితంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

- **గణేష్ ఉత్సవాలతోనే పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**

ఎల్బీనగర్ (మనసులో మాట) ఆగస్టు 25:



గణేష్ ఉత్సవాలను పర్యావరణ హితంగా నిర్వహించాలని, పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సంగ్రామానికి గణేష్ ఉత్సవాలు ఊతమిచ్చినట్లే, ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణకు కూడా గణేష్ ఉత్సవాలు దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. నగరంలోని చెరువులను కాలుష్య రహితంగా మార్చేందుకు హైడ్రా చర్యలు చేపడుతోందని తెలిపారు. చెరువుల ఆక్రమణలను తొలగించడంతో పాటు పూడికను తొలగించి వాటిని పరిశుభ్రమైన నీటి సరస్సులుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా ఎస్టీపీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని చెరువుల వద్ద బేబీ పాండ్లను నిర్మిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. నగర ప్రజలు పర్యావరణ హితమైన మట్టి గణేష్ విగ్రహాలకే ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఇళ్లలో ఏర్పాటు చేసే చిన్న విగ్రహాలు ఇప్పటికే మట్టితో తయారవుతున్నాయని, ఊరేగింపులకు వినియోగించే భారీ విగ్రహాలు కూడా మట్టితో తయారయ్యేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మట్టి విగ్రహాల తయారీలో ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు నిపుణులు కృషి చేయాలని, ఈ అంశంలో స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేసేందుకు హైడ్రా సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హైడ్రా కమిషనర్‌ను కలిసి మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో కలిగే నష్టాలు, మట్టి విగ్రహాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ రూపొందించిన పోస్టర్‌ను ఏవీ రంగనాథ్ ఆవిష్కరించారు. లైఫ్ సేవర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి శివ నేత మాట్లాడుతూ ఒక్క రూపాయికే మట్టి గణేష్ విగ్రహాలను అందిస్తున్నట్లు తెలిపారు. సురక్ష సేవా సంఘం ప్రతినిధి గోపి శంకర్ మాట్లాడుతూ హైడ్రా అభివృద్ధి చేస్తున్న చెరువులు పర్యావరణ హితంగా మారుతున్నాయని, వాటికి మన ఉత్సవాలు కూడా తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విజయభాస్కర్, విష్ణు, లలిత్ కుమార్ నేత, శ్రీనివాస్, అశోక్, సుధీర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)కు నూతన చైర్మన్ల నియామకం



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా (మనసులో మాట) ఆగస్టు 25:

బిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, అంతంపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా చిట్టేడి సుధాకర్‌రెడ్డి, దోమకొండ పీఏసీఎస్ చైర్మన్‌గా అనంతరెడ్డి,మాచారెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా నౌసిలాల్ నాయక్ నియమితులయ్యారు.నూతనంగా నియమితులైన పీఏసీఎస్ చైర్మన్లు మంగళవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు.రైతుల సంక్షేమం, సహకార సంఘాల బలోపేతం, రైతులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు, రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర సేవలు పారదర్శకంగా అందేలా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.పీఏసీఎస్‌లు కేవలం రుణాలు అందించే సంస్థలుగా కాకుండా రైతుల ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయ రంగం బలోపేతానికి కీలకమైన కేంద్రాలుగా పనిచేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చొరవ చూపాలని కోరారు. అలాగే సహకార సంఘాల కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రతి రైతుకు సమానంగా సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వ సహకారం అందేలా నూతన చైర్మన్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం నూతనంగా నియమితులైన పీఏసీఎస్ చైర్మన్లను మహమ్మద్ అలీ షబ్బీర్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తామని నూతన చైర్మన్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, మండల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సహకార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణపై హత్య కుట్ర ఆరోపణలు..



- **నలుగురిపై రెక్కీ అనుమానాలు**

ఎల్బీనగర్ (మనసులో మాట) ఆగస్టు 25:

హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డ సత్యనారాయణపై హత్యకు కుట్ర జరిగిందని ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. మన్సూరాబాద్‌లోని ఆయన నిర్వహిస్తున్న రేషన్ షాప్ వద్ద నలుగురు యువకులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నారన్న సమాచారంతో స్థానికులు వారిని గమనించినట్లు తెలుస్తోంది. గంటపాటు రేషన్ షాప్ పరిసరాల్లో తిరుగుతున్న యువకులపై అనుమానం రావడంతో స్థానికులు వారిని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ క్రమంలో ముగ్గురు అక్కడి నుంచి పరారైనట్లు, మరో యువకుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు తెలుస్తోంది. పట్టుబడిన యువకుడిని గార్లపాటి అరవింద్ రెడ్డిగా గుర్తించినట్లు సమాచారం. తనను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి పంపించారని అరవింద్ రెడ్డి పోలీసులకు చెప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వాంగ్మూలంపై పోలీసుల అధికారిక నిర్ధారణ వెలువడాల్సి ఉంది.

వివాదమే కారణమా?

బుడ్డ సత్యనారాయణకు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఆయన తండ్రి ప్రభాకర్ రెడ్డితో కొంతకాలంగా వివాదం ఉన్నట్లు సమాచారం. ప్రభాకర్ రెడ్డిపై సత్యనారాయణ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తనపై కక్ష పెంచుకుని హత్యకు కుట్ర పన్నారన్న అనుమానాలను సత్యనారాయణ వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై జక్కిడి శివ చరణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలపై ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో సత్యనారాయణ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి, రెక్కీకి సంబంధించిన అంశాలు, పట్టుబడిన యువకుడి వాంగ్మూలం, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల పాత్రపై విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, జక్కిడి శివ చరణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డిని అరెస్టు చేయాలని, శివ చరణ్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. పోలీసుల అధికారిక ప్రకటన, దర్యాప్తులో వెల్లడయ్యే అంశాల ఆధారంగానే ఈ ఆరోపణలపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఇంటి... అదే మా బ్రహ్మలయం... సంచలన తెలుగు దిన పత్రిక

భూముల అమ్ముతున్నారు, లక్షల కోట్లు అప్పులు తెస్తున్నారు

- ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 24:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల అమ్ముతున్నారు, లక్షల కోట్లు అప్పులు తెస్తున్నారు కానీ విద్యార్థుల ఫీజులకు బడ్జెట్ కేటాయించేందుకు డబ్బులు లేవు అనడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మండిపడ్డారు. బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల చదువులపై ఎందుకు అంత పగ అని ప్రశ్నించారు. మంగళవారం బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ మోధీ రాందేవ్ యాదవ్, నిఖిల్ పటేల్ నా ఆధ్వర్యంలో ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ హైదరాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 14 లక్షల మంది విద్యార్థుల ఫీజు బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థుల కష్టాలు చెప్పతరం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్స్ పూర్తయిన సర్టిఫికెట్లు చేతికి రాక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజుల బకాయిలు ఎనిమిది వేల కోట్లు చెల్లించడం ప్రభుత్వానికి పెద్ద సమస్య కాకపోయినా చెల్లించకపోవడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం వద్ద వివిధ పథకాలకు డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవా అని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. 23 వేల ప్రభుత్వ పాఠశాలలను రద్దు చేస్తామని స్వయంగా సీఎం ప్రకటించడం సిగ్గుచేటని మండిపడ్డారు. బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యదర్శులుగా నాన్ బీసీలను నియమించడం వలన వారు బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వచ్చే ఎనిమిది రోజులలో ఫీజులు కట్టకపోతే విద్యార్థులను జైల్లో పెడతామని జీవో జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజు బకాయిలను విడుదల చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు నీల వెంకటేష్, అనంతయ్య, రాజేందర్, నరేష్ గౌడ్, అంజి, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మిలాద్ఉన్నబీ శాంతి ర్యాలీ



- హైదరాబాద్ పాతబస్తీలో ట్రాఫిక్ ఆంక్షలు
- ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని జాయింట్ సీపీ డి. జోయల్ డేవిస్ విజ్ఞప్తి

హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 24:

మిలాద్ఉన్నబీ (ముహమ్మద్ ప్రవక్త జన్మదినం) సందర్భంగా బుధవారం హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్న శాంతి ర్యాలీ (Peace Procession) దృష్ట్యా నగరంలో విస్తృత ట్రాఫిక్ ఆంక్షలు మరియు మళ్లింపులు విధించినట్లు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు.

ప్రధాన ర్యాలీలు సాగే మార్గాలు:

- ఫలక్‌నుమా నుండి చార్మినార్ మీదుగా పోల్టా హోటల్ వరకు
- యాహియా పాషా దర్గా నుండి పోల్టా హోటల్ వరకు (తిరుగు ప్రయాణం కూడా)
- మక్కా మసీదు నుండి నాంపల్లి హజ్ హౌస్ వరకు
- మక్కా మసీదు నుండి పోల్టా హోటల్ వరకు
- పత్తర్‌గట్టి నుండి అలీజా కోట్లా వరకు

ట్రాఫిక్ మళ్లింపులు / నిలిపివేసే జంక్షన్లు: ప్రజా అవసరాల నిమిత్తం ర్యాలీ సాగే సమయంలో కింద పేర్కొన్న ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను నిలిపివేయడం లేదా ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించడం జరుగుతుంది: 1. ఫలక్‌నుమా, 2) ఇంజిన్ బౌలి, 3) నాగులచింత ఎక్స్ రోడ్, 4) హిమ్మత్‌పురా జంక్షన్, 5) పోల్టా, 6) హరిబౌలి, 7) పంచమొహల్లా, 8) చార్మినార్, 9) గుల్జార్ హౌస్, 10) పత్తర్‌గట్టి, 11) మదీనా జంక్షన్, 12) ఢిల్లీ గేట్, 13) నయాపూల్, 14) ఎస్. జె. రోటరీ జంక్షన్, 15) దారుల్ షిఫా, 16) పురానీ హవేలీ, 17) మీరాలం మండి, 18) ఏతేబార్ చౌక్, 19) అలీజా కోట్లా, 20) బీబీ బజార్, 21) పోల్టా హోటల్, 22) అఫ్జల్‌గంజ్ టి జంక్షన్, 23) ఉస్మాన్‌గంజ్, 24) ఎంజే మార్కెట్ జంక్షన్, 25) తాజ్ ఐలాండ్, 26) నాంపల్లి టి జంక్షన్, 27) హజ్ హౌస్, 28) ఏఆర్ పెట్రోల్ పంప్ (నాంపల్లి). వాహనదారులకు విజ్ఞప్తి : బుధవారం ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల వరకు వాహనదారులు పైన పేర్కొన్న జంక్షన్లు, మార్గాలను త్యాగం చేసి ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీసులు సూచించారు. అత్యవసర పరిస్థితులు లేదా ప్రయాణ సాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626ను సంప్రదించవచ్చని తెలిపారు. విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని జాయింట్ సీపీ కోరారు.

ప్రజల భద్రత విషయంలో రాజీ పడొద్దు

- రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి
- ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తరచుగా తనిఖీలు నిర్వహించాలి
- హిట్ అండ్ రన్ బాధితులకు వెంటనే పరిహారం అందించాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

హైదరాబాద్ (మనసులో మాట) ఆగస్టు 25:



ప్రజల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని, రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్‌పర్సన్‌గా కలెక్టర్ మాట్లాడారు. అధికారులు ప్రధాన రహదారులను తరచుగా తనిఖీలు చేస్తూ ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీసీ ప్యాచ్‌వర్క్‌లు, మేజర్ అప్రోచ్ రోడ్డు పనులు, రద్దీ ప్రాంతాల్లో ఓపెన్ డ్రైనేజీ తదితర సమస్యలపై చర్చించారు. ఆర్‌ఓబీ వంతెన వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్పొరేషన్ పరిధిలో సర్కిల్ వారీగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు పక్కన ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు, హోర్డింగుల విషయమై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నిబంధనల ప్రకారం వ్యవహరించాలని అధికారులకు సూచించారు. హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి బాధితులకు వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రానున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, ఈచలాన్లు, హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించిన వివరాలను సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ అధికారులు, పోలీస్, వైద్య, మున్సిపల్, అగ్నిమాపక శాఖ, ఆర్‌అండ్‌బీ, ఎన్‌హెచ్ఏఐతో పాటు వివిధ శాఖల అధికారులు, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA

బస్వాపూర్ లో ఘనంగా వన మహోత్సవ మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా (మనసులో మాట) ఆగస్టు 25:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ మాస్ ప్లాంటేషన్ లో భాగంగా బస్వాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని కేజీబీవీ, ప్రభుత్వ యూపీఎస్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రం మరియు బస్వాపూర్ బసవన్న చెరువు కట్టపై మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ శ్రీమతి వి. రమణ సురేష్, ఉప సర్పంచ్ బి. అనిల్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి భారద్వాజ్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బి. రాజు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కె. మల్లు కొండ, ఎం. నాగనాథ్, ఐకేపీ వీవోఏ బి. భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయచంద్, కేజీబీవీ పాఠశాల ఎస్.ఓ. హేమలత, ఉపాధి హామీ కూలీలు ఉప్పరి నారాయణ, మనోహర్, సాకలి విట్టల్, మైత్రి బాలయ్య, మహమ్మద్ సాబ్, కమ్మరి నాగనాథ్, సుంకరి హనుమాండ్లు, గ్రామ పంచాయతీ వాటర్ మెన్ వీరయ్య, పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవంలో కలెక్టర్, సీపీ మొక్కల నాటకం



కరీంనగర్ (మనసులో మాట) ఆగస్టు 25:

వన మహోత్సవంలో భాగంగా కరీంనగర్ ముకరంపుర ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, వాటి సంరక్షణకు అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపొందించేందుకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్, వన్‌టౌన్, టూటౌన్ ఇన్స్పెక్టర్లు రామచందర్‌రావు, సృజన్‌రెడ్డి, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ సమస్యలకు చరమగీతం

- ప్రాజెక్టుల పూర్తికి పెండింగ్ సమస్యలు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి
- రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూసేకరణ వేగవంతం చేయాలి
- గౌరవెల్లి ప్రాజెక్టు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి





కరీంనగర్ (మనసులో మాట) ఆగస్టు 25:

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం-పునరావాస పునరుద్ధరణ (ఆర్‌అండ్‌ఆర్), అటవీ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ సమస్యలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్‌అండ్‌ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను చీఫ్ ఇంజినీర్లు సవాల్‌గా తీసుకుని వేగవంతం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూములను సకాలంలో సేకరించాలని స్పష్టం చేశారు.భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని మంత్రి ఆదేశించారు. కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూసేకరణలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకురావాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రత్యేకంగా ఆదేశించారు.

జిల్లాలో భూసేకరణపై కలెక్టర్ సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, పునరావాసం-పునరావాస పునరుద్ధరణ పరిహారం ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లి వాటి పూర్తికి సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డీఆర్వో స్వామి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, ఆర్డీవో, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నీట్–పీజీ పరీక్షకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- ఆగస్టు 30న పరీక్ష.. కరీంనగర్‌లో 7 కేంద్రాలు, 1,505 మంది అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ తనిఖీలు.. నిషేధిత పరికరాలకు నో ఎంట్రీ
- వర్షా భావ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి: సీఎస్ సంజయ్ జాజ్జు



కరీంనగర్ (మనసులో మాట) ఆగస్టు 25:

ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్-పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు వర్షాభావ పరిస్థితులు, నీట్-పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పాల్గొన్నారు.రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఏర్పాటు చేసిన 56 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 17,627 మంది అభ్యర్థులు నీట్-పీజీ పరీక్షకు హాజరుకానున్నారని సీఎస్ తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని పేర్కొన్నారు. అభ్యర్థులు నిర్దిష్ట సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అభ్యర్థుల గుర్తింపు, తనిఖీలను నిబంధనల ప్రకారం చేపట్టాలని, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు తదితర నిషేధిత వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

27 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని సంజయ్ జాజ్జు సూచించారు. ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఆధ్యాత్మిక, చారిత్రక, వారసత్వ, ఎకో టూరిజం, హస్తకళలు, జల పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం, సూచిక బోర్డులు తదితర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని ఆదేశించారు. స్థానిక కళలు, హస్తకళలు, ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని సూచించారు.

22 శాతం లోటు వర్షపాతం

రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని సీఎస్ తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల పరిస్థితి, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

కరీంనగర్‌లో 7 కేంద్రాలు

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ కరీంనగర్‌లో నీట్-పీజీ పరీక్ష నిర్వహణకు ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో మొత్తం 1,505 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశామని, అన్ని శాఖల సమన్వయంతో పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో స్వామి, ఆర్డీవో షర్మిల, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజగోపాలరావు, మెప్మా పీడీ స్వరూపరాణి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కొనసాగిస్తున్నాం
- విద్యా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు: మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ (మనసులో మాట), ఆగస్టు 25:





విద్యార్థుల భవిష్యత్తు, పేద ప్రజల విద్యాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంతో పాటు భవిష్యత్‌లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చెల్లింపులు చేసే విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఫీజు రీయింబర్స్‌మెంట్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, విద్యా మౌలిక వసతులు, డైనింగ్ చార్జీలు, ఉపాధ్యాయుల నియామకాలు తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పేద పిల్లల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కొనసాగిస్తున్నామని, పాత బకాయిలను కూడా దశలవారీగా చెల్లిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల విద్యకు సంబంధించిన సమస్యలను యాజమాన్యాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. రాజకీయంగా ఉనికిని చాటుకోవడం కోసమే కొందరు నేతలు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని రాజకీయ విమర్శలకు ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు.రాహుల్ గాంధీ పేరును ప్రస్తావిస్తూ విమర్శలు చేసే ముందు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇదే విధంగా ఉచిత విద్య లేదా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణకు నిధులు, హక్కుల విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆరోపించారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యతను విస్మరించి, అంతర్గత రాజకీయాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడకుండా విద్యా రంగ అభివృద్ధికి అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం విద్యార్థులు, యువతకు వ్యతిరేకంగా పనిచేస్తున్నందువల్లే జెన్‌జీ వంటి ఉద్యమాలు వస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

బూరుగుపల్లిలో రైతులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం



గంగాధర (మనసులో మాట), ఆగస్టు 25:

గంగాధర మండలం బూరుగుపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు రైతులకు వివిధ వ్యవసాయ పద్ధతులు, ఆధునిక సాగు విధానాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వరి సాగులో తడి-పొడి పద్ధతిని పాటించడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. రాజశ్రీ పెరటి కోళ్ల పెంపకం గురించి వివరించారు. వరి కొయ్యకాళ్లను కాల్చకుండా ప్రొపెల్ లేదా బయోడి మందును పిచికారీ చేసి, 10 రోజుల పాటు మురగబెట్టి అనంతరం కలియదున్నాలని సూచించారు.

ఆత్మ పథక సంచాలకులు శ్రీ చత్రు నాయక్ మాట్లాడుతూ నానో ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానాల వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఉద్యాన శాఖ అధికారి స్వాతి ఆయిల్‌పామ్, కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్, చొప్పదండి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్. ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఆత్మ బీటీఎం స్రవంతి, ఏటీఎం రమ్య, గంగాధర మండల ఏఈవోలు సౌమ్య, సాయికృష్ణతో పాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

నిజామాబాద్ లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పర్యటన

- ఘన స్వాగతం పలికిన కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా (మనసులో మాట), ఆగస్టు 25:





రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఉదయం జిల్లా కలెక్టరేట్ ఐడీఓసీ హెలిప్యాడ్ కు చేరుకున్న గవర్నర్ కు ఎంపీ ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, వైడీ రాకేష్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ట్రైనీ కలెక్టర్ సురేష్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహానికి చేరుకున్న గవర్నర్ కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ పర్యటనలో భాగంగా గవర్నర్ పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. భూమారెడ్డి కన్వెన్షన్ సెంటర్ లో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

జాతీయ పసుపు బోర్డు కార్యాలయం:

అనంతరం పసుపు బోర్డును సందర్శించి, పసుపు రైతులతో సమావేశం అయ్యారు. అలాగే మార్కెట్ లింకేజీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీహెచ్ఈఆర్ కన్వెన్షన్ సెంటర్ ధ్యాహ్నం గంటలకు అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తజనం

- శ్రావణ మంగళవారం కొండగట్టులో భక్తుల రద్దీ
- జైశ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మార్మోగిన కొండగట్టు
- అంజన్న దర్శనం అనంతరం క్షేత్రపాలకుడు బేతాళ స్వామికి మొక్కులు

జగిత్యాల (మనసులో మాట), ఆగస్టు 25:



శ్రావణ మంగళవారం సందర్భంగా జగిత్యాల జిల్లా కొండగట్టు అంజనేయస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూ లైన్లలో బారులు తీరి అంజన్న దర్శనం కోసం వేచిచూశారు. జైశ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో కొండగట్టు కొండ మార్మోగిపోయింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రావణమాసంలో కొండగట్టు అంజన్నను దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు.దీంతో తెలంగాణతో పాటు మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. అంజన్న దర్శనం అనంతరం భక్తులు ఆలయ క్షేత్రపాలకుడైన శ్రీ బేతాళ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అంజన్న దర్శనం అనంతరం బేతాళ స్వామిని దర్శించుకుంటేనే యాత్ర పూర్తవుతుందని భక్తుల నమ్మకం. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లు, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.

ఒకే కుటుంబం నుంచి మూడు స్వర్ణ పతకాలు



- రామంతపూర్ చిన్నారుల ప్రతిభకు అభినందనల వెల్లువ

ఉప్పల్ (మనసులో మాట), ఆగస్టు 25:

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు తైక్వాండో పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలు సాధించారు. హైదరాబాద్‌లో ఫిట్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ వరల్డ్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో రామంతపూర్‌కు చెందిన డాక్టర్ యు. కిషన్, డాక్టర్ చైతన్య దంపతుల పిల్లలు ఈ ఘనత సాధించారు.తొమ్మిదో తరగతి చదువుతున్న శ్రీచరణ్, ఐదో తరగతి చదువుతున్న సమీక్ష, సుదీక్ష లు పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ముగ్గురూ అద్భుత ప్రదర్శనతో స్వర్ణ పతకాలు సాధించి తమ కుటుంబంతో పాటు విద్యాసంస్థకు, రామంతపూర్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. వైద్య వృత్తిలో కొనసాగుతున్న తల్లిదండ్రులు పిల్లలను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు ఒకే వేదికపై స్వర్ణ పతకాలు సాధించడం విశేషమని ప్రశంసించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు డాక్టర్ యు. కిషన్, డాక్టర్ చైతన్య దంపతులతో పాటు శ్రీచరణ్, సమీక్ష, సుదీక్షలకు అభినందనలు తెలిపారు.

ఘనంగా గంగాధర పోన్నగుట్ట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు



గంగాధర (మనసులో మాట), ఆగస్టు 25:

గంగాధర గ్రామ ప్రజలు పోన్నగుట్టఎల్లమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అనాదిగా ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఇక్కడ సంప్రదాయంగా ఉంది. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ మహిళలంతా బోనాలతో ఊరేగింపుగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొని, అక్కడి నుండి ఎల్లమ్మ తల్లి ఆలయానికి బయలుదేరారు. అత్యంత భక్తి శ్రద్ధలతో తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలంతా బంధుమిత్రులతో కలిసి సంతోషంగా బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే దమ్ము లేకనే, బిఆర్ఎస్ పై అసత్య ఆరోపణలు



- బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 98 శాతం మేరకు పూర్తయితే, మిగితా రెండు శాతం పనులు చేసే చేతకాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ నాయకులు మిడిమిడి జ్ఞానం మాటలు మానుకోవాలి: మేచినేని నవీన్ రావు, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గంగాధర

గంగాధర (మనసులో మాట), ఆగస్టు 25:

నారాయణపూర్ రిజర్వాయర్ నుండి కుడి కాల్వ పనులను, బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుంటుందని కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులు ఆరోపించడాన్ని, గంగాధర మాజీ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మేచినేని నవీన్ రావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గంగాధర మధుర నగర్లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,కుడికాలవ పనులు ఎక్కడ మొదలు పెట్టినారు, అడ్డుకున్న సన్నాసులు ఎవరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాయణపూర్ నుండి మొదలుకొని కుడికాలవ పనులు మొత్తం కూడా 98% కూడా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేయడం జరిగిందని, ఇప్పుడు ఒకటే ఒక బాక్స్ కల్వర్టు మినహాయించి పూర్తి స్థాయిలో కుడికాల్వ పనులు కూడా 17 కిలోమీటర్ల వరకు, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేసుకోవడం జరిగిందని, మిగతా ఒక 2% పనులు మాత్రమే అయిపోవడం జరిగింది. ఆ మిగతా రెండు శత పనులు పూర్తి చేస్తే మధురనగర్ వెంకంపల్లి, కురిక్యాల, ఉప్పరమల్యాల రంగరావుపల్లి, తాడిజెర్రి, కాసారం గర్శకుర్తి గ్రామాలతో పాటు బోయిన్పల్లి మండలంలోని నాలుగు గ్రామాలకు కూడా పూర్తి స్థాయిల కుడికాల ద్వారా నీళ్లు ఇచ్చుకునే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటివరకు మూడు సంవత్సరాలు అయినప్పటికిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తట్టేడంత మట్టిని తీయలేదని, ఒట్లతోనే ఓట్లు సంపాదించుకొని, ప్రజల దగ్గర ఓట్లు వేయించుకొని ఈరోజు ప్రతి గ్రామంలో కూడా దేవుళ్ల మీద ఓట్లు వేసుకుని,ఓట్లు వేయించుకొని, కనీసం ఎక్కడ కూడా కనీసం తట్టెడు మట్టి తీయలేదని దుయ్యబట్టారు . అటువంటి కాంగ్రెస్ నాయకులు దద్దమ్మలు చాతగాని చవటాలు వీళ్ళు తిట్లనే నమ్ముకున్నారని,మా బిఆర్ఎస్ నాయకులు అందుకుంటే మీరు ఏ గ్రామంలో కూడా తలెత్తుకుని తిరగలేరని అన్నారు. అది మా సంస్కృతి కాదని, మేము అభివృద్ధి గురించి పనుల గురించి మేము ప్రశ్నిస్తే, బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ నా కొడుకులారా.. అని దూషణ పర్వం మొదలుపెట్టాడు ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. మీ కాంగ్రెస్ నాయకులను మేము ఒకటే అడుగుతున్నాం మీ ఎమ్మెల్యే తో పనులు చేపించండి. ప్రజలను మెప్పు పొందండి. ప్రజల దగ్గర పేరు రావాలంటే పని పస్తుందని,అంతేగాని ఈ దద్దమ్మ మాటలు మాట్లాడితే, రేపు రానున్న రోజుల్లో ప్రజలు మిమ్మల్ని పరిగెత్తిగిచ్చుకుంటూ తరిమి కొడతారని, సమయం కూడా దగ్గరలో ఉందని ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులారా అని హెచ్చరించారు. నిన్న మొన్నటిదాకా మా మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, బిఫారంలు పొంది, పదవులు అనుభవించి, నేడు అడ్డగోలుగా ఏదో ఎమ్మెల్యే మేప్పు పొందాలని, అసత్యాలు మాట్లాడాలని చూస్తే, ఊరుకునే సమస్య లేదని, రేపు ఉదయం అదే కుడికాలువ పనులకు, మా స్థానిక బిఆర్ఎస్ నాయకులు అందరం వస్తామని, మీ పనులు ఆపిందెవరోతేటతెల్లమవుతుంది అన్నారు. ఖచ్చితంగా ప్రతిపక్షం అన్నప్పుడు ప్రజల తరపున, రైతుల తరపున మీరు ఇచ్చిన హామీలపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని, వారి తరపున పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం స్థానిక బిఆర్ఎస్ నేతలతో పాటు బోయినపల్లి మండలం చెందిన బిఆర్ఎస్ నాయకులు కూడా పాల్గొన్నారు.

కామారెడ్డి రైల్వే స్టేషన్ లో 9 కిలోల గంజాయి పట్టివేత.. నిందితుడి అరెస్ట్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా (మనసులో మాట), ఆగస్టు 25:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో ఎక్సైజ్, రైల్వే టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో భారీగా ఎండు గంజాయి పట్టుబడింది.అధికారుల వివరాల ప్రకారం..సంబల్ పూర్ నుంచి నాందేడ్ వెళ్తున్న ఎక్స్ ప్రెస్ రైలులో గంజాయి రవాణా చేస్తున్నట్లు అందిన పక్కా సమాచారంతో పోలీసులు రైల్వే స్టేషన్ లో నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో స్టేషన్ లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేశారు. బ్యాగులో 2 కిలోల చొప్పున నాలుగు ప్యాకెట్లు, మరో కిలో బరువున్న ప్యాకెట్ కలిపి మొత్తం 9 కిలోల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించారు.నిందితుడిని మధ్యప్రదేశ్ కు చెందిన కిషన్ పటేల్ గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. గంజాయిని తన స్నేహితుడికి ఇచ్చేందుకు తీసుకెళ్తున్నట్లు నిందితుడు చెప్పినప్పటికీ, విక్రయించేందుకే తరలిస్తున్నట్లు అనుమానిస్తున్నామని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది .ఈ తనిఖీల్లో ఆర్పీఎఫ్ ఎస్సై జి. వెంకటేశ్వర్లు, ఏఎస్సై పి. రవీంద్రబాబు, సిబ్బంది బయ్యాలు, బాలా సాహెబ్, చంద్రశేఖర్, మీనాక్షి, శివాని, ఎక్సైజ్ ట్రైనీ ఎస్సైలు శ్రీనివాస్, మధు, అనిల్, రచనతో పాటు సిబ్బంది ఫరీద్, పవన్, బాబు, రాజు, దినేష్, రమ తదితరులు పాల్గొన్నారు.



మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్మళిజం.. సంచలన తెలుగు దిన పత్రిక


"వెల్ఫేర్" దగాకోర్

ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(మొదటిపేజీ తరువాయి)

సేకరించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ సంస్థలో ప్రధానంగా నకిలీ రియల్ ఎస్టేట్ పథకాలు ప్లాట్ల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లోని మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేసి నిండా ముంచేసినట్లు ఈడీ గుర్తించింది. విశాఖపట్నంలో 'సొంత ఇల్లు హౌస్ ప్లాట్' (Own Your House Plot) ఇస్తామంటూ ఆకర్షణీయమైన మోసపూరిత పథకాలను ప్రవేశపెట్టి అమాయక పెట్టుబడిదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు సుస్పష్టం అయింది. పొంజీ/చిట్ ఫండ్ తరహా మోసానికి పాల్పడి, డబ్బులు రెట్టింపు చేస్తామనే ఆశ కల్పించి, కొన్ని పథకాల ద్వారా డిపాజిట్ చేసిన డబ్బును కొద్ది రోజుల్లోనే రెట్టింపు చేస్తామని పెట్టుబడిదారులను నమ్మించారు. ఈడీ దర్యాప్తు ప్రకారం, వీరు పాత పెట్టుబడిదారులకు మెచ్యూరిటీ సొమ్మును చెల్లించడానికి కొత్తగా చేరిన ఇన్వెస్టర్ల నుండి వసూలు చేసిన నిధులను ఉపయోగించారు. వెల్ఫేర్ గ్రూపు ద్వారా సేకరించిన ప్రజల సొమ్మును రియల్ ఎస్టేట్ ల్యాండ్ లావాదేవీలకు ఉపయోగించకుండా, సంస్థ డైరెక్టర్లు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు లగ్జరీ వస్తువుల కొనుగోలుకు మళ్లించినట్లు నిర్ధారణ అయింది. నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజల నుండి అనధికారికంగా సేకరించిన డిపాజిట్ల వివరాలను దాచిపెట్టేందుకు సంస్థ యొక్క ఆర్థిక నివేదికలు మరియు అకౌంట్ బుక్స్‌ను తారుమారు చేసినట్లు తెలుస్తోంది. భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా అసలు విలువను తొక్కిపెట్టి, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టేలా అక్రమ లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో వేలాది మంది నుండి వందల కోట్లు వసూలు చేసిన తర్వాత, వీరు ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయాలను (బ్రాంచ్‌లను) రాత్రికి రాత్రే మూసివేసి బోర్డు తిప్పేశారు. దీంతో పెట్టుబడిదారులకు అటు ప్లాట్లు రాక, ఇటు డబ్బులు తిరిగి దొరక్క రోడ్డున పడ్డారు. ఈ అక్రమాలపై ఒడిశా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగి విజయ ప్రసాద్ నివాసాలపై దాడులు నిర్వహించింది. ఈ సోదాలలో భాగంగా రూ. 1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లను సీజ్ చేయడంతో పాటు సంస్థకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. వెల్ఫేర్ గ్రూప్ సంస్థకు సంబంధించిన ఆర్థిక అక్రమ లావాదేవీలు మరియు రియల్ ఎస్టేట్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చట్టపరంగా కఠినమైన దర్యాప్తు చర్యలను చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఆగస్టు 2026లో ఈడీ అధికారిక



1. Central Agency Investigations (Par India Jurisdiction)

- **The Enforcement Directorate (ED) Case (Bhubaneswar Zonal Office):** The ED is actively tracking the money laundering angle and mapping the "proceeds crime" under the *Prevention of Money Laundering Act (PMLA)*. They initiated intensi multi-city raids across Hyderabad and Visakhapatnam, freezing 182 corporate bank accounts and seizing assets worth crores.

THE HONOURABLE SRI JUSTICE HARINATH.N

IA Nos.2 & 3 of 2024

in/and

Criminal Petition No:3438 of 2024

13. In the result, it is directed that the petitioner be released on bail on furnishing a bail bond of Rs.1,00,000/- (rupees one lac) with two local solvent sureties for the like amount each to the satisfaction of the learned Court below with the conditions, such as, he shall deposit a property security of Rs. 30,00,000/- (rupees thirty lac); shall submit an undertaking to return and deposit the invested amounts of the account holders of the company as and when intimated, modalities of which, are to be fixed by the court below; and shall submit to the jurisdiction of the investigating authority, whenever directed, without default.

14. In case of any of the above conditions shall forthwith entail cancellation of bai petitioner.

15. The BLAPL is accordingly disposed of

16. An urgent certified copy of this order rules.

TUDU (R.K. Pattanaik) Judge

Case Type: Criminal Leave Petition
Reg no: 12970/2024
Filing no: 15109/2024
CNR: HBHC010673532024
Case Category: Crlp Criminal Petition U/S 482 Criminal Procedure Code Other Offences Not Covered(Misc.)
Judicial Section: Crim
Bench Type: Single Bench

2. Odisha State Cases

- **EOW Odisha Crime Branch Case (2021):** The case that resulted in his actual arrest. Lodged by the Economic Offences Wing (Bhubaneswar), it charges him with establishing fake branch offices to dupe rural investors.
  - **Key Acts Invoked:** Booked under multiple sections of the IPC (420, 406, 467, 468, 471, 120-B) along with **Section 6 of the Odisha Protection of Interests of Depositors (in Financial Establishments) Act (OPID), 2011** and the Price Chits and Money Circulation Schemes (Banning) Act, 1978.

3. Jharkhand State Cases

- **Jharkhand High Court Litigations:** Multiple local criminal miscellaneous petitions (such as *Cr.M.P. No. 323 of 2023*) have been active in the **High Court of Jharkhand**. These involve criminal proceedings filed by local police jurisdictions in districts where *Welfare Buildings* collected public funds and shut down offices overnight. Prasad has filed several quashing petitions attempting to dismiss these regional FIRs.

4. Andhra Pradesh & Telangana Cases

- **Andhra Pradesh High Court Cases:** Prasad is facing regional corporate litigation and criminal quashing petitions (such as *Criminal Petition No. 3428/2024*) in the **High Court of Andhra Pradesh at Amaravati.** These stem from local collection branches operating in the coastal Andhra region.
- **Local Police FIRs:** Dozens of scattered individual and group FIRs have been lodged by depositors at police stations across Visakhapatnam, Vijayawada, and Hyderabad, which have now collectively subsumed into the larger ED asset investigation.

12:28

PRESENT:

THE HONOURABLE SMT JUSTICE K. SUJANA

AND

Dhanbad EOW Case

ప్రకటన విడుదల చేస్తూ .. తమ సోదాల్లో అక్రమ లావాదేవీలకు సంబంధించిన రూ. 1.01 కోట్ల విలువైన పక్కా నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. వెల్ఫేర్ నిధుల మళ్ళింపు ద్వారా కొనుగోలు చేసినట్లు భావిస్తున్న 6 హైఎండ్ లగ్జరీ కార్లను ఈడీ సీజ్ చేసింది. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును దాచేందుకు మరియు ఇతర లావాదేవీల కోసం ఉపయోగించిన సంస్థ మరియు దాని డైరెక్టర్లకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను ఈడీ తక్షణమే స్తంభింపజేసింది. దీనివల్ల నిధులు మరికొన్ని చోట్లకు చేతులు మారకుండా అడ్డుకట్ట వేసింది. నిందితుల ఆస్తులు, మనీ ట్రయిల్ గుర్తింపు, ఒడిశా క్రైమ్ బ్రాంచ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ లోతైన దర్యాప్తు చేస్తోంది. రూ. 2,000 కోట్లకు పైగా వసూలు చేసిన డిపాజిట్లు ఏ విధంగా మళ్లించబడ్డాయి అనే మనీ ట్రయిల్ (ఆర్థిక మూలాలు) ను తెలుసుకోవడానికి స్వాధీనం చేసుకున్న కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు మరియు హార్డ్ డిస్క్‌లను ఈడీ క్షుణ్ణంగా విశ్లేషిస్తోంది. బాధిత పెట్టుబడిదారులకు న్యాయం చేసేలా, అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను ముందస్తుగా అటాచ్ చేసేందుకు ఈడీ తదుపరి చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, పలు ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థల ద్వారా నమోదైన కోర్టు కేసులు మరియు వాటి ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జార్ఖండ్‌లోని సీబీఐ ఆర్థిక నేరాల విభాగం (EOW, Ranchi) మరియు అవినీతి నిరోధక శాఖ (ACB, Dhanbad) సెప్టెంబర్ 13, 2017న వెల్ఫేర్ సంస్థపై ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేసింది. ప్రజల నుండి డిపాజిట్లు వసూలు చేసి మోసం చేయడం (Deposit Mobilisation), నమ్మకద్రోహం (Criminal Breach of Trust) వంటి చట్టవిరుద్ధ చర్యలపై ఈ కేసు నడుస్తోంది. జార్ఖండ్‌లోని కోడెర్మా బ్రాంచ్‌లో పెట్టుబడిదారుల నుండి భారీగా వసూలు చేసిన నిధులను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టారనే ఆరోపణలపై సీబీఐ ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్లు మరియు విచారణ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఒడిశాలో సుమారు రూ. 2 కోట్లకు పైగా నగదు డిపాజిట్లను వసూలు చేసి, బోర్డు తిప్పేసిన కేసులో ఒడిశా క్రైమ్ బ్రాంచ్ (EOW) పోలీసులు మళ్ల విజయ ప్రసాద్‌ను సెప్టెంబర్ 2021లో విశాఖపట్నంలో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఒడిశాకు తరలించారు. ఈ కేసు ఒడిశా డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణ చట్టం, 2011 (OPID Act, 2011) మరియు ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధ) చట్టం, 1978 కింద నమోదైంది. ఒడిశాలోని ప్రత్యేక కోర్టులో ఈ కేసు విచారణ దశలో ఉంది. జార్ఖండ్ సీఐడీ మరియు లోకల్ పోలీస్ కేసులు జార్ఖండ్‌లోని చైబాసా వంటి పలు ప్రాంతాల్లో స్థానిక బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జార్ఖండ్ సీఐడీ మరియు స్థానిక పోలీసులు కంపెనీ డైరెక్టర్లపై ఐపీసీ సెక్షన్లు 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం), 120బి (క్రిమినల్ ప్లాన్) కింద కేసులు నమోదు చేశారు. ఎన్‌సిఎల్‌టి (NCLT) మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) విచారణ జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు కోల్‌కతా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ సంస్థపై కంపెనీల చట్టం కింద ప్రత్యేక విచారణ జరిపింది. ఈ సంస్థ అక్రమాలకు పాల్పడిందని తేలడంతో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) లో కూడా దీనికి సంబంధించిన కార్పొరేట్ మరియు దివాలా ప్రక్రియల లీగల్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ కేసు (2026)పైనున్న సీబీఐ, ఒడిశా మరియు జార్ఖండ్ కేసులను (Predicate Offences) ప్రాతిపదికగా తీసుకుని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద ఒక సమగ్ర లీగల్ కేసును నమోదు చేసింది. ఆగస్టు 2026లో జరిపిన సోదాల అనంతరం ఈ కేసు పరిధి మరింత విస్తరించింది. నిందితులపై కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లైంట్ (చార్జ్‌షీట్) దాఖలు చేసేందుకు మరియు సేకరించిన రూ. 2,000 కోట్ల నిధుల మళ్ళింపుపై లీగల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చేందుకు ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఈ సంస్థపై ఐదుకు పైగా రాష్ట్రాల్లో క్రిమినల్, సివిల్ మరియు మనీలాండరింగ్ కోణాల్లో వివిధ కోర్టుల్లో సమాంతరంగా విచారణలు నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా వెల్ఫేర్ బాధితులు సరస్వతి వేసిన కేసు, ఆంధ్రప్రదేశ్ లో గుడివాడలో నమోదు చేసిన కేసుతో పాటు వివిధ ప్రాంతాల్లో బాధితులు నమోదు చేసిన కేసులు కూడా కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా తనకు ఏమీ పట్టనట్లు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వెల్ఫేర్ ఎమ్డీ మళ్ల విజయ ప్రసాద్, ఆ సంస్థ డైరెక్టర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుపై బాధితులు అగ్రహోదాగ్రులు అవుతున్నారు.